శ్రీ మహావాక్య రత్న ప్రభావళి

శ్రీ వెంపటి అమ్మన్నశాస్త్రి

(శ్రీ సదానందేంద్ర సరస్వతీ స్వామి)

సంపాదకులు :

వెంపటి విశ్వేశ్వర రావు

డా॥ హరి శివ కుమార్

1988



సంస్కరణ, శ్రీముఖము, అనుబంధములు, పునర్ముద్రణ :

నారాయణ

శ్రీ సీతారామ సేవాసదన్

మంథని.

1.	8 ప్రకృతులు	1 ప్రకృతి		2 బుద్ధి		3 అహంకారము		4 శబ్దము		5 స్పర్శ		6 రూపము		7 రసము		8 గంధము	
2.	16 వికారములు	1 మనస్సు	2 చెవులు	3 చర్మము	4 కన్నులు	5 నాలుక	6 ముక్కు	7 ముఖము	8 చేతులు	9 కాళ్లు	10 జనన ఇంద్రియములు	11 పీఠము	12 ఆకాశము	13 వాయు	14 తేజము	15 నీరు	16 భూమి
3.	పురుషుడు	పురుషుడు శుద్ధ చైతన్య అవ్యయ స్వరూపము															

పురుషుడు మరియు 24 తత్త్వములు

శ్రీ మహావాక్య రత్న ప్రభావళి

ఆంధ్ర టీకాతాత్పర్య వ్యాఖ్యాత

శ్రీ వెంపటి అమ్మన్న శాస్త్రి

(శ్రీ సదానందేంద్ర సరస్వతీ స్వామి)

సంపాదకులు :

వెంపటి విశ్వేశ్వర రావు

డా॥ హరి శివ కుమార్

(1988)



సంస్కరణ, శ్రీముఖము, అనుబంధములు, పునర్ముద్రణ :

నారాయణ

శ్రీ సీతారామ సేవా సదన్

మంథని.

2017

శ్రీ మహావాక్య రత్న ప్రభావళి

ఆంధ్ర టీకాతాత్పర్య వ్యాఖ్యాత

శ్రీ వెంపటి అమ్మన్న శాస్త్రి

(శ్రీ సదానందేంద్ర సరస్వతీ స్వామి)

అనుబంధములు

నారాయణ

narayana.guruji@gmail.com
www.gurujinarayana.org.

ప్రథమ ముద్రణ : శ్రా॥ శు॥ ఏకాదశి గురువారము 03-08-2017

వెల : శుద్ధి, శ్రద్ధ, జిజ్ఞాస, దీక్ష

ప్రతులు : 500

Printed by Courtesy from : **Excel Industries Limited,** Mumbai.

ప్రతులకు :

శ్రీ సీతారామ సేవా సదన్

మంథని - 505 184. పెద్దపల్లి జిల్లా - (తెలంగాణ)
ఫోన్ : 08729-278439. srssadan@gmail.com

గ్రాఫిక్స్ & అక్షరాలంకరణ : **వడ్లకొండ శ్రావణ్ కుమార్**

ముద్రణ : **ప్రొ॥ జక్కని ప్రభాకర్**

సత్యనారాయణ ప్రింటర్స్

4-6-143, తిలక్‌రోడ్, కరీంనగర్, తెలంగాణ. సెల్ : **98663 95537**

కవరు పేజీ పైన : **పట్టాభిషేక సమయములో ఆంజనేయస్వామికి శ్రీ సీతారామచంద్రుల వారు అష్టోత్తర శత ఉపనిషత్తుల గూర్చి బోధించిన సన్నివేశము.**

కవరు పేజీ లోన : **పరమాత్మ పూర్ణ స్వరూపము-పురుషడు మరియు అష్ట ప్రకృతులు, షోడశ వికారమలు (16 కళలు) కల 24 తత్త్వ సహిత స్వరూపము.**

వెనుక పేజీ లోపల : **బ్రహ్మస్వరూపిణియైన సంవిత్తు భావాభావ సంబంధములైన షోడశకళలులేనిది జ్ఞానస్వరూపిణి, సత్య జ్ఞానానంద ప్రవాహస్వరూపిణి జాగ్రత్స్వప్న సుషుప్తులను మూడుపురములందు సత్యజ్ఞానానందస్వరూపమున నున్నదియునై బాహ్యాంతరముల ప్రవేశించి తనంతతాను అద్వితీయమై ప్రకాశించుచున్నది.**

వెనుక పేజీ : **జీవాత్మ యొక్క జాగృత స్థితి.**

ప్రకాశకీయము

శ్రీ సీతారామ సేవాసదన్‌ను స్థాపించి పదమూడు సంవత్సరములు పూర్తి అగుచున్నవి. బ్రహ్మశ్రీ గట్టు నారాయణ గురూజీ గారు తమ జన్మభూమిపై కల ప్రేమగౌరవాలతో వారి తల్లితండ్రులైన అమృత స్వరూపులు శ్రీమతి,శ్రీ గట్టు సీతమ్మరామన్నల జ్ఞాపకార్థము ఈ సేవా సదనము శ్రీ సువర్ణ లక్ష్మణ రావు గారు మరియు నిర్వహణ సమితి సభ్యులతో కూడి స్థాపించినారు. వారి చింతన "మానవసేవయే మాధవసేవ" మరియు "Serve and Deserve".

వారు స్థాపించిన ఈ సేవాసంస్థ ద్వారా మంథనిలోని వృద్ధులకు, మహిళలకు, బాలబాలికలకు, విద్యార్థులకు, ఆర్థికముగా కష్టముండి అవసరమున్న వారికి సేవచేసే భాగ్యము మాకు లభించినది.

ఇటీవల శ్రీ సురాభాండేశ్వరము వద్ద సభామందిర వ్యవస్థీకరణము, రుద్రపాదములవద్ద పునరుద్ధరణ మరియు మార్గనిర్మాణము, ఆధ్యాత్మిక కార్యక్రమముల నిర్వహణ, శ్రీ సీతారామాశ్రమ ధ్యానమందిర నిర్మాణము, శ్రీ గోవర్ధన గోశాల ప్రారంభము కావించబడినవి. ఇవే కాక కంప్యూటర్ శిక్షణ, పర్యావరణ రక్షణ, పేద విద్యార్థులకు నోటు బుక్కుల పంపిణీ, పాఠశాలలో వసతులు కల్పించుట, శ్రీ మంత్రపురి దర్శన్ అనే చారిత్రక సాంస్కృతిక ప్రదర్శనశాల, శ్రీపాద బాలోద్యానము, శశికృప బాల వికాస కేంద్రము, ముద్దు రామకృష్ణయ్య యువజన వికాస కేంద్రము, శ్రీ మాణిక్యమ్మ రాఘవరెడ్డి ఉద్యానవనము మొదలైనవాని నిర్మాణము నిర్వహణ మరియు సాహిత్య సేవ జరుగుచున్నవి.

దీనిలో మంథని వారల మరియు శ్రేయోభిలాషుల సహాయసహకారములు బాగుగా లభించుచున్నవి. సాహిత్య కార్యక్రమములలో శ్రీ గురూజీ ఆంగ్లములో రచించిన గ్రంథములను తెలుగు వారికి అందచేయటము జరిగినది. వారి తెలుగు రచనలు మన వేద సంస్కృతిని ఆధ్యాత్మిక చింతన ద్వారా బలపరుచుటకు తోడ్పడు గ్రంథములు. అట్లు తెలుగు భగవద్గీత, విష్ణుసహస్ర నామ బోధామృత లహరి, శ్రీ శివసహస్రనామ బోధామృత లహరి, శ్రీ లలితా సహస్రనామ బోధామృత లహరి, శ్రీ శంకరబోధామృత లహరి, శ్రీ పాతంజల యోగసూత్ర బోధామృత లహరి, శ్రీ నారద భక్తి సూత్ర బోధామృత లహరి అనే గ్రంథములను ప్రచురించుట మాకు ఆనంద దాయకము అయినది.

శ్రీ నారాయణ గురూజీ రచనలేకాక ఎందరో పండితులు విజ్ఞానమూర్తులైన శ్రీ ముద్దు బాలంభట్టు, శ్రీ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి గారు, శ్రీ గజానన్ తామన్, డా।। వి.వి.ఎల్. నరసింహారావు, డా।। రంగి కమల, శ్రీ వెల్ది రామారావు, శ్రీ తోట లక్ష్మణ్ రావు, శ్రీ కేశవరెడ్డి గారలు మొదలైన వారి రచనలు ప్రచురించి తెలుగువారికి అందించటమైనది.

ఈ సాధనలో, సాహిత్య సేవలో శ్రీ నారాయణ గురూజీ గారి ప్రస్థానత్రయముకు సంబంధించిన "శ్రీమదాంధ్ర భగవద్గీత", "శ్రీ బాదరాయణీయ బ్రహ్మసూత్ర బోధామృతలహరి", శ్రీ గురూజీ గారి రచన మరియు బ్ర।।శ్రీ శలాక రఘునాథ శర్మ గారి ఆంధ్రీకరణము అయిన "ఉపనిషత్తులు శక్తి సంపన్నత్వానికి సువర్ణ మంత్రాలు" అనే రచనలను మీకు ఇంతకుమునుపే అందించినందులకు సంతోషము అయినది.

ఇపుడు బ్ర॥శ్రీ॥ వెంపటి అమ్మన్నశాస్త్రి గారు రచించిన మరియు శ్రీ వెంపటి విశ్వేశ్వరరావు గారు, డా॥ శ్రీ హరి శివకుమార్ గారు సంపాదన చేసిన **"శ్రీ మహావాక్య రత్న ప్రభావళి"** అనే అమూల్య వేదాంత వ్యాఖ్యాన గ్రంథాన్ని ద్వితీయ ముద్రణగా మన తెలుగువారందరికీ అర్పించటములో ఆనందము చెందుతున్నాము. ఉపనిషత్తులు అమూల్య బ్రహ్మజ్ఞాన రత్న ఖనులు. ఈ 108 ఉపనిషత్తు ఖనుల నుండి 1008 మహావాక్య రత్నములను ఉపనిషద్బ్రహ్మ శ్రీరామచంద్రేంద్ర సరస్వతి గారు **"మహావాక్య రత్నావళి"** గా రచించినారు. ఆ రత్నావళికి మన తెలుగువారు, వేదాంత యోగి, అధ్యాత్మ శిరోమణి ఐన బ్రహ్మ శ్రీ వెంపటి అమ్మన్నశాస్త్రి గారు "మహావాక్య రత్న ప్రభావళి" అనే అద్భుతమైన, అర్థ యుతమైన వ్యాఖ్య వ్రాసినారు. ఆ గ్రంధము ప్రథమ ముద్రణను బ్ర॥శ్రీ వెంపటి విశ్వేశ్వర రావు గారు, మాకు పరమాత్మీయులు గౌరవనీయులు అయిన శ్రీ డా॥ హరిశివ కుమార్ గారు సంపాదన చేసినారు.

ఆ ప్రథమ ముద్రణను, శ్రీ నారాయణ గురూజీ రచించిన ఉపనిషత్సంబంధమైన అనుబంధములతో పాటు ద్వితీయ ముద్రణగా మీకు ఇపుడు అందిస్తున్నాము.

"జీవో బ్రహ్మైవ నా పరః", "జీవుడే శివుడు–శివుడే జీవుడు", "నరుడే నారాయణుడు" అనేవి ఉపనిషత్తుల మరియు శ్రీ మహావాక్య రత్నావళి యొక్క మహత్తర సందేశములు.

"మానవసేవయే మాధవ సేవ", "Serve and Deserve", "సేవాసద్భావాద్ సంతోషః" అనేవి మా శ్రీ సీతారామ సేవా సదన్ లక్ష్యములు. ఇవి ఉపనిషత్తుల నుండి ప్రేరణనందిన భావములే.

ఇది మీకు సమర్పణగా అందిస్తున్నాము.

నమస్తే.


సువర్ణ లక్ష్మణరావు
శాశ్వత గౌరవ అధ్యక్షులు

కె.వి.ఎల్.యన్. హరి
అధ్యక్షులు

దుద్దిళ్ళ గణపతి
కార్యదర్శి

శ్రీ సీతారామ సేవా సదన్

మంథని.



మహావాక్య రత్న ప్రభావళి

అనుక్రమణిక

శ్రీముఖము

మన భారత సంస్కృతికి, విచార విధానములకు సామాజిక విలువలకు ఆచార వైఖరికి మూలాధారములు వేదములు.

వేదములు ఋగ్వేదము, సామవేదము, యజుర్వేదము, అధర్వవేదము అని నాలుగు. ఋగ్వేదము, ప్రేరణములు, సామవేదము గానములు. యజుర్వేదము సమర్పణలు, అధర్వవేదము ఉపయోగ విధానములు.

వేదముల భాష నిగూఢము మరియు కఠినము. వేదముల సందేశములను సులభముగా అర్థము కావటానికి చేయబడిన వివరణలు బ్రాహ్మణములు. వేదముల, బ్రాహ్మణముల రహస్యముల గూర్చిన అడవులలో చేయబడిన ఆలోచనలు విచార ధారలు అరణ్యకములు.

ఆ అరణ్యకములలో ఉన్న రహస్య బోధలు, అంతర్దృష్టులు ఉపనిషత్తులు. మొత్తము 1180 ఉపనిషత్తులు కలవని ఋషుల, మహానుభావుల అభిమతము. అందులో 108 ఉపనిషత్తులు గ్రంధములుగా నేటికీ లభ్యములు. ఉపనిషత్తులన్నీ ఆత్మ మరియు బ్రహ్మము గూర్చి విపులముగా, విచారవంతముగా, వివేచనము చేసినవి.

జీవుని గురించి, ఆత్మ గురించి, బ్రహ్మము మరియు పరబ్రహ్మము గురించి, ఈ అన్నింటి సంబంధముల గూర్చి, అధ్యాత్మము గురించి ఉపనిషత్తులు ఎన్నియో అర్థములతో, ఎన్నియో తీర్ల చెప్పినాయి. వాటినన్నింటిని పర్యవేక్షించి, పరిశీలించి, పరిశోధించి, పరీక్షించి అర్థమును పరమార్ధమును వెలికి తీసి చెప్పినవి బ్రహ్మసూత్రములు.

ఉపనిషత్తులలో, బ్రహ్మసూత్రములలో చెప్పబడిన నిగూఢమైన బ్రహ్మవిద్యను సుళువుగా అర్థం కావడానికి చెప్పబడిన అధ్యాత్మ గుళిక భగవద్గీత.

ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రములు, భగవద్గీత మూడింటిని కలిపి ప్రస్థానత్రయము అన్నారు. ప్రస్థాన త్రయము అంటే ఉత్తమ గమ్య స్థానమనే బ్రహ్మస్థితికి, బ్రహ్మదర్శనానికి తీసుకొని వెళ్లే మూడు సదుపాయములు. ఉపనిషత్తులు శ్రుతి ప్రస్థానము, భగవద్గీత స్మృతి ప్రస్థానము, బ్రహ్మసూత్రములు న్యాయ ప్రస్థానము.

బాదరాయణ మహర్షుల వారి బ్రహ్మసూత్రములు, వ్యాసమహర్షుల వారి భగవద్గీత రెండూ బ్రహ్మ తత్త్వాన్ని, ఆత్మ తత్త్వాన్ని ఒక క్రమపద్ధతిలో వ్యవస్థీకరించిన సంహితలు, సంపుటములు.

ఇవి రెండూ బహుళ ప్రచారములో ఉన్నవి. బ్రహ్మసూత్రములు మహర్షులు, విద్వాంసులు, పండితులు ఆదరించిన, అభ్యసించిన అమూల్య విద్య అయితే భగవద్గీత మాన్యులకు, సామాన్యులకు, మనకందరికి అందుబాటులో ఉన్న అమృత విద్య.

ఉపనిషత్తులు అనేకము, గూఢము, రహస్యము మరియు వాటి తోవ కఠోపనిషత్తులో చెప్పబడినట్లు "క్షురస్య ధార", పదును కత్తి అంచు.

1983లో కాళేశ్వర ముక్తేశ్వర అనుగ్రహము మరియు శ్రీ భగవద్గీతా దర్శనము అయిన తరువాత దాదాపు 700 రచనలతో బాటు 108 ఉపనిషత్తుల అధ్యయనము, శ్రీ మదాంధ్ర భగవద్గీత, బ్రహ్మసూత్ర బోధామృతలహరి, 8 ముఖ్య ఉపనిషత్తుల తెలుగు సేత, మహావాక్యముల నక్షత్రమాలపై ఆంగ్లములో వాఖ్యానము, "Upanishads Golden Secrets", "Light rays of Upanishads" అనే రచనలు చేయటము జరిగినది. ఈ విధముగా సమస్త ప్రస్థానత్రయము యొక్క చైతన్య స్పర్శ అయినది.

మరి తెలుగువారు శ్రీ మదాంధ్ర భగవద్గీత, శ్రీ బ్రహ్మసూత్ర బోధామృతలహరితో పాటు ఈ ఉపనిషత్తులలో వున్న విద్యను అందుకొని అర్థము చేసుకొని, అనుభూతి చెంది, ఆనందమంది అవతలి గట్టుకు చేరటము ఎలా ?

శ్రీరామచంద్రుల వారు తమ మహాభక్తుడైన ఆంజనేయులవారికి జ్ఞానవైరాగ్యములు అందించునవి, వాసనా త్రయమును మసి చేయునవి అయిన 108 ఉపనిషత్తుల గూర్చి బోధించినారు. ముక్తికోపనిషత్తులో ఈశావాస్యోపనిషత్తు నుండి ముక్తికోపనిషత్తు వరకు 108 ఉపనిషత్తుల వివరములు గలవు.

ముక్తికోపనిషత్తులో శ్రీ రామచంద్రులవారు ఇలా అన్నారు. "ఆంజనేయా ! ముముక్షువులు జీవన్ముక్తులగుట కొరకు మాండూక్యోపనిషత్తు ఒక్కటే చాలును. అప్పటికిని జ్ఞానసిద్ధి కలుగనిచో మొదటి పది ఉపనిషత్తులైన ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండక, మాండూక్య, తైత్తిరీయ, ఐతరేయ, ఛాందోగ్య, బృహదారణ్యక ఉపనిషత్తులను అధ్యయనము చేయాలి. అపుడు కూడా జీవన్ముక్తి లభించనిచో మొదటి 32 ఉపనిషత్తులు (ఈశావాస్య నుండి మంత్రిక వరకు) అభ్యసిస్తే సర్వబంధవిముక్తి జీవన్ముక్తి కలుగును. మొత్తము 108 ఉపనిషత్తుల వలన విదేహముక్తి కలుగును".

ఈ ఉపనిషత్తుల అర్థములను, సందేశములను మనకు అందించిన మహామహులు, మహానుభావులు, బ్రహ్మవిదులు ఎవరు ?

శ్రీ గౌడ పాదాచార్యులవారు మాండూక్యోపనిషత్తు పై కారిక వ్రాసినారు. మొదటి పది ఉపనిషత్తుల పై నలుగురు ఆచార్య వర్యులైన శ్రీ ఆదిశంకర భగవత్పాదులు, శ్రీరామానుజాచార్యులు, శ్రీమధ్వాచార్యులు, శ్రీ వల్లభాచార్యుల వారు భాష్యములు వ్రాసినారు.

(వీరు నలుగురూ బ్రహ్మసూత్రములపై, భగవద్గీత పై గూడా భాష్యములు వ్రాసినారు.)

శ్రీ శంకరానందులవారు, సదాశివ బ్రహ్మేంద్రులవారు, స్వయంప్రకాశానందులవారు మొదటి 32 ఉపనిషత్తులపై వ్యాఖ్యానము వ్రాసినారు.

శ్రీ విద్యారణ్య స్వాములవారు 108 ఉపనిషత్తుల పై వ్యాఖ్యానము చేసినారు.

వారికందరికి శిరసా ప్రణామములు. ఇవి అన్నీ విపులమైన తర్క సహితమైన లోతైన రచనలే.

108 ఉపనిషత్తుల సందేశములను, సారవంతముగా, ఒక వ్యవస్థగా, ఉపనిషదార్థ సంహితగా ఒకే చోట అందించిన ఉత్కృష్ట, చైతన్యవంతమైన, ప్రేరణాపూర్వకమైన రచన "మహావాక్య రత్నావళి".

దీనిని క్రీ.శ. 1750 ప్రాంతములో రచించినది కాంచీపురమున ఆశ్రమవాసులైన ఉపనిషద్బ్రహ్మ అని పేరు గాంచిన శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ వాసుదేవేంద్ర సరస్వతీ శిష్యులైన శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యులైన శ్రీరామచంద్రయతి అనే మహాతపస్వి, ద్రష్ట మరియు తత్త్వదర్శులు.

ఆ రచనను ఆయన "ఈశావాస్యాది అష్టోత్తర శతోపనిషదాం సార సంగ్రహం" అని నామకరణం చేసినారు.

108 ఉపనిషత్తులలోని 75 ఉపనిషత్తుల నుండి అద్భుత రత్నములైన 1008 మహావాక్యమును సంగ్రహించి విధి ప్రకరణము నుండి విదేహముక్తి ప్రకరణము వరకు 20 ప్రకరణములలో సమకూర్చి మనకందించినారు.

1994లో 108 ఉపనిషత్తుల స్వాధ్యాయ యోగము చేయుచున్నపుడు ప్రార్ధనాగాన ప్రచార సంఘము వారి "ఉపనిషత్ కల్ప తరువు" చాలా ఉపయోగమైనది. ఈ కల్పతరువు చివరన "మహావాక్య భాగ్య రత్నావళి" అధ్యయనము అద్భుతమైన ప్రేరణనిచ్చినది. ఉపనిషత్తు కల్పతరువు యొక్క అమృత ఫలమే "మహావాక్య రత్నావళి".

ఈ ఉపనిషద్సార సంగ్రహమైన మహావాక్య రత్నావళి అమూల్య, అనిర్వచనీయ, ఆనంద దాయక విద్యా సంపుటము. ఇది బ్రహ్మసూత్రములు, భగవద్గీతలతో పాటు ఉంచదగిన అధ్యాత్మ విద్యా సంగ్రహము. అయితే ఈ మహావాక్య రత్నావళికి వివిధ భాషలలో, తెలుగులో వచ్చిన వ్యాఖ్యలు. వివరణలు చాలా అరుదు.

పూర్వకాలములో శ్రీ సింహంభట్ల నరసింహశాస్త్రి గారు, శ్రీ పులుగుర్తి నరసింహామాత్యులు ఈ రత్నావళిని తెలుగులోకి అనువదించినారు అవి ఇపుడు అందుబాటులో లేవు. అయితే మన తెలుగు వారి అదృష్టము వలన 1920 ప్రాంతములో విజయవాడకు చెందిన మహాయోగివర్యులు, తపస్వి బ్రహ్మ జ్ఞాని అయిన శ్రీ వెంపటి అమ్మన్న శాస్త్రి గారు (శ్రీ సదానందేంద్ర సరస్వతీ స్వామి వారు) ఈ మహావాక్య రత్నావళి గురించి 1 1/2 సంవత్సరాలు విశేషమైన తపస్సు, ధ్యానము, పరిశోధన కృషి చేసి "మహావాక్య రత్న ప్రభావళి" అనే ఉత్తమ పవిత్ర వ్యాఖ్యాన గ్రంథాన్ని రచించినారు. దానికి కారణము ఆయనకు తన యోగాభ్యాసము వలన 'హవిర్యాజి' అని అంగుష్ఠమాత్ర సిద్ధ పురుషుని వలన కలిగిన అనుగ్రహము.

మహోన్నతరచనయైన ఈ మహావాక్యరత్న ప్రభావళి వ్యాఖ్యానము అద్భుతము, అమోఘము.

ఆయన గారు విదేహముక్తినందిన తరువాత ఆయన కుమారులు శ్రీ వెంపటి శ్రీధరశాస్త్రి గారు 1950 వరకు ఈ మహావాక్య రత్న ప్రభావళిని ముద్రించాలని ప్రయత్నించినారు. ఆయన 1950లో స్వర్గస్థులైనారు. తరువాత మన అదృష్టవశమున శ్రీ అమ్మన్నశాస్త్రి గారి పౌత్రులు అయిన శ్రీ వెంపటి విశ్వేశ్వర రావు గారు, తమ అల్లుడుగారైన శ్రీ హరి శివకుమార్ గారు 1988లో శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము వారి సహాయముతో ముద్రించి ప్రచురించినారు. ఆ సందర్భములో ఈ గ్రంథానికి శ్రీ

వెంపటి విశ్వేశ్వర రావు గారి ఆముఖము, డా॥ హరిశివకుమార్ గారి అంతర్ముఖము చాలా విలువనిచ్చినాయి. తెలుగువారికి వారు చేసిన అధ్యాత్మిక సేవ చిరస్మరణీయము.

ఇపుడు ఆ పుస్తకములు అందుబాటులో ప్రచారములో లేవు. ముద్రణ కార్యము కూడా కష్టతరము.

అయితే ఈ రత్న ప్రభావళి తెలుగువారికి అందుబాటులో వుండాలని శ్రీ సీతారామ సేవసదన్ వారు దీని పునర్ముద్రణ చేయించటము సంతోషదాయకము. ఈ మహావాక్య రత్నావళి మొదటి ముద్రణ గ్రంథమును యథాతథముగా ఒక దివ్య జ్ఞాపికగా కొన్ని అవసరమైన ఉపయుక్తమైన సవరణలతో పాటు అందించడము అవుతున్నది. ఇది మాకు శ్రీ అమ్మన్నశాస్త్రి గారిపై వెంపటి, హరిపరివారముల పై వున్న గౌరవాభిమానముల రూపము.

దీని అనుబంధములలో మూల గ్రంథమైన మహావాక్య రత్నావళి, ఉపనిషత్తులు మరియు మహావాక్యముల గురించి అనేక వివరములు, మహావాక్య ప్రకరణ సార మహావాక్యములు, అష్టోత్తర శత ఉపనిషత్తుల సార మహావాక్యములు, మాండూక్య–ఈశావాస్య–అమృతబిందు–ముక్తిక ఉపనిషత్తుల తెలుగు సేత, ఉపనిషత్తుల విజ్ఞానము, Upanishads-Golden Secrets for a powerful personality, Essence of All Upanishads, Sarva Saropanishad మరియు ఎన్నియో రచనలు, వివరములు కలవు.

ఈ ఉత్కృష్ట కార్యమునకు అంగీకరించిన శ్రీమతి హరి శ్రీవల్లి, శ్రీ హరి శివకుమార్ గారలకు, వెంపటి పరివారమునకు ధన్యవాదములు. శ్రీ హరిశివకుమార్ గారు మాకు, శ్రీ సీతారామసేవా సదన్ వారికి చాలా కాలము నుండి సన్నిహితులు, పరమ ఆత్మీయులు.

ఆయన ఆరోగ్యము అనుకూలించకపోయినా ఈ రెండవ ముద్రణ ప్రతిని మరల పరిశీలించి, సంపాదన చేసి అన్ని విధాల సహకరించినారు. వారికి మా హృదయపూర్వక ధన్యవాదములు.

అమూల్యమైన ఈ ముద్రణ తెలుగువారికి అందిస్తున్నందుకు ఆనందిస్తూ....

మీ అందరి సేవలో....

నమస్తే

నారాయణ



సర్వోపనిషత్సారామృత లహరి

శతాధిక గ్రంథకర్తలైన శ్రీ గట్టునారాయణ 'గురూజీ' గారి సత్సంకల్పంతో మరొకసారి ముద్రణ భాగ్యానికి నోచుకొంటున్న గ్రంథము ఈ 'మహావాక్య రత్న ప్రభావళి'. ఇది మా ముత్తాత గారైన వెంపటి అమ్మన్న శాస్త్రి గారి టీకా తాత్పర్య–విశేషార్థములతో వ్రాయబడినది. మా మామగారు వెంపటి విశ్వేశ్వర రావు గారి కోరికపైన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆర్థిక సహాయంతో 1988లో ముద్రించబడింది. ఇప్పుడు మరొకసారి జిజ్ఞాసువుల పిపాసను తృప్తిపరచటానికి వెలుగులోకి వస్తున్నది. శ్రీ గురూజీ ఔదార్యంతో !

బ్రహ్మ పదార్థమంటేనే అంతు పట్టనిది. అలాంటి దానిని అందరికీ అర్థమయ్యేరీతిలో వ్రాయటం ఎంత కష్టమైన పనో అర్థం చేసుకోవచ్చు. ఆ బ్రహ్మ తత్త్వాన్ని నిరూపించేవి అయిన 1008 మహా వాక్యాలకు అత్యంత సులభమైన శైలిలో ప్రతి పదమునకూ అర్థ వివరణలతో వ్రాయబడిన గ్రంథము ఇది. అంతేకాదు – అవి ఏయే వేదాలలో నుంచి తీసుకోబడినాయి, ఆ తరువాత అవి ఏఏ ఉపనిషత్తులలో ప్రస్తావింపబడినాయి అన్న వివరాలు ఈ గ్రంథానికి పరమప్రామాణికతకు సంతరించి పెట్టినాయి. ఆ మహా వాక్యాలకు ఆకరములు చూపించిన ఏకైక గ్రంథమిది. అలాంటి ఉత్తమ గ్రంథం ముముక్షువులైన వారందరికీ పాఠ్య గ్రంథం లాగా ఉంటుందని, దానిని అందుబాటులోకి తెస్తే అందరికీ ప్రయోజనం కలుగుతుందని గురూజీ భావన. ఎంతో వ్యయ ప్రయాసలకు ఎదురొడ్డి, దీనిని ముద్రించటమే కాక, దానిని ఉచితంగా జిజ్ఞాసువులకు అందించటం శ్రీ గురూజీ ఔదార్యమే కదా !

బ్రహ్మతత్త్వాన్ని నిరూపించే గ్రంథాలు ఎన్నో ఉన్నాయి. అవన్నీ గురు ముఖతః అధ్యయనం చేస్తే కాని అర్థం కావు. కాని ఈ గ్రంథం అందరికీ సులభంగా అర్థమయ్యే రీతిలో అందించారు శ్రీ అమ్మన్న శాస్త్రి గారు. ఒక ఉత్తమ ఉపాధ్యాయుడు ఏదైనా విషయాన్ని శిష్యులకు అర్థమయ్యే రీతిలో బోధించడానికి, దానిని ఎన్నో కోణాల నుంచి ఆవిష్కరిస్తాడు. సరిగ్గా అదే పనిచేస్తున్నది ఈ గ్రంథం. అందువలన ఇది సర్వకాలాలలో సమస్త జిజ్ఞాసువులకూ సహకరించేదనటం అతిశయోక్తి కాదు !

శ్రీ గురూజీ ఈ గ్రంథాన్నే ఎన్నుకోవటంలో ఒక ప్రత్యేకత కన్పిస్తుంది. సాహిత్య ప్రక్రియలలో ఆయన స్పృశించనిది లేదు. పిపీలికాది బ్రహ్మపర్యంతం వివరించే గ్రంథాలను ఎన్నుకొని, వాటిని అందరికీ అర్థమయ్యే రీతిలో తనదైన శైలిలో అందించాలని ఆయన కోరిక. శ్రీ లలితా సహస్రనామ బోధామృత లహరి, పాతంజల యోగసూత్ర బోధామృతలహరి, శ్రీమదాంధ్ర భగవద్గీత, శ్రీ నిర్వహణ గీత, శ్రీ ఆత్మనిర్వహణ గీత, 8 ముఖ్య ఉపనిషత్తుల తెలుగుసేత, Upanishads-Golden Secrets, Light rays of Upanishads, శంకర బోధామృతలహరి, బ్రహ్మసూత్ర బోధామృతలహరి వంటివన్నీ వారు తమ దృష్టికోణంతో దర్శించి రచించినవే ! Upanishads-Golden Secrets అనే ఆయన రచనకు మాకిద్దరికి ఆప్తులు, పరమాత్మీయులు అయిన బ్రహ్మశ్రీ శలాక రఘునాథ శర్మ గారు ఉత్తమ ఆంధ్రీకరణము చేసినారు.

ఈ విధముగా ప్రస్థానత్రయ చైతన్య రసాన్ని ఆస్వాదించి మరియు అనుభూతినంది అందరికీ అందించిన శ్రీ గురూజీ వరంగల్లులోని మా గృహమునకు వచ్చినపుడు వారికి మా తాతగారు శ్రీ వెంపటి అమ్మన్నశాస్త్రి గారి (శ్రీ సదానందేంద్ర సరస్వతీ స్వామి వారి) మహావాక్య రత్న ప్రభావళి ప్రతిని అందించటము జరిగినది. దానిని చూచి చదివిన వెంటనే వారికి మహావాక్య రత్నావళి పైన, శ్రీ వెంపటి అమ్మన్నశాస్త్రి గారి పైన, వెంపటి పరివారము, హరి పరివారము పైన అత్యంత గౌరవము, ఆదరము, అభిమానము కలిగినవి. అందువలననే 108 ఉపనిషత్తుల సారభూతమైన ఈ 'మహావాక్య రత్న ప్రభావళి'ని గురూజీ ఎన్నుకొన్నారు. ఈ రత్న ప్రభావళిలో లేని 33 ఉపనిషత్తుల నుండి ఒక్కొక్క మహావాక్యము ఎన్నుకొని వాటికి అర్థము ఆయనయే సమకూర్చినారు. ఆ విధముగా మొత్తము 108 ఉపనిషత్తుల సారము మనకు లభించినది.

అంతేకాక సర్వ (20) ప్రకరణముల సార వాక్యములు, సర్వ (108) ఉపనిషత్తుల సారవాక్యములు అర్థముతో పాటు కూడా ఆయన అందించినారు. తద్వారా "సర్వోపనిషత్సారామృత లహరి"ని మనకు అందిస్తున్నారు. ఈ విధంగా అన్ని ఉపనిషత్తులను గురించి కూడా తెలుగు వారికి అందించిన సౌభాగ్యము గురూజీకి దక్కింది !

ఎంతో ఉదార బుద్ధితో వారి ఇతర గ్రంథాల వలెనె ప్రచురించి ఉచితంగా జ్ఞాన వితరణ చేస్తున్న శ్రీ గురూజీ దంపతులకు వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యైశ్వర్యాలను ప్రసాదించాలని, ఇతోధికంగా గ్రంథ రచన చేసి ఆర్ష ధర్మాన్ని ప్రచారం చేసే శక్తిని వారికి ప్రసాదించాలని ఆ 'పరాశక్తి'ని ప్రార్థిస్తున్నాను. శ్రీ గురూజీ శ్రద్ధాసక్తులకు శతసహస్ర వందనాలు !

ఓరుగల్లు
2-6-2017

-హరి శివకుమార్



శ్రీ గణేశ వందనము

శ్రీకార రూపమై వెలుగువాని
గణములపతియై నిర్వహించువాని
బుద్ధిసిద్ధులు సహితమై దర్శనమిచ్చువాని
వినాయకునికి నాయకునికి నమస్సులిడుదు

శ్రీ సరస్వతి వందనము

శ్రీ మంత్రపురిని దీవించు శారదమ్మ
గౌతమీతటిన వెలసిన బ్రహ్మరాణి
విజ్ఞాన వివేక సంపదలు మాకొసగు తల్లి
విద్యా సరస్వతీదేవికి నతులనిడుదు

శ్రీ గురుపరంపర వందనము

శ్రీ వాణీపతికి వందనంబు లిడుచు
శ్రీ లక్ష్మీపతికి వేయి నతుల నిడుచు
శ్రీ శైలజాపతికి నమస్కారమ్ము లిడుచు
శ్రీ పరబ్రహ్మకు ప్రణామమ్ము లిడుచు
శ్రీ వేదవ్యాస బాదరాయణ మహర్షులకు ప్రణతు లిడుచు
శ్రీ శంకరభగవత్పాదులకు శిరము వంచి
శ్రీ రామచంద్రేంద్ర సరస్వతి స్వాములకు నమోవాకంబులిడుచు
శ్రీ సదానందేంద్ర సరస్వతి స్వాములకు మనస్సుమములిచ్చి
శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములకు అంజలి ఘటించి
శ్రీ అద్వయానంద భారతి స్వాములకు చేతులెత్తి
శ్రీ జనార్దనానంద సరస్వతి స్వాములకు దండంబు లిడుచు
శ్రీ గురువులందరకు నమస్సు లిడుదు



మహావాక్య రత్న ప్రభావళి

ఆంధ్ర టీకాతాత్పర్య వ్యాఖ్యాత

శ్రీ వెంపటి అమ్మన్న శాస్త్రి

(శ్రీ సదానందేంద్ర సరస్వతీ స్వామి)



సంపాదకులు :

వెంపటి విశ్వేశ్వర రావు

డా॥ హరి శివ కుమార్

1988

మహావాక్య రత్న ప్రభావళి

ఆంధ్ర టీకాతాత్పర్య వ్యాఖ్యాత

శ్రీ వెంపటి అమ్మన్న శాస్త్రి

ధర : **30-00**

ప్రతులకు :

వెంపటి విశ్వేశ్వరరావు


అడ్వకేట్, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్,

గవర్నర్‌పేట, విజయవాడ - 520 002.

ముద్రణ :

వెంకటరమణ బుక్ ప్రింటర్స్

వరంగల్-506 002.



ఈ గ్రంథము తిరుమల తిరుపతి దేవస్థానం వారి
"ధార్మిక గ్రంథ ప్రచురణ సహాయనిధి" నుండి ఇచ్చిన
రూ. 7500/-ల ఆర్థిక సహాయముతో ముద్రింపబడినది.

గ్రంథ సమర్పణము

మహావాక్యరత్నోత్పత్తి స్థాన సూచికా గ్రంథావసరమును గూర్చి జంధ్యాల గౌరీనాథ శాస్త్రుల వారును నేనును వారు లోకాంతరగతులగుటకు సుమారు వారము దినముల క్రిందట ప్రస్తావించితిమి గనుకను, వారికి నుపాధి సమాప్త్యవస్థ లేకుండ సంభవమైనది గనుకను, ఈ గ్రంథము వారికి సమర్పించదలచి, ఈక్రింద వ్రాయు విధమున వారికి సమర్పణము చేయడమైనది.

కృష్ణయజుశ్శాఖీయులైనట్టియు, వేదాంత శాస్త్రమునందు విద్వాంసులయినట్టియు, బెజవాడయను వ్యావహారిక నామము గల కృష్ణాతీర విజయవాడ నగర తీర్థవాసులయినట్టియు, పరమ భాగవతోత్తములయి నట్టియు, అపరోక్షజ్ఞానవంతులయి బ్రహ్మ సాక్షాత్కారమునొంది జీవన్ముక్తులయి అనంతరము విదేహముక్తులయినట్టియు, పూర్వము హూణవిద్యా విషయమందు గూడ బి.యె. యను బిరుదాంకము నొందినట్టియు, కృష్ణా జిల్లా న్యాయ సభాగ్రగణ్యవాదులలో నొకరైనట్టియు,

జంధ్యాల గౌరీనాథ శాస్త్రులు


అను వ్యావహారికనామధేయధారులకు, వారి యందు నాకుండు అత్యంత గౌరవశల్క సూచకోప హారముగ, నాచే రచియింపబడిన ఈ మహావాక్యరత్న ప్రభావళి యను గ్రంథరాజమును అత్యాదరముతో నిందు మూలముగా నివేదించుచుంటిని.

సిద్ధార్థి నామ సంవత్సర మాఘ బహుళ చతుర్దశీ
బుధవారము - మహా శివరాత్రి
18-2-1920

అత్యంత మిత్రుండును
బంధువుడనయిన
వెంపటి అమ్మన్న
శ్రీ సదానందేంద్ర సరస్వతీ స్వామి



ఓం



శ్రీమతి, శ్రీ వెంపటి వెంకాయమ్మ- అమ్మన్న శాస్త్రి గారు

(శ్రీ సదానందేంద్ర సరస్వతీ స్వామి)



శ్రీమతి, శ్రీ వెంపటి లలితాత్రిపురసుందరి-విశ్వేశ్వర రావు



శ్రీమతి, శ్రీ హరి శ్రీవల్లి – శివకుమార్

ఆముఖము

ఈ పుస్తక రచయిత నా పితామహుడు శ్రీ వెంపటి అమ్మన్న శాస్త్రి గారు. వీరిది ఋగ్వేదము – ఆశ్వలాయన సూత్రము. ఆంగీరస–అంబరీష–యవనాశ్వ ఋషులయిన హరితస గోత్రము. వీరు వెలనాటి వైదికులు. వీరి కుమారుడు శ్రీధర శాస్త్రిగారు బెజవాడలో ఉద్యోగస్థులు కావటం వల్ల అమ్మన్న శాస్త్రి గారు ఎక్కువ కాలం బెజవాడలోనే ఉండేవారు. చివరకు బెజవాడలోనే బ్రహ్మీభూతులైనారు.

ఈ 'మహావాక్య రత్నావళి' అన్న గ్రంథాన్ని శ్రీ రామచంద్ర ప్రభువు తమ ఉత్తమ దూత అయిన శ్రీ ఆంజనేయ స్వామికి ఉపదేశించినట్లు ఒక ఐతిహ్యమున్నది. అష్టోత్తర శతోపనిషత్తులలోని మహావాక్య రత్నాలను సంపుటీకరించి ఆంజనేయస్వామికి ఉపదేశించటం వలన అది "మహావాక్య రత్నావళి" అని ప్రసిద్ధికెక్కింది. ఈ మహావాక్యరత్నావళిని అందరికీ అర్థమవటానికిగాను శ్రీ సింహంభట్ల నరసింహశాస్త్రి గారు తెలుగులోకి అనువదించారు. అలాగే కురుషాం సంస్థానాధీశ్వరుడైన శ్రీ రాజా షైరిచర్ల వీరభద్రరాజు బహద్దూరు గారి అభీష్టానుసారం శ్రీ పులుగుర్తి నరసింహామాత్యులు కూడా ఆంధ్రీకరించారు. కానీ మా తాతగారు విశేష కృషి చేసి ప్రతిమహావాక్యమూ ఏ వేదంలోనిదో ఏ ఉపనిషత్తులోనిదో వివరించటమే కాక, ఆ మహావాక్యాలకు ప్రతి పదార్థతాత్పర్యవ్యాఖ్యలను కూడా వ్రాసి ఆ రత్నాల కాంతిని ఇనుమడింప చేయడం వల్ల దీనికి "మహావాక్యరత్న ప్రభావళి" అన్న పేరు అన్ని విధాలా తగి ఉన్నది.

శ్రీ అమ్మన్న శాస్త్రి గారు గొప్ప యోగి కూడా. తమ యోగాభ్యాసంతో సింధునదీ తీరవాసులైన "హవిర్యాజి"అనే అంగుష్ఠమాత్ర సిద్ధపురుషుని అనుగ్రహానికి పాత్రులయ్యారు. హవిర్యాజి గారు ఆయనకు మాత్రం దర్శనమిచ్చేవారట. శ్రీ అమ్మన్న శాస్త్రి గారు ఆ అశరీరునితో సంస్కృతంలో మాట్లాడటం చూసినవారు మొన్న మొన్నటి వరకూ ఉండేవారు. ఆ సిద్ధ పురుషుని కృప వల్ల సిద్ధించిన "చిచ్చిదాష్టోత్తర శతనామావళి" కూడా ఈ గ్రంథం చివర పొందుపరుచబడి ఉన్నది. ఆ సిద్ధనామావళి అద్వైత ప్రబోధకమై ముక్తి సాధకమై ఉన్నది. అమ్మన్న శాస్త్రి గారు అవసానకాలంలో సన్న్యసించి విదేహ శరీరులయ్యారు. వారికి ఆతురసన్న్యాసాన్ని కూడా ఆహవిర్యాజి గారే ఇచ్చారని పెద్దలు చెప్పేవారు.

ఈ గ్రంథరాజాన్ని మా తాత గారు కీ॥శే॥ శ్రీ జంధ్యాల గౌరీనాథ శాస్త్రి గారికి అంకితమిచ్చారు. గౌరీనాథ శాస్త్రి గారు న్యాయవాదిగా లౌక్యములో ప్రఖ్యాతులే కాక, ఆర్షవిద్యలోనూ అసమాన పాండిత్యం గడించారు. శ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి గారు కూడా గౌరీనాథ శాస్త్రి గారి వద్ద సూత్రభాష్యాధ్యయనం చేసినట్లు తమ స్వీయచరిత్రలో చెప్పుకొన్నారు. అలాంటి గౌరీనాథశాస్త్రి గారు నా భార్య లలితకు పితామహులు. అమ్మన్న శాస్త్రి గారు, గౌరీనాథ శాస్త్రి గారు ఒకరినొకరు "బావగారు" అని పిలుచుకొనేవారు. అందువల్ల ఈ "మహావాక్యరత్న ప్రభావళి"కి గౌరీనాథశాస్త్రిగారెంత తగినవారో వేరే చెప్పనక్కర లేదు.

మా తండ్రి గారు శ్రీ వెంపటి శ్రీధర శాస్త్రి గారు 30 ఏప్రిల్ 1950వ తేదీన స్వర్గస్థులయ్యారు. ఆ తరువాత ఈ గ్రంథాన్ని చక్కగా నిర్దుష్టంగా ముద్రించాలని అనుకున్నాను. కానీ అనివార్యకారణాల వల్ల ఆ పనిని సాహసించలేకపోయాను. ఈనాటికి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహం వల్ల నా చిరకాలవాంఛ

సిద్ధించింది. ఈ కార్యాన్ని చక్కగా నిర్వహించిన మా అల్లుడుగారు చి॥ హరి శివకుమార్‌కు గురుకృప కలిగి సర్వాభీష్టములూ నెరవేరవలెనని ఆశీర్వదిస్తున్నాను. ఈ కార్యక్రమములో అతనికి సహకరించిన మా అమ్మాయి చి॥ శ్రీవల్లికి, మనుమలు విజయ-శ్రీకృష్ణ-శ్రీనివాస కుమారులకు భగవదనుగ్రహము కలుగుగాక అని ఆశీర్వదిస్తున్నాను.

ఈ పుస్తక ప్రచురణకు దయతో రూ. 7,500/-లు ఉదారముగా ఇచ్చి సహకరించిన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఈ సందర్భంలో మాకు నిధులను సకాలంలో అందించి సహకరించిన శ్రీ కాట్రగడ్డ సుబ్బారావు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఈ పుస్తకాన్ని చక్కగా సకాలంలో ముద్రించి ఇచ్చిన శ్రీ వేంకటరమణ బుక్ ప్రింటర్స్ వరంగల్ వారికి కృతజ్ఞతలు.

ఈ పుస్తక ప్రచురణలో ప్రత్యక్షంగాను పరోక్షంగాను సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు.

పాఠకలోకం ఈ పుస్తకాన్ని అర్థవంతంగా చదివి, బ్రహ్మానందం పొంది, పరబ్రహ్మానుసంధానంతో అజ్ఞానం నుంచీ సంసారక్లేశాల నుంచి విముక్తులై ముక్తులు కావాలని ఆకాంక్షిస్తున్నాను.

సర్వం శివం భూయాత్

విభవ ఆశ్వీయుజ పౌర్ణమి
24-10-1988

ఇట్లు
వెంపటి విశ్వేశ్వర రావు



అంతర్ముఖము

మహావాక్యరత్న ప్రభవము :

ఐహికాముష్మిక జ్ఞానప్రదమైన వేదము ఋక్–యజుర్–సామ–అథర్వణ బేదాలతో నాలుగు శాఖలుగా ప్రచారంలో ఉన్నది. అందులో ఋగ్వేదం 21 శాఖలుగాను, యజుర్వేదం 109 శాఖలుగాను, సామవేదం 1000 శాఖలుగాను, అథర్వణ వేదం 50 శాఖలుగాను, మొత్తం 1180 శాఖలుగా విభజింపబడినాయి. ఒక్కొక్క శాఖకు ఒక్కొక్క ఉపనిషత్తు చొప్పున, అన్ని ఉపనిత్తులు కూడా ఉన్నాయి. వాటిలో సారతరమైన 108ని మాత్రం శ్రీరామచంద్రుడు తన భక్తాగ్రగణ్యుడైన హనుమంతునికి ఉపదేశించటం వల్ల ఇప్పుడు లోకంలో 108 ఉపనిషత్తులు మాత్రమే సుప్రసిద్ధములై ఉన్నాయి.

ఈ 108 ఉపనిషత్తులలోను ఋగ్వేదగతమైనవి – 10 ; యజుర్వేదగతమైనవి – 51 (శుక్ల యజుర్వేదం – 19 + కృష్ణ యజుర్వేదం – 32); సామవేదగతమైనవి – 16; అథర్వణవేదగతమైనవి – 31. వీటిలో మాండూక్యానికి గౌడపాదాచార్యులు, దశోపనిషత్తులకు శ్రీశంకర భగవత్పాదులు, 108 ఉపనిషత్తులకు విద్యారణ్య యతీంద్రులు వ్యాఖ్యానాలు వెలియించారు.

ఈ 108 ఉపనిషత్తులలో చిట్టచివరిదైన ముక్తికోపనిషత్తులో ఆ ఉపనిషత్తుల విశేషాలు. వాటికి పఠింపవలసిన శాంతులు వివరంగా చెప్పబడినాయి. ముముక్షువులకు ఒక్క మాండూక్యమే చాలునట ! దానివలన జ్ఞానంకలగనప్పుడు ద్వాదశోపనిషత్తులు, వానివల్లనూ దృఢజ్ఞానం కలగకపోతే 32 ఉపనిషత్తులు, కేవల విదేహముక్తికి 108 ఉపనిషత్తులు చదవాలని ముక్తికోపనిషత్తులోనే చెప్పబడింది. ఏయే ఉపనిషత్తులకు ఏయే శాంతులో కూడా అందులో చెప్పబడింది.

శ్రీరామచంద్రుడు 108 ఉపనిషత్తుల నుండి 1008 సారభూతమైన వాక్యాలను ఏరి హనుమంతునికి రత్నాలహారంగా ఇవ్వటం వలన దీనికి 'మహావాక్య రత్నావళి' అనే వ్యావహారిక నామము సుప్రసిద్ధమైనది. దీనిని గురించి ఒక పురాణగాథ ప్రచారంలో ఉన్నది. శ్రీరామచంద్రుడు తన పట్టాభిషేక సమయంలో మహావిద్వాంసులకు భక్తులకు పారితోషికాలిస్తూ, హనుమంతునికి మాత్రం ఏమీ ఇవ్వలేదట. అది గమనించిన సీత హనుమంతునికి ఏమీ ఇవ్వకపోవటానికి కారణమేమని అడిగిందట. అందుకు శ్రీరాముడు ఆయనకేమిచ్చినా ప్రయోజనం ఉండదని వారింప ప్రయత్నించాడట. అయినా చివరకు సీతాదేవి బలవంతం పైన ఒక నవరత్నహారాన్ని ఇచ్చాడట. కాని హనుమంతుడు ఆ రత్నాలహారంలోని ఒక్కొక్క రత్నాన్ని పగలకొట్టసాగాడట. అది చూచిన సీత తనమాట దక్కించని హనుమంతుని నిందించిందట. అప్పుడు హనుమంతుడు – 'అమ్మా ! ఈ హారంలోని ఏ ఒక్క రత్నంలోనైనా రామనామం కానీ, పరమార్థతత్త్వం కానీ ఉంటుందేమో అని అట్లా చేసి చూశాను. కానీ అవన్నీ కేవలం వట్టి మెరపురాళ్లే'అని సమాధానం చెప్పాడట. అది గమనించిన శ్రీరామచంద్రుడు చతుర్వేదోపనిషన్మహావాక్యరత్నావళి అనే ఈ 1008 రత్నాల హారాన్ని తన భక్తాగ్రణికి ప్రసాదించాడట. అందులోని ప్రతివాక్యరత్నంలోను పరమాత్మతత్త్వమును, అక్కడక్కడ రామనామములును కనిపించగా హనుమంతుడు సంతుష్టుడై పరమాత్మానుసంధానం పొందాడట! అందుకే ఈ మహావాక్యాలలో మధ్యమధ్య 'రామ' నామం కూడా కనిపిస్తూ ఉంటుంది.

ఈ రత్నాలహారంలో వజ్రాలపతకంలాగా నాలుగు వేదాల నుంచి గ్రహించిన నాలుగు ప్రసిద్ధ మహావాక్యాలు పొదగబడి ఉన్నాయి. వాటిలో 'ప్రజ్ఞానం బ్రహ్మ' అనేది ఋగ్వేదానికీ, 'అహం బ్రహ్మాస్మి' అనేది యజుర్వేదానికీ, 'తత్త్వమసి' అనేది సామవేదానికీ 'అయమాత్మా బ్రహ్మ' అనేది అథర్వణవేదానికి చెందినవి. ఈ నాలుగు వాక్యాలు చక్కగా అనుసంధానం చేసుకొంటేనే బ్రహ్మసాక్షాత్కారం కలుగుతుంది. అయితే ఇతర 1004 వాక్యాలూ ఆ అనుసంధానానికి అత్యంత సహకారులు అవుతాయి. సంసారతమస్సును పోగొట్టడానికి ఈ మహావాక్య విచారము సూర్యబింబంవంటిదనటం అతిశయోక్తి కాదు.

మహావాక్యరత్న ప్రభావళి వైశిష్ట్యము :

ఈ మహావాక్యములలో కొన్నింటిని సంపూర్ణంగా గ్రహించటానికి పూర్వోత్తర సందర్భశోధనం అత్యావశ్యకము. అలాంటి శోధనకు ఆ మహావాక్యరత్నోత్పత్తి స్థానం తెలిస్తే కానీ సాధ్యపడదు. ఆ శోధనను సుకరంచేసే సదుద్దేశ్యంతో శ్రీ వెంపటి అమ్మన్న శాస్త్రిగారు విశేష ప్రయత్నం చేసి, 10, 15 వాక్యాలకు తప్ప మిగిలిన వాటన్నింటికీ ఉత్పత్తి స్థానమైన వేదాలను, ఉపనిషత్తులను, తదంతర్భాగమును సాధించి వివరించారు. ఇందుకుగాను వారు ఈ 108 ఉపననిషత్తులనూ 5 సార్లు క్షుణ్ణంగా పఠించారట. ఈ సాధనకు వారికి 1½ సంవత్సరాలు విశేష కృషి చేశారట. తమ ప్రయత్నాన్ని సామాన్య ప్రజలకు కూడా ఉపయోగపడేటట్లు చేయటానికి గాను మిత్రుల ప్రోత్సాహంపైన తామే స్వయంగా టీకాతాత్పర్యాలను కూడా వ్రాశారట. ఈ ప్రయత్నంలో వారికి శ్రీ పలుగుర్తి నరసింహాచార్యుల వారి 'సుప్రభ' అనే వ్యాఖ్యాన గ్రంథం బాగా సహకరించిందట. మహావాక్యరత్నోత్పత్తి స్థానాలను తెలపటమేకాక, వాటి అర్థతాత్పర్యాలను అందులోని విశేషాలను వ్యాఖ్యానించే ఈ గ్రంథంలాంటిది మరొక గ్రంథంలేదు కనుక, విద్వజ్జనులకు ఇది మహోపకారి అనటంలో సందేహం లేదు.

మహావాక్య విభాగము :

ఈ మహావాక్యరత్నావళిలోని వాక్యాలు సామాన్యవాక్యాలనీ, అర్థాంతిక వాక్యాలనీ రెండు విధాలుగా ఉన్నాయి. సామాన్యవాక్యం అంటే ఋక్కు యొక్క గానీ శ్లోకం యొక్క కానీ భాగం కాకుండా ప్రత్యేకంగా స్వతంత్ర వాక్యమైనది. ఉదాహరణకు

"సర్వం ఖల్విదంబ్రహ్మ తజ్జలానితి శాంత ఉపాసీత" వంటివి. ఇవి ప్రతి ప్రకరణ ప్రారంభంలో కొన్ని ఉన్నాయి. మిగిలినవి అర్థాంతిక వాక్యములు. ఉదాహరణకు

"ఆత్మానంచే ద్విజానీయా దయమస్మీతి పూరుషః। కిమిచ్ఛ స్కస్యకామాయ శరీర మనుసంజ్వరేత్ ॥" అన్న శ్లోకంలోని రెండు వాక్యములు రెండర్థాంతిక వాక్యములు. ఈ రెండు రకాల వాక్యములూ కలిసి సార్థాంతిక మహావాక్యములని చెప్పబడుతున్నాయి. ప్రతి అధ్యాయంలోనూ సామాన్య మహావాక్యాలు ఎన్ని ఉన్నాయో క్రింది పట్టికలో తెలుస్తుంది. అవి అధ్యాయ ప్రారంభంలోనే ఉన్నాయి కనుక అవికాక మిగిలినవి అర్థాంతిక వాక్యములని గుర్తింపవచ్చును. ఆ మహావాక్య విభజన ఈ క్రింది విధంగా ఉన్నది.

మహావాక్య పఠనా విధానము :

ఈ మహావాక్యాలను చదివేటప్పుడు అవి ఏవేదానికి చెందినవో తెలుసుకొని దానికి చదువవలసిన శాంతిపాఠాలను ఆ మహావాక్యాలకు ముందు వెనక కూడా చదవాలి : ఆయా వేదాల శాంతిపాఠాలు ఈవిధంగా ఉన్నాయి.

		సామాన్య మహావాక్యములు	అర్థాంతిక మహావాక్యములు	సార్థాంతిక మహావాక్యములు
1.	విధి వాక్యములు	**14**	**52**	**66**
2.	బంధమోక్ష వాక్యములు	**9**	**22**	**31**
3.	అవిద్యన్నిందా వాక్యములు	**3**	**18**	**21**
4.	జగన్మిథ్యా వాక్యములు	**8**	**25**	**33**
5.	ఉపదేశ వాక్యములు	**4**	**50**	**54**
6.	జీవబ్రహ్మైక్య వాక్యములు	**7**	**31**	**38**
7.	మనన వాక్యములు	**4**	**35**	**39**
8.	జీవన్ముక్తి వాక్యములు	**11**	**108**	**119**
9.	స్వానుభూతి వాక్యములు	**10**	**108**	**118**
10.	సమాధి వాక్యములు	**6**	**44**	**50**
11.	నానాలింగ స్వరూప వాక్యములు	**5**	**27**	**32**
12.	పుంలింగ స్వరూప వాక్యములు	**13**	**17**	**30**
13.	స్త్రీలింగ స్వరూప వాక్యములు	**2**	**10**	**12**
14.	నపుంసకలింగ స్వరూప వాక్యములు	**13**	**26**	**39**
15.	ఆత్మ స్వరూప వాక్యములు	**10**	**30**	**40**
16.	సర్వ స్వరూప వాక్యములు	**10**	**30**	**40**
17.	బ్రహ్మ స్వరూప వాక్యములు	**36**	**57**	**93**
18.	అవశిష్ట స్వరూప వాక్యములు	**2**	**34**	**36**
19.	ఫల వాక్యములు	**10**	**30**	**40**
20.	విదేహముక్తి వాక్యములు	**8**	**69**	**77**
				1008

ఋగ్వేదము మహావాక్య శాంతిపాఠము :

ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా । మనో మే వాచి ప్రతిష్ఠితమ్ । **ఆవిరావీర్మ ఏధి । వేదస్యమ ఆణీస్థః । శ్రుతం మే మా ప్రహాసీః । అనేనాధీతేన అహోరాత్రాన్ సందధామి । ఋతం వదిష్యామి । సత్యం వదిష్యామి । తన్మామవతు । తద్వక్తార మవతు । అవతు మాం । అవతు వక్తారం । ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ।**

తా॥ బ్రహ్మ విద్యను ప్రతిపాదించు గ్రంథ పాఠములో ప్రవర్తించు నావాక్కు నామనస్సున ప్రతిష్ఠింపబడినది అగుగాక ! నా మనస్సు నా వాక్కున ప్రతిష్ఠింపబడినది అగుగాక ! ఓ అవిర్భూతమగు బ్రహ్మ చైతన్యమా ! నా అవిద్యను పోగొట్టుచు ప్రకటితము కమ్ము. పరస్పరానుకూలములైన ఓ వాఙ్మనస్సులారా! బ్రహ్మవిద్యను ప్రతిపాదించినట్లు చదివెడి గ్రంథములోని అర్థజాతము నాచే మరువబడినది కాకపోవుగాక ! ఈ గ్రంథమును నేను రాత్రింబవళ్లు అధ్యయనము చేయుదును గాక ! నేను చదివెడి గ్రంథములోని పరమార్థమునే చెప్పెదను. యథార్థమునే చెప్పెదను. ఆ చెప్పబోవు బ్రహ్మతత్త్వము శిష్యుడనగు నన్ను రక్షించునుకాక ! ఆ బ్రహ్మతత్త్వము బోధకులగు నా ఆచార్యులను రక్షించుగాక! నన్నును నా ఆచార్యులను రక్షించుగాక ! ఆధ్యాత్మిక ఆదిభౌతిక ఆదిదైవిక తాపత్రయ శాంతియగు గాక!

1. శుక్లయజుర్వేద మహావాక్య శాంతి పాఠము :

ఓం పూర్ణమదః, పూర్ణమిదం, పూర్ణాత్పూర్ణముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణ మాదాయ పూర్ణమేవావశిష్యతే ॥ *ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ।*

తా॥ పరోక్షముగా బ్రహ్మముచే పూర్ణమైనదియు, పూర్ణముగానున్నట్లు కనిపించునదియునగు జగత్తును పరిపూర్ణమైన బ్రహ్మము అతిక్రమించుచున్నది. పూర్ణమైన బ్రహ్మము యొక్క పూర్ణత్వమును (అహం బ్రహ్మాస్మి యను భావమును) పొంది అసంగమైన కూటస్థ చైతన్యమే పరిపూర్ణ బ్రహ్మమై శేషించుచున్నది. తాపత్రయ శాంతి యగుగాక !

2. కృష్ణయజుర్వేద మహావాక్య శాంతి పాఠము :

ఓం - సహనావవతు - సహనౌభునక్తు - సహవీర్యం కరవావహై -
తేజస్వినావధీతమస్తు - మావిద్విషావహై ॥ *ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ।*

తా॥ ముందు పఠించబోవు పరబ్రహ్మవిద్య శిష్యాచార్యులమగు మా ఇద్దరినీ రక్షించుగాక ! మా ఇద్దరికీ పరబ్రహ్మానుభవమును కలుగజేయును గాక ! మా ఇద్దరికిని బ్రహ్మవిద్యానిమిత్తమైన సామర్థ్యము కలుగును గాక ! మాచే అధ్యయనము చేయబడినది తేజోవంతమగును గాక ! శిష్యాచార్యులమగు మా ఇద్దరికి ద్వేషము కలుగకపోవును గాక ! తాపత్రయ శాంతి యగు గాక !

3. సామవేద మహావాక్య శాంతి పాఠము :

అప్యాయంతు మమాంగాని, వాక్ ప్రాణ శ్చక్షుః శ్రోత్రమ్ । అథోబల
మింద్రియాణిచ సర్వాణి, సర్వ బ్రహ్మోపనిషదమ్, మాహం బ్రహ్మ నిరాకుర్యామ్ ।
మామా బ్రహ్మ నిరాకరోత్ । అనిరాకరణ మస్తు । అనిరాకరణం మే అస్తు । య
తదాత్మని నిరతే ఉపనిషత్సు ధర్మాః తే మయి సంతు తే మయి సంతు ।
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ।

తా॥ నా అవయవములును, వాక్కును, పాణియును, నేత్రమును, శ్రోత్రమును, అథోముఖవృత్తియందు సామర్థ్యము గల మనస్సును, అన్ని ఇంద్రియములును, తృప్తిని పొందుగాక ! వేదాంత ప్రతిపాద్యమైన బ్రహ్మస్వరూపము సకలమగును గాక ! నేను పరమాత్మను నిరాకరించకుందును గాక ! నన్నా పరమాత్మ నిరాకరించకుండును గాక ! నాకు ఆదరమగుగాక ! నాకు విశ్వాసము కలుగు గాక ! ఆ బ్రహ్మమందు ఆసక్తి గల నాకు ఉపనిషత్తులలో చెప్పబడిన ధర్మములు నిత్యమై ఉండును గాక ! తాపత్రయ శాంతి యగు గాక !

4. అథర్వవేద మహావాక్య శాంతి పాఠము :

ఓం భద్రం కర్ణేభి శ్రుణుయామ దేవాః, భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః । స్థిరై రంగై స్తుష్టువాంస

స్తనూభిః ర్వ్యశేమ దేవహితం యదాయుః॥ స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః – స్వస్తి నః పూషా విశ్వవేదాః, స్వస్తిన స్తార్క్ష్యో అరిష్టనేమి, స్వస్తినో బృహస్పతిర్దదాతు ॥ *ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ॥*

తా॥ ఓ దేవతలారా ! గురుశిష్యులము ముముక్షువులమూ అగు మేము చెవులచే మంగళకరమై మీ వాక్కులనే వినెదముగాక ! ఓ యజ్ఞ దేవతలారా ! మీ మంగళకరమైన రూపములనే మా కన్నులార చూచెదము గాక ! దృఢమైన అవయవములచే స్తోత్రమును చేయుచున్నవారమగుచు, మా ఆయువును దేవతలకు ప్రియమగునట్లు చేసెదము కాక ! దిగంతవిశ్రాంతకీర్త కలిగి సకలయాగభోక్తయైన ఇంద్రుడు మాకు శుభము నిచ్చుగాక ! సర్వజ్ఞుడైన సూర్యుడు శ్రేయస్సును కలిగించు గాక ! శుభంకరుడైన గరుత్మంతుడు మాకు శుభముల నిచ్చుగాక ! దేవగురువైన బృహస్పతి మాకు మంగళప్రదుడగును కాక ! తాపత్రయ శాంతి యగు గాక !

అష్టోత్తరశతోపనిషత్ క్రమసూచిక :

ఈ మహావాక్యరత్నావళిలోని వాక్యాలకు ఉత్పత్తి స్థానాలను చూపినప్పుడు, వేదముతోపాటు ఆ ఉపనిషత్ క్రమసంఖ్య కూడా ఇవ్వటం జరిగింది. ఆ క్రమసంఖ్య ఈక్రింద ఇచ్చిన సూచికానుసారంగా ఉన్నది.

1. ఈశావాస్య (శు.య.)	**2.** కేన (సామ)
3. కఠ (కృ.య.)	**4.** ప్రశ్న (అథర్వ)
5. ముండక (అథర్వ)	**6.** మాండూక్య (అథర్వ)
7. తైత్తరీయ (కృ.య.)	**8.** ఐతరేయ (ఋగ్వేద)
9. ఛాందోగ్య (సామ)	**10.** బృహదారణ్యక (శు.య.)
11. బ్రహ్మ (కృ.య.)	**12.** కైవల్య (కృ.య.)
13. జాబాలి (శు.య.)	**14.** శ్వేతాశ్వతర (కృ.య.)
15. హంస (శు.య.)	**16.** ఆరుణిక (సామ)
17. గర్భ (కృ.య.)	**18.** నారాయణ (కృ.య.)
19. పరమహంస (శు.య.)	**20.** అమృతబిందు (కృ.య.)
21. అమృతనాద (కృ.య.)	**22.** అథర్వశిర (అథర్వ)
23. అథర్వశిఖ (అథర్వ)	**24.** మైత్రాయణి (సామ)
25. కౌషీతకీ బ్రాహ్మణ (ఋగ్వేద)	**26.** బృహజ్జాబాల (అథర్వ)
27. నృసింహతాపనీ (అథర్వ)	**28.** కాలాగ్ని రుద్ర (కృ.య.)
29. మైత్రేయ (సామ)	**30.** సుబాల (శు.య.)
31. క్షురిక (కృ.య.)	**32.** మంత్రిక (శు.య.)

33. సర్వసార (కృ.య.)
34. నిరాలంబ (శు.య.)
35. శుకరహస్య (కృ.య.)
36. వజ్రసూచిక (సామ)
37. తేజోబిందు (కృ.య.)
38. నాదబిందు (ఋగ్వేద)
39. ధ్యానబిందు (కృ.య.)
40. బ్రహ్మవిద్య (కృ.య.)
41. యోగతత్త్వ (కృ.య.)
42. ఆత్మబోధ (ఋగ్వేద)
43. నారదపరివ్రాజక (అథర్వ)
44. త్రిశిఖీ బ్రాహ్మణ (శు.య.)
45. సీత (అథర్వ)
46. యోగచూడామణి (సామ)
47. నిర్వాణ (ఋగ్వేద)
48. మండలబ్రాహ్మణ (శు.య.)
49. దక్షిణామూర్తి (కృ.య.)
50. శరభ (అథర్వ)
51. స్కంద (కృ.య.)
52. మహానారాయణ (అథర్వ)
53. అద్వయతారక (శు.య.)
54. రామరహస్య (అథర్వ)
55. రామతాపనీ (అథర్వ)
56. వాసుదేవ (సామ)
57. ముద్గల (ఋగ్వేద)
58. శాండిల్య (అథర్వ)
59. పైంగల (శు.య.)
60. భిక్షుక (శు.య.)
61. మహా (సామ)
62. శారీరక (కృ.య.)
63. యోగశిఖ (కృ.య.)
64. అవధూత (శు.య.)
65. సన్న్యాస (సామ)
66. పరమహంస (అథర్వ)
67. అక్షమాలిక (ఋగ్వేద)
68. అవ్యక్త (సామ)
69. ఏకాక్షర (కృ.య.)
70. అన్నపూర్ణ (అథర్వ)
71. సూర్య (అథర్వ)
72. అక్షి (కృ.య.)
73. అధ్యాత్మ (శు.య.)
74. కుండిక (సామ)
75. సావిత్రి (సామ)
76. ఆత్మ (అథర్వ)
77. పాశుపతబ్రహ్మ (అథర్వ)
78. పరబ్రహ్మ (అథర్వ)
79. అవధూత (కృ.య.)
80. త్రిపురతాపనీ (అథర్వ)
81. దేవీ (అథర్వ)
82. త్రిపుర (ఋగ్వేద)
83. కఠ (కృ.య.)
84. భావన (అథర్వ)
85. రుద్రహృదయ (కృ.య.)
86. యోగకుండలీ (కృ.య.)
87. భస్మజాబాల (అథర్వ)
88. రుద్రాక్షజాబాల (సామ)

89. గణపతి (అథర్వ)	**90.** దర్శన (సామ)
91. తారసార (శు.య.)	**92.** మహావాక్య (అథర్వ)
93. పంచబ్రహ్మ (కృ.య.)	**94.** ప్రాణాగ్ని హోత్ర (కృ.య.)
95. గోపాలతాపని (అథర్వ)	**96.** కృష్ణ (అథర్వ)
97. యాజ్ఞవల్క్య (శు.య.)	**98.** వరాహ (కృ.య.)
99. శాట్యాయనీయ (శు.య.)	**100.** హయగ్రీవ (అథర్వ)
101. దత్తాత్రేయ (అథర్వ)	**102.** గారుడ (అథర్వ)
103. కలిసంతరణ (కృ.య.)	**104.** జాబాలి(సామ)
105. సౌభాగ్యలక్ష్మి (ఋగ్వేద)	**106.** సరస్వతీరహస్య (కృ.య.)
107. బహ్వృచ (ఋగ్వేద)	**108.** ముక్తిక (శు.య.)

ప్రకరణ విభాగము :

వాస్తవానికి ఇందులోని ప్రకరణాలు 13 మాత్రమే. కాని, ఇందులోని 11వ ప్రకరణము 'అష్టవిధస్వరూప వాక్యములు' అనేది – 8 ప్రకరణాలుగా విడివిడిగా లెక్కించటం వల్ల మొత్తం 20 ప్రకరణాలు అయినాయి. ఇది పఠనాసౌలభ్యం కోసం చేసినట్లుగా కనిపిస్తున్నది.

విషయ వివేచనము :

ముముక్షువైన జ్ఞాని తానే బ్రహ్మమని తెలుసుకోవటానికి ఆచరింపవలసిన విధులను, అనుసరింపవలసిన విధానాలను వివరించేవి, విధి వాక్యములు. జ్ఞాని తాను బ్రహ్మమని గ్రహించక, దేహాదులను తానేయని అనుకొనటం బంధము ; ఆ అభిమానం నశించటం మోక్షము. అంతేకాక ఈ జగత్తులో వివిధ రకాలుగానున్న బంధాలను నశింపచేసుకోవటమే మోక్షము ; వానిని వివరించేవి బంధమోక్ష వాక్యములు. అజ్ఞాని లక్షణాలను. వాటి నివృత్తి విధానాలను తెలిపేవి అవిద్యన్నిందా వాక్యములు. ఈ జగమంతా మిథ్యయని సహేతుకంగా నిరూపించేవి జగన్మిథ్యా వాక్యములు. ఆ తరువాత "తత్త్వమసి" – ఆ బ్రహ్మమే నీవని తెలిసికొమ్మని ఉపదేశించేవి ఉపదేశ వాక్యములు. బ్రహ్మమే మాయోపాధిని గ్రహించి ఈశ్వరుడనియు, అవిద్యోపాధిని గ్రహించి జీవుడనియు, ఆ మాయ – అవిద్యలను వదలగా జీవేశ్వరాది భేదంలేక బ్రహ్మ మొక్కటే ఉంటుందని చెప్పేవి జీవబ్రహ్మైక్యవాక్యములు. జ్ఞాని కాదలచినవాడు నిత్యమూ మననం చేయవలసిన విషయాలను వివరించేవి మనన వాక్యములు. జీవన్ముక్తుని లక్షణాలను తెలిపేవి జీవన్ముక్తి వాక్యములు. నేను ఆత్మారాముడను, ఆదిమధ్యాంత శూన్యుడను, నిర్వికల్పుడను, నిరీహుడను, నిత్య శుద్ధుడను, సచ్చిదానందుడను – అని తనను తాను తెలిసికొనేటట్లు చేసేవి స్వానుభూతి వాక్యములు. సమాధి స్థితి అంటే ఏమిటో చెప్పేవి సమాధి వాక్యములు. ఈ జగత్తులోని సమస్త విషయాలు ఆ అఖండ బ్రహ్మస్వరూపాలే అని చెప్పేవి నానాలింగ స్వరూప వాక్యములు. పరిపూర్ణుడు, ఆనంద రసఘనుడు, శుద్ధుడు, శాంతుడు, నిర్వికారుడు, శాశ్వతుడు – అని పుంలింగ శబ్దాలతో అఖండ

బ్రహ్మస్వరూపాన్ని అభివర్ణించేవి పుంలింగ శబ్ద వాక్యములు అట్లాగే – మహా త్రిపురసుందరి జ్ఞానస్వరూపిణి, సచ్చిదానందలహరి, సర్వసంకల్పరహితా – అని స్త్రీలింగపరంగా అభివర్ణించేవి స్త్రీలింగవాక్యములు. సత్యం, నిత్యం, శుద్ధం, బుద్ధం, ముక్తం, పరిపూర్ణం – అని నపుంసక లింగ శబ్దాలతో బ్రహ్మము నభివర్ణించేవి నపుంసక లింగ వాక్యములు. ఆత్మస్వరూపాన్ని వివరించేవి ఆత్మస్వరూప వాక్యములు. వాస్తవానికి బ్రహ్మపదార్థము అనుభవైక వేద్యమైనదేకాని, శబ్దాలలో చెప్పదగినది కాదు. కాని బోధ కొరకు బ్రహ్మము ఎలా ఉంటుందో చెప్పటానికి చేసిన ప్రయత్నమే సర్వస్వరూప – బ్రహ్మస్వరూప వాక్యములు. పైన చెప్పిన వివిధ విధానాలలోకి రాకుండా మిగిలిపోయిన వాక్యాల సమాహారమే అవశిష్ట వాక్యములు. ఈ విధంగా సమస్తమూ బ్రహ్మమని తెలిసికొన్నవాడు బ్రహ్మమే అవుతాడని ఫలమునుపదేశించేవి ఫలవాక్యములు. బ్రహ్మమైన వానికి జీవుడు – ఈశ్వరుడు అన్న భేదం ఉండదనీ, ఆ భావనకలవాడు అభ్యాసి మాత్రమే అనీ, ఆ భావన నశించినవాడు విదేహముక్తుడని చెబుతూ, ఆ విదేహముక్తుని లక్షణాలను వివరించి చెప్పేవి విదేహముక్తి వాక్యములు. ఈ విధంగా పరబ్రహ్మము యొక్క పరిపూర్ణ స్వరూపాన్ని వేయి విధాలుగా వివరించినాయి ఈ మహావాక్యాలు.

విశేషాలు :

ఈ మహావాక్యాలలో నిగూఢంగా ఉండి తెలుసుకోవలసిన విషయాలు ఎన్నో ఉన్నాయి. వాటన్నింటినీ శ్రీ వెంపటి అమ్మన్న శాస్త్రి గారు తమ వ్యాఖ్యలో వివరించారు. వాటిని కుండలీకరణాలలో ఉన్న వాక్యములలో చూస్తే వివరంగా తెలుస్తుంది. అవి : కుండలినీ యోగము (1–14); ధ్యాన విధానము (1–35,36,37); ఈషణత్రయము (1–60); ప్రాణాయామము (1–61,62,63,64,65,66); ఓంకార స్వరూపము (3–7,8), హంసమంత్రము (6–28,29,30); బ్రహ్మోపదేశము (6–31,32,33,34); అవధూత (8–53,54,55,56); అహం బ్రహ్మాస్మి మంత్రము (9–108,113,114,115,116,117,118); సమాధిస్థితి (10–5,6); మహాత్రిపుర సుందరి (13–2,3,4,5); తారకము (17–6); రామశబ్దము (6–31,32,33,34), (9–10), (15–18), (17–78,79) గురుప్రాశస్త్యము (1–14, 5–22, 8–5, 10–5).

ఇవికాక ఇందులో ఉన్న సాంకేతికపదాలు, ఈ గ్రంథాంతంలో ఉన్న 'సంకేత పదానుక్రమణిక'లో చూపబడ్డాయి. వాటిని గురించిన వివరాలను గ్రంథంలో ఆయాచోట్ల చూసుకోవచ్చును.

ఈ మహావాక్యములలో ఒకటి విస్పష్టంగా కనిపిస్తుంది. అదేమిటంటే బ్రహ్మవేత్త కావటానికి సర్వసంగపరిత్యాగి కానక్కరలేదని. సంసారియైనా బ్రహ్మనిష్ఠుడయిన మనస్సుగలవాడు బ్రహ్మవేత్తలలో శ్రేష్ఠుడట (8–12,13,14,15), లౌకికమైన లంపటాలు గల సన్న్యాసియైనా పూజనీయుడు కాడు.

లోకంలో ఉన్న విద్యలన్నింటిలో చాలా క్లిష్టమైనది బ్రహ్మవిద్యయే ! అందుకనే ఏదైనా తేలికైన విషయాన్ని కూడా అర్థంచేసుకోకపోతే– "ఇదేమైనా బ్రహ్మవిద్యా తెలియకపోవటానికి?" – అని అనటం లోకరీతి. అలాంటి క్లిష్టమైన విషయాలను కూడా సుబోధకం చేయటానికిగాను, అతి సులభమైన ఉపమానాలతో అవి సుస్పష్టం చేయబడినాయి. ఉదాహరణకు– (ఎ) మాలిన్యాలు లేని ఉప్పుగడ్డ నీటిలో ఐక్యమైనట్లు, కామాది వికారాలు లేని స్వచ్ఛమైన మనస్సు పరమాత్మయందైక్యమవుతుంది (10–3). (బి) మంచు నశింపగా ఆకాశము స్వచ్ఛమైనట్లు, సంకల్పముతో కూడిన మనస్సు నశించుచుండగా నిర్మలమైన

సత్యజ్ఞానానందమైన బ్రహ్మము ప్రకాశించుచుండును (14-38,39). (సి) నదులు సముద్రంలో కలిసేటప్పుడు తమ నామరూపాలు విడిచి సముద్రంలో కలిసిపోవునట్లు బ్రహ్మజ్ఞాని నామరూపాత్మకమైన జగత్తు నుండి ముక్తుడై ఆత్మయందైక్యము నొందుతాడు (19-18,19). (డి) పాము తనచే విడువబడిన పొర ఏమవుతున్నను దానిని స్మరింపనట్లు, జ్ఞాని తాను బ్రహ్మమని ఎరుగక తన శరీరమేమవుతున్నను దానిని స్మరింపడు (20-4).; (ఇ) బ్రహ్మము కన్న ఇతర మేదియు లేదు ఉన్నట్లు తోచినచో అది ఎండమావిలోని జలంలాగా మిథ్యమే అవుతుంది. (20-76,77).

ఈ విధంగా, అతిగహనమైన విషయాలు కూడా సర్వసామాన్యమైన ఉపమానాలతో సుబోధకంగా చేయబడినాయి. కనక, అతిగహనమైన ఈ బ్రహ్మవిద్యను అందరికీ అర్థమయ్యేటట్లు చెప్పటమే ఈ మహావాక్యముల ధ్యేయంగా కన్పిస్తుంది. అలాంటి ప్రయత్నానికి తెలుగులో ప్రతిపదార్థము, తాత్పర్యములతో పాటు అవసరమైన చోట్ల చక్కని విపులవ్యాఖ్యలు కూడా వ్రాసి, అందరి మన్ననలకు పాత్రులయి ధన్యులయ్యారు శ్రీ వెంపటి అమ్మన్న శాస్త్రి గారు.

ఈ మహావాక్యాలని ఎక్కడ ఉన్నాయో తేలికగా వెతుక్కోవటానికి వీలుగా ఈ గ్రంథాంతంలో "మహావాక్యరత్నానుక్రమణిక" ఒకటి అక్షర క్రమంలో కూర్చబడింది. మహావాక్యం ప్రారంభపదాన్ని అనుసరించి, దాని ప్రక్కన ఇచ్చిన వాఖ్య సంఖ్య అధారంగా, దానిని గురించిన అన్ని వివరాలను తెలుసుకోవచ్చు.

ముముక్షువులు కాగోరినవారు ఈ గ్రంథాన్ని చక్కగా అధ్యయనం చేసి, అజ్ఞానాంధకారం నుంచీ సంసార బంధాలనుంచీ ముక్తులవుతారని ఆశిస్తున్నాను.

విభవ దీపావళి అమావాస్య
9-11-1988


-డా॥ హరి శివ కుమార్



ఓం


ఓమహం సచ్చిదానందం ద్వైతాభావోపలక్షితం ।
శివం ప్రశాంత మమృతం శుద్ధం బ్రహ్మైవ కేవలం ॥

ఓం నమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యాసంప్రదాయకర్తృభ్యో వంశర్షిభ్యో నమో గురుభ్యో నమో మహద్భ్యః। సర్వోపప్లవరహితః । ప్రజ్ఞానఘనః । ప్రత్యగర్థో బ్రహ్మైవాహమస్మి బ్రహ్మైవాహమస్మి ।



మహావాక్య కళేబరము

శ్లో॥ విధ్యంఘ్రిర్బంధముగ్గుల్ఫో హ్యవిద్వద్దేహజంఘకః ।
జగన్మిథ్యాజానుదేశ స్తూపదేశోరుదేశకః ।
బ్రహ్మాత్మైక్యకటీదేశో విద్వన్మననాభికః ।
జీవన్ముక్తాఖ్యదహరః స్వానుభూతికరద్వయః ।
స్వసమాధిస్కంధదేశః స్వస్వరూపాఖ్యకంధరః ।
ఫలభూతమహావాక్య ఫాలోవై దేహమస్తకః ।
ఏవంవిధ్యాద్యదేహాంత మహావాక్యకళేబరః ।
వస్తుతోనిర్విశేషాత్మా త్రిపాన్నారాయణోఽస్మ్యహం ।
యన్మహావాక్యసిద్ధాంతం ముక్తచిత్తైకగోచరం ।
వాసు దేవేంద్రసంజ్ఞం తం నౌమి సర్వాత్మకం మహః ॥



పరబ్రహ్మణే నమః
సద్గురవే నమః

మహావాక్య రత్న ప్రభావళి

1. విధివాక్య ప్రకరణము

(1) 1.1. సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి శాంత ఉపాసీత
(సామ; 9-ఛాందోగ్య-3-14)

టీ. ఇదం సర్వం-**ఈ జగమంతయును ;** బ్రహ్మఖలు-**బ్రహ్మమే;** తజ్జలాని-**తజ్జలాని;** ఇతి-**అని;** శాంతః-**మనోవికారములేనివాడై;** ఉపాసీత-**ఉపాసించవలయును.**

తా॥ పంచజ్ఞానేంద్రియములు, పంచ కర్మేంద్రియములు, మనస్సు అను పదునొకండింద్రియముల చేతను, యుక్తిచేతను, శాస్త్రము చేతను తెలియబడు యావత్తు దృశ్యమయిన జగత్తునూ ఇదం శబ్దము చేత చెప్పియున్నారు. ఈ జగత్తు బ్రహ్మమని చెప్పగా, బ్రహ్మముగాని జగత్తు బ్రహ్మమెట్లగునని శంక కలుగును. సద్వస్తువైన బ్రహ్మమున భ్రాంతిచే గల్పించబడిన జగత్తు భ్రాంతినాశమున మిథ్యకాగా, భ్రాంతితోనున్నప్పుడు జగత్తని యూహింపబడినది ఇప్పుడు బ్రహ్మమగుచున్నదని నిశ్చయింపవలెను. త్రాడును జూచి యది త్రాడనుకొనక దానిని మరియొకటియయిన పాముగా (అనగా రజ్జుసర్పన్యాయముగా) తలచి భీతినొంది పిదప వస్తువిచారమున పాముకాదని యెఱిగి భ్రాంతితో జూచిన యీ పామంతయును త్రాడేయని నిశ్చయించి నటుల సమస్త జగమును బ్రహ్మమని యీ వాక్యమున జెప్పబడెను. ఆరోపింపబడిన పామునకు త్రాడెట్టు ఆధారమయ్యెనో, భ్రాంతి యెట్లుకారణమయ్యెనో, యటులే కార్యమయిన జగత్తునకు మాయ కారణమై బ్రహ్మమధిష్ఠానమైయున్నది. ఇట్లు కారణములేని కార్యమును అధిష్ఠానములేని భ్రాంతియు నుండదని యూహింపవలెను. మార్పునొందక బ్రహ్మము జగద్రూపముగా తోచుచున్నందుననది బ్రహ్మము యొక్క వివర్తమనబడును. ఇటుల జగద్రూపము నిశ్చయించుట వివర్తవాదమనబడును. మాయయే లేనిది గాన మాయాకార్యమయిన జగత్తును లేనిదానిగ నింద్రజాలమువలె నూహింపవలయును. వస్తువిచారమున భ్రాంతియును భ్రాంతికార్యమైన సర్పమును మిథ్యలయినటులను త్రాడు శేషించి నటులను జ్ఞానమును మాయయు మాయాకార్యమైన జగత్తును మిథ్యకాగా నధిష్ఠానమైన పరిపూర్ణ బ్రహ్మమే శేషించును. కాన జగత్తు బ్రహ్మమనబడెను. “తజ్జలాని” - తజ్జనాత్-దాని వలన పుట్టినది అగుటవల్ల నుండి, తల్లత్వాత్-దాని యందు లయించునది అగుట వల్ల నుండి, తన్నిష్ఠత్వాత్-దాని యందు నిష్ఠ (స్థితి) గలిగియుండుట వల్ల నుండి (అనగా) బ్రహ్మము వలన గలిగి, బ్రహ్మమునందు లీనమై ఆ బ్రహ్మమందే నిష్ఠగలది కావున “తజ్జలాని” యనబడును (దృశ్యము). బుద్బుదములు

సముద్రమందు బుట్టి సముద్రమందు లీనమై సముద్రమందు స్థితిగలిగియున్న చందమున దృశ్యమైన యీ జగమంతయు బ్రహ్మమందు పుట్టి బ్రహ్మమందు లీనమై బ్రహ్మమందే నిష్ఠగలదియై యుంటున్నది. బ్రహ్మముకన్న నితరమెద్దియును లేదని శాంతుడై అనగా మనోవికారములేనివాడై బ్రహ్మనిశ్చయము చేయవలెను.

"తజ్జలాని" యను దానికి తజ్జలాన్ అని ఛాందోగ్యోపనిషచ్ఛంకర భాష్యము నందు వ్రాయబడి యందుకర్థము వ్రాయబడెను. అదియును జూడవలెను.

(2) 1.2. ఆత్మానమేవ వేదాహం బ్రహ్మాస్మీతి
(శు.య. 10-బృహదారణ్యక 1-4-10)

టీ. అహం-**నేను;** బ్రహ్మ-**బ్రహ్మమును;** అస్మి-**అగుచున్నాను;** ఇతి-**ఈతీరున;** ఆత్మాన మేవ-**తననే;** వేద-**తెలిసికొనుచున్నాడు.**

తా॥ బ్రహ్మమే బుద్ధివృత్తులకు సాక్షియై సంవిద్రూపమున ప్రతి దేహమునందునున్నది. అసంవిత్తే (తెలివి) నేనను శబ్దమునకు వాచకమైయున్నది. కావున బ్రహ్మమనగా నెక్కడనోయుండునని యూహింపక తానే బ్రహ్మమని తననే గురూపదేశమున దెలిసికొనవలెను.

(3) 1.3. ఆత్మావా అరే ద్రష్టవ్య శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యః
(శు.య. 10-బృహదారణ్యక-అ4-బ్రా4 అ6-బ్రా5)

టీ. అరే-**ఓమైత్రేయీ;** ఆత్మావా-**ఆత్మయే;** ద్రష్టవ్యః-**(మిథ్యారూపజగన్నిరసరపూర్వకమగు జ్ఞానదృష్టిచే) చూడదగినది;** శ్రోతవ్యః-**(వేదాంత వాక్యములచే) వినదగినది;** మంతవ్యః-**(యుక్తులచే) మననము చేయదగినది;** నిదిధ్యాసితవ్యః-**ధ్యానముచే పొందదగినది.**

తా॥ ఆత్మసాక్షాత్కారమునకు వేదాంతశ్రవణ మనన నిదిధ్యాసనములు చేయవలయుననియు ఇతర వృత్తిని విడువవలయుననియు దెలియునది.

(4) 1.4. మహత్పదం జ్ఞాత్వా వృక్షమూలే వసేత్
(శు.య; 30-సుబాల-ఖం 13-1)

టీ. మహత్పదం-''మహద్భిర్యత్పద్యతే తన్మహత్పదం''-**మహాత్ములగు బ్రహ్మవిదులచే నేదిపొందబడుచున్నదో యది మహత్పదము.దానిని;** జ్ఞాత్వా-**తెలిసి;** వృక్షమూలే-**చెట్టు మొదట;** వసేత్-**నివసింపవలెను.**

తా॥ ఇచట "వృక్షమూలే" అన్నియున్నందుదు వనమందనిగాని బ్రహ్మమందని గాని అర్థము చెప్పదగియున్నది. "వనమంద"ని చెప్పినప్పుడు వృక్షమునకు ఉపలక్షణముచేత (అఖండార్థేఖండః; ఖండార్థేఅఖండః-యావత్తుకునొక భాగము, నొకభాగమునకు యావత్తును) వనమని

చెప్పదగియున్నది. లేక సంసారవృక్షము నెక్కక దానికి మూలమైన బ్రహ్మమందేయని నర్థము చెప్పదగియున్నది. కాబట్టి బ్రహ్మము నెఱిగిన పిదప గృహాదులందాసక్తి లేక సన్న్యాసియై యేకాకియై వనమందుండవలయును అనిగాని లేక బ్రహ్మమునెఱిగిన పిదప వైషయిక సుఖదుఃఖములను ఫలములను బొందక బ్రహ్మమందే సర్వదా ధ్యాస గలవాడై మఱియొక దాని నాశింపక యుండవలెనని భావము.

(5) 1.5. సచ్చిదానందమాత్మానమద్వితీయం బ్రహ్మభావయేత్

(సామ; 36-వజ్రసూచిక)

టీ. సత్-**కాలత్రయమునను బాధింపబడనిదియు (సత్యమైనది);** చిత్-**ఇతర సహాయములేక తనంతటతానే ప్రకాశించుచు, సర్వమును దెలిసికొనునదియు (జ్ఞానమైనది);** ఆనందం-**నిరతిశయప్రేమ స్వరూపమైనదియునగు;** ఆత్మానం-**ఆత్మను,** అద్వితీయం-**తనకంటె రెండవదిలేనిదగు,** బ్రహ్మ-**బ్రహ్మముగా;** భావయేత్-**భావింపవలెను.**

తా॥ 'సత్యంజ్ఞానమనంతం బ్రహ్మ' యని బ్రహ్మస్వరూపము వేదాంతమునందు చెప్పబడియున్నది. ఈ జ్ఞానము పరోక్షము. ఆత్మయును సత్యజ్ఞానానందమని చెప్పుటచే బ్రహ్మము-ఆత్మయు ఒకటియని తెలియవలెను. బ్రహ్మమేయుపాధులను ప్రవేశించుటచే నాత్మయనబడును (ప్రత్యగాత్మ). ఈ ఆత్మకు సత్యజ్ఞానానంద స్వరూపము సిద్ధించుట యనుభవమున దెలియనగును. ప్రతి దేహమందును బుద్ధివృత్తులకు సాక్షిగానుండు సంవిత్తు (తెలివి) ప్రత్యగాత్మయనబడును. జాగ్రదవస్థయందు శబ్ద స్పర్శరూపరస గంధములను విషయములు నానావిధములుగా నుండుటవలన వేఱువేఱుగా గ్రహింపబడుచున్నవి. వాని నెఱుగు సంవిత్తుమాత్ర మేకరూపముగానున్నందున భేదింపబడకయున్నది. విషయములవలె సంవిత్తు భేదింపబడదు. స్వప్నావస్థయందును భేదింపబడకయున్నది. విషయములవలె సంవిత్తు భేదింపబడదు. స్వప్నావస్థయందును విషయములు నానావిధములుగా నుండుటవలన వేఱువేఱుగా గ్రహింపబడుచున్నవి. అక్కడను సంవిత్తు మాత్ర మేక రూపముగ భేదింపబడకయున్నది. జాగ్రదవస్థయందలి దృశ్యములు స్థిరములు, స్వప్నావస్థయందలి దృశ్యములస్థిరములునగుట జేసి రెండవస్థలకును భేదము గలదు. సుషుప్తి యందు తమోరూపముగనున్న యజ్ఞానము సంవిత్తుచే నెఱుంగబడుచున్నది. ఆయెఱుగబడుట నిద్ర నుండి లేచినపుడు స్మృతికి వచ్చుచున్నది. అనుభవించని విషయము స్మృతికి రాదు. అనుభవింపబడినదే స్మృతికి వచ్చును. కాన సుషుప్తి యందజ్ఞానము సంవిత్తుచే నెఱుగబడుట నిక్కము. అక్కడ సంవిత్తు మాత్ర మేకరూపముగ భేదింపబడకయున్నది. ఇటు లొకయవస్థయందున్నటుల మఱియు రెండవస్థయందుండక దృశ్యములు బాధింపబడుట వలన నసత్యములగుచున్నవి. అవస్థాత్రయమందును బాధింపబడక సంవిత్తున్నందున నది సత్యమగును. కావున నదిసత్తనబడును. విషయములు తెలియబడునవి. తెలిసికొనునవి కానందుననవి జడములన బడును. ఇతర సహాయములేక తనంతట

ప్రకాశించుచు సర్వము నెఱుగుచున్నందున సంవిత్తు జ్ఞానమనబడును కావున నది చిత్తనబడును. ఉపాధియందుండు నేనను శబ్దమునకు వాచ్యమై నాకెప్పుడును నాశము లేకుండుగాకయని ప్రేమ స్వరూపముగనున్నందున నానందమనబడును. ఇట్లే గతాగమ్యములైన మాసాబ్దయుగకల్పములందును సంవిద్రూపమగు నాత్మ యుత్పత్తినాశములులేక స్వయంప్రకాశమానమైయున్నది పరబ్రహ్మము నిట్టిదే గావున ప్రత్యగాత్మ బ్రహ్మలకు వేదాంతమునందైక్యము బోధింపబడుచున్నది. ఆకాశ మనంతమైనను ఘటాద్యుపాధులనుండుటచే సాంతముగా గనబడునట్లు, ప్రత్యగాత్మ సాంతముగా గనబడుచున్నట్లున్న ననంతమైనదే. ఇట్లు సత్యజ్ఞానానందమైన యాత్మ యాలక్షణములే గల బ్రహ్మముకన్న వేఱుకాదు కావున నద్వితీయమని చెప్పబడును. ఇట్లనుభవమున దెలిసికొనుట యపరోక్ష జ్ఞానము. తానే బ్రహ్మమను నీజ్ఞానమున బ్రహ్మమగుచున్నాడు.

(6) 1.6. అహంబ్రహ్మాస్మీ త్యనుసంధానం కుర్యాత్

(శు.య.; 46-పైంగల-అ 3)

టీ. అహం-**నేను,** బ్రహ్మ-**బ్రహ్మము;** అస్మి-**అగుచున్నాను;** ఇతి-**అని;** అనుసంధానం-**యోజనము;** కుర్యాత్-**చేయవలెను.**

తా॥ బుద్ధివృత్తులకు సాక్షియై బ్రహ్మమే యహంశబ్దవాచ్యమైయున్నందున నేననగా జీవుడనిగాని, దేహమనిగాని, యంతఃకరణమనిగాని యనుకొనక బ్రహ్మమేయని యెల్లప్పుడును యోజింపవలయును.

(7) 1.7. సతద్జ్ఞ బాలోన్మత్త పిశాచవజ్జడవృత్యా లోకమాచరేత్

(సామ; 48-మండలబ్రాహ్మణ-బ్రా-5)

టీ. **నామరూపాత్మకమైన సృష్టికి పూర్వము సద్వస్తువైన యే బ్రహ్మము కలదో యా బ్రహ్మమే యిప్పుడు (సృష్టియైన తరువాత) తత్ అను పదముచే చెప్పబడుచున్నది, దానినెఱిగినవాడు తద్జ్ఞుడు.** సః తద్జ్ఞః-**ఆ బ్రహ్మజ్ఞాని,** బాలోన్మత్త పిశాచవత్-**బాలుడు, వెఱ్ఱివాడు పిశాచము వీనివలె;** జడవృత్యా-**జడవృత్తి చే;** లోకం ఆచరేత్-**లోకమందు సంచరింపవలెను.**

తా॥ జ్ఞాని సర్వజనులు సత్యంతాదరణీయములని యత్యాతురుతతో జూచు విషయములందు నిస్పృహగలవాడై లోకులు తనను జడుడనునటులాచరింపవలెను. సర్వజ్ఞుడయ్యును బాలోన్మత్త పిశాచముల చందమున సంచరించును.

(8) 1.8. బ్రాహ్మణ స్సమాహితో భూత్వా తత్త్వంపదైక్య మేవ సదా కుర్యాత్

(శు.య ; 59-పైంగల-8)

టీ. బ్రాహ్మణః-**బ్రహ్మజ్ఞాని;** సమాహితః-**స్వస్థ చిత్తముగలవాడు;** భూత్వా-**అయి;** తత్త్వంపదైక్య మేవ-తత్త్వంపద-**తత్పదవాచ్యుడగు నీశ్వరునకు; త్వంపదవాచ్యుడగు జీవునకు;** ఐక్యమేవ-**ఏకత్వమునే;** సదా-**ఎల్లప్పుడు;** కుర్యాత్-**చేయవలెను.**

తా॥ బ్రహ్మమును గురుముఖమున నెఱుగువాడు బ్రాహ్మణుడు-బ్రహ్మమునెఱిగిన యోగి యెల్లప్పుడు జీవేశ్వరైక్యానుసంధానమును చేయుచుండవలెనుగాని వాడు గొప్పవాడు వీడు తక్కువవాడను భేదబుద్ధితో నుండరాదు.

(9) 1.9. సర్వత్రాద్వైతబ్రహ్మబుద్ధిం కుర్యాత్

టీ. సర్వత్ర-**అంతటను;** అద్వైత బ్రహ్మబుద్ధిం-**అద్వితీయమైన బ్రహ్మ నిశ్చయమును;** కుర్యాత్-**చేయవలయును.**

తా॥ అంతటను బ్రహ్మముందక్క ఇతరమెద్దియును లేదని దృఢ నిశ్చయముతో నుండవలయును.

(10) 1.10. ఆశాంబరో ననమస్కారో నస్వాహాకారో నస్వధాకారో ననిందాస్తుతి ర్యాదృచ్ఛికో భవేత్
(శు.య.; 16-పరమహంస)

టీ. ఆశాంబరః-**దిగంబరుడును (మానాభిమానములు లేనివాడును);** న నమస్కారః-**నమస్కారము లేనివాడును (ఒకడు తనకు నమస్కరింపవలయును కోరికలేనివాడును);** నస్వాహాకార-**స్వాహాకారము లేనివాడును;** నస్వధాకారః-**స్వధాకారము లేనివాడును (స్వాహాస్వధావషట్కార గోచరమైన వైదికకర్మను విధ్యుక్తముగనభ్యసించిన వాడును);** ననిందాస్తుతిః-**నిందాస్తుతులులేనివాడును (లోకులు తన్ను స్తుతించినను నిందించినను వారియందలక్ష్యముకలవాడై);** యాదృచ్ఛికః-**యదృచ్ఛాపరుడును (దొరికిన దానితోతుష్టినొందువాడును);** భవేత్-**కావలయును.**

తా. జ్ఞాని బట్టలు మొదలైనవి కావలయునను భోగాపేక్షలేనివాడై, తనకొకడు నమస్కరింప వలయునను కోరికలేనివాడై, విద్యుక్తముగ వైదికకర్మను విడిచినవాడై, లోకనిందాస్తుతులందు లక్ష్యములేనివాడై యదృచ్ఛాలాభ సంతుష్టుడై యుండవలయును కాని వ్యామోహముకలవాడై యుండరాదు.

(11) 1.11. సర్వతస్స్వరూపమేవ పశ్యన్ జీవన్ముక్తి మవాప్య ప్రారబ్ధ ప్రతిభాసనాశపర్యంతం స్వరూపానుసంధానేన వసేత్
(అధర్వ; 43-నారదపరివ్రాజక)

టీ. సర్వతః-**అంతటను;** స్వరూపమేవ-**పరమాత్మ రూపమునే;** పశ్యన్-**చూచుచు;** ప్రారబ్ధ

ప్రతిభాసనాశ పర్యంతం-**ప్రారబ్ధ ప్రతిభాసము నాశమగుదాక (స్థూలశరీరము నశించుట ప్రారబ్ధక్షయము);** స్వరూపానుసంధానేన-**బ్రహ్మానుసంధానముచే;** జీవన్ముక్తిం-**జీవన్ముక్తిని;** అవాప్య-**పొంది;** వసేత్-**నివసింపవలయును.**

తా. తానే బ్రహ్మమని జగత్తు మిథ్యయని ఖేదమోదములనొందక జీవించి స్థూలశరీరముతో నుండుట జీవన్ముక్తి. జ్ఞానికి ప్రారబ్ధమున్నటుల పరులు తలచెదరు కాని జ్ఞానితలపడు. ఆత్మజ్ఞానమున కర్మమే నశించును. కావున జ్ఞానికి ప్రారబ్ధము ప్రారబ్ధప్రతిభాసమనబడును. **ప్రతిభాసమనగా లేనిదియున్నటుల కనబడుట.**

(12) 1.12. స్వరూపానుసంధానం వినాన్యథాచార పరో నభవేత్

(అధర్వ; 43-నారదపరివ్రాజక)

టీ. స్వరూపానుసంధానం-**పరమాత్మానుసంధానము (తాను పరమాత్మయేయని యోచించుట);** వినా-**విడిచి;** అన్యథా-**మఱియొకతీరైన;** ఆచార-**ఆచారమందు;** పరౌ-**ఆసక్తుడు;** నభవేత్-**కాగూడదు.**

తా. తాను పరమాత్మయని అనుసంధానమును చేయుటను మాని యితర దేవతల నుపాసింప గూడదని యభిప్రాయము.

(13) 1.13. వేదాన్త శ్రవణం కుర్వ న్యోగం సమారభేత్

(అధర్వ; 58-శాండిల్య)

టీ. వేదాంత-**ఉపనిషత్తుల యొక్క;** శ్రవణం-**వాక్యార్థాను సంధానమును;** కుర్వన్-**చేయుచు;** యోగం-**అస్పర్శయోగమను పేరు గల నిర్వికల్ప సమాధిని;** సమారభేత్- **ఆరంభింప వలయును.**

తా. వేదాన్త వాక్యార్థమును వినుచు నూరకుండక, నిర్వికల్పసమాధి సిద్ధింప ప్రయత్నింప వలయును. యోగమనగా నిర్వికల్ప సమాధియైన యస్పర్శయోగమనుటకు "అస్పర్శయోగోనామైష దుర్దర్శ స్సర్వయోగిభిః" అని గౌడపాదవాక్యము గలదు.

(14) 1.14. ఆకుంచనేన కుండలిన్యా కవాటముద్ఘాట్య మోక్షద్వారం విభేదయేత్

(అధర్వ; 58-శాండిల్య-అ1)

టీ. ఆకుంచనేన-**గుదస్థానమందలి యపానమును పైకిలాగుటచేతను;** కుండలిన్యా-**కుండలినీ శక్తిచే;** కవాటం-**బ్రహ్మనాడియైన సుషుమ్నా కవాటమును;** ఉద్ఘాట్య-**తెఱచి;** మోక్షద్వారం-**మోక్షద్వారమైన బ్రహ్మరంధ్రమును;** విభేదయేత్-**భేదింపవలెను.**

తా. రహస్యప్రదేశమున ముక్తాసనమున గూర్చుండి రేచరపూరకములు మాని గుదస్థానమందలి యపానమును లాగవలయును. అట్లులాగి కుంభించుటచే నాభికి తిర్యగ్భాగముగ

నథోముఖముగ నుండు కుండలినీశక్తి మేల్కొనును. కుండలినీ శక్తి మేల్కొనిన కుంభకస్థితినుండగా వాయువు బహిఃప్రచారము మాని విశుద్ధచక్రముదాటి వెనుకకు తిరిగి సుషుమ్నా నాడిని తెఱచి, యందు సంరించును. అప్పుడు మనః ప్రచారమణిగియుండును. పిదప బ్రహ్మరంధ్రమును భేదించి వాయువుతో గూడి మనస్సు చిదాకాశమున లీనమగును. గురుకటాక్షమునగాని యిది సంప్రాప్తించదు.

(15) 1.15. యచ్ఛే ద్వాఙ్మనసి ప్రాజ్ఞస్తద్యచ్ఛేదజ్ఞాన ఆత్మని

(16) 1.16. జ్ఞానమాత్మని మహతి నియచ్ఛేత్తద్యచ్ఛేచ్ఛాన్త ఆత్మని

(కృ.య; 3-కథ-అ 1-వ 3)

టీ. ప్రాజ్ఞః-**బ్రహ్మాత్మైక్యమున గలిగిన చిత్తైకాగ్రత ప్రజ్ఞయనబడును. ఆప్రజ్ఞగలవాడు ప్రాజ్ఞుడు; అనగా బ్రహ్మజ్ఞాని;** వాక్-**వాగాదీంద్రియములను;** మనసి-**మనసునందు;** యచ్ఛేత్-**నియమింపవలయును;** తత్-**ఆమనసును;** జ్ఞానఆత్మని-**నిశ్చయాత్మకమైన బుద్ధియందు;** యచ్ఛేత్-**నియమింపవలయును;** జ్ఞానం-**ఆ బుద్ధిని;** మహతీ-**గొప్పదియైన;** ఆత్మని-**ప్రత్యగాత్మయందు;** తనియచ్ఛేత్- **నియమింపవలయును;** తత్-**ఆప్రత్యగాత్మను;** శాంత ఆత్మని-**నిర్వికారమైన పరబ్రహ్మమున;** నియచ్ఛేత్-**నియమింపవలెను.**

తా. ఇంద్రియములను విషయములందు దగులనీయక వానిని వానికధికారియైన మనసునందే యుంచవలయును. సంకల్పరూపమైన మనస్సును నిశ్చయరూపము గలుగుటకై నిశ్చయాత్మకయైన బుద్ధియందు గూర్పవలయును. ఇతరనిశ్చయములు గలుగ నీక "అహం బ్రహ్మాస్మి" అను నిశ్చయము గలుగుటకై యాబుద్ధిని ప్రత్యగాత్మయందు కూర్చవలయును. ఆట్లు గూర్చి ప్రత్యగాత్మయే పరబ్రహ్మమని యెఱిగి నిర్వికారముగా నిర్వికల్పముగా నుండవలయును.

(17) 1.17. ఆత్మానంచే ద్విజానీయా దయమస్మీతిపూరుషః

(18) 1.18. కిమిచ్ఛన్కస్యకామాయ శరీర మనుసంజ్వరేత్

(శు.య; 66-శాట్యాయనీయ; 10-బృహదారణ్యక-అ 6))

టీ. పూరుషః-**పురుషుడు;** అయం-**ఈయాత్మ;** అస్మీతిః-**అగుచున్నాని;** ఆత్మానం-**తనను;** విజానీయాచ్ఛేత్-**తెలిసికొనునేని;** కిమిచ్ఛన్-**ఏభోగమునుకోరుచు;** కస్య-**ఏభోక్త యొక్క;** కామాయ-**కోరిక కొరకు;** శరీరం-**దేహమునుగూర్చి;** అను సంజ్వరేత్-**తపించవలయును.**

తా. పురుషుడు స్వయంప్రకాశ స్వరూపుడయిన యాత్మయే తానని యెఱిగిన పిమ్మట నెవరి నిమిత్తము దేనికొఱకు పరితపించును? పరమార్థదశయందు భోగ్యభోక్తృ స్వరూపమైన ద్వైతము మిథ్యయగును గాన నాత్మస్వరూపుడగు తాను నిరతిశయ తృప్తిచే దేనిని గూర్చియు

పరితపించదు.

(19) 1.19. తమేవ ధీరో విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత బ్రాహ్మణః

(20) 1.20. నామధ్యాయేద్బహూన్ శ్చబ్దాన్వాచో విగ్లాపనం హి తత్

(కృ.య; 68-వరాహ; అ-4; శు.య; 10-బృహదారణ్యక-అ 6; అధర్వ; 30-అన్నపూర్ణ-అ 4)

టీ. ధీరః-**ఇంద్రియనిగ్రహము కలిగిన;** బ్రాహ్మణః-**బ్రహ్మవేత్త;** తమేవ-**ఆయాత్మనే;** విజ్ఞాయ-**తెలిసికొని;** ప్రజ్ఞాం-**చిత్తైకాగ్రతను;** కుర్వీత-**సంపాదించవలయును;** బహూన్-**అనేకములైన;** శబ్దాన్-**శబ్దములను;** నానుధ్యాయేత్-**పఠింపగూడదు;** తత్-**ఆ పఠనము;** వాచః-**వాగీంద్రియమునకు;** విగ్లాపనం- **శ్రమమగును;** హి-**నిశ్చయము.**

తా. ఆత్మస్వరూపమెఱిగినవాడు నిర్వికల్పసమాధి సిద్ధింప బ్రయత్నింపవలయునుగాని యాత్మస్వరూపము నెఱిగించు శాస్త్రముల జదివిన లాభములేదు. అనుభవములేక యటు చదువుట నోటికి శ్రమమేగాని వేఱుగాదు.

(21) 1.21. యతో నిర్విషయస్యాస్య మనసో ముక్తిరిష్యతే

(22) 1.22. అతో నిర్విషయం నిత్యం మనః కార్యం ముముక్షుణా

(కృ.య; 20-అమృతబిందు; అధర్వణం; త్రిపురాతాపినీ)

టీ. యతః-**ఏకారణమున;** నిర్విషయస్య-**నిర్విషయమైన (విషయాసక్తిలేని);** అస్యమనసః-**ఈమనస్సుకు;** ముక్తిః-**మోక్షము;** ఇష్యతే-**ఇచ్ఛయింపబడుచున్నదో;** అతః-**ఆకారణమున;** ముముక్షుణా-**మోక్షేచ్ఛ గలవానిచే;** నిత్యం-**ఎల్లప్పుడు;** మనః-**మనస్సు;** నిర్విషయం-**నిర్విషయమునుగానే;** కార్యం-**చేయదగినది.**

తా. నిర్విషయమైన మనసుకు మోక్షము కలుగుచున్నది. కావున మోక్షమందు కోరకిగలవాడు మనసును విషయములందు దగులనీక యుండవలెను.

(23) 1.23. చిత్త మేవహి సంసార స్తత్ప్రయత్నేన శోధయేత్

(శు.య; 66-శాట్యాయనీయ; కృ.య.; 98-వరాహ; సామ; 24-మైత్రాయణీ)

(24) 1.24. దృశ్యం హ్యదృశ్యతాం నీత్వా బ్రహ్మకారేణ చిన్తయేత్

(కృ.య; 37-తేజోబిందు)

టీ. చిత్త మేవహి-**చిత్తమే నిశ్చయముగ;** సంసారః-**సంసారము;** తత్-**దానిని (అచిత్తమును);** ప్రయత్నేన-**ప్రయత్నమున;** శోధయేత్-**శోధించవలయును;** దృశ్యంహి-**చూడబడు విశ్వమును;** అదృశ్యతాం-**దృశ్యముకానిదానిగ;** నీత్వా-**గడపి (నిశ్చయించి);** బ్రహ్మకారేణ-**బ్రహ్మ స్వరూపమున;** చింతయేత్-**చింతింపవలయును.**

తా. చిత్తమే సంస్కారము, ఆచిత్తమును వృత్తులులేనివానిగ ప్రయత్నమున చేయవలయును. దృశ్యమును దాని కధిష్ఠానమయిన బ్రహ్మముగా నెంచి దృశ్యముగా నెంచకుండవలయును.

(25) 1.25. మాయాకార్య మిదం భేద మస్తిచే ద్బ్రహ్మభావనం
(26) 1.26. దేహోఽహమితి దుఃఖీచే ద్బ్రహ్మాహమితి నిశ్చను
(కృ.య; 37-తేజోబిందు)

టీ. మాయాకారం-**మాయచే కల్పించబడిన;** ఇదం భేదం-ఈ **దృశ్యభేదము;** అస్తిచేత్-**ఉన్నదే;** బ్రహ్మభావనం-**అది బ్రహ్మమని తలంచవలెను;** అహం-**నేను;** దేహఇతిచేత్-**దేహమని తలచునేని;** దుఃఖీ-**దుఃఖవంతుడగును;** అహం-**నేను;** బ్రహ్మేతి-**బ్రహ్మమని;** నిశ్చను-**నిశ్చయింపుము.**

తా. ఈ దృశ్యభేదము మాయాకార్యముగాన మిథ్యయగుచున్నది. ఆ భేదము కనపడెనేని దానిని బ్రహ్మముగా నూహింపవలయును. దేహమే తానని తలచిన యెడల నా దేహధర్మములను తనయందారోపించుకొని దుఃఖవంతుడగును. కావున తానే బ్రహ్మమని యెఱుగవలెను. తాను బ్రహ్మమని యెఱిగిన సమస్త దుఃఖ నివృత్తియగును.

(27) 1.27. హృదయగ్రంథి రస్తిత్వే ఛేదనే బ్రహ్మచక్రకం
(28) 1.28. సంశయే సమనుప్రాప్తే బ్రహ్మనిశ్చయ మాప్నుయాత్
(కృ.య; 37-తేజోబిందు)

టీ. హృదయగ్రంథిః-**హృదయమున ముడివంటి యజ్ఞానము;** అస్తిత్వే-**ఉండగా;** ఛేదనే-**దానిని ఛేదించుటయందు;** బ్రహ్మచక్రకం-**బ్రహ్మచక్రము నియోగింపవలయును;** సంశయే-**సందేహము;** సమనుప్రాప్తే-**సంప్రాప్తించుచుంగా;** బ్రహ్మనిశ్చయం-**బ్రహ్మమను నిశ్చయమును;** ఆప్నుయాత్- **పొందవలెను.**

తా. హృదయముననున్న ముడివంటి యజ్ఞానమును ఛేదించుటకు బ్రహ్మజ్ఞాన చక్రమును ప్రయోగింపవలెను. బ్రహ్మమా జగత్తాయను సందేహము గలుగునప్పుడు బ్రహ్మమని నిశ్చయించవలయును.

(29) 1.29. విజ్ఞేయాఽక్షరతన్మాత్రో జీవితం చాతిచంచలం
(30) 1.30. విహాయ శాస్త్రజాలాని యత్సత్యం తదుపాస్యతాం
(శు.య; 59-పైంగల-అ 3)

టీ. అక్షరతన్మాత్రః-**అక్షరస్వభావుడయిన కూటస్థుడు (ప్రత్యగాత్మ);** విజ్ఞేయః-**తెలిసికొనదగినవాడు;** జీవితంచ-**ఆయుష్కాలమును;** అతిచంచలం-**మిక్కిలి చంచలమయినది;** శాస్త్రజాలాని-**శాస్త్రసమూహములను;** విహాయ-**విడిచి;** యత్-**ఏది;** సత్యం-**సత్యమో;** తత్-**అది;** ఉపాస్యతాం- **ఉపాసింపబడుగాక.**

తా. ఆయుష్కాలము మిక్కిలి అస్థిరమయినది. నాశములేని కుటస్థుడే తెలియదగినవాడు కావున శాస్త్రపఠనముమాని సత్యమైన కూటస్థాత్మనే యెఱిగి యుపాసన చేయవలయును.

ఈ విషయములో నుత్తరగీతలలో శ్రీకృష్ణులవారు చెప్పిన **"అనంత శాస్త్రం" అను శ్లోకమును** చూడవలెను.

(31) 1.31. యస్యస్త్రీ తస్య భోగేచ్ఛా నిస్త్రీకస్య క్వ భోగభూః

(32) 1.32. స్త్రియం త్యక్త్వా జగత్త్యక్తం జగత్త్యక్త్వా సుఖీభవేత్

(సామ; 61-మహా-3 అధ్యాయం; శు.య; యాజ్ఞవల్క్య)

టీ. యస్య-**ఎవనికి;** స్త్రీ-**స్త్రీయుండునో;** తస్య-**వానికి;** భోగేచ్ఛా-**భోగాభిలాషయుండును;** నిస్త్రీకస్య-**స్త్రీలేనివానికి;** భోగభూః-**భోగానుభవఫలము;** క్వ-**ఎక్కడిది?** స్త్రీయం-**స్త్రీని;** త్యక్త్వా-**విడిచి;** జగత్-**జగత్తు;** త్యక్తం-**విడువబడినది;** జగత్-**జగత్తును;** త్యక్త్వా-**విడిచి;** సుఖీ-**సుఖవంతుడు;** భవేత్-**అగుచున్నాడు.**

తా. స్త్రీవాంఛ యెవనికుండునో వానికి భోగమును భోగకార్యమయిన దుఃఖమును గలుగును. స్త్రీవాంఛలేనివానికి భోగము దాని ఫలమయిన దుఃఖము నెటులుండును? ఉండవు; స్త్రీని జయించినవానిచే జగత్తు జయింపబడును; జగత్తు జయించినవాడే సుఖవంతుడు. మనస్సే జగత్తుగాన మనసును జయింపవలెను.

(33) 1.33. చిత్తం కారణ మర్థానాం తస్మిన్సతి జగత్త్రయం

(34) 1.34. తస్మిన్ క్షీణే జగత్ క్షీణం తచ్చికిత్స్యం ప్రయత్నతః

(సామ; 61-మహా అ 3; కృ.య; 63-యోగశిఖా)

టీ. చిత్తం-**చిత్తము;** అర్థానాం-**పదార్థములకు;** కారణం-**హేతువగును;** తస్మిన్సతి-**ఆచిత్తముండగా;** జగత్త్రయం-**మూడులోకములున్నవి;** తస్మిన్క్షీణే-**ఆచిత్తము క్షీణించుచుంగా;** జగతీక్షీణం-**క్షీణించినది యగును;** ప్రయత్నతః-**ప్రయత్నముచే;** తత్-**అచిత్తము;** చికిత్స్యం-**బాగుచేయవలసినది.**

తా. చిత్తమే సమస్త పదార్థములకు హేతువగును. చిత్తమే మూడులోకములు గాన చిత్తముండిన జగత్తుండును. చిత్తము నశించిన జగత్తు నశించును. కరిగించబడిన రాగి మూసయందుజొచ్చి దాని ఆకారమును బొందునటుల చిత్తము రూపాది విషయములందు వ్యాపించి వాని రూపమునుబొందును. "మూషాసిక్తం యథాతామ్రం తన్నిభం జాయతే తథా ! రూపాదీన్వ్యాప్నువచ్చిత్తం తన్నిభం దృశ్యతే ధ్రువం" అని శంకరాచార్యులవారు చెప్పియున్నారు. కావున చిత్తమును నశింపజేసిన జగత్తులేనివాడగును. జగత్తులేమిచే సుఖవంతుడగును.

(35) 1.35. సుప్తే రుత్థాయ సుప్త్యంతం బ్రహ్మైకం పరిచిన్త్యతాం
(కృ.య.; 98-వరాహ)

టీ. సుప్తేః-**నిద్రనుండి;** ఉత్థాయ-**లేచి;** సుప్త్యంతం-**నిద్రపోవు వరకు;** బ్రహ్మ-**బ్రహ్మము;** ఏకం-**ఒక్కటియే;** పరిచింత్యతాం-**చింతింపబడవలయును.**

తా. నిద్ర నుండి లేచి నిద్రపోవు వరకు గల కాలమున నితరాసక్తి లేక యాకాలమును వ్యర్థపుచ్చక బ్రహ్మమునే ధ్యానింపవలయును.

(36) 1.36. గచ్ఛం స్తిష్ఠ న్నుపవిశం శ్చయానో వాన్యథాఽపి వా
(37) 1.37. యథేచ్ఛయా వసే ద్విద్వా నాత్మారామ స్సదామునిః
(సామ; 74-కుండిన్య-చివరివాక్యం)

టీ. విద్వాన్-**బ్రహ్మవేత్త యగు పురుషుడు;** గచ్ఛన్-**నడుచుచున్నను;** తిష్ఠన్-**నిలుచున్నను;** ఉపవిశన్-**కూర్చున్నన్;** శయానోవా-**పడుకొనియున్నవాడయినను;** అన్యథాఽపివా-**మరియొక రీతిగానున్నవాడైనను;** సదా-**ఎల్లప్పుడు;** మునిః-**మునియై;** ఆత్మారామః-**ఆత్మయందే రమించువాడై;** యథేచ్ఛయా-**చిత్తమువచ్చినటుల;** వసేత్-**ఉంచవలయును.**

(38) 1.38. జ్యోతిర్లింగం భ్రువోర్మధ్యే నిత్యం ధ్యాయే స్సదా యతిః
(కృ.య.; 40-బ్రహ్మవిద్యా)

టీ. సదా-**ఎల్లప్పుడు;** యతిః-**యతి;** భ్రువోర్మధ్యే-**భ్రూమధ్యమందు;** జ్యోతిర్లింగం-**ప్రకాశ లక్షణమైన;** నిత్యం-**నిత్యమైన యాత్మను;** ధ్యాయేత్-**ధ్యానింపవలయును.**

తా. భ్రూమధ్యమందు దృష్టినిలిపిన చిత్తము స్థిరముగానుండును. షణ్ముఖిచే గాని, శాంభవిచే గాని నీవారశూకమువలె ప్రకాశ స్వరూపమైన యణువువలెనున్న కలాగ్ర మందు శుద్ధస్ఫటిక సంకాశమగు నాత్మ ధ్యానింపదగినది.

(39) 1.39. ఆత్మాన మాత్మనాసాక్షా ద్బ్రహ్మబుద్ధ్వా సునిశ్చలం
(40) 1.40. దేహజాత్యాది సంబంధాన్ వర్ణాశ్రమసమన్వితాన్
(41) 1.41. వేదాశాస్త్రపురాణాని పదపాంసుమివ త్యజేత్
(కృ.య.; 40-బ్రహ్మవిద్యా)

టీ. ఆత్మనా-**నిశ్చయాత్మికయగు బుద్ధిచే;** ఆత్మానం-**తనను;** సాక్షాత్-**ప్రత్యక్షముగ;** బ్రహ్మ-**బ్రహ్మముగ;** సునిశ్చలం-**దృఢముగ;** బుద్ధ్వా-**తెలుసుకొని;** దేహజాత్యాది సంబంధాన్-**దేహము జాతి మొదలైన సంబంధములైన;** వర్ణాశ్రమ సమన్వితాన్-**వర్ణాశ్రమములతో కూడిన;** వేదశాస్త్రపురాణాని-**వేదశాస్త్ర పురాణములను;** పదపాంసుమివ-**పాదధూళివలెనే;** త్యజేత్-**విడువవలయును.**

తా. తాను బ్రహ్మమని యెరిగిన పిదప తక్కినవానితో ప్రయోజనము లేదు గావున, వర్ణాశ్రమాదులను, వేదశాస్త్ర పురాణాదులను, పాదధూళివలె విడువవలయును. బ్రహ్మము నెరుగకుండిన వేదశాస్త్రముల వలన ప్రయోజనము లేదు. బ్రహ్మము నెరిగిన పిదపను వేదశాస్త్రముల వలన ప్రయోజనము లేదు. బ్రహ్మము నెరుగుటకు వేదశాస్త్రములను చదువుకొవలయును. బ్రహ్మము నెరుగకుండినను ఎరిగిన పిదపను వేదశాస్త్రముల వలన ప్రయోజనములేదని-అవిజ్ఞాతే పరేతత్త్వే శాస్త్రాధీతిస్తు నిష్ఫలా। విజ్ఞాఽతేపి పరేతత్త్వే శాస్త్రాధీతిస్తు నిష్ఫలా॥" అను వాక్యములచేత శంకరాచార్యుల వారు చెప్పియున్నారు (వివేక చూడామణి-శ్లో॥ 61)

(42) 1.42. ఏకాకీ నిస్పృహ స్తిష్ఠే న్నహికేన సహా లపేత్

(43) 1.43. దద్యా న్నారాయణేత్యేవం ప్రతివాక్యం సదా యతిః

(అథర్వ; 43-నారద పరివ్రాజక)

టీ. యతిః-**సన్యాసి;** సదా-**ఎల్లప్పుడు;** ఏకాకీ-**ఒంటిగనుండువాడై;** నిస్పృహః-**దేనియందు కోరికలేనివాడై;** తిష్ఠేత్-**ఉండవలెను;** కేనసహ-**ఎవనితోను;** నాలపేత్-**మాటలాడకూడదు;** నారాయణేతి- **నారాయణయను;** ఏవం-**ఈరీతిగ;** ప్రతివాక్యం-**మారుమాటను;** దద్యాత్-**ఇయ్యవలెను.**

తా. యతి సంగమునపేక్షించక నిష్కాముడై ఎవనితో మాటలాడక యుండవలయును. ఎవ్వరేమియనినను నారాయణయని ప్రత్యుత్తరముగ చెప్పవలయును గాని వారితో వ్యర్థముగా మాటలాడగూడదు.

(44) 1.44. మునిః కౌపీనవాసా స్యా న్నగ్నోవా ధ్యానతత్పరః

(అథర్వ; 43-నారద పరివ్రాజక)

టీ. ధ్యానతత్పరః-**ధ్యానాసక్తుడైనను;** మునిః-**ముని;** కౌపీసవాసా-**గోచిపెట్టినవాడైనను;** నగ్నోవా-**దిగంబరుడైనను;** స్యాత్-**అగును.**

తా. ధ్యానమందే యాసక్తిగల యోగి మృదువస్త్రాదుల గోరక గోచినిబూని యుండవలయును.

(45) 1.45. అధ్యాత్మరతి రాసీనో నిరపేక్షో నిరాశిషః

(46) 1.46. ఆత్మనైవ ససహాయేన సుఖార్థీ విచరే దిహ

(అథర్వ; 43-నారద పరివ్రాజక)

టీ. సుఖార్థీ-**అఖండ బ్రహ్మసుఖమును గోరు యోగి;** ఆధ్యాత్మరతిః-**ఆత్మయందాసక్తి గలవాడును;** ఆసీనః-**స్థిరమైన సుఖాసనము గలవాడును;** నిరపేక్షః-**విషయములందపేక్షలేనివాడును;**

నిరాశిషః-**ఆశీర్వచనము లేనివాడును;** ఆత్మనా-**ఆత్మరూపమైన;** సహాయేనైవ-**సహాయము చేతనే (ఆత్మసహాయము చేతనే);** ఇహ-**ఈలోకమందు;** విచరేత్-**సంచరింపవలయును.**

తా. అఖండ బ్రహ్మసుఖములను గోరు యోగి విషయసుఖమును కోరక నారాయణయను మాట దక్క నాశీర్వచనములేనివాడై తన దేహసహాయముదక్క నితర సహాయములేక ఈ లోకమున చరింపవలయును. సంగము నపేక్షించరాదు.

(47) 1.47. సందిగ్ధ స్సర్వభూతానాం వర్ణాశ్రమ వివర్జితః

(48) 1.48. అంధవ జ్జడవచ్చాపి మూకవచ్చ మహీం చరేత్

(అధర్వ; 43-నారద పరివ్రాజక)

టీ. వర్ణాశ్రమ వివర్జిత-**వర్ణాశ్రమముల విడిచినయోగి;** సర్వభూతానాం-**సర్వభూతములకు;** సందిగ్ధ-**సందిగ్ధముగలుగు వేషముగలవాడై;** అంధవచ్ఛ-**గ్రుడ్డివానివలెను;** జడవచ్చాపి-**జడునివలెను;** మూకవచ్ఛ-**మూగవానివలెను;** మహీం-**భూమియందు;** చరేత్-**చరింపవలెను.**

తా. ఇతడెట్టివాడోయని సర్వజనులకు సందేహము గలిగించు వేషముగలవాడై విషయములను జూచియు జూడక గ్రుడ్డివానివలెను, ఎవ్వరేమియనినను మాటలాడక మూగవానివలెను, దేనియందు స్పృహలేక జడునివలెనుప్రవర్తింపవలెను.

(49) 1.49. యద్యత్పశ్యతి చక్షుర్భ్యాం తత్తదాత్మేతి భావయేత్

(50) 1.50. యద్యచ్ఛృణోతి కర్ణాభ్యాం తత్తదాత్మేతి భావయేత్

(కృ.య.; 41-యోగతత్త్వ)

టీ. యద్యత్-**ఏయేపదార్థమును;** చక్షుర్భ్యాం-**నేత్రములచేత;** పశ్యతి-**చూచుచున్నాడో;** తత్తత్-**ఆయాపదార్థమునే;** ఆత్మేతి-**ఆత్మయని;** భావయేత్-**భావింపవలెను;** యద్యత్-**ఏయే పదార్థమును;** కర్ణాభ్యాం-**కర్ణములచే;** శృణోతి-**వినుచున్నాడో;** తత్తత్-**ఆయాపదార్థమునే;** ఆత్మేతి-**ఆత్మయని;** భావయేత్-**భావింపవలెను. సమస్త విషయములను వానికధిష్ఠానమైన బ్రహ్మముగా భావింపవలయును.**

తా. నేత్రములతో దేనిని చూచుచున్నాడో చెవులతో దేనిని వినుచున్నాడో దానినంతయు నాత్మకంటె నితర మెద్దియును లేదని ఆత్మగానే భావింపవలయును.

(51) 1.51. లభతే నాసయా యద్యత్త త్తదాత్మేతి భావయేత్

(52) 1.52. జిహ్వయా యద్రసంహ్యత్తి తత్తదాత్మేతి భావయేత్

(కృ.య; 41-యోగతత్త్వ)

టీ. నాసయా-**ముక్కుచే;** యద్యత్-**యేయే(గంధమును;** లభతే-**పొందుచున్నాడో;** తత్తత్-**అయాగంధమునే;** ఆత్మేతి-**ఆత్మయని;** భావయేత్-**భావింపవలెను;** జిహ్వయా-**నాలుక చేత;** యత్-ఏ; రసం-**రసమును;** హి-**నిశ్చయముగా;** అత్తి-**పొందుచున్నాడో;** తత్తత్-**ఆయారసమును;** ఆత్మేతి-**ఆత్మయని;** భావయేత్-**భావింపవలెను.**

తా. స్పష్టము

(53) 1.53. త్వచా యద్యత్స్పృశేద్యోగీ తత్తదాత్మేతి భావయేత్
(కృ.య; 41-యోగతత్త్వ)

టీ. యోగీ-**ఆత్మానుసంధానము చేయువాడు;** త్వచా-**చర్మముచేత;** యద్యత్-**ఏయేస్పర్శమును;** స్పృశేత్-**ముట్టునో;** తత్తత్-**ఆయాస్పర్శముచే;** ఆత్మేతి-**ఆత్మయని;** భావయేత్-**భావింపవలయును.**

తా. సమస్త విషయములను వాని కధిష్ఠానమైన బ్రహ్మముగా భావింపవలయుననియు, ఏ ప్రజ్ఞానముచే విషయముల నెరుగుచున్నాడో దానిని ఆత్మయనియు భావింపవలయును. పైన జెప్పిన చక్షురాదులు అయిదును ప్రత్యాహారములు.
(58-శాండిల్యోపనిషత్ - అ 1 చివర చూడవలయును.)

(54) 1.54. దృష్టిం జ్ఞానమయీం కృత్వా పశ్యే ద్బ్రహ్మమయం జగత్
(కృ.య.; 37-తేజోబిందు)

టీ. దృష్టిం-**దృష్టిని (బుద్ధిని);** జ్ఞానమయీం-**జ్ఞానమయమైన దానినిగా;** కృత్వా-**చేసి;** జగత్-**జగత్తును;** బ్రహ్మమయం-**బ్రహ్మమయమైన దానినిగా;** పశ్యేత్-**చూడవలెను.**

తా. బుద్ధి విభేదములేని దానినిగజేసి జగత్తును బ్రహ్మ యొక్క వివర్తముగా నూహింపవలయును.

(55) 1.55. ద్రష్టృదర్శన దృశ్యానాం విరామో యత్రవా భవేత్
(56) 1.56. దృష్టి స్తత్రైవ కర్తవ్యా ననాసాగ్రావలోకినీ
(కృ.య.; 37-తేజోబిందు)

టీ. ద్రష్టృదర్శనదృశ్యానాం-**చూచువాడు, చూచుట, చూడబడునది, యీమూటి యొక్క;** విరామః-**నాశము;** యత్రవా-**ఎక్కడ;** భవేత్-**అగునో;** దృష్టిః-**దృష్టి;** తత్రైవ-**అక్కడనే;** కర్తవ్యా-**చేయదగినది;** నాసాగ్రావలోకినీ-**ముక్కుకొనను చూచుదానిగ;** న-**చేయదగదు.**

తా. అభేదమైన బ్రహ్మమునందు, ద్రష్ట దర్శనము దృశ్యములను త్రిపుటియండదు. అట్టి బ్రహ్మమునందే దృష్టియుండవలయును గాని నాసాగ్రమందు దృష్టి నిలుపరాదు. బ్రహ్మముసుద్దేశింపక కేవలము నాసాగ్రమున దృష్టినిలిపిన ప్రయోజనము లేదు.

(57) 1.57. దేవాగ్న్యగారే తరుమూలే గుహాయాం వసే దసంగోஉలక్షితశీలవృత్తః
(శు.య.; 99–శాట్యాయనీయ)

టీ. అసంగః–**సంగములేనట్టి;** అలక్షితశీలవృత్తః–**పరులకు తెలియబడని స్వభావము నడవడియుగల యోగి;** దేవాగ్న్యగారే–**దేవాగ్నిగృహములందును;** తరుమూలే–**వృక్షమూలము నందును;** గుహాయాం– **గుహ యందును;** వసేత్–**నివసింపవలయును.**

తా. యోగి సంగమునుగోరక, యితరులకు తెలియబడని స్వభావ ప్రవర్తనము గలవాడై, వృక్షమూలమందైనను, గుహయందైనను, దేవాలయమందైన నుండవలయును.

(58) 1.58. నిరింధనజ్యోతిరివోపశాంతో నచోద్విజే దుద్విజే ద్యత్రకుత్ర
(శు.య.; 99–శాట్యాయనీయ)

టీ. యత్రకుత్ర–**స్వాతిరిక్తమై తోచెడు జగత్తున నెక్కడనైనను;** ఉద్విజేత్–**భయపడవలయును;** నిరింధనజ్యోతిరివ–**కట్టెలు లేని యగ్నిజ్వాలవలె;** ఉపశాంతః–**శాంతుడై;** నోద్విజేత్–**భయపడ రాదు.**

తా. జగత్తు సత్యమనిన భయపడవలెను. తనకంటె నన్యములేదని, కట్టెలేని యగ్నివలె శాంతుడై భయాభి నివేశము విడువవలయును.

(59) 1.59. శాంతోదాంత ఉపరత స్తితిక్షుర్యోஉనూచానో హ్యభిజ్ఞోஉసౌ సమానః
(శు.య.; 99–శాట్యాయనీయ)

టీ. శాంతః–**అంతరింద్రియనిగ్రహముగలవాడును;** దాన్తః–**బాహ్యేంద్రియ నిగ్రహముగలవాడును;** ఉపరతః–**యథావిధిగ కర్మసన్న్యాసమును చేసినవాడును;** తితిక్షుః–**శీతాతపవాత క్లేశములకు నప్రతీకారపూర్వకముగ చింతింపక యోర్చువాడును;** అనూచానః–**వేదశాస్త్రములను సంపూర్ణముగ దెలిసినవాడును;** యః–**ఎవ్వడో;** అసౌ–**ఈ పురుషుడు;** సమానః–**సర్వత్ర సముడై;** అభిజ్ఞః– **సర్వజ్ఞుడగును;** హి–**నిశ్చయము.**

తా. ఆత్మజ్ఞాని మొట్టమొదట శమదమాదులు గల యధికారి కావలయునని యా శ్రుతి యభిప్రాయము.

(60) 1.60. త్యక్తేషణో హ్యనృణస్తం విదిత్వా మౌనీవసే దాశ్రమే యత్రకుత్ర
(శు.య.; 99–శాట్యాయనీయ–2)

టీ. త్యక్తేషణః–**ఈషణత్రయము లేనివాడై;** అనృణః–**ఋణములేనివాడై;** తం–**ఆత్మను;** విదిత్వా–**తెలిసికొని;** మౌనీ–**ఇతర సంకల్పము లేనివాడై;** యత్రకుత్రాశ్రమే–**ఏయాశ్రమ మందైనను;** వసేత్– **నివసింపవలయును.**

తా. భార్యకావలెనను కోరిక దారేషణ, పుత్రుడు కావలెనను కోరిక పుత్రేషణ, ధనము కావలయునను కోరిక ధనేషణ. ఈ మూడు కోరికలు నీషణత్రయమనబడును. అన్నదానాది యజ్ఞముచేసిన దేవ ఋణము తీరును. పుత్రునిగాంచిన పితౄణము లేదు. వేదాధ్యయనమువలన గాని తీర్థయాత్రల వలన గాని ఋషిఋణము తీరును. ఈ మూడు ఋణములు లేనివా డనృణుడు. యోగి యీషణత్రయమును త్యజించినవాడై, ఋణత్రయము లేనివాడై, యాత్మనుతెలిసికొని, యితర సంకల్పములు లేక యేయాశ్రమమునందైనను నివసింపవలయును.

(61) 1.61. యమైశ్చ నియమైశ్చైవ ధ్యానైశ్చైవ సుసంయుతః
(62) 1.62. నాడీశుద్ధించ కృత్వాదౌ ప్రాణాయామం సమాచరేత్
(శు.య.; 44-త్రిశిఖ బ్రాహ్మణ)

టీ. యమైశ్చ-**యమములతోడను;** నియమైశ్చైవ-**నియమములతోడను;** ధ్యానైశ్చైవ-**ధ్యానముల తోడను;** సుసంయుతః-**లెస్సగగూడినయోగి;** ఆదౌ-**మొదట;** నాడీశుద్ధించ-**నాడీశుద్ధిని;** కృత్వా-**చేసి;** ప్రాణాయామం-**ప్రాణాయామ యోగమును;** సమాచరేత్-**ఆచరింపవలెను.**

తా. యమనియమధ్యానములతో గూడిన యోగి మొదటను నాడీశుద్ధినిజేసి, పిదప ప్రాణాయామమును చేయవలయును. యమనియమధ్యానములు లేనివాడు ప్రాణాయామము జేయరాదు. చేసిన గారడీ వానివలెనగును. అహింస, అస్తేయము, బ్రహ్మచర్యము, సత్యము, అపరిగ్రహము, ఇవియమములు. మంత్రాదులచే ధ్యానించుట ధ్యానము (ధ్యేయముదక్క ఇతరము గోచరముకాక యుండుట ధ్యానము). ఏ జంతువునైనను హింసించక, ఇతరులు హింసించుచుండ సహింపకయుండుటయు, నస్తేయము. యథార్థముజెప్పుట సత్యము. స్త్రీవాంఛ లేక యూర్ధ్వరేతస్కుడైయుండుట బ్రహ్మచర్యము. దానాదులను ప్రతిగ్రహింపక భక్తిపూర్వకముగ శిష్యాదులిచ్చు విత్తమును గ్రహించుట యపరిగ్రహము. స్నానాదులచే దేహమును శుద్ధిచేయుచు మనసును దుర్వృత్తులజొరనీయకయుండుట శౌచము. ఏది దొఱకిన దానితో దృప్తినొందుచు నాశలేకయుండుట సంతోషము. ఉపవాస చాంద్రాయణ వ్రతాదులచే దేహమును శుష్కింపజేయుట తపస్సు. వేదాధ్యయనము, మంత్రధ్యానాదుల జేయుట స్వాధ్యాయము. కర్మములందు కర్తృత్వభోక్తృత్వాది ధర్మములుగల యభిమానమును విడిచి యీశ్వరార్పణముచేయుట యీశ్వరప్రణిధానము. ప్రాణాయామము రేచక, పూరక, కుంభక సాధ్యమైనది. వాయువును విడచుట రేచకము. పూరించుట పూరకము. రేచక పూరకములు లేక వాయువును నిలుపుట కుంభకము. దీని విధము గురుముఖమున నెరిగి యభ్యసింపవలయును.

(63) 1.63. సర్వచింతాం పరిత్యజ్య సావధానేన చేతసా
(కృ.య.; 98-వరాహ-అ 2)

(64) 1.64. నిర్వికల్పః ప్రసన్నాత్మా ప్రాణాయామం సమాచరేత్
(కృ.య.; 98-వరాహ-అ 2)

టీ. సర్వచింతాం-**సర్వచింతను;** పరిత్యజ్య-**విడిచి, సావధానేన-వృత్తులు లేక తెలివిగలిగిన,** చేతసా-**చిత్తముతో;** నిర్వికల్పః-**వికల్పములేని;** ప్రసన్నాత్మా-**ప్రత్యక్షమైన యాత్మస్వరూపముగల యోగి;** ప్రాణాయామం-**ప్రాణాయామమును;** సమాచరేత్-**ఆచరింపవలయును.**


తా. చింతలులేని స్థిరచిత్తముతో, ఆత్మజ్ఞుడైన యోగి ప్రాణాయామమును చేయవలయునుగాని యితరులు చేయగూడదు.

(65) 1.65. మరుదభ్యసనం సర్వం మనోయుక్తం సమభ్యసేత్
(66) 1.66. ఇతరత్ర నకర్తవ్యా మనోవృత్తి ర్మనీషిణా
(అథర్వ; 68-శాండిల్య-అ 1)

టీ. సర్వం-**సమస్తమైన;** మరుదభ్యసనం-**కుంభకరూపమైన వాయుధారణను;** మనోయుక్తం-**సంకల్ప రహితమగు మనోయుక్తముగ;** సమభ్యసేత్-**అభ్యసింపవలయును;** మనోవృత్తిః-**మనో వ్యాపారము;** ఇతరత్ర-**బ్రహ్మవ్యతిరిక్తమైన విషయమందు;** మనీషిణా-**యోగిచేత;** నకర్తవ్యా-**ప్రసరింపజేయదగినది కాదు.**

తా. వాయుధారణను మనోయుక్తముగ నభ్యసింపవలయును. మనస్సు స్థిరముగానుండుటకే యభ్యసింపవలయును. ఆ మనస్సును బ్రహ్మమునదక్క ఇతర విషయమున నిలుపరాదు. అప్పుడు కుంభకమున బ్రహ్మము నస్థిరముగ నుండును.

ఇతి సార్థాంతిక విధివాక్యాని షట్షష్టిః
ఇట్లు సార్థాంతిక విధివాక్యములు అరువదియారు.
ఇట్లు ప్రథమ ప్రకరణము సమాప్తము.



మహావాక్య రత్న ప్రభావళి

2. బంధమోక్ష వాక్యప్రకరణము

(67) 2.1. దేహాదీనాత్మత్వే నాభిమన్యతే సోఽభిమాన ఆత్మనో బంధః
(కృ.య; 33-సర్వసార)

టీ. దేహాదీన్-**దేహము మొదలయినవానిని;** ఆత్మత్వేన-**ఆత్మత్వముచేత (తానేయని);** అభిమన్యతే-**తలచబడుచున్నదో;** సః-**ఆ;** అభిమానః-**దేహాద్యభిమానము;** ఆత్మనః-**తనకు;** బంధః-**బంధము.**

తా॥ స్పష్టము.

(68) 2.2. తన్నివృత్తిర్మోక్షః
(కృ.య; 33-సర్వసార)

టీ. తన్నివృత్తిః-**ఆ యభిమానముపోవుట;** మోక్షః-**మోక్షము.**

తా॥ స్పష్టము.

(69) 2.3. కర్తృత్వాద్యహంకార సంకల్పో బంధః
(శు.య; 34-నిరాలంబ)

టీ. కర్తృత్వాది-**కర్తృత్వభోక్తృత్వాది కర్మములందు;** అహంకార సంకల్పః-**నేను నేనని చేయు సంకల్పమే;** బంధః-**బంధము.**

తా॥ సర్వకర్మలను నేను చేయుచున్నాను, నేననుభవించుచున్నానను భావముతో గూడిన సంకల్పమే బంధము.

(70) 2.4. అణిమాద్యష్టైశ్వర్యాశాసిద్ధసంకల్పో బంధః
(శు.య; 34-నిరాలంబ)

టీ. అణిమాద్యష్టైశ్వర్యాశా సిద్ధసంకల్పః; అణిమాది-**అణిమ మొదలగు;** అష్టైశ్వర్య-**అష్టైశ్వర్యములందు;** అశాసిద్ధ-**కోరికవలన గలిగిన;** సంకల్పః-**సంకల్పము;** బంధః-**బంధమగును.**

తా॥ అణిమాద్యష్టసిద్ధులు తనకు గావలయుననికోరుటయే బంధము. అణిమ, మహిమ, లఘిమ, గరిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము ఇవి యష్టసిద్ధులు.

(71) 2.5. యమాద్యష్టాంగయోగసంకల్పో బంధః
(శు.య; 34-నిరాలంబ)

టీ. యమాది-**యమము మొదలయిన;** అష్టాంగ-**ఎనిమిది అంగములతో గూడిన;** యోగసంకల్పః-**యోగ విషయమైన తలంపు;** బంధః-**బంధము.**

తా॥ యమము, నియమము, ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధారణ, ధ్యానము, సమాధి ఇవి అష్టాంగ యోగములు. ఇట్టి యోగములు సిద్ధింపవలయునను తలంపే బంధము.

(72) 2.6. దేవమనుష్యాద్యుపాసనాసంకల్పో బంధః
(శు.య; 34-నిరాలంబ)

టీ. దేవమనుష్యాది-**దేవతలు, మనుష్యులు మొదలగువారి యొక్క;** ఉపాసనా-**ఉపాసనా విషయమైన;** కామసంకల్పః-**కోరికతో గూడిన తలంపు;** బంధః-**బంధము.**

తా॥ తాను బ్రహ్మమని తెలియక దేవతామనుష్యాదుల నుపాసించుటయే బంధము.

(73) 2.7. కేవల మోక్షాపేక్షసంకల్పో బంధః
(శు.య; 34-నిరాలంబ)

టీ. కేవల మోక్షాపేక్షసంకల్పః; కేవల-**భేదత్రయరహితమైన;** మోక్ష-**మోక్షమందలి;** ఆపేక్షా-**ఆశతోగూడిన;** సంకల్పః-**తలంపు;** బంధః-**బంధము.**

తా॥ స్వతస్సిద్ధముగా తాను ముక్త స్వరూపుడై యున్నందున, తనకు మోక్షము కావలయునని యజ్ఞానముతో తలచుటే బంధము.

(74) 2.8. సంకల్పమాత్రసంభవో బంధః
(శు.య; 34-నిరాలంబ)

టీ. సంకల్పమాత్ర సంభవః; సంకల్పమాత్ర-**ఒక్క సంకల్పము యొక్క;** సంభవః-**ఉదయము;** బంధః-**బంధము.**

తా॥ కేవలము సంకల్పము కలుగుటయే బంధము.

(75) 2.9. నిత్యానిత్య వస్తువిచారా దనిత్యసంసార సుఖదుఃఖవిషయ సమస్త క్షేత్రమమతా బంధక్షయో మోక్షః
(శు.య; 34-నిరాలంబ)

టీ. నిత్యానిత్య వస్తువిచారాత్-**నిత్యానిత్య వస్తువిచారము వలన, అనిత్య సంసార సుఖదుఃఖ విషయ సమస్త క్షేత్రమమతా బంధక్షయః;** అనిత్య-**అశాశ్వతమైన;** సంసార-**సంసారమున;** సుఖదుఃఖ విషయ-**సుఖదుఃఖముల నిచ్చువిషయములైన;** సమస్తక్షేత్ర-**సమస్తక్షేత్రములందు గల;** మమతాబంధక్షయః-**మమకారమను బంధము యొక్క క్షయము(నాశము);** మోక్షః-**మోక్షము.**

తా॥ బ్రహ్మము సత్యము, జగత్తు మిథ్యయని విచారించుట నిత్యానిత్య వస్తువిచారము. జగత్తు మిథ్యగావున సంసారమున సుఖదుఃఖములనిచ్చు విషయములైన పుత్రకళత్ర క్షేత్రాదులందు మమకారము నశించుటయే మోక్షము. ఈ వస్తువు నాదియని అభిమానించుటే మమకారము. అదియే బంధము. అది నశించుటయే మోక్షము. ఆ మమకారము నిత్యానిత్యవస్తు విచారము వలన నశించును గాని మఱియొక దాని వలన నశింపదు.

(76) 2.10. మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః

(77) 2.11. బంధాయ విషయాసక్తం ముక్త్యై నిర్విషయం స్మృతం

(శు.య; 99–శాట్యాయనీయ; అథర్వ; 80–త్రిపురాతాపని))

టీ. మనుష్యాణాం–**మనుష్యులకు;** మనఏవ–**మనస్సే;** బంధమోక్షయోః–**బంధమోక్షములకు;** కారణం–**హేతువగును;** విషయాసక్తం–**విషయాసక్తి గల మనస్సు;** బంధాయ–**బంధమునకనియు;** నిర్విషయం–**విషయాసక్తిలేని మనసు;** ముక్త్యై–**ముక్తికనియు;** స్మృతం–**చెప్పబడెను.**

తా॥ మనుష్యులకు మనస్సే బంధమోక్షములకు హేతువగుచున్నది. కాని ఇతరులెవ్వరుకారు. విషయములందు తగిలిన మనస్సు బంధమునిచ్చును. విషయములందు తగులని మనసు మోక్షమునకు హేతువగును. కావున ఇతరులెవరైనను తనకు మోక్షమునిత్తురని విషయాసక్తితో నుండుట మూర్ఖత్వము.

(78) 2.12. మమేతి బధ్యతే జంతు ర్నిర్మమేతి విముచ్యతే

(79) 2.13. మమత్వేన భవేజ్జీవో నిర్మమత్వేన కేవలః

(సామ; 61–మహా–అ 4; కృ.య; 68–వరాహ)

(శు.య; 59–పైంగల–అ 4; సామ; 46–యోగ చూడామణి)

టీ. జంతుః–**మనుష్యుడు;** మమేతి–**నాదియని;** బధ్యతే–**బంధింపబడుచున్నాడు;** నిర్మమేతి–**నాదికాదని;** విముచ్యతే–**బంధము నుండి విడువబడుచున్నాడు;** మమత్వేన–**మమకారముచే;** జీవః–**జీవుడు;** భవేత్–**అగును;** నిర్మమత్వేన–**మమకారము లేకపోవుట చేత;** కేవలః–**అద్వితీయమైన పరమాత్మ యగును.**

తా॥ తనకంటె నితరవస్తువున్నదని తలచుట మమకారమునకు హేతువగును. ఆ మమకారముచే జీవత్వము గలుగుచున్నది. అద్వితీయ బ్రహ్మమైన తనకంటె నితరములేదని తలచుట నిర్మమత్వమునకు హేతువగును. దానిచే తాను బ్రహ్మమగును.

(80) 2.14. స్వసంకల్పవశా ద్బద్ధో నిస్సంకల్పా ద్విముచ్యతే

(సామ; 61–మహా–అ 2)

టీ॥ స్వసంకల్పవశాత్-**తన సంకల్పము వలన;** బద్ధః-**బద్ధుడగుచున్నాడు;** నిస్సంకల్పాత్-**సంకల్పించక పోవుట వలన;** విముచ్యతే-**బంధ విముక్తుడగుచున్నాడు.**

తా॥ స్పష్టము.

(81) 2.15. ద్రష్టాదృశ్యవశాద్బద్ధో దృశ్యాభావే విముచ్యతే

(సామ; 61-మహా-అ 4)

టీ. ద్రష్టా-**చూచువాడు;** దృశ్యవశాత్-**దృశ్యవశుడగుట వలన;** బద్ధః-**బద్ధుడగుచున్నాడు;** దృశ్యాభావే-**దృశ్యము లేనప్పుడు;** విముచ్యతే-**ముక్తుడగుచున్నాడు.**

తా॥ చూడబడు పదార్థమునకు వశుడైయున్నందున చూచువాడు బద్ధుడగుచున్నాడు. చూడబడు వస్తువు లేనపుడభినివేశము లేనివాడై ముక్తుడగును. కావున తనకంటె నన్యమైన దృశ్యము లేదనియు సమస్తము బ్రహ్మయొక్క వివర్తమనియు నిశ్చయింపవలయును.

(82) 2.16. ఇచ్ఛామాత్ర మవిద్యేయం తన్నాశో మోక్ష ఉచ్యతే

(సామ; 61-మహా-అ 4)

టీ. ఇయమవిద్యా-**ఈయవిద్య;** ఇచ్ఛామాత్రం-**ఇచ్ఛారూపమైనది;** తన్నాశః-**ఇచ్ఛామాత్రమైన ఈయవిద్యానాశమే;** మోక్షః-**మోక్షమని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నది.**

తా॥ ఇచ్ఛామాత్రమైనది (రాగాత్మకమైనది) యవిద్యయనబడును-ఈయవిద్య చేతనే తాను బద్ధుడగుచున్నాడు. అవిద్యానాశమున తాను బ్రహ్మమే యగుచున్నాడు.

(83) 2.17. భోగేచ్ఛామాత్రకో బంధః తత్త్యాగో మోక్ష ఉచ్యతే

(సామ; 61-మహా-అ 5)

టీ. భోగేచ్ఛామాత్రకః-**భోగము కావలయునను నిచ్ఛయే;** బంధః-**బంధము;** తత్త్యాగః-**అభోగేచ్ఛను విడుచుటయే;** మోక్షః-**మోక్షమని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నది.**

తా॥ సహజములైన యాహారనిద్రాదులనుగాక భోగమును గోరుట బంధము. భోగములను గోరక యదృచ్ఛాలాభ సంతుష్టుడగుట మోక్షము.

(84) 2.18. చిచ్చైత్యకలితో బంధః తన్ముక్తి ర్ముక్తి రుచ్యతే

(సామ; 61-మహా-అ 6)

టీ. చిత్-**జీవునకు;** చైత్య-**చిత్తవృత్తులతో;** కలిత-**కూడుకొనుట;** బంధః-**బంధమగును;** తన్ముక్తిః-**దాని నుండి గలిగిన ముక్తి;** ముక్తిః-**ముక్తియని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నది.**

తా. స్పష్టము

(85) 2.19. అనాస్థైవహి నిర్వాణం దుఃఖ మాస్థాపరిగ్రహః
(సామ; 61-మహా-అ 4)

టీ. అనాస్థైవహి-**సంకల్పము లేకపోవుటయే;** నిర్వాణం-**మోక్షము;** ఆస్థాపరిగ్రహః-**సంకల్పించుటయే;** దుఃఖం-**దుఃఖము.**

తా॥ స్పష్టము.

(86) 2.20. కర్మాణా బధ్యతే జంతు ర్విద్యయాచ విముచ్యతే
(శు.య; 61-సన్న్యాస-అ 2)

టీ. జంతుః-**మనుష్యుడు;** కర్మణా-**కర్మముచేత;** బధ్యతే-**బంధింపబడుచున్నాడు;** విద్యయా-**జ్ఞానముచేత;** విముచ్యతే-**ముక్తుడగుచున్నాడు.**

తా॥ స్పష్టము.

(87) 2.21. స్వరూపావస్థితి ర్ముక్తి స్తద్భ్రంశో హంఽత్వవేదనం
(సామ; 61-మహా-అ 5)

టీ. స్వరూప-**పరమాత్మ రూపమున;** అవస్థితిః-**ఉండుట;** ముక్తిః-**మోక్షము;** అహంత్వ-**అహంత యొక్క (నేనను);** వేదనం-**జ్ఞానము;** తద్భ్రంశః-**అముక్తి భంగము.**

తా॥ తానే పరమాత్మయని నిశ్చయించుట మోక్షము. నేనను భేదబుద్ధి గలిగి యుండుటే ముక్తికి భంగమై బంధహేతువగును.

(88) 2.22. చిత్తే చలతి సంసారో నిశ్చలే మోక్ష ఉచ్యతే
(కృ.య; 63-యోగశిఖ-అ 6)

టీ. చిత్తే-**చిత్తము;** చలతి-**చలించుచుండగా;** సంసారః-**సంసారమగును;** నిశ్చలే-**నిశ్చలమౌచుండగా;** మోక్షః-**మోక్షమని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నది.**

తా. స్పష్టము.

(89) 2.23. బంధోహి వాసనాబంధో మోక్షస్స్యా ద్వాసనాక్షయః
(శు.య; 108-ముక్తిక-అ 2)

టీ. వాసనాబంధః-**వాసనాబంధమే;** బంధోహి-**బంధము నిశ్చయము;** వాసనాక్షయః-**వాసనలు క్షీణించుటయే;** మోక్షః-**మోక్షము;** స్యాత్-**అగును.**

తా. చిత్తవృత్తికి హేతువై బీజరూపముననుండు సంస్కారమే వాసనయనబడును. బీజము వృక్షమగునటుల వాసనయే వృత్తి రూపమున పరిణమించును. కావున వాసనా సముదాయమే బంధహేతువగును. వాసనాక్షయమే మోక్షహేతువగును.

(90) 2.24. పదార్థభావనాదార్ఢ్యం బంధఇత్యభిధీయతే

(సామ; 61-మహా-అ 2)

టీ. పదార్థభావనాదార్ఢ్యం-**విషయ చింతాది దృఢత్వమే;** బంధఇతి-**బంధమని;** అభిధీయతే-**చెప్పబడుచున్నది.**

తా॥ దృఢముగా విషయములను చింతించుటయగు మనోరాజ్యమే బంధహేతువగును.

(91) 2.25. వాసనతానవం బ్రహ్మన్ మోక్ష ఇత్యభిధీయతే

(సామ; 61-మహా)

టీ. బ్రహ్మన్-**ఓ బ్రహ్మమా;** వాసనతానవం-**వాసనలు కృశించుటయే;** మోక్షం ఇతి-**మోక్షమని;** అభిధీయతే-**చెప్పబడుచున్నది.**

తా॥ వాసనలు క్షీణించుటయే మోక్షము, లోకవాసన, దేహవాసన, శాస్త్రవాసనయని వాసన మూడు విధములు. లోకమున తనకు సర్వవిధములైన గౌరవము కలుగవలయునని దంభమునగాని మఱియెట్లుగాని చింతించుచు ప్రవర్తించుటలోకవాసన. సర్వ విధముల తన దేహము మంచిస్థితిలో నుండవలయుననియు తనయంత సౌందర్యము గలవాడు లేడనుటయును దేహవాసన. శాస్త్రమునందు తనపాటి లేడనియు సమస్త శాస్త్రములు తనకు తెలియవలయుననియు కోరుట శాస్త్రవాసన యనబడును.

(92) 2.26. నమోక్షో నభసః పృష్ఠే నపాతాలే నభూతలే
(93) 2.27. సర్వాశా సంక్షయే చేతః క్షయో మోక్ష ఇతీర్యతే

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 2)

టీ. మోక్షః-**మోక్షము;** నభసః-**ఆకాశము యొక్క;** పృష్ఠే-**వెనుక భాగమున;** న-**లేదు;** పాతాలే-**పాతాళమందు;** న-**లేదు;** భూతలే-**భూలోకమున;** న-**లేదు;** సర్వాశాసంక్షయే-**సమస్తాశలు క్షీణించు సమయమున;** చేతఃక్షయః-**చిత్తనాశము గలుగుట;** మోక్షఇతి-**మోక్షమని;** ఈర్యతే-**చెప్పబడుచున్నది.**

తా॥ వృత్తులతో గూడిన చిత్తము నశించుటయే మోక్షముగాని, మోక్షమనగా ఆకాశము వెనుకగాని పాతాళమున గాని, భూలోకమునగాని యుండు స్థానవిశేషము కాదు. స్థానవిశేషమనుట యవివేకము.

(94) 2.28. మోక్షోమేఽస్త్వితి చింతాం తర్జాతా చే దుత్థితం మనః
(95) 2.29. మననోత్థే మనస్యేష బంధ స్సాంసారికోమతః

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 2)

టీ. మోక్షః-**మోక్షము;** మే-**నాకు;** అస్తు-**అగుగాక;** ఇతిచింతా-**అనుచింత;** అంతః-**లోపల;** జాతాచేత్- **పుట్టెనేని;** మనః-**మనస్సు;** ఉత్థితం-**పుట్టినదగును;** మనసి-**మనస్సు;** మననోత్థే-**మననము వలన విజృంభించుచుండగా;** ఏషః-**ఈమనోజృంభణము;** సంసారికః-**సంసారరూపమైన;** బంధః-**బంధము;** మతః-**ఇష్టము.**

తా. మోక్షము నాకు గావలెనని కోరుటచే మనస్సు పుట్టును. ఆ మనస్సు పుట్టుటయే సంసారరూపమైన బంధమగును. తాను ముక్తుడైన పరమాత్మయని తలపక మోక్షము కావలయునని కోరుటయే సంసార రూపమైన బంధము.

(96) 2.30. తదమార్జనమాత్రంహి మహాసంసారతాం గతం

(97) 2.31. తత్ప్రమార్జనమాత్రంతు మోక్ష ఇత్యభిధీయతే

(అధర్వ; 70-అన్నపూర్ణ-అ 4)

టీ. తదమార్జనమాత్రంహి; తత్-**ఆమనోజృంభణము యొక్క;** అమార్జనమాత్రంహి-**తొలగించక పోవుటయే;** మహాసంసారతాం-**మహాసంసారత్వమును;** గతం-**పొందినది;** తత్ప్రమార్జన మాత్రంతు; తత్-**ఆమనోజృంభణముయొక్క;** ప్రమార్జనమాత్రంతు-**తొలగించుటయే;** మోక్షఇతి-**మోక్షమని;** అభిధీయతే-**చెప్పబడుచున్నది.**

తా. వృత్తులతో గూడిన చిత్తమే సంసారము; వృత్తులతో గూడిన చిత్తము నశించుటయే మోక్షము.

ఇతి సార్థాంతిక బంధమోక్ష వాక్యాన్యేక ఏక త్రింశతిః

ఇట్లు సార్థాంతిక బంధమోక్ష వాక్యములు ముప్పది యొకటి

ఇట్లు ద్వితీయ ప్రకరణము సమాప్తము.



మహావాక్య రత్న ప్రభావళి

3. అవిద్యన్నిందా వాక్య ప్రకరణము

(98) 3.1. **అథ యోన్యాం దేవతా ముపాసతేన్యోసావన్యోహమస్మీతి నసవేద యథాపశుః**
(శు.య; 10-బృహదారణ్యక-అ 3-బ్రా 4)

టీ. ఆసౌ-**వీడు;** అనః-**నా కంటె పరుడనియు;** అహం-**నేను;** అన్యః-**పరుడననియు;** యః-**ఎవడు;** అన్యాం-**ఇతరమైన;** దేవతాం-**దేవతను;** ఉపాసతే-**ఉపాసించుచున్నాడో;** సః-**వాడు;** యథాపశుః-**పశువువలెనో;** నవేద-**తెలిసినవాడుకాదు.**

తా॥ తాను బ్రహ్మమని తెలియక వాడీశ్వరుడు, గొప్పవాడు, నేను జీవుడను తక్కువవాడనని, యెవడన్యదేవత నుపాసించునున్నాడో వాడు తత్వజ్ఞుడుకాడు. వాడే పశువు.

(99) 3.2. **అత్ర భిదామివ మన్యమానః శతధా సహస్రధా భిన్నో మృత్యోస్సమృత్యుమాప్నోతి**
(అధర్వణ; 27-నృసింహోత్తరతాపనీ-ఖం 8)

టీ. అత్ర-**భేదత్రయములేని యీ బ్రహ్మమందు;** భిదామివ-**భేదమన్నట్లు;** మన్యమానః-**తలచుచున్న;** సః-**వాడు;** మృత్యోః-**మృత్యుదేవత వలన;** శతధా-**నూరు రీతులుగను;** సహస్రధా-**వేయిరీతులుగను;** భిన్నః-**పగిలినవాడై;** మృత్యుం-**నాశమును;** అప్నోతి-**పొందును.**

తా॥ స్వజాతీయ విజాతీయ స్వగతభేదములులేని బ్రహ్మమున నెవడు జగజ్జీవేశ్వరాది భేదమును తలచరాదు.

(100) 3.3. **కర్తృత్వాద్యహంకార భావనారూఢో మూఢః**
(శు.య; 35-నిరాలంబ)

టీ. కర్తృత్వాద్యహంకార భావనారూఢః; కర్తృత్వాది-**చేయుట మొదలగు పనులందు;** అహంకారభావనా- **నేనను వృత్తిపైని;** ఆరూఢః-**ఎక్కినవాడు;** మూఢః-**మూఢుడు.**

తా॥ కర్తృత్వ భోక్తృత్వాదులందు అహంకార భావముగలవాడు మూఢుడు. తత్త్వజ్ఞుడుకాడు.

(101) 3.4. **మృత్యోస్సమృత్యు మాప్నోతియ ఇహనానేవ పశ్యతి**
(కృ.య; 3-కఠ-2(ఋ; 42-ఆత్మబోధ)
(శు.య; 10-బృహదారణ్యక-అ 6-బ్రా 4)

టీ. యః-**ఎవడు;** ఇహ-**ఈ బ్రహ్మమందు;** నానేవ-**నానాత్వమున్నట్లు;** పశ్యతి-**చూచుచున్నాడో;** సః-**వాడు;** మృత్యోః-**మృత్యువు వలన;** మృత్యుం-**నాశమును;** ఆప్నోతి-**పొందుచున్నాడు.**

తా॥ అద్వితీయమైన బ్రహ్మమున నెవడు నానాత్వమున్నట్లు చూచునో, వాడు సంసారరూపమైన మృత్యువును పొందును.

(102) 3.5. అనుభూతిం వినా మూఢో వృథా బ్రహ్మణి మోదతే
(103) 3.6. ప్రతిబింబితశాఖాగ్ర ఫలాస్వాదనమోదవత్

(సామ; 29-మైత్రేయ-అ 2)

టీ. ప్రతిబింబిత శాఖాగ్రఫలాస్వాదన మోదవత్; ప్రతిబింబిత-**నీటి యందు ప్రతిఫలించిన;** శాఖాగ్ర-**కొమ్మకొనలందుండు;** ఫలాస్వాదన మోదవత్-ఫల-**ఫలము యొక్క;** అస్వాదన-**అనుభవించుటచేనైన;** మోదవత్-**సంతోషము గలవానివలెను;** అనుభూతింవినా-**బ్రహ్మానుభవములేక;** బ్రహ్మణి-**వేదాన్త శాస్త్రమందు;** మూఢః-**మూఢుడు;** వృథా-**వ్యర్థముగా;** మోదతే-**సంతోషించుచున్నాడు.**

తా. నీటియందు ప్రతిఫలించిన ఫలమును జూచి సంతోషించినవానివలె అనుభవము లేక వేదాన్త శాస్త్రమును చదివినంతమాత్రమున మూఢుడు తాను కృతకృత్యుడగుచున్నాడు. అందువలన ప్రయోజనము లేదు. వేదాన్తశాస్త్రమెట్లు ప్రవర్తించమని చెప్పునో యట్లు ప్రవర్తించుటకు శాస్త్రమును జదువవలయును. అట్లు వర్తింపవలెను.

(104) 3.7. అష్టాంగంచ చతుష్పాదం త్రిస్థానం పంచదైవతం
(105) 3.8. ఓంకారం యో నజానాతి బ్రాహ్మణో నభవేత్తు సః

(కృ.య; 39-ధ్యానబిందు)

టీ. అష్టాంగంచ-**ఎనిమిదియంగములు;** చతుష్పాదం-**నాలుగు పాదములు;** త్రిస్థానం-**మూడు స్థానములు;** పంచదైవతం-**పంచ దేవతలును, స్వరూపముగా గల;** ఓంకారం-**ఓంకారమును;** యః-**ఎవడు;** నజానాతి-**ఎఱుగడో;** సః-**వాడు;** బ్రాహ్మణః-**బ్రహ్మవేత్త;** నభవేత్తు-**కానేకాదు.**

తా. విశ్వతైజసప్రాజ్ఞ విరాడ్ఢిరణ్యగర్భాన్తర్యామికూటస్థ పరమాత్మలను నెనిమిది అంగములును, "అకారోకారమకారార్థమాత్రలు" అను నాలుగు పాదములును, జాగ్రత్స్వప్నసుషుప్తులను మూడు స్థానములును, బ్రహ్మవిష్ణుమహేశ్వరరుద్ర సదాశివులను పంచదైవతములను స్వరూపముగాగలది "ఓం"కారము. అట్టి ఓంకారమును జపించనివాడు బ్రాహ్మణుడు కాడు. సమస్తము నోంకారముగా భావింపవలెను.

(106) 3.9. అతివర్ణాశ్రమం రూపం సచ్చిదానందలక్షణం
(107) 3.10. యో నజానాతి సోఽ విద్వాన్ కదా ముక్తో భవిష్యతి

(కృ.య; 98-వరాహ- అ 2)

టీ. అతివర్ణాశ్రమంరూపం-**వర్ణాశ్రమరూపముల నతిక్రమించినదియు;** సచ్చిదానందలక్షణం - **సత్యజ్ఞానానంద స్వరూపముననైన యాత్మను;** యః-**ఎవ్వడు;** ముక్తః-**ముక్తుడు;** భవిష్యతి-**కాగలడు (అనగా కాడు).**

తా. స్పష్టము.

(108) 3.11. కుశలా బ్రహ్మవార్తాయాం వృత్తిహీనా స్సురాగిణః

(109) 3.12. తేప్యజ్ఞానతయా నూనం పునరాయాన్తి యాన్తిచ

(కృ.య; 37-తేజోబిందు-అ 1)

టీ. సురాగిణః-**విషయములందు గాఢానురాగముగలవారును;** వృత్తిహీనాః-**బ్రహ్మానుభవము లేనివారును;** బ్రహ్మవార్తాయాం-**వేదాన్త శాస్త్రమందు;** కుశలాఅపి-**సమర్థులైనను;** తే-**వారు;** అజ్ఞానతయా-**తెలియమిచే;** పునః-**మఱల;** అయాన్తి-**వచ్చుచున్నారు;** యాన్తి-**పోవుచున్నారు.**

తా. వేదాన్త శాస్త్రమందు ప్రావీణ్యము గలవారైనను విషయమునందు రాగము గలవారై రేని వారు జననమరణములను బొందుచుందురు గాని మోక్షము నొందరు. వేదాన్త శాస్త్రము లెస్సగ నెఱిగి యట్లు నడువవలయును. కేవల శాస్త్రజ్ఞానమున ప్రయోజనములేదు.

(110) 3.13. కాష్టదండో ధృతో యేన సర్వాశీ జ్ఞానవర్జితః

(111) 3.14. స్వాయత్త మేకాంతహితం స్వేప్సితం త్యాగవేదనం

(112) 3.15. యస్య దుష్కరతాం యాతం ధి క్తం పురుషకీటకం

(సామ; 61-మహా-అ 4)

టీ. యేన-**ఎవనిచే;** కాష్టదండః-**కఱ్ఱతోచేయబడిన దండము;** ధృతః-**ధరింపబడునో;** సర్వాశీ-**అన్నిటిని తినువాడును;** జ్ఞానవర్జితః-ఆత్మజ్ఞానములేనివాడును; స్వాయత్తం-**తన యధీనమున నున్నదానిని;** ఏకాంతహితం-**జగద్విషయమై తనకు మిక్కిలి హితము నిచ్చునదియు;** స్వేప్సితం-**తనచే కోరబడినదియునగు వస్తువును;** త్యాగవేదనం- **విడుచుటకు జ్ఞానము;** యస్య-**ఏమనుష్యునకు;** దుష్కరతాంయాతం-**దుష్కరమగునో;** పురుష కీటకం-**పురుషాకృతిని దాల్చిన పురుగువంటి;** తం-వానిని; ధిక్-**నిందింపవలయును.**

తా. సన్న్యాసలక్షణమైన దండమును ధరించి యెవడు భిక్షలకు మాత్రము తిరుగునో, ధనము నిమిత్తముపదేశించునో, గృహస్తులకంటె నెక్కుడు శయ్యాదిభోగములను గోరునో, యే సన్న్యాసి తనకిష్టమైన విషయమును విడువడో, యాసన్న్యాసి మేకవన్నెపులి. వాడు పురుగువంటివాడు. పూజ్యుడుకాడు. కావున వానిని విడువవలయును. ఆదరింపగూడదు.

(113) 3.16. అద్వితీయం బ్రహ్మతత్త్వం నజానంతి యదాతదా

(114) 3.17. భ్రాన్తా ఏవాఖిలా స్తేషాం క్వముక్తిః క్వేహవా సుఖం

(కృ.య; 98-వరాహ- అ 2)

టీ. అద్వితీయం-**తనకంటె రెండవదిలేనిదైన;** బ్రహ్మతత్త్వం-**బ్రహ్మ స్వరూపము;** యదా-**ఎప్పుడు;** నజానంతి-**ఎఱుగరో;** తదా-**అప్పుడు;** అఖిలాః(అపి)-**అందఱును;** భ్రాంతాఃఏవ-**భ్రాంతిగలవారే;** తేషాం-**ఆ భ్రాంతిగలవారికి;** క్వముక్తిః-**ముక్తి ఎక్కడిది;** ఇహవా-**ఈ లోకమందైనను;** సుఖంక్వ-**ఎక్కడ సుఖము.**

తా. బ్రహ్మస్వరూప మెఱుగనంతవరకు నందఱును భ్రాంతులే. ఆ యజ్ఞానులకు మోక్షమెక్కడిది? మోక్షము లేకున్నను సంసారమందైనను వారికి సుఖములేదు. కావున స్థిరచిత్తముగలవారై యుండవలయును. స్థిరచిత్తములేనివారికి గడియగడియకు భ్రాంతియే గలుగుచుండును. ఆ భ్రాంతిగలవారికెవరేమి చెప్పినను దానియందు విశ్వాసముండదు. అట్టి వారికి మోక్షముగలుగదు. సంసారమునను సుఖముగలుగదు.

(115) 3.18. అజ్ఞానోపహతో బాల్యే యౌవనే వనితాహతః
(116) 3.19. శేషే కళత్రచింతార్తః కింకరోతి నరాధమః
(సామ; 61-మహా-అ 6)

టీ. బాల్యే-**బాల్యమందు;** అజ్ఞాన-**అజ్ఞానముచేత;** ఉపహతః-**కొట్టబడినవాడు;** యౌవనే-**యౌవన కాలమందు;** వనితాహతః-**స్త్రీలచే జయింపబడినవాడు;** శేషే-**మిగిలిన ముసలితనమందు;** కళత్రచింతార్తః-**భార్యా విషయమైన చింతచే పీడింపబడినవాడు;** నరాధమః-**అట్టి నరాధముడు;** కింకరోతి-**ఏమిచేయువాడు.**

తా. బాల్యమున నజ్ఞానముతోనుండును. యౌవనమున స్త్రీలోలుడైయుండును. ముసలితనమున పుత్రకళత్రాదుల విషయమై పాటుపడుచు చింతించుచుండును. ఇట్లుండుట యధముని లక్షణము. అట్టి నరాధముడు బ్రహ్మధ్యానమెట్లు చేయగలడు, బ్రహ్మ స్వరూపమెఱుగుటకు ముఖ్యముగ యౌవనమును, తరువాత ముసలితనమును తగిన కాలములు, అట్టికాలమందు తత్త్వవిచారణను చేయుటను మాని భార్యాపుత్రుల నిమిత్తమై ఏడ్చుచుండు నరాధముడు ముక్తిని బొందలేడు.

(117) 3.20. ఇచ్ఛాద్వేష సముత్థేన ద్వంద్వమోహేన జంతవః
(118) 3.21. ధరావివర మగ్నానాం కీటానాం సమతాం గతాః
(సామ; 65-సన్న్యాస)

టీ. ఇచ్ఛా-**కోరిక (రాగము) చేతను;** ద్వేష-**ద్వేషముచేతను;** సముత్థేన-**పుట్టిన;** ద్వంద్వమోహేన-**సుఖదుఃఖాది ద్వంద్వ మోహముచేతను;** జంతవః-**మూఢులగు మనుష్యులు;** ధరా-**భూమి యందలి;** వివర-**రంధ్రములందు;** మగ్నానాం-**దిగుబడియున్న;** కీటానాం- **పురుగుల యొక్క;** సమతాం-**సమత్వమును;** గతాః-**పొందినవారగుచున్నారు.**

తా. రాగద్వేషములచే గలుగు సుఖదుఃఖాది ద్వంద్వములందు గల మోహముచే జనులు భూమికన్నములలో నుండు పురుగులవంటివారై యధోగతిని పొందుదురు. కావున మోహము విడిచి తత్త్వవిచారము చేయవలయును. ఇచ్ఛాద్వేషములు సుఖదుఃఖములు కలిమిలేములు పుణ్యపాపములు ఇత్యాదులు ద్వంద్వములనబడును. ఇవి రాగద్వేషముల వలన గలుగును. సుఖానుశయీరాగః దుఃఖానుశయీద్వేషః-అని రాగ ద్వేషముల లక్షణములు పతంజలిచే చెప్పబడెను.

ఇతి సార్థాంతికావిద్యన్నిందావాక్యా న్యేకవింశతిః
ఇట్లు సార్థాంతికవిద్యన్నిందావాక్యము లిఱువదియొకటి
ఇట్లు తృతీయ ప్రకరణము సమాప్తము.

మహావాక్య రత్న ప్రభావళి

4. జగన్మిథ్యావాక్య ప్రకరణము

(119) 4.1. నాన్యత్కించన మిషత్
(ఋ; 8-ఐతరేయ)

టీ. అన్యత్-**బ్రహ్మముకన్న నితరమైనది;** కించన-**ఏమియును;** న-**లేదు;** మిషత్-**వ్యాజమగును.**

తా॥ బ్రహ్మమొక్కటియేగాని బ్రహ్మముకన్న వ్యతిరేకమైనది మఱియొకటి లేదు. మఱియొకటి యున్నట్లు కనబడునేది యది మృగతృష్ణలోని జలమువలె మిథ్యయైనది.

(120) 4.2. వాచారంభణం వికారో నామధేయం
(సామ-9; ఛాందోగ్య-ప్ర 6-ఖ 1)

టీ. వాచారంభణం-**వాక్ప్రారంభమును (నామము);** వికారః-**పరిణామాదివికారమును (రూపము);** నామధేయం-**పేరుమాత్రము.**

తా॥ వస్తువున నామరూపములు కల్పింపబడినవి యదార్థములు కావు. మన్నువంటి కారణమైన బ్రహ్మము నామరూపములు కలిగి కుండవంటి కార్యమైన జగత్తుకల్పింపబడెను. కార్యము నశించును. దానితో నామరూపములు నశించును. పిదప వస్తుధర్మములైన అస్తిభాతి ప్రియములేయుండును. అస్తిభాతి ప్రియస్వరూపమైన బ్రహ్మము నిత్యమనియు, నామ రూపాత్మకమైదానియందు కల్పింపబడిన జగత్తు మిథ్యయనియును, తత్త్వజ్ఞానమున దెలియ వలయును. ఈశ్రుత్యర్థము పంచదశి 13వ ప్రకరణమైన అద్వైతానందములో 38, 39 శ్లోకములయందు చెప్పబడియున్నది. ఎట్లనిన "వాగ్నిష్పాద్యం నామమాత్రం వికారో నాస్యసత్తతా" - చిత్రదీపము - 195 శ్లోకము గూడ చూడవలయును.

(121) 4.3. అతోఽన్యన్మార్తం.
(శు.య; 10-బృహదారణ్యక-అ 5-బ్రా 4,5)

టీ. అతః-**ఈ కారణము వలన;** అన్యత్-**ఇతరమైనది;** మార్తం-**మట్టి సంబంధమైనది.**

తా॥ నామరూపములు మిథ్యలు. సమస్తము నామరూపములతో గూడినదే గావున నామరూపములు లేని బ్రహ్మముకన్న నితరమైన దంతయును నశించును. జగత్తు నశించునది. 'మిథ్య'యనగా నున్నట్లే కనుపడునది. వాస్తవమున లేనిది.

పాఠాంతరము - "అతోన్యదార్తం" ఈ పాఠమందు "ఆర్త" శబ్దమునకు నశించునది యనునర్థము.

(122) 4.4. నతు తద్ద్వితీయ మస్తి
(శు.య; 10-బృహదారణ్యక-అ 6-బ్రా 3)

టీ. ద్వితీయం-**బ్రహ్మమునకన్న రెండవది;** నత్వస్తి-**లేనేలేదు.**

తా॥ బ్రహ్మమునకన్న సజాతీయమైన రెండవవస్తువు కాని విజాతీయమైన రెండవ వస్తువుకాని స్వగతమైన రెండవ వస్తువు గాని నిజముగ లేదు.

(123) 4.5. నాత్ర కాచన భిదాస్తి

(అధర్వ; 27-నృసింహోత్తరతాపినీ-ఖం 8)

టీ. అత్ర-**ఇక్కడ (నామరూపాత్మకమైన జగత్తు తనయందు కల్పింపబడగా నాజగత్తున ప్రవేశించిన ప్రత్యగాత్మ స్వరూపుడైన తనయందు);** భిదా-**భేదము;** కాచన-**ఒకింతయైనను;** నాస్తి-**లేదు.**

తా॥ ఉపాధులనేకములుగా నున్నందున వానియందు ప్రత్యగాత్మ వేఱువేఱుగా నున్నటుల కనబడు చున్నను నానాఘటములందుండు ఆకాశమువలె నొకటియేగాని వేఱుగాదు. కావున నిక్కడ భేదము లేదు.

(124) 4.6. నైవతత్ర కాచన భిదాస్తి

(అధర్వ; 27-నృసింహోత్తరతాపినీ-ఖం 8; 2)

టీ. తత్ర-**అక్కడను (నామరూపాత్మకమైన జగత్తుతోపక ముందున్న బ్రహ్మమందు);** కాచన-**ఒకింతయును;** భిదా-**భేదము;** నాస్త్యేవ-**లేనేలేదు.**

తా॥ సృష్టికిముందు బ్రహ్మము సజాతీయ విజాతీయ స్వగత భేదములు లేక యుండెను. సృష్టియైన తరువాతను నట్లేయున్నది. తనయందవయవాదులచే గలుగు భేదము స్వగత భేదమనబడును. తనవంటిది మరియొకటియుండ సజాతీయ భేదమగును. తనకంటె నన్యమైనది మఱియొకటి యుండ విజాతీయ భేదమనబడును. బ్రహ్మము భేదములేనిదిగాన జగత్తు మిథ్యయగును.

(125) 4.7. సర్వం వికారజాతం మాయామాత్రం

టీ. వికారజాతం-**నామరూప వికారములు కలిగియుద్భవించినది;** సర్వం-**సమస్తమును;** మాయామాత్రం-**మాయాస్వరూపమైనది (లేనిదే).**

తా॥ బ్రహ్మము భేదత్రయములేనిది. కావున దానికి వ్యతిరిక్తమై నామరూపవికారముతో గూడిన జగత్తంతయు నింద్రజాలము వంటిది గాని వాస్తవము కాదు. యా, మా, సా-మాయా-ఏదిలేనిదో యది 'మాయ' యని మాయాశబ్దార్థము.

(126) 4.8. సర్వత్ర నహ్యస్తి ద్వైతసిద్ధి ర్నాస్తి ద్వైతం కుతో మర్త్యం

(అధర్వ; 27-నృసింహోత్తరతాపినీ-ఖం 8; శు.య; 30-సుబాల-ఖం 5)

టీ. సర్వత్ర-**సర్వవ్యాపకమైన (అనంతమైన) బ్రహ్మమందు;** ద్వైతసిద్ధిః-**ద్వైతమైన ప్రపంచోత్పత్తి;** నాస్తిహి-**నిశ్చయముగా లేదు;** ద్వైతం-**ప్రపంచము;** నాస్తి-**లేదు;** మర్త్యం-**మనుష్యాదిభేదము;** కుతః-**ఎట్లుండును?**

తా॥ ప్రపంచము బ్రహ్మమునలేదు. ప్రపంచమే మిథ్యయగునపుడందలి అవాంతరభేదమైన మనుష్యాదిక మెట్లు నిజమగును?

(127) 4.9. ప్రపంచో యది విద్యేత నివర్తేత నసంశయః

(128) 4.10. మాయామాత్ర మిదం ద్వైత మద్వైతం పరమార్థతః

(అథర్వణ; 6-మాండూక్య; శ్రీ గౌడపాదీయ కారికాంతర్గతం)

టీ. ప్రపంచః-**ప్రపంచము;** విద్యేతయది-**ఉన్నదేని;** నివర్తేత-**నివర్తించును;** నసంశయః-**సంశయము లేదు;** ఇదంద్వైత-**ద్వైతమైన యీ జగత్తు?;** మాయామాత్రం-**మాయా స్వరూపమైనది;** పరమార్థతః-**వాస్తవముగ;** అద్వైతం-**అద్వితీయమైన బ్రహ్మమే నిత్యమైనది.**

తా॥ ఈ ప్రపంచము లేదు. ఉన్నట్లు కనపడునేని నిత్యానిత్య వస్తువిచారమున నివర్తించును. ద్వైతము మాయాకార్యము. వాస్తవమున నద్వైతమైన బ్రహ్మమే నిత్యము.

(129) 4.11. వికల్పో వినివర్తేత కల్పితో యది కేనచిత్

(130) 4.12. ఉపదేశా దయం వారో జ్ఞాతే ద్వైతం నవిద్యతే

(అథర్వణ; 6-మాండూక్య; గౌడపాదీయోపనిషత్కారికాంతర్గతం)

టీ. కేనచిత్-**ఒకానొకని చేతను;** వికల్పః-**ఒకప్పుడుతోచి మఱియొకప్పుడు కనపడని ప్రపంచము;** కల్పితోయది-**కల్పింపబడినదగునేని;** వినివర్తేత-**నివర్తించును;** ఉపదేశాత్-**తత్త్వోపదేశము వలన;** అయంవాదః-**ఈ కార్యకారణ విచారరూపమైన వాదమ;** జ్ఞాతే-**తెలియబడుచుండగా;** ద్వైతం-**జగత్తు;** నవిద్యతే-**ఉండదు.**

తా॥ నిర్వికల్పమైన బ్రహ్మమందు వికల్పమైన జగత్తెవనిచే గల్పింపబడినను, నిత్యానిత్య వస్తు విచారమున నా జగత్తు నివర్తించును. మఱియును గురూపదేశమున కార్యకారణ విచారము తెలియబడుచుండగా ద్వైతమైన జగత్తు మిథ్యయని తోచును.

(131) 4.13. ద్వితీయకారణాభావా దనుత్పన్న మిదం జగత్

(132) 4.14. యథై వహి నభశ్శూన్యం జగచ్ఛూన్యం తథైవహి

(సామ; 61-మహా-అ 5)

టీ. ద్వితీయకారణాభావాత్-**రెండవకారణము లేమివలన;** ఇదంజగత్-**ఈజగత్తు;** అనుత్పన్నం-**పుట్టనిదే;** నభః-**ఆకాశము;** యథైవ-**ఏతీరున;** శూన్యం-**శూన్యమో;** తథైవ-**ఆరీతిగానే;** జగత్-**జగత్తు;** శూన్యంహి-**శూన్యమేకదా.**

తా॥ ఉపాదాన నిమిత్తములను రెండు కారణములులేనిది కార్యముకలుగదు. బ్రహ్మముకన్న సజాతీయ కారణముగాని, విజాతీయ కారణముగాని రెండవది లేనందునను,

స్వగతభేదమైనను, బ్రహ్మమునకు లేనందునను, జగత్తు లేనందునను, జగత్తుపుట్టలేదు. ఆకాశము నీలిరంగుగా నున్నట్లు గనపడుచున్నను శూన్యమైనటులు జగత్తు కనబడుచున్నను మిథ్యయే.

(133) 4.15. ఇదం ప్రపంచం యత్కించి ద్యద్యజ్జగతి వీక్ష్యతే

(134) 4.16. దృశ్యరూపంచ దృగ్రూపం సర్వం శశవిషాణవత్

(కృ.య; 37-తేజోబిందు)

టీ. జగతి-**జగత్తునందు;** యత్కించిత్-**ఏ కొంచెమైనను;** ఇదం ప్రపంచం-**పాంచభౌతికమైనది;** యద్యత్-**ఏదియేదైనను;** వీక్ష్యతే-**చూడబడుచున్నదో;** దృశ్యరూపంచ-**దృశ్యరూపమైనదియును;** దృగ్రూపం-**చూచునదియును;** సర్వం-**సమస్తమును;** శశవిషాణవత్-**కుందేటికొమ్మువంటిది.**

తా॥ తెలియబడునది యంతయును దృశ్యము. చూచుచున్న దెలిసికొనుచున్న జీవుడు దృగ్రూపము. జగత్తును జీవుడును సర్వము కుందేటి కొమ్మువలెనే శూన్యమైనవి.

(135) 4.17. అయం ప్రపంచో నాస్త్యేవ నోత్పన్నంనోత్థితం జగత్

(136) 4.18. చిత్తం ప్రపంచ ఇత్యాహు ర్నాస్తినాస్త్యేవ సర్వదా

(కృ.య; 37-తేజోబిందు-అ 6)

టీ. అయం ప్రపంచః-**ఈ ప్రపంచము;** నాస్త్యేవ-**లేనేలేదు;** జగత్-**జగత్తు;** నోత్పన్నం-**పుట్టినది కాదు;** నోత్థితం-**విజృంభణము గాదు;** చిత్తం-**చిత్తమే;** ప్రపంచ ఇతి-**ప్రపంచమని;** ఆహుః-**చెప్పెదరు;** సర్వదా-**ఎల్లప్పుడు;** నాస్తి నాస్త్యేవ-**నిశ్చయముగా లేనే లేదు.**

తా॥ నిర్వికారమైన బ్రహ్మమున జగత్తుపుట్టలేదు. చిత్తమే జగత్తు గాని, చిత్తముకన్న వేఱుగాదు. చిత్తమింద్రజాలమువంటిది. వాస్తవము కాదు.

(137) 4.19. మాయాకార్య మిదం నాస్తి మాయా నాస్తి భయం నహి

(138) 4.20. పరం బ్రహ్మాహ మస్మీతి స్మరణస్య మనో నహి

(కృ.య; 37-తేజోబిందు-అ 5)

టీ. మాయాకార్యం-**మాయచే కల్పించబడిన;** ఇదం-**ఈ జగత్తు;** నాస్తి-**లేదు;** మాయా-**మాయ యును;** నాస్తి-**లేదు;** భయం-**భయము;** నహి-**లేదు;** అహం-**నేను;** పరంబ్రహ్మ-**పరం బ్రహ్మము;** అస్మీతి-**అగుచున్నానని;** స్మరణస్య-**తలచుటకు;** మనః-**మనస్సు;** నహి-**లేదు.**

తా॥ మాయయనగా లేదనియర్థముగావున మాయలేనిదే ఇక దానిదే గల్పింపబడిన జగత్తెటులుండును; జగత్తులేనిదే గావున భయము లేదు. నేను బ్రహ్మమని తలచుటకు మనస్సును లేదు. పరమార్థమున తానే బ్రహ్మము. అన్యము లేనేలేదు.

(139) 4.21. వంధ్యాకుమారవచనే భీతిశ్చే దస్త్విదం జగత్

(140) 4.22. శశశృంగేణ నాగేంద్ర మృతశ్చే దస్తిదం జగత్

(కృ.య; 37-తేజోబిందు-అ 6)

టీ. వంధ్యాకుమారవచనే-**గొడ్రాలి పుత్రునిమాటయందు;** భీతిశ్చేత్-**భయముండునేని;** ఇదంజగత్-**ఈ జగత్తు;** అస్తు-**ఉండుగాక;** శశశృంగేణ-**కుందేటి కొమ్ముచేత;** నాగేంద్రః-**మత్త గజము;** మృతశ్చేత్-**చచ్చినదగునేని;** ఇదంజగత్-**ఈ జగత్తు;** అస్తు-**ఉండుగాక.**

తా॥ గొడ్రాలికొడుకును-వానిమాటయు దానియందు భయమును, కుందేటికొమ్మును-దానిచే మదపుటేనుగు చచ్చుటయు నెంతనిజమో, జగత్తుండుటయు నంత నిజమే. జగత్తు మిథ్యయైనది.

(141) 4.23. మృగతృష్ణాజలం పీత్వా తృప్త శ్చే దస్త్విదం జగత్

(142) 4.24. గంధర్వనగరే సత్యే జగద్భవతి సర్వదా

(కృ.య; 37-తేజోబిందు-అ 6)

టీ. మృగతృష్ణాజలం-**ఎండమావులందారోపింపబడిన జలమును;** పీత్వా-**త్రాగి;** తృప్తశ్చేత్-**తృప్తుడగునేని;** ఇదంజగత్-**ఈ జగత్తు;** అస్తు-**ఉండుగాక;** గంధర్వనగరే-**ఇంద్రజాల నిర్మితమైన పట్టణము;** సత్యే-**సత్యమగుచుండగా;** జగత్-**జగత్తు;** సర్వదా-**ఎల్లప్పుడు;** భవతి-**నిజమగుచున్నది.**

తా॥ ఎండమావులందు నీరును, ఆ నీటిని త్రాగుటవలన తృప్తియును, గంధర్వనగరమునెటుల సత్యములుగావో యటుల జగత్తును సత్యముగాదు.

(143) 4.25. గగనే నీలిమాసత్యే జగత్సత్యం భవిష్యతి

(కృ.య; 37-తేజోబిందు-అ 6-76)

(144) 4.26. మాసాత్పూర్వం మృతో మర్త్యోహ్యాగతశ్చే జ్జగద్భవేత్

(కృ.య; 37-తేజోబిందు-అ 6-80)

టీ. గగనే-**ఆకాశమందు;** నీలిమాసత్యే-**నీలిమ యొక్కయునికి గలుగు చుండగా;** జగత్-**జగత్తు;** సత్యం-**కాలత్రమందు బాధింపబడనది;** భవిష్యతి-**కాగలదు;** మాసాత్పూర్వం-**నెలదినములకు ముందు;** మృతః-**చచ్చిన;** మర్త్యః-**మనుష్యుడు;** ఆగతశ్చేత్-**వచ్చినవాడగునేని;** జగత్-**జగత్తు;** సత్యం-**కాలత్రయమందు బాధింపబడనిది;** భవేత్-**అగును (అనగాః-జగత్తు మిథ్యయగుట)**

తా॥ స్పష్టము.

(145) 4.27. గోస్తనాదుద్భవం క్షీరం పునరారోపణే జగత్

(146) 4.28. జ్వాలాగ్నిమండలే పద్మవృద్ధిశ్చే జ్జగ దస్త్విదం

(కృ.య; 37-తేజోబిందు-అ 6)

టీ. గోస్తనాత్-**ఆవు పొదుగు నుండి;** ఉద్భవం-**పుట్టిన;** క్షీరం-**పాలు;** పునః-**మఱల;** ఆరోపణే-**పొదుగున నింపుటకు శక్యమేన;** జగత్-జగత్తు; అస్తు-**ఉండుగాక;** జ్వాలాగ్నిమండలే-**జ్వాలలతో గూడిన యగ్నిమండలమున;** పద్మవృద్ధిశ్చేత్-**పద్మవృద్ధియగునేని;** ఇదంజగత్-**ఈ జగత్తు;** అస్తు-**ఉండుగాక.**

తా॥ పితికిన ఆవుపాలు మఱల నావు పొదుగున నుంచుట యెంత యసాధ్యమో, యగ్ని మండలమున పద్మవృద్ధిగలుగుట యెట్లసంభవమో జగత్తు సత్యమునుండుట యంత యసంభవము.

(147) 4.29. జ్ఞానినో హృదయం మూఢైర్జ్ఞాతంచే దస్త్విదం జగత్

(కృ.య; 37-తేజోబిందు-అ 6)

టీ. జ్ఞానినః-**జ్ఞాని యొక్క;** హృదయం-**హృదయము;** మూఢైః-**అజ్ఞానులచే** జ్ఞాతంచేత్-**తెలియబడినదగునేని;** ఇదంజగత్-**ఈ జగత్తు;** అస్తు-**ఉండుగాక.**

తా॥ జ్ఞాని మనస్సు మూఢునిచే నెఱుగబడుట యెట్లసత్యమో యట్లే జగత్తుండుట యసత్యము. జ్ఞానియొక్క సుగుణములను దుర్మార్గుడైన మూఢుడు విపరీతభావనచే దుర్గుణములుగా దలచును. కాని జ్ఞాని యొక్క యభిప్రాయమును ఎన్నటికిని తెలిసికొనజాలడు.

(148) 4.30. అజకుక్షౌ జగన్నాస్తి హ్యాత్మకుక్షౌ జగన్నహి

(149) 4.31. సర్వదా భేదకలనం ద్వైతాద్వైతం నవిద్యతే

(కృ.య; 37-తేజోబిందు-అ 6)

టీ. అజకుక్షౌ-**బ్రహ్మకుక్షి యందు;** జగత్-**జగత్తు;** నాస్తిహి-**లేదు; నిశ్చయము;** ఆత్మకుక్షౌ-**ఆత్మకుక్షి యందు;** జగత్-**జగత్తు;** నహి-**నిశ్చయముగలేదు;** సర్వదా-**ఎప్పుడును;** భేదకలనం-**భేదవ్యవహారమైన;** ద్వైతాద్వైతం-**ద్వైతాద్వైత విధము;** నవిద్యతే-**లేదు.**

తా॥ జగత్తు బ్రహ్మదేవుని యుదరమున లేదు. ఆత్మ కుక్షియందును లేదు. ద్వైతము అద్వైతము అను భేదమును లేదు. బోధార్థ మద్వైతమని చెప్పబడెను. కాని వాస్తవమున నామరూపములు లేవు.

(150) 4.32. నాస్తి నాస్తి జగత్సర్వం గురుశిష్యాదికం నహి

(151) 4.33. సచ్చిదానందమాత్రహ మనుత్పన్న మిదం జగత్

(కృ.య; 37-తేజోబిందు-అ 6)

టీ. జగత్సర్వం-**జగత్తంతయును;** నాస్తి-**లేదు;** నాస్తి-**లేదు;** గురుశిష్యాదికం-**గురుశిష్యాది భేదమును;** నహి-**నిశ్చయముగ లేదు;** అహం-**నేను;** సచ్చిదానందమాత్రః-**సత్యజ్ఞానాంద స్వరూపుడను;** ఇదంజగత్-**ఈ జగత్తు;** అనుత్పన్నం-**పుట్టనిది.**

తా॥ గురుశిష్యాదిభేదమంతయును వ్యావహారికముగాని పారమార్థికముకాదు. పరమార్థమున సత్యజ్ఞానానందమైన బ్రహ్మముదక్క మఱియొకటి లేదు. పారమార్థికదశ జాగ్రత్స్వప్న సుషుప్తులకంటె వేరైనది. సుషుప్తి యందు సర్వము నశించుచుండగా నికతురీయమందు చెప్పవలసినదేమున్నది; ఇట్లు బుద్ధిమంతులు చక్కగ బుద్ధిచే నూహింపవలయును.

ఇతి సార్ధాంతిక జగన్మిథ్యావాక్యాని త్రయస్త్రింశత్
ఇట్లు సార్ధాంతిక జగన్మిథ్యావాక్యములు ముప్పదిమూడు
ఇట్లు చతుర్ధ ప్రకరణము సమాప్తము.



మహావాక్య రత్న ప్రభావళి

5. ఉపదేశవాక్య ప్రకరణము

(152) 5.1. **స య ఏషోऽణిమైతదాత్మ్య మిదంసర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో**
(సామ; 9–ఛాందోగ్య–ప్ర 6–ఖ 8, 9, 10, 11, 12, 13, 14, 15)

టీ. యః–**ఎవడు;** ఏషోऽణిమా–**ఈయణుస్వరూపుడో (అణుధర్మము, అణిమ–జగత్తునకు కారణస్వరూపుడే యీయణురూపుడైన యాత్మ);** సః–**వాడే;** సద్రూపమైన **బ్రహ్మము;** ఇదంసర్వం–**ఈ ప్రపంచమంతయును;** ఐతదాత్మ్యం–**ఈ ఆత్మస్వరూపమే;** తత్–**ఆ బ్రహ్మము;** సత్యం–**కాలత్రయ మందు బాధింపబడనది;** సః–**ఆ బ్రహ్మమే;** ఆత్మా–**ప్రత్యగాత్మ;** శ్వేతకోతో–**శ్వేత కేతువా!;** తత్–**ఆ బ్రహ్మము;** త్వం–**నీవు;** అసి–**అగుచున్నావు.**

తా॥ జగత్తున కణురూపము వలన కారణుడైనవాడెవడో వాడే సద్రూపమైన బ్రహ్మము. జగమంతయును ఐతదాత్మ్యమైనది. (ఈ జగత్తు దాని సంబంధమై దానినే యాత్మగాగలది.) ఆ బ్రహ్మము సత్యమైనది అదియే ప్రత్యగాత్మయై సర్వభూతములనున్నది. కావున ఓ శ్వేతకేతువా! ఆ బ్రహ్మమే నీవు; బ్రహ్మమే యుపాధుల బ్రవేశించి "యాత్మ" యనబడుచున్నది. "ఆత్మ" యనగా బ్రత్యగాత్మయనియే తెలియవలెను. ఉపాధులలోనున్న యీ ప్రత్యగాత్మయే నేను, నీవు, వాడు, అని చెప్పబడుచున్నది. ప్రత్యగాత్మ బ్రహ్మములకు భేదము లేదు. నీవు ప్రత్యగాత్ముడవు గావున ఓ శ్వేతకేతువా ! నీవే బ్రహ్మవు. జహదజహల్లక్షణచే నుపాధులను విడువగా బ్రహ్మమే శేషించును. కావున నేను బ్రహ్మను, నీవు బ్రహ్మవని చెప్పవచ్చును.

(153) 5.2. **అభయంవై జనక ప్రాప్తోऽసి**
(శు.య; 10–బృహదారణ్యక–అ 6–బ్రా 2)

టీ. జనక–**ఓ జనక మహారాజా;** అభయం–**నిర్భయమైన బ్రహ్మమును;** ప్రాప్తోऽసి–**పొందిన వాడవగుచున్నావు.**

తా॥ బ్రహ్మము మూడు శరీరములు లేని యభయస్వరూపము. అదియే నీవు.

(154) 5.3. **బ్రహ్మచర్య మహింసాంచ సత్యం చాపరిగ్రహం**
యత్నేన హేరక్షత హేరక్షత హేరక్షతేతి
(సామ; 16–గూఢారుణిక)

టీ. బ్రహ్మచర్యం–**బ్రహ్మచర్యమును;** అహింసాంచ–**అహింసను;** సత్యంచ–**సత్యమును;** అపరిగ్రహం–**అపరిగ్రహమును;** యత్నేన–**ప్రయత్నము చేత;** హేరక్షత–**రక్షించుకొనుడు;** హేరక్షత–**రక్షించుకొనుడు;** హేరక్షత–**రక్షించుకొనుడు;** ఇతి–**అని.**

తా॥ యమములైన యహింసా సత్య బ్రహ్మచర్యా పరిగ్రహముల నొకప్పుడైనను విడువక ప్రయత్నమున రక్షించుకొనుడు. అహింసా వ్రతము సిద్ధించినవాని సన్నిధియందు పులి-ఆవు, ఇట్టి పరస్పర విరోధములు గల జంతువులును, మైత్రి గలిగియుండును-అహింసా ప్రతిష్ఠాయాం తత్సన్నిధౌ వైరత్యాగః -అని, అపరిగ్రహము సిద్ధించిన పూర్వజన్మజ్ఞానము గలుగును-అపరిగ్రహ స్థైర్యజన్మ కథంతాసంబోధః-అని, బ్రహ్మచర్యముగలవానికి తేజస్సు వృద్ధియగును-బ్రహ్మచర్య ప్రతిష్ఠాయాం వీర్యలాభః-అని, సత్యవ్రతునకు సత్కర్మ చేయకపోయినను తత్ఫలము గలుగును-సత్యప్రతిష్ఠాయాం క్రియాఫలాశ్రయత్వం-అని, అస్తేయ వ్రతముగలవానికి ప్రయత్నము లేకయే సమస్త రత్నములు ప్రాప్తించును-అస్తేయ ప్రతిష్ఠాయాం సర్వరత్నోపస్థానం-అని-పతంజలిచే యోగశాస్త్రమందు చెప్పబడెను; గావున నహింసా సత్యాస్తేయ బ్రహ్మచర్యా పరిగ్రహముల నేమఱక జాగరూకులై కాపాడుకొనవలయును.

(155) 5.4. తత్త్వమసి త్వం తదసి
(శు.య; 59-పైంగల-అ 3)

టీ. తత్-**ఆపరబ్రహ్మము;** త్వం-**నీవు;** అసి-**అగుచున్నావు;** త్వం-**నీవు;** తత్-**ఆ పరబ్రహ్మము;** అసి-**అగుచున్నావు.**

తా॥ ఆ బ్రహ్మమే నీవు, నీవే ఆ బ్రహ్మము గాని యన్యమెద్దియును లేదు. తత్పదలక్ష్యము బ్రహ్మము. తత్పద వాచ్యుడీశ్వరుడు. త్వం పద లక్ష్యము ప్రత్యగాత్మ. త్వం పదవాచ్యుడు జీవుడు. బ్రహ్మమే మాయోపాధిని గ్రహించుటచే నీశ్వరుడనియును, మాయాభేదమైన యవిద్యను గ్రహించుటచే జీవుడనియు చెప్పబడుచున్నది. భాగలక్షణచే నుపాధులైన మాయావిద్యలను విడువగా బ్రహ్మమొకటియై, జీవేశ్వరులు మిథ్యాభూతులగుచున్నారు. జహల్లక్షణ, యజహల్లక్షణ, భాగలక్షణయని లక్షణావృత్తి మూడు విధములు. గంగాయాం ఘోషః-గంగయందు గొల్లపల్లి. ఇక్కడ గంగను విడచి గంగాతీరముననున్న గొల్లపల్లియని యర్థము చెప్పవలయును. ఇది జహల్లక్షణ కుదాహరణము. జహల్లక్షణమనగా స్వార్థమును విడచి పరార్థమును చెప్పునది. ఈ లక్షణముచే తత్త్వమసియను వాక్యమున కర్థమును చెప్పరాదు. తత్పదలక్ష్యమైన బ్రహ్మము పరిపూర్ణము గావున దానిని విడువ నవకాశము లేదు. మంచాః క్రోశంతి-మంచములు మెఱబెట్టుచున్నవి. మంచములను విడువక మంచములపైనున్న మనుష్యులేడ్చుచున్నారని యర్థము జెప్పవలెను. ఇది యజహల్లఓణ కుదాహరణము. అజహల్లక్షణయనగా స్వార్థమును విడువని లక్షణ. ఈ లక్షణచే "తత్త్వమసి"యను జెప్పబడుదానికి భిన్నమైన యెడల "ఏక మేవాద్వితీయం బ్రహ్మ"యను శ్రుతికి బాధకము వచ్చును. 'సోఽయం దేవదత్తః"-ఆ దేవదత్తుడే యీ దేవదత్తుడు.

కళింగదేశమున సార్వభౌముడైన దేవదత్తుడే గ్రహింపబడుచున్నాడు. ఇది భాగలక్షణ కుదాహరణము. విరుద్ధభాగములను విడిచి సామాన్యమును గ్రహించుటయే (ఐక్యమును గ్రహించుటయే) భాగలక్షణావృత్తి యనబడును. దీనినే కొందఱు జహల్లక్షణ మని చెప్పుదరు.

ఇట్లే మాయాభేదములైన యుపాధులను, అయుపాధులవలన గలిగిన సర్వజ్ఞత్వ కించిద్జ్ఞత్వాది ధర్మములను విడువగా, జీవేశ్వరాది భేదములేక, కేవలబ్రహ్మమే పరిపూర్ణమైయుండును. ఉపాధులసత్తులు గావున, విడువవచ్చును. ఈ లక్షణచే "తత్త్వమసి" యను వాక్యమునకర్థము చెప్పవలయును.

(156) 5.5. యన్మనసా నమనుతే యేనాహు ర్మనోమతం
(157) 5.6. తదేవ బ్రహ్మత్వం విద్ధి నేదం యదిద ముపాసతే

(సామ; 2-కేన-ఖం 1)

టీ. యత్-**ఏది;** మనసా-**మనస్సుచే;** నమనుతే-**తెలియబడదో;** యేన-దేనిచేత; మనః-**మనస్సు;** మతం-**తెలిసికొనబడునని,** ఆహుః-**చెప్పుదురో;** తదేవ-అదియే; బ్రహ్మ-**బ్రహ్మమని,** త్వం-**నీవు;** విద్ధి-**తెలిసికొనుము;** యత్-**నామరూపములుగ బ్రహ్మవిష్ణ్వాదిరూపము గల యేవస్తువును;** ఇదం-**ఈబ్రహ్మమని;** ఉపాసతే-**ఉపాసించుచున్నాడో;** ఇదం-**ఈ బ్రహ్మము;** న-**కాదు.**

తా॥ ఏది మనస్సును తెలిసికొనుచున్నదో, దేనిని మనస్సు తెలిసికొనలేదో యదియే బ్రహ్మమని తెలిసికొనుము. అజ్ఞానిచే బ్రహ్మమని నామరూపములు గలిగి పూజింపబడుచున్న బ్రహ్మవిష్ణ్వాది స్వరూపము మనస్సుచే దెలియబడక మనస్సును తెలిసికొను నీ బ్రహ్మము కాదు.

(158) 5.7. యత్పరంబ్రహ్మ సర్వాత్మా విశ్వస్యాయతనం మహత్

(కృ.య; 12-కైవల్య)

టీ. యత్-**ఏది;** సర్వాత్మా-**సమస్త భూతములకు నాత్మయైయున్నదో;** విశ్వస్య-**సమస్తమునకు;** మహత్-**గొప్పదియైన;** ఆయతనం-**ఆధార (గృహ)మై యున్నదియో యది;** పరంబ్రహ్మ-**పర బ్రహ్మము; సర్వమునకు నాత్మయై విశ్వాధారమైనదే పరబ్రహ్మము.**

తా॥ సర్వమునకు నాత్మయై విశ్వాధారమైనదే పరబ్రహ్మము

(159) 5.8. సూక్ష్మాత్సూక్ష్మతరం నిత్యం తత్త్వమేవ త్వమేవతత్

(కృ.య; 12-కైవల్య)

టీ. సూక్ష్మాత్-**సూక్ష్మమైన యణువునకన్నను;** సూక్ష్మతరం-**మిక్కిలి సూక్ష్మమైనది;** నిత్యం-**నాశములేనిదియునగు;** తద్-**ఆ బ్రహ్మము;** త్వమేవ-**నీవే;** త్వమేవ-**నీవే;** తత్-**ఆ బ్రహ్మము.**

తా॥ నిత్యమైన యా బ్రహ్మమే నీవు; నీవే యా బ్రహ్మము.

(160) 5.9. అంతఃపూర్ణో బహిఃపూర్ణకుంభ ఇవాంబుధౌ

(161) 5.10. అంతశ్శూన్యో బహిశ్శూన్య శ్శూన్యకుంభ ఇవాంబరే

(సామ; 29–మైత్రేయ–అ 2; కృ.య; 98–వరాహ–అ 4)

టీ. అంబుధౌ–**సముద్రమందు;** పూర్ణకుంభ ఇవ –**నిండుకుండవలె;** అంతఃపూర్ణః–**లోపలనిండి యున్నది;** బహిఃపూర్ణః–**పైని నిండియున్నది;** అంబరే–**ఆకాశమందు;** శూన్యకుంభ ఇవ–**శూన్యఘటమువలె;** అంతశ్శూన్యః–**లోపల శూన్యమైనది;** బహిశ్శూన్యః–**పైని నేమియును లేనిది; బ్రహ్మమంతర్బాహ్యములందు తానే నిండియున్నది. ఆ బ్రహ్మమంతర్బాహ్యములందు తనకన్న నితరమైన జగత్తును లేనిది.**

తా. స్పష్టము.

(162) 5.11. మాభవ గ్రాహ్యభావాత్మా గ్రాహకాత్మాచ మాభవ

(163) 5.12. భావనా మఖిలాం త్యక్త్వా యచ్ఛేషం తన్మయోభవ

(సామ; 29–మైత్రేయ–అ 2; కృ.య; 98–వరాహ–అ 4; అథర్వణం; 70–అన్నపూర్ణ)

టీ. గ్రాహ్యభావాత్మా–**గ్రహింపబడువాడవు;** మాభవ–**కాకుము;** గ్రాహకాత్మాచ–**గ్రహించు వాడవును;** మాభవ–**కాకుము;** అఖిలాం–**సమస్తమైన;** భావనాం–**చింతను;** త్యక్త్వా–విడిచి; యత్–**ఏది;** శేషం–**మిగులునదియగునో;** తన్మయః–**ఆరూపుడవు;** భవ–**ఆగుము.**

తా. **మనస్సుచే గోరబడు పశుధాన్యాది విషయములు గ్రాహ్యములనబడును. ఆ పశుధాన్యములను గోరు మనస్సు గ్రాహక మనబడును. నీవు విషయ స్వరూపుడవు మన స్స్వరూపుడవు కాకుము. సమస్త చింతలను విడువగానేది శేషించునో అట్టి స్వరూపము గల వాడవగుము. మనస్సు బ్రహ్మము నెఱుగలేదు. కావున మనోవృత్తులు నశింపజేసిన బ్రహ్మమే స్ఫురించును. అదియే నీవు.**

(164) 5.13. ద్రష్టృదర్శనదృశ్యాని త్యక్త్వా వాసనయాసహ

(165) 5.14. దర్శన ప్రథమాభాస మాత్మానం కేవలం భజ

(సామ; 61–మహో–అ 6; 29–మైత్రేయ–అ 2; కృ.య; 98–వరాహ–అ 4)

టీ. ద్రష్టృదర్శనదృశ్యాని–**చూచువాడు, చూచుట, చూడబడునది,** ఈమూటినిః వాసనయాసహ–**వాసనతోగూడా;** త్యక్త్వా–విడిచి; దర్శన–**జ్ఞానమునకు;** ప్రథమాభాసం–**అభాసుడైన జీవుని కల్పించుటకు ప్రథమచిద్రూపుడైన;** ఆత్మానం–**ప్రత్యగాత్మ రూపుడైన;** కేవలం–**అద్వితీయ బ్రహ్మమును;** భజ–**పొందుము.**

తా. ద్రష్టయనగా చూచువాడు. చిదాభాసుడైన జీవుడు. దర్శనముగా ఘటాది విషయజ్ఞానము. దృశ్యమనగా ఘటాదివిషయము. ఆత్మయొక్క చిదంశయు, బుద్ధి యొక్క వృత్తియు గూడినందున నేను తెలిసికొనుచున్నానను జ్ఞానముగల జీవత్వము గలుగుచున్నది. ఈ జీవుడు చిచ్ఛాయయు నాభాసుడునని చెప్పబడును. ఈతని కలిగించు నాత్మ ప్రథమచిద్రూపమనబడును. నీవు చిదాభాసదర్శన దృశ్యములను విడిచి చిదాభాసను కల్పించు కేవలాత్మను పొందుము.

(166) 5.15. చిత్తాకాశం చిదాకాశం ఆకాశంచ తృతీయకం

(167) 5.16. ద్వాభ్యాం శూన్యతరం విద్ధి విదాకాశం మహామునే

(సామ; 61-మహా-అ 4)

టీ. మహామునే-ఓ **మునీంద్రుడా;** చిత్తాకాశం-చిత్తాకాశమును, చిదాకాశం-చిదాకాశమును; తృతీయకం-**మూడవదియైన;** ఆకాశం-**భూతాకాశమును గలవు;** ద్వాభ్యాం-**ఆకాశ చిత్తాకాశముల కన్న;** చిదాకాశం-**చిదాకాశమును;** శూన్యతరం-**ఎక్కువ శూన్యమైనదానిగా;** విద్ధి-**తెలిసికొనుము.**

తా. శబ్దగుణప్రధానమైన యాకాశము భూతాకాశమనబడును. వృత్తులతో గూడినది చిత్తాకాశమన బడును. ఇవి జడములు. ఇట్టి వికారములు లేనిది చిదాకాశము. ఒక సంకల్పమును విడిచి మనస్సు మఱియొక సంకల్పమునకు బోవునపుడు ఆ రెండు సంకల్పముల నడుమ నారెంటిని దెలిసికొనుచు నేది యఖండాకార మైయున్నదో యదియే చిదాకాశము. అట్టి చిదాకాశమున నితర సంకల్పములు లేక యుండవలయును.

(168) 5.17. ధ్యానతో హృదయాకాశే చితి చిచ్చక్రధారయా

(169) 5.18. మనో మారయ నిశ్శంకం త్వాం ప్రబధ్నన్తి నారయః

(సామ; 61-మహా-అ 4)

టీ. చితి-**చిన్మయమైన;** హృదయాకాశే-**హృదయాకాశమందు;** ధ్యానతః-**'అహం బ్రహ్మాస్మి' అను ధ్యానమున;** చిచ్చక్రధారయా-**జ్ఞానమను చక్రధారచే;** నిశ్శంకం-**సందేహము నశించునట్లు;** మనః-**మనస్సును;** మారయ-**కొట్టుము;** త్వాం-**నిన్ను;** అరయః-**కామాది శత్రువులు;** నప్రబధ్నంతి-**బంధింపలేనివారగుచున్నారు.**

తా. జ్ఞానమయమైన హృదయమున బ్రహ్మధ్యానము సేయుచు బ్రహ్మచక్రమున మనస్సును వధింపుము. అప్పుడు మనఃపరివారమైన కామక్రోధలోభ మోహ మదమాత్సర్యాలను నీ శత్రువు లార్వురును నిన్నేమియు జేయక తొలగుదురు.

(170) 5.19. భోగైకవాసనాం త్యక్త్వా త్యజ త్వం భేదవాసనామ్

(171) 5.20. భావాభావౌ తత స్త్యక్త్వా నిర్వికల్పస్థిరో భవ

(సామ; 61-మహా-అ 4)

టీ. భోగైకవాసనాం; భోగ-భోగమను; ఏక-ముఖ్యమైన; వాసనాం-వాసనను; త్యక్త్వా-విడిచి; త్వం-నీవు; భేదవాసనాం-భేదవాసనను; త్యజ-విడువుము; తతః-తరువాత; భావాభావౌ-విషయావిషయములను; త్యక్త్వా-విడిచి; నిర్వికల్పస్థిరః-నిర్వికల్ప బ్రహ్మ స్వరూపమున స్థిరుడవు; భవ-ఆగుము.

తా. మొదట భోగములను మాని గురూపదేశమున బ్రహ్మముకన్న నితరమైనది లేదని జగజ్జీవేశ్వరాది భేదవాసనను విడువుము. పిదప విషయావిషయములను విడిచి యపరోక్షానుభవమున నేనే బ్రహ్మమని నిర్వికల్పుడవై యుండుము. ఒకప్పుడుండి మఱియొకప్పుడు లేకయుండుట వికల్పమనబడును.

(172) 5.21. త్యజ ధర్మ మధర్మంచ ఉభే సత్యానృతే త్యజ
(173) 5.22. ఉభేసత్యానృతే త్యక్త్వా యేన త్యజసి తత్త్యజ

(సామ; 65-సన్యాస-అ 2)

టీ. ధర్మం-శ్రుతిసిద్ధమైన ధర్మమును; అధర్మంచ-శ్రుతినిషిద్ధమైన యధర్మమును; త్యజ-విడువుము; సత్యానృతే-బాహ్యేంద్రియ గోచరమైన జాగ్రత్ప్రపంచమును; అనృతే-అంతరింద్రియగోచరమైన స్వప్న ప్రపంచమును; ఉభే-అను నీరెంటిని; త్యజ-విడువుము; ఉభేసత్యానృతే-రెండైన యా భాహ్యాంతర ప్రపంచములను; త్యక్త్వా-విడిచి; యేన-ఏజ్ఞానముచే; త్యజసి-ఆ ప్రపంచములను విడుచుచున్నావో; తత్-అజ్ఞానమును; త్యజ-విడువుము.

తా. వ్యావహారిక యోగ్యములగు ధర్మాధర్మములందభిమానము లేనివాడవై గురుముఖమున "బ్రహ్మము సత్యము" "జగత్తు మిథ్య" యని యెఱిగి యంతర్బాహ్య జగత్తును విడువుము. "బ్రహ్మ సత్య" మను జ్ఞానమును విడిచి వృత్తిశూన్యుడవై బ్రహ్మమగుము.

(174) 5.23. ఆత్మ న్యతీతే సర్వస్మా త్సర్వరూపేఽథవాతతే
(175) 5.24. కోబంధః కశ్చవా మోక్షో నిర్మూలమననం కురు

(అథర్వణ; 70-అన్నపూర్ణ)

టీ. సర్వస్మాత్-**సర్వముకన్న;** అతీతే-**అతీతమైనట్టియు;** సర్వరూపే-**సర్వరూపమైనట్టియు;** అథవా-**లేక;** తతే-**సర్వవ్యాపకమైనట్టియు;** ఆత్మని-**ఆత్మయందు;** బంధః-**బంధము;** కః-**ఏమి?;** మోక్షః-**మోక్షము;** కశ్చవా-**ఏమి? యని;** నిర్మూలమననం-**గాఢమైన మననమును నిర్మూలము;** కురు-**చేయుమా.**

తా. బ్రహ్మము సర్వవ్యాపకమైనది. సర్వరూపమైనది. భేదత్రయములేనిది. అద్వితీయమైనది. అట్టి యాత్మయందు బంధమేమి? మోక్షమేమి ? ఎవనికి బంధమోక్షములు అంతయును మాయ. యథార్థము గాదని గాఢమననము జేయుము.

(176) 5.25. ఆశా యాతు నిరాశత్వ మభావం యాతు భావనా
(177) 5.26. అమనస్త్వం మనో యాతు తవాసంగే నజీవితః

(అధర్వణ; 70-అన్నపూర్ణ-అ 5)

టీ. అసంగేన-**సంగములేమిచే;** జీవితః-**జీవించుచున్న;** తవ-**నీయొక్క;** ఆశా-**ఆశ;** నిరాశత్వం-**అశాభంగమును;** యాతు-**పొందుగాక;** భావనా-**వృత్తి;** అభావం-**నిర్విషయ స్థితిని;** యాతు-**పొందుగాక;** యాతు-**పొందుగాక;** మనః-**మనస్సు;** అమనస్త్వం-**అమనస్క స్థితిని;** యాతు-**పొందుగాక.**

తా. ఇతరాపేక్షలేక బ్రహ్మస్వరూపముననున్న, నీ యాశ నిరాశయగును. విషయముల జింతింపని నీభావన నిర్విషయస్థితని జెందును. సంకల్పముగల నీ మనస్సు నిస్సంకల్పమై యమనస్క మగును.

(178) 5.27. ఏక మాద్యంతరహితం చిన్మాత్ర మమలంతరం
(179) 5.28. ఖాదప్యతితరాంసూక్ష్మం తద్బ్రహ్మాసి నసంశయః

(అధర్వణ; 70-అన్నపూర్ణ-అ 5)

టీ. ఏకం-**ఒక్కటియు;** ఆద్యంతరహితం-**మొదలు తుది లేనిదియు;** చిన్మాత్రం-**జ్ఞాన మాత్రమైనదియు;** అమలం-**స్వచ్ఛమైనదియు;** తతం-**సర్వవ్యాపకమైనదియు;** ఖాదపి-**ఆకాశము కన్నను;** అతితరాం-**మిక్కిలి;** సూక్ష్మం-**సూక్ష్మమైనదియునగు;** తద్బ్రహ్మా-**ఆ బ్రహ్మము;** అసి-**అగుచున్నావు;** నసంశయః-**సంశయము లేదు.**

తా. సత్యజ్ఞానానంద స్వరూపమును నిర్వికారము పరిశుద్ధమునైన బ్రహ్మమే నీవు. సంశయము లేదు.

(180) 5.29. రక్షకౌ విష్ణురిత్యాది బ్రహ్మాసృష్టే స్తు కారణం
(181) 5.30. సంహారే రుద్రఇత్యేవం సర్వం మిథ్యేతి నిశ్చిను

(కృ.యు; 37-తేజోబిందు-అ 5)

టీ. రక్షకః-**రక్షించువాడు;** విష్ణురితి-**విష్ణువనియు;** బ్రహ్మా-**చతుర్ముఖుడు;** సృష్టేః-**సృష్టికి;** కారణం-**కారణమనియు;** సంహారే-**సంహరించుటయందు;** రుద్రః-**రుద్రుడనియు;** ఇతి-**ఇట్టి భేదవ్యవహారము;** ఏవం-**వేదాంతశాస్త్ర ప్రకారమున;** మిథ్యేతి-**'మిథ్య' అని;** నిశ్చిను-**నిశ్చయింపుము.**

తా. పరమార్థమున బ్రహ్మమొకటియే సత్యము. తక్కినందయు నింద్రజాలమువలె మిథ్య. ఇది వేదాన్త సిద్ధాన్తము. ఈ సిద్ధాంత ప్రకారము విష్ణువు రక్షకుడగుటయు, బ్రహ్మ సృష్టికర్తయగుటయు, రుద్రుడు సంహారకర్తయగుటయు, 'మిథ్య'యని నిశ్చయింపుము.

(182) 5.31. మత్త్యక్తం నాస్తి కించిద్వా మత్త్యక్త్వా పృథివీతు వా
(183) 5.32. మయాతిరిక్తం యద్యద్వా తత్తన్నాస్తీతి నిశ్చిను
(కృ.య; 37–తేజోబిందు–అ 3)

టీ. మత్త్యక్తం–**నాకంటెనువేఱై విడువబడినది;** కించిద్వా–**కొంచెమైనను;** నాస్తి–**లేదు;** మత్త్యక్త్వా–**నాకంటెనువేఱై విడువబడినది** పృథివీతువా–**పృథివియైనను (లేదు);** మయాతిరిక్తం–**నాచే విడువబడి వ్యతిరిక్తమైనది;** యద్యద్వా–**ఏదైనను;** తత్తత్–**ఆయది;** నాస్తీతి–**లేదని;** నిశ్చను–**నిశ్చయింపుము.**

తా. సమస్తము నేనే గావున నాకు వ్యతిరిక్తమైన దెద్దియును లేదని నిశ్చయింపుము.

(184) 5.33. అనాత్మేతి ప్రసంగోవా అనాత్మేతి మనోపివా
(185) 5.34. అనాత్మేతి జగద్వాపి నాస్త్యనాత్మేతి నిశ్చిను
(కృ.య; 37–తేజోబిందు)

టీ. అనాత్మేతి ప్రసంగోవా–**ఆత్మవ్యతిరిక్తమైన ప్రసంగమును;** అనాత్మేతి మనోపివా–**ఆత్మ వ్యతిరిక్తమైన మనస్సును;** అనాత్మేతి జగద్వాపి–**ఆత్మ వ్యతిరిక్తమైన జగత్తును;** అనాత్మ–**ఆత్మ వ్యతిరిక్తమైనదేదియు;** నాస్తీతి–**లేదని;** నిశ్చిను–**నిశ్చయింపుము.**

తా. ఆత్మకన్నను వ్యతిరిక్తమైనది లేదని నిశ్చయింపుము. ఆత్మకంటె నితరమైన దించుకంతయును లేదు. ఆత్మయే యున్నది. ఇతరము లేదు.

(186) 5.35. ఆదిమధ్యావసానేషు దుఃఖంసర్వ మిదం యతః
(187) 5.36. అతస్సర్వం పరిత్యజ్య తత్వనిష్ఠో భవానఘ
(కృ.య; 72–అక్షి)

టీ. అనఘ–**ఓపాపరహితుడా;** యతః– **ఏ కారణము వలన;** ఇదంసర్వం–**ఇదియంతయును;** ఆదిమధ్యావసానేషు–**ఆదిమధ్యాన్తములందు;** దుఃఖం–**దుఃఖమైయున్నదో;** అతః–**ఆకారణము వలన;** సర్వం–**ఈ సర్వవిషయ స్వరూపమును;** పరిత్యజ్య–**విడిచి;** తత్వనిష్ఠః–**బ్రహ్మనిష్ఠుడవు;** భవ–**అగుము.**

తా. విషయములెప్పుడును దుఃఖము నిచ్చునవి. కావున విషయములను విడిచి బ్రహ్మనిష్ఠుడవగుము. పరిణామ దుఃఖమనియును, తాపదుఃఖమనియును, సంస్కార దుఃఖమనియును, దుఃఖము మూడు విధములు. తాననుభవించినది ముగియుటవలనను, దానిని సంపాదించుటకు మొదట బ్రయత్నించుటవలనను గలుగు దుఃఖము పరిణామ దుఃఖము. ఇది యాద్యంతములందు గలుగును. అనుభవించుచుండగా నది 'ముగియునో' యని దుఃఖించుట తాపదుఃఖము. అనుభవించుచున్న దానికి ప్రతిబంధము రాగూడదు.

ప్రతిబంధము పోలేదు అని దుఃఖించుట సంస్కారదుఃఖము. ఈ రెండు ననుభవ మధ్యకాలమున గలుగు గావున వివేకులకు సర్వవిషయానుభవమును దుఃఖమే. 'పరిణామతాప సంస్కార దుఃఖైరుణవృత్తి విరోధాచ్చ దుఃఖమేవ సర్వం వివేకినః' అని యోగశాస్త్రమందు పతంజలిచే జెప్పబడియెను. కావున ననృతదుఃఖ జడరూపమైన విషయానుభవము విడిచి సత్యజ్ఞానానంద స్వరూపమైన బ్రహ్మానుభవము పొందుము.

(188) 5.37. నిద్రాయా ల్లోకవార్తాయా శ్శబ్దాదే రాత్మవిస్మృతే

(189) 5.38. క్వచిన్నావసరం గత్వా చింత యాత్మాన మాత్మని

(శు.య; 72-అధ్యాత్మ)

టీ. నిద్రాయాః-**నిద్రకును;** లోకవార్తాయాః-**లోక సంబంధమైన ప్రసంగమునకును;** శబ్దాదేః-**శబ్దాది విషయములకును;** ఆత్మవిస్మృతేః-**ఆత్మను మరపించునజ్ఞానమునకును;** క్వచిత్-**ఒకప్పుడును;** అవసరం-**అవకాశమును;** నదత్వా-**ఇయ్యక;** ఆత్మని-**ఆత్మయందే;** ఆత్మానం-**ఆత్మను;** చింతయ-**చింతింపుము.**

తా. నిద్రచేతను, లౌకిక ప్రసంగములచేతను, విషయానుభవముచేతను, నజ్ఞానముచేతను, కాలమును వ్యర్థముచేయక యాత్మనే ధ్యానించుచుండుము.

(190) 5.39. సర్వవ్యాపార ముత్సృజ్య అహం బ్రహ్మేతి భావయ

(191) 5.40. అహం బ్రహ్మేతి నిశ్చిత్య త్వహంభావం పరిత్యజ

(కృ.య; 37-తేజోబిందు)

టీ. సర్వవ్యాపారం-**సర్వేంద్రియ వ్యాపారమును;** ఉత్సృజ్య-**విడిచి;** అహం బ్రహ్మేతి-**నేనే 'బ్రహ్మ'మని;** భావయ-**భావింపుము;** అహంబ్రహ్మేతి-**నేనే 'బ్రహ్మ'మని;** నిశ్చిత్య-**నిశ్చయించి;** అహంభావం-**నేనను భావమును;** పరిత్యజ-**విడువుము.**

తా. ఇంద్రియ వృత్తులను విడిచి నేనే బ్రహ్మమని భావింపుము. భావించి యా నేనను జ్ఞానమును కూడ విడువుము. అట్లహంకార నిరసనము గలుగగానే బ్రహ్మమగు నీవు బ్రహ్మమే యగుదువు.

(192) 5.41. ఘటాకాశం మహాకాశే ద్రవాత్మానం పరాత్మని

(193) 5.42. విలాప్యాఖండభావే తూష్ణీంభవ సదా మునే

(శు.య; 73-అధ్యాత్మ)

టీ. మునే-**మునీంద్రుడా;** ఘటాకాశం-**ఘటాకాశమును;** మహాకాశే ఇవ-**మహాకాశమందు కలుపునటులు;** ద్రవాత్మానం-**ఉపాధియందున్న ప్రత్యగాత్మను;** పరమాత్మని-**పరబ్రహ్మయందు;**

అఖండభావేన- **భేదములని జ్ఞానమున;** విలాప్య-**కలిపి;** సదా-**ఎల్లప్పుడు;** తూష్ణీంభవ-**నిర్వాసనా మౌనముగలవాడవు గమ్ము.**

తా. స్పష్టము.

(194) 5.43. చిదిహాస్తీతి చిన్మాత్ర మిదం చిన్మయ మేవచ
(195) 5.44. చిత్త్వం చిదహమేతేచ లోకాశ్చిదితి భావయ
(కృ.య; 98-వరాహ-అ 2; శు.య; 97-యాజ్ఞవల్క్య)

టీ. ఇహ-**ఇక్కడ;** చిదస్తీతి-**చిత్తున్నదనియును;** చిన్మాత్రం-**కేవలచిత్తేయనియును;** ఇదం-**ఈ జగత్తు;** చిన్మయ మేవచ-**చిన్మయమేయనియును;** త్వం-**నీవు;** చిత్-**చిత్తనియును;** అహం-**నేనును;** చిత్-**చిత్తేయనియును;** ఏతేలోకాశ్చ-**ఈ లోకములును;** చిదితి-**చిత్తేయనియును;** భావయ-**భావింపుము.**

తా. సమస్తము జిద్రూపమని భావింపుము.

(196) 5.45. సత్యచిద్ఘన మఖండ మద్వయం సర్వదృశ్యరహితం నిరామయం
(197) 5.46. యత్పదం విమల మద్వయం శివం తత్సదాహమితి మౌనమాశ్రయ
(కృ.య; 98-వరాహ-అ 3)

టీ. సత్యచిద్ఘనం-**సత్యజ్ఞానములుతక్క రెండవదిలేనిది;** అఖండం-**ఖండము గానిది;** అద్వితీయం-**అద్వితీయమైనది;** సర్వదృశ్యరహితం-**సమస్త దృశ్యములులేనిది;** నిరామయం-**రోగములేనిది;** విమలం-**స్వచ్ఛమైనది;** అద్వయం-**రెండవది లేనిది;** శివం-**మంగళస్వరూపమైనది;** యత్పదం-**ఏస్థానమో;** తత్-**ఆపదమే;** అహమితి-**నేనని;** మౌనమాశ్రయ-**మౌనమును పూనుము.**

తా. వడగండ్లు ఘనీభవించిన నీటిని తక్క నితరము గలిగియుండక జల ఘనమని చెప్పబడునట్లు, సత్యజ్ఞానములు దక్క నితరమును గలుగనిది, సత్యజ్ఞాన ఘన మనబడును. అట్టి బ్రహ్మమే నేనని నిర్వాసనా మౌనమును బూనుము. అన్నింటి యందు సహంకారమును విడిచి బ్రహ్మాకారముగ నుండవలయును.

(198) 5.47. జన్మమృత్యు సుఖదుఃఖవర్జితం జాతి నీతి కులగోత్ర దూరగం
(199) 5.48. చిద్వివర్త జగతోస్య కారణం తత్సదాహమితి మౌనమాశ్రయ
(కృ.య; 98-వరాహ-అ 3)

దూరగం-**జాతినీతికుల గోత్రములకు దూరమైనది;** అస్య-**ఈ;** చిద్వివర్తజగతః; చిద్వివర్త-**చిద్వివర్త రూపమైన;** జగతః-**జగత్తునకు;** కారణం-**కారణమైనదియునగు;** తత్-**ఆ**

బ్రహ్మము; అహమితి-**నేనని;** సదా-**ఎల్లప్పుడు;** మౌనం-**నిర్వాసనామౌనమును;** ఆశ్రయ-**ఆశ్రయింపుము.**

తా. అద్వితీయమగు బ్రహ్మము నేనేయని నిశ్చయించుకొని మౌనముగా నుండవలెను.

(200) 5.49. పూర్ణ మద్వయ మఖండచేతనం విశ్వభేదకలనాది వర్జితం

(201) 5.50. అద్వితీయ పరసంవిదంశకం తత్సదాహమితి మౌనమాశ్రయ

(కృ.య; 98-వరాహ-అ 3)

టీ. పూర్ణం-**అంతటను నిండి యున్నదియును;** అద్వయం-**రెండవది లేనిదియును;** అఖండచేతనం-**అఖండచైతన్య స్వరూపమైనదియును;** విశ్వభేదకలనాది వర్జితం-**జగజ్జీవేశ్వరాది భేదములేనిదియును;** అద్వితీయం-**రెండవదిలేని;** పరసంవిదంశకం-**ఉత్కృష్టమైన జ్ఞానమే యంశముగా గలదియునగు;** తత్-**ఆ బ్రహ్మము;** అహమితి-**నేనేయని;** సదా-**ఎల్లప్పుడు;** మౌనం-**నిర్వాసనా మౌనమును;** ఆశ్రయ-**ఆశ్రయింపుము.**

తా. అద్వితీయ పరిపూర్ణమైన బ్రహ్మమే నేనని సంకల్పములేక యచలుడవై యుండుము.

(202) 5.51. స్వాత్మనోఽన్యతయా భాతం చరాచర మిదం జగత్

(203) 5.52. స్వాత్మమాత్రతయా బుధ్వా తదస్మీతి విభావయ

(కృ.య; 98-వరాహ-అ 2)

టీ. స్వాత్మనః-**స్వాత్మకంటె;** అన్యతయా-**అన్యత్వము చే;** భాతం-**తోచుచున్న;** చరాచరం-**చరాచరస్వరూపమైన;** ఇదంజగత్-**ఈ జగత్తును;** స్వాత్మమాత్రతయా-**స్వాత్మ మాత్రత్వము చేతనే;** బుధ్వా-**తెలిసి;** తత్-**ఆయాత్మ;** అస్మీతి-**అగుచున్నానని;** విభావయ-**బాగుగ భావింపుము.**

తా. ఆత్మకంటె వేఱుగదోచుచున్న జగత్తు నాత్మగానే (యాత్మకంటె వేఱుగాదని) యెఱిగి, యా యాత్మ నేనేయని యోచింపుము.

(204) 5.53. విలాప్య వికృతిం కృత్స్నాం సంభవ వ్యత్యయక్రమాత్


(205) 5.54. పరిశిష్టంచ చిన్మాత్రం చిదానందం విచిన్తయ

(శు.య; 108-ముక్తిక)

టీ. కృత్స్నాం-**పరిపూర్ణమైన;** వికృతిం-**జగద్వికారమును;** సంభవవ్యత్యయక్రమాత్-**ఉత్పత్తి లయక్రమము;** విలాప్య-**కలిపి;** పరిశిష్టంచ-**మిగిలినది;** చిన్మాత్రం-**జ్ఞానమాత్రమును;** చిదానందం-**జ్ఞానానంద స్వరూపమునగు బ్రహ్మమును;** విచిన్తయ-**చింతింపుము.**

తా. ప్రకృతి వికారములైన పంచభూతములలో నే భూతమున నే భూతము పుట్టుచున్నదో, యా భూతమును దానియందు కలిపి, యనగా భూమిని నీటియందు, నీటినగ్నియందు, అగ్నిని వాయువందు, వాయువు నాకాశమందు కలిపి, దానిని మహత్తత్వమును, దాని నవ్యక్తమునను, దానిని ప్రకృతియందును జేర్చి, ప్రకృతిని బ్రహ్మమునగూర్చి, యా బ్రహ్మస్వరూపమున నచలుడవై యుండుము.

ఇతి సార్థాంతికోపదేశవాక్యాని చతుఃపంచాశత్
ఇట్లు సార్థాంతికోపదేశవాక్యము లేబదినాలుగు
ఇట్లు పంచమ ప్రకరణము సమాప్తము.



మహావాక్య రత్న ప్రభావళి

6. జీవబ్రహ్మైక్యవాక్య ప్రకరణము

(206) 6.1. సయశ్చాయం పురుషే

(207) 6.2. యశ్చాసావాదిత్యేతే

(208) 6.3. స ఏకః

(కృ.య; 7-తైత్తిరీయ-ఆనందవల్లి)

టీ. పురుషే-**పురుషునియందు;** సోఽయం-**ఉన్నవాడు;** యశ్చ-**ఎవడో;** ఆదిత్యే-**సూర్యుని యందున్నవాడు;** యశ్చ-**ఎవడో;** సః-**వాడు;** ఏకః-**ఒకడే.**

తా॥ పురుషునియందు నీవారశూకమువలె నగ్ని శిఖగా నుండు పరమాత్మయే సూర్యమండలమున తేజోరాశిగనున్నది. ఉపాధినిబట్టి వేఋవేఋ రూపములుగానున్నను, నొక్కటియేగాని భిన్నములు కావు.

(209) 6.4. సత్య మాత్మా బ్రహ్మైవ బ్రహ్మాత్మైవాత్ర నవిచికిత్స్యం

(అధర్వణ; నృసింహోత్తరతాపిని-91 ఖ)

టీ. ఆత్మా-**ప్రత్యగాత్మ స్వరూపము;** బ్రహ్మైవ-**బ్రహ్మమే;** సత్యం-**నిక్కము;** బ్రహ్మ-**బ్రహ్మము.** ఆత్మైవ-**ప్రత్యగాత్మయే;** అత్ర-**ఇక్కడ;** నవిచికిత్స్యం-**సందేహింపగూడదు.**

తా॥ ఘటాకాశ మహాకాశములవలె ప్రత్యగాత్మయును, బ్రహ్మము నొక్కటియే గాని వేఋగావు. సందేహింపబనిలేదు.

(210) 6.5. త్వం బ్రహ్మాసి

(అధర్వణ; 52-మహానారాయణ-అ 6)

టీ. త్వం-**నీవు;** బ్రహ్మ-**బ్రహ్మము;** అసి-**అగుచున్నావు.**

తా॥ స్పష్టము.

(211) 6.6. అహం బ్రహ్మాస్మి

(శు.య; 10-బృహదారణ్యక-అ 3; అథర్వణ; 52-మహానారాయణ-అ 6)

టీ. అహం-**నేను;** బ్రహ్మ-**బ్రహ్మము;** అస్మి-**అగుచున్నాను.**

తా॥ స్పష్టము

(212) 6.7. ఆవయో రంతరం న విద్యతే త్వమేవాహ మహమేవ త్వం

(అథర్వణ; 52-మహానారాయణ-అ 6)

టీ. ఆవయోః-**మన యిద్దరికిని;** అంతరం-**భేదము;** నవిద్యతే-**లేదు;** త్వమేవ-**నీవే;** అహం-**నేను;** అహమేవ-**నేనే;** త్వం-**నీవు.**

తా॥ ఉపాధిభేదములచేతను నేను నీవువాడను భేదములాత్మకు గలుగుచున్నవి. ఉపాధులు విడిచిన నంతయును బ్రహ్మమే.

(213) 6.8. గతాః కలాః పంచదశ ప్రతిష్ఠా దేవాశ్చ సర్వే ప్రతిదేవతాసు

(214) 6.9. కర్మాణి విజ్ఞానమయశ్చ ఆత్మా పరే వ్యయే సర్వ ఏకీభవన్తి

(అథర్వ; 5-ముండక-ముం 3-ఖం 1)

టీ. పంచదశకలాః-**పదునేనుకళలును;** గతాః-**పోయినవి;** ప్రతిష్ఠాః-**కళలకధిష్ఠానమైన స్వరూపము గల;** దేవాశ్చ-**దేవతలును;** సర్వే-**అందఱును;** ప్రతి దేవతాసు-**ప్రతిదేవతలందును;** గతాః-**పొందినవారైరి;** కర్మాణి-కర్మములును; విజ్ఞానమయశ్చ-జీవుడును; ఆత్మ-**ఆత్మయును;** సర్వే-**అందఱును;** అవ్యయే-**నాశములేని;** పరే-**పరమాత్మయందు;** ఏకీభవన్తి-**ఐక్యమగు చున్నారు.**

తా॥ జ్ఞానేంద్రియములును కర్మేంద్రియములును పంచప్రాణములు అనునవి పదునేను కళలు (అంతరింద్రియములు అను అంతఃకరణ చతుష్టయము కలిసినివి పదునారు కళలు.) బ్రహ్మవేత్తయైన పురుషునకీ కళలునశించును; దేహమందలి యింద్రియాధిష్ఠాన దేవతలా దేవతలందు గలియుదురు. శ్రోత్రమునకు దిక్కు అధిదేవత; ఆ దిక్కులందు కలియును. నేత్రేంద్రియాధి దేవతయైన సూర్యుడు సూర్యునియందు గలియును. ఇట్లే అన్నియు నూహింపవలయును. కర్మములు జీవుడు సర్వమును పరమాత్మయందైక్యమగును.

***(215) 6.10. యేనేక్షతే శృణోతీదం జిఘ్రతి వ్యాకరోతిచ**

(216) 6.11. స్వాద్వస్వాదూ విజానాతి తత్ప్రజ్ఞాన ముదీరితం

(కృ.య; 35-శుక రహస్య)

టీ. ప్రజ్ఞానం బ్రహ్మయను మహావాక్యమునందలి ప్రజ్ఞానమను శబ్దమునకు ఈ వాక్యముచే నర్థము చెప్పబడుచున్నది. ఇది ఋగ్వేదమందలి ఐతరేయోపనిషత్తులో చివరనున్నది. యేన-**నేత్రేంద్రియముల ద్వారా వ్యాపించిన యంతఃకరణవృత్తులతో గూడిన యే చైతన్యము చేత;** ఈక్షతే-**రూపమును చూచుచున్నాడో;** ఇదం-ఈ **శబ్దమును శృణోతి-**శ్రవణేంద్రియము ద్వారా **వ్యాపించిన యంతఃకరణ వృత్తులతో గూడిన యే చైతన్యముచేత వినుచున్నాడో;** జిఘ్రతి-వాసన **చూచుచున్నాడో;** స్వాద్వస్వాదూ-**మధురరసమును మధురేతరరసమును (రుచిని అరుచిని);** విజానాతి-**ఎఱుగుచున్నాడో;** వ్యాకరోతిచ-**వాగింద్రియముచే వ్యవహరించుచున్నాడో;** తత్-**ఆ చైతన్యము;** ప్రజ్ఞానం-**ప్రజ్ఞానమని;** ఉదీరితం-**చెప్పబడు చున్నది.**

***(వాక్యములు (215) 6.10 నుండి వాక్యములు (230) 6.25 వరకు గల వాక్యములు 4 మహామహా వాక్యముల గురించి తెలుపుచున్నది. దీని గురించి మహావాక్య చతుష్ఠము పేజీ (233) కూడా చూడగలరు.)**

తా॥ సంవిద్రూపమైన చైతన్యమే యంతఃకరణ వృత్తులతోగూడి బాహ్యేంద్రియములద్వారా వ్యాపించి యాయావిషయముల దెలిసికొనుచున్నది. ఆ తెలివియే ప్రజ్ఞానమనబడును.

(217) 6.12. చతుర్ముఖేంద్ర దేవేషు మనుష్యాశ్వ గవాదిషు

(218) 6.13. చైతన్యమేకం బ్రహ్మాతః ప్రజ్ఞానం బ్రహ్మమయ్యపి

(కృ.య; 35–శుక రహస్య)

టీ. చతుర్ముఖేంద్రదేవేషు–**చతుర్ముఖేంద్రాది దేవతలందును;** మనుష్యాశ్వగవాదిషు–**మనుష్య లందును; గోహయాది సర్వజంతువులందును నున్న;** చైతన్యం–**చైతన్యము;** ఏకం–**ఒక్కటి;** బ్రహ్మ–**అదియే బ్రహ్మము;** అతః–**ఆకారణమున;** మయ్యపి**–నాయందును గల;** ప్రజ్ఞానం–**ప్రజ్ఞానము;** బ్రహ్మ–**బ్రహ్మమగును.**

తా॥ సమస్త భూతములందున్న యాచైతన్యమే బ్రహ్మము. ఆ కారణమున ప్రజ్ఞానమని చెప్పబడును. నాయందున్న చైతన్యము బ్రహ్మమే యగును. కాని వేఱు గాదు.

(219) 6.14. పరిపూర్ణః పరాత్మాస్మిన్ దేహే విద్యాధికారిణి

(220) 6.15. బుద్ధే స్సాక్షితయా స్థిత్వా స్ఫుర నహ మితీర్యతే

(కృ.య; 35–శుక రహస్య)

టీ. 'అహం బ్రహ్మాస్మి' యను మహావాక్యమందలి 'అహం' శబ్దమున కర్థము చెప్పబడుచున్నది. ఈ మహావాక్యము శుక్ల యజుర్వేదమందలి బృహదారణ్యకమున నున్నది. పరిపూర్ణః–**అంతటను నిండియున్న;** పరాత్మా–**పరబ్రహ్మము;** విద్యాధికారిణి–**జ్ఞాన సంపాదనమునకు దగిన;** అస్మిన్దేహే–**ఈ దేహమందు;** బుద్ధే–**ఈదేహమందు;** బుద్ధేః–**బుద్ధికి;** సాక్షితయా–**సాక్షిభావముచేత;** స్థిత్వా–**ఉండి;** స్ఫురన్–**ప్రకాశించుచు;** అహమితి–**నేనని;** ఈర్యతే–**చెప్పబడుచున్నది.**

తా॥ అంతటను నిండియున్న బ్రహ్మమే యీ దేహమందు బుద్ధి వృత్తులకు సాక్షియై వాని నెఱుగుచు, బ్రకాశించుచుండి, నేనను పదముచే చెప్పబడుచున్నది. నేననగా నాబ్రహ్మమే కాని దేహాదులు కావని యెఱుగవలయును.

(221) 6.16. స్వతఃపూర్ణః పరాత్మాత్ర బ్రహ్మశబ్దేన వర్ణితః

(222) 6.17. అస్మీత్యైక పరామర్శ స్తేన బ్రహ్మ భవామ్యహం

(కృ.య; 35–శుక రహస్య)

టీ. 'అహం బ్రహ్మాస్మి' యను మహావాక్యమందలి బ్రహ్మశబ్దమునకును, అస్మి యను శబ్దమునకును ఈ మహావాక్యముచే నర్థము చెప్పబడుచున్నది స్వతః–**స్వాభావికముగ** పూర్ణః–**అంతటను నిండియున్న;** పరాత్మా–**పరబ్రహ్మము;** అత్ర–**ఈ వాక్యమందు;**

బ్రహ్మశబ్దేన-**'బ్రహ్మ'యను పదముచే;** వర్ణితః-**చెప్పబడెను;** అస్మీతి-'అగుచున్నా అను పదము; ఐక్యపరామర్శః-**ఏకత్వము దెలుపునదియగును;** తేన-**ఆహేతువుచే;** అహం-**నేను;** బ్రహ్మ-**బ్రహ్మము;** భవామి-**అగుచున్నాను.**

తా. ఒక దేహమందుండుటచే నా బ్రహ్మము నేనని చెప్పబడుచున్నది. బ్రహ్మమనగా స్వాభావికముగ సర్వపరిపూర్ణమైనది. ఆ హేతువుచే నేనే బ్రహ్మము.

(223) 6.18. ఏకమే వాద్వితీయం సన్నామరూప వివర్జితం

(224) 6.19. సృష్టేఃపురాధునాప్యస్య తాదృక్త్వం తదితీర్యతే

(కృ.య; 35-శుక రహస్య)

టీ. 'తత్త్వమసి' యను మహావాక్యమందలి 'తత్' అను పదమున కర్థము చెప్పబడుచున్నది. ఈ మహావాక్యము సామవేదమందలి ఛాందోగ్యమందున్నది. సృష్టే-**సృష్టికి;** పురా-**పూర్వమందు;** నామరూప వివర్జితం-**నామరూపము లేనిదియు;** ఏకమేవ-**ఒక్కటియే యైనదియు;** అద్వితీయం-**తనకంటెను రెండవది లేనిదియునగు;** సత్-**ఏసద్వస్తువుకలదో;** అస్య-**ఈ సద్వస్తువునకు;** అధునాపి -**ఇప్పుడును (సృష్టియైన తరువాత);** తాదృక్త్వం-**అట్టి ధర్మమును;** తదితి-'తత్' అను పదముచే; ఈర్యతే-**చెప్పబడుచున్నది.**

తా॥ నామరూపములు సజాతీయ విజాతీయ స్వగత భేదములులేని యేసద్వస్తువు సృష్టికి ముందున్నదో, యా సద్వస్తువే నామరూపములును, భేదత్రయముగలిగిన సృష్టియైన తరువాత గూడ 'తత్' అను పదముచే చెప్పబడుచున్నది.

(225) 6.20. శ్రోతు ర్దేహేంద్రియాతీతం వస్త్వత్ర త్వంపదేరితం

(226) 6.21. ఏకతాగ్రాహ్యతేసీతి తదైక్య మనుభూయతాం

(కృ.య; 35-శుక రహస్య)

టీ. 'తత్త్వమసి'యను మహావాక్యమందలి 'త్వం' పదమునకును 'అసి' యను పదమునకును అర్థము చెప్పబడుచున్నది. శ్రోతుః-**వినువానియొక్క (ముముక్షువైన శిష్యుని యొక్క);** దేహేంద్రియాతీతం- **దేహేంద్రియముల కతీతమైనవానికి సాక్షిగా నుండు చైతన్యమను;** వస్తు-**వస్తువు;** త్వంపద-**త్వం అనుపదముచే;** ఈరితం-**చెప్పబడుచున్నది;** ఏకతా-**ఐక్యము;** అత్ర-**ఈ వాక్యమందు;** అసీతి-**'అసి'యను పదముచే;** గ్రాహ్యతే-**గ్రహింపబడుచున్నది;** తదైక్యం-**ఆయైక్యము;** అను భూయతాం-**అనుభవింపబడుగాక.**

తా॥ సృష్టికి పూర్వమందున్న సద్వస్తువే తనయందు గల్పింబడిన యుపాధులందు బ్రవేశించి (త్వం) అను పదముచే జెప్పబడుచున్నది. భాగలక్షణచే నుపాధుల బరిత్యజింపగా బ్రహ్మమొక్కటియే గావున (తత్త్వమసి)యని చెప్పబడెను. ఇది యుపదేశ వాక్యము.

(227) 6.22. స్వప్రకాశం పరోక్షత్వ మయ మిత్యుక్తితో మతం
(228) 6.23. అహంకారాది దేహాన్తా త్ప్రత్యగాత్మేతి గీయతే
(కృ.య; 35-శుక రహస్య)

టీ. 'అయమాత్మాబ్రహ్మ' యను మహావాక్యమందలి 'అయమాత్మా' యను పదముల కర్థము చెప్పబడుచున్నది. ఈ మహావాక్యమథర్వణ వేదమందలి మాండూక్యముననున్నది. అయమితి-**'అయం' అను;** ఉక్తితః-**మాట వలన;** స్వప్రకాశపరోక్షత్వం-**స్వప్రకాశమును, ప్రత్యక్షమును;** మతం-**అంగీకరింపబడును;** అహంకారాదిదేహాన్తాత్-**అహంకారమాదియును దేహమంతముగా గల ప్రపంచములో నుండుట వలన;** ఆత్మేతి-**'ప్రత్యగాత్మ'యని,** గీయతే-**చెప్పబడుచున్నది.**

తా॥ బ్రహ్మమే యహంకారాది దేహాన్తమైన ప్రపంచములో నుండుటచే 'ప్రత్యగాత్మ'యనియు 'నాత్మ'యనియు చెప్పబడును. 'అయ'మను విశేషణము స్వప్రకాశమును, ప్రత్యక్షత్వమును తెలియజేయుచున్నది. మనకెదుట స్పష్టముగ గనపడు వస్తువు నీ వస్తువని చెప్పుదుము గాక.

(229) 6.24. దృశ్యమానస్య సర్వస్య జగత స్తత్త్వ మీర్యతే
(230) 6.25. బ్రహ్మశబ్దేన తద్బ్రహ్మ స్వప్రకాశాత్మరూపకం
(కృ.య; 35-శుక రహస్య)

టీ. 'అయమాత్మాబ్రహ్మ' యను మహావాక్యమందలి 'బ్రహ్మ' శబ్దమున కర్థము చెప్పబడుచున్నది. దృశ్యమానస్య-**కనబడుచున్న;** సర్వస్య-**సమస్తమైన;** జగతః-**జగత్తునకు;** తత్త్వం-**అధిష్ఠానమైన వస్తువు;** బ్రహ్మశబ్దేన-**'బ్రహ్మ'యను శబ్దముచే;** ఈర్యతే-**చెప్పబడుచున్నది;** తత్‌బ్రహ్మ-**ఆ బ్రహ్మము;** స్వప్రకాశాత్మ రూపకం-**ప్రకాశాపరోక్షములు గల ప్రత్యగాత్మయే.**

తా॥ జగత్తునకధిష్ఠానమైనది బ్రహ్మము. అదియే తనయందారోపింపబడిన జగుత్తలో బ్రవేశించి, 'ప్రత్యగాత్మ' యనబడెను. ప్రత్యగాత్మ బ్రహ్మలొక్కటియే వేఱుగావు.

(231) 6.26. మాయావిద్యే విహాయైన ముపాధీ పరజీవయోః
(232) 6.27. అఖండం సచ్చిదానందం పరబ్రహ్మైవలక్ష్యతే
(శు.య; 73-అధ్యాత్మ)

టీ. ఏవం-**భాగలక్షణావృత్తిచే;** పరజీవయోః-**పరమాత్మ జీవాత్మలకు;** ఉపాధీ-**ఉపాధులైన;** మాయావిద్యే-**మాయా విద్యలను;** విహాయ-**విడిచి (విడువంగ).** అఖండ-**ఖండముగాక పరిపూర్ణ మైనదియు;** సచ్చిదానందం-**సత్యజ్ఞానానంద స్వరూపమునైన;** పరబ్రహ్మైవ-**పరబ్రహ్మమొక్కటియే;** లక్ష్యతే-**కనబడుచున్నది.**

తా॥ బ్రహ్మమే మాయోపాధిని గ్రహించి యీశ్వరుడనియు, అవిద్యోపాధిని గ్రహించి జీవుడనియు,

జెప్పబడుచున్నందున, భాగలక్షణచే నుపాధులైన మాయావిద్యలను విడువగా జీవేశ్వరాది భేదములేక బ్రహ్మమొక్కటియే యుండును. సత్యజ్ఞానాంద స్వరూపమైనది బ్రహ్మము. బ్రహ్మ ప్రతిబింబముతో గూడినదియును సత్వరజస్తమో గుణముల సామాన్యవ్యవస్థయైనదియు 'బ్రకృతి'యనబడును. ఈ ప్రకృతి బ్రహ్మమువలె సత్యమైనదికాదు. మాయాస్వరూపమైనది. ఆత్మజ్ఞానముచే నశించును గావున సత్తకాదు. ఉన్నట్లు తోచుచుండుటచే నసత్తు గాదు. జడమైనది. అనిర్వచనీయము. సత్వగుణ ముద్రేకించునపుడు శుద్ధసత్వమనియును, మాయయనియు జెప్పబడును. రజోగుణ ముద్రేకించునపుడు మలినత్వమనియు, నవిద్యయనియు జెప్పబడును. తమోగుణ ముద్రేకించునపుడు తమఃప్రధాన మనబడును. ప్రకాశ నిర్మలత్వములుగలది సత్వము. రాగాత్మకమైనది రజోగుణము. మౌఢ్యమైనది తమోగుణము. మాయయందు ప్రతిబింబించి యా మాయను స్వాధీనము చేసికొనిన బ్రహ్మమే యీశ్వరుడనబడును. ఆ యీశ్వరుడు సర్వజ్ఞత్వ సర్వశక్తిత్వాదులు కలవాడు. అతడే సమస్తమును సృజించెను. అతడే 'అంతర్యామి' అవ్యాకృతుడనియు జెప్పబడును. అవిద్యయందు ప్రతిబింబించి దానికి వశమైన బ్రహ్మమే జీవుడనబడును. ఆ జీవుడు కించిత్‌జ్ఞత్వాదులుగలవాడు. ఈశ్వరమాయా మోహితుడై యీశ్వరునిచే సృజింపబడిన జగత్తును భోగ్యముగా చూచుచున్నాడు. ఆ జీవుడు ప్రాజ్ఞుడను పేర నొప్పును. ఆ యవిద్యయే కారణ శరీరము. దానికి సుషుప్తి యవస్థ ఆయవిద్యావైచిత్ర్యమున నా జీవులనేక విధములుగ నున్నారు. ఆ జీవుల భోగమునకు నీశ్వరుడు తమః ప్రధానమైన ప్రకృతి నీక్షించి యాకాశవాయు తేజోజల పృథువులను నపంచీకృత సూక్ష్మభూతముల బుట్టించెను. (ఈశ్వరుడు మాయాప్రతిబింబిత బ్రహ్మమే.) జగత్తునకు నిమిత్త కారణమును, తమఃప్రధాన ప్రకృతి (అందు ప్రతిబింబించిన బ్రహ్మమే) యుపాదాన కారణమును, జీవుడు (అవిద్యా ప్రతిబింబిత బ్రహ్మము) భోక్తయు నగుచున్నాడని తెలియవలయును. కావున బ్రహ్మమే మాయాభేదమున భోజ్యము భోక్తయునగుచున్నది. ఆ యపంచీకృత భూతములయిదును సత్వరజస్తమోగుణములుగలవి. అందాకాశసత్వమున శ్రోత్రము వాయుసత్వమున త్వక్కు, అగ్ని సత్వమున నేత్రము, జలసత్వమున జిహ్వ, పృథివీసత్వమున ఘ్రాణము, నను జ్ఞానేంద్రియములైదును గలిగెను. అదియే వృత్తి భేదమున మనస్సనియును బుద్ధియనియును రెండు విధములుగనున్నది. మనస్సు విమర్శరూపమైనది. బుద్ధి నిశ్చయాత్మకమైనది. మనస్సు యొక్క యంశమేచిత్తము. బుద్ధి యొక్క యంశమే యహంకారము. ఆకాశరజోగుణము వలన వాక్కును, వాయురజోంశము వలన పాణియును, వహ్నిరజోంశము వలన పాదమును, జలరజోగుణము వలన వాయువును, భూనబోంశము వలన నుపస్థయునను కర్మేంద్రియములైదును గలిగెను. పంచభూతముల యొక్క సమష్టి రజోగుణమున ప్రాణముపుట్టెను. వృత్తి భేదమున నది ప్రాణము, అపానము, వ్యానము, ఉదానము, సమానమని యైదు విధములాయెను. ఇవియే పంచప్రాణములనబడును. జ్ఞానేంద్రియములైన

శ్రోతృత్వక్చక్షుర్జిహ్వా ఘ్రాణములకు గ్రమముగా, శబ్దస్పర్శరూపరసగంధములు విషయములగును. విషయముల దెలిసికొనుటకు సాధనములు గావున జ్ఞానేంద్రియములనబడును. కర్మేందియములైన వాక్పాణి పాదపాయూపస్థలకు గ్రమముగా, వచనాదానగమన నిసర్గానందములు విషయములగును. కర్మముచేయుటకు సాధనములు జ్ఞానమును గలుగునని దీనిని బట్టి తెలియవలయును. జ్ఞానేంద్రియములు కర్మేందియములు పంచప్రాణములు మనోబుద్ధులు అను పదియేడవయవములు గలది సూక్ష్మ శరీరమనబడును. అదియే లింగశరీరమని చెప్పబడెను. ఈ లింగశరీరము జీవునకు భోగసాధనమైయున్నది. ఆ లింగశరీరములు నానావిధములుగ గలిగెను. ఆ లింగశరీరమున నభిమానము గలిగిన ఈశ్వరుడు హిరణ్యగర్భుడను పేరనొప్పుచున్నాడు. అతడే సూత్రాత్మ. ఆ లింగశరీరమున అభిమానముబూని ప్రాజ్ఞుడను జీవుడు తైజసుడను పేర నొప్పుచున్నాడు. లింగ శరీరమున కవస్థ స్వప్నము. ఈశ్వరునకు ఈ జీవులనందరిని నెఱుగు సర్వజ్ఞత్వమున సమష్టిలింగ శరీరాభిమానము గలదని తెలియవలయును. కావున హిరణ్యగర్భుడొక్కడేగాని యనేకులుకారు. ప్రాజ్ఞుడను జీవునకు కించిత్‌జ్ఞత్వము వలన వ్యష్టిలింగ శరీరమున నభిమానముగలదని తెలియవలయును. కావున తైజసులనేకులున్నారు. వ్యష్టి ఒక వృక్షమువంటిది. సమష్టి తోటవంటిది. ఆ జీవుల భోగము కొఱకీశ్వరుడు యపంచీకృత తమోగుణ ప్రధానములైన పంచభూతములను పంచీకృతములు చేసెను. ఒక్కొక్క భూతము రెండు భాగములై. రెండు భాగములలో మొదటిది నాలుగు భాగములై, యా నాలుగు నాలుగు భాగములు తమకంటె నితరమైన నాలుగు భూతముల యొక్క రెండవ భాగములో గూడినందున ప్రతిభూతమును పంచీకృతమౌను. అనగా నొక భూతమున నైదు భూతగుణములును నుండెనని తెలియవలయును. ఆ భూతముల వలన భువనములును భోగధామములైన స్థూల శరీరములును, భోగ్యములైన యన్నాదులును గలిగెను. ఆ స్థూల శరీరములు రక్తాస్థి మాంసమయములు. సమష్టి స్థూల శరీరమున నభిమానము గల ఈశ్వరుడు హిరణ్యగర్భుడు విరాట్టనియును వైశ్వానరుడనియు జెప్పబడును. తైజసులీ స్థూల శరీరముల నభిమానముగలవారై విశ్వులను నామములను బొందిరి. వారు దేవమానవ తిర్యగాది భేదముల నొప్పుచుందురు. ఈ స్థూల శరీరమునకు జాగ్రదవస్థయగును. ఇందు స్థూల శరీర మన్నమయకోశములనబడును. కారణ శరీరమందలి సత్వమానందమయ కోశమనబడును. ప్రియమోద ప్రమోదములను మూడు వృత్తులచే నానందమయకోశ మొప్పుచు లింగ శరీరమునందు పంచప్రాణములు కర్మేంద్రియములు గూడి ప్రాణమయకోశమయ్యెను. మనస్సును జ్ఞానేంద్రియములును గూడి విజ్ఞానకోశమయ్యెను. ఇట్లు మాయావిద్యాద్యుపాధులబట్టి యొక్క బ్రహ్మమే విరాడ్డిరణ్యగర్భాద్యాకృతులను నీశ్వరులుగను, విశ్వతైజస ప్రాజ్ఞులను జీవులుగను, వ్యవహరింపబడుచున్నది. భాగలక్షణచే నీయుపాధులను విడువగా సత్యజ్ఞానానందమైన బ్రహ్మమొక్కటియే శేషించును. ఆ హేతువుచే జీవబ్రహ్మైక్యముదెలుపు 'తత్త్వమసి' యను వాక్యమును వేదాంతములుపదేశించుచున్నవి.

"శ్లో॥ జగతో యదు పాదానం మాయా మాదాయ తామసీం ।
నిమిత్త శుద్ధసత్వాం తాం ఉచ్యతే బ్రహ్మతద్గిరా"

ఏ బ్రహ్మము మాయనుపాధిగా గైకొని ఈశ్వరుడను పేర జగత్తునకు నిమిత్త కారణమును, తమః ప్రధాన ప్రకృతినుపాధి గైకొని యుపాదాన కారణమగుచున్నదో, యా బ్రహ్మ మీ వాక్యమున 'తత్' అను పదముచే జెప్పబడుచున్నది. మన్నుకుండైనట్లు కారణమైన తాను కార్యరూముగ బరిణమించినను, దాను నశింపక యుండునది యుపాదాన కారణము. కార్యము నశించిన నుపాదాన కారణము నశింపదు. కార్యమును చేయువాడు (కుండకు కుమ్మరియైనట్లు) నిమిత్తకారణము (యదామలినసత్వాంతాం కామకర్మాది దూషితాం, ఆదత్తేతత్పరంబ్రహ్మ త్వంపదేన తదోచ్యతే). ఏ బ్రహ్మమెప్పుడు మలినసత్వమైన యవిద్య నుపాధిగా గ్రహించి జీవుడను పేర భోక్తృత్వాద్యభిమానమును బూనెనో యప్పుడా బ్రహ్మము త్వంపదముచే జెప్పబడుచున్నది. అసిపదము తత్త్వంపదవాచ్యులైన బ్రహ్మజీవుల కైక్యముజేయుచున్నది. లక్షణావృత్తిచే నామాయావిద్యలను విడువగా బ్రహ్మమొక్కటియే శేషించును. ప్రకృతి సదసద్విలక్షణము గావున దాని భేదములైన మాయావిద్యలను విడువవచ్చును.

(233) 6.28. సకారః ఖేచరీ ప్రోక్తః త్వంపదంచేతి నిశ్చితం
(234) 6.29. హకారః పరమేశ స్యాత్ తత్పదంచేతి నిశ్చితం
(సామ; 46-యోగచూడామణి)

టీ. ఖేచరీప్రోక్తః-**ఖేచరీబీజమని చెప్పబడు (హృదయాకాశమున పక్షివలె దిరుగునని చెప్పబడు);** సకారః-**సకారము (జీవుడు);** త్వంపదంచేతి-**త్వంపదమని;** నిశ్చితం-**నిశ్చయింపబడినది;** హకారః-**హకారము;** పరమేశః-**బ్రహ్మము;** స్యాత్-**అగును;** తత్పదంచేతి-**తత్పదమని;** నిశ్చితం-**(హకారము) నిశ్చయింపబడినది.**

తా॥ సకారము జీవుడు 'త్వం' పదవాచ్యుడు. హకారము బ్రహ్మము తత్పద వాచ్యము. తదుభయులకు నైక్యముగలుగజేసిన పదము బిందువనియును బుద్ధియనియు జెప్పబడును. ఇట్లు హంసమంత్రము ప్రతిభూతహృదయము నుండి వెడలుచు జీవబ్రహ్మైక్యమును బోధించుచున్నది. సద్గురు కటాక్షమున దాని రహస్యమునెఱిగి బ్రహ్మానుసంధానము జేయుచుండవలయును.

(235) 6.30.సకారో ధ్యాయతే జంతు ర్హకారోహి భవేద్ధ్రువం
(సామ; 6-యోగచూడామణి)

టీ. సకారః-**సకారవాచ్యుడైన;** జంతుః-**జీవుడు;** ధ్యాయతే-**ధ్యానించుచున్నాడు;** హి-**ఆహేతువు చేత;** హకారః-**హకారవాచ్యమైన బ్రహ్మము;** భవేద్ధ్రువం-**నిశ్చయముగ నగుచున్నాడు.**

తా. కీటకము భ్రమరము చేయుచున్న ధ్వనిని వినుచు తదేక ధ్యానమున భ్రమరమగుచున్నది. ఇదియే భ్రమరకీటకన్యాయము. ఇట్లే జీవుడు ఓంకార స్వరూపమైన బ్రహ్మమును ధ్యానింపగా బ్రహ్మమే యగుచున్నాడు.

(236) 6.31.అథో రా తత్పదార్థస్యా న్మకార స్త్వంపదార్థవాన్
(237) 6.32.తయో స్సంయోజన మసీ త్యర్థే తత్త్వవిదో విదుః
(అథర్వ; 54-రామరహస్య-అ 5)

టీ. రా-**రాయను అక్షరము;** తత్పదార్థస్యాత్-**తత్పదార్థమగును;** మకారః-**మకారము;** త్వంపదార్థవాన్-**త్వంపదార్థముగలది;** తయోః-**ఆ రెండక్షరముల యొక్క;** సంయోజనం-కూర్చుట; అసి-**'అసి' పదార్థమగును;** ఇత్యర్థే-**'అసి'యను పదార్థమందు సంయోజనమును;** తత్త్వవిదః-**తత్వవేత్తలు;** విదుః-**తెలియుచున్నారు.**

తా. రాయను అక్షరము తత్పదవాచ్యమైన బ్రహ్మము. మకారము త్వంపద వాచ్యుడైన జీవుడు. రామయని కూర్చుటే యసిపదార్థమగును. ఇట్లు తత్త్వవేత్తలు 'తత్త్వమసి'యను వాక్యమువలన గల యర్థమునే రామయను శబ్దమందును తెలిసికొందురు.

(238) 6.33.నమ స్త్వమర్థో విజ్ఞేయా రామ స్తత్పద ముచ్యతే
(239) 6.34.అసీత్యర్థే చతుర్థీ స్యాత్ ఏవం మంత్రేషు యోజయేత్
(అథర్వ; 54-రామరహస్య-అ 5)

టీ. నమః-**నమశ్శబ్దము;** త్వమర్థః-**'త్వం' పదార్థముగలదియై;** విజ్ఞేయః-**తెలియదగినది;** రామః-**రామశబ్దము;** తత్పదం-**తత్పదార్థమని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నది;** అసీత్యర్థే-**'అసి' పదార్థమున;** చతుర్థీస్యాత్-**చతుర్థీభక్తియగును;** ఏవం-**ఈ ప్రకారము;** మంత్రేషు-**సమస్త మంత్రములందు;** యోజయేత్-**కూర్చవలెను.**

తా॥ 'నమో రామాయ' యను మంత్రమున నమశ్శబ్దమునకు 'త్వం' పదార్థమగును. రామశబ్దమునకు 'త'త్పదార్థమగును, చతుర్థీ విభక్తి 'యసి' పదార్థమును దెలియజేయునదిగ దలపవలయును. ఇట్లే 'నమః' శబ్దమునకు 'అహం' శబ్దార్థమును, రామపదమునకు బ్రహ్మ శబ్దార్థమును చతుర్థీవిభక్తి 'కిఅస్మి' శబ్దార్థము నుపయోగింపవలయును. ఇట్లే సమస్త మంత్రములకు నుపయోగింపవలయును. ఏ మంత్రమునైనను శిష్యులకుపదేశించునప్పుడు 'తత్త్వమసి'యనియు తాను జపించునపుడు 'అహంబ్రహ్మాస్మి'యని యోజింపవలయును. అట్లు యోజించిన, దానేది ఉపదేశించినను బ్రహ్మోపదేశమగును. తానేది జపించినను బ్రహ్మానుసంధానమగును.

(240) 6.35.క్షీరంక్షీరే యాథాక్షిప్తం తైలంతైలే జలంజలే
(241) 6.36.సంయుక్త మేకతాం యాతి తథాత్మన్యాత్మవిన్మునిః
(అథర్వ; 76-ఆత్మ)

టీ. క్షీరే-**పాలయందు;** క్షిప్తం-**ఉంచబడిన;** క్షీరం-**పాలును;** తైలే-**తైలమందు;** క్షిప్తం-**ఉంచబడిన;** తైలం-**నూనెయు;** జలే-**జలమందు;** **సంయుక్తంకూడిన;** జలం-**నీరును;** ఏకతాం-**ఏకత్వమును;** యాతి-**ఏలాగున బొందునో;** తథా-**అట్లే;** ఆత్మవిత్-**ఆత్మ జ్ఞానియైన;** మునిః-**మునియును;** ఆత్మని-**ఆత్మయందైక్యమును జెందును.**

తా॥ జలము జలమందును, తైలము తైలమందును, క్షీరము క్షీరమందును గలిసి యెట్టు ఏకత్వమొందునో యట్లే యాత్మజ్ఞాని యాత్మయందైక్యమొందును.

(242) 6.37.ఘటే నష్టే యథా వ్యోమ వ్యోమైవ భవతి స్వయం
(243) 6.38.తథైవోపాధివిలయే బ్రహ్మైవ బ్రహ్మవిత్స్వయం

(అథర్వ; 76-ఆత్మ)

టీ. ఘటే-**కుండ;** నష్టే-**నష్టమగుచుండగా;** వ్యోమ-**ఘటాకాశము;** యథా-**ఏ ప్రకారము;** వ్యోమైవ-**మహాకాశమే;** స్వయం-**తాను;** భవతి-**అగుచున్నదో;** తథైవ-**ఆ ప్రకారమే;** ఉపాధివిలయే- **స్థూల సూక్ష్మకారణ శరీరములు మూడును నశింపగ;** బ్రహ్మవిత్-**బ్రహ్మ విదుడు;** స్వయం-**తాను;** బ్రహ్మైవ-**పరబ్రహ్మమేయగును.**

తా॥ అవిద్యాప్రతిబింబిత బ్రహ్మచైతన్యమే జీవుడు. ఆ జీవుడే లింగశరీరమున తైజసుడనియు, స్థూలశరీరమున విశ్వుడనియు, జెప్పబడును. కావున అవిద్యయైన కారణశరీరము నశింపగా దాని కార్యములైన స్థూలసూక్ష్మములు నశించును. అప్పుడు ఘటము నశింపనందలి యాకాశము మహాకాశ మెట్లగునో యట్లే ప్రత్యగాత్మ స్వరూపుడగు తాను పరబ్రహ్మమగును.

ఇతి సార్ధాంతిక జీవబ్రహ్మైక్య వాక్యా న్యష్టత్రింశత్.
ఇట్లు సార్ధాంతిక జీవబ్రహ్మైక్య వాక్యములు ముప్పది యెనిమిది.
ఇట్లు షష్ఠ ప్రకరణము సమాప్తము.



మహావాక్య రత్న ప్రభావళి

7. మననవాక్య ప్రకరణము

(244) 7.1.అహమన్న మహమన్న మహమన్నమ్

(245) 7.2.అహమన్నాదోఽహ మన్నాదోఽహమన్నాదః

(కృ.య; 7-తైత్తిరీయ-భృగువల్లి)

టీ. అహం-**నేను;** అన్నం-**భోజ్య స్వరూపమైన యన్నమును;** అహం-**నేను;** అన్నం-**భోజ్య స్వరూపమైన యన్నమును;** అహం-**నేను;** అన్నాదః-**అన్నమును భక్షించువాడును.**

తా॥ భోజ్యమును నేనే. భోక్తను నేనే. తమః ప్రధానమైన ప్రకృతిని గూడి బ్రహ్మమే భోగ్యపదార్థములయ్యెను. మలిన సత్వప్రధానమైన యవిద్యను గూడి జీవరూపమున భోక్తమయ్యెను. అనగా బ్రహ్మమే భోజ్యము, భోక్తయునని యెరుగవలయును.

(246) 7.3.అహమ్మను రభవం సూర్యశ్చ

(శు.య; బృహదారణ్యక-అ 3-బ్రా 6)

(247) 7.4.అహమేవేదం సర్వ మశ్నామి

(శు.య; 10-బృహదారణ్యక-అ 8-బ్రా 6)

టీ. అహం-**నేను;** మనుః-**మనువును;** సూర్యశ్చ-**సూర్యుడను;** అభవం-**అయితిని;** అహమేవ-**నేనే;** ఇదంసర్వం-**భోగ్యరూపమైన దీనినంతను;** అశ్నామి-**తినుచున్నాను.**

తా॥ బ్రహ్మమే మను సూర్యచంద్ర దేవేంద్రాదులయ్యెను. బ్రహ్మమే సమస్తభోక్త.

(248) 7.5.యథా ఫేనతరంగాది సముద్రా దుత్థితం పునః

(249) 7.6.సముద్రే లీయతే తద్వ జ్జగ న్మయ్యనులీయతే

(సామ; 90-దర్శన-9 ఖం-10)

టీ. యథా-**ఏ ప్రకారము;** సముద్రాత్-**సముద్రము నుండి;** ఉత్థితం-**పుట్టిన;** ఫేనతరంగాది-**నురుగు కెరటము మొదలైనది;** పునః-మరల; సముద్రే-**సముద్రమునందు;** లీయతే-**లయించుచున్నదో;** తద్వత్-**అట్లే;** జగత్-**(నాయందు పుట్టిన) జగత్తు;** మయి-**నాయందు;** అనులీయతే-**లయించుచున్నది.**

తా॥ ఫేనతరంగబుద్బుదాదులు సముద్రమందు బుట్టి సముద్రమున లయించునట్లు జగత్తు బ్రహ్మమునదోచి బ్రహ్మమునందే లయించుచుండును.

(250) 7.7. అనాత్మదృష్టి రవివేకనిద్రా మహం మమ స్వప్నగతిం గతోఽహం

(కృ.య; 35-శుక రహస్య)

టీ. అహం-**నేను;** అనాత్మదృష్టిః-**ఆత్మజ్ఞానము లేనివాడనై;** అవివేకనిద్రాం-**అవివేకమను నిద్రను;** గతః-**పొందినవాడనైతిని;** మమ-**నాయొక్క;** స్వప్నగతిం-**స్వప్నావస్థను;** అహం-**నేను (గతః-పొందినవాడనైతిని).**

తా॥ అవిద్యావశమున మొదట నన్ను నే నెరుగకయుంటిని. అదియే యవివేకమను-సుషుప్తి. పిదప మరియొకడననుకొని విపర్యయజ్ఞానమున స్వప్నమును జెందితిని. అదియే సంసారము. ఇందు మొదటిది యవిద్య యొక్క యావృతి. రెండవది యవిద్య యొక్క విక్షేపశక్తి. ఆవృతి విక్షేపరూపమగు నవిద్య జ్ఞానముననే నశించును గాని కర్మాదుల నశింపదు. తన స్వప్నము తన జాగ్రదవస్థ వలన నశించునట్లీ యవిద్య యాత్మజ్ఞానముననే నశించును.

(251) 7.8. స్వరూపసూర్యేఽభ్యుదితే స్ఫుటోక్తైర్గురో ర్మహావాక్యపదైః ప్రబుద్ధః

(కృ.య; 35-శుక రహస్య)

టీ. స్వరూపసూర్యే-**పరమాత్మయను సూర్యుడు;** అభ్యుదితే-**హృదయాకాశమున నుదయించుచుంగా;** గురోః-**సద్గురుని యొక్క;** స్ఫుటోక్తైః-**సంశయములనుబోగొట్టు స్పష్టవాక్యములు అను;** మహావాక్యపదైః-**మహావాక్యముల చేత;** ప్రబుద్ధః-**మేల్కొనినవాడనైతిని.**

తా॥ గురుబోధమున పరమాత్మయను సూర్యుడుదయించుచుండగా నావృతివిక్షేపాత్మకమైన యవిద్యయను చీకటి నశింపగా మేల్కొని నన్ను నే నెరిగిన వాడనైతిని.

(252) 7.9. ప్రాణా శ్చలంతు తద్ధర్మైః కామైర్వా హన్యతాం మనః

(253) 7.10. ఆనందబుద్ధిపూర్ణస్య మమదుఃఖం కథం భవేత్

(ఋ; 42-ఆత్మబోధ)

టీ. ప్రాణాః-**పంచప్రాణములు;** తద్ధర్మైః-**వానిస్వభావ ధర్మములతో;** చలంతు-**చలింపనిమ్ము;** కామైర్వా-కోరికలచేతనైనను; మనః-మనస్సు; హన్యతాం-**కొట్టబడనిమ్ము; ఆనందబుద్ధి** పూర్ణస్య-**ఆనంబుద్ధి పూర్ణుడనను;** మమ-**నాకు;** దుఃఖం-**దుఃఖము;** కథంభవేత్-**ఎట్లగును.**

తా॥ అహంకార శూన్యుడవై యానందపూర్ణుడవై యున్నందున ప్రాణస్వాభావిక ధర్మములు, మనోధర్మములు, నాకంటవు. కావున దుఖమెట్లునాకు గలుగును, నావారు కారనుకొనినవారికి కష్టమువచ్చినను నేను నిశ్చింతగా నెట్లుందునో యట్లే దేహేంద్రియములపై నభిమానములేని నాకు దాని సంబంధమైన దుఖముండదు.

(254) 7.11. నమే బంధౌ నమే ముక్తిః నమే శాస్త్రం నమే గురుః
(255) 7.12. మాయామాత్ర వికాసత్వా న్మాయాతీతోऽహ మవ్యయః

(ఋ; 42-ఆత్మబోధ)

టీ. అహం-**నేను;** మాయాతీతః-**మాయ నతిక్రమించినవాడను;** అవ్యయః-**నాశము లేనివాడను;** మే-**నాకు;** బంధః-**బంధము;** న-**లేదు;** మే-**నాకు;** ముక్తిః-**ముక్తి;** న-**లేదు;** మే-**నాకు;** శాస్త్రం-**శాస్త్రము;** న-**లేదు;** మాయామాత్రవికాసత్వాత్-**(గురు శాస్త్రబంధమోక్ష జగదాదిక మంతయు) మాయా విజృంభణమగుట వలన;** మే-**నాకు;** నగురుః-**గురువు లేదు.**

తా॥ సర్వమును మాయచే గల్పించబడినది. మాయా విజృంభణమే-నేను మాయాతీతుడను. నాశములేనివాడను. కావున నాకు బంధమోక్షములు లేవు. శాస్త్రము లేదు. గురువు లేడు. నేననగా బ్రహ్మమని తెలియవలెను.

(256) 7.13. కర్తృత్వమపి నష్టం కర్తవ్యంవాऽపి నక్వచిత్
(257) 7.14. ఆత్మాయన మంజసా వేద్మి క్వాప్యజ్ఞానం పలాయితం

(ఋ; 42-ఆత్మబోధ)

టీ. మే-**నాకు;** కర్తృత్వమపి-**చేయుటయు (అహంకారము);** నష్టం-**నాశమైనది;** కర్తవ్యంవాऽపి-**చేయతగినపనియు;** క్వచిత్-**ఒకప్పుడైనను;** న-**లేదు;** ఆత్మానం-**ఆత్మను;** అంజసా-**శీఘ్రముగ;** వేద్మి-**తెలుసుకొనుచున్నాను;** అజ్ఞానం-**అజ్ఞానము;** క్వాపి-**ఎక్కడికో;** పలాయితం-**తొలగిపోయింది.**

తా॥ సూర్యోదయము గలుగగా చీకటి యొక్కడికో పోయినట్లు ఆత్మజ్ఞానము కలుగగా అజ్ఞాన మెక్కడికోపోయినది. నిర్వికల్ప బ్రహ్మస్వరూపుదునగు నాకుకర్తృత్వము లేదు. కర్తవ్యమునులేదు.

(258) 7.15. బ్రాహ్మణ్యం కులగోత్రేచ నామసౌందర్య జాతయః
(259) 7.16. స్థూలదేహగతా ఏతే స్థూలా ద్భిన్నస్య మే నహి

(ఋ; 42-ఆత్మబోధ)

టీ. బ్రాహ్మణ్యం-**బ్రాహ్మణత్వము;** కులగోత్రేచ-**కులగోత్రములును;** నామసౌందర్యజాతయః-**పేరు సౌందర్యము జాతీయు;** స్థూలదేహగతాః-**స్థూలదేహమును పొందినవి;** ఏతే-**ఈ సౌందర్యాదులు;** స్థూలాత్-**స్థూల దేహము కన్న;** భిన్నస్య-**వేరై ఆత్మస్వరూపుడనైన;** మే-నహి-నిశ్చయముగా **లేవు.**

తా॥ స్పష్టము.

(260) 7.17. క్షుత్పిపాసాంధ్యబాధిర్య కామక్రోధాదయోऽఖిలాః
(261) 7.18. లింగదేహగతా ఏతే హ్యలింగస్య నవిద్యతే

(ఋ; 42-ఆత్మబోధ)

టీ. క్షుత్పిపాసాంధ్యబాధిర్య కామక్రోధాదయః-క్షుత్-**ఆకలియును;** పిపాసా-**దప్పికయును;** అంధ్య-**గుడ్డితనమును;** బాదిర్య-**చెవుడును;** కామ-**కోరికయును;** క్రోధః-**క్రోధమును,** ఆదయః-**ఈ మొదలైనవి; లింగ దేహమునుగాని నాకు;** ఏతే-**ఈ కామక్రోధాదులు;** నవిద్యతేహి-**నిశ్చయముగా లేవు.**

తా॥ స్పష్టము.

(262) 7.19. జడత్వ ప్రియమోదత్వధర్మాః కారణదేహగాః
(263) 7.20. నసంతి మమ నిత్యస్య నిర్వికార స్వరూపిణః
(ఋ; 42-ఆత్మబోధ)

టీ. జడత్వ ప్రియమోదత్వధర్మాః-జడత్వ-**జాడ్యమును;** ప్రియ-**ప్రియమును;** మోదత్వ-**మోదమును, అను;** ధర్మాః-**ధర్మములు;** కారణదేహగాః-**కారణశరీరమును బొందినవి;** నిత్యస్య-**నిత్యుడనైనట్టియు;** నిర్వికారస్వరూపిణః-**వికారము లేని స్వరూముగలిగినట్టియు;** మమ-**నాకు;** నసంతి-**లేవు.**

తా॥ ఆత్మస్వరూపుడనగు నేను కారణ శరీరముకన్న భిన్నుడను గాన, కారణశరీర ధర్మములైనజాడ్యప్రియమోద ప్రమోదములు నాకులేవు. ఆత్మ మూడు శరీరములు కానిది, మూడు శరీరములకు సాక్షియైనది. కావున శరీరత్రయ ధర్మములు ఆత్మకు లేవు. ప్రియమనగా తనకిష్టమైన వస్తువును జూడగా గలుగు సుఖము. ఆ యిష్టమైన వస్తువు తనకు లభింపగా గలుగు సుఖము మోదమనబడును. ఆ యిష్టమైన వస్తువు ననుభవింపగా గలుగు సుఖము ప్రమోదము. జాడ్యమనగా తెలియకుండుట - ఇవి ఆనందమయకోశము గల కారణశరీర లక్షణములు. ఆత్మ కేవల సత్యాజ్ఞానానంద స్వరూపమైనది. నేననగా నాయాత్మయని తెలియవలెను.

(264) 7.21. చిద్రూపత్వా న్నమే జాడ్యం సత్యత్వాన్నానృతం మమ
(265) 7.22. ఆనందత్వా న్నమే దుఃఖ మజ్ఞానా ద్భాతి సత్యవత్
(ఋ; 42-ఆత్మబోధ)

టీ. చిద్రూపత్వాత్-**జ్ఞానస్వరూపము గలిగి యుండుట వలన;** మే-**నాకు;** జాడ్యం-**జడత్వము;** న-**లేదు;** సత్యత్వాత్-**సద్రూపము కలిగియుండుట వలన;** మమ-**నాకు;** అనృతం-**అసృతము;** న-**లేదు;** ఆనందత్వాత్-**ఆనందరూపము కలిగియుండుట వలన;** మే-నాకు; దుఃఖం-**దుఃఖము;** న-**లేదు;** అజ్ఞానాత్-**అజ్ఞానము వలన;** సత్యవత్-**ఉన్నట్లు;** భాతి-**ఆ దుఃఖాదికము తోచుచున్నది.**

తా॥ నేను సత్యజ్ఞాననాంద స్వరూపుడను. అట్టి నాయందు జడ దుఃఖానృతత్వములున్నట్టు లజ్ఞానమున తోచుచున్నది గాని వాస్తవమున లేదు. సత్యజ్ఞానంద స్వరూపమైన బ్రహ్మమందు నన్నృతదుఃఖ స్వరూపమైన జగత్తు మాయచే కల్పించబడినది గాని నిజము గాదు.

(266) 7.23. నాహం దేహో జన్మమృత్యూ కుతో మే నాహం ప్రాణః క్షుత్పిపాసౌ కుతో మే

(267) 7.24. నాహం చేత శ్శోకమోహౌ కుతో మే నాహం కర్తా బంధమోక్షౌ కుతో మే

(కృ.య; 33-సర్వసార)

టీ. అహం-**నేను;** దేహః-**స్థూల దేహమును;** న-**కాను;** జన్మమృత్యూ-**జనన మరణములు;** మే-**నాకు;** కుతః-**ఎక్కడివి;** నాహం ప్రాణః-**నేను ప్రాణమును గాను;** క్షుత్పిపాసౌ-**ఆకలి దప్పులు;** మే-**నాకు;** కుతః-**ఎక్కడివి;** నాహం చేతః-**నేను మనస్సును గాను;** శోకమోహౌ-**శోక మోహములు;** మే-**నాకు;** కుతః-**ఎక్కడివి;** అహం-**నేను;** కర్తా-**విజ్ఞానమయమైన బుద్ధిని;** న-**కాను;** బంధమోక్షౌ-**బంధమోక్షములు;** మే-**నాకు;** కుతః-**ఎక్కడివి.**

తా॥ స్థూలదేహధర్మములుజననమరణములు; ప్రాణధర్మములు క్షుత్పిపాసలు; మనోధర్మములు, శోకమోహములు; విజ్ఞానమయకోశమైన బుద్ధిధర్మములు బంధమోక్షములు; దేహప్రాణ మనోబుద్ధులుగాని, యాత్మస్వరూపుడనగు నాకా ధర్మములులేవు. **జననమరణములు, క్షుత్పిపాసలు, శోకమోహములును** షడూర్ములని చెప్పబడును.

(268) 7.25. ఆనంద మంత ర్నిజమాశ్రయంతం ఆశాపిశాచీ మవమానయంతం

(269) 7.26. ఆలోకయంతం జగదింద్రజాల మాపత్కథం మాం ప్రవిశేదసంగం

(సా; 27-మైత్రేయ-అ 1)

టీ. నిజం-**స్వకీయమైన;** అంతరానందం-**లోనున్న యానందమును;** ఆశ్రయంతం-**ఆశ్రయించినట్టియు;** ఆశాపిశాచీం-**ఆశయను పిశాచిని;** అవమానయంతం-**తొలగించుటచే నవమానించినట్టియు;** ఇంద్రజాలం-**ఇంద్రజాలముగ;** జగత్-**జగత్తును;** ఆలోయంతం-**చూచుచుండునట్టియు**; అసంగం-**సంగము లేనట్టియు;** మాం-**నన్ను;** ఆపత్-**అపత్తు;** కథం-**ఎట్లు;** ప్రవిశేత్-**పొందును.**

తా॥ స్పష్టము.

(270) 7.27. దేవార్చన స్నానశౌచ భిక్షాదౌ వర్తతాంవపుః

(271) 7.28. తారం జపతు వాక్తద్వత్ పఠత్వామ్నాయమస్తకం

(కృ.య; 78-అవధూత)

టీ. వపుః-శరీరము దేవార్చనస్నానశౌచభిక్షాదౌ-దేవార్చన-**దేవార్చనము;** స్నాన-**స్నానము;** శౌచ-**శౌచము;** భిక్ష-**భిక్ష;** ఆదౌ-**ఈ మొదలైనవానియందు;** వర్తతాం-**వర్తింపనిమ్ము;** వాక్-**వాగింద్రియము; తారం ఓంకారమును;** జపతు-**జపింపనిమ్ము;** తద్వత్-**అట్లే;** అమ్నాయమస్తకం-**ఉపనిషత్తును;** పఠతు-**పఠింపనిమ్ము.**

తా॥ దేవార్చన స్నానశౌచములు శరీరసాత్వికధర్మములు. వానియందు శరీరము వర్తించిన

వర్తించనిమ్ము. ప్రణవజపము, నుపనిషత్తులు చదువుట ఇవి వాగింద్రియ సాత్విక వ్యాపారములు. వానియందు వాక్కు వర్తించిన వర్తించనిమ్ము.

(272) 7.29. విష్ణుం ధ్యాయతు ధీర్యద్వా బ్రహ్మానందే విలీయతాం

(273) 7.30. సాక్ష్యహం కించిదప్యత్ర నకుర్వేనాపికారయే

(కృ.య; 79–అవధూత)

టీ. ధీః–**బుద్ధి;** విష్ణుం–**విష్ణువును;** ధ్యాయతు–**ధ్యానించుగాక;** యద్వా–**లేక;** బ్రహ్మానందే–**బ్రహ్మానందమున;** విలీయతాం–**లయమవుగాక;** అత్ర–**ఈ చెప్పిన వ్యాపారాదికమున;** అహం–**నేను;** సాక్షి–**సాక్షిని;** కించిదపి–**కొంచమును;** నకుర్వే–**చేయుచున్నవాడనుగాను;** నాపికారయే–**చేయించువాడనుగాను.**

తా॥ విష్ణుధ్యానము మొదలయినవి బుద్ధియొక్క సాత్విక వ్యాపారములు. వానిని బుద్ధిచేసిన చేయనిమ్ము. వానికన్నింటికి నేను సాక్షిని. వాని వలన నాకేమియు ప్రయోజనము లేదు. నా వలన నేమియు చేయబడలేదు. నేనేమియు చేయువాడనుగాను. నేనేమియు చేయించువాడను గాను. ఉత్కృష్టమైన సాత్విక కర్మమును చేసినను ఆత్మ తక్కువయనియు,ఆత్మజ్ఞానమునకు నెరుగక వానిని చేసినను ప్రయోజనము లేదనియు తాత్పర్యము.

(274) 7.31. జ్ఞాతం జ్ఞాతవ్య మధునా దృష్టం ద్రష్టవ్య మద్భుతం

(275) 7.32. విశ్రాంతోఽస్మి చిరం శ్రాంతః చిన్మాత్రా న్నాస్తి కించన

(సామ; 61–మహా–అ 5)

టీ. అధునా–**ఇప్పుడు;** జ్ఞాతవ్యం–**తెలియదగినది;** జ్ఞాతం–**తెలియబడెను;** ద్రష్టవ్యం–**చూడదగినది;** దృష్టం–**చూడబడెను;** అద్భుతం–**ఆశ్చర్యము;** చిరంశ్రాంతః–**చిరకాలము నుండి శ్రమపడుచున్న నేను;** విశ్రాంతోఽస్మి–**బడలిక తీరినవాడనగుచున్నానను;** చిన్మాత్రాత్–**చిన్మాత్రమైన బ్రహ్మము కన్న;** కించన–**ఏమియును;** నాస్తి–**లేదు.**

తా॥ తెలియదగిన బ్రహ్మ తెలియబడెను. దానిని గూర్చి మిక్కిలి నేను శ్రమపడితిని. నాశ్రమయు గట్టెక్కెను. ఇక విశ్రమించెదను. చిన్మాత్రమైన బ్రహ్మము కన్న నితరమేమియును లేదు. నేనే యా బ్రహ్మమును. ఆహా ! యేమి యాశ్చర్యమైన సంగతి? ఇవి బ్రహ్మానుభవ తృప్తిచే గలిగిన యుత్సాహవాక్యములు.

(276) 7.33. నభూతం నభవిష్యచ్చ చింతయామి కదాచన

(277) 7.34. నస్తౌమి నచ నిందామి హ్యాత్మనోన్యం నహి క్వచిత్

(అథర్వ; 70–మహా–అ 5)

టీ. భూతం-**జరిగినదానిని;** భవిష్యచ్చ-**కాబోవు దానిని;** నచింతయామి-**చింతించువాడను గాను;** గానః కదాచన-**ఒక్కప్పుడైనను;** నస్తౌమి-**స్తుతించువాడను గాను;** నచనిందామి-**నిందింపను;** హి-**నిశ్చయము; ఆత్మకన్న;** అన్యం-**ఇతరమైనది;** క్వచిత్-**ఎక్కడనుగాని;** నహి-**లేదు.**

తా॥ స్పష్టము.

(278) 7.35. అలేపకోహ మజరో విరాగ శ్శాంతవాసనః

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 5)

టీ. అహం-**ఆత్మస్వరూపుడనగు నేను;** అలేపకః-**నిరంబనుడను;** అజరః-**ముదిమిలేనివాడను;** విరాగః-**రాగములేనివాడను;** శాంతవాసనః-**శాంతమునొందినవాసనలుగలవాడను.**

తా॥ స్పష్టము.

(279) 7.36. స్వపూర్ణాత్మాతిరేకేణ జగజ్జీవేశ్వరాదయః

(280) 7.37. ససంతి నాస్తి మాయాచ తేభ్య శ్చాహం విలక్షణః

(కృ.య; 98-వరాహ-అ 2)

టీ. స్వ-**తనరూపుచే;** పూర్ణ-**అంతట నిండియున్న;** ఆత్మాతిరేకేణ-**ఆత్మకంటె భిన్నముగా;** జగజ్జీవేశ్వరాదయః-**జగత్తు జీవుడు ఈశ్వరుడు మొదలగునవి;** నసంతి-**లేవు;** మాయాచ-**మాయయును;** నాస్తి-**లేదు;** తేభ్యః-**అజగ్గజ్జీవేశ్వరాదులకంటె;** అహం-**నేను;** విలక్షణః-**వేరైనవాడను.**

తా॥ పరిపూర్ణమైన పరమాత్మకంటె నన్యములేదు. కావున మాయాజగజ్జీవేశ్వరులు లేరు. వానికి నేను విలక్షణమైన పరమాత్మను. జగజ్జీవేశ్వరులుండుట ప్రతీతి మాత్రమేగాని వాస్తవము గానేరదు.

(281) 7.38. కింకరోమి క్వగచ్ఛామి కింగృహ్ణామి త్యజామి కిం

(282) 7.39. యన్మాయా పూరితం విశ్వం మహాకల్పాంబునా యథా

(కృ.య; 98-వరాహ)

టీ. మహాకల్పాంబునాయథా-**మహాకల్పాంతమున సముద్రముచే పూరితమైనట్లు;** మయా-**పరిపూర్ణాత్మ స్వరూపుడనగు నాచే;** యద్విశ్వం-**ఏ విశ్వము;** పూరితం-**పూరితమైయున్నదో (అహేతువుచే);** కింకరోమి-**ఏమి చేయుచున్నాను;** క్వగచ్ఛామి-**ఎక్కడికి వెళ్లుచున్నాను;** కింగృహ్ణామి-**ఏమి గ్రహించుచున్నాను;** త్యజామికిం-**ఏమి విడుచుచున్నాను.**

తా॥ పరిపూర్ణస్వరూపుడనగు నేను లేనిచోటు లేదు గావున నాకు చేయుటకు కార్యము లేదు. పోవుటకు స్థలము లేదు. గ్రహించుటకు వస్తువును అవయవములును లేవు. విడుచుట కేమియును లేదు అని తాత్పర్యము.

ఇతి సార్ధాంతిక మననవాక్యాన్యేకోనచత్వారింశత్
ఇట్లు సార్ధాంతిక మననవాక్యములు ముప్పది తొమ్మిది
ఇట్లు సప్తమ ప్రకరణము సమాప్తము.



మహావాక్య రత్న ప్రభావళి

8. జీవన్ముక్తి వాక్య ప్రకరణము

(283) 8.1. సతత్ర పర్యేతి జక్షన్ క్రీడన్ రమమాణః స్త్రీభిర్వా జ్ఞానిభిర్వా
వయ స్యైర్వావయ స్యైర్వా నోపజనం స్మర న్నిదం శరీరం
(సామ; 9-ఛాందోగ్య-ప్ర 8-ఖం 12)

టీ. తత్ర-**అక్కడ (అపరోక్షజ్ఞానదశ యందు);** సః-**ఆ జీవన్ముక్తుడు;** స్త్రీభిర్వా-**స్త్రీలతోనైనను;** జ్ఞానిభిర్వా-**జ్ఞానులతోనైనను;** వయస్యైర్వా-**ఈడైన వారితోనైనను;** అవయస్యైర్వా-**ఈడుకానివారలతోనైనను;** రమమాణః-**సంతోషించుచున్నవాడై;** క్రీడన్-**విహరించుచున్నను;** జక్షన్-**భక్షించుచున్నను;** ఉపజనం-**జనుల సమీపమందున్నను;** ఇదం శరీరం-**ఈ శరీరమును;** నస్మరన్-**స్మరింపక;** పర్యేతి-**ప్రవర్తించుచున్నాడు.**

తా॥ స్త్రీ పురుషాదులతో గూడి విహరించుచున్నను, వ్యామోహమును జెందక, దేహాభిమానము లేక, కర్తృత్వ భోక్తృత్వాద్యభిమానములేక, సుఖ దుఃఖముల నెంచక, జీవన్ముక్తుడు ప్రవర్తించును.

(284) 8.2. సవా ఏవ ఏవం పశ్య న్నేవం మన్వాన న్ ఏవంవిజాన న్నాత్మరతి
రాత్మక్రీడ ఆత్మమిథున ఆత్మానంద స్స్వరాడ్భవతి
(సామ; 9-ఛాందోగ్య-ప్ర 7-ఖం 25)

టీ. స ఏషః-**ఇట్లున్న యాజీవన్ముక్తుడు;** ఏవంపశ్యన్-**సర్వము నాత్మగా చూచుచు;** మన్వానః-**(జగజ్జీవేశ్వరాదిభేదము, ప్రతీతి మాత్రమే గాని వాస్తవము గాదని) తలచుచున్నవాడై;** ఏవంవిజానన్-**ప్రపంచముమిథ్యయనివిచారించుచు;** ఆత్మరతిః-**ఆత్మ యందాసక్తి గలవాడును;** ఆత్మక్రీడః-**ఆత్మయందు క్రీడగలవాడును;** ఆత్మమిథునః-**ఆత్మయందు కలిసినవాడును;** ఆత్మానందః-**ఆత్మానందము గల వాడునునై;** స్వరాడ్భవతి-**స్వయం ప్రకాశమానుడగును.**

తా॥ జీవన్ముక్తుడు సమస్తము నాత్మగజూచుచు, జగుజ్జీవేశ్వరాది భేదము ప్రతీతి మాత్రమని తలచుచు, జగత్తు మిథ్యయని యెరుగుచు, నాత్మయందే సమస్త క్రియలు గలవాడై స్వయంప్రకాశమానుడగును.

(285) 8.3. తేదేవాః పుత్రేషణాయాశ్చ విత్తేషణాయాశ్చ లోకేషణాయాశ్చ ససాధనేభ్యో వ్యుత్థాయ నిరగారాః నిష్పరిగ్రహా అశిఖా అయజ్ఞోపవీత అంధాః బధిరాః ముగ్ధా క్లీబా మూకా ఉన్మత్తా ఇవ

పరివర్తమానాః శాన్తా దాన్తా ఉపరతా స్తితిక్షవః సమాహితా ఆత్మరతయ శ్చాత్మక్రీడ ఆత్మమిథునా ఆత్మనందాః ప్రణవమేవ పరంబ్రహ్మ ప్రకాశం శూన్యం విజానంతః తత్రైవ పరిసమాప్తాః

(అథర్వ; 27-నృషింహోత్తరతాపినీ-ఖం 6)

టీ. తేదేవాః-**ఆ ప్రజాపతి శిష్యులయిన దేవతలు;** పుత్రేషణాయాః-**పుత్రేషణ నుండి;** విత్తేషణాయాః-**ధనేషణ నుండి;** లోకేషణాయాః-**లోకేషణ నుండి;** ససాధనేభ్యః-**ఆపుత్ర ధన లోకములకు సాధనములైన భార్యాకృషివాణిజ్య వర్ణాశ్రమాదుల నుండి;** ఉత్థాయ-**లేచి (ఆ వృత్తులను విడిచి);** నిరాగారాః-**ఇండ్లులేనివారును;** నిష్పరిగ్రహాః-**ప్రతిగ్రహములేనివారును;** అశిఖాః-**శిఖలు లేనివారును;** అయజ్ఞోపవీతాః-**యజ్ఞోపవీతములేని వారును;** అంధాఇవ-**గ్రుడ్డివారి వలె;** బధిరాఇవ-**చెవిటివారి వలె;** ముగ్ధాఇవ-**తెలియనివారివలె;** క్లీబాఇవ-**నపుంసకులవలె;** మూకావివ-**మూగవారివలె;** పరివర్తమానాః-**తిరుగుచున్నవారై;** శాంతాః-**అంతరింద్రియ నిగ్రహముగలవారై;** దాంతాః-**బాహ్యేంద్రియ నిగ్రహముగలవారై;** ఉపరతాః-**కర్మసన్న్యాస మొనర్చినవారై;** తితిక్షవః-**శీతోష్ణ సుఖదుఃఖాది ద్వంద్వక్లేశములను ప్రతిక్రియలేక సహించువారై;** సమాహితాః-**స్వస్థచిత్తముగలవారై;** ఆత్మరతయః-**ఆత్యయందాసక్తిగలవారై;** ఆత్మక్రీడా-**ఆత్యందు క్రీడగలవారై;** ఆత్మమిథునాః-**ఆత్మయే మిథునముగాగలవారై;** ఆత్మానందాః-**ఆత్మానందము గలవారునై;** ప్రణవ మేవ-**ఓంకారమునే;** పరం- **ఉత్కృష్టమైనదిగను;** బ్రహ్మప్రకాశం- **బ్రహ్మ ప్రకాశముగలదిగను;** శూన్యం-**నిర్వికారమైనదిగను;** విజానంతః-**ఎరిగినవారై;** తత్రైవ-**ఆ ఓంకార రూప పరబ్రహ్మమందే;** పరిసమాప్తాః-**సిద్ధిబొందినవారైరి.**

తా॥ ప్రజాపతి శిష్యులవలె ముముక్షువులట్లు మొదట వర్ణాశ్రమాచారవిధుల ననుసరించి, పిదప వైరాగ్యమునుబూని, గృహాదులను విడిచి, వేదాంత విచారమునుచేసి శమదమోపరతి తితీక్షలు గలవారై, బాలోన్మత్తపిశాచములవలె తిరుగుచు, బ్రహ్మ స్వరూపమైన ఓంకారమునెరిగి, దానిని బొందవలయును.

(286) 8.4. కుచేలోసహాయ ఏకాకీ సమాధిస్థ ఆత్మకామ ఆప్తకామో నిష్కామో
జీర్ణకామో హస్తిని సింహే దంశే మశకే నకులే సర్పరాక్షసః
గంధర్వే మృత్యోరూపాణి విదిత్వా నబిభేతి కుతశ్చనేతి

(శు.యు; 30-సుబాల-అ 3)

టీ. కుచేలః-**కుత్సితవస్త్రము గలవాడును (బట్టమాసినది, దీనిని శుభ్రపర్చవలయు, శుభ్రవస్త్రముగాలెనని కోరికలేనివాడును;** అసహాయః-**దండము మొదలగు వాని తోడులేనివాడును;** ఏకాకీ-**ఒక్కడును (సంగములేనివాడును);** సమాధిస్థః-**జీవ బ్రహ్మైక్యమను**

యోగమున నుండువాడును; నిష్కామః-**కోరిక లేనివాడును;** జీర్ణకామః-**నశించిన కోరికగలవాడునునై;** హస్తిని-**ఏనుగునందును;** సింహే-**సింహ మందును;** దంశే-**అడవి యీగ యందును;** మశకే-**దోమ యందును;** నకులే-**ముంగిస యందును;** సర్పరాక్షస గంధర్వే-**సర్పరాక్షస దేవతాకుల మందును;** మృత్యోః-**మృత్యువు యొక్క;** రూపాణి-**రూపములను;** విదిత్వా-**తెలిసి;** కుతశ్చ-**దేని వలనను;** నబిభేతి-**భయపడడు.**

తా॥ జీవన్ముక్తుడు భోగేచ్ఛలేనివాడై శరీరమున నభిమానము లేక ఇక్కడ వసించిన వీరుచంపుదురు, ఇక్కడ వసించిన దుష్టజంతువుల వలన మరణము గలుగు నను భయములేనివాడై సమస్తము బ్రహ్మమని నిశ్చయించి, నిత్యసంతోషియై ప్రవర్తించును. అట్లుండుటయే జీవన్ముక్తి యనబడును.

(287) 8.5. సర్వధర్మా న్పరిత్యజ్య, నిర్మమో నిరంహంకారో భూత్వా, బ్రహ్మనిష్టం శరణముపగమ్య, తత్త్వమసి సర్వంఖల్విదంబ్రహ్మ నేహనా నాస్తి కించనేతి మహావాక్యార్థానుభవజ్ఞానాత్ బ్రహ్మైవాహమస్మీతి నిశ్చిత్య, నిర్వికల్ప సమాధినా యస్స్వతంత్రశ్చ రతిసన్న్యాసే సముక్తః సపూజ్యః సయోగీ సపరమహంసః సోఽవధూతః స బ్రాహ్మణ ఇతి

(శు.య; 34-నిరాలంబ)

టీ. సర్వధర్మాన్-**సమస్త ధర్మములను;** పరిత్యజ్య-**విడిచి (విధి నిషేధములందభిమానము లేనివాడై);** నిర్మమః-**మమకారములేనివాడై;** నిరహంకారః-**అహంకారము లేనివాడును;** భూత్వా-**అయి;** బ్రహ్మనిష్ఠం-**బ్రహ్మనిష్ఠుడగు సద్గురుని;** శరణం-**శరణము;** ఉపగమ్య-**పొంది;** తత్త్వమసి-సర్వంఖల్విదంబ్రహ్మ; నేహనానాస్తికించనేతి మహావాక్యార్థానుభవాత్-**సద్గురూపదిష్టతత్త్వ మస్యాది మహావాక్యార్థానుభవజ్ఞానమున;** బ్రహ్మై వాహం-**బ్రహ్మమే నేను;** అస్మీతి-**అగుచున్నానని;** నిర్వికల్పసమాధినా-**నిర్వికల్పసమాధిచే;** యః-**ఎవడు;** స్వతంత్రః-**పరాధీనుడు గాక స్వతంత్రుడై;** చరతి-**తిరుగుచున్నాడో;** సయోగీ-**వాడేయోగి;** సపరమ హంసః-**వాడే పరమహంస సన్న్యాసి;** సోవధూతః-**వాడేయవధూత;** సబ్రాహ్మణః-**వాడే బ్రాహ్మణుడు;** ఇతి-**అని.**

తా॥ లోకవ్యవహార యోగ్యములగు ధర్మాధర్మములయందభిమానములేనివాడై యహంకార మమకారములులేక సద్గురువునాశ్రయించి యతనియుపదేశమున తత్త్వమస్యాది వాక్యార్థానుభవ జ్ఞానమున తానే బ్రహ్మమని నిశ్చయించి స్వతంత్రుడై ఎవడు తిరుగునో, వాడే సన్న్యాసి, వాడే యోగి, వాడే యవధూత, వాడే పూజ్యుడు, వాడే ముక్తుడు, వాడే పరమహంస, వాడే బ్రాహ్మణుడు.

(288) 8.6. జీవః పంచవింశతికః స్వకల్పిత చతుర్వింశతి తత్త్వం పరిత్యజ్య షడ్వింశకః పరమాత్మాహమితి నిశ్చయా జ్జీవన్ముక్తో భవతి
(సామ; 48-మండల బ్రాహ్మణ-బ్రా 1)

టీ. జీవః-**జీవుడు;** పంచవింశతికః-**ఇరువదియైదవవాడు;** స్వకల్పిత-**చతుర్వింశతితత్త్వం;** స్వకల్పిత-**పరమాత్మచే కల్పింపబడిన;** చతుర్వింశతితత్త్వం-**ఇరువదినాలుగు తత్త్వములతో గూడిన దేహమును;** పరిత్యజ్య-**విడిచి;** షడ్వింశకః-**ఇరువదియారవవాడగు;** పరమాత్మా-**పరమాత్మయే;** అహమితి-**నేనను;** నిశ్చయాత్-**నిశ్చయజ్ఞానమున;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడు;** భవేత్-**అగుచున్నాడు.**

తా॥ చిదాభాసుడైన జీవుడు ఇరువదియైదవ వాడనియు, పరమాత్మచే నిరువది నాలుగు తత్త్వములుగల దేహము సృజింపబడెననియు, తానే ఇరువదిఆరవవాడగు పరమాత్మయనియు నిశ్చయించువాడు జీవన్ముక్తుడు. పంచభూతదశేంద్రియ పంచప్రాణాంతఃకరణ చతుష్టయములు చతుర్వింశతి తత్త్వములు.

(289) 8.7. తురీయమక్షర మితి జ్ఞాత్వా జాగరితే సుషుప్త్యవస్థాపన్న ఇవ యద్య చ్ఛ్రుతం యద్యద్దృష్టం తత్సర్వ మవిజ్ఞాతమివ యోవసేత్ తస్య స్వప్నావస్థాయామపి తాదృగవస్థా భవతి సజీవన్ముక్తో భవతి
(అథర్వ; 43-నారద పరివ్రాజక)

టీ. తురీయం-**నాలగవవానిని (జాగ్రత్స్వప్న సుషుప్తులుకాక వాని విలక్షణమైన యాత్మను);** అక్షరమితి-**(మూడవ స్థలమందు మరెప్పుడును) నశించనిదానినిగ;** జ్ఞాత్వా-**ఎరిగి;** జాగరితే-**జాగ్రదవస్థయందు;** సుషుప్త్యవస్థాపన్న ఇవ-**నిద్రావస్థను పొందినవానివలె;** యద్యచ్ఛ్రుతం-**అదంతయు;** అవిజ్ఞాతమివ-**తెలియబడనట్లు;** యః-**ఎవడు;** వసేత్-**వసించునో;** తస్య-**వానికి;** స్వప్నావస్థాయామపి-**కలయందును;** తాదృగవస్థాభవతి-**మీద చెప్పిన స్థితియే గలుగుచున్నదో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడు;** భవతి-**అగుచున్నాడు.**

తా॥ జాగ్రదవస్థయందే నిద్రావస్థను బొందినవానివలె విషయములను తెలియక యాత్మయందే దృష్టిగలవాడై స్వప్నమందున్నట్లే యెవడుండునో వాడు జీవన్ముక్తుడు.

(290) 8.8. సకృద్విభాతః సదానందైకగోచరో బ్రహ్మవిత్తద్వాన్ చక్షురాది బాహ్యప్రపంచో పరతస్సర్వం జగదాత్మత్వే నపశ్యన్నాత్మేతి విభావయః కృతకృత్యో భవతి
(సామ; 48-మండల బ్రాహ్మణ-బ్రా 2,3)

టీ. సకృద్విభాతః-**(సద్వృత్తి, అసద్వృత్తి, సదసద్వృత్తి యను త్రివృత్తులు లేక) యొక్కమారుగ ప్రకాశించువాడు; సదానందైకగోచరః;** సదానంద-**నిరంతరానందముచే;** ఏక-**ముఖ్యముగ;** గోచరః-**కనపడువాడును;** బ్రహ్మవిత్-**బ్రహ్మముగలదని యెరిగినవాడును;** తద్వాన్-**ఆ బ్రహ్మమునుకలవాడును (తానేయని యెరిగినవాడును);** చక్షురాదిబాహ్యప్రపంచోపరతః-**నేత్రేంద్రియాది బాహ్యప్రపంచము నుండి విముక్తుడై (నేత్రేందియాదికము బాహ్యమునకు ప్రసరించును గాన నది బాహ్యప్రపంచమనబడును. మన స్సంతఃప్రపంచ మనబడును);** సర్వంజగత్-**సమస్త జగత్తును;** ఆత్మత్వేవ-**ఆత్మ రూపమున;** పశ్యన్-**చూచుచు;** ఆత్మేతి-**సమస్తము ఆత్మయని;** భావయన్-**భావించుచు;** కృతకృత్యోభవతి-**సిద్ధించిన కృత్యముల గలవాడగును. జీవన్ముక్తుడగునని భావము.**

తా॥ స్పష్టము.

(291) 8.9. **నిర్ద్వంద్వః సదాచంచలగాత్రః పరమశాంతిం స్వీకృత్య నిత్యశుద్ధః**
పరమాత్మాహమేవే త్యఖండానందపూర్ణః కృతార్థః పరిపూర్ణః
పరమాకాశమగ్నమనాః ప్రాప్తోన్మన్యవస్థః సన్న్యస్త సర్వేంద్రియ
వర్గోఽనేకజన్మార్జిత పుణ్యపుంజపక్వకైవల్యఫలోఽఖండానంద
నిరస్త సర్వక్లేశకశ్మలో బ్రహ్మాహమస్మీతి కృతకృత్యో భవతి
(సామ; 48-మండల బ్రాహ్మణ-బ్రా 3-ఇది కొంచెం హెచ్చుతగ్గుగా సరిపోతుంది)

టీ. నిర్ద్వంద్వః-**శీతోష్ణాదిద్వంద్వములు లేనివాడును;** సదా-**ఎల్లప్పుడును;** అచంచలగాత్రః-**కదలని శరీరముగలవాడై;** పరమశాంతిం-**ఉత్కృష్టమైన శాంతిని;** స్వీకృత్య-**పూని;** నిత్యశుద్ధః-**కాల త్రయమందును శుద్ధుడైన;** పరమాత్మా-**పరమాత్మ;** అహమేతి-**నేనేయని;** అఖండా నందపూర్ణః-**అఖండానందముచే నిండియున్నవాడును;** కృతార్థః-**చేయతగిన సమస్త కార్యములు చేసినవాడును;** పరిపూణ౯ః-**అంతటనిండియుండువాడును;** పరమాకాశ మగ్నమనాః-**చిదాకాశమున తగిలిన మనస్సుగలవాడును;** ప్రాప్తోన్మన్యవస్థః- ప్రాప్త-**పొందబడిన;** ఉన్మన్యవస్థ-**ఉన్మన్యవస్థ గలవాడు;** సన్న్యస్త సర్వేంద్రియవర్గః- సన్న్యస్త-**విడువబడిన;** సర్వేంద్రియవర్గః-**సమస్తేంద్రియ సమూహము గలవాడును;** అనేక జన్మార్జిత పుణ్యపుంజపక్వ కైవల్యఫలః-అనేక జన్మార్జిత-**బహుజన్మములచే నార్జింపబడిన;** పుణ్యపుంజ-**పుణ్యసమూహముచే;** పక్వ-**పండిన;** కైవల్యఫలః-**మోక్షమను ఫలముగలవాడు;** అఖండానంద నిరస్తసర్వక్లేశ కశ్మలః- అఖండానంద-**బ్రహ్మానందముచే;** నిరస్తసర్వక్లేశ కశ్మలః-అఖండానంద-**బ్రహ్మానందముచే;** నిరస్త-**కొట్టబడిన (జయించబడిన);** సర్వక్లేశకశ్మలః-**సమస్త దుఃఖములను మాలిన్యముగలవాడునై;** బ్రహ్మాహమస్మీతి- **బ్రహ్మమేనేనని;** కృతకృత్యోభవతి-**కృతార్థు డగుచున్నాడు. సంకల్పములేని యవస్థ యున్మన్యవస్థ యనబడును.**

తా॥ స్పష్టము.

(292) 8.10. **బ్రహ్మైవాహమస్మీ త్యనవరతం బ్రహ్మప్రణవానుసంధానేన కృత కృత్యో భవతి స పరమహంసపరివ్రాట్**

(అథర్వ; 66-పరమహంస పరివ్రాజక)

టీ. బ్రహ్మైవాహమస్మీతి-**బ్రహ్మమేనేనగుచున్నానని;** అనవరతం-**ఎల్లప్పుడు;** బ్రహ్మప్రణవాను సంధానేన-**యోజించుటచే (ధ్యానముచే);** యః-**ఎవడు;** కృతకృత్యః-**చేయబడిన కార్యములుగలవాడు;** భవతి-**అగుచున్నాడో;** సః-**వాడు;** పరమహంస పరివ్రాట్-**పరమహంసుడనుసన్న్యాసి.**

తా॥ స్పష్టము.

(293) 8.11. **భావాభావకళావినిర్ముక్త స్సర్వసంశయధ్వంసకః పూర్ణాహంభావః కృతకృత్యో భవతి**

టీ. భావాభావకళావినిర్ముక్తం-**భావా భావకళలు లేనివాడును;** సర్వసంశయధ్వంసకః-**సమస్త సంశయములను నాశనము చేయువాడును;** పూర్ణాహంభావః-**పూర్ణమైన బ్రహ్మమే నేనను భావము గలవాడును;** కృతకృత్యోభవతి-**కైవల్యము నొందుటచే) కృతార్థుడగుచున్నాడు. జ్ఞానేంద్రియ గ్రాహ్యములగు విషయములు భావకళలు. అభావకళలు అనగా నంతఃకరణ వృత్తులు.**

తా॥ స్పష్టము.

(294) 8.12. **ప్రాణో హ్యేష విభాతి స్సర్వభూతైర్విజానన్ విద్వాన్భవతే నాతివాదీ**

(అథర్వ; 5-ముండక-ముం 3-ఖం 2)

టీ. ఏషప్రాణః-**ఈ సూత్రాత్మ (హిరణ్యగర్భుడు);** సర్వభూతైః-**సమస్త భూతరూపముచే (సమష్ఠిరూపముచే);** విభాతిః-**ప్రకాశించుచున్నాడు (అని);** విద్వాన్-**విద్వాంసుడు;** విజానన్-**జ్ఞానముచే నెరుగుచు;** నాతివాదీ-**మౌనముగలవాడు;** భవతే-**అగుచున్నాడు.**

తా॥ తనయందున్న సూత్రాత్మయే సర్వభూతములందున్నాడని సమస్తమును సమబుద్ధిచే చూచుచు మౌనమును బూనియుండును (మితముగ మాటలాడును).

(295) 8.13. **ఆత్మక్రీడ ఆత్మరతిః క్రియావా నేష బ్రహ్మవిదాంవరిష్ఠః**

(అథర్వ; 5-ముండక-ముం 3-ఖం 2)

టీ. ఆత్మక్రీడః-**ఆత్మయందే క్రీడగలవాడును;** ఆత్మరతిః-**ఆత్మయందే ఆసక్తిగలవాడును;** క్రియావాన్-**క్రియావంతుడగు;** ఏషః-**ఈ పురుషుడు;** బ్రహ్మవిదాం-**బ్రహ్మవేత్తలలో;** వరిష్ఠ-**శ్రేష్ఠుడు.**

తా॥ క్రియావంతుడైనను (సంసారమునందు మెలగుచున్నను) ఆత్మయందే ఆసక్తిగలవాడు బ్రహ్మవేత్తలలో శ్రేష్ఠుడు.

(296) 8.14. నిమిషార్ధం నతిష్ఠంతి వృత్తిం బ్రహ్మమయీం వినా
(297) 8.15. యథా తిష్ఠంతి బ్రహ్మాద్యా స్సనకాద్యా శ్శుకాదయః
(కృ.య; 37- తేజోబిందు-అ 1)

టీ. బ్రహ్మాద్యాః-**బ్రహ్మాదులును;** సనకాద్యాః-**సనకాదులును;** శుకాదయః-**శుకాదులును;** యథా-ఏ **ప్రకారము;** నతిష్ఠంతి-**బ్రహ్మవృత్తిని విడిచి నిమిషార్ధమైననుండరో, యట్లే;** బ్రహ్మమయీం-**బ్రహ్మమయమైన;** వృత్తిం-**వృత్తిని;** వినా-**విడిచి;** నిమిషార్ధం-**నిమిషార్ధమైనను;** నతిష్ఠంతి-**జీవన్ముక్తులుండరు.**

తా॥ బ్రహ్మాదులెట్లు బ్రహ్మవృత్తిని విడువకుందురో యట్లే జీవన్ముక్తులు బ్రహ్మవృత్తిని విడిచి యుండరు.

(298) 8.16. అధ్యాత్మరతి రాసీనో నిరపేక్షో నిరాశిషః
(299) 8.17. సర్వద్వంద్వైర్వినిర్ముక్తో బ్రహ్మణ్యేవావతిష్ఠతే
(అథర్వ; 43- నారదపరివ్రాజక)

టీ. అధ్యాత్మరతిః-**ఇతర సంకల్పములు లేక ఆత్మయందాసక్తి గలవాడును;** ఆసీనః-**సుఖాసనము గలవాడును;** నిరపేక్షః-**అన్యాపేక్షలేనివాడును;** నిరాశిషః-**ఆశీర్వచనము లేనివాడును;** సర్వద్వంద్వైః-**సమస్తద్వంద్వముల చేతను;** వినిర్ముక్తః-**విడువబడినవాడునునై** -బ్రహ్మణ్యేవ-**బ్రహ్మమందు;** అవతిష్ఠతే-**ఉంచుచున్నాడు.**

తా॥ స్పష్టము

(300) 8.18. కపాలం వృక్షమూలాని కుచేలా న్యసహాయతా
(301) 8.19. సమతాచైవ సర్వస్మి న్నేత న్ముక్తస్య లక్షణం
(అథర్వ; 43-నారద పరివ్రాజక)

టీ. కపాలం-**పుఱ్ఱెయును;** వృక్షమూలాని-**వృక్షమూల ప్రదేశములును;** కుచేలాని-**మలిన వస్త్రములును;** అసహాయతా-**ఏకాకిత్వమును;** సర్వస్మిన్-**సమస్త భూత సముదాయమందు;** సమతాచైవ-**సమత్వమును;** ఏతత్-**ఇట్టి వ్యాపారము;** ముక్తస్య-**ముక్తుని యొక్క;** లక్షణం-**లక్షణము.**

తా॥ భోగాసక్తిలేక సమస్త భూతములయందు సమబుద్ధి గలిగియుండుటయే ముక్తుని లక్షణము.

(302) 8.20. స్వప్నేఽపి యోహి యుక్తస్స్యా జ్జాగ్రతీవ విశేషతః
(303) 8.21. ఈదృక్చేష్ట స్స్మృత శ్రేష్ఠో వరిష్ఠో బ్రహ్మవాదినాం
(అథర్వ; 43-నారద పరివ్రాజక)

టీ. జాగ్రతీవ-**జాగ్రదవస్థయందువలెనే;** విశేషతః-**విశేష జ్ఞానముచే;** స్వప్నేపి-**స్వప్నమందును;** యః-**ఎవడు;** హి-**నిశ్చయముగ;** యుక్తస్స్యాత్-**యుక్తుడగునో;** ఈదృక్చేష్టః-**ఇట్టి క్రియ గలవాడు;** శ్రేష్ఠః-**శ్రేష్ఠుడనియు;** బ్రహ్మవాదీనాం-**బ్రహ్మవాదులలో;** వరిష్ఠ-**ఉత్తముడనియు;** స్మృతః-**చెప్పబడును.**

తా॥ జాగ్రదవస్థయందెట్లు యుక్తముగ వ్యవహరించునో, యట్లే యెవడు స్వప్నమందును వ్యవహరించునో, వాడే శ్రేష్ఠుడు, బ్రహ్మవాదులలో ఉత్తముడు.

(304) 8.22. నిర్మాన శ్చానహంకారో నిర్ద్వంద్వ ఛ్ఛిన్నసంశయః
(305) 8.23. ఆత్మక్రీడ ఆత్మరతిః ఆత్మవాన్ సమదర్శనః
(అథర్వ; 43-నారద పరివ్రాజక-అ 5)

టీ. నిర్మానః-**మానములేనివాడు;** అనహంకారః-**అహంకారము లేనివాడును;** నిర్ద్వంద్వః-**ద్వంద్వము లేనివాడును;** ఛిన్నసంశయః-**నశించిన సంశయములు గలవాడును;** ఆత్మరతిః-**ఆత్మయందాసక్తి గలవాడును;** ఆత్మవాన్-**ఆత్మవంతుడును;** సమదర్శనః-**సమబుద్ధి గలవాడు నగును.**

తా॥ జీవన్ముక్తుడు మానములేనివాడును, అహంకారము లేనివాడును, సంశయములు లేనివాడును, ఆత్మస్వరూపుడునై యుండును.

(306) 8.24. స్మృత్వా స్పృష్ట్వాచ భుక్త్వాచ దృష్ట్వా జ్ఞాత్వా శుభాశుభం
(307) 8.25. నహృష్యతి గ్లాయతి యః సశాంత ఇతి కథ్యతే
(సామ; 61-మహో-అ 4)

టీ. శుభాశుభం-**శుభాశుభరూప కర్మఫలమును;** స్మృత్వా-**స్మరించియు;** స్పృష్ట్వాచ-**ముట్టుకొనియు;** భుక్త్వాచ-**అనుభవించియు;** దృష్ట్వా-**చూచియు;** జ్ఞాత్వా-**ఎరిగియు;** యః-**ఎవడు;** నహృష్యతి-**సంతోషింపడో;** (న) గ్లాయతి-**దుఃఖపడడో;** సః-**వాడు;** శాంత ఇతి-**శాంతుడని;** కథ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ స్పష్టము.

(308) 8.26. అప్రాప్తంహి పరిత్యజ్య సంప్రాప్తే సమతాంగతః
(309) 8.27. అదృషఖేదాఖేదో యస్స సంతుష్ట ఇతి కథ్యతే
(సామ; 61-మహో-అ 4)

టీ. అప్రాప్తం-**అభించనిదానిని;** పరిత్యజ్యహి-**విడిచియు;** సంప్రాప్తే-**లభించినదానియందు;** సమతాం-**సమత్వమును;** గతః-**పొందినవాడును;** అదృష్టఖేదాఖేదః-**కనబడని దుఃఖా దుఃఖములు గలవాడును;** యః-**ఎవడో;** సః-**వాడు;** సంతుష్ట ఇతి-**సంతుష్టుడని;** కథ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ లభించినదానిని గూర్చి చింతింపక, ప్రాప్తించిన దానికి తొందరపడక, ఖేద మోదములు లేనివాడు సంతుష్టుడనబడును.

(310) 8.28. నాకృతే నకృతేవార్థో నశ్రుతి స్మృతివిభ్రమైః
(311) 8.29. నిర్మంధర ఇవాంభోధి స్సతిష్ఠతి యథాస్థితః
(సామ; 61-మహో-అ 4)

టీ. అకృతేన-**చేయబడని దానిచేతను;** కృతేన-**చేయబడినదానిచేతను;** శ్రుతిస్మృతివిభ్రమైః-**శ్రుతిస్మృతులను భ్రమల చేతను;** నార్థః-**ప్రయోజనములేనివాడగునో;** సః-**వాడు;** నిర్మంధరః-**మధించబడిన (నిశ్చలమగు);** అంభోధిరివ-**సముద్రమువలె;** యథాస్థితః-**ఏ ప్రకారముగనున్నవాడో యట్లే;** తిష్ఠతి-**ఉంచుచున్నాడు.**

తా॥ వేదశాస్త్రములచేతను ప్రయోజనములేనివాడై నిరంతరాత్మానుసంధానముగల పురుషుడు అడ్డులేని సముద్రమువలె తానే ప్రకారముగనుండునో యట్లే నిరంతరమునుండు వాడు జీవన్ముక్తుడు.

(312) 8.30. సమ్యగ్జ్ఞానావరోధేన నిత్యమేక సమాధినా
(313) 8.31. సాంఖ్యఏవావబుద్ధాయ తేవై సాంఖ్యాయనాః స్మృతాః
(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 5)

టీ. నిత్యం-**ఎల్లప్పుడును;** సమ్యగ్జ్ఞానావరోధేన-**దృఢజ్ఞానముచే కట్టబడిన;** ఏక-**ముఖ్యమైన;** సమాధినా-**సమాధిచేత;** యే-**ఎవరు;** సాంఖ్యఏవ-**సాంఖ్యమందే;** అవబుద్ధాః-**తెలిసికొన్నవారో;** తేవై-**వారే;** సాంఖ్యాయనాః-**సాంఖ్యాయనులని,** స్మృతాః-**చెప్పబడిరి.**

తా॥ దృఢజ్ఞానమున ప్రకృతినెరింగి తాను పురుషుడనని దానిని సాంఖ్యమత ప్రకారమున నిరసించివిడిచిరో, వారేసాంఖ్యాయనులని చెప్పబడుచున్నారని యభిప్రాయము (ఇచ్చట పురుషుడనగా జీవుడని అర్థముగాని మానవ స్త్రీభిన్న జాతీయుడని యర్థము కాదు.).

(314) 8.32. ప్రాణాద్యనిలసంశాంతౌ యుక్తా యే పదమాగతాః
(315) 8.33. అనామయ మనాద్యంతం తేస్మృతా యోగయోగినః
(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 5)

టీ. ప్రాణాద్యనిలసంశాంతౌ-**ప్రాణాదివాయువులు నిలిచినకాలమందు,** అనామయం-**రోగ హీనమైనదియు;** అనాద్యంతం-**అద్యంతములు లేనిదియునగు;** పదం-**మహాస్థానమును;** యే-**ఎవరు;** ఆగతాః-**పొందినవారో;** తే-**వారు;** యోగయోగినః-**యోగమునవలంబించిన యోగులు;** యుక్తాః-**ఆరూఢులు అనగా బ్రహ్మజ్ఞానులయిన ఋషులు.**

తా॥ ఎవరు వాయుధారణచే వాయువు నిల్చియుండగా చిదాకాశమున చిత్తమును జేర్చెదరో వారే యుక్తులు, యోగమతస్థులు అని యభిప్రాయము.

(316) 8.34. **సుఖదుఃఖదశాధీరం సామ్యాన్నప్రోద్ధరంతి యం**

(317) 8.35. **నిశ్వాసాఇవ శైలేంద్రం చిత్తం తస్య మృతం విదుః**

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 4)

టీ. సామ్యాత్-**సమస్తమున సమబుద్ధియుండుట వలన;** యంధీరం-**ఏ ధీరుని;** సుఖదుఃఖదశాః-**సుఖదుఃఖ సమయములు;** శైలేంద్రం-**మేరుపర్వతమును;** నిశ్వాసా ఇవ-**నిశ్వాసవాయువులు వలె;** నప్రోద్ధరంతి-**హరింపజాలవో;** తస్య-**ఆధీరుని యొక్క;** చిత్తం-**చిత్తము;** మృతం-**చచ్చినదానిగ;** విదుః-**తెలియుదురు.**

తా॥ నిశ్వాసవాయువులు మేరుపర్వతమును హరింపనట్లు సుఖదుఃఖ దశలు సర్వత్ర సమబుద్ధిగలిగిన యేధీరుని చిత్తము హరింపజాలవో, అతని చిత్తము నశించిన దానిగ బుధులు తెలియుచున్నారని యభిప్రాయము.

(318) 8.36. **వాచా మతీతవిషయో విషయాశా దశోజ్ఝితః**

(319) 8.37. **పరానందరసాక్షుబ్ధో రమతే స్వాత్మ నాత్మని**

(అథర్వ; 70-అన్నపూర్ణ)

టీ. వాచామతీతవిషయః-**వాగింద్రియములకగోచరమైన బ్రహ్మమును బొందినవాడును;** విషయాశాదశోజ్ఝితః-**శబ్దాదివిషయాశావస్థచే విడువబడినవాడును;** పరానందరసాత్-**బ్రహ్మానందరసము వలన;** అక్షుబ్ధః-**క్షోభించనివాడునునై;** ఆత్మని-**ఆత్మయందు;** స్వాత్మనా-**తనయాత్మచే;** రమతే-**రమించుచున్నాడు.**

తా॥ విషయాశను విడిచి బ్రహ్మానందరసానుభవమున తనయందు తానే జీవన్ముక్తుడు క్రీడించుచుండును.

(320) 8.38. **నిర్గ్రంధి శ్శాంత సందేహో జీవన్ముక్తో విభావనః**

(321) 8.39. **అనిర్వాణోఽపి నిర్వాణ శ్చిత్రదీపవ స్థితః**

(కృ.య; 72-అక్షి)

టీ. నిర్గ్రంధిః-**అజ్ఞానమను ముడిలేనివాడును;** శాంతసందేహః-**నశించిన సందేహములు గలవాడును;** జీవన్ముక్తః-జీవన్ముక్తః-**జీవన్ముక్తుడును (జీవించియుండగా ముక్తిని పొందినవాడును);** విభావనః-**వృత్తులులేనివాడును;** అనిర్వాణోఽపి-**నాశములేనివాడైనను;** నిర్వాణః-**నాశము నొందినవాడునునై;** చిత్రదీప ఇవ-**చిత్రపటమునందలి దీపము వలె;** స్థితః-**ఉన్నవాడగును.**

తా॥ స్పష్టము.

(322) 8.40. నిర్ధనోఽపి సదాతుష్టో ష్యసహాయో మహాబలః

(323) 8.41. నిత్యతృప్తో ష్యభుంజానో ష్యసమ స్సమదర్శనః

(అథర్వ; 76-ఆత్మ)

టీ. నిర్ధనోఽపి-**ధనములేనివాడైనను;** సదా-**ఎల్లప్పుడును;** తుష్టః-**తృప్తి గలవాడగును;** అసహాయోఽపి-**జనసాహాయ్యము లేనివాడైనను;** మహాబలః-**మహా బలవంతుడగును;** అభుంజానోపి-**భోజనము చెయ్యనివాడయ్యును;** నిత్యతృప్తః-**నిత్యతృప్తుడగును;** అసమోఽపి-**ప్రపంచమునకసముడయ్యును;** సమదర్శనః-**సమస్తమును సమదృష్టిచే చూచువాడగును.**

తా॥ బ్రహ్మానుసంధానపరుడైన జీవన్ముక్తుడు ధనహీనుడైననువాడును, సంతోషియైనవాడును, అసహాయుడైనను, మహాబలవంతుడును, భుజింపకున్నను తృప్తిగలవాడును, అసముడైనను సమస్తమును సమదృష్టిచే చూచువాడును అగునని తాత్పర్యము.

(324) 8.42. కుర్వన్నపి నకుర్వాణ శ్చాభోక్తా ఫలభోగ్యపి

(325) 8.43. శరీర్యప్యశరీర్యేష పరిచ్ఛిన్నోపి సర్వగః

(అథర్వ; 76-ఆత్మ)

టీ. ఏషః-**ఈ జీవన్ముక్తుడు;** కుర్వన్నపి-**కర్మమును చేయుచున్నను;** నకుర్వాణః-**(కర్మఫలమును గోరనివాడనుటచే) చేయనివాడును;** ఫలభోగ్యపి-**కర్మ ఫలమును అనుభవించుచున్న వాడైనప్పటికి;** అభోక్తా-**(భోక్తృత్వాభిమానములేమి) భుజింపనివాడును;** శరీర్యపి-**శరీరము గలవాడైనను;** అశరీరీ-**(దేహాభిమానములేమిచే) శరీరములేనివాడును;** పరిచ్ఛిన్నోపి-**శరీరముచే ఏర్పర్చబడినను;** సర్వగః-**ఆత్మరూపమున నంతట నుండువాడును, జీవన్ముక్తుడు.**

తా॥ పరుల దృష్టికి కర్మచేయువాడైనను, చేయనివాడే. శరీరముకలవాడైనను, లేనివాడే. కర్మఫలము ననుభవించినవాడైనను అనుభవించనివాడే. కర్తృత్వాదికరము లేనివాడు వేరు శరీరము గలవాడైనను అన్ని శరీరములయందున్నవాడు.

(326) 8.44. ఆధ్యాత్మరతి రాసీనో పూర్ణః పావన మానసః
(సామ; 61-మహా-అ 2)

(327) 8.45. నైష్కర్మ్యేణ నతస్యార్థ స్తస్యార్థోస్తి నకర్మభిః
(శు.య; 108-ముక్తిక-అ 2)

టీ. అధ్యాత్మరతిః-**ఆత్మాసక్తి గలవాడును;** ఆసీనః-**బ్రహ్మమందున్న బుద్ధిగలవాడును;** పూర్ణః-**సమబుద్ధిచే పరిపూర్ణమైనవాడును;** పావనమానసః-**పవిత్రమైన మనస్సుగలవాడును** అగు; తస్య-**ఆ జీవన్ముక్తునకు;** నైష్కర్మ్యేణ-**కర్మముచేయకపోవుట చేతను;** కర్మభిః-**కర్మల చేతనైనను;** నార్థః-**ప్రయోజనము లేదు.**

తా॥ జీవన్ముక్తుడైన బ్రహ్మజ్ఞానికి కర్మము చేసినను చేయకున్నను ప్రయోజనము లేదు అని తాత్పర్యము.

(328) 8.46. నసమాధాన జాప్యాభ్యాం అస్యనిర్వాసనం మనః
(శు.య; 108-ముక్తిక-అ 2)

టీ. అస్య-**ఈ జీవన్ముక్తునకు;** మనః-**మనస్సు;** నిర్వాసనం-**వాసనలు లేనిది గావున;** సమాధాన జాప్యాభ్యాం-**సమాధాన జాప్యముల చేతను;** న-**ప్రయోజనము లేదు.**

తా॥ జీవన్ముక్తునకు మనస్సు వాసనలులేనిది గావున నతనికి సమాధాన జాప్యాదుల వలన ప్రయోజనము లేదు.

(329) 8.47. జగజ్జీవాదిరూపేణ పశ్యన్నపి పరాత్మవిత్

(330) 8.48. నతత్పశ్యతి చిద్రూపం బ్రహ్మవస్త్వేవ పశ్యతి
(అథర్వ; 77-పాశుపత బ్రహ్మ)

టీ. పరాత్మవిత్-**ఆత్మజ్ఞాని అయిన జీవన్ముక్తుడు;** జగజ్జీవాదిరూపేణ-**జగత్తు జీవుడునను భేదబుద్ధితో;** పశ్యన్నపి-**(ఇతరులనుకొనునట్లు) చూచుచున్నను;** నతత్పశ్యతి-**అట్లు భేదబుద్ధిచే జూడదు;** చిద్రూపం-**జ్ఞానస్వరూపమైన;** బ్రహ్మవస్త్వేవ-**బ్రహ్మముచే;** పశ్యతి-**చూచుచున్నాడు.**

తా॥ జనులు తామెట్లు భేదబుద్ధితో జగజ్జీవాదులను చూచుచుందురో, అట్లే జీవన్ముక్తుడు అగు జ్ఞానియు చూచుచున్నాడని తలచెదరు. కాని యతనట్లు నిజముగా చూడదు. సమస్తము బ్రహ్మమనియే చూచును.

(331) 8.49. అహమన్నం సదాన్నాద ఇతిహి బ్రహ్మవేదనం
(అథర్వ; 77-పాశుపత బ్రహ్మ)

టీ. సదా-**ఎల్లప్పుడు;** అహం-**నేనే;** అన్నం-**భోజ్యమైన యన్నమనియు;** అన్నాదః-**నేనే యన్నమును తిను భోక్తననియు;** ఇతి-**ఇట్లు నిశ్చయించుట;** బ్రహ్మవేదనం-**బ్రహ్మజ్ఞానము;** హి-**నిశ్చయము.**

తా॥ భోజ్యభోక్తృస్వరూపము బ్రహ్మమేయని తెలియుట బ్రహ్మజ్ఞానము. బ్రహ్మముయే యవిద్యోపాధిని గ్రహించి భోక్తయును తామసీప్రకృతిని గ్రహించి భోజ్యము నయ్యెను.

(332) 8.50. బ్రహ్మవిద్గ్రసతి జ్ఞానా త్సర్వం బ్రహ్మాత్మనైవ తత్
(అథర్వ; 77-పాశుపత బ్రహ్మ)

(333) 8.51. సమాధి మథకర్మాణి మాకరోతు కరోతు వా
(శు.య; 108-ముక్తిక)

టీ. సమాధిం-**సమాధినిగాని;** అథకర్మాణి-**కర్మలను గాని;** మాకరోతు-**చేయకపోవుగాక;** కరోతువా-**చేయుగాక;** బ్రహ్మవిత్-**బ్రహ్మవిదుడైన జీవన్ముక్తుడు;** బ్రహ్మాత్మనా-**బ్రహ్మాత్మబుద్ధిచే గలిగిన;** జ్ఞానాదేవ-**జ్ఞానము వల్లనే;** తత్సర్వం-**సమస్త భేదములను;** గ్రసతి-**మింగుచున్నాడు.**

తా॥ సమస్తము బ్రహ్మమను జ్ఞానమున సర్వభేదములను జీవన్ముక్తుడు పరిహరించుచున్నాడు.

(334) 8.52. హృదయే త్యక్త సర్వేహో ముక్తఏవోత్త మాశయః
(శు.య; 108-ముక్తిక)

టీ. హృదయే-**హృదయమునందు;** త్యక్త-**విడువబడిన;** సర్వ-**సమస్తమైన;** ఈహః-**ఇచ్ఛలు గలవాడును;** ఉత్తమాశయః-**ఉత్తమమయిన, బ్రహ్మబుద్ధిగలవాడును;** ముక్తిఏవ-**ముక్తుడే.**

తా॥ స్పష్టము.

(335) 8.53. అక్షరత్వా ద్వరేణ్యత్వా ద్ధుతసంసారబంధనాత్
(336) 8.54. తత్త్వమస్యాదిలక్ష్యత్వా దవధూత ఇతీర్యతే
(కృ.య; 79-అవధూత)

టీ. అక్షరత్వాత్-**నాశములేని ప్రత్యగాత్మ స్వరూపమగుట వలననున్నూ;** వరేణ్యత్వాత్-**శ్రేష్ఠమైన దౌటవల్లనున్నూ;** ధూతసంసారబంధనాత్-**ఎగరగొట్టబడిన సంసారబంధము గలిగియుండుట వల్లనున్నూ;** తత్త్వమస్యాదిలక్ష్యత్వాత్-**తత్త్వమస్యాది వాక్యములకు లక్ష్యమైనవాడగుట వల్లనున్నూ;** అవధూత ఇతి-**అవధూతయని;** ఈర్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ అవధూత లక్షణము ఆపదమునను గల యక్షరములచే నీ వాక్యమున చెప్పబడెను. అక్షరుడు వరేణ్యుడు ధూత సంసారబంధనుడు తత్త్వమస్యాదిలక్ష్యుడు అవధూత.

(337) 8.55. యో విలంఘ్యాశ్రమాన్వర్ణా నాత్మన్యేవ స్థితం పుమాన్
(338) 8.56. అతివర్ణాశ్రమీ యోగీ అవధూత స్సకథ్యతే
(కృ.య; 76-అవధూత)

టీ. యః-ఏ; పుమాన్-**పురుషుడు;** ఆశ్రమాన్-**ఆశ్రమములను,** వర్ణాన్-**బ్రాహ్మణాదివర్ణములను;** విలంఘ్య-**దాటి;** ఆత్మన్యేవ-**ఆత్మయందే;** స్థితః-**ఉన్నవాడగునో;** అతివర్ణాశ్రమీ-**వర్ణాశ్రమముల నతిక్రమించిన;** యోగీ-**యోగియైన;** సః-**వాడు;** అవధూతః-**అవధూతయని;** కథ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ ఎవడు వర్ణాశ్రమాభిమానమును విడిచి బ్రహ్మమునందే ఉన్నవాడై స్వతంత్రముగ విహరించునో వాడే యవధూత.

(339) 8.57. యథా రవి స్సర్వరసా న్ప్రభుంక్తే హుతాశనశ్చాపిహి సర్వభక్షః
(340) 8.58. తథైవ యోగీ విషయా న్ప్రభుంక్తే నలిప్యతే పుణ్యపాపైశ్చ శుద్ధః
(కృ.య; 70-అవధూత)

టీ. యథా-**ఏ ప్రకారము;** రవిః-**సూర్యుడు;** సర్వరసాన్-**సమస్త రసములను;** ప్రభుంక్తే-**అనుభవించుచున్నాడో;** హుతాశనః-**అగ్ని హోత్రుడు;** సర్వభక్షః-**సర్వభక్షకుడగుచున్నాడో;** తథైవ-**అట్లే;** యోగీ-**యోగియును;** విషయాన్-**విషయములను;** ప్రభుంక్తే-**అనుభవించు చున్నాడు;** పుణ్యపాపైశ్చ-**పుణ్యపాపముల చేత;** నలిప్యతే-**అంటబడదు;** శుద్ధః-**పరిశుద్ధుడుగ నుండును.**

తా॥ కర్తృత్వ భోక్తృత్వాద్యభిమానములు లేనివాడగుటచే రసములననుభవించు సూర్యునివలెను, సర్వమును భక్షించు అగ్నిహోత్రునివలెను, పరిశుద్ధుడైయుండును గాని యే పాపపుణ్యములచేత నంటబడడు.

(341) 8.59. కేవలం సుసమస్స్వచ్ఛో మౌనీ ముదితమానసః
(సామ; 61-మహా-2)

టీ. కేవలం-**ముఖ్యముగ;** సుసమః-**సమ బుద్ధిగలవాడును;** స్వచ్ఛః-**పరిశుద్ధాంతఃకరణము గలవాడును;** మౌనీ-**సంకల్పములేనివాడును;** ముదితమానసః-**నిత్య సంతోషముతో గూడిన మనస్సు గలవాడును.**

తా॥ జీవన్ముక్తుడు నిర్మలాంతఃకరణము గలవాడును సమబుద్ధిగలవాడును నిత్య సంతోషియునగును.

(342) 8.60. సంతోషామృతపానేన యేశాన్తా స్తృప్తిమాగతాః
(343) 8.61. ఆత్మారామా మహాత్మాన స్తే మహాపదమాగతాః
(సామ; 61-మహా)

టీ. యేశాన్తాః-**ఏశాంతులు;** సంతోషామృతపానేన-**సంతోషమను నమృతమును త్రాగుటచే;** తృప్తిం-**సంతుష్టిని;** ఆగతాః-ఆగతాః-**పొందినవారో;** తే-**వారు;** ఆత్మారామాః-**ఆత్మయందు రమించుచున్నవారు;** మహాత్మానః-**మహాత్ములు;** మహాపదం-**మహాస్థానమైన బ్రహ్మమును;** ఆగతాః-**పొందినవారు.**

తా॥ శాంతమును సంతోషమును గలవారే, యాత్మారాములు మహాత్ములు కైవల్యమొందినవారు.

(344) 8.62. హర్షామర్షభయక్రోధ కామకార్పణ్యదృష్టిభిః

(345) 8.63. నహృష్యతి నగ్లపతి స జీవన్ముక్త ఉచ్యతే

(సామ; 61-మహా-అ 2)

టీ. హర్షామర్షభయక్రోధ కామకార్పణ్యదృష్టిభిః-హర్ష-**సంతోషము;** అమర్ష-**అసహనము;** భయ-**భయము;** క్రోధ-**కోపము;** కామ-**కోరిక;** కార్పణ్య-**కృపణత్వము, వీనియొక్క;** దృష్టిభిః-**బుద్ధులచేత;** నహృష్యతి-**ఎవడు సంతోషింపడో;** నగ్లపతి-**ఎవడు ఖేదమునొందడో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ స్పష్టము.

(346) 8.64. మౌనవా న్నిరహంభావో నిర్ముక్తో ముక్తమత్సరః

(347) 8.65. యః కరోతి గతోద్వేగ స్స జీవన్ముక్త ఉచ్యతే

(సామ; 61-మహా-అ 2)

టీ. మౌనవాన్-**నిస్సంకల్పుడును;** నిరంహంభావః-**అహంకారము లేనివాడును;** నిర్ముక్తః-**సంసారబంధ వినిర్ముక్తుడును;** ముక్తమత్సరః-**పోయినమత్సరము గల వాడును;** గతోద్వేగః-**సంభ్రమము లేనివాడునునై;** యః-**ఎవడు;** కరోతి-**కర్మమును జేయుచున్నాడో;** సః-**వాడు;** జీవన్ముక్త-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ స్పష్టము.

(348) 8.66. అహంకారమయీం త్యక్త్వా వాసనాం లీలయైన యః

(349) 8.67. తిష్ఠతి ధ్యేయసంత్యాగీ స జీవన్ముక్త ఉచ్యతే

(సామ; 61-మహా-అ 2,6)

టీ. లీలయైన-**లీలచేతనే;** అహంకారమయీం-**అహంకార ప్రచురమైన;** వాసనాం-**వాసనను;** త్యక్త్వా-విడిచి, ధ్యేయంసంత్యాగీ-**ధ్యేయమును విడిచినవాడై;** యః-**ఎవడు;** తిష్ఠతి-**ఉండుచున్నాడో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ నిరాయాసముగా నహంకారమును విడిచి, ధ్యేయము (లేక ధ్యేయరూపమైన బ్రహ్మస్వరూపము) నందుచున్నాడో వాడు జీవన్ముక్తుడు. ధ్యేయమనగా ధ్యానింపబడునది "ధ్యాతాసౌనతు తత్త్వవిత్" అనుటచే ఈ జీవన్ముక్తుడు ధ్యేయ స్వరూపమైన బ్రహ్మము నొందినవాడుగాని ధ్యాతగాడు. కావున ధ్యేయసంత్యాగి యనబడును.

(350) 8.68. యావతీ దృశ్యకలనా సకలేయం విలోక్యతే
(351) 8.69. సా యేన సుష్ఠు సంత్యక్తా స జీవన్ముక్త ఉచ్యతే

(సామ; 61-మహా-అ 2)

టీ. యావతీ-**ఎంతపరిమితమైన;** ఇయం-**ఈ;** దృశ్యకలనా-**దృశ్యవ్యవహారము;** సకలా-**సమస్తము;** విలోక్యతే-**చూడబడుచున్నదో;** సా-**అదృశ్య భేదవ్యవహారము;** యేన-**ఎవనిచేత;** సుష్ఠు-**లెస్సగ;** సంత్యక్తా-**విడువబడినదగునో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడు చున్నాడు.**

తా॥ భేదబుద్ధి యెవనిచే సంపూర్తిగ విడువబడుచున్నచో వాడే జీవన్ముక్తుడు.

(352) 8.70. ఉద్వేగానందరహితః సమయాస్వచ్ఛయాధియా
(353) 8.71. నశోచతే నచోదేతి స జీవన్ముక్త ఉచ్యతే

(సామ; 61-మహా-అ 2)

టీ. ఉద్వేగానందరహితః-**సంభ్రమము సంతోషములు లేనివాడై;** సమయా-**సమమైనట్టియు;** స్వచ్ఛయా-**నిర్మలమైనట్టియు;** ధియా-**బుద్ధిచేత;** నశోచతే-**శోకింపడో;** నచోదేతి-**హర్షమును బొందడో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ జననమరణములందును నిర్మలమైన సమబుద్ధిగలవాడై తొందరలేక మోదఖేదంబుల నొందనివాడు జీవన్ముక్తుడు.

(354) 8.72. సర్వాశా స్సకలాశ్శంకా స్సర్వేహా స్సర్వనిశ్చయాః
(355) 8.73. ధియాయేన పరిత్యక్తా స్స జీవన్ముక్త ఉచ్యతే

(సామ; 61-మహా)

టీ. సర్వాశాః-**సమస్తాశలును;** సకలాశ్శంకాః-**సమస్త సందేహములును;** సర్వేహాః-**ఇచ్ఛలన్నియును; సర్వనిశ్చయములును;** ధియా-**నిశ్చయమైన సమబుద్ధిచే;** యేన-**ఎవనిచేత;** పరిత్యక్తాః-**విడువబడినవగునో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడు చున్నాడు.**

తా॥ బ్రహ్మమునందు గలిగిన బుద్ధిచే నెవడు సకలాశలు సందేహములు కోరికలు, అదివరకు గల జగజ్జీవేశ్వరాది భేదనిశ్చయములు విడుచునో, వాడే జీవన్ముక్తుడగునని చెప్పబడుచున్నాడు.

(356) 8.74. జన్మస్థితివినాశేషు సోదయాస్త మయేషుచ
(357) 8.75. సమమేవమనో యస్య స జీవన్ముక్త ఉచ్యతే
(సామ; 61–మహా–అ 2)

టీ. జన్మస్థితివినాశేషు–**జననవృద్ధి మరణము లందును;** సోదయాస్త మయేషుచ– **లాభనష్టము లందును;** యస్య–**ఎవనియొక్క;** మనః–**మనస్సు;** సమమేవ–**సమత్వమునే గలిగియుండునో;** సః–**వాడు;** జీవన్ముక్తః–**జీవన్ముక్తుడని;** ఉచ్యతే–**చెప్పబడుచున్నాడు.**

తా॥ స్పష్టము.

(358) 8.76. సర్వాధిష్ఠానచిన్మాత్రే నిర్వికల్పే చిదాత్మని
(అథర్వ; 70–అన్నపూర్ణ–అ 2)

(359) 8.77. యో జీవతి గతస్నేహః స జీవన్ముక్త ఉచ్యతే
(సామ; 61–మహా–అ 2)

టీ. సర్వాధిష్ఠానచిన్మాత్రే–**సకలమునకు నధిష్ఠాన జ్ఞానస్వరూపమును;** నిర్వికల్పే–**వికల్పములేని స్వరూపమునైన;** చిదాత్మని–**చిద్రూపమైన బ్రహ్మమునందు;** గతస్నేహః–**జగత్తునందనురాగము లేనివాడై;** యః–**ఎవడు;** జీవతి–**జీవించుచున్నాడో;** సః–**వాడు;** జీవన్ముక్తః–**జీవన్ముక్తుడని;** ఉచ్యతే–**చెప్పబడుచున్నాడు.**

తా॥ జగత్తున మోహములేక ఎవడు బ్రహ్మానుసంధానము చేయుచుండునో వాడు జీవన్ముక్తుడు.

(360) 8.78. క్రియానాశా ద్భవేచ్చింతా నాశోస్మా ద్వాసనాక్షయః
(361) 8.79. వాసనాప్రక్షయో మోక్షః స జీవన్ముక్త ఉచ్యతే
(శు.య; 73–అధ్యాత్మ)

టీ. క్రియానాశాత్–**కర్మనాశము వలన;** చింతానాశః–**చింతానాశము;** భవేత్–**అగును;** అస్మాత్–**ఈ చింతానాశము వలన;** వాసనాక్షయః–**వాసనాక్షయమగును;** వాసనాప్రక్షయః–**వాసనాక్షయమే;** మోక్షః–**మోక్షము;** సః–**ఆ వాసనాక్షయముగలవాడే;** జీవన్ముక్తః–**జీవన్ముక్తుడని;** ఉచ్యతే–**చెప్ప బడుచున్నాడు.**

తా॥ కర్మఫలాపేక్షలేకుండిన కర్మము నశించును. అందువలన కర్మలను గూర్చి చేయు చింతయునుండదు. ఆ చింత నశించిన మోక్షము గలుగును. వాసనాక్షయము గలవాడే జీవన్ముక్తుడని చెప్పబడుచున్నాడు.

(362) 8.80. నిర్వికల్పాచ చిన్మాత్రా వృత్తిః ప్రజ్ఞేతి కథ్యతే
(363) 8.81. సా సర్వదా భవేద్యస్య స జీవన్ముక్త ఉచ్యతే
(శు.య; 73–అధ్యాత్మ)

టీ. నిర్వికల్పా-**వికల్పములు లేనిదియు (ఎడతెగనిదియు);** చిన్మాత్రా-**కేవల చిద్రూపమైనది యునగు;** వృత్తిః-**చిత్తవృత్తి;** ప్రజ్ఞేతి-**ప్రజ్ఞయని;** కథ్యతే-**చెప్పబడుచున్నది;** సా-**ఆ ప్రజ్ఞ;** సర్వదా-**ఎల్లప్పుడును;** యస్య-**ఎవనికి;** భవేత్-**యుండునో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ స్పష్టము

(364) 8.82. దేహేంద్రియే ష్వహంభావః ఇదంభావ స్తదన్యకే
(365) 8.83. యస్య నోభవతః క్వాఽపి స జీవన్ముక్త ఉచ్యతే
(శు.య; 73-అధ్యాత్మ)

టీ. దేహేంద్రియేషు-**దేహేంద్రియములందు;** అహంభావః-**అహంవృత్తియును (నేనను వృత్తియును);** తదన్యకే-**దేహేంద్రియములుగాని ఇతర విషయములందు;** ఇదం భావః-**ఇదం వృత్తియును (ఇదియను వృత్తియును);** యస్య-**ఎవనికి;** క్వాపి-**ఎచ్చటను;** నోభవతః-**ఆ రెండు వృత్తులుండవో;** సః-**వాడు;** జీవన్ముక్త ఉచ్యతే-**జీవన్ముక్తుడని చెప్పబడును.**

తా॥ అంతఃకరణవృత్తు లహంవృత్తియనియు, ఇదం వృత్తియనియు, రెండు విధములు. అహం వృత్తియే బుద్ధియనియు, నహంకారమనియు చెప్పబడును. ఇదం వృత్తియే మనస్సనియు మమకారమనియు చెప్పబడును. బుద్ధివృత్తి దేహేంద్రియాదులను తానని వ్యాపించును. మనోవృత్తి నాదియని ఇతర వృత్తులను వ్యాపించును. 'అహంవృత్తి రిదంవృత్తి రిత్యంతఃకరణం ద్విథా; విజ్ఞానంస్యా దహంవృత్తి రిదం వృత్తిర్మనోభవేత్' అని చెప్పబడి యున్నది. ఈ యహంకార మమకారములు లేని వాడే జీవన్ముక్తుడగుచున్నాడు.

(366) 8.84. నప్రత్యగ్బ్రహ్మణోర్భేదం కదాపి బ్రహ్మసర్గయోః
(367) 8.85. ప్రజ్ఞయా యో విజానాతి స జీవన్ముక్త ఉచ్యతే
(శు.య; 73-అధ్యాత్మ)

టీ. కదాపి-**ఒకప్పుడైనను;** ప్రత్యగ్బ్రహ్మణోః-**ప్రత్యగాత్మ బ్రహ్మలకును;** బ్రహ్మసర్గయోః-**బ్రహ్మకును సృష్టికిని;** యః-**ఎవడు;** ప్రజ్ఞయా-**పూర్వోక్త ప్రజ్ఞచే;** నభేదం-**అభేదమును;** విజానాతి-**తెలిసికొనుచున్నాడో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ ఎవడు నిర్వికల్ప చిన్మాత్రవృత్తిచే బ్రహ్మకును సృష్టికిని ప్రత్యగాత్మకును బ్రహ్మమునకును భేదము లేదని యెరుగుచున్నాడో వాడు జీవన్ముక్తుడగుచున్నాడు.

(368) 8.86. సాధుభిః పూజ్యమానోపి పీడ్యమానోపి దుర్జనైః
(369) 8.87. సమమేవభవేద్యస్య స జీవన్ముక్త ఉచ్యతే
(శు.య; 73-అధ్యాత్మ)

టీ. సాధుభిః-**సాధువులచే;** పూజ్యమానోపి-**పూజింపబడుచున్న వాడైనను;** దుర్జనైః-**దుర్మార్గుల చేత;** పీడ్యమానోపి-**పీడింపబడుచున్నవాడైనను;** యస్య-**ఎవనికి;** సమమేవ-**సమత్వమే;** భవేత్-**అగుచున్నదో;** సః-**వాడు;** జీవన్ముక్త ఉచ్యతే-**జీవన్ముక్తుడని చెప్పబడుచున్నాడు.**

తా॥ స్పష్టము

(370) 8.88. యథాస్థిత మిదం యస్య వ్యవహారవతోఽపిచ
(371) 8.89. అస్తంగతం స్థితం చిత్తం స జీవన్ముక్త ఉచ్యతే
(కృ.య; 98-వరాహ-అ 4)

టీ. వ్యవహారవతోపిచ-**వ్యవహారవంతుడైనను;** యస్య-ఎవనికి; ఇదం-**ఈ జగత్తు;** యథాస్థితం-**ఎప్పటివలెనున్నదియగునో;** చిత్తం-**చిత్తము;** అస్తంగతం-**నాశనమును పొంది;** స్థితం-**ఉన్నదగునో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ ఈ జగత్తు ఎప్పటివలెనున్నట్లు గనబడునో (ఆరోపించుటకు పూర్వము ఎట్లుండియున్నదో యట్లే యుండునో) మిథ్యగానుండునో, ఎవని చిత్తము వృత్తులు లేక నశించియుండునో వాడు జీవన్ముక్తుడు.

(372) 8.90. నోదేతి నాస్తమాయాతి సుఖేదుఃఖే మనఃప్రభా
(373) 8.91. యథాప్రాప్తస్థితిర్యస్య స జీవన్ముక్త ఉచ్యతే
(కృ.య; 98-వరాహ-అ 4)

టీ. యస్య-**ఎవనియొక్క;** మనఃప్రభా-**మనోవృత్తి;** సుఖే-**సుఖమందును;** దుఃఖే-**దుఃఖమందును;** నోదేతి-**సంతోషమున విజృంభింపదో;** నాస్త మాయాతి-**భేదమున క్షీణింపదో;** యథా ప్రాప్తస్థితిః-**పొందబడిన జీవబ్రహ్మైక్యస్థితిని అతిక్రమించని ఉనికి కలవాడై యుండునో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడు అని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ సుఖమునందు సంతోషము,దుఃఖమునందు కృశత్వము నొందక మనస్సు ఎవనికుండునో, తానే బ్రహ్మమను జ్ఞానము మారక సర్వకాల సర్వావస్థలయందుండునో వాడే జీవన్ముక్తుడు.

(374) 8.92. యో జాగర్తి సుషుప్తిస్థో యస్య జాగ్రన్నవిద్యతే
(375) 8.93. యస్య నిర్వాసనో పోధః స జీవన్ముక్త ఉచ్యతే
(కృ.య; 89-వరాహ-అ 4)

టీ. యః-**ఎవడు;** సుషుప్తిస్థః-**నిద్రయందున్నవాడైనను;** జాగర్తి-**మేలుకొనువాడగునో;** యస్య-**ఎవనికి;** జాగ్రత్-**బాహ్యేంద్రియ వ్యాపారము;** నవిద్యతే-**లేదో;** యస్యపోదః- **ఎవని బోధము;** నిర్వాసనః-**వాసనలేనిదియగునో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ ఎవడు నిద్రావస్థను నజ్ఞానమున నుండక బ్రహ్మస్వరూపముగ నుండునో, ఎవనికి బాహ్యేంద్రియ వ్యాపారము నశించునో, ఎవని బోధ వాసనలేనిదగునో వాడు జీవన్ముక్తుడు.

(376) 8.94. రాగద్వేషభయాదీనాం అనురూపం చరన్నపి
(377) 8.95. యోంత ర్వ్యోమవత్స్వచ్ఛః స జీవన్ముక్త ఉచ్యతే
(కృ.య; 98-వరాహ-అ 4)

టీ. రాగద్వేషభయాదీనాం-**రాగద్వేషభయాదులకు;** అనురూపం-**తగినట్లు (అనుసరించి);** చరన్నపి-**సంచరించుచున్నను;** యః-**ఎవడు;** అంతః-**లోపలను;** వ్యోమవత్-**ఆకాశము వలె;** స్వచ్ఛః-**నిర్మలుడగునో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ పైకి రాగద్వేషాదులున్నట్లు చరించుచున్నను, లోపల నిర్మాలాకాశము వలె స్వచ్ఛముగ శాంతముగ నుండునో వాడు జీవన్ముక్తుడగుచున్నాడు.

(378) 8.96. యస్య నాహంకృతో భావో బుద్ధిర్యస్య నలిప్యతే
(379) 8.97. కుర్వతోఽకుర్వతోవాఽపి స జీవన్ముక్త ఉచ్యతే
(కృ.య; 98-వరాహ-అ 4)

టీ. కుర్వతః-**కర్మమును చేయుచున్నట్టియు;** అకుర్వతోవాఽపి-**కర్మమును చేయనట్టియు;** యస్య-**ఎవని యొక్క;** భావః-**భావము;** నాహంకృతః-**అహంకారము లేనిదగునో;** యస్య-**ఎవనియొక్క;** బుద్ధిః-**బుద్ధి;** నలిప్యతే-**కర్మలచేనంటబడదో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ కర్మము చేయుచున్నను చేయకున్నను ఎవనిభావ మహంకారముతో గూడకుండునో, ఎవని బుద్ధి యాకర్మములచేనంటబడదో (ఫలాపేక్షగలిగియుండదో) వాడు జీవన్ముక్తుడు.

(380) 8.98. యస్మాన్నో ద్విజతే లోకో లోకాన్నో ద్విజతే చయః
(381) 8.99. హర్షామర్షభయాన్ముక్త స్స జీవన్ముక్త ఉచ్యతే
(కృ.య; 99-వరాహ-అ 4)

టీ. యస్మాత్-**ఎవని వలన;** లోకః-**ప్రపంచము;** నోద్విజతే-**భయపడదో;** లోకాత్-**ప్రపంచము వలన;** యః-**ఎవడు;** నోద్విజతేచ-**భయపడదో;** **హర్షామర్షభయాత్;** హర్ష-**సంతోషము వలన;** అమర్ష-**కోపము వలన;** భయాత్-**భయము వలన;** ముక్తః-**విడువబడినవాడెవడో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ ఎవని వలన భూతములు భయపడవో, భూతముల వలన ఎవడు భయపడడో (సమబుద్ధి గలవాడగుట చేత) ఎవడు హర్షామర్షభయములు లేనివాడో, వాడు జీవన్ముక్తుడు.

(382) 8.100. య స్సమస్తార్థజాలేషు వ్యవహార్యపి నిస్పృహః
(383) 8.101. పరార్థేష్వివ పూర్ణాత్మా స జీవన్ముక్త ఉచ్యతే
(కృ.య; 98-వరాహ-అ 4, సామ; 61-మహా)

టీ. యః-**ఎవడు;** సమస్తార్థజాలేషు-**తన సంబంధమగు సమస్త కార్యమలందును;** వ్యవహార్యపి -**వ్యవహరించువాడైనను;** పరార్థేష్వివ-**ఇతరుల కార్యములందువలె;** నిస్పృహః- **ఇచ్ఛలేని వాడై;** పూర్ణాత్మా-**పూర్ణమైన యాత్మరూపము గల వాడగునో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే -**చెప్పబడుచున్నాడు.**

తా॥ స్పష్టము.

(384) 8.102. ప్రజహాతి యదా కామాꣳ సర్వాꣳ చిత్త గతాꣳ మునే
(385) 8.103. మయి సర్వాత్మకే తుష్టః స జీవన్ముక్త ఉచ్యతే
(కృ.య; 98-వరాహ-అ 4)

టీ. మునే-**ఓ మునీంద్రుడా;** యదా-**ఎప్పుడు;** చిత్తగతాꣳ-**చిత్తమునందున్న;** సర్వాꣳ-**సమస్తమైన;** కామాꣳ-**కోరికలను;** ప్రజహాతి-**విడుచుచున్నాడో;** సర్వాత్మకే-**సర్వాత్మ స్వరూపుడనై;** మయి-**నాయందు;** తుష్టః-**తృప్తి నొందుచున్నాడో;** సః-**వాడు;** జీవన్ముక్త-**జీవనుక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ ఎవడు చిత్తమునందున్న సమస్త కామములను విడిచి యాత్మయందు తృప్తి నొందుచున్నాడో వాడు జీవన్ముక్తుడని చెప్పబడుచున్నాడు.

(386) 8.104. చైత్యవర్జితచిన్మాత్రే పదే పరమపావనే
(387) 8.105. అక్షుబ్ధచిత్తో విశ్రాన్త స్స జీవన్ముక్త ఉచ్యతే
(కృ.య; 98-వరాహ-అ 4)

టీ. చైతన్యవర్జితచిన్మాత్రే-**చిత్తవృత్తి శూన్యమైన జ్ఞానమాత్రమును;** పరమపావనే-అతి పవిత్రమునగు; పదే-**పదమునందు;** అక్షుబ్ధచిత్తః-**క్షోభించని చిత్తముగలవాడై;** విశ్రాంతః-**విశ్రమించువాడగునో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ క్షోభములేని చిత్తముగలవాడై చిదాకాశమున ఎవడు విశ్రమించునో వాడు జీవన్ముక్తుడని భావము. చెప్పబడుచున్నాడు.

(388) 8.106. ఇదం జగ దయం సోఽయం దృశ్యజాత మవాస్తవం
(389) 8.107. యస్య చిత్తే నస్ఫురతి స జీవన్ముక్త ఉచ్యతే
(కృ.య; 98-వరాహ-అ 4)

టీ. ఇదం-**ఇది;** జగత్-**జగత్తు;** అయం-**వీడు;** సోఽయం-**ఆ వీడు అను;** అవాస్తవం-**మిథ్యారూపమయిన;** దృశ్యజాతం-**దృశ్యసమూహము;** యస్య-**ఎవని యొక్క;** చిత్తే-**చిత్తమందు;** నస్ఫురతి-**ప్రకాశింపకుండునో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ ఇది జగత్తు, వీడు వాడు, అను మిథ్యారూపమైన దృశ్య సముదాయము ఎవని చిత్తమున తోచకుండునో, ఎవని చిత్తము సమస్థితిగనుండునో వాడు జీవన్ముక్తుడు.

(390) 8.108. శాంతసంసారకలనః కలావానపి నిష్కలః
(391) 8.109. య స్సచిత్తోపి నిశ్చిత్తః స జీవన్ముక్త ఉచ్యతే

(సామ; 61-మహా-అ 2)

టీ. శాంతసంసారకలనః-**శాంతించిన సంసార వ్యాపారము కలవాడును;** కలావానపి-**షోడశ కళలు గలవాడయ్యును;** నిష్కళః-**కళలు లేనివాడును;** యః-**ఎవడు;** సచిత్తోఽపి-**చిత్తముతోనున్నవాడైనను;** నిశ్చిత్తః-**చిత్తము లేనివాడో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ ఇంద్రియములు చిత్తమునుగలవాడయ్యును వృత్తి విముఖుడగువాడు జీవన్ముక్తుడు.

(392) 8.110. చిదాత్మాహం పరాత్మాహం నిర్గుణోఽహం పరాత్పరః
(393) 8.111. ఆత్మమాత్రేణ యస్తిష్ఠేత్ స జీవన్ముక్త ఉచ్యతే

(కృ.య; 37-తేజోబిందు-అ 4)

టీ. చిదాత్మాహం-**నేను చిద్రూపుడనైన ప్రత్యగాత్మను;** పరాత్మాహం-**నేను నిర్వికారుడగు పరమాత్మను;** నిర్గుణోఽహం-**నేను నిర్గుణుడను;** పరాత్పరః-**ప్రకృతికి పరమైన శుద్ధ బ్రహ్మమును, అని;** ఆత్మమాత్రేణ-**ఆత్మమాత్ర రూపమున;** యః-**ఎవడు;** తిష్ఠేత్-**ఉంచుచున్నాడో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ స్పష్టము.

(394) 8.112. దేహత్రయాతిరిక్తోఽహం శుద్ధచైతన్య మస్మ్యహం
(395) 8.113. బ్రహ్మాహమితి యస్యాస్తి స జీవన్ముక్త ఉచ్యతే

(కృ.య; 37-తేజోబిందు-అ 4)

టీ. అహం-**నేను;** దేహత్రయాతిరిక్తః-**దేహత్రయమునకు విలక్షణమైన వాడను ;** అహం-**నేను;** శుద్ధ చైతన్యం-**నిర్వికార బ్రహ్మము;** అస్మి-**అగుచున్నాను;** అహం-**నేను;** బ్రహ్మేతి-**బ్రహ్మమేయను నిశ్చయము;** యస్య-**ఎవనికి;** అస్తి-**కలదో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ స్థూలసూక్ష్మకారణ దేహములకు సాక్షియైన ప్రత్యగాత్మనే, నేనను మాయాజృంభణమునకు పూర్వముండు శుద్ధబ్రహ్మమునే, నేనను నిశ్చయముగలవాడు జీవన్ముక్తుడని చెప్పబడుచున్నాడు.

(396) 8.114. యస్య దేహాదికం నాస్తి యస్య బ్రహ్మేతి నిశ్చయః
(397) 8.115. పరమానందపూర్ణో యః స జీవన్ముక్త ఉచ్యతే
(కృ.య; 37-తేజోబిందు-అ 4)

టీ. యస్య-**ఎవనికి;** దేహాదికం-**దేహము మొదలైనది;** నాస్తి-**లేదో;** యస్య-**ఎవనికి;** బ్రహ్మేతి-**బ్రహ్మమును;** నిశ్చయః-**నిశ్చయముండునో;** యం-**ఎవడు;** పరమానంద పరిపూర్ణః-**పరమానందపరిపూర్ణుడో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ ఎవనికి దేహమునం దహంకారమును గేహాదులందు మమకారము నుండదో, ఎవనికి తానే బ్రహ్మమని నిశ్చయముండునో, వాడే నిత్యానందపరిపూర్ణుడు, జీవన్ముక్తుడు.

(398) 8.116. నిత్యానందప్రసన్నాత్మా హ్యన్యచింతా వివర్జితః
(399) 8.117. కించి దస్తిత్వహీనో యః స జీవన్ముక్త ఉచ్యతే
(కృ.య; 37-తేజోబిందు-అ 4)

టీ. నిత్యానంద ప్రసన్నాత్మా, నిత్యానంద-**నిత్యానందముచే;** ప్రసన్న-**ప్రసన్నమైన;** ఆత్మా-**ఆత్మ గలవాడును;** అన్యచింతావివర్జితః-**ఇతరచింతలేనివాడును;** కించిదస్తిత్వహీనః-**కొంచెము ఉన్నదను నూహలేనివాడును;** యః-**ఎవడో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ నిత్యానందముచే ప్రసన్నమైన చిత్తము గలవాడును, ఇతర చింతయేమియు లేనివాడును, జగదాది భేదబుద్ధి కొంచమును లేనివాడును, జీవన్ముక్తుడగుచున్నాడు.

(400) 8.118. అహం బ్రహ్మా స్మ్యహం బ్రహ్మా స్మ్యహం బ్రహ్మేతి నిశ్చయః
(401) 8.119. చిదహం చిదహంచేతి స జీవన్ముక్త ఉచ్యతే
(కృ.య; 37-తేజోబిందు-అ 4)

టీ. అహం-**నేను;** బ్రహ్మ-**బ్రహ్మము;** అస్మి-**అగుచున్నాను;** అహంబ్రహ్మాస్మి-**నేను బ్రహ్మమునగుచున్నాను;** అహంబ్రహ్మేతి-**నేను బ్రహ్మనని;** నిశ్చయః-**నిశ్చయము గలవాడును;** చిదహం-అహం-**నేను;** చిత్-**జ్ఞాన స్వరూపుడను;** చిదహం-**చిద్రూపుడైన ప్రత్యగాత్మను నేనని నిశ్చయముగలవాడెవడో;** సః-**వాడు;** జీవన్ముక్తః-**జీవన్ముక్తుడని;** ఉచ్యతే-**చెప్పబడుచున్నాడు.**

తా॥ తానే బ్రహ్మమనియు, ప్రత్యగాత్మయనియు తలచువాడు జీవన్ముక్తుడు. కొందరు జగత్తు తోచకుండుట జీవన్ముక్తియందురు. అది సరికాదు. అది విదేహముక్తి. తానే బ్రహ్మమను దృఢమైన నిశ్చయముగలవాడై జగత్తు నింద్రజాలమువలె మిథ్యగ జూచుచుండుట జీవన్ముక్తి యనబడును.

ఇతి సార్థాంతిక జీవన్ముక్తి వాక్యాన్యేకోనవింశదధికంశతం
ఇట్లు సార్థాంతిక జీవన్ముక్తి వాక్యములు నూటపందొమ్మిది
ఇట్లు అష్టమ ప్రకరణము సమాప్తము.



మహావాక్య రత్న ప్రభావళి

9. స్వానుభూతి వాక్య ప్రకరణము

(402) 9.1. యోసావసౌ పురుష స్సోஉహమస్మి
(శు.య; 1-ఈశావాస్య-16; 10-బృహదారణ్యక-అ 7-బ్రా 15)

టీ. అసౌపురుషః-**ఈ పురుషుడు;** యః-**ఎవడో;** అసౌ-**వీడును;** సః-**వాడును;** అహమస్మి-**నేనగు చున్నాను.**

తా॥ ఈ పురుషుడనువాడను నేనగుచున్నాను. అంతఃకరణ ప్రతిబింబిత చైతన్యము చిదాభాసుడైన జీవుడు. వీడుక్షర పురుషుడు అంతఃకరణాధిష్ఠాన చైతన్యము, కూటస్థుడు. వీడరక్షరపురుషుడు మాయాధిష్ఠాన చైతన్యము, పరమాత్మ. ఆతడుత్తమ పురుషుడు. ఈ వాక్యమున నేననగా జీవుడు. ఈ పురుషుడనగా కూటస్థుడు. వాడనగా పరమాత్మ. జీవుడుగా కనబడుచున్న నేను ప్రత్యగాత్ముడను పరమాత్ముడను అగుచున్నాను.

(403) 9.2. తద్యోஉహం సోஉసౌ యోஉసౌ సోஉహం

టీ. తత్-**ఆయాదిత్యునియందున్న;** అసౌ-**ఈ పురుషుడు;** యః-**ఎవడో;** సః-**వాడు;** అహం-**నేను;** అసౌ-**ఈ భూత సముదాయమందున్న వీడు;** యః-**ఎవడో;** సః-**వాడే;** అహం-**నేను.**

తా॥ సూర్య మండలమందున్నవాడును, భూతసముదాయమున నున్నవాడును ఒక్క పరమాత్మయే. నేను ఆ పరమాత్మను.

(404) 9.3. తచ్ఛాంత మచల మద్వయానంద చిద్ఘనఏవాస్మి
(సామ; 19-పరమహంస)

టీ. తత్-**తత్పదలక్ష్యమైన బ్రహ్మమును;** శాంతం-**శాంతస్వరూపమును;** అచలం-**అచల స్వరూపమును;** అద్వయానంద చిద్ఘనఏవ-**అద్వితీయానంద ప్రజ్ఞాన ఘనుడనే;** అస్మి-**అగు చున్నాను.**

తా॥ వడగండ్లు ఘనీభవించిన జలముదక్క నితరముకాదు, కావున జలఘనమనబడును. అట్లే ఘనీభవించినయనగా సాంద్రజ్ఞాన స్వరూపము చిద్ఘనమనబడును. ఉపాధులందు ప్రవేశింపకుండు చిద్రూపము చిద్ఘనమనబడును. ఉపాధులందు ప్రవేశించిన ద్రవాత్మయన బడును. వడగండ్లు నీరైనట్లు అట్టి బ్రహ్మమే నేనగుచున్నాను. అట్లే యానందఘనమనినను, సద్ఘనమనినను, ప్రజ్ఞానఘనమనినను తెలియవలెను.

(405) 9.4. త్వంవాహమస్మి భగవన్ దేవతేహంవై త్వమసి
(కృ.య; 98-వరాహ)

టీ. భగవ౯-**ఓ భగవంతుడా;** త్వంవా-**నీవే;** అహం-**నేనే;** అహం-**నేను;** అస్మి-**అగుచున్నాను;** దేవ-**ఓ దేవా;** అహం-**నేను,** తేవై-**నీవాడనే;** అహం-**నేనే;** త్వం-**నీవు;** అసి-**అగుచున్నాను.**

తా॥ అగ్నికిని విస్ఫులింగములకు నున్న సంబందమువలె నీకును నాకును సంబంధమున్నది. అగ్ని విస్ఫులింగమెట్లయ్యెనో యట్లే నీవు నేనైతిని.

(406) 9.5. సచ్చిదానందాత్మకోఽహం అజరోఽహం పరిపూర్ణోఽస్మి
(అథర్వ; 52-మహానారాయణ-అ 8)

టీ. అహం-**నేను;** సచ్చిదానందదాత్మకః-**సత్యజ్ఞానానంద స్వరూపుడను;** అహం-**నేను;** అజరః-**ముదిమిలేనివాడను;** పరిపూర్ణః-**పరిపూర్ణుడను;** అస్మి-**అగుచున్నాను.**

తా॥ స్పష్టము.

(407) 9.6. శుద్ధాద్వైత బ్రహ్మోహం
(శు.య; 48-మండల బ్రాహ్మణ)

టీ. శుద్ధ-**మాయాసంబంధములేని;** అద్వైత-**అద్వితీయమైన;** బ్రహ్మ-**బ్రహ్మము;** అహం-**నేను.**

తా॥ స్పష్టము.

(408) 9.7. తత్పూర్ణానందైకబోధ స్తద్బ్రహ్మైవాహమస్మి
(శు.య; 20-అమృతబిందు)

టీ. తత్పూర్ణానందైకబోధః-**తత్, అ బ్రహ్మము యొక్క;** పూర్ణానంద-**వెలితి లేని యానందమే;** ఏక-**ముఖ్యమగు;** బోధః-**బోధగల;** తద్బ్రహ్మైవ-**ఆ బ్రహ్మమే;** అహం-**నేను;** అస్మి-**అగుచున్నాను.**

తా॥ స్పష్టము.

(409) 9.8. వాచామగోచర నిరాకార పరబ్రహ్మస్వరూపోఽహమేవ
(అథర్వ; 52-మహానారాయణ-అ 8)

టీ. అహమేవ-**నేనే;** వాచాం-**వాగాదింద్రియములకు (వేదములకు);** అగోచర-**తెలియబడని;** నిరాకార-**రూపములేని;** పరబ్రహ్మస్వరూపః-**పరబ్రహ్మ స్వరూపమును.**

తా॥ స్పష్టము.

(410) 9.9. సదోజ్జ్వలోవిద్యా తత్కార్యహీనః స్వాత్మాబంధహర స్సర్వదా
ద్వైతరహిత ఆనందరూప స్సర్వాధిష్ఠానచిన్మాత్రో నిరస్తావిద్యా

తమోమోహేవాహం ఓంతద్యత్పరం బ్రహ్మరామచంద్ర చిదాత్మ
కస్సోఽహమోంత ద్రామభద్రపరంజ్యోతి స్సోఽహమోం

(అథర్వ; 55-రామోత్తరతాపినీ)

(411) 9.10. తత్పూర్ణ పరమపురుషః పురాణపురుషోత్తమో నిత్యశుద్ధ బుద్ధ
ముక్త సత్యపరమానందానంతాద్వయపరిపూర్ణ పరమాత్మా
బ్రహ్మైవాహం రామోఽస్మి

(అథర్వ; 55-రామోత్తరతాపినీ; శు.య; 91-తారసార)

టీ. అహం-**నేను;** సదా-**ఎల్లప్పుడు;** ఉజ్జ్వలః-**ప్రకాశించువాడను;** అవిద్యాతత్కార్యహీనః -**అవిద్యయును తత్కార్యమైన సంసారమును లేనివాడను;** స్వాత్మబంధహరః-**ఆత్మకు బంధ రూపముగనుండు నవిద్యను హరించువాడను;** సర్వదా-ఎల్లప్పుడును; ద్వైతరహితః-**ద్వైతము లేనివాడను;** ఆనందరూపః-**నిరతిశయ ప్రేమ స్వరూపుడను;** సర్వ-**సర్వజగత్తునకు;** అధిష్ఠాన-**అధిష్ఠానరూపమైన;** చిన్మాత్రః-**చిద్రూపుడను;** నిరస్త-**కొట్టబడిన;** అవిద్యాతమోమోహ ఏవ-**అవిద్యామయమైన మోహమను చీకటిగలవాడను కావున శుద్ధబ్రహ్మమును;** ఓం-**అంగీకారార్థమును తెలియచేయును;** పరం-**ప్రకృతికిపరమైన;** బ్రహ్మ-**బ్రహ్మము;** యత్-**ఏదియో;** తత్-**అది;** రామచంద్రచిదాత్మక-**చిద్రూపుడైన రామచంద్రుడు;** సః-**రామ చంద్రుడే;** అహం-**నేను;** తత్-**ఆ బ్రహ్మము;** పరంజ్యోతిః-**పరంజ్యోతి స్వరూపుడైన;** రామభద్రః-**చతురక్షరమంత్ర స్వరూపుడైన రామభద్రుడు;** సః-**ఆ రామభద్రుడు;** అహం-**నేను;** తత్-**తత్పదవాచ్యుడైన ఈశ్వరుడును;** పరః-**శ్రేష్ఠుడును;** పరమపురుషః-**పరమ పురుషుడును;** పురాణ పురుషోత్తమః-**పురాణ పురుషులగు బ్రహ్మవిష్ణ్వాదులకన్ననుత్తముడును;** నిత్యశుద్ధబుద్ధముక్త సత్యపరమానంతాద్వయ పరిపూర్ణః; నిత్య-**నాశములేని;** శుద్ధ-**మాయా సంబంధములేని;** బుద్ధ-**బోధస్వరూపమైన;** ముక్త-**అవిద్యారహితమైన;** సత్య-**కాలత్రయా బాధితమైన;** పరమానంద-**అతిశయ ప్రేమస్వరూపమైన;** అనంత-**అంతములేని (దేశకాలవస్తు పరిచ్ఛేదములేని);** అద్వయ-**అద్వితీయమైన;** పరిపూర్ణః-**అంతట నిండియుండు స్వరూపము గలవాడును;** పరమాత్మా-**పరమాత్ముడును;** బ్రహ్మ-**పరబ్రహ్మమునగు;** రామ ఏవ-**రాముడే;** అహమస్మి-**నేనగుచున్నాను.**

తా॥ శ్రీరామ పరబ్రహ్మలకు అభేదమును బోధించుచు నుపాసించువాడే రాముడని ఈ వాక్యము చెప్పుచున్నది.

(412) 9.11. త్రిషుధామసు యద్భోజ్యం భోక్తాభోగ్యశ్చ యద్భవేత్
(413) 9.12. తేభ్యో విలక్షణస్సాక్షీ చిన్మాత్రోఽహం సదాశివః

(కృ.య; 12-కైవల్య)

టీ. త్రిషు-**మూడైన;** ధామసు-**స్థానములందు;** యత్-**ఏది;** భోజ్యం-**భోజ్యమో;** భోక్తా-**భోక్తయును;** భోగ్యశ్చ-**భోగ్యమును;** భవేత్-**అగునో;** తేభ్యః-**వానికంటె;** విలక్షణః-**వేరైనవాడును;** సాక్షీ-**వానికి సాక్షియు;** అహం-**నేను;** చిన్మాత్రః-**చిన్మాత్రుడను;** సదాశివః-**నిత్యమంగళ స్వరూపుడను.**

తా॥ జాగ్రత్స్వప్న సుషుప్తులందు భోజ్య భోక్తృ భోగస్వరూపముగ నేదియుండునో దానికి నేను వేరైనవాడను. వాని వృత్తులనెరిగెడి సాక్షిని,చిన్మాత్రుడను, నిత్యమంగళ స్వరూపుడను. శరీరత్రయమునకు విలక్షణమైన ఆత్మను.

(414) 9.13. మయ్యేవ సకలం జాతం మయి సర్వం ప్రతిష్ఠితం

(415) 9.14. మయి సర్వం లయం యాతి తద్బ్రహ్మాద్వయమస్మ్యహం

(కృ.య; 12-కైవల్య)

టీ. మయ్యేవ-**నాయందే;** సకలం-**సమస్తమును;** జాతం-**పుట్టినది;** మయి-**నాయందే;** సర్వం-**సమస్తమును;** ప్రతిష్ఠితం-**సురక్షితముగనున్నది;** మయి-**నాయందే;** సర్వం-**సమస్తమును;** లయం-**నాశమును;** యాతి-**పొందుచున్నది;** అద్వయం-**అద్వితీయమైన;** తద్బ్రహ్మ-**ఆ బ్రహ్మము;** అహం-**నేను;** అస్మి-**అగుచున్నాను.**

తా॥ అద్వితీయ బ్రహ్మమే నేను,సముద్రమందు పుట్టుచు నందే లయించుచు నందేయుండు బుద్బుదముల విధమున నాయందే జగములుత్పత్తి స్థితిలయల నొందుచున్నవి.

(416) 9.15. నిర్వాణోఽస్మి నిరీహోఽస్మి నిరంశోఽస్మి నిరీప్సితః

(సామ; 65-సన్యాస-అ 2)

(417) 9.16. చిదాత్మాస్మి నిరీశోఽస్మి పరాపరవివర్జితః

(అథర్వ; 70-అన్నపూర్ణ-15)

టీ. నిర్వాణోఽస్మి-**కైవల్యస్వరూపుడనగుచున్నాను;** నిరీహః-**ఇచ్ఛలేనివాడను;** అస్మి-**అగుచున్నాను;** నిరంశోస్మి-**స్వగత భేదము లేనివాడనగుచున్నాను;** నిరీప్సితః-**కోరికలేనివాడను;** చిదాత్మాస్మి-**చిద్రూపుడనైన ప్రత్యగాత్మనగుచున్నాను;** నిరీశోఽస్మి-**ఈశ్వరుడు లేనివాడనగుచున్నాను;** పరాపరవివర్జితః-**జీవాత్మ పరమాత్మ భేదములేనివాడను.**

తా॥ నేను కైవల్య స్వరూపుడను, నిరీహుడను, భేదత్రయములేనివాడను. నాకును నియామకుడగు నీశ్వరుడులేడు. జీవాత్మ పరమాత్మ భేదములేని శుద్ధ బ్రహ్మమును అగుచున్నానని తాత్పర్యము.

(418) 9.17. బ్రహ్మైవాహం సర్వవేదాంతవేద్యం నాహంవేద్యం వ్యోమ వాతాదిరూపం

(419) 9.18. రూపంనాహం నామనాహం నకర్మ బ్రహ్మైవాహం సచ్చిదానందరూపం

(శు.య; 33-సర్వసార)

టీ. అహం-**నేను;** సర్వవేదాంత-**సమస్తోపనిషత్తుల చేత;** వేద్యం-**తెలియదగిన;** బ్రహ్మైవ-**బ్రహ్మమునే;** వేద్యం-**ఇంద్రియములచే తెలియదగిన;** వ్యోమవాతాదిరూపం- **ఆకాశము వాయువు మొదలైన వాని రూపము;** నాహం-**నేను గాను;** రూపం-**రూపము;** నాహం-**నేను గాను;** నామ-**పేరు;** నాహం-**నేను గాను;** సకర్మ-**కర్మముగాను;** అహం-**నేను;** సచ్చిదానంద రూపం-**సత్యజ్ఞానానంద రూపమయిన;** బ్రహ్మైవ-**బ్రహ్మమునే.**

తా॥ ఉపనిషత్తులే బ్రహ్మమును ప్రతిపాదించుచున్నవో ఆ బ్రహ్మమునే నేను. నేను భూతాది రూపమునుగాను. నాకునామరూపములు లేవు. నేను కర్మము గాను. సచ్చిదానంద రూపుడను.

(420) 9.19. నిత్యశ్శుద్ధో బుద్ధముక్త స్వభావ స్సత్య స్సూక్ష్మ స్సద్విభు శ్చాద్వితీయః
(421) 9.20. ఆనందాబ్ధిర్యః పరః సోఽహమస్మి ప్రత్యగ్ధాతుర్నాత్ర సంశీతిరస్తి
(సామ; 29-మైత్రేయ-అ 1)

టీ. నిత్యః-**నాశము లేనివాడును;** శుద్ధః-**మాయా సంబంధము లేనివాడును;** బుద్ధముక్త స్వభావః-బుద్ధ-**బోధరూపము గల;** ముక్త-**బంధము లేని;** స్వభావః-**స్వభావముగలవాడు;** సంతప్త్యః-**కాలత్రయాబాధ్యుడును;** సూక్ష్మః-**సూక్ష్మరూపుడును;** సత్-**సత్తారూపుడును;** విభుశ్చ-**సర్వవ్యాపకుడును;** అద్వితీయః-**రెండవది లేనివాడును;** ఆనందాబ్ధి-**ఆనంద సముద్రుడునై;** యః-**ఎవడు;** పరః-**పరమాత్మయైయున్నాడో;** సః-**వాడే;** అహం-**నేను;** అస్మి-**అగుచున్నాను;** ప్రత్యగ్ధాతుః-**ప్రత్యగాత్మ స్వరూపుడను;** అత్ర-**ఇక్కడ;** సంశీతిః-**సందేహము;** నాస్తి-**లేదు.**

తా॥ స్పష్టము.

(422) 9.21. ద్వైతభావవిముక్తోఽస్మి సచ్చిదానందలక్షణః
(అథర్వ; 70-అన్నపూర్ణ 5.9)
(423) 9.22. శుద్ధబోధస్వరూపోఽహం కేవలోఽహం సదాశివః
(అధ్యాత్మ-13; శు.య.-73)

టీ. ద్వైతభావవిముక్తః-ద్వైతభావ-**ద్వైతధర్మము నుండి;** విముక్తః-**విడువబడినవాడను;** అస్మి-**అగుచున్నాను;** సచ్చిదానందలక్షణః-**సత్యజ్ఞానానంద స్వరూపుడను;** అహం-**నేను;** శుద్ధబోధస్వరూపః-**స్వచ్ఛమైన బోధయే స్వరూపముగా గలవాడను;** అహం-**నేను;** కేవలః-**అద్వితీయుడను;** సదాశివః-**నిత్యమంగళ స్వరూపుడను.**

తా॥ జగజ్జీవేశ్వరాది ద్వైతజ్ఞానము నశించినవాడనైతిని. సచ్చిదానంద స్వరూపమైన యాత్మనైతిని. కేవల బోధస్వరూపమగు పరబ్రహ్మము నేను అయ్యున్నానని భావము.

(424) 9.23. సోఽహమర్కః పరంజ్యోతి రర్కజ్యోతి రహంశివః
(425) 9.24. ఆత్మజ్యోతి రహంశుక్ర స్సర్వజ్యోతీ రసావహః
(అథర్వ; 92-మహావాక్య)

టీ. పరంజ్యోతిః-**స్థూల ప్రపంచమునకు జ్యోతిరూపముగ;** అర్కః-**సూర్యుడైనట్టియు;** అర్కజ్యోతిః-**సూర్యునకు జ్యోతిస్స్వరూపమైనట్టియు;** సః-**ఆ పరమాత్మయే;** అహం-**నేను;** శివః-**మంగళ స్వరూపుడను;** అహం-**నేను;** శుక్రః-**స్వచ్ఛమైనవాడను;** ఆత్మజ్యోతిః-**బుద్ధికి జ్యోతియైనవాడను;** సర్వజ్యోతిః-**సమస్తమునకు జ్యోతియైన వాడను;** రసావహః-**ఆనందానుభవమునిచ్చువాడను.**

తా॥ స్థూల ప్రపంచమునకు సూర్యరూపమునకు సూర్యునకు జ్యోతిరూపముగనున్న పరమాత్మయే నేను. నేను బుద్ధిని సర్వమును ప్రకాశింపజేయువాడను. మంగళ స్వరూపుడను,ఆనందానుభవము గలుగజేయువాడను.

(426) 9.25. నిష్క్రియో ఽ స్మ్యవికారోఽ స్మి నిర్గుణోఽ స్మి నిరాకృతిః
(427) 9.26. నిర్వికల్పోఽ స్మి నిత్యోఽ స్మి నిరాలంబోఽ స్మి నిర్ద్వయః
(సామ; 74-కుండిక)

టీ. నిష్క్రియోస్మి-**క్రియలేనివాడనగుచున్నాను;** అవికారోఽ స్మి-**నిర్వికారుడనగుచున్నాను;** నిర్గుణోఽ స్మి-**నిర్గుణడనగుచున్నాను;** నిరాకృతిః-**ఆకారములేనివాడను;** నిర్వికల్పోఽ స్మి-**నిర్వికల్పుడనగుచున్నాను (ఎడతెగకుండువాడనగుచున్నాను);** నిత్యోఽ స్మి-**నాశములేనివాడ నగుచున్నాను;** నిర్ద్వయః-**అద్వితీయుడను.**

తా॥ కర్మేంద్రియములు లేమి క్రియలేనివాడను. మనస్సు లేమి నిర్వికారుడను. ప్రకృతిలేమి త్రిగుణములు లేనివాడను. దేహమునందున నాకారము లేనివాడను. అద్వైత జ్ఞానమున నిర్వికల్పుడను. నాశములేనివాడను. సకలాధారుడను గాన నాధారములేనివాడను. అద్వితీయుడను.

(428) 9.27. కేవలాఖండబోధోఽ హం స్వానందోఽ హం నిరంతరః
(సామ; 74-కుండిక)

(429) 9.28. సత్యంజ్ఞానమనంతం యత్పరంబ్రహ్మాహమేవ తత్
(కృ.య; 98-వరాహ)

టీ. అహం-**నేను;** కేవలాఖండబోధః-**కేవలము నఖండమైన జ్ఞానమునే;** అహం-**నేను;** స్వానందః-**పరమానంద స్వరూపుడను;** నిరంతరః-**అంతరము లేనివాడను;** యత్-**ఏది;** సత్యంజ్ఞానం అనంతం-**సత్యజ్ఞానానంతమైన;** పరబ్రహ్మ-**పరబ్రహ్మమో;** తదేవ-**అ పరబ్రహ్మమే;** అహం-**నేను;**

తా॥ స్పష్టము.

(430) 9.29. కేవలం సచ్చిదానందం బ్రహ్మైవాహం జనార్దనః
(కృ.య; 98-వరాహ)

(431) 9.30. అశుభ శ్శుభసంకల్ప స్సశాంతోఽస్మి నిరామయః

(శు.య; 65-సన్యాస-అ 2)

టీ. కేవలం-**అద్వితీయమైన;** సచ్చిదానంద బ్రహ్మైవ-**సత్యజ్ఞానానంద స్వరూపమైన బ్రహ్మమే;** అహం-**నేను;** జనార్ధనః-**జనార్దనుడను;** అశుభః-**శుభములేనివాడను;** శుభసంకల్పః-**శుభసంకల్పముగలవాడను;** సశాంతః-**శాంతముతో గూడినవాడను;** అస్మి-**అగుచున్నాను;** నిరామయః-**రోగములేనివాడను.**

తా॥ శుభాశుభవిహీన పరమశాంత నిరోగ జనార్ధన కేవల సచ్చిదానంద పరబ్రహ్మము నేను అగుచున్నాను.

(432) 9.31. నష్టేష్టానిష్టకలన స్సచ్చిన్మాత్రపరోస్మ్యహం
(433) 9.32. అంతర్యామ్యహ మగ్రాహ్యో నిర్దేశ్యోహ మలక్షణః

(సామ; 98-వరాహ)

టీ. అహం-**నేను;** నష్టేష్టానిష్టకలనః-నష్ట-**నశించిన;** ఇష్టానిష్టకలనః-**ఇష్టానిష్ట వ్యవహారము కలవాడను;** సచ్చిన్మాత్ర పరోఽస్మి-**సత్యజ్ఞాన స్వరూపమగు పరమాత్మనగుచున్నాను;** అహం-**నేను;** అంత్యర్యామీ-**అంతర్యామియైన ఈశ్వరుడను;** అగ్రాహ్యః-**గ్రహింపబడని వాడను;** అనిర్దేశ్యః-**నిర్దేశించుటకు శక్యముగానివాడను;** అలక్షణః-**లక్షణములేనివాడను.**

తా॥ 'ఇష్టమైనది యనిష్టమైనది'యను వ్యవహారము లేనివాడను, సత్యజ్ఞాన స్వరూపుడనగు పరమాత్మను, సమస్త భూతములయందుండునంతర్యామిని, విషయములవలె గ్రహించువాడనుగాను, అవాఙ్మానసగోచరుడనగుటచే ననిర్దేశ్యుడను, అలక్షణుడను, నిరుపాధిక బ్రహ్మను.

(434) 9.33. అద్వైతోఽహం ప్రపూర్ణోఽహం అబాహ్యోమా మనంతరః
(435) 9.34. అద్వయానందవిజ్ఞాన ఘనోస్మ్యహ మవిక్రియః

(కృ.య; 40-బ్రహ్మవిద్యా 61)

టీ. అహం-**నేను;** అద్వైతః-**ద్వైతమైన జగజ్జీవాది భేదములేనివాడను;** అహం-**నేను;** ప్రపూర్ణః-**సర్వపరిపూర్ణుడను;** అహం-**నేను;** అబాహ్యః-**బాహ్య ప్రదేశము లేనివాడను;** అనంతరః-**అంతరములేనివాడను;** అద్వయానంద విజ్ఞాన ఘనః-**అద్వితీయానంద ఘనుడను;** అస్మి-**అగుచున్నాను;** అహం-**నేను;** అవిక్రయః-**వికారములేనివాడను.**

తా॥ నేను ద్వైతజ్ఞానములేనివాడను, చిదానంద ఘనుడను, భావవికారములు లేనివాడను.

(436) 9.35. అవిద్యాకార్యహీనోహ మవాఙ్మానసగోచరః
(437) 9.36. ఆత్మా చైతన్యరూపోహ మహ మానందచిద్ఘనః

(శు.య; 40-సూర్య-40; బ్రహ్మవిద్య-61)

టీ. అహం-**నేను;** అవిద్యాకార్యహీనః-**అవిద్యాకార్యమైన సంసారములేనివాడను;** అవాఙ్మానస గోచరః -**వాక్కులకు మనస్సునకు తెలియబడనివాడను;** అహం-**నేను;** ఆత్మా- **ఆత్మను;** చైతన్యరూపః-**చైతన్య స్వరూపుడను;** ఆనందచిద్ఘనః-**ఆనందచిద్ఘనుడను.**

తా॥ స్పష్టము.

(438) 9.37. ఆప్తకామోహ మాకాశా త్పరమాత్మేశ్వరో స్మ్యహం
(439) 9.38. చిదానందోఽస్మహం చేత్తా చిద్ఘన శ్చిన్మయోస్మ్యహం
(కృ.య; 40-బ్రహ్మవిద్యా)

టీ. అహం-**నేను;** ఆప్తకామః-**పొందబడిన కోరికగలవాడను;** ఆకాశాత్-**ఆకాశము కన్నను;** పరమఉత్కృష్టమైన; ఆత్మా-**ఆత్మను;** ఈశ్వరోఽస్మి-**సర్వభూతములకు నియామకుడనగు చున్నాను;** అహం-**నేను;** చిదానందోఽస్మి-**చిదానందుడనగుచున్నాను;** చేత్తా-**చైతన్య స్వరూపుడనగుచున్నాను;** చిద్ఘనః-**జ్ఞాన స్వరూపుడను;** చిన్మయః-**జ్ఞానమయుడను;** అహం-**నేను;** అస్మి-**అగుచున్నాను.**

తా॥ ఆత్మస్వరూపము తెలియుటచే నితరమైన కోరికలులేక, పొందబడిన కోరికలు గలవాడనైతిని. ఘనీభవించిన జ్ఞానమే స్వరూపముగా గలవాడను.

(440) 9.39. జ్యోతిర్మయో స్మ్యహంజ్యాయాన్ జ్యోతిషాం జ్యోతిరస్మ్యహమ్
(441) 9.40. నిత్యోఽహం నిరవద్యోఽహం నిష్క్రియోఽస్మి నిరంజనః
(కృ.య; 40-బ్రహ్మవిద్యా)

టీ. అహం-**నేను;** జ్యోతిర్మయః-**ప్రకాశరూపుడను;** అస్మి-**అగుచున్నాను;** జ్యాయాన్-**జ్యేష్ఠుడను;** జ్యోతిషాం-**సూర్యాస్స్వరూపములకు;** అహం-**నేను;** జ్యోతిరస్మి-**జ్యోతియగుచున్నాను.** అహం-**నేను;** నిత్యః-**నాశములేనివాడను;** నిరవద్యః-**నిందలేనివాడను;** నిష్క్రియోఽస్మి-**క్రియలేనివాడనగుచున్నాను;** నిరంజనః-**దేనినంటనివాడను.**

తా॥ నేను సూర్యాదులను వెలిగించు వెలుగును, సర్వమునకు నాదియగుటచే పెద్దవాడను, మాయాసంబంధములేమిచే నిరవద్యుడను, నిరంజనుడనని భావము.

(442) 9.41. నిర్మలో నిర్వికల్పోఽస్మి నిరాఖ్యాతోఽస్మి నిశ్చలః
(443) 9.42. నిర్వికారో నిత్యపూతో నిర్గుణో నిస్పృహో స్మ్యహం
(కృ.య; 40-బ్రహ్మవిద్యా)

టీ. అహం-**నేను;** నిర్మలః-**స్వచ్ఛమైనవాడను;** నిర్వికల్పః-**నిర్వికల్పుడను;** అస్మి-**అగుచున్నాను;** నిరాఖ్యాతః-**ప్రకథితుడనుగాను (ప్రసిద్ధుడనుగాను);** నిశ్చలః-**సంకల్పములేనివాడను;**

నిర్వికారః-**భావవికారములు లేనివాడను;** నిత్యపూతః-**నిత్యపవిత్రుడను;** నిర్గుణః-**నిర్గుణుడను;** నిస్పృహః-**వేనియందును స్పృహలేనివాడను;** అస్మి-**అగుచున్నాను.**

తా॥ అవిద్యామాలిన్యము తొలగినందున స్వచ్ఛమైనవాడను, నిర్వికల్పుడను, శరీరవిలక్షుణుడను అగుటచే భావ వికారములేనివాడను, నిత్యపవిత్రుడను.

(444) 9.43. నిరింద్రియో నియంతాహం నిరపేక్షోఽస్మి నిష్కలః
(445) 9.44. పురుషః పరమాత్మాహం పురాణః పరమో స్మ్యహం
(కృ.య; 40-బ్రహ్మవిద్యా)

టీ. అహం-**నేను;** నిరింద్రియః-**ఇంద్రియములు లేనివాడను;** నియంతా-**బుద్ధీంద్రియముల నడుపువాడను;** నిరపేక్షః-**విషయాపేక్ష లేనివాడను;** అస్మి-**అగుచున్నాను;** అహం-**నేను;** నిష్కలః-**అంతరింద్రియ దశేంద్రియ పంచప్రాణములను షోడశకళలులేనివాడను;** పురుషః-**సూత్రాత్మ స్వరూపుడను;** అహం-**నేను;** పరమాత్మా-**పరమాత్మను;** పురాణః-**అనాదిసిద్ధమైనవాడను;** పరమః-**ఉత్కృష్టుడను;** అస్మి-**అగుచున్నాను.**

తా॥ స్పష్టము.

(446) 9.45. పూర్ణానందైకబోధోఽహం ప్రత్యగేకరసోఽస్మ్యహం
(447) 9.46. ప్రజ్ఞాతోఽహం ప్రశాన్తోఽహం ప్రకాశః పరమేశ్వరః
(కృ.య; 40-బ్రహ్మవిద్యా)

టీ. అహం-**నేను;** పూర్ణానన్దైకబోధః-**పూర్ణానందముతో కూడిన ముఖ్యమైన బోధయే స్వరూపముగా గలవాడను;** అహం-**నేను;** ప్రత్యగేకరసః-**ప్రత్యగాత్మ స్వరూపము;** అస్మి-**అగుచున్నాను;** అహం-**నేను;** ప్రజ్ఞాతః-**అన్నిటిని తెలిసికొనువాడను;** అహం-**నేను;** ప్రకాశః-**స్వప్రకాశుడను;** పరమేశ్వరః-**పరమేశ్వరుడను.**

తా॥ స్పష్టము.

(448) 9.47. ఏకథా చింత్యమానోహం ద్వైతాద్వైత విలక్షణః
(449) 9.48. శుద్ధోఽస్మి శుక్రశ్శాంతోఽస్మి శాశ్వతోఽస్మి శివో స్మ్యహం
(కృ.య; 40-బ్రహ్మవిద్యా)

టీ. అహం-**నేను;** ఏకథా-**ఒక్కరీతిగనే;** చింత్యమానః-**చింతింపబడువాడను;** ద్వైతవిలక్షణః-**ద్వైతాద్వైత వ్యవహారము లేనివాడను;** శుద్ధోఽస్మి-**పరిశుద్ధుడనగుచున్నాను;** శుక్రః-**స్వచ్ఛుడను;** శాంతోఽస్మి-**శాంతుడనగుచున్నాను;** శాశ్వతోఽస్మి-**శాశ్వతుడనగు చున్నాను,** శివోఽస్మి-**మంగళ స్వరూపుడనగుచున్నాను.**

తా॥ నేనే బ్రహ్మమును జ్ఞానముచేతనే చింత్యమానుడనుగాని మఱియొక విధమున చింతింపబడువాడనుగాను. అద్వైతమని ద్వైతకాలమున బోధకొఱకు చెప్పబడును కాని పరమార్థమున నద్వైతమను వ్యవహారము లేదు. కావున బ్రహ్మము ద్వైతాద్వైత విలక్షణమైనది. ఆ బ్రహ్మమే నేను.

(450) 9.49. అహం సకృద్విభాతోஉస్మి స్వమహిమ్ని సదాస్థితః
(451) 9.50. సచ్చిదానందమాత్రోஉహం స్వప్రకాశోஉస్మి చిద్ఘనః

(కృ.య; 40-బ్రహ్మవిద్యా)

టీ. అహం-**నేను;** సకృద్విభాతః-**సదసద్వృత్తులు లేక యొక్క మాఱుగ ప్రకాశించువాడను;** అస్మి-**అగుచున్నాను;** సదా-**ఎల్లప్పుడు;** స్వమహిమ్ని-**స్వకీయమైన మహిమయందే;** స్థితః-**ఉన్నవాడను, స్వప్రకాశుడనగుచున్నాను;** చిద్ఘనః-**జ్ఞానఘనుడను.**

తా॥ ఇతర ప్రకాశము నపేక్షింపక స్వప్రకాశుడనగుచున్నాను. ఎల్లప్పుడు పరమాత్మ మహిమయందే యున్నవాడనగుచున్నాను. సదాదివృత్తులు లేక ఏకరూపముగ నెల్లప్పుడు ప్రకాశించువాడను.

(452) 9.51. మానావమానహీనోస్మి నిర్గుణోస్మి శివోస్మ్యహం
(453) 9.52. ద్వైతాద్వైతవిహీనోస్మి ద్వంద్వహీనోస్మి సోస్మ్యహం

(సామ; 29-మైత్రేయ-అ 3)

టీ. అహం-**నేను;** మానావమానహీనః-**మానము నవమానము లేనివాడను;** అస్మి-**అగుచున్నాను;** నిర్గుణః-**గుణరహితుడను;** అస్మి-**అగుచున్నాను;** శివః-**శివుడను;** అస్మి-**అగుచున్నాను;** ద్వైతాద్వైతహీనః-**ద్వైతాద్వైత వ్యవహారమును లేనివాడను;** అస్మి-**అగుచున్నాను;** ద్వంద్వహీనః-**సుఖదుఃఖాది ద్వంద్వములు లేనివాడను;** సః-**ఆ పరమాత్మను;** అహం-**నేను;** అస్మి-**అగుచున్నాను.**

తా॥ శరీర త్రయములేమిచే మానావమానములు లేనివాడను నిర్గుణుడను. ద్వంద్వములు లేనివాడను, సత్వరజస్తమోగుణములు లేనివాడను అగుచున్నాను. కేవల పరమాత్మ నగుచున్నాను.

(454) 9.53. భావాభావవిహీనోస్మి భాషాహీనోస్మి భాస్మ్యహం
(455) 9.54. శూన్యాశూన్యవిహీనోస్మి శోభనాశోభనో స్మ్యహం

(సామ; 29-మైత్రేయ-అ 3)

టీ. అహం-**నేను;** భావాభావవిహీనః-**విషయనిర్విషయములు లేనివాడను;** అస్మి-**అగుచున్నాను;** భాషాహీనోస్మి-**వాగాదీంద్రియములు లేనివాడనగుచున్నాను;** భాస్మి-**ప్రకాశ**

రూపమగుచున్నాను; అహం-**నేను;** శూన్యాశూన్యవిహీనః-**శూన్యమైన సుషుప్తియున శూన్యములైన జాగ్రత్స్వప్నములును లేనివాడను;** అస్మి-**అగుచున్నాను;** అహం-**నేను;** శోభనాశోభనోస్మి-**శోభనాశోభనములు లేనివాడనగుచున్నాను.**

తా॥ విషయనిర్విషయములు లేనివాడను, అవస్థాత్రయ విలక్షణుడను, అనంగుడనగుటచే శుభాశుభములు లేనివాడను. వాగాద్రీంద్రియములు లేనివాడను. నిర్గుణ పరబ్రహ్మము నని తాత్పర్యము.

(456) 9.55. సదసద్భేదహీనోస్మి సంకల్పరహితో స్మ్యహం
(457) 9.56. నానాత్మభేదహీనోస్మి హ్యఖండానందవిగ్రహః

(సామ; 29-మైత్రేయ-అ 3)

టీ. అహం-**నేను;** సదసద్భేదహీనః-**సదసద్భేదము లేనివాడను;** అస్మి-**అగుచున్నాను;** సంకల్ప రహితోఽస్మి-**మనస్సులేనందున నిస్సంకల్పుడనగుచున్నాను;** నానాత్మభేదహీనోఽస్మి-**మాయాద్యుపాధులు లేనందున నానాత్మభేదములేనివాడ నగుచున్నాను;** అఖండానంద విగ్రహః-**పరిపూర్ణానంద స్వరూపుడను,** హి-**నిశ్చయము.**

తా॥ స్పష్టము.

(458) 9.57. బంధమోక్షవిహీనోఽస్మి శుద్ధంబ్రహ్మోఽస్మి సోస్మ్యఽహం
(459) 9.58. చిత్తాది సర్వహీనోఽస్మి పరమోఽస్మి పరాత్పరః

(సామ; 29-మైత్రేయ-అ 3)

టీ. అహం-**నేను;** బంధమోక్షవిహీనః-**బంధమోక్షములు లేనివాడను;** అస్మి-**అగుచున్నాను;** శుద్ధం-**శుద్ధమైన;** బ్రహ్మ-**బ్రహ్మము;** అస్మి-**అగుచున్నాను;** సోఽస్మి-**ఆ పరమాత్మనగు చున్నాను;** చిత్తాది-**చిత్తము మొదలైన;** సర్వహీనః-**సమస్తము లేనివాడను;** అస్మి-**అగు చున్నాను;;** పరమోఽస్మి-**సర్వోత్కృష్టుడ నగుచున్నాను**

తా॥ కర్తృత్వము లేకయుండుటచే బంధమోక్షములు లేనివాడను. నిస్సంగుడనగుటచే శుద్ధుడను. భేదత్రయములేమిచే చిత్తాదులు లేనివాడను.

(460) 9.59. సదావిచారరూపోఽస్మి నిర్విచారోఽస్మి సోస్మ్యహం
(461) 9.60. ధ్యాతృధ్యానవిహీనోఽస్మి ధ్యేయహీనోఽస్మి సోస్మ్యఽహం

(సామ; 29-మైత్రేయ-అ 3)

టీ. అహం-**నేను;** సదా-**ఎల్లప్పుడు;** విచారరూపోస్మి-**బ్రహ్మవిచార స్వరూపుడనగుచున్నాను;** నిర్విచారోఽస్మి-**బ్రహ్మమగుట వలన విచారము లేనివాడనగుచున్నాను;** సోఽస్మి-

ఆ పరమాత్మనగుచున్నాను; ధ్యాతృధ్యానహీనః-**ధ్యాతయును ధ్యానమును లేనివాడను;** అస్మీ-**అగుచున్నాను.** ధ్యేయహీనోఽస్మి-**ధ్యేయములేని వాడనగుచున్నాను;** సః-**ఆ పరమాత్మను;** అస్మి-**అగుచున్నాను.**

తా॥ స్పష్టము

(462) 9.61. లక్ష్యాలక్ష్యవిహీనోఽస్మి లయహీనరసోఽస్మ్యహం
(463) 9.62. మాతృమానవిహీనోఽస్మి మేయహీన శ్శివోఽస్మ్యహం

(సామ; 29-మైత్రేయ-అ 3)

టీ. లక్ష్యాలక్ష్యవిహీనః-**లక్ష్యాలక్ష్యములు లేనివాడను;** అస్మి-**అగుచున్నాను;** అహం-**నేను;** లయహీనరసోఽస్మి-**నాశములేని యనభవస్వరూపుడనగుచున్నాను;** అహం-**నేను;** మాతృమానవిహీనః-**ప్రమాతృ ప్రమాణములు లేనివాడను;** అస్మి-**అగుచున్నాను.** మేయహీనః-**మేయములేనివాడను;** శివః-**పరమాత్మను;** అస్మి-**అగుచున్నాను.**

తా॥ కూటస్థునితో గూడిన బుద్ధియందలి చిదాభాసుడు 'ప్రమాత' యనబడును. చిదాభాసునితో గూడిన మనోవృత్తి 'ప్రమాణ' మనబడును. ఘటాది విషయము ప్రమేయమనబడును. ప్రమేయముతో గూడిన ప్రమాణమందు విషయాకృతి గలుగుచున్నది. ఆ విషయమును ప్రమాత గ్రహించును. ప్రమేయమును ప్రమాణమును నిశ్చయించును.

(464) 9.63. సర్వేంద్రియవిహీనోఽస్మి సర్వకర్మకృదప్యహం
(465) 9.64. ముదితాముదితాఖ్యోఽస్మి సర్వమౌనఫలో స్మ్యహం

(సామ; 29-మైత్రేయ-అ 3)

టీ. అహం-**నేను;** సర్వకర్మకృదపి-**సమస్తకర్మములు చేయుచున్నవాడనైనను;** సర్వేంద్రియ విహీనోస్మి-**సమస్తేంద్రియములు లేనివాడనగుచున్నాను,** ముదితాముదితాఖ్యః-**'ముదిత' 'అముదిత'యను నామములు గలవాడను;** సర్వమౌనఫలః-**సమస్త మౌనముల యొక్క ఫలము;** అస్మి-**అగుచున్నాను.**

తా॥ ఆత్మజ్ఞానులు ముదితాస్వరూపముగను అజ్ఞానులముదితా స్వరూపముగనుండువాడను. సర్వేంద్రియవృత్తి విముఖములై యుండుటయే సర్వమౌనము. ఆ సర్వమౌనఫలమే నేనగుచున్నాను.

(466) 9.65. షడ్వికారవిహీనోఽస్మి షట్కోశరహితో స్మ్యహం
(467) 9.66. దేశకాలవిహీనోఽస్మి దిగంబరసుఖో స్మ్యహం

(సామ; 29-మైత్రేయ-అ 3)

టీ. అహం-**నేను;** షడ్వికారహీనోఽస్మి-**షడ్భావవికారములు లేనివాడనగుచున్నాను;** షట్కోశరహితోఽస్మి-**షట్కోశములు లేనివాడనగుచున్నాను;** దేశకాలవిహీనోఽస్మి-**దేశకాలవిశేషములు లేనివాడనగుచున్నాను;** అహం-**నేను;** దిగంబర సుఖః-**దిగంబర సుఖముగలవాడను;** అస్మి-**అగుచున్నాను.**

తా॥ అస్తిచ, జాయతే, వర్ధతే, పరిణమతే, అపక్షీయతే, వినశ్యతి-ఇవి షడ్భావ వికారములు. ఇవి లేనివాడను. త్వక్కు, మాంసము, రుధిరము,స్నాయువు, మజ్జ, అస్థి-ఇవి షట్కోశములు.ఇవి లేనివాడను. దేశకాలవస్తు పరిచ్ఛేదములేమిచే సుఖమెక్కువగ నుండును. ఆ సుఖమే నేనగుచున్నాను.

(468) 9.67. అఖండాకాశరూపోఽస్మి హ్యఖండాకారమస్మ్యహమ్
(469) 9.68. ప్రపంచముక్తచిత్తోఽస్మి ప్రపంచరహితో స్మ్యహం

(సామ; 29-మైత్రేయ-అ 3)

టీ. అహం-**నేను;** అఖండాకాశరూపః-**చిదాకాశ స్వరూపుడను;** అస్మి-**అగుచున్నాను;** హి-**నిశ్చయము;** అఖండాకారం-**అనంత స్వరూపము;** అస్మి-**అగుచున్నాను;** ప్రపంచ-**ప్రపంచవాసనచే;** ముక్త-**విడువబడిన;** చిత్తఃఅస్మి-**చిత్తముగలవాడనగుచున్నాను;** అహం-**నేను;** ప్రపంచరహితః-**ప్రపంచము లేనివాడను;** అస్మి-**అగుచున్నాను.**

తా॥ స్పష్టము.

(470) 9.69. సర్వప్రకాశరూపోఽస్మి చిన్మాత్రజ్యోతిరస్మ్యహం
(471) 9.70. కాలత్రయవిహీనోఽస్మి కామాదిరహితో స్మ్యహం

(సామ; 29-మైత్రేయ-అ 3)

టీ. అహం-**నేను;** సర్వప్రకాశరూపః-**అన్నిటి యొక్క ప్రకాశమే స్వరూపముగాగలవాడను (సూర్యాదిఘటాంత ప్రకాశ స్వరూపుడను);** అస్మి-**అగుచున్నాను;** చిన్మాత్రజ్యోతిః-**చిన్మాత్రమైన ప్రకాశ స్వరూపుడను;** అస్మి-**అగుచున్నాను;** కాలత్రయ విహీనః-**మూడు కాలములు లేనివాడను;** అస్మి-**అగుచున్నాను;** అహం-**నేను;** కామాదిరహితః-**కామాదులు లేనివాడను;** అస్మి-**అగుచున్నాను.**

తా॥ సూర్యుడు మొదలు ఘటముదాక గల వస్తువుల యొక్క ప్రకాశమే నేను. నేను కేవల చిన్మాత్రుడను. కాలత్రయమున నేకరీతిగ నుండువాడను. కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యము, ఈ ఆరుగుణములేనివాడను.

(472) 9.71. ముక్తిహీనోస్మి ముక్తోస్మి మోక్షహీనో స్మ్యహం సదా
(473) 9.72. గంతవ్య దేశ హీనోస్మి గమనాది వివర్జితః

(సామ; 29-మైత్రేయ-అ 3)

టీ. అహం-**నేను;** సదా-**ఎల్లప్పుడు;** ముక్తిహీనః-**ముక్తిలేనివాడను;** అస్మి-**అగుచున్నాను;** ముక్తః-**ముక్తుడను;** అస్మి-**అగుచున్నాను;** మోక్షహీనోస్మి-**మోక్షములేనివాడనగు చున్నాను;** గంతవ్యదేశహీనోస్మి-**పోవుటకు తగిన దేశము లేనివాడనగుచున్నాను;** గమనాదివివర్జితః-**గమనాదులు లేనివాడను.**

తా॥ స్వతస్సిద్ధముగ బద్ధుడనుగాను కావున ముక్తిలేనివాడను. అవిద్యాక్రాంతమై పిదప నాత్మజ్ఞానమున నవిద్య తొలగెను గావున ముక్తుడను. ఏయవస్థయలేనివాడను గావున మోక్షమును లేనివాడను పరిపూర్ణుడను గావున పోవుటకు చోటు లేదు. నిరయవుడను గావున గమనాదిక్రియలు లేనివాడను.

(474) 9.73. సర్వదా సమరూపోస్మి శాంతోస్మి పురుషోత్త మః

(సామ; 29-మైత్రేయ-అ 3)

(475) 9.74. చిదక్షరోహం సత్యోహం వాసుదేవో౽జరో౽మరః

(కృ.య; 37-తేజోబిందు)

టీ. అహం-**నేను;** సర్వదా-**ఎల్లప్పుడు;** సమరూపః-**సమరూపుడను;** అస్మి-**అగుచున్నాను;** శాంతః-**శాంతుడను;** పురుషోత్తమః-**పురుషోత్తముడను;** అస్మి-**అగుచున్నాను;** చిత్-**జ్ఞాన స్వరూపుడను;** అక్షరః-**కూటస్థుడను;** అహం-**నేను;** సత్యః-**కాలత్రయా బాధ్యుడను;** వాసుదేవః-**వాసుదేవుడను;** అజరః-**నాశములేనివాడను;** అస్మి-**అగుచున్నాను; తనయందు సమస్త భూతములును సమస్త భూతములందు తాను వసించువాడని వాసుదేవ శబ్దమున కర్థము.**

తా॥ స్పష్టము.

(476) 9.75. అహ మేకాక్షరం బ్రహ్మ వాసుదేవాఖ్య మద్వయం

(అథర్వ; 43-నారదపరివ్రాజక-అ 3)

(477) 9.76. పరబ్రహ్మస్వరూపో౽హం పరమానందమ స్మ్యహం

(కృ.య; 37-తేజోబిందు)

టీ. అహం-**నేను;** ఏకాక్షరం-**ఓంకార స్వరూపమైన;** బ్రహ్మ-**బ్రహ్మమున;** అద్వయం-**అద్వితీయమైన;** వాసుదేవాఖ్యం-**వాసుదేవనామమైన;** పరబ్రహ్మ స్వరూపః-**పరబ్రహ్మ స్వరూపుడను;** అహం-**నేను;** పరమానందం-**పరమానంద స్వరూపుడను;** అస్మి-**అగు చున్నాను.**

తా॥ స్పష్టము.

(478) 9.77. కేవలం జ్ఞానరూపోఽహం కేవలం పరమోస్మ్యహం
(479) 9.78. కేవలం శాంతరూపోఽహం కేవలం చిన్మయో స్మ్యహం
(కృ.య; 37-తేజోబిందు-అ 3)

టీ. అహం-**నేను;** కేవలం-**ముఖ్యముగ;** జ్ఞానరూపః-**చిద్రూపుడను;** అహం-**నేను;** కేవలం-**ముఖ్యముగ;** పరమోఽస్మి-**ఉత్కృష్టుడ నగుచున్నాను;** అహం-**నేను;** కేవలం-**ముఖ్యముగ;** శాంతరూపః-**శాంతాకారుడను;** అహం-**నేను;** కేవలం-**ముఖ్యముగ;** చిన్మయోస్మి-**చిన్మయుడనగుచున్నాను.**

తా॥ నేను కేవల ప్రత్యగాత్మను గావున, చిద్రూపుడను, శాంతుడను, పరముడను, చిన్మయుడను.

(480) 9.79. కేవలం నిత్యరూపోఽహం కేవలం శాశ్వతోస్మ్యహం
(481) 9.80. కేవలం సత్యరూపోఽహ మహం త్యక్తాహమ స్మ్యహం
(కృ.య; 37-తేజోబిందు-అ 3)

టీ. అహం-**నేను;** కేవలం-**ముఖ్యముగ;** నిత్యరూపః-**నాశములేని రూపముగలవాడను;** అహం-**నేను;** కేవలం-**ముఖ్యముగ;** శాశ్వతోఽస్మి-**ఎప్పుడు నుండువాడనగుచున్నాను;** అహం-**నేను;** కేవలం-**ముఖ్యముగ;** సత్యరూపః-**కాలత్రయాబాధ్యమైన రూపముగల వాడను;** అహం-**నేను;** త్యక్త-**విడువబడిన;** అహమస్మి-**అహమస్మి గలవాడను.**

తా॥ ప్రత్యగాత్మ స్వరూపుడనగు నేను నిత్యుడను, శాశ్వతడను, సత్యుడను, అహంభావము లేనివాడను (ఇచ్చట నింకొక 'అహం' ఎక్కువ పడ్డది.)

(482) 9.81. కేవలం తుర్యరూపోఽస్మి తుర్యాతీతోఽస్మి కేవలం
(483) 9.82. కేవలాకారరూపోఽస్మి శుద్ధరూపోస్మ్యహం సదా
(కృ.య; 37-తేజోబిందు-అ 3)

టీ. అహం-**నేను;** సదా-**ఎల్లప్పుడు;** కేవలం-**ముఖ్యముగ;** తుర్యరూపోఽస్మి-**తురీయ స్వరూపుడనగు చున్నాను;** కేవలం-**ముఖ్యముగ;** తుర్యాతీతః-**తుర్యాతీతుడను;** అస్మి-**అగుచున్నాను;** కేవలాకార రూపోఽస్మి-**అద్వితీయాకారమే రూపముగాగలవాడనగు చున్నాను;** శుద్ధరూపోఽస్మి-**శుద్ధరూపుడనగుచున్నాను.**

తా॥ జాగ్రత్స్వప్న సుషుప్తులకు సాక్షినగుటచే తురీయుడను. కేవల పరబ్రహ్మమునగుటచే తురీయాతీతుడను. అద్వితీయుడనగుట చేతను నిస్సంగుడను. అందుచే పరిశుద్ధుడను.

(484) 9.83. నిర్వికల్పస్వరూపోఽస్మి నిరీహోఽస్మి నిరామయః
(485) 9.84. అపరిచ్ఛిన్నరూపోఽస్మి హ్యనంతానందరూపవాన్
(కృ.య; 37-తేజోబిందు-అ 3)

టీ. నిర్వికల్పస్వరూపః-**నిర్వికల్ప స్వరూపుడను;** అస్మి-**అగుచున్నాను;** నిరీహోఽస్మి-**ఇచ్ఛలేని వాడనగుచున్నాను;** అపరిచ్ఛిన్నరూపః-**ఆక్రమింపబడని రూపముగలవాడను;** అస్మి-**అగుచున్నాను;** అనంతానందరూపవాన్-**అనంతానంద రూపముగలవాడను.**

తా॥ స్పష్టము.

(486) 9.85. **ఆత్మారామస్వరూపోఽస్మి హ్యహమాత్మా సదాశివః**
(487) 9.86. **ఆదిమధ్యాంతశూన్యోఽస్మిహ్యాకాశసదృశో స్మ్యహం**
(కృ.య; 37-తేజోబిందు-అ 3)

టీ. అహం-**నేను;** ఆత్మారామ స్వరూపః-**ఆత్మయందే రమించు రూపము గలవాడను;** అస్మి-**అగుచున్నాను;** ఆత్మా-**ప్రత్యగాత్మను;** సదాశివః-**సదాశివుడను;** ఆదిమధ్యాంత శూన్యః-**ఆదిమధ్యాంతములు లేనివాడను;** అస్మి-**అగుచున్నాను;** అహం-**నేను;** ఆకాశసదృశః-**ఆకాశతుల్యుడను;** అస్మి-**అగుచున్నాను;**

తా॥ స్పష్టము.

(488) 9.87. **నిత్యశుద్ధచిదానంద స్సత్తామాత్రోఽహ మవ్యయః**
(489) 9.88. **నిత్యశుద్ధవిశుద్ధైక సచ్చిదానంద మస్మ్యహం**
(కృ.య; 37-తేజోబిందు-అ 3)

టీ. అహం-**నేను;** నిత్యశుద్ధచిదానందః-నిత్య-**నాశములేని;** శుద్ధ-**స్వచ్ఛమైన;** చిదానందః-**జ్ఞానానంద స్వరూపుడను;** సత్తామాత్రః-**సద్రూపుడను;** అవ్యయః-**నాశము లేనివాడను;** అహం-**నేను;** నిత్యశుద్ధ-**మాయోయోగము లేనందున నెప్పుడు పరిశుద్ధమైన;** విశుద్ధ-**అవిద్య నశించినందున స్వచ్ఛమైన;** ఏక-**ముఖ్యమైన;** సచ్చిదానందం-**సత్యజ్ఞానానంద స్వరూపుడను;** అస్మి-**అగుచున్నాను.**

తా॥ అవిద్య నశించినందున సచ్చిదానంద స్వరూపమైన ప్రత్యగాత్మ నగుచున్నాను అని తాత్పర్యము.

(490) 9.89. **భూమానందస్వరూపోఽహం భాషాహీనోస్మ్యహం సదా**
(491) 9.90. **సర్వాధిష్ఠానరూపోఽస్మి సర్వదా చిద్ఘనో స్మ్యహం**
(కృ.య; 37-తేజోబిందు-అ 3)

టీ. అహం-**నేను;** భూమానందస్వరూపః-**సాంద్రానంద స్వరూపుడను;** అహం-**నేను;** సదా-**ఎల్లప్పుడును;** భాషాహీనోఽస్మి-**వాగాదీంద్రియములు లేనివాడనగుచున్నాను;**

సర్వాధిష్ఠానరూపః-**సకల జగత్తునకధిష్ఠానమైనవాడను;** అస్మి-**అగుచున్నాను;** అహం-**నేను;** సర్వదా-**ఎల్లప్పుడును;** చిద్ఘనః-**జ్ఞానఘనుడను;** అస్మి-**అగుచున్నాను.**

తా॥ స్పష్టము.

(492) 9.91. చిత్తవృత్తి విహీనోఽహం చిదాత్మైకరసోస్మ్యహం
(493) 9.92. అహం బ్రహ్మైవసర్వం స్యా దహం చైతన్య మేవ హి
(కృ.య; 37-తేజోబిందు-అ 3)

టీ. అహం-**నేను;** చిత్తవృత్తి విహీనః-**చిత్తవృత్తులు లేనివాడను;** అహం-**నేను;** చిదాత్మ-**జ్ఞాన స్వరూపమగు నాత్మ యొక్క;** ఏక-**ముఖ్యమైన;** రసః-**అనుభవముగలవాడను;** అస్మి-**అగుచున్నాను;** అహం-**నేను;** సర్వం-**సమస్తమును;** బ్రహ్మైవ-**బ్రహ్మమే;** స్యాత్-**అగుదును;** అహం-**నేను;** చైతన్యమేవ-**చైతన్యమే.**

తా॥ ప్రమాణము, విపర్యయము, వికల్పము, నిద్ర, స్మృతియని చిత్తవృత్తులయిదు విధములు. ప్రత్యక్షము, అనుమానము, శబ్దము అని ప్రమాణము మూడు విధములు. ఒకరు చెప్పినను చెప్పకయున్నను, తనంతట తనకు వస్తు స్వరూపము తోచుట ప్రత్యక్షము (ఇంద్రియార్థసన్నికర్షజన్య జ్ఞానము ప్రత్యక్షము. ఇంద్రియార్థ సంయోగము వలన పుట్టిన జ్ఞానము ప్రత్యక్షము). పొగనుచూచి యగ్నిని జూడకయున్నను నగ్నిగలదని నిశ్చయించినట్లు కార్యమునుబట్టి కారణమున్నది అని యెఱుగుట యనుమానము. (వ్యాప్తి విశిష్టపక్షధర్మతాజ్ఞానము పరామర్శము) 'పరామర్శజన్యజ్ఞానమనుమితిః' - పరామర్శ వలన గలిగిన జ్ఞానమనుమితి. 'అనుమితికరణమనుమానం'-తత్కరణమనుమానం. పర్వతమందలి పొగనుచూచి పర్వతమగ్ని గలదనుట యనుమానము. వేదవాక్యము గురువాక్యము మొదలైనవానిని నమ్ముట శబ్దము. ('ఆప్తవాక్యం శబ్దం' 'ఆప్త స్తు యథార్థవక్తా' - ఆప్త వాక్యము శబ్దము, ఆప్తుడు యథార్థవాది) ఇదియంతయు ప్రమాణవృత్తి. 'విపర్యయో మిథ్యాజ్ఞాన మతద్రూప ప్రతిష్ఠితం' అను పతంజలి సూత్రమున త్రాడును జూచి పామనుకొను నట్లొక దాని జూచి మఱియొకటని తలచుట విపర్యయము. 'శబ్దజ్ఞానానుపాతీవస్తు శూన్యో వికల్పః' అను సూత్రమున శబ్దజ్ఞానానుపాతమైనను వస్తు శూన్యమగుట వికల్పము. రాయి నవ్వెననునప్పుడు శబ్దార్థము వలన బోధపడినను నిజముగ నట్లు లేదు. ఇట్టి బోధయే (వృత్తియే) వికల్పము. 'అభావప్రత్యయాలంబనావృత్తిర్నిద్రా' అనునట్లువిషయజ్ఞానములు లేక సర్వేంద్రియములు ముకుళించుట నిద్ర. 'అనుభూత విషయాసంప్రమోష స్మృతిః' - అనుభవించిన విషయములను స్మరణమునకు దెచ్చికొనుట స్మృతి. ఈ వృత్తులు వైరాగ్యమునను బ్రహ్మజ్ఞానమునను నశించును. నేనీవృత్తులు లేనివాడనని యభిప్రాయము.

(494) 9.93. అహమేవాహమేవాస్మి భూమాకార రూపవాన్
(495) 9.94. అహమేవ మహానాత్మ హ్యహమేవ పరాత్పరః
(కృ.య; 37-తేజోబిందు-అ 3)

టీ. అహం-**'అహం' శబ్దవాచ్యమైన జీవునిగా దోచు నేను;** అహమేవ-**'అహం' శబ్దలక్ష్యమైన పరమాత్మనే (ప్రత్యగాత్మనే);** అస్మి-**అగుచున్నాను;** భూమాకారస్వరూపవాన్-**పరమాకార స్వరూపవంతుడను;** అహమేవ-**నేనే;** మహాన్-**ఘనమైన;** ఆత్మా-**ఆత్మను;** అహమేవ-**నేనే;** పరాత్పరః-**పరమాత్మను.**

తా॥ స్పష్టము.

(496) 9.95. అహమన్యవదాభామి హ్యహమేవ శరీరవాన్
(497) 9.96. అహం శిష్యవదాభామి హ్యహం లోకత్రయాశ్రయః
(కృ.య; 37-తేజోబిందు-అ 3)

టీ. అహం-**ప్రత్యగాత్మ స్వరూపుడనగు నేను;** అన్యవత్-**చిదాభాసుడైన జీవునివలె;** అభామిహి-**తోచుచున్నాను;** అహమేవ-**ప్రత్యగాత్మనగు నేనే;** శరీరవాన్-**ఘటమువంటి శరీరముగలవాడను;** అహం-**గురు స్వరూపుడనగు నేనే;** శిష్యవత్-**ముముక్షువగు శిష్యునివలె;** అభామి-**తోచుచున్నాను;** అహం-**నేను;** లోకత్రయాశ్రయః-తోకత్రయ -**మూడులోకములకు;** ఆశ్రయః-**ఆధారమైన స్థానమును.**

తా॥ ఒక్క యాకాశమే మహాకాశమనియు, మేఘాకాశమనియు, ఘటాకాశమనియు జలాకాశమనియు, నాలుగు విధములుగ నుపాధులబట్టి చెప్పబడునట్లు, బ్రహ్మమే బ్రహ్మమనియు, నీశ్వరుడనియు, కూటస్థుడనియు, జీవుడనియునుపాధుల బట్టి నాలుగు విధములుగ చెప్పబడును. అంతటను వ్యాపించి యనంతమైయున్నది యాకాశము. అట్టిదే బ్రహ్మమును. మేఘమండలమందు ఘనీభవించిన నీట ప్రతిఫలించిన యాకాశము మేఘాకాశము. అట్టివాడీశ్వరుడు. మాయయందు ప్రతిబింబించిన బ్రహ్మము, ఘటమందున్న మహాకాశము ఘటాకాశమనబడును. అట్టివాడుకూటస్థుడు (ఘటమువంటి స్థూలసూక్ష్మాత్మకమైన శరీరమున కాధారుడు). అతడే ప్రత్యగాత్మయనియు జెప్పబడును. ఘటమందలినీట ప్రతిబింబించు నాకాశము జలాకాశమనబడును. అట్టివాడే జీవుడు (కూటస్థునియందు నవిద్యచే గల్పింపబడిన యంతఃకరణమున ప్రతిబింబించిన కూటస్థ చైతన్యము). నీటి వలన ఘటాకాశమును మఱుగుపఱచి జలాకాశము తానే పైకి కనుపడునట్లుతన కాధారుడైన కూటస్థుని విడిచి యంతఃకరణవృత్తులతో జీవుడే నేను నేనని పైకి కనపడుచున్నాడు. కూటస్థుడు మఱుగుపడుటయు, జీవుడు పైకి గనపడుటయు నన్యోన్యాధ్యాస మనబడును. వాస్తవమున జలాకాశ మసత్యమై, ఘటాకాశము సత్యమైనను

జలాకాశమే కనపడునట్లు, సత్యమైన 'యహం' శబ్దలక్ష్యమైన కూటస్థుడు మఱుగుపడి, యసత్యమైన 'యహం' శబ్దవాచ్యుడైన జీవుడుపైకిగనబడుటచే 'అహమన్యవదాభామి'యని చెప్పబడెను. అజ్ఞానికి కూటస్థుడు తోచకయుండుట యవిద్య. కూటస్థుడు కలడని విద్వాంసులు చెప్పినను దోచకయుండుట 'యావృత్తి'. తాను జీవుడని తోచుట 'విక్షేపశక్తి' ఈ యవిద్య తత్త్వజ్ఞానికుండును కావున, నతనికి జీవత్వము మిథ్యగను దాను కూటస్థుడనియు దోచును. అట్లు తోచుటయే విద్యయనియు జ్ఞానమనియు చెప్పబడును. అట్టి జ్ఞానమున నవిద్య నశించునుగాని, ఇతరములైన కర్మాదులు నశింపవు. ఈ జ్ఞానము పరోక్షమనియు నపరోక్షమనియు రెండు విధములు. గురుబోధమునను యుక్తిని గూటస్థుడు కలడని యెఱుంగుట పరోక్ష జ్ఞానము. తానే కూటస్థుడని యెరుగుట యపరోక్ష జ్ఞానము. ఆ పరోక్ష జ్ఞానికి తెలియదగినది యిక యుండదు. పొందదగిన లాభము మఱియుండదు. ఆ పరోక్షజ్ఞానమున నవిద్య నశింపగ మోక్షము గలుగుచున్నది.

(498) 9.97. అహం కాలత్రయాతీతో హ్యహం వేదై రుపాసితః

(499) 9.98. అహం శాస్త్రేణ నిర్ణీతో హ్యహం చిత్తే వ్యవస్థితః

(కృ.య; 37-తేజోబిందు-అ 3)

టీ. అహం-**కూటస్థ బ్రహ్మమును నేను;** కాలత్రయాతీతోహి-**మూడుకాలములకతీతుడను;** అహం-**నేను;** వేదైః-**వేదముల చేత;** ఉపాసితః-**ఉపాసింపబడువాడను;** అహం-**నేను;** శాస్త్రేణ-**శాస్త్రము చేత;** నిర్ణీతోహి-**నిర్ణయింపబడువాడను;** అహం-**నేను;** చిత్త-**చిత్తమందు;** వ్యవస్థితః-**ఉండువాడను.**

తా॥ కూటస్థ చైతన్యమగు నేను, మూడుకాలముల కతీతుడను, నేరములచేనుపాసింప బడువాడను, చిత్తవృత్తి సాక్షిగ నున్నవాడను.

(500) 9.99. ఆనందఘనేవాహం అహం బ్రహ్మాస్మి కేవలం

(501) 9.100. ఆత్మనాత్మని తృప్తోఽస్మి హ్యరూపో హ్యహ మవ్యయః

(కృ.య; 37-తేజోబిందు-అ 3)

టీ. అహం-**నేను;** ఆనందఘన ఏవ-**ఆనందఘనుడనే;** అహం-**నేను;** బ్రహ్మాస్మి-**బ్రహ్మానగు చున్నాను;** కేవలం-**ముఖ్యముగ;** ఆత్మనా-**ఆత్మచేత;** ఆత్మని-**ఆత్మయందు;** తృప్తోఽస్మివా-**తృప్తి బొందిన వాడనగుచున్నాను;** ఆరూపః హి-**రూపములేనివాడను;** అహం-**నేను;** అవ్యయః-**నాశములేనివాడను.**

తా॥ సుషుప్తియందలి యానంద మితరవిషయముతో మిశ్రమముగాక యున్నందున నానందఘన మనబడును (ఘనీభవించిన యానందము). ఆ యానందఘనమే నేను. నిత్యతృప్తుడను. కేవల బ్రహ్మమును.

(502) 9.101. ఆకాశాదపి సూక్ష్మోఽహ మాద్యంతాభావనా నహం

(503) 9.102. సత్తామాత్రస్వరూపోఽహం శుద్ధమోక్షస్వరూపవాన్

(కృ.య; 37-తేజోబిందు-అ 3)

టీ. అహం-**నేను;** ఆకాశదపి-**ఆకాశముకన్నను;** సూక్ష్మః-**సూక్ష్మమైనవాడను;** అహం-**నేను;** అద్యంతాభావవాన్-**ఆద్యంతములు లేనివాడను;** అహం-**నేను;** సత్తామాత్ర స్వరూపః -**సమస్త వస్తువులకు సత్తను;** శుద్ధమోక్ష స్వరూపవాన్-**కేవల మోక్ష స్వరూపుడను.**

తా॥ స్పష్టము.

(504) 9.103. సత్యానందస్వరూపోఽహం జ్ఞానానందఘనోస్మ్యహం

(505) 9.104. నామరూపవిముక్తోఽహ మహమానందవిగ్రహః

(కృ.య; 37-తేజోబిందు-అ 3)

టీ. అహం-**నేను;** సత్యానందస్వరూపః-**సత్యానంద స్వరూపుడను;** అహం-**నేను;** జ్ఞానానందఘనః-**చిదానందఘనుడను;** అస్మి-**అగుచున్నాను;** అహం-**నేను;** నామరూప విముక్తః-**నామరూపముల నుండి విడువబడినవాడను నేను;** అహం-**నేను;** ఆనంద విగ్రహం-**ఆనంద స్వరూపుడను.**

తా॥ స్పష్టము.

(506) 9.105. ఆదిచైతన్యమాత్రోఽహ మఖండైకరసోస్మ్యహం

(507) 9.106. సర్వత్రపూర్ణరూపోఽహం పరామృతరసోస్మ్యహం

(కృ.య; 37-తేజోబిందు-అ 3)

టీ. అహం-**నేను;** ఆదిచైతన్యమాత్రః-**మాయాజృంభణమునకు ముందున్న బ్రహ్మమును;** అహం-**నేను;** అఖండైకరసః-**అఖండ బ్రహ్మానుభవముగలవాడను;** అస్మి-**అగుచున్నాను;** అహం-**నేను;** సర్వత్రపూర్ణరూపః-**అంతటను నిండియున్న స్వరూపముగలవాడను;** అహం-**నేను;** పరామృతరసః-**ఉత్కృష్టమైన కైవల్య స్వరూపుడను;** అస్మి-**అగుచున్నాను.**

తా॥ నేను శుద్ధ బ్రహ్మమును, సర్వవ్యాపకుడను,అమృతస్వరూపుడను, అఖండ బ్రహ్మానుభవము గలవాడను.

(508) 9.107. ఏకమేవాద్వితీయం సద్బ్రహ్మైవాహం నసంశయః

(509) 9.108. అహమేవ పరంబ్రహ్మ హ్యహమేవ గురోర్గురుః

(కృ.య; 37-తేజోబిందు-అ 3)

టీ. అహం-**నేను;** ఏకమేవ-**ఒక్కటియేయైనదియును;** అద్వితీయం-**రెండవదిలేనిదియునగు;** సత్-**సద్వస్తువైన;** బ్రహ్మైవ-**బ్రహ్మమునే;** నసంశయః-**సంశయములేదు;** అహమేవ-**నేనే;** పరం-**ఉత్కృష్టమైన;** బ్రహ్మ హి-**బ్రహ్మమును;** అహమేవ-**నేనే;** గురోః-**గురువునకు;** గురుః-**గురువును.**

తా॥ సృష్టికి ముందు సజాతీయ విజాతీయ స్వగత భేదములేని సద్వస్తువైన యే బ్రహ్మముగలదో, యా బ్రహ్మమే నేను. ఎల్లవారికిని గురువు బ్రహ్మము గావున 'సర్వేషామపి గురుః కాలే నానవచ్ఛేదాత్' అను సూత్రము వలన నేనే గురువులకు గురువును.

(510) 9.109. సర్వజ్ఞాన ప్రకాశోఽస్మి ముఖ్యవిజ్ఞానవిగ్రహః
(511) 9.110. తుర్యాతుర్య ప్రకాశోఽస్మి తుర్యాతుర్య వివర్జితః
(కృ.య; 37-తేజోబిందు-అ 3)

టీ. సర్వజ్ఞానప్రకాశః-సర్వజ్ఞాన-**సర్వజ్ఞత్వము చేత;** ప్రకాశః-**ప్రకాశించువాడను;** అస్మి-**అగుచున్నాను;** ముఖ్యవిజ్ఞాన విగ్రహః-ముఖ్య-**ముఖ్యమయిన,** విజ్ఞాన-**ఆత్మానుభవ జ్ఞానమే;** విగ్రహః-**రూపముగలవాడను;** తుర్య-**జాగ్రత్స్వప్న సుషుప్తులకు విలక్షణమైన స్థితియందు;** అతుర్య-**జాగ్రత్స్వప్న సుషుప్తులందును;** ప్రకాశః-**ప్రకాశించువాడను;** అస్మి-**అగుచున్నాను;** తుర్యాతుర్యవివర్జితః-**తుర్యాతుర్యములు లేనివాడను.**

తా॥ తుర్యమందు నతుర్యమందు ప్రకాశించువాడను. తుర్యాతుర్యములు లేనివాడను. దేహేంద్రియములు లేమిచే తుర్యములేనివాడను, తుర్యము లేమిచే నతుర్యము లేనివాడను.

(512) 9.111. దృశిస్వరూపం గగనోపమం పరం సకృద్విభాతం త్వజమేకమక్షరం
(513) 9.112. అలేపకం సర్వగతం యదద్వయం తదేవచాహం సకలం విముక్తం
(శు.య; 108-ముక్తిక-అ 2)

టీ. దృశిస్వరూపం-**దృగ్రూపమైనదియు;** గగనోపమం-**ఆకాశమువంటిదియు;** పరం-**ప్రకృతికి పరమైనదియు;** సకృద్విభాతంతు-**సదాదిత్రివృత్తులు లేక ప్రకాశించునదియు;** అజం-**పుట్టుకలేనిదియు;** ఏకం-**ఒక్కటియైనదియు;** అక్షరం-**నాశము లేనిదియు;** అలేపకం-**నిరంజనమైనదియు;** సర్వగతం-**సమస్తమున నున్నదియును;** అన్వయం-**అద్వితీయమైనదియు;** యత్-ఏ **బ్రహ్మమో;** సకలం-**సమస్త రూపమైనదియు;** విముక్తం-**మాయాముక్తమునగు;** తదేవచ-ఆ **బ్రహ్మమే;** అహం-**నేను.**

తా॥ సర్వసాక్షిమఅయు నక్షరము నిరంజనమునగు బ్రహ్మమే నేను.

(514) 9.113. అహం బ్రహ్మోస్మిమంత్రోయం జన్మపాపం వినాశయేత్
(515) 9.114. అహంబ్రహ్మోస్మిమంత్రోయం భేదబుద్ధిం వినాశయేత్
(కృ.య; 37-తేజోబిందు-అ 3)

టీ. అహంబ్రహ్మాస్మి–**'అహంబ్రహ్మాస్మి'యను;** అయంమంత్రః–**ఈ మంత్రము;** జన్మపాపం–**జన్మమునకు హేతువైన కర్మ స్వరూపమగు పాపమును;** వినాశయేత్–**నశింపజేయును;** అహంబ్రహ్మాస్మి–**'అహంబ్రహ్మాస్మి'యను;** అయంమంత్రః–**ఈ మంత్రము;** భేదబుద్ధిం–**జగజ్జీవేశ్వరాదిభేదబుద్ధిని;** వినాశయేత్–**నశింపజేయును.**

తా।। 'అహంబ్రహ్మాస్మి'యను మంత్రము సమస్త కర్మములను నశింపజేయును గాన నామంత్రోపాసనమున జన్మరాహిత్యమగును. జగజ్జీవేశ్వరాది భేదము నశించునుగాన నామంత్రోపాసనమున సమస్తమును బ్రహ్మమని తోచును. సమత్వము గలుగును.

(516) 9.115. అహం బ్రహ్మాస్మి మంత్రోయం కోటిదోషం వినాశయేత్
(517) 9.116. అహం బ్రహ్మాస్మి మంత్రోయం జ్ఞానానందం ప్రయచ్ఛతి

(కృ.య; 37–తేజోబిందు–అ 3)

టీ. అహంబ్రహ్మాస్మి మంత్రోయం–**'అహంబ్రహ్మాస్మి' యను నీ మంత్రము** కోటిదోషం–**కోటి దోషములను;** వినాశయేత్–**నశింపచేయును;** జ్ఞానానందం–**జ్ఞానానంద స్వరూప కైవల్యమును;** ప్రయచ్ఛతి–**కూర్చును.**

తా।। స్పష్టము.

(518) 9.117. సర్వమంత్రాన్ సముత్సృజ్య ఏతన్మంత్రం సమభ్యసేత్
(519) 9.118. సద్యోమోక్ష మావాప్నోతి నాస్తి సందేహ మణ్వపి

(కృ.య; 37–తేజోబిందు–అ 3)

టీ. సర్వమంత్రాన్–**సమస్తమంత్రములను;** సముత్సృజ్య–**విడిచి;** ఏతన్మంత్రం–**ఈ మంత్రమును;** సమభ్యసేత్–**అభ్యసింపవలెను;** సద్యః–**వెంటనే;** మోక్షం–**మోక్షమును;** అవాప్నోతి–**పొందు చున్నాడు;** సందేహం–**సంశయము;** అణ్వపి–**అణుమాత్రమైనను;** నాస్తి–**లేదు.**

తా।। చిత్త భ్రమకారములైనయితర మంత్రములన్నింటిని విడిచి ఈ యహం బ్రహ్మాస్మియను మంత్రము నుపాసించిన వెంటనే మోక్షముగలుగును. సందేహము కొంచెమును లేదు. తానే బ్రహ్మమను నపరోక్షజ్ఞానము గలుగుటయే ఈ మంత్రజపము తాను బ్రహ్మము గావున బ్రహ్మలక్షణములన్నియు దనకే గలిగెనని స్వానుభూతివాక్యముల జెప్పబడెను. చెప్పినదానినే మఱల జెప్పుటచే బునరుక్తి దోషమనరాదు. ఈ వాక్యము లొక్కొక్క యుపనిషత్తు నుండి యేర్పఱచి వ్రాయబడినవి. కావున సర్వోపనిషత్తు లిట్లేకీభవించినవని తెలియవలెను.

ఇతి సార్థాంతిక స్వానుభూతివాక్యాన్యష్టాదశోత్తరశతం

ఇట్లు సార్థాంతిక స్వానుభూతివాక్యములు నూటపదునెనిమిది

ఇట్లు నవమ ప్రకరణము సమాప్తము.

మహావాక్య రత్న ప్రభావళి

10. సమాధివాక్య ప్రకరణము

(520) 10.1. **జీవాత్మపరమాత్మైక్యావస్థా త్రిపుటిరహితా పరమానందస్వరూపా శుద్ధచైతన్యాత్మికా సమాధిః**

(అథర్వ; 58-శాండిల్య-అ 1)

టీ. జీవాత్మపరమాత్మైక్యావస్థా-**జీవాత్మపరమాత్మలిర్వురకు నైక్యముగునవస్థయు;** త్రిపుటిరహితా-**ధ్యానము, ధ్యేయము, ధ్యాత యను త్రిపుటిలేనిదియు;** పరమానంద స్వరూపా-**ఉత్కృష్టానందమే స్వరూపముగా గలదియు; శుద్ధచైతన్య స్వరూపమైనదియు,** సమాధిః-**సమాధియనబడును.**

తా॥ ధ్యానసమయమున నిది ధ్యానము, నేను ధ్యానించుచున్నాను, ఇది ధ్యానింపబడునది యను భేదజ్ఞానము లేని స్థితి సమాధి. అట్టి సమాధియందు జగజ్జీవేశ్వరాది భేద బుద్ధి యుండదు. ఇంద్రియ సంబంధముగాని యుత్కృష్టానందము గలుగును. సుషుప్తియందే జీవేశ్వర భేదబుద్ధి లేకయుండుట, దుఃఖములేని కేవల సుఖమే స్ఫురించుట, యెల్లవారికి దెలిసియున్నది. ఇక తురీయమైన సమాధి దశయందు జెప్పనేల? అనుభవజ్ఞులకే తెలియవలయునని తాత్పర్యము.

(521) 10.2. **ధ్యాతృధ్యానే విహాయ నివాతస్థిత దీపవ ద్ధ్యేయైక గోచరం చిత్తం సమాధిః**

(శు.య; 59-పైంగల-అ 3)

టీ. ధ్యాతృధ్యానే-**ధ్యానించువానిని ధ్యానమును;** విహాయ-**విడిచి;** నివాతస్థితదీపవత్-నివాతస్థిత-**వాయుప్రచారములేని స్థలముననున్న;** దీపవత్-**దీపమువలె;** ధ్యేయైకగోచరం-**ధ్యానింపబడుచున్న బ్రహ్మమే ముఖ్యముగ గోచరముగనున్న;** చిత్తం-**చిత్తము;** సమాధిః-**సమాధియనబడును.**

తా॥ ధ్యానము ధ్యాతయను వృత్తిలేక ధ్యేయమైన బ్రహ్మస్వరూప మొందిన చిత్తమే సమాధి. భ్రమరకీటన్యాయమున ధ్యానింపగ చిత్తమే బ్రహ్మాకారమొందును. అదియే సమాధి యనబడును.

(522) 10.3. **మనఃప్రచారశూన్యం పరమాత్మని లీనం భవతి**

(శు.య; 48-మండల బ్రాహ్మణ-బ్రా 3)

టీ. ప్రచారశూన్యం-**కామాదివికారములేని,** మనః-**మనస్సు;** పరమాత్మని-**పరమాత్మయందు;** లీనం-**ఐక్యము;** భవతి-**అగుచున్నది.**

తా॥ మాలిన్యములేని యుప్పుగడ్డ నీట నైక్యమౌనట్లు కామాది వికారము లేని స్వచ్ఛమైన మనస్సు పరమాత్మయందైక్యమగుచున్నది. ఆ యైక్యమే సమాధియనబడును.

(523) 10.4. **ప్రాప్తే జ్ఞానేన విజ్ఞానే జ్ఞేయేచ పరమాత్మని । హృది సమ్యక్ స్థితే దేహే లబ్ధశాంతిపదంగతే । తదా ప్రభావమనోబుద్ధి శూన్యం భవతి**

(శు.య; 58-పైంగల-అ 4)

టీ. జ్ఞానేన-**శాస్త్ర జ్ఞానముచేత;** విజ్ఞానే-**అనుభవ జ్ఞానము;** ప్రాప్తే-ప్రాప్తించుచుండగా; జ్ఞేయేచ-**తెలియదగిన పరమాత్మ;** హృది-**హృదయమందు;** సమ్యక్స్థితే-**స్ఫుటముగనుండగ;** దేహే-**దేహము;** లబ్ధశాంతిపదంగతే-**అభిమానము విడువగా గలిగిన శాంతి స్థితిని బొందియుండగా;** తదా-**అప్పుడు;** ప్రభామనో బుద్ధిశూన్యం-**జాగ్రత్స్వప్న సుషుప్తులు లేకపోవుట;** భవతి-**అగుచున్నది.**

తా॥ శాస్త్రగురూపదేశముల వలన ననుభవ జ్ఞానము గలుగాగా పరమాత్మ స్వరూపము ప్రత్యక్షమగుచుండ దేహాభిమానము నశింప శాంతి గలుగగా జాగ్రత్స్వప్న సుషుప్తి రూపమైన యహంకారము నశించును. అదియే సమాధి. శ్రోత్రాదీంద్రియములచే శబ్దాదిబాహ్య విషయములను గ్రహించుచున్న పూర్ణాహంకారము ప్రభయనియు, జాగ్రదవస్థయనియు జెప్పబడును. సంకల్పముతో గూడిన యహంకారము యొక్క యర్ధప్రభమనస్సనియు, స్వప్నమనియు జెప్పబడును. విషయములను గ్రహింపక సంకల్పములు లేక ముకుళించియున్న యహంకారము బుద్ధియనియు సుషుప్తియనియు జెప్పబడును. ఇట్టి జాగ్రత్స్వప్న సుషుప్తి రూపమయిన ప్రభామనోబుద్ధి వికారములు లేకయుండుట సమాధి యనబడును.

(524) 10.5. **ప్రాణాపానయో రైక్యం కృత్వా ధృతకుంభకో నాసాగ్రదర్శన దృఢ భావనయా ద్వికరాంగులీభి షణ్ముఖీకరణేన ప్రణవధ్వనిం నిశమ్య మన స్తత్ర లీనం భవతి**

(శు.య; 48-మండల బ్రాహ్మణ-బ్రా 3)

టీ. ప్రాణాపానయోః-**ప్రాణాపానములకు;** ఐక్యంకృత్వా-**ఐక్యముజేసి;** ధృతకుంభకః-**కుంభకమును ధరించినవాడై;** నాసాగ్రదర్శనః-**ముక్కుకొన జూచునందిడి;** దృఢభావనయా-**దృఢాభ్యాసముచేతను;** ద్వికరాంగులీభిః-**రెండు చేతుల వ్రేళ్ల చేతను;** షణ్ముఖీకరణేన-**షణ్ముఖిగా జేయుట చేతను (రెండు బొటనవ్రేళ్ల చేతను శ్రవణ రంధ్రములను, మూయుట షణ్ముఖీకరణము. ఇదియే షణ్ముఖముద్ర. నాసాగ్రము జూచుట భూచరీ ముద్ర. ఈ రెండు ముద్రలచేతను) గలిగిన;** ప్రణవధ్వనిం-**ప్రణవ నాదమును;** నిశమ్య-విని; మనః-**మనస్సు;** తత్ర-**ఆ నామందు;** లీనంభవతి-**లయమగుచున్నది.**

తా॥ ఊపిరితీయుగాలి ప్రాణవాయువు. ఊపిరివిడుచుగాలి యపానవాయువు. ఈ రెండు గలియుట కుంభకము. ఊపిరితీయుట పూరకము, విడుచుట రేచకము. రేచక పూరకములేని స్థితియే కుంభకము. మూల జాలంధరధ్యానబంధములచే నపానమును గుదమునుండి యాకర్షించి, ప్రాణమున గలిపి, అభ్యాసమున రేచక పూరకములను నిలుపవలెను. అప్పుడు కుంభకమున వాయువు సుషుమ్ననాడిని జరించును. అట్టి కుంభకమున భూచరీముద్రనైన షణ్ముఖీముద్రనైన ధరించియుండ ననాహతచక్రము నుండి ప్రణవనాదము బయలువెడలును. ఆ ధ్వనిని వినుచు మనస్సు లయము నొందును. ఇదియే లయయోగము. దీనిచే సమాధి గలుగును. ఈ యభ్యాసము గురుకృపచే జేయవలయునుగాని కేవల శాస్త్రమున జేయగూడదు.

(525) 10.6. పయ(స్రవానంతరం ధేనుస్త నక్షీరమివ సర్వేంద్రియవర్గే పరినష్టే మనోనాశో భవతి

(సామ; 48-మండల బ్రాహ్మణ-బ్రా 3)

టీ. పయ(స్రవానంతరం-**పాలుకారిన తరువాత (పొదుగు నుండి పితుకబడిన పిదప);** ధేనుస్తనక్షీరమివ-**ఆవు పొదుగులోని పాలవలె;** సర్వేంద్రియవర్గే-**దశేంద్రియములును;** పరినష్టే-**తమ వృత్తులు విడిచి నశించుచుండగా;** మనోనాశః-**మనస్సు యొక్క నాశము;** భవతి-**అగుచున్నది.**

తా॥ పాలు పితికిన తరువాత శూన్యమై పొందుగుండునట్లు సకలేంద్రియములు వృత్తి విముఖములై నష్టమగుచుండగా మనస్సు నశించును. సంకల్పాత్మకమగు మనస్సు నశించుటయే యమనస్కము. అదియే సమాధి యనబడును.

(526) 10.7. యదా పంచావతిష్ఠన్తే జ్ఞానాని మనసాసహ
(527) 10.8. బుద్ధిశ్చ నవిచేష్టంతి తామాహుః పరమాంగతిం

(కృ.య; 3-కఠ-అ 2-వల్లి)

టీ. యదా-**ఎప్పుడు;** మనసాసహ-**మనస్సుతో గూడ;** పంచజ్ఞానాని-**జ్ఞానమయములైదును;** బుద్ధిశ్చ-**బుద్ధియును;** నవిచేష్టంతి-**తమ పనులు చేయనివై;** అవతిష్ఠ-**స్వస్వరూపమున నున్న వియగునో;** తాం-**అట్టి స్థితిని;** పరమాం-**ఉత్కృష్టమైన;** గతిం-**గతినిగా (సమాధియని);** ఆహుః-**చెప్పుదురు.**

తా॥ బుద్ధి యహంకారమును విడచి, మనస్సు సంకల్పములను విడచి, ఇంద్రియములు విషయములకు బోవుట విడిచి, ఎప్పుడు పరమాత్మయందు లీనమగు యా స్థితియే సమాధియనబడును. అభేద జ్ఞానమున దేహేంద్రియాదులు తానను మానమును విడుచుట సమాధి.

(528) 10.9. సశాంత సర్వసంకల్పా యాశిలావ దవస్థితిః
(529) 10.10. జాగ్రన్నిద్రా వినిర్ముక్తా సా స్వరూపస్థితిః పరా

(సామ; 61-మహా-అ 5; 29-మైత్రేయ-అ)

టీ. జాగ్రన్నిద్రా వినిర్ముక్తా-**జాగ్రత్స్వప్న సుషుప్తులు లేనిదియును; సశాంతముతో గూడిన;** సర్వసంకల్పా-**సమస్త సంకల్పములు గలది (సంకల్ప శూన్యమైనది);** శిలావత్-**రాయివలె;** అవస్థితిః-**ఉండుట;** యా-**ఏదియో;** సా-**అదియే; పరమ ఉత్కృష్టమైన;** స్వరూపస్థితిః-**పరమాత్మ స్వరూపము.**

తా॥ జాగ్రత్స్వప్న సుషుప్తులు లేని స్థితియే పరమాత్మ స్వరూపము. సమాధి. జాగ్రత్స్వప్న సుషుప్తులు కానిదనగా మరణమూర్ఛాదులని యర్థము రాదు. కేవల తురీయ స్థితియని తెలియవలయును.

(530) 10.11. మారుతే మధ్యసంచారే మనఃస్థైర్యం ప్రజాయతే
(531) 10.12. యోమనస్సు స్థిరీభావః సై వావస్థా మతోన్మనీ

(అథర్వ; 58-శాండిల్య-1.23)

టీ. మారుతే-**వాయువు;** మధ్యసంచారే-**పార్శ్వ సంచారమును విడచి పరమ సంచారము గలది యగుచుండగా;** మనస్థైర్యం-**మనస్సునకు స్థిరత్వము;** ప్రజాయతే-**కలుగుచున్నది;** మనస్సుస్థిరీభావః-**మనస్సు యొక్క సుస్థిరీభావము;** యః-**ఏదియో;** సైవావస్థా-**ఆ స్థితియే;** ఉన్మనీ-**ఉన్మనీ సమాధి;** మతా-**అగును.**

తా॥ పార్శ్వములనగ నిడాపింగళులు మధ్యయనగా "సుషుమ్న". ముక్కు యొక్క కుడిరంధ్రము 'పింగళ' యనియు, సూర్యనాడియనియు జెప్పబడును. ఎడమ రంధ్రము 'ఇడ' యనియు, చంద్రనాడియనియు చెప్పబడును. ఈ రెండు మార్గములను విడిచి (రేచక పూరకములను విడిచి) బ్రహ్మనాడియైన సుషుమ్న మార్గమున వాయువు చరించుచుండగా (కుంభక స్థితి) మనస్సు చాంచల్యమును విడిచి స్థిరత్వము నొందును ఆస్థిరత్వమే ఉన్మని.

(532) 10.13. సరూపో సోమనో నాశో జీవన్ముక్తస్య విద్యతే
(533) 10.14. నిదాఘారూపనాశస్తు వర్తతే-దేహముక్తికే

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 5)

టీ. నిదాఘా-**ఓ నిదాఘుడా;** అసౌ-**ఈ;** మనోనాశః-**మనోనాశము;** సరూపః-**రూపముతో గూడినదై;** జీవన్ముక్తస్య-**జీవన్ముక్తునకు;** విద్యతే-**ఉండును;** అరూపనాశః-**రూపములేని నాశముతో గూడినదై;** అదేహముక్తికే-**విదేహముక్తియందు;** వర్తతే-**వర్తించుచున్నది.**

తా॥ సరూపనాశమనియు అరూపనాశమనియు మనోనాశము రెండు విధములు మొదటిది జీవన్ముక్తున కుండును. రెండవది విదేహముక్తి యందుండును. వేచబడిన విత్తనము

రూపముతో నున్నను వృక్షమునకు కారణముగాని యట్లు, మనస్సున్నను వృత్తిలేనందున సంసారమునకు హేతువుగాక యుండుటచే, సరూపనాశమనబడును. కర్పూరదీప నాశమువలె వృత్తియను రూపమును నశించుట యరూపనాశము. ఈ రెండు నాశములును సమాధియే. సరూపనాశమున ప్రారబ్ధక్షయ పర్యంతమును స్థూల శరీరముండును. ఆ రూపనాశమున మూడు దేహములును నశించును. ఇదియే విదేహముక్తి యనబడును.

(534) 10.15. చిత్తే చైత్యదశాహీనే యాస్థితిః క్షీణచేతసాం
(535) 10.16. సోచ్యతే శాంతకలనా జాగ్రత్యేవ సుషుప్తితా

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 2)

టీ. క్షీణచేతసాం-**క్షీణించిన చిత్తము గల యోగుల యొక్క;** చిత్తే-**చిత్తము;** చైత్యదశాహీనే-**చిత్త వృత్తులు లేని దౌచుండగా;** యాస్థితిః-**ఏ స్థితికలదో;** సా-**ఆ స్థితి;** జాగ్రత్యేవ-**జాగ్రదవస్థ యందే;** సుషుప్తితా-**సుషుప్తిత్వమనియు;** శాంతకలనా-**శాంత స్వరూప సమాధియనియు;** ఉచ్యతే-**చెప్పబడుచున్నది.**

తా॥ యోగుల చిత్తము వృత్తులులేకయుండును. జాగ్రదవస్థయైనను చిత్త వృత్తిలేని స్థితి సుషుప్తిమనియు సమాధియనియు జెప్పబడును.

(536) 10.17. నైతజ్జాగ్రన్నైవస్వప్నం సంకల్పానా మభావనాత్
(537) 10.18. సుషుప్తి భావోనాప్యే తదభావా జ్జడతాస్థితేః

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 2)

టీ. సంకల్పానాం-**సంకల్పముల యొక్క;** అభావనాత్-**అభావనము వలన;** ఏతత్-**ఈ సమాధి స్థితి;** నజాగ్రత్-**జాగ్రదవస్థగాదు;** నైవస్వప్నం-**స్వప్నావస్థ కాదు;** ఏతత్-**ఈ సమాధి;** జడతాస్థితేః-**జడత్వ స్థితియొక్క;** అభావాత్-**లేమి వలన;** సుషుప్తిభావోపి-**నిద్రావస్థయును;** న-**కాదు.**

తా॥ బ్రహ్మాకారముగ మనస్సు పరిణమించుటచే, నితర సంకల్పములు లేకయుండుటచే, నీ సమాధి స్వప్నావస్థ కాదు జాగ్రవస్థ కాదు. జడత్వములేకయుండుటచే నిద్రావస్థ కాదు. కేవలతురీయమై జాగ్రత్స్వప్న సుషుప్తి మూర్ఛాద్యవస్థలకు విలక్షణమైయున్నది.

(538) 10.19. సత్త్వావబోధేవాసౌ వాసనాతృణపావకః
(539) 10.20. ప్రోక్త స్సమాధిశబ్దేన నతు తూష్ణీ మవస్థితిః

(సామ; 61-మహా-అ 4)

టీ. వాసనాతృణపావకః-**వాసనలను గరికపోచ కగ్నిహోత్రమైన;** అసౌ-**ఈ;** సత్వావబోధః-**బ్రహ్మజ్ఞానము;** సమాధిశబ్దేన-**సమాధిశబ్దముచే;** ప్రోక్తః-**చెప్పబడుచున్నది;** తూష్ణీమవస్థితిః-**ఊరకయుండుట;** న-**కాదు.**

తా॥ అసత్యములైన జగజ్జీవేశ్వరాది భేదమును నిరసించి, సత్యమైన బ్రహ్మజ్ఞానము నెఱుంగుట సత్వావబోధము సత్యమనగా సద్ధర్మము తానే బ్రహ్మమని యితర మెద్దియునులేదని యేఱుంగుటయనెడు నీ సత్వావబోధము 'సమాధి' యగును. ఇది సమస్త వాసనలను నశింపజేయును. జాగ్రత్స్వప్న సుషుప్తులును, ఆలస్యము మొదలయినవాని వలన నూఱక యుండుటయును సమాధికాదు. శరీరమును మఱచుట సమాధి కాదు. కర్తృత్వాద్యభిమానములేక తానే బ్రహ్మమని నిశ్చయించుట సమాధి.

(540) 10.21. నిర్వికారతయా వృత్త్యా బ్రహ్మాకారతయా పునః
(541) 10.22. వృత్తి విస్మరణంసమ్య క్సమాధి రభిధీయతే

(కృ.య; 37-తేజోబిందు)

టీ. నిర్వికారతయా-**వికారత్వములేని;** వృత్త్యా-**వృత్తి చేతను;** పునః-**ఇంకను;** బ్రహ్మాకారతయా-**బ్రహ్మాకారత్వము చేతను;** వృత్తి విస్మరణం-**చిత్త వృత్తులను మఱచుట;** సమ్యక్-**లెస్సగ;** సమాధిః-**సమాధియని;** అభిధీయతే-**చెప్పబడుచున్నది.**

తా॥ చిత్తము బ్రహ్మధ్యానమున బ్రహ్మాకారముగ, నిర్వికారముగ జేయుచు చిత్తవృత్తులను గలుగనీయకయుండుట 'సమాధి' యని చెప్పబడును.

(542) 10.23. దృశ్యాసంభవబోధేన రాగద్వేషాది తానవే
(543) 10.24. రతి ర్బలోదితా యా సా సమాధి రభిధీయతే

(సామ; 71-మహా-అ 4)

టీ. దృశ్యాసంభవబోధేన-**దృశ్యము వలన సంభవించని బోధచే (దృగ్రూపమైన బ్రహ్మబోధచే);** రాగద్వేషాది-**రాగద్వేషాదుల యొక్క;** తానవే-**క్షీణించుట యందు;** యారతిః-**ఏ బ్రహ్మాసక్తి;** బలోదితా-**లెస్సగనుదయించునది యగునో;** సా-**ఆ బ్రహ్మాసక్తి;** సమాధిః-**సమాధియని;** అభిధీయతే-**చెప్పబడుచున్నది.**

తా॥ నాశరహితమైన బ్రహ్మబోధమున రాగద్వేషాదులు నశించగా బ్రహ్మమందే యాసక్తికలుగునో యదియే సమాధి యనబడును. రాగద్వేషాలున్నప్పుడు బ్రహ్మమందాసక్తి యుండదు. అప్పుడు దృశ్యములయిన విషయములందే బోధముండును. విషయానురాగమున సమాధి సిద్ధింపదు.

(544) 10.25. అహమేవ పరంబ్రహ్మ బ్రహ్మాహమితి సంస్థితిః
(545) 10.26. సమాధి స్సతు విజ్ఞేయ స్సర్వవృత్తి నిరోధకః

(శు.య; 44-త్రిశిఖి బ్రాహ్మణ)

టీ. అహమేవ-**నేనే;** పరంబ్రహ్మ-**పరబ్రహ్మమును;** బ్రహ్మ-**బ్రహ్మమే;** అహమితి-**నేనను;** సంస్థితిః-**జ్ఞానము;** సర్వవృత్తినిరోధకః-**చిత్తము యొక్క సమస్త వృత్తులను నిరోధించునది యగును;** సతు-**ఆజ్ఞానమే;** సమాధిః-**సమాధియని;** విజ్ఞేయః-**తెలియదగినది.**

తా॥ నేనే బ్రహ్మము, బ్రహ్మమే నేనని, అన్యమికలేదను నీ దృఢాపరోక్ష జ్ఞానము చిత్తవృత్తుల నన్నింటిని నశింపజేయును చిత్తవృత్తులను నశింపజేయు దృఢాపరోక్షజ్ఞానమే సమాధియగును.

(546) 10.27. సమాధి స్సంవిదుత్పత్తిః పరజీవైకతాం ప్రతి
(సామ; 90-దర్శన-ఖం 10; 70-అన్నపూర్ణ-అ 5)
(547) 10.28. ధ్యానస్య విస్మృతి స్సమ్య క్సమాధి రభిధీయతే

(శు.య; 44-త్రిశిఖి బ్రాహ్మణ)

టీ. పరజీవైకతాంప్రతి-**జీవ బ్రహ్మముల నైక్యమును గూర్చి;** సంవిదుత్పత్తిః-**జ్ఞానోదయమే;** సమాధిః-**సమాధియగును;** ధ్యానస్య-**ధ్యానము యొక్క;** విస్మృతిః-**మఱపు;** సమ్యక్-**శ్రేష్ఠమైన;** సమాధిః-**సమాధియని;** అభిధీయతే-**చెప్పబడుచున్నది.**

తా॥ బ్రహ్మ ధ్యానము జేయునప్పుడితర సంకల్పములేక, నేను ధ్యానము జేయుచున్నాను వృత్తిలేకయుండుట సమాధి. మఱియును జీవబ్రహ్మములకైక్యము గూర్చు జ్ఞానమే (జీవుడు బ్రహ్మము నొకటియని తెలియుట) సమాధి యనబడును.

(548) 10.29. సమాహితా నిత్యతృప్తా యథాభూతార్థ దర్శినీ
(549) 10.30. బ్రహ్మ స్సమాధిశబ్దేన పరా ప్రజ్ఞోచ్యతే బుధైః

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 1)

టీ. సమాహితా-**బ్రహ్మముకన్న నన్యమెద్దియును లేదని స్వస్థచిత్తమున నుండుట;** నిత్యతృప్తా-**నిత్యతృప్తి స్వరూపమైనదియును;** యథాభూతార్థదర్శినీ-**యథార్థజ్ఞాన స్వరూపమైనదియును;** పరా-**ఉత్కృష్టమైనదియునగు;** ప్రజ్ఞా-**ప్రజ్ఞయే;** బ్రహ్మన్-**ఓ నిదాఘుడా;** బుధైః-**పండితుల చేత;** సమాధిశబ్దేన-**సమాధియను పదము చేత;** ఉచ్యతే- **చెప్పబడుచున్నది.**

తా॥ సమాహితత్వము, నిత్యతృప్తి, యథార్థజ్ఞానము, నివి ప్రజ్ఞాలక్షణములు ఇట్టి ప్రజ్ఞగలవాడు స్థిత ప్రజ్ఞుడు. ఆ ప్రజ్ఞయే సమాధియని చెప్పబడుచున్నది.

(550) 10.31. అక్షుబ్ధా నిరహంకారా ద్వంద్వే ష్వననుపాతినీ
(551) 10.32. బ్రహ్మన్ సమాధిశబ్దేన మేరో స్థిరతరా స్థితిః
(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 1)

టీ. బ్రహ్మన్-**ఓ నిదాఘుడా;** అక్షుబ్ధా-**క్షోభింపబడనిదియు;** నిరహంకారా-**అహంకారము లేనిదియు;** ద్వంద్వేషు-**సుఖదుఃఖాది ద్వంద్వములందు;** అననుపాతినీ-**పడనిదియును;** మేరోః-**మేరు పర్వతముకన్నను;** స్థిరతరా-**మిక్కిలి స్థిరమైన;** స్థితిః-**స్థితియే;** సమాధిశబ్దేన **-సమాధి శబ్దముచే జెప్పబడెను.**

తా॥ అహంకారశూన్యమై సుఖాది ద్వంద్వములచే బాధింపబడనిదై విషయముల వలన క్షోభింపబడనిదై యుండు మనస్థితి మేరు పర్వతముకన్నను మిక్కిలి స్థిరముగానుండును. అట్టి స్థిరమైన స్థితియే సమాధి యనబడును.

(552) 10.33. నిశ్చితా విగతాభీష్టా హేయోపాదేయ వర్జితా
(553) 10.34. బ్రహ్మన్ సమాధిశబ్ధేన పరిపూర్ణా మనోగతిః
(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 1)

టీ. నిశ్చితా-**సర్వవేదాంత శ్రవణ మననములచే నిశ్చయింపబడినదియును;** విగతాభీష్టా-**కోరికలు లేనిదియును;** హేయ-**విడువబడినదియును;** ఉపాదేయ-**గ్రహింపదగినదియును (ఈ రెంటితో);** వర్జితా-**లేనిదియునైన;** పరిపూర్ణా-**పరిపూర్ణమైన (సమమైన);** మనోగతిః-**మనోవృత్తి;** బ్రహ్మన్-**ఓ నిదాఘుడా;** సమాధి శబ్దేన-**సమాధి శబ్దముచే జెప్పబడుచున్నది.**

తా॥ 'అహంబ్రహ్మాస్మి' యను జ్ఞానమున నిశ్చయమైనదియు, కోరికలేనిదియు, ఇది విడువ దగినది ఇది గ్రహింపదగినది యను వృత్తి లేనిదియునగు మనోవృత్తియే సమాధి యనబడును.

(554) 10.35. సలిలే సైంధవం యద్వ త్సామ్యం భజతి యోగతః
(555) 10.36. తథాత్మమనసో రైక్యం సమాధి రభిధీయతే
(ఋ. 105-సౌభాగ్యలక్ష్మీ; కృ.య; 98-వరాహ-అ 2)

టీ. సలిలే-**నీటి యందు;** సైంధవం-**ఉప్పుగడ్డ;** యద్వత్-**ఏ ప్రకారము;** సామ్యం-**నీటి సామ్యమును;** భజతి-**పొందుచున్నదో;** తథా-**అట్లే;** యోగతః-**ధ్యాన యోగము వలన;** ఆత్మమనసోః-**ఆత్మ మనస్సుల యొక్క;** ఐక్యం-**ఏకత్వము (కలుగుట);** సమాధిః-**'సమాధి' యని;** అభిధీయతే-**చెప్పబడుచున్నది.**

తా॥ ఉప్పుగడ్డ నీటబడి యెట్లు నీరగునో యట్లే ధ్యానయోగమున మనస్సు పరమాత్మయందు గలిసి యేకత్వమొందుట 'సమాధి' యనబడుచున్నది.

(556) 10.37. యత్సమత్వం తయో ర్యత్ర జీవాత్మపరమాత్మనోః
(557) 10.38. సమస్త నష్టసంకల్పః సమాధి రభిధీయతే

(ఋ; 105-సౌభాగ్యలక్ష్మి)

టీ. యత్ర-**ఎక్కడ;** తయోః-**ఆ;** జీవాత్మపరమాత్మనోః-**జీవాత్మ పరమాత్మలకు;** యత్సమత్వం-**ఏ సమత్వము కలుగుచున్నదో;** సమస్త నష్ట సంకల్పః-**సమస్త సంకల్పములు నశించిన యా సమత్వము;** సమాధిః-**'సమాధి'యని;** అభిధీయతే-**చెప్పబడుచున్నది.**

తా॥ సమస్త సంకల్పములు నశింపగా జీవాత్మపరమాత్మలకు గలుగు సమత్వమే 'సమాధి'. లక్షణావృత్తిచే నుపాధులను విడువగా శేషించు సామ్యమే బ్రహ్మము. దాని నట్లెఱుంగుట సమాధి యనబడును.

(558) 10.39. ప్రభాశూన్యం మనశ్శూన్యం బుద్ధిశూన్యం నిరామయం
(559) 10.40. సర్వశూన్యం నిరాభాసం సమాధి రభిధీయతే

(ఋ; 105-సౌభాగ్యలక్ష్మి)

టీ. ప్రభాశూన్యం-**జాగ్రదవస్థ లేనిదియును;** మనశ్శూన్యం-**స్వప్నావస్థ లేనిదియును;** బుద్ధిశూన్యం-**సుషుప్త వ్యవస్థ లేనిదియును;** నిరామయం-**భోగహీనమైనదియును;** సర్వశూన్యం-**సమస్త వృత్తులును లేనిదియును;** నిరాభాసం-**మిథ్యాత్వము కానిదియునగు స్థితి;** సమాధిః-**'సమాధి'యని;** అభిధీయతే-**చెప్పబడుచున్నది.**

తా॥ సమస్త సంకల్పములు నశింపగా జీవాత్మపరమాత్మలకు గలుగు సమత్వమే 'సమాధి' యనబడును. మిథ్యాత్వముగాక యథార్థ (సత్య) మైనదియును. జాగ్రత్స్వప్న సుషుప్తులు కానిదియును, రోగహీనమైనదియునునగు స్థితి సమాధి యనబడును.

(560) 10.41. బ్రహ్మాకారమనోవృత్తి ప్రవాహోహంకృతిం వినా
(561) 10.42. సంప్రజ్ఞాత సమాధిస్స్యా ద్ధ్యానాభ్యాస ప్రకర్షతః

(శు.య; 108-ముక్తిక-అ 2)

టీ. ధ్యానాభ్యాసప్రకర్షతః-**ధ్యానాభ్యాసాతిశయమున;** అహంకృతింవినా-**అహంకారములేని;** బ్రహ్మాకార మనోవృత్తి ప్రవాహః-**బ్రహ్మాకారముగ బరిణమించిన మనోవృత్తి ప్రవాహమే;** సంప్రజ్ఞాత సమాధిస్స్యాత్-**సంప్రజ్ఞాత సమాధియగును.**

తా॥ అహంకారమును విడిచి ధ్యానాభ్యాసమున బ్రహ్మాకారము నొందిన మనోవృత్తి 'సంప్రజ్ఞాత సమాధి' యనబడును. అగ్ని సంతప్తమైన యినుపగుండగ్ని రూపముననున్నటు లహంకారమును విడిచి, ధ్యానయోగమున మనస్సు బ్రహ్మాకారమును బూనియుండుట

'సంప్రజ్ఞాత సమాధి' యనబడును. ఇందు ధ్యానస్వరూపమగు వృత్తియుండును. అది తనకు దెలియును. ఇతర వృత్తులుండవు. ఆ హేతువుచే 'సంప్రజ్ఞాత' మనబడును.

(562) 10.43. ప్రశాంతవృత్తికం చిత్తం పరమానందదీపకం

(563) 10.44. అసంప్రజ్ఞాతనామాయం సమాధి ర్యోగినాం ప్రియః

(శు.య; 108-ముక్తిక-అ 2)

టీ. ప్రశాంతవృత్తికం-**వృత్తి శూన్యమైనదియు;** పరమానందదీపకం-**బ్రహ్మానందము నుద్దీపింప జేయునదియునగు;** చిత్తం-**చిత్తము;** అసంప్రజ్ఞాతనామ-**అసంప్రజ్ఞాతమను పేరుగలది;** అయం సమాధిః-**ఈ యసంప్రజ్ఞాత సమాధి;** యోగినాం-**యోగులకు;** ప్రియః-**ప్రియమైనది.**

తా॥ బ్రహ్మానంద దీపకమై వృత్తి శూన్యమైన యీ యసంప్రజ్ఞాత సమాధి యోగుల కత్యంత ప్రియమైనది. ఈ సమాధియందు వృత్తియుండదు. ధ్యానము, ధ్యాత, ధ్యేయమునను త్రిపుటి యుండదు గావున నసంప్రజ్ఞాత మనబడును.

(564) 10.45. స్వానుభూతిరసావేశా ద్దృశ్యశబ్దా వుపేక్ష్యతు

(565) 10.46. నిర్వికల్ప సమాధిస్స్యా న్నివాతస్థిత దీపవత్

(శు.య; 106-సరస్వతీ రహస్య)

టీ. స్వానుభూతిరసావేశాత్-**బ్రహ్మానుభవాతిశయము వలన;** దృశ్యశబ్దౌఉపేక్ష్య-**దృశ్యానువిద్ధ శబ్దానువిద్ధ స్వరూపమైన సవికల్ప సమాధినపేక్షింపక;** నివాతస్థిత దీపవత్-**వాయు ప్రచారములేని స్థలమందున్న (చాంచల్యములేక తిన్నగ వెలుగు) దీపమువలె;** నిర్వికల్ప సమాధిః-**నిర్వికల్ప సమాధి;** స్యాత్-**అగును.**

తా॥ సమాధి రెండు విధములు. సంప్రజ్ఞాత సమాధియనియు, నసంప్రజ్ఞాత సమాధియనియును యోగులు వ్యవహరించెదరు. నిర్వికల్ప సమాధియనియు, సవికల్ప సమాధియనియును వేదాంతులు వ్యవహరించెదరు 'వితర్కవిచారానందాస్మితా రూపానుగమాత్సం ప్రజ్ఞాతః' అని సంప్రజ్ఞాత సమాధి లక్షణము పతంజలిచే నిర్ణయింపబడెను. వితర్కము, విచారము, ఆనందము, అస్మిత-ఈ నాలుగింటితో గూడినది సంప్రజ్ఞాత సమాధి. యోగ మతమున, ప్రకృతి, జీవుడు, ఈశ్వరుడును శాశ్వతములు. పంచభూతములు, పంచ జ్ఞానేంద్రియములు, పంచకర్మేంద్రియములు. పంచతన్మాత్రలు అంతకరణ చతుష్టయములను నిఱువదినాలుగు తత్త్వములు ప్రకృతియనబడును. ఇఱువదియైదవ వాడైన చిన్మాత్రుడగు పురుషుడు జీవుడనియు, జడతత్వమనియు జెప్పబడును. ఈ యిఱువదినాలుగు తత్త్వములందును, పంచమహాభూతములు, దశేంద్రియములును

స్థూలవిషయములు, తత్త్వోపాసనయనియు నీశ్వరోపాసనయనియును భావన రెండు విధములు. జడతత్వములను భావించుచుండుటయే 'సంప్రజ్ఞాత సమాధి'. స్థూల భూతములను భావించుచుండుట 'వితర్కము'. సూక్ష్మవిషయములను భావించుచుండుట 'విచారము' స్థూలసూక్ష్మ విషయజ్ఞానము గలిగిన దానిని విడిచి చిత్తమందలి సత్త్వ గుణమును విచారించుట యానందము. ఈ సత్వగుణమున కొంచెము రజస్తమో గుణములుండు గావున నిది మలినసత్వమనబడును. చిత్తము యొక్క కేవలశుద్ధసత్వమును భావింపుచు నంతర్ముఖమైన సుఖమొందుట 'యస్మిత'. 'విరామ ప్రత్యయాభ్యాస పూర్వసంస్కారశేషోన్యః' అని యసంప్రజ్ఞాతము. సంప్రజ్ఞాత సమాధి గలవానికి తాను చిన్మాత్రుడైన పురుషుడనియు ప్రధానమిదియనియు నీశ్వరుడు పరమాత్మయనియు దెలియదు. అసంప్రజ్ఞాత సమాధి గలవానికి తత్త్వభావనయుండదు. ఈశ్వరతత్వము లెస్సగ దెలియబడును. తెలియదగిన తత్త్వమిక నుండమిచే నసంప్రజ్ఞాత సమాధియన బడును. చిత్తమందితరవృత్తులను రానీయక తాను చిన్మాత్రుడైన అసంప్రజ్ఞాతమున నుండవు. శమదమాదిషట్క సంపన్నుడైన యధికారి గురుముఖంబున వేదాంతవాక్య శ్రవణమననంబుల జేయుచు దాను బ్రహ్మమని బోధింపబడుట సవికల్పసమాధి. బోధస్వరూపముగాన నీ సవికల్పసమాధి దృశ్యానువిద్ధ శబ్దానువిద్ధమైయుండును. తానే బ్రహ్మమని యనుభవముగను స్వవిచారమున గలిగిన యుక్తువలనను నెఱింగి యఖండాకారవృత్తిగనుండుట 'నిర్వికల్ప సమాధి'. బ్రాహ్మణునకు తానేమిచేయుచున్నను తాను బ్రాహ్మణుడని యెడతెగక యెట్లుతోచునో శూద్రుడని యోట్లుతోచదో యట్లే తాను దేహేంద్రియాదికము గాదనియు, కేవల బ్రహ్మమేయనియు జగన్నిరసనపూర్వకముగ గలుగు నపరోక్షజ్ఞానమే నిర్వికల్ప సమాధి. ఈ జ్ఞానమెడతెగకయుండు గావున నిర్వికల్పమనబడెను.

(566) 10.47. ప్రభాశూన్యం మనఃశూన్యం బుద్ధిశూన్యం చిదాత్మకం
(567) 10.48. అతద్వ్యావృత్తి రూపోసా సమాధి ర్మునిభావితః

(శు.య; 108-ముక్తిక-అ 2)

టీ. మునిభావితః-**మునిభావితమైన;** అసౌ సమాధిః-**ఈ నిర్వికల్పసమాధి;** ప్రభాశూన్యం-**చక్షురాది బాహ్యేంద్రియములచే పూర్ణప్రభతో వ్యవహరించుచున్న యహంకారములేనిది;** మనశ్శూన్యం-**సంకల్పములు చేయు మనస్సులేనిది;** బుద్ధిశూన్యం-**వృత్తికి బీజమై బుద్ధి రూపమున ముకుళించియున్న యహంకారములేనిది;** చిదాత్మకం-**కేవలజ్ఞాన స్వరూప మైనది;** అతద్వ్యావృత్తి రూపః-**బ్రహ్మముకన్నన్యమగు జగజ్జీవేశ్వరాదికమును నిరసించుటయే రూపముగా గలది.**

తా॥ ఈ నిర్వికల్ప సమాధి మూడు విధములైన యహంకారములేనిది. జ్ఞాన స్వరూపమైనది. బ్రహ్మవ్యతిరిక్త జగజ్జీవేశ్వరాదులను మిథ్యయని నిరసించుటే రూపముగా గలది. పూర్ణప్రభతో జాగ్రదవస్థయందును, అర్ధప్రభతో స్వప్నమనోరాజ్యాలందును, ముకుళీభూతమై సుషుప్తి మూర్ఛాదులందును అహంకారముండును. కావున 'ప్రభ'యనియును, 'మనస్స'నియును, 'బుద్ధి'యనియు నహంకారము మూడు విధములుగానున్నది. తత్‌బ్రహ్మము అతత్ బ్రహ్మము కాని జగజ్జీవేశ్వరాదికమైన మాయాకార్యము, వ్యావృత్తినిరసము. అతద్వ్యావృత్తియనగా బ్రహ్మేతిరిక్త మాయాతత్కార్య నిరసనము.

(568) 10.49. ఊర్ధ్వపూర్ణ మధఃపూర్ణం మధ్యపూర్ణం శివాత్మకం
(569) 10.50. సాక్షాద్విధిముఖోహ్యేష సమాధిః పారమార్థికః

(శు.య; 108-ముక్తిక-అ 2)

టీ. పారమార్థికః-**పరమార్థస్వరూపమైన (సత్యమైన);** ఏషసమాధిః-**బ్రహ్మ స్వరూపమైన ఈ నిర్వికల్ప సమాధి;** ఊర్ధ్వపూర్ణం-**అవిద్యాపాదమైన ప్రపంచము యొక్క మీది భాగమున నిండియున్నది;** అధఃపూర్ణం-**క్రింది భాగమున నిండియున్నది;** మధ్యపూర్ణం-**మధ్య భాగమున నిండి యున్నది;** శివాత్మకం-**మంగళస్వరూపమైనది;** సాక్షాత్-**ప్రత్యక్షముగ;** విధిముఖః-**బ్రహ్మముఖమున బ్రకటింపబడినది (వేదము వలన జెప్పబడినది).**

తా॥ సమాధియనగా బ్రహ్మస్వరూపము గావున ననంతమైన బ్రహ్మమందొక పాదమున మాయాకార్యమైన జగత్తుతోచగా నా జగత్తున కూర్ధ్వమధ్యాధోభాగములందు నీ సమాధియున్నదని భావము. 'పాదోస్యవిశ్వభూతాని త్రిపాదస్తి స్వయంప్రభః ఇత్యేక దేశవృత్తిత్వం మాయా యావదతి శ్రుతిః'. అనంతమైన బ్రహ్మమునందొక దేశమున మాత్రముననే మాయాకార్యమైన జగత్తు తోచుచున్నదనియును తక్కినది 'శుద్ధ బ్రహ్మ'మనియు మాయ కేకదేశవృత్తిత్వమే శ్రుతి చెప్పుచున్నదని విద్యారణ్యులు చెప్పుచున్నారు.

ఇతి సార్థాంతిక సమాధివాక్యాని పంచాశత్
ఇట్లు సార్థాంతిక సమాధివాక్యములు ఏబది.
ఇట్లు దశమ ప్రకరణము సమాప్తము.



మహావాక్య రత్న ప్రభావళి

అష్టవిధస్వరూప వాక్యములు

11. నానాలింగ స్వరూపవాక్య ప్రకరణము

(570) 11.1. **శ్రోత్రస్య శోత్రం మనసో మనో యద్వాచోహ వాచం స ఉ ప్రాణస్య ప్రాణః**
(సామ; కేన-ఖం 1-2)

టీ. యత్-**ఏది;** శ్రోత్రస్య-**శ్రోత్రేంద్రియమునకు (చెవికి);** శ్రోత్రం-**చెవియో;** మనసః-**మనస్సుకు;** మనః-**మనస్సో;** వాచః-**వాగింద్రియమునకు;** వాచం-**వాక్కో;** ప్రాణస్య-**ప్రాణమునకు;** ప్రాణః-**ప్రాణమో;** సః-**అది (యాత్మ);** ఉ-**అవును** గదా.

తా॥ జడమైన శ్రోత్రేంద్రియమునకు చైతన్యము గలుగజేసి గ్రహించుటకు సామర్థ్యమేది యిచ్చుచున్నతో యది యాత్మ కావున, యది చెవికి చెవియై, మనస్సునకు మనస్సై, ప్రాణమునకు ప్రాణమైయున్నది. ఆత్మచైతన్య తేజమున నింద్రియములు పనులు చేయుచున్నవి. ఆ చైతన్యము లేకయుండిన జడములై యుండును. కావున నాత్మ చెవికి జెవియని ఈ క్రమమున జెప్పబడెను.

(571) 11.2. **యోవై భూమా తత్సుఖం**
(సామ; 9-ఛాందోగ్య; ప్ర 7-ఖం 23)

టీ. యోవై-**ఏయాత్మ;** భూమా-**విస్తారమైన;** తత్సుఖం-**బ్రహ్మానంద స్వరూపమైనదో.**

తా॥ ఆత్మ బ్రహ్మానాందస్వరూపమైనది.

(572) 11.3. **యోవై భూమా తదమృతం**
(సామ; 9-ఛాందోగ్య; ప్ర 7-ఖం 24)

టీ. యోవై-**ఏయాత్మ;** భూమా-**అనంతమైన;** తదమృతం-**విదేహకైవల్య స్వరూపమైనదో.**

తా॥ ఆత్మ యమృతస్వరూపమైనది.

(573) 11.4. **నేతి నేతి నహ్యేతస్మాదితి నేత్యన్యత్పరమ స్త్యథనామధేయం**
సత్యస్య సత్యమితి ప్రాణావై సత్యం తేషామేవ సత్యం
(శు.య; 10-బృహదారణ్యక-అ 4-బ్రా 3)

(574) 11.5. **రాతే ర్ధాతుః పరాయణం**
(శు.య; 10-బృహదారణ్యక-అ 5-బ్రా 9)

టీ. (ఆయాత్మ) నేతి-**విశ్వవిరాట్స్వరూపమగు స్థూలప్రపంచముగాదు;** నేతి-**తైజస హిరణ్యగర్భ స్వరూపమగు సూక్ష్మప్రపంచము గాదు;** నేతిహి-**ప్రాజ్ఞాంతర్యామి స్వరూపమగు కారణ ప్రపంచముగాదు;** అన్యత్పరం-**కారణముకన్న నన్యమైన తురీయాంశమును;** నేతి-**కాదు;** అథ-**ఇకనేమనగ;** ఏతస్మాత్-**ఇందువలన (నిషేధాధి కరణత్వము వలన);** నామధేయ మస్తి-**పేరుమాత్రముగలదు;** సత్యమేవ-**సద్వస్తువైన బ్రహ్మమే;** సత్యస్య-**జాగ్రత్ప్ర పంచమునకు;** సత్యం-**సత్యమైనది (ఆధారమైనది);** ప్రాణాహి-**ప్రాణములై యున్నది;** తేషాం-**ఆ ప్రాణములకు;** సత్యం-**సత్యమైయున్నది (ఆధారమైనది);** ఇతి-**ఈ ప్రకారమున్నది;** రాతేః-**(బ్రహ్మవ్యతిరిక్తమైన ప్రపంచమను) ధనము యొక్క;** దాతుః-**దానముజేయువానికి (ప్రపంచమును విడుచువానికి);** పరాయణం-**ఉత్తమగతియైయున్నది.**

తా॥ ఆత్మస్వరూపమును నిశ్చయించుటకు శక్యముగాదు. ఇది కాదిది కాదని సమస్తదృశ్య సముదాయమును నిషేధింపగా, నెక్కడ మనోవాక్కులు దెలియజాలక 'యతోవాచోనివర్తంతే అప్రాప్య మనసాసహ' అను తైత్తీరీయ వాక్యములచే మఱలుచున్నవో, యాపైది యాత్మయని నిశ్చయింపవలయును. అట్టి పరతత్వమునకు నాత్మ మొదలైన నామములు వ్యవహారార్థము కల్పింపబడినవి. కాని పారమార్థికమున నామరూపము లాత్మకులేవని యెఱుంగవలయును. బ్రహ్మము జాగ్రత్ప్రపంచమున కాధారమైయున్నది. ప్రాణములనగా స్వప్న సుషుప్తి ప్రపంచము సూచింపబడినది అని తెలియవలయును. ద్వైతస్వరూపమైన 'జగద్బుద్ధి' యను ధనమును త్యాగము గావించిన దాత కుత్తమగతియైయున్నది. జగజ్జీవేశ్వరాది భేదబుద్ధిలేని జీవన్ముక్తునకు వాని స్వరూపము సాక్షాత్కారమగుచున్నదని తాత్పర్యము.

(575) 11.6. స పర్యగాచ్ఛుక్రమకాయ మవ్రణమస్నావిరం శుద్ధ మపాపవిద్ధం

(శు.య; 1-ఈశావాస్య)

టీ. సః-**ఆ పరమాత్మ;** పర్యగాత్-**సర్వవ్యాపకమైనది;** శుక్రం-**స్వచ్ఛమైనది;** అకాయం-**దేహము లేనిది;** అవ్రణం-**వ్రణములేనిది;** అస్నావిరం-**ప్రేగులు నరములులేనిది;** శుద్ధం-**పరిశుద్ధమైనది (మాయాసంబంధములేనిది);** అపాపవిద్ధం-**పుణ్య స్వరూపమైనది.**

తా॥ ఆ పరమాత్మ సర్వవ్యాపకమైనది. స్వతస్సిద్ధముగ స్వచ్ఛమైనది. షడ్భావ వికారములు లేనిది. మాయాయోగములేక శుద్ధమైనది. పుణ్యపుంజ స్వరూపమైనది.

(576) 11.7. ప్రణవోహి పరంబ్రహ్మ ప్రణవశ్చ పర స్స్మృతః

(అథర్వ; 6-మాండూక్య; శ్రీ గౌడపాదీయకారికా)

టీ. ప్రణవః-**ఓంకారము;** పరంబ్రహ్మహి-**నిశ్చయముగ పరబ్రహ్మము;** ప్రణవశ్చ-**ప్రణవమే;** పరః-**పరమాత్మయని;** స్మృతః-**చెప్పబడుచున్నది.**

తా॥ ప్రణవమే బ్రహ్మము. ప్రణవమే పరమేశ్వరుడు. ఈశ్వరునకు ప్రణవమే వాచకమని, 'తస్యవాచకః ప్రణవః' అని పతంజలిచే జెప్పబడెను. ప్రణవోపాసనము నిర్గుణోపాసన గావున నయ్యుపాసనము సేయవలయును.

(577) 11.8. నినిరోధో నచోత్పత్తి ర్నబద్ధో నచసాధకః
(578) 11.9. నముముక్షు ర్నవైముక్త ఇత్యేషా పరమార్థతా

(అథర్వ; 80-త్రిపురాతాపనీ; అథర్వ; 76-ఆత్మ)
(కృ.య; 79-అవధూత; కృ.య; 20-అమృతబిందు)

టీ. నిరోధః-**నాశము;** న-**లేదు;** ఉత్పత్తిః-**పుట్టువు;** న-**లేదు;** బద్ధః-**సుఖదుఃఖాది ధర్మవంతుడు;** న-**కాడు;** సాధకః-**శ్రవణ మనన నిధి ధ్యాసలు సేయువాడును;** న-**కాడు;** ముముక్షుః-**శమదమాది షట్కసంపన్నుడైన మోక్షేచ్ఛగలవాడును;** న-**కాడు;** ఇతి-**ఇట్లు;** ఏషా-**ఈ;** పరమార్థతా-**పారమార్థిక ముందును.**

తా॥ జననము, మరణము, బద్ధుడు, సాధకుడు, ముముక్షువు, ముక్తుడు నను భేదము వ్యావహారికముగాని పారమార్థికము గాదు. సత్యము గాదు. బ్రహ్మముకన్న నన్యము మిథ్య.

(579) 11.10. అఖండైకరసం శాస్త్ర మఖండైకరసా త్రయీ

(కృ.య; 37-తేజోబిందు-అ 2)

టీ. శాస్త్రం-**శాస్త్రము;** అఖండైకరసం-**అఖండ బ్రహ్మస్వరూపము;** త్రయీ-**వేదములు;** అఖండైకరసం-**అఖండ బ్రహ్మము.**

తా॥ బ్రహ్మమును బోధించు శాస్త్రములు, వేదములు బ్రహ్మస్వరూపమని తెలియవలయును.

(580) 11.11. అఖండైకరసో శాస్త్ర మఖండైకరసం మనః
(581) 11.12. అఖండైకరసం సూత్ర మఖండైకరసం విరాట్

(కృ.య; 37-తేజోబిందు-అ 2)

టీ. దేహం-**దేహము;** అఖండైకరసః-**అఖండ బ్రహ్మము;** మనః-**మనస్సు;** అఖండైక రసం-**అఖండ బ్రహ్మము;** సూత్రం-**సూత్రాత్మ (హిరణ్యగర్భుడు);** అఖండైకరసం-**అఖండ బ్రహ్మము;** విరాట్-**విరాడాత్మ;** అఖండైకరసం-**అఖండ బ్రహ్మము.**

తా॥ వస్తువిచారమున రజ్జువునందారోపింపబడిన పామెట్లు రజ్జువగునో యట్లే మాయాకల్పితమైన దేహమనస్సూత్రాత్మ విరాడాత్మలు తత్వజ్ఞానమున నధిష్ఠానమైన

బ్రహ్మమేయగునుగాని యాథార్థములు గావు. ఇట్లే వక్ష్యమాణవాక్యములకు నెఱుగ వలయును.

(582) 11.13. అఖండైకరసా విద్యా అఖండైకరసోవ్యయః
(583) 11.14. అఖండైకరసం గోప్యం అఖండైకరసశ్శశీ
(కృ.య; 37-తేజోబిందు-అ 2)

టీ. విద్యా-**అవిద్యను తొలగించు విద్య;** అఖండైకరసా-**అఖండ బ్రహ్మము;** అవ్యయః-**అక్షరుడైన కూటస్థుడు;** అఖండైకరసః-**అఖండ బ్రహ్మము;** గోప్యం-**రహస్యమైన బ్రహ్మోపదేశము;** అఖండైకరసం-**అఖండబ్రహ్మము;** శశీ-**చంద్రుడు;** అఖండైకరసః-**అఖండ బ్రహ్మము.**

తా॥ స్పష్టము.

(584) 11.15. అఖండైకరసా స్తారా అఖండైకరసో రవిః
(585) 11.16. అఖండైకరసో జ్ఞాతా అఖండైరసా స్థితిః
(కృ.య; 37-తేజోబిందు-అ 2)

టీ. తారాః-**నక్షత్రములు,** అఖండైకరసాః-**అఖండ బ్రహ్మ స్వరూపములు;** రవిః-**సూర్యుడు;** అఖండైకరసః-**అఖండ బ్రహ్మము;** జ్ఞాతా-**జీవుడు;** అఖండైకరసః-**అఖండబ్రహ్మము;** స్థితిః-**స్వస్థమైన చిత్తవృత్తి;** అఖండైకరసా-**అఖండ బ్రహ్మము.**

తా॥ స్పష్టము.

(586) 11.17. అఖండైక రసా మాతా అఖండైకరసః పితా
(587) 11.18. అఖండైకరసో రాజా అఖండైకరసం పురం
(కృ.య; 37-తేజోబిందు-అ 2)

టీ. మాతా-**తల్లి;** అఖండైకరసా-**అఖండబ్రహ్మము;** పితా-**తండ్రి;** అఖండైకరసః-**అఖండ బ్రహ్మము;** రాజా-**రాజు;** అఖండైకరసః-**అఖండ బ్రహ్మము;** పురం-**ఊరు;** అఖండైక రసం-**అఖండ బ్రహ్మము.**

తా॥ స్పష్టము.

(588) 11.19. అఖండైకరసం క్షేత్రం అఖండైకరసా క్షమా
(589) 11.20. అఖండైకరసం తారం అఖండైకరసో జపః
(కృ.య; 37-తేజోబిందు-అ 2)

టీ. క్షేత్రం-**భూభాగమైన క్షేత్రము (శరీరము);** అఖండైకరసం-**అఖండబ్రహ్మము;** క్షమా-**భూమి**

(ఓర్పు); అఖండైకరసా-**అఖండబ్రహ్మము;** తారం-**ఓంకారము;** అఖండైకరసం-**అఖండ బ్రహ్మము;** జపః-**జపము;** అఖండైకరసః-**అఖండ బ్రహ్మము.**

తా॥ స్పష్టము.

(590) 11.21. సర్వవర్జిత చిన్మాత్రం త్వత్తా మత్తాచ చిన్మయం
(591) 11.22. ఆదిరంతంచ చిన్మాత్రం గురుశిష్యాది చిన్మయం
(కృ.య; 37-తోజోబిందు-అ 2)

టీ. సర్వవర్జిత చిన్మాత్ర-**సమస్త దృశ్యములుకాని చిన్మాత్రమైనది;** త్వత్తా-**నీవనుధర్మము;** మత్తాచ-**నేనను ధర్మమును;** చిన్మయం-**బ్రహ్మము;** ఆదిః-**మొదలును;** అంతంచ-**తుదయును;** చిన్మాత్రం-**జ్ఞానమాత్రము;** గురుశిష్యాది-**గురుశిష్యాది వ్యవహారము;** చిన్మయం-**బ్రహ్మమయము.**

తా॥ సమస్తమును బ్రహ్మమని యెఱుగవలయును.

(592) 11.23. దృగ్దృశ్యం యది చిన్మాత్రం అస్తిచే చ్చిన్మయం సదా
(593) 11.24. సర్వాశ్చర్యంచ చిన్మాత్రం దేహ శ్చిన్మాత్ర ఏవ హి
(కృ.య; 37-తోజోబిందు-అ 2)

టీ. దృక్-**ద్రుగ్రూపము;** చిన్మాత్రం-**చిద్రూపమే;** దృశ్యం-**దృశ్యము;** యద్యస్తి చేత్-**ఉండెనేని;** సదా-**ఎప్పుడును;** చిన్మయం-**బ్రహ్మమయమే;** సర్వాశ్చర్యంచ-**సమస్తాశ్చర్యమును (చోద్యస్వరూపమగుమాయ);** చిన్మాత్రం-**బ్రహ్మమే;** దేహః-**దేహమును;** చిన్మాత్ర ఏవహి-**బ్రహ్మరూపమే.**

తా॥ బ్రహ్మము దృగ్రూపమైనది. దృశ్యములేదు. ఉన్నట్లు కనబడునేనినదియును బ్రహ్మమే. దానిని బ్రహ్మమని తలపవలయును.

(594) 11.25. అహం త్వంచైవ చిన్మాత్రం మూర్తామూర్తాది చిన్మయం
(595) 11.26. పుణ్యం పాపంచ చిన్మాత్రం జీవ శ్చిన్మాత్రవిగ్రహః
(కృ.య; 37-తోజోబిందు-అ 2)

టీ. అహం-**నేను;** త్వంచ-**నీవును;** చిన్మాత్రమేవ-**చిద్రూపమైన బ్రహ్మమే;** మూర్తామూర్తాది-**మూర్తామూర్తములు;** ఆది-**మొదలైనది;** చిన్మయం-**బ్రహ్మమయము;** పుణ్యం-**పుణ్యమును;** పాపంచ-**పాపమును;** చిన్మాత్రం-**చిద్రూపము;** జీవః-**జీవుడు;** చిన్మాత్రవిగ్రహః-**చిన్మాత్ర స్వరూపుడు.**

తా॥ కనబడుచున్న పృథివ్యప్తేజస్సులు మూర్తమనబడును. కనబడని వాయ్వాకాశకాలమున ఆదులు, అమూర్తములు సమస్తమును బ్రహ్మమే.

(596) 11.27. దేహత్రయ విహీనత్వా త్కాలత్రయ వివర్జనాత్
(597) 11.28. జీవత్రయ గుణాభావా త్తాపత్రయ వివర్జనాత్
(598) 11.29. లోకత్రయ విహీనత్వా త్పరమాత్మేతి శాసనాత్
(599) 11.30. చిత్తాభావాచ్చింతనీయం దేహాభావాజ్జరానచ
(కృ.య; 37-తోజోబిందు)

టీ. దేహత్రయ విహీనత్వాత్-**స్థూలసూక్ష్మకారణశరీరముల లేమివలనను;** కాలత్రయ వివర్జనాత్-**భూతభవిష్యద్వర్తమానములను కాలములు లేమివలనను;** జీవత్రయగుణాభావాత్-**విశ్వతైజసప్రాజ్ఞ సత్వరజస్తమోగుణములు లేమివలనను;** తాపత్రయవివర్జనాత్-**ఆధ్యాత్మికాధిభౌతికాధిదై వతములను తాపములు లేమివలనను;** లోకత్రయవిహీనత్వాత్-**స్వర్గమర్త్యపాతాళములు లేమివలనను;** పరమాత్మేతి-**పరమాత్మయని;** శాసనాత్-**(పరమాత్మకన్న నన్యములేదని) శ్రుతిశాసనమువలనను;** చిత్తాభావాత్-**చిత్తము లేమివలనను;** నచింతనీయం-**పరమాత్మ ఇట్టిదని చింతించుటకు శక్యముగాదు;** దేహా భావాత్-**దేహములేమివలన;** జరా-**ముదిమి;** న-**లేదు.**

తా॥ సమస్తమును బ్రహ్మమని యెఱుగవలయును.

(600) 11.31. పాదాభావా ద్గతిర్నాస్తి హస్తాభావా త్క్రియానచ
(601) 11.32. మృత్యుర్నాస్తి జన్యభావాత్ బుద్ధ్యభావా త్సుఖాదికం
(కృ.య; 37-తోజోబిందు-అ 2)

టీ. పాదాభావాత్-**పాదములులేమి;** గతిర్నాస్తి-**గమనము లేదు;** హస్తాభావాత్-**చేయిలేమి;** క్రియా-**కర్మ;** నచ-**లేదు;** జన్యభావాత్-**పుట్టువులేమి;** మృత్యుః-**మరణము;** నాస్తి-**లేదు;** బుద్ధ్యభావాత్-**బుద్ధిలేమి;** సుఖాదికం-**సుఖము మొదలైనది;** నాస్తి-**లేదు.**

తా॥ నిరవయవుడు నసంగుడునగు ప్రత్యగాత్మకు గమనము లేదు. కర్మము లేదు. మరణము లేదు. బంధమోక్షములకు హేతువులైన బుద్ధ్యాదులులేమిచే బంధమోక్షములు లేక నిరతిశయసుఖ స్వరూపుడై యున్నాడు.

ఇతి సార్థాంతిక నానాలింగస్వరూపవాక్యాని ద్వాత్రింశత్
ఇట్లు సార్థాంతిక నానాలింగస్వరూపవాక్యములు ముప్పదిరెండు.
ఇట్లు ఏకాదశ ప్రకరణము సమాప్తము.



మహావాక్య రత్న ప్రభావళి

12. పుంలింగ స్వరూపవాక్య ప్రకరణము

(602) 12.1. స ఏషో౽కళో౽మృతః
(అథర్వ; 4-ప్రశ్న-ప్ర 6)

టీ. స ఏషః-**ఆయీఆత్మ;** అకళః-**షోడశకళలులేనివాడు;** అమృతః-**నాశములేనివాడు.**

తా॥ స్పష్టము.

(603) 12.2. ***నాంతః ప్రజ్ఞం నబహిః ప్రజ్ఞం నోభయతః ప్రజ్ఞం నప్రజ్ఞానఘనం నప్రజ్ఞం నాప్రజ్ఞాం అదృశ్య మవ్యవహార్య మగ్రాహ్య మలక్షణ మచింత్య మవ్యపదేశ్య మైకాత్మ్య ప్రత్యయసారం ప్రపంచోపశమం శాంతం శివమద్వైతం చతుర్థం మన్యన్తే స ఆత్మ స విజ్ఞేయః***
(అథర్వ; 6-మాండూక్య-7; అథర్వ; 55-రామోత్తరతాపనీ)
(అథర్వ; 27-నృసింహోతాపనీ-ఖం 4)

టీ. నాంతః ప్రజ్ఞం-**అంతః ప్రజ్ఞ కాని వానిని;** నబహిఃప్రజ్ఞం-**బహిఃప్రజ్ఞకానివానిని;** నోభయతఃప్రజ్ఞం-**అంతర్బాహ్యములందుండు నుభయ ప్రజ్ఞకానివానిని;** నప్రజ్ఞానఘనం-**ప్రజ్ఞాన ఘనము కాని వానిని;** నప్రజ్ఞం-**ప్రజ్ఞంకానివానిని;** నాప్రజ్ఞం-**అప్రజ్ఞకానివానిని;** అదృశ్యం-**దృశ్యము కాని వానిని;** అవ్యవహార్యం-**వ్యవహరించదగనివానిని;** అగ్రాహ్యం-**గ్రహించదగనివానిని;** అలక్షణం-**లక్షణముకాని వానిని;** అచింత్యం-**చింత్యముగానివానిని;** అవ్యపదేశ్యం-**నిర్దేశించశక్యము గానివానిని;** ఐకాత్మ్య ప్రత్యయసారం-**ఏకాత్మజ్ఞానసారుని;** ప్రపంచోపశమం-**ద్వైతప్రపంచమును శమింపజేయు వానిని;** శాంతం-**శాంతస్వరూపుని;** శివం-**మంగళస్వరూపుని;** అద్వైతం-**ద్వైతముగాని వానిని;** చతుర్థం-**జాగ్రత్స్వప్న సుషుప్తులకు విలక్షణమైన వానిని;** మన్యంతే-**తలచుచున్నారో;** సః-**ఆతురీయుడు (చతుర్థుడు);** ఆత్మా-**ఆత్మ;** సః-**ఆయాత్మ;** విజ్ఞేయః-**తెలిసికొనదగినవాడు.**

తా॥ అంతఃప్రజ్ఞయనగ తైజసుడను జీవుడు. బహిఃప్రజ్ఞయనగా విశ్వుడు అను జీవుడు. ఉభయతః ప్రజ్ఞయనగా జాగ్రత్స్వప్నముల యొక్క సంధికాలమందుండు జీవుడు (జ్ఞాతయగు జీవుడు). ప్రజ్ఞానమనగా సుషుప్తియందుండు ప్రాజ్ఞుడను జీవుడు. ప్రజ్ఞయనగా సమస్తము నొక్కమారుగ దెలిసికొనుజ్ఞాత (జీవుడు). అప్రజ్ఞయనగా కేవలజడమైన పదార్థములు. గ్రాహ్యమనగా విషయము. ఇట్టిదేదియు నాత్మగాదు. పరమాత్మస్వరూపము శాంతము,

శివము అద్వైతము. ద్వైతప్రపంచోపశమము తురీయమునైనది. ఇట్లెఱిగి పండితులాత్మధ్యానము జేయుదురు. ఆ యాత్మస్వరూపమే దెలిసికొనదగినది. అన్యము విడువదగినది.

(604) 12.3. **అమాత్ర శ్చతుర్థో వ్యవహార్య శ్శివోఽద్వైతః**
(అథర్వ; 6-మాండూక్య 12)

టీ. అమాత్రః-**అకారోకార మకారములను మాత్రత్రయము లేనివాడు (కానివాడు);** చతుర్థః-**నాల్గవదియైన కేవలనాద బ్రహ్మమే స్వరూపముగా గలవాడు;** అవ్యవహార్యః-**వ్యవహరింప శక్యముగానివాడు;** శివః-**శుభ స్వరూపుడు;** అద్వైతః-**అద్వితీయుడు.**

తా॥ ఆత్మప్రణవము యొక్క మూడు మాత్రులగాక నాదాత్మకమైనవాడు, ఇంద్రియములచే వ్యవహరింపదగిన వాడు కాడు. అద్వితీయ శుభస్వరూపుడు.

(605) 12.4. **యత్ర నాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి సభూమా**
(సామ; 9-ఛాందోగ్య-ప్ర 7-ఖం 24)

టీ. యత్ర-**ఏ స్వరూపమందు;** అన్యత్-**దానికంటెనితరము;** నపశ్యతి-**చూడడో;** అన్యత్-**ఇతరము;** నశృణోతి-**వినడో;** అన్యత్-**ఇతరమును;** నవిజానాతి-**ఎఱుగడో;** సః-**ఆ యాత్మయే;** భూమా-**గొప్పవాడు.**

తా॥ పరమాత్మకన్న నన్యము లేదు కావున పరమాత్మ స్వరూప మెఱిగిన వానికి తదితరము కనబడదు. ఇతరము వినబడదు. తెలిసికొనుట కితరము లేదు. అట్టి ఆత్మయే భూమాకారుడు.

(606) 12.5. **స ఏష నేతి నేత్యాత్మా గ్రాహ్యో నగృహతే శీర్యో నహిశీర్యతే సంగో**
నహి సజ్జతే శీతో నవ్యథతే నహృష్యతి
(శు.య; బృహదారణ్యక-అ 5-బ్రా 9)

టీ. స ఏషనేతినేత్యాత్మా-**నేతి, నేతి వాక్యములచే సర్వమును నిషేధించగ శేషించిన యీ యాత్మ;** అగ్రాహ్యః-**విషయములవలె గ్రహింపదగినవాడు కాడు;** నగృహ్యతే-**గ్రహింపబడదు;** అశీర్యః-**శరీరమువలె నశింపదగినవాడు కాడు;** నహిశీర్యతే-**నశింపబడదు;** అసంగః-**సంగములేనివాడు (కూడుకొనువాడు కాడు);** అశీతః-**శీతాదులు లేనివాడు;** నవ్యథతే-**వ్యథనొందదు;** నహృష్యతి-**సంతోషించదు.**

తా॥ ఆత్మ గ్రహింపదగిన రూపముగలవాడు కాడు. గ్రహింపబడదు. నిస్సంగుడు సంగమునకు గూర్పందగినవాడు కాడు. సుఖదుఃఖములు లేనివాడు. శరీరరహితుడు.

(607) 12.6. **రసఘన ఏవై వం వారేయ మాత్మానంతరోஉబాహ్యః కృత్స్నః ప్రజ్ఞానఘన ఏవ**
(శు.య; బృహదారణ్యక-అ 6-బ్రా 5)

టీ. అరే-**ఓ మైత్రేయీ;** అయమాత్మా-**ఈ యాత్మ;** ఏవం-**ఈ ప్రకారము;** రసఘనేవ-**ఆనందరస ఘనుడే;** అనంతరః-**అంతరములేనివాడు;** అబాహ్యః-**బాహ్యములేనివాడు;** కృత్స్నః-**పరిపూర్ణుడు;** ప్రజ్ఞానఘనః-**ప్రజ్ఞానఘనుడు.**

తా॥ పరిపూర్ణుడగుటచే నాత్మబాహ్యాంతరములు లేనివాడు, ప్రజ్ఞానఘనతయే స్వరూపముగా గలవాడు, ఆనందరసఘనుడు.

(608) 12.7. **తస్మా న్మనోవిలీనే మనసిగతే సంకల్పే వికల్పే దగ్ధే పుణ్యాపాపే సదాశివః**
(శు.య; 15-హంస)

(609) 12.8. **శక్త్యాత్మిక సర్వత్రావస్థిత స్స్వయంజ్యోతి శ్శుద్ధో నిత్యో నిరంజన శ్శాంతతమః ప్రకాశయతి**
(శు.య; బృహదారణ్యక-అ 6-బ్రా 5)

టీ. తస్మాత్-**ఆయాత్మ జ్ఞానమున;** మనః-**మనస్సు;** విలీనే-**లీనమగుచుండగా;** మనసి-**మనసునందు;** గతే-**పొందియున్న;** సంకల్పే-**సంకల్పమును;** వికల్పే-**వికల్పమును;** పుణ్యపాపే-**పుణ్యాపాపములను;** దగ్ధే-**దగ్ధమగుచుండగా;** సదాశివః-**సదాశివ స్వరూపుడును;** శక్త్యాత్మికః-**శక్తి స్వరూపుడును;** సర్వత్ర-**అంతటను;** అవస్థితః-**ఉన్నవాడును;** స్వయం జ్యోతిః-**తనంత ప్రకాశించువాడును;** శుద్ధః-**నిర్మలుడును;** నిత్యః-**నాశములేని వాడును;** నిరంజనః-**దేనినంటనివాడును (దోషరహితుడును);** శాంతతమః-**అత్యంత శాంత స్వరూపుడునై;** ప్రకాశయతి-**ప్రకాశించుచున్నాడు; (సమస్తమును ప్రకాశింపజేయుచున్నాడు.)**

తా॥ ఆత్మజ్ఞానమున మనస్సు నశింపగ దాని భాగములైన సంకల్ప వికల్పములు నశించును. పిదప తత్కార్యమైన పుణ్యాపాపస్వరూపమగు కర్మము దగ్ధమగును. పిదప మేఘావరణ వినిర్ముక్తంబగు భానుబింబముచందమున నిర్మలుడును, నిత్యుడును, సర్వపరిపూర్ణుడును, స్వయంప్రకాశమానుడునగు నాత్మ ప్రకాశించుచుండును.

(610) 12.9. **ఏష, శుద్ధః పూతః శూన్య శ్శాంతోஉప్రాణోஉనీశాత్మా సంతోஉక్షయ్యః స్థిర శ్శాశ్వతోஉజ స్స్వతంత్ర స్వేమహిమ్ని తిష్ఠతి**
(సామ; 24-మైత్రాయణీ-ప్ర 2)

టీ. ఏషః-**ఈ యాత్మ;** శుద్ధః-**మాయాసంబంధములేమి శుద్ధుడు;** పూతః-**శరీరములేమి పవిత్రుడు;** శూన్యః-**ఇంద్రియములేమి శూన్యుడు;** శాంతః-**అంతరింద్రియములులేమి శాంతుడు;** అప్రాణః-**ప్రాణములేనివాడు;** అనీశాత్మా-**స్వతంత్రుడు;** అనంతః-**అపరిచ్ఛిన్ను**

దగుటచే ననంతుడు; అక్షయ్యః-**నశింపజేయ శక్యముగానివాడు;** స్థిరః-**స్థిరమైనవాడు (నిశ్చలుడు);** శాశ్వతః-**నిత్యుడు;** అజః-**జన్మములేనివాడు;** స్వతంత్రః-**సర్వేశ్వరుడనై;** స్వే-**తన;** మహిమ్ని-**మహిమయందే;** తిష్ఠతి-**ఉండుచున్నాడు.**

తా॥ ఆత్మ శుద్ధుడై, పవిత్రుడై, శాంతుడై, యప్రాణుడై, నిర్వికారుడై, సర్వతంత్రస్వతంత్రుడై, యనంగుడై తన మహిమయందే యుండుచున్నాడు.

(611) 12.10. **చక్షుషో ద్రష్టా శ్రోత్రస్య ద్రష్టా మనసో ద్రష్టా వాచోద్రష్టా బుద్ధేర్ద్రష్టా ప్రాణస్యద్రష్టా తమసోద్రష్టా సర్వస్యద్రష్టా తతస్సర్వస్మా దన్యోవిలక్షణః సద్ఘనోయం చిద్ఘన ఆనందఘన ఏవైకరసోஉ వ్యవహార్యః**

(అథర్వ; 27-నృసింహెూత్తరతాపినీ-ఖం 2)

టీ. చక్షుషః-**నేత్రేంద్రియమునకు;** ద్రష్టా-**సాక్షి;** శ్రోత్రస్య-**శ్రవణేంద్రియమునకు;** ద్రష్టా-**సాక్షి;** మనసః-**మనస్సునకు;** ద్రష్టా-**సాక్షి;** వాచః-**వాగింద్రియమునకు;** ద్రష్టా-**సాక్షి;** బుద్ధేః-**బుద్ధికి;** ద్రష్టా-**సాక్షి;** ప్రాణస్య-**ప్రాణమునకు;** ద్రష్టా-**సాక్షి;** తమసః-**అజ్ఞానమునకు;** ద్రష్టా-**సాక్షి;** సర్వస్య-**సర్వమునకు;** ద్రష్టా-**సాక్షి;** తతః-**అందువలన;** సర్వస్మాత్-**అన్నిటి కంటెను;** అన్యః-**పరుడు;** విలక్షణః-**వాని లక్షణములు లేనివాడు;** అయం-**ఈ యాత్మ;** సద్ఘనః-**సత్తామాత్రుడు;** చిద్ఘనః-**చిద్రూపుడు;** ఆనందఘన ఏవ-**ఆనందఘనుడే;** ఏకరసః-**కేవలానుభవస్వరూపుడు;** అవ్యవహార్యః-**వ్యవహరింప నశక్యుడు.**

తా॥ ఆత్మ నేత్రవృత్తికి శ్రోత్రవృత్తికి, మనోవాగ్బుద్ధి ప్రాణాజ్ఞానవృత్తులు సాక్షి. సమస్తమునకు సాక్షి. ఇంద్రియ ప్రాణాజ్ఞానములకంటె నన్యమైనవాడు. వ్యాపారములేనివాడు. ఆత్మ నిస్సంగుడనియును నిర్వికారుడనియును నిరయవుడనియునభిప్రాయము.

(612) 12.11. **సన్మాత్రో నిత్యశ్శుద్ధో బుద్ధో నిరంజనో విభు రద్వితీయానందః పరః ప్రత్య గేకరసః**

(అథర్వణ; 27-నృసింహెూత్తరతాపినీ-ఖం 9)

టీ. సన్మాత్రః-**సన్మాత్రుడు;** నిత్యః-**నాశములేనివాడు;** శుద్ధః-**నిర్మలుడు;** బుద్ధః-**బోధస్వరూపుడు;** ముక్తః-**అవిద్యాముక్తుడు;** నిరంజనః-**అలేపువు;** విభుః-**సర్వవ్యాపకుడు;** అద్వితీయానందః-**ద్వైతదుఃఖములేమి కేవలానంద స్వరూపుడు;** పరః-**పరమాత్ముడు;** ప్రత్యగేక రసః-**ప్రత్యగభిన్న బ్రహ్మస్వరూపుడు.**

తా॥ ఆత్మ శాశ్వతుడు, సద్రూపుడు, నిర్మలుడు, బోధస్వరూపుడు, నిరంజనుడు, ప్రత్యగాత్మ స్వరూపుడు, అద్వితీయుడు (తనకన్న నితరము లేనివాడు).

(613) 12.12. **అదృష్టోవ్యవహార్యోஉప్యల్పో నాల్పః సాక్ష్యవిశేషః సర్వజ్ఞో సంతో భిన్నోஉద్వయో విదితావిదితాత్పరః అద్వైతపరమానందో విభు**

ర్నిత్యో నిష్కలంకో నిర్వికల్పో నిరంజనో నిరాఖ్యాత శ్శుద్ధో
దేవ ఏకోనారాయణో నద్వితీయోస్తి కశ్చిత్
(అథర్వణ; 27-నృసింహోత్తరతాపినీ-ఖం 9; అథర్వ; 52-మహానారాయణ-అ 1)

టీ. అదృష్టః-**కనబడనివాడు;** అవ్యవహార్యః-**వ్యవహరింప శక్యము కానివాడు;** అల్పోఽపి-**అణువువలె నల్పుడైనను;** నాల్పః-**అల్పుడుగాడు (గొప్పవాడు);** సాక్షీ-**సమస్తమునకు ద్రుగ్రూపుడు;** సాక్ష్యవిశేషః-**సాక్షిత్వధర్మముగలవాడు;** అవిశేషః-**గుణములులేనివాడు;** సర్వజ్ఞః-**అన్నిటినెఱుగువాడు;** అనంతః-**అపరిచ్ఛిన్నుడు;** అభిన్నః-**స్వగతజాతీయ విజాతీయ భేదము లేనివాడు;** విదితావిదితాత్-**విదితమైన దృశ్యముకన్నను, అవిదితమైన యదృశ్యము కన్నను;** పరః-**అన్యుడు (జ్ఞానముచే నెఱుగబడినవానికన్న నాత్మ అన్యుడు);** అద్వైత-**అద్వితీయమైన;** పరమానందః-**ఉత్కృష్టానందమే స్వరూపముగా గలవాడు;** విభుః-**వ్యాపకుడు;** నిత్యః-**శాశ్వతుడు;** నిష్కలంకః-**నిర్మలుడు;** నిర్వికల్పః-**సంకల్పము లేనివాడు (ఎడతెగకయుండువాడు);** నిరంజనః-**దేనినంటనివాడు (నిర్దోషుడు);** నిరాఖ్యాతః-**ఇట్టివాడని జెప్ప శక్యముకానివాడు;** శుద్ధః-**పరిశుద్ధుడు;** దేవః-**దేవుడు;** ఏకః-**ఒక్కడు;** నారాయణః-**నారాయణుడు;** ద్వితీయః-**రెండవవాడు;** కశ్చిత్-**ఒకడును;** నాస్తి-**లేదు.**

తా॥ అద్వితీయ పరమానంద స్వరూపుడు సర్వేశ్వరుడు. శాశ్వతుడు నిర్వికల్పుడునగు నారాయణ స్వరూపుడైన యాత్మ యొక్కడే యున్నాడు. ఆత్మకన్న నన్యుడు లేడు. ఆత్మకన్న నన్యముగదోచు జగజ్జీవేశ్వరాదులు మిథ్యయని తెలియవలెను.

(614) 12.13. అచక్షు ర్విశ్వతశ్చక్షు రకర్ణో విశ్వతఃకర్ణ అపాదో విశ్వతఃపాద
అపాణిర్విశ్వతఃపాణి రశిరా విశ్వతశ్శిరా విద్యామాత్రైక సంశ్రయో
విద్యారూపః

(అథర్వ; 87-భస్మజాబాల)

టీ. అచక్షుః-**నేత్రములులేనివాడు;** విశ్వతశ్చక్షుః-**అంతట గన్నులుగలవాడు;** అకర్ణః-**చెవులులేనివాడు;** విశ్వతఃకర్ణః-**అంతట చెవులుగలవాడు;** అపాదః-**పాదములు లేనివాడు;** విశ్వతఃపాదః-**అంతట పాదములుగలవాడు;** అపాణిః-**చేతులులేనివాడు;** విశ్వతఃపాణిః-**అంతట చేతులు గలవాడు;** అశిరాః-**నరములు లేనివాడు;** విశ్వతశ్శిరాః-అంతటను నరములుగలవాడు; (అశిరః-**శిరస్సులేనివాడు;** విశ్వతఃశిరాః-**అంతటను శిరస్సులు గలవాడు);** విద్యామాత్రైకసంశ్రయః-విద్యామాత్ర-**విద్యకే;** ఏక-**ముఖ్యమైన;** సంశ్రయః-**ఆశ్రయమైనవాడు;** విద్యారూపః-**జ్ఞానస్వరూపుడు.**

తా॥ ఆత్మ నిరవయవుడయ్యు నుపాధిచే విరాడ్రూపుడగునంతట నవయవములు గలవాడయ్యెను. విద్యచే నాశ్రయింపదగినవాడు (జ్ఞానస్వరూపుడు).

(615) 12.14. దివ్యో హ్యమూర్తః పురుషో హ్యబాహ్యాభ్యంతరో హ్యజః
(అథర్వ; 5-ముండక-ముం 2)

టీ. దివ్యః-**ప్రకాశించువాడు;** అమూర్తః-**ఆకారములేనివాడు;** పురుషఃహి-**పురుషుడు;** అబాహ్యాభ్యంతరఃహి-**బాహ్యాంతరములు లేనివాడు;** అజః-**పుట్టువులేనివాడు.**

తా॥ ఆయాత్మ పరిపూర్ణుడగుటచే బాహ్యాంతరములు లేనివాడు ఉపాధియందుండుటచే బురుషుడయ్యెను. పుట్టువులేనివాడు.

(616) 12.15. అప్రాణో హ్యమనాశ్శుభ్రో హ్యక్షరా త్పరతఃపరః
(అథర్వ; 5-ముండక-ముం 2)

టీ. అప్రాణఃహి-**ప్రాణములేనివాడు;** అమనాః-**మనస్సులేనివాడు;** శుభ్రఃహి-**స్వచ్ఛుడు;** అక్షరాత్-**అవిద్యా ప్రతిబింబిత కూటస్థునికన్నను;** పరతః-**మాయాప్రతిబింబిత ఈశ్వరుని కన్నను;** పరః-**అన్యుడు.**

తా॥ ఆయాత్మ ప్రాణములేనివాడు, అమనస్కుడు, మాయాసంబంధములేమిచే పరిశుభ్రుడు. ప్రత్యగాత్మ ఈశ్వరులకన్న నన్యమైన శుద్ధ బ్రహ్మము.

(617) 12.16. అద్వైత స్సర్వభావానాం దేవస్తుర్యో విభుస్స్మృతః
(618) 12.17. అపూర్వోనంతరో బాహ్యో నపరః ప్రణవోవ్యయః
(అథర్వ; 5-ముండక-ముం 2)

టీ. సర్వభావానాం-**సమస్త జ్ఞానములలో;** అద్వైతః-**అద్వైత జ్ఞానమైనవాడు;** దేవః-**దేవుడు;** తుర్యః-**అవస్థాత్రయసాక్షి;** విభుః-**ఈశ్వరుడు;** అపూర్వః-**తనకు పూర్వము (కారణము) లేనివాడు;** అనంతరః-**అనంతరములేనివాడు;** అబాహ్యః-**బాహ్యములేనివాడు;** నపరః-**తన కన్న నన్యములేనివాడు;** ప్రణవః-**ఓంకారస్వరూపుడును;** అవ్యయః-**నాశములేనివాడునని;** స్మృతః-**చెప్పబడుచున్నాడు.**

తా॥ సమస్త జ్ఞానములలో నుత్కృష్టమైన యద్వైతజ్ఞానమైనవాడు, తనకు గారణములేనివాడు, తనవలననైన కార్యములేనివాడు (జగత్తులేనివాడు), ప్రణవ స్వరూపుడు, పూర్ణుడని చెప్పబడును.

(619) 12.18. అమాఽ త్రోనంతమాత్రశ్చ ద్వైతస్యోపశమ శ్శివః
(అథర్వ; 6-మాండూక్య, గౌడపాదీయకారికాంతర్గతం)

టీ. అమాత్రః-**మాత్రకానివాడు;** అనంతమాత్రః-**అనంతమాత్రాస్వరూపుడు;** ద్వైతస్య-**ద్వైత ప్రపంచమునకు;** ఉపశమః-**శాంతిని చేయువాడు;** శివః-**మంగళ స్వరూపుడు (పరమాత్మ).**

తా॥ స్పష్టము.

(620) 12.19. కర్మాధ్యక్ష స్సర్వభూతాధివాస స్సాక్షీచేతా కేవలో నిర్గుణశ్చ

(కృ.య; 11-బ్రహ్మ; 14-శ్వేతాశ్వతర)

టీ. కర్మాధ్యక్షః-**సర్వకర్మఫలప్రదుడగుటచే కర్మకధిపతి;** సర్వభూతాధివాసః-**అంతర్యామియై సర్వభూతములందు వసించియున్నవాడు;** సాక్షీ-**సర్వేంద్రియ వృత్తులకు నజ్ఞానమునకును సాక్షియైనవాడు (అనంగుడు);** చేతా-**చైతన్యస్వరూపుడు;** కేవలః-**అద్వితీయుడు;** నిర్గుణః-**త్రిగుణములు లేనివాడు.**

తా॥ ఆయాత్మ మాయోపాధిని బూని సర్వేశ్వరుడౌటచే సర్వకర్మఫలముల కధిపతి. అంతర్యామియై సమస్త భూతములంయందున్నవాడు. సర్వసాక్షి, అద్వితీయుడు, సత్త్వరజస్తమో గుణములు లేనివాడు. శుద్ధ చైతన్య స్వరూపుడు.

(621) 12.20. సర్వసంకల్పరహిత స్సర్వనాదమయ శ్శివః

(622) 12.21. సర్వవర్జిత చిన్మాత్రః సర్వానందమయః పరః

(623) 12.22. సార్వనుభవ నిర్ముక్తః సర్వధ్యాన వివర్జితః

(కృ.య; 37-తేజోబిందు-అ- 5)

టీ. సర్వసంకల్పరహితః-**అమనస్కుడగుటచే సమస్త సంకల్పములులేనివాడు;** సర్వనాదమయః-**ప్రణవ స్వరూపుడగుటచే దశవిధనాద స్వరూపుడు;** శివః-**మంగళ స్వరూపుడు;** సర్వవర్జిత చిన్మాత్రః-**జగస్వరూపమైన దృశ్యముకాని చిద్రూపుడు;** సర్వానంద మయః-**సర్వానంద స్వరూపుడు;** పరః-**ప్రకృతి, పరుడు;** సర్వానుభవ నిర్ముక్తః-**విషయములు లేమిని సర్వాను భవములు లేనివాడు;** సర్వధ్యానవివర్జితః- **ధ్యేయస్వరూపుడుగాన ధ్యాతకామిచే ధ్యానము లేనివాడు.**

తా॥ ఆత్మ చిద్రూపుడు, సర్వనాదమయుడు, అమనస్కుడు, ధ్యేయస్వరూపుడు.

(624) 12.23. ఆత్మానాత్మవివేకాది భేదాభేదవివర్జితః

(625) 12.24. మహావాక్యార్థతోదూరో బ్రహ్మాస్మీ త్యతిదూరతః

(కృ.య; 37-తేజోబిందు-అ- 5)

టీ. ఆత్మానాత్మవివేకాది-**ఇదియాత్మ ఇదియు నాత్మయను వివేకములైన;** భేదాభేద-**భేదా భేదముల చే;** వివర్జితః-**విడువబడిన వాడు;** మహా వాక్యార్థతః-**మహావాక్యార్థములకు;**

దూరః-**దూరమైనవాడు;** బ్రహ్మాస్మీతి-**బ్రహ్మమునైతినను జ్ఞానమునకు;** అతిదూరతః-**అతి దూరముగన్నవాడు.**

తా॥ ఆత్మ మహావాక్యార్థమునకు దూరమైనవాడు. నేను బ్రహ్మనైతినను జ్ఞానమునకును దూరమైనవాడు. అవాఙ్మానసగోచరుడగుటచే మహావాక్యార్థ విచారముననుదెలియబడడు. నేతినేతి వాక్యములచే సమస్త దృశ్యములను నిషేధించగా మనోవాక్కులకతీతమై యేది శేషించునో అదియే ఆత్మ. పరమార్థమున దెలిసికొనువాడు, దెలిసికొనబడునది లేనందున దెలివియే స్వరూపముగాగల యాత్మ తెలియబడదు.

(626) 12.25. తచ్ఛబ్దవర్జ్య స్త్వంశబ్దహీనో వాక్యార్థవర్జితః
(627) 12.26. క్షరాక్షరవిహీనో యా నాదాంత ర్జ్యోతిరేవ సః
(కృ.య; 37-తేజోబిందు-అ 5)

టీ. యః-**ఎవడు;** తచ్ఛబ్దవర్జ్యః-**తత్పదముచే వ్యవహరింపబడడో;** త్వంశబ్దహీనః-**త్వంపదముచే వ్యవహరింపబడడో;** వాక్యార్థవర్జితః-**వాక్యార్థ జ్ఞానమున వ్యవహరింపబడడో;** క్షరాక్షర విహీనః-**క్షరములైన శరీరములు నక్షరమైన కూటస్థ స్వభావము లేనివాడో;** నాదాంతర్జ్యోతి రేవ-**నాదమందు ప్రకాశమానుడై యుండువాడో;** సః-**వాడే యాత్మ.**

తా॥ ఆత్మతత్పదముచే వ్యవహరింపబడువాడుకాడు. త్వంపదముచే వ్యవహరింపబడువాడు కాడు. బోధార్థమిట్లు తత్పదలక్ష్యుడనియు త్వంపదలక్ష్యుడనియు జెప్పబడును కాని పారమార్థికమున గాదు.

(628) 12.27. అఖండైకరసోవాహ మానందోస్మీతి వర్జితః
(కృ.య; 37-తేజోబిందు-అ 5)
(629) 12.28. దృశ్యదర్శననిర్ముక్తః కేవలామలరూపవాన్
(సామ; 61-మహా-అ 6)

టీ. అహం-**నేను;** అఖండైకరసః-**అఖండానుభవ స్వరూపుడను;** ఆనందోఽస్మి-**ఆనంద రూపుడనగుచున్నాను;** ఇతి-**అనునట్టి జ్ఞానముచేత;** వర్జితః-**విడువబడినవాడు;** దృశ్య దర్శననిర్ముక్తః-**చూడబడునది చూపు వీని నుండి విడువబడినవాడు;** కేవల-**అద్వితీయమైన;** అమల-**స్వచ్ఛమైన;** రూపవాన్-**రూపముగలవాడు.**

తా॥ తాను బ్రహ్మము గావున నేను బ్రహ్మమునైతిననువాడు, బ్రహ్మము నెఱింగినవాడుకాడు. అట్టి జ్ఞానముండునంతవరకును బ్రహ్మైక్యములేదని తెలియవలయును; పరమార్థమున దానే బ్రహ్మమై యున్నాడు. ఈ హేతువుచే మహావాక్యార్థాదులకు బ్రహ్మ దూరము.

(630) 12.29. **నిత్యోదితో నిరాభాసో ద్రష్టా సాక్షీ చిదాత్మకః**

(631) 12.30. **స ఏవ విదితాదన్య స్తథైవావిదితాదపి**

(సామ; 61-మహా-అ 6)

టీ. నిత్యోదితః-**సద్రూపుడౌటచే నెల్లప్పుడును స్ఫురించువాడును;** నిరాభాసః-**అంతః కరణములేమి నాభాసస్వరూపమైన జీవత్వములేనివాడు;** ద్రష్టా-**జీవస్వరూపమున వ్యష్టిప్రపంచము జూచువాడు;** సాక్షీ-**అంతర్యామియై సమష్టి ప్రపంచమును జూచువాడు;** చిదాత్మకః-**చిద్రూపుడు;** స ఏవ-**అయాత్మే;** విదితాన్-**జ్ఞానముచే దెలియబడుదానికన్న;** అన్యః-**ఇతరమైనవాడు;** తథైవ-**అట్లే;** అవిదితాదపి-**జ్ఞానముచే నెఱుగబడనిదానికన్నను;** అన్యః-**ఇతరమైనవాడు.**

తా॥ సత్తామాత్రుడౌటచే నెల్లప్పుడు స్ఫురించువాడు. బ్రహ్మమెఱిగితినను వానికిని బ్రహ్మమెఱుగ ననువానికిని దెలియబడనివాడు (కేవల సంవిద్రూపుడౌట వలన).

ఇతి సార్థాంతిక పుంలింగస్వరూపవాక్యాని త్రిశంశత్
ఇట్లు సార్థాంతిక పుంలింగవాక్యములు ముప్పది.
ఇట్లు ద్వాదశ ప్రకరణము సమాప్తము.



మహావాక్య రత్న ప్రభావళి

13. స్త్రీలింగ స్వరూపవాక్య ప్రకరణము

(632) 13.1. అలౌకిక పరమానందలక్షణాఖండామిత తేజోరాశిః

(అథర్వ; 52-మహానారాయణ-అ 2)

టీ. అలౌకిక-**లోకసంబంధముగాని;** పరమ-**ఉత్కృష్టమైన;** ఆనంద-**ఆనందమే;** లక్షణా-**లక్షణముగాగలది;** అఖండ-**పరిపూర్ణమైనదియును;** అమిత-**మితము కానిదియునగు;** తేజోరాశిః-**తేజఃపుంజమైనది.**

తా॥ పరబ్రహ్మమయిన సంవిత్తు విషయసంబంధముకాని నిరతిశయ ప్రేమ స్వరూపమైనది. అఖండ తేజోరూపమైనది.

(633) 13.2. *భావాభావ కలావినిర్ముక్తా చిద్విద్యా బ్రహ్మసంవిత్తిః, సచ్చిదానందలహరీ మహాత్రిపురసుందరీ బహిరంతరనుప్రవిశ్య స్వయమేకైవ విభాతి*

(ఋ; 107-బహ్వృచ)

టీ. బ్రహ్మసంవిత్తిః-**బ్రహ్మస్వరూపిణియైన సంవిత్తు;** భావాభావకలావినిర్ముక్తా-**భావాభావ సంబంధములైన షోడశకళలులేనిది;** చిద్విద్యా-**జ్ఞానస్వరూపిణి;** సచ్చిదానందలహరీ-**సత్య జ్ఞానానంద ప్రవాహస్వరూపిణి;** మహాత్రిపురసుందరీ-**జాగ్రత్స్వప్న సుషుప్తులను మూడుపురములందు సత్యజ్ఞానానందస్వరూపముననున్నదియునై;** బహిరంతరను ప్రవిశ్య-**బాహ్యాంతరముల ప్రవేశించి;** స్వయం-**తనంతదాను;** ఏకైవ-**అద్వితీయమై;** విభాతి-**ప్రకాశించుచున్నది.**

తా॥ శ్రోత్రాదీంద్రియ గ్రాహ్యములైన శబ్దాదులు భావములు. మన ఆదిగ్రాహ్యములైన సంకల్పాదుల భావములు. సంవిత్తు షోడశ కలావికారములు లేక జాగ్రత్స్వప్న సుషుప్తులను మూడు పురముల సత్యజ్ఞానానంద స్వరూపమున బాహ్యాంతరములందు తనంతదాన ద్వితీయమై ప్రకాశించుచున్నది. ఆ సంవిత్తు బ్రహ్మము.

(634) 13.3. సర్వసంకల్పరహితా సర్వసంజ్ఞా వివర్జితాః

(సామ; 61-మహా-అ 5)

టీ. సర్వసంకల్పరహితా-**సమస్త సంకల్పములులేనిది;** సర్వసంజ్ఞావివర్జితా-**సమస్త సంజ్ఞలులేనిది.**

తా॥ అంతఃకరణముగాక దానికి సాక్షిరూపమున నున్నందున సంవిత్త సంకల్పములు లేనిది. నామరూపములు లేమిని సంవిత్తునకు సంజ్ఞలు లేవు. సంవిత్తని బోధకై వ్యవహరింప బడెనని తెలియవలెను.

(635) 13.4. సైషా చిదవినాశాత్మా సాత్మేత్యాది కృతాభిధా

(సామ; 61-మహా-అ 5)

టీ. సైషా-**ఆయాసంవిత్తు;** చిత్-**జ్ఞానస్వరూపమైనది;** అవినాశాత్మా-**నాశములేనిది (సద్రూపమైనది);** సా-**ఆ సంవిత్తే;** ఆత్మేత్యాది-ఆత్మేత్యాది-**ఆత్మయను మొదలైన పదములచే;** కృతా-**చేయబడిన;** అభిధా-**పేరుగలది.**

తా॥ ఆ సంవిత్తు జ్ఞానస్వరూపమైనది, నాశములేనిది. ఆ సంవిత్తే ఆత్మ, బ్రహ్మము ఈ మొదలైన పేరులు గలది.

(636) 13.5. ఆకాశశతభాగాచ్ఛాజ్ఞేషు నిష్ఫలరూపిణీ

(637) 13.6. నాస్త మేతి నచోదేతి నోత్తిష్ఠతి నతిష్ఠతి

(సామ; 61-మహా-అ 5)

టీ. ఆకాశశతభాగా-**ఆకాశమున నూరవవంతుది (మిక్కిలి సూక్ష్మమైనది);** అచ్ఛా-**స్వచ్ఛమైనది;** అజ్ఞేషు-**జ్ఞానులు కానివారియందు (మూఢులందు);** నిష్ఫలరూపిణీ-**ఫలమునిచ్చునది కానిది;** నాస్త మేతి-**నాశము బొందదు;** నచోదేతి-**ఉదయమునందదు;** నోత్తిష్ఠతి-**లేవదు;** నతిష్ఠతి-**నిలువబడదు.**

తా॥ ఆకాశమున్నను ఈ సంవిత్తు మిక్కిలి సూక్ష్మమైనది. మూఢులకు నిష్ప్రయోజనమైనది. స్వచ్ఛమైనది. కాలత్రయమందు నుత్పత్తి వినాశము లేక పరిపూర్ణమై నిశ్చలమైయున్నది.

(638) 13.7. నచయాతి నచాయాతి నచనేహ నచేహచిత్

(639) 13.8. సై షా చిదమలాకారా నిర్వికల్పా నిరాస్పదా

(సామ; 61-మహా-అ 5)

టీ. సైషా-**ఈ సంవిత్తు;** నచయాతి-**పోదు;** నచాయాతి-**రాదు;** నచనేహ-**ఇక్కడ లేనిది కాదు;** నచేహ-**ఇక్కడలేనిది;** చిత్-**స్వప్రకాశ స్వరూపమైనది;** చిదమలాకారా-**జ్ఞానమున నిర్మాలాకారమైనది;** నిర్వికల్పా-**వికల్పములేనిది;** నిరాస్పదా-**ఆధారములేనిది.**

తా॥ సంవిత్తు నిరవయమైనది గావున నొకచోటికిబోదు. ఒకచోట నుండి రాదు. సర్వ పరిపూర్ణమైనది. కావున నిక్కడనున్నది నిక్కడలేనిది యను వ్యవహారములేనిది. నిర్మలజ్ఞానరూపమైనది. సర్వాధారమైనది తనకాధారములేనిది.

(640) 13.9. మహాచిదేకై కేహాస్తి మహాసత్తేతి యోచ్యతే

(641) 13.10. నిష్కలంకా సమా శుద్ధా నిరహంకార రూపిణీ

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 5)

టీ. యా-ఏ **సంవిత్తు;** మహాసత్తేతి-**మహా సత్తయని;** ఉచ్యతే-**చెప్పబడు చున్నదో;** ఇహ-**ఈ జగమందు;** ఏకైకా-**ఒక్కటియొక్కటియై (ప్రతి దేహమందుండుటచే నొక్కటియై కన బడును);** మహాచిత్-**చిద్రూపమున (జ్ఞాన రూపమున);** అస్తి-**ఉన్నచో;** సా-**ఆసంవిత్తు;** నిష్కలంకా-**కలంకములేనిది;** సమా-**సర్వసమత్వముగలది;** శుద్ధా-**స్వచ్ఛమైనది;** నిరహంకారరూపిణీ-**అహంకారములేని స్వరూపముగలది.**

తా॥ 'సదేవసౌమ్యేద మగ్ర ఆసీత్' అను శ్రుతి ప్రకారము సృష్టికి ముందు సద్రూపమున నేతత్త్వముగలదో ఆ సత్తే ఈ జగమున నుపాధులందు చిద్రూపమున (జ్ఞానరూపమున) ప్రత్యేకమున్నట్లు కనబడుచున్నది. అదియే సంవిత్తు (తెలివి). అది యొక్కటియేగాని భిన్నముగాదు. నిష్కలంకమైనది. శుద్ధమైనది. నిరాహంకార స్వరూపమైనది.

(642) 13.11. **సకృద్విభాతా విమలా నిత్యోదయవతీ సమా**

(643) 13.12. **సాబ్రహ్మ పరమాత్మేతి నామభిః పరిగీయతే**

(అథర్వ; 70-అన్నపూర్ణ-7)

టీ. సకృద్విభాతా-**సదాది త్రివృత్తుతిలేక ప్రకాశించునది;** విమలా-**నిర్మలమైనది;** నిత్యోదయవతీ-**ఎల్లప్పుడు జిద్రూపమున స్ఫురించునది;** సమా-**సమత్వమే స్వరూపముగా గలది;** సా-**ఆ సంవిత్తే;** బ్రహ్మ-**బ్రహ్మమును;** పరమాత్మేతి-**పరమాత్మమునను;** నామభిః-**నామములచేత;** పరిగీయతే-**వర్ణించబడుచున్నది.**

తా॥ సంవిత్తే ఆత్మ బ్రహ్మము ఈ మొదలైన పేర్లచే వ్యవహరింపబడుచున్నది. స్త్రీ లింగములైన సంవిదాది శబ్దములచే బ్రహ్మము బోధింపబడుచున్నది. కావున వాక్యములు స్త్రీలింగ స్వరూపములనబడును.

ఇతి సార్థాంతిక స్త్రీలింగస్వరూపవాక్యాని త్రయోదశ

ఇట్లు సార్థాంతిక స్త్రీలింగస్వరూపవాక్యములు పదమూడు.

ఇట్లు త్రయోదశ ప్రకరణము సమాప్తము.



మహావాక్య రత్న ప్రభావళి

14. నపుంసకలింగస్వరూపవాక్య ప్రకరణము

(644) 14.1. అన్యదేవ తద్విదితాదథో అవిదితాదధి

(సామ; 2-కేన)

టీ. తత్-ఆ బ్రహ్మము; విదితాత్-**తెలియబడినదానికన్నను;** అవిదితాత్-**తెలియబడని దానికన్నను;** అన్యదేవ-**ఇతరమైనదే.**

తా॥ బ్రహ్మము తెలియబడుచున్న జాగ్రత్స్వప్న సుషుప్తి స్థితికన్నను దెలియబడని తురీయ స్థితికన్నను నన్యమైనదే. ఇట్లనుటవలన దెలియబడినది తెలియబడనిది బ్రహ్మము కాదు. తెలిసికొను తెలివియే బ్రహ్మము.

(645) 14.2. యత్తదద్రేశ్య మగ్రాహ్య మగోత్ర మవర్ణ మచక్షు శ్రోత్రం తదపాణిపాదం

(అథర్వ; 5-ముండక-ముం 1-ఖ 1)

టీ. యత్-**ఏది;** అద్రేశ్యం-**అదృశ్యమైనదియో;** అగ్రాహ్యం-**విషయమువలె గ్రహింపరానిదో;** అగోత్రం-**దేహములేమి గోత్రము లేనిదియో;** అవర్ణం-**వర్ణము లేనిదియో;** అచక్షుశ్రోత్రం-**కన్నులు చెవులు మొదలైన ఇంద్రియములు లేనిదియో;** అపాణిపాదం **-చేతులు కాళ్ళును లేనిదియో;** తత్-**అది;** తత్-**తత్పదలక్షమైన బ్రహ్మము.**

తా॥ బ్రహ్మమింద్రియముల కగోచరమైనది. వర్ణములేనిది. గోత్రములేనిది. జ్ఞానేంద్రియములు కర్మేంద్రియములు నంతఃకరణమునులేనిది. గ్రహింపశక్యముగానిది.

(646) 14.3. సదేవ సౌమ్యేదమగ్ర ఆసీ దేకమేవాద్వితీయం

(సామ; 9-ఛాందోగ్య-ప్ర 6-ఖం 2)

టీ. సౌమ్య-**సౌమ్యుడవైనయో శ్వేతకేతూ;** అగ్రే-**సృష్టికిముందు;** ఇదం-**ఈ జగత్తు;** ఏకమేవ **-ఒక్కటేయైన;** అద్వితీయం-**రెండవది లేనిదియునైన;** సదేవ-**సత్తైయే (సద్వస్తువైన బ్రహ్మమై);** అసీత్-**ఉండెను.**

తా॥ త్రాడునందు భ్రాంతిదోచిన పాముతోచకముందే త్రాడైయున్నట్లు దృష్టికి ముందీ జగత్తు సద్వస్తువై బ్రహ్మముగనున్నది. సద్వస్తువున నామరూపాత్మకమగు జగత్తు కల్పింపబడినది గాని వాస్తవముగాదనియు, నామరూపములు తోచుటయే సృష్టియనియు, నామరూపములు మిథ్యాభూతములనియు, నామరూపములు పొందుటకాధారమైన (అదిష్ఠానమయిన) సత్తే కాలత్రయాబాధ్యమైయున్నదనియు దెలియవలెను. 'ఏకమేవాద్వితీయ'మనువాక్యమున 'ఏక'

మనినందున సత్తుకు స్వగతభేదములేదనియును, 'ఏవ' అనినందున సజాతీయభేదము లేదనియును, 'అద్వితీయు' మనినందున విజాతీయు భేదము లేదనియును తెలియవలయును. స్వగతభేదమనగా – తనయందు గల భేదము. సత్తున కవయవనఖకేశరూపాదులు లేనందున స్వగత భేదము లేదు. సజాతీయభేదమనగా – తనజాతి యందున్న భేదము. ఈ సత్తువంటి మఱియొక సత్తు లేదు. కావున సజాతీయ భేదమును లేదు. విజాతీయ భేదమనగా – తనకు వ్యతిరేకమైన జాతియందుండు భేదము. సత్తునకు వ్యతిరేకమైనది లేదు కావున విజాతీయ భేదమును లేదు. సత్తనగా నున్నది, అసత్తనగా లేనిది. సత్తునకు విజాతీయ మసత్తగును. అసత్తుండుటెట్లు ? కావున సత్తునకు వ్యతిరేక మైనది లేదు. 'ఘట' మున్నది, 'పట' మున్నది యను వ్యవహారమున ననేక సత్తులున్నవని శంకతోచవచ్చును. ఉపాధిభేదమున నొకసత్తే భిన్నములుగానున్నట్లు గనబడుచున్నది. ఘటపటాద్యుపాధులద్రోయగా నుండునదొక్కటియే గాని భిన్నములు గావు. కావున సత్తువంటిది సత్తేగాని మఱియొక సత్తులేదు. అందుచే సజాతీయ భేదములేదు. వృక్షమునకు పత్రపుష్పఫలాదుల వలన స్వగత భేదమును, మఱియొక వృక్షము వలన సజాతీయ భేదమును, శిల మొదలైన దాని వలన విజాతీయ భేదమును గలుగుచున్నవి. భేదత్రయ మిట్లే సర్వత్ర తెలియవలయును. భేదత్రయముననే భేదమున్నను మిథ్యయని తెలియవలెను. దాని నీ హేతువున బ్రహ్మవిష్ణ్వాది దేవతాస్వరూపమును, మనుష్యాదికమును, జగత్తును గాలత్రయమందును బాధ్యమై మిథ్యయగుచున్నది. కొందఱి మత ప్రకారము సర్వేశ్వరుడు కరచరణాద్యవయవములు గలవాడని వాడుకొనబడు చున్నాడు. ఆ వాదము యుక్తి విరుద్ధము. అనుభవవిరుద్ధము. అట్లయిన ఈ జగత్తునకు గతియేమనిన నది యచింత్యమైన మాయా రచనాత్మకము. ఇంద్రజాలమువంటిది. మిథ్య యంతియేకాని యథార్థము కాదు. సద్వస్తువైన బ్రహ్మముకన్న నన్యమెద్దియునుయను లేనిదే.

(647) 14.4. **అస్థూల మనణ్వహ్రస్వ మదీర్ఘ మలోహిత మస్నేహ మచ్ఛాయ**
మతమోఽవాయ్వనాకాశ మసంగ మరస మగంధ మచక్షుష్క
మశ్రోత్ర మవాఙ్మఽనోతేజస్క మప్రాణ మముఖ మమాత్ర
మనంతర మబాహ్యం

(శు.య; 10–బృహదారణ్యక–అ 5)

(648) 14.5. **నిత్యం శుద్ధం బుద్ధం ముక్తం సత్యం సూక్ష్మం పరిపూర్ణం**
అద్వయానందచిన్మాత్రం పురతస్సువిభాతం

(అథర్వ; 27–నృసింహోత్తరతాపినీ–ఖం 9)

టీ. అస్థూలం–**స్థూలముకానిదియును;** అవణు–**అణువుకానిదియును;** అహ్రస్వం–**పొట్టిది కానిదియును;** అదీర్ఘం–**పొడుగు కానిదియును;** అలోహితం–**ఎఱుపు మొదలైన రంగులు**

లేనిదియు; అస్నేహం-**రాగము మొదలైనది లేనిదియును;** అచ్ఛాయం-**ఛాయకానిదియు (ఛాయయనగా ప్రతిబింబితమైన జీవుడు మొదలైనది);** అతమః-**చీకటి (అజ్ఞానము) కానిదియు;** అనాకాశం-**ఆకాశముకానిదియు;** అవాయు-**వాయువు కానిదియు;** అసంగం-**సంగములేనిదియు;** అరసం-**రసము కానిదియు (జిహ్వేంద్రియముచే గ్రహించబడనిదియు);** అగంధం-**గంధము కానిదియు; (ఘ్రాణేంద్రియముచే గ్రహించబడనిదియు);** అచక్షుష్కం-**నేత్రముగానిదియు;** అశ్రోత్రం-**శ్రవణేంద్రియము గానిదయు;** అవాఙ్మనః-**వాఙ్మనస్సులు లేనిదియు;** అతేజస్కం-**తేజస్సు కానిదియు;** అప్రాణం-**ప్రాణముకానిదియు;** ఆముఖం-**ముఖాద్యవయవములు కానిదియు;** అమాత్రం-**మాత్రముకానిదియు;** అనంతరం-**అంతరములేనిదియు;** శుద్ధం-**మాయా సంబంధములేమిని శుద్ధమైనదియు;** బుద్ధం-**బోధస్వరూపమైనదియు;** ముక్తం-**స్వత స్సిద్ధముగ ముక్తమైనదియు;** సత్యం-**కాలత్రయాబాధ్యమైనదియు;** సూక్ష్మం-**నిరవయవ మగుటచే సూక్ష్మమని వ్యవహరింపబడునదియు;** పరిపూర్ణం-**అంతటను నిండి యున్నదియు;** అద్వయానంద చిన్మాత్రం-**అద్వితీయమైన జ్ఞానానందమే స్వరూపముగా గలదియునై;** పురతః-**సృష్టికి ముందు;** సువిభాతం-**లెస్సగ ప్రకాశించు నదియునై యుండెను.**

తా॥ నామరూపాత్మకమైన సృష్టికిముందు సజాతీయ విజాతీయ స్వగత భేదములు లేనిదియై దేహేంద్రియములుగా నిదియై, దేహేంద్రియములులేనిదియై, దేహేంద్రియగ్రాహ్యమైన విషయముగా నిదియై సత్యజ్ఞానానందస్వరూపమై పరిపూర్ణమై బ్రహ్మము ప్రకాశించు చుండెను.

(649) 14.6. అవిభాత మద్వైత మచింత్య మలింగం స్వప్రకాశ మానందఘనం

(అథర్వ; 27-నృసింహోత్తరతాపినీ-ఖం 6)

టీ. అవిభాతం-**సూర్యాదులచే ప్రకాశింపబడనది;** అద్వైతం-**అద్వితీయమైనది;** అచింత్యం-**చింతింప శక్యముగానిది;** అలింగం-**చిహ్నములేనిది;** స్వప్రకాశం-**ఇతర ప్రకాశమపేక్షింపక (దీపమువలె) తన ప్రకాశముగలది;** ఆనందఘనం-**ఆనందఘనమైనది.**

తా॥ బ్రహ్మము సూర్యాదులను ప్రకాశింపచేయునుగాని యా సూర్యాదులచే ప్రకాశింపబడదు. ద్వైతమైన జగత్తులేనిది. చింతించుటకు శక్యముగానిది, ఏ లక్షణము లేనిది, స్వప్రకాశ మయినది, ఆనందఘనమైనది.

(650) 14.7. ఏతద్వ్యశబ్ద మస్పర్శ మరూప మరస మగంధ మవ్యక్తవ్య మదాతవ్య
మగంతవ్య మవిసర్జయితవ్య మనానందయితవ్య మమంతవ్య
మబోద్ధవ్య మనహంకర్తయితవ్య మప్రాణయితవ్య మనింద్రియ
మవిషయ మకరణ మలక్షణ మసంగ మగుణ మవిక్రియ మమాయ

మభయ మౌపనిషదం సువిభాతం సకృద్విభాతతం పురతోస్మా
త్సర్వస్మా త్సువిభాత మద్వయం

(అథర్వ; 27–నృసింహోత్తరతాపినీ–ఖం 9)

టీ. ఏతత్–ఈ సద్వస్తువైన బ్రహ్మము; హి–నిశ్చయముగ; అశబ్దం–**శబ్దము కానిదియు;** అస్పర్శం–**స్పర్శముకానిదియు;** అరూపం–**రూపముగానిదియు;** అరసం–**రసముగానిదియు;** అగంధం–**గంధము గానిదియు (జ్ఞానేంద్రియ పంచకమున వ్యవహరించరానిది);** అవక్తవ్యం–**చెప్పరానిదియు;** అదాతవ్యం–**ఇవ్వరానిదియు;** అగన్తవ్యం–**పోరానిదియు;** అవిసర్జయితవ్యం–**విడువరానిదియు;** అనానందయితవ్యం–**ఆనందింపరానిదియు (కర్మేంద్రియ పంచకమున వ్యవహరింపరానిది);** అప్రాణయితవ్యం–**ప్రాణముచే వ్యవహరింపరానిదియు;** అనింద్రియం–**ఇంద్రియములు కానిదియు;** అలక్షణం–**లక్షణము గానిదియు;** అసంగం–**సంగములేనిదియు;** అగుణం–**సత్త్వరజస్తమోగుణములు లేనిదియు;** అవిక్రియం–**షడ్భావవికారములు లేనిదియు;** అమాయం–**మాయలేనిదియు;** అభయం–**భయములేనిదియు;** ఔపనిషదం–**ఉపనిషత్ర్పతిపాదిత వైనదియు;** సువిభాతం–**లెస్సగ ప్రకాశించునదియు;** సకృద్విభాతం–**సదాది త్రివృత్తులు లేక ఏకాకృతిగ ప్రకాశించునదియునై;** పురతః–**సృష్టికి ముందున్నది;** అస్మాత్–**ఈ హేతువు వలన;** సర్వస్మాత్–**సమస్తమునకన్నను;** సువిభాతం–**లెస్సగ ప్రకాశించునది;** అద్వయం–**అద్వితీయమైనది.**

తా॥ ఇంద్రియములు గలదిగాక ఇంద్రియములుగాక విషయములుగాక, గుణములుగాక, గుణిగాక, షడ్భావ వికారములులేక, భేదత్రయములేక, నామరూపాత్మకమైన సృష్టికిముందు సద్వస్తువైన బ్రహ్మము ప్రకాశించుచుండెను.

(651) 14.8. అనిర్వచనీయ జ్యోతి స్సర్వవ్యాపకం నిరతిశయానందలక్షణం పరమాకాశం

(శు.య; 48–మండలబ్రాహ్మణ)

టీ. అనిర్వచనీయజ్యోతిః–**నిర్వచించుటకు శక్యముకాని జ్యోతిస్వరూపమైనది;** సర్వవ్యాపకం–**అంతట వ్యాపించి యున్నది;** నిరతిశయానందలక్షణం–**నిరతిశయానందమే చిహ్నముగా గలది (అంతకన్న నెక్కువానందములేమి నిరతిశయానందము);** పరమాకాశం–**చిదాకాశ స్వరూపమైనది.**

తా॥ వస్తు స్వరూపము ఏ విధముననైన మిగులకుండ తెలియునట్లు స్పష్టముగ చెప్పుట నిర్వచనము. ఒక వస్తువు స్వరూపము నిర్వచించిన దానికి నింక సవరణయుండరాదు. అట్లు చెప్పుటయే నిర్వచించుట. అనగా నతివ్యాప్తి అవ్యాప్తి అసంభవము అను దోషములు లేకుండ చెప్పవలయునని తాత్పర్యము. గోవెట్టిదనిన కొమ్ములు గలదియని చెప్పిన నీ

లక్షణము లక్ష్యమైన గోవునందేగాక తక్కిన జంతువులందును వర్తించును. ఇది యతివాప్తియను దోషము. నల్లనిది గోవనని తెల్లవి యెఱ్ఱని గోవులున్నందున లక్ష్యమందు లక్షణము సరిగా వర్తింపదు. ఇది యవ్యాప్తియను దోషము. కోరలుగలది గోవనిన నీ లక్షణము గోవను లక్ష్యమందు వర్తింపదు. ఇది యసంభవమనుదోషము. ఈ దోషములు లేకుండ చెప్పుట నిర్వచించుటయగును. గళకంబళము గలది గోవనిన నతివ్యాప్తి అవాప్తి అసంభవమునను దోషత్రయము గలుగదు. గళకంబళమనగా మెడక్రిందుగ వ్రేలాడుచర్మ విశేషము. ఇట్లు దోషత్రయము లేకుండ బ్రహ్మమును చెప్పలేము గావున నిర్వచనీయమనబడును. వేదాంతశాస్త్రమున మాయ యనిర్వచనీయమని చెప్పబడెను. బ్రహ్మము నట్టిదేయనిన బ్రహ్మమునకు మాయకు భేదమేమి యనిన బ్రహ్మము దృశ్యముగానిది (తెలియబడునదికాదు). ఆ హేతువుచే ననిర్వచనీయమనబడెను. వాస్తవముగ మాయయే యనిర్వచనీయమైనది. బ్రహ్మము సత్యజ్ఞానానంద స్వరూపమైనది.

(652) 14.9. **తద్బ్రహ్మతాపత్రయాతీతం షట్కోశవినిర్ముక్తం షడూర్మివర్జితం**
పంచకోశాతీతం షడ్భావవికారశూన్యం ఏవమాది సర్వవిలక్షణం
నిర్గుణం నిరుపప్లవం జ్యోతిరాభ్యంతరం సర్వమాయాతీతం
ప్రత్యగేకరస మద్వితీయం

(ఋ; 57-ముద్గల)

టీ. తద్బ్రహ్మ-**ఆ బ్రహ్మము;** తాపత్రయాతీతం-**తాపత్రయతిక్రమించినది (లేనిది);** షట్కోశవినిర్ముక్తం-**స్థూలదేహాంశములయిన యారుకోశములు లేనిది;** షడూర్మివర్జితం-**ఊర్ములారును లేనిది;** పంచకోశాతీతం-**పంచకోశముల నతిక్రమించినది (కానిది);** షడ్భావవవికార శూన్యం-**ఆరుభావ వికారములు లేనిది;** ఏవమాది-సర్వవిలక్షణం-**ఈ మొదలైన సమస్తమైన వానికి వేరైనది. వానిలక్షణములు కలదిగాదు;** నిర్గుణం-**త్రిగుణములు లేనిది;** నిరుపప్లవం-**ఉపద్రవములేనిది;** అభ్యంతరం- **అంతర్బాహ్యము లందుండు;** జ్యోతిః-**ప్రకాశ స్వరూపము;** సర్వమాయాతీతం-**శుద్ధసత్వమలిన సత్వములను భేదములనుండు మాయ నతిక్రమించినది;** ప్రత్యగేకరసం-**ప్రత్యగభిన్న స్వరూపమైనది;** అద్వితీయం-**తనకంటె రెండవదిలేనిది.**

తా॥ ఆధ్యాత్మికము, ఆధిభౌతికము, ఆధిదైవికము-తాపత్రయము. తన శరీర రోగాదుల వలన గలిగిన తాపము ఆధ్యాత్మిక మనబడును. తన భార్యాపుత్రాదికముకు గలిగిన తాపమునకు తాను తపించుట ఆధిభౌతికము. పిడుగు మొదలైన వానివలన దైవికముగా గలిగినది ఆధిదైవికము. ఆధ్యాత్మికము భాహ్యమనియు అంతరమనియు రెండు విధములు. త్వఙ్మాంసరుధిరమజ్జాస్థి స్నాయువులు షట్కోశములు. జనన మరణములు, క్షుత్పిపాసలు, శోక మోహములు, షడూర్ములు, అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయా నందమయములు పంచకోశములు. అస్తి (దృశ్యపదార్థమున్నది) జాయతే (పుట్టుచున్నది)

వర్థతే (ఆ రూపమున పెరుగుచున్నది) పరిణమతే (మఱియొక రూపమును బొందు చున్నది) అపక్షీయతే (క్షీణించుచున్నది) వినశ్యతి (నశించుచున్నది) - ఇవి షడ్భావ వికారములు. వీనికి విలక్షణము బ్రహ్మము. బ్రహ్మమే నిర్గుణమైనది. నిస్సంకల్ప మైనదగుటచే నిరుపద్రవమైనది. అంతర్బాహ్యముల చిద్రూపముననున్నది. సమస్త మాయాభేదముల కతీతమైనది. ప్రత్యగాత్మ స్వరూపమైనది. అద్వితీయమైనది.

(653) 14.10. తజ్జ్యోతి రేక మద్వితీయం సర్వకల్పనాతీతం ధ్రువ మక్షర మేకం సదాచకాస్తి సచ్చిదానందం

టీ. తత్-ఆ **బ్రహ్మము;** జ్యోతిః-**ప్రకాశస్వరూపమైనదియు;** ఏకం-**స్వగత సజాతీయాది భేదములు లేనిదియు;** అద్వితీయం-**విజాతీయ భేదములేనిదియు;** సర్వకల్పనాతీతం-**సమస్తకల్పనలకు నతీతమైనదియు;** ధ్రువం-**నిశ్చయమైనదియు;** అక్షరం-**నాశము లేనిదియు;** ఏకం-**ముఖ్యమైనదియు;** సచ్చిదానందం-**సచ్చిదానంద స్వరూపమునై;** సదా-ఎల్లప్పుడు; చకాస్తి-**ప్రకాశించుచున్నది.**

తా॥ బ్రహ్మము స్వప్రకాశమైనది, సత్యజ్ఞానానందస్వరూపమైనది, ప్రత్యగాత్మ రూపమున భేదత్రయములేనిది, శాశ్వతమైనది.

(654) 14.11. యత్త త్సత్యం విజ్ఞాన మానందం నిష్క్రియం నిరంజనం సర్వగతం సుసూక్ష్మం సర్వతోముఖ మనిర్దేశ్యం అమృతం నిష్కలం

(అథర్వ; 58-శాండిల్య)

టీ. సత్యం-**సద్రూపమును;** విజ్ఞానం-**చిద్రూపమును;** ఆనందం-**ఆనందరూపమును;** నిష్క్రియం-**క్రియలేనిదియు;** నిరంజనం-**నిర్దోషమైనదియు;** సర్వగతం- **సమస్తమున నున్నదియు;** సుసూక్ష్మం-**శరీరములేమి సూక్ష్మమని వ్యవహరింపబడు చున్నదియు;** సర్వతోముఖం-**అంతట ముఖములుగలదియు;** అనిర్దేశ్యం-**చెప్పుట కశక్యమైనదియు;** అమృతం-**నాశరహితమైనదియు;** నిష్కలం-**షోడశకళలు లేనిదియు;** యత్-**ఏదియో;** తత్-**అది, బ్రహ్మము.**

తా॥ సత్యజ్ఞానానంద స్వరూపమైన ప్రత్యగాత్మరూపమున బ్రహ్మమున్నదని తాత్పర్యము.

(655) 14.12. ఏక మద్వైతం నిష్కళం నిష్క్రియం శాంతం నిరతిశయ మనామయం చతుర్థం బ్రహ్మవిష్ణురుద్రాతీత మాశాస్యం

(అథర్వ; 87-భస్మజాబాల)

టీ. ఏకం-**స్వగతసజాతీయ భేదములేనిది;** అద్వైతం-**ద్వైతముగానిది;** నిష్కళం-**షోడశకళలు**

లేనిది; నిష్క్రియం-**నైష్కర్మ్యముచే పొందతగినది;** శాంతం-**శాంతమైనది;** నిరతిశయం -**తనకన్న నతిశయమైనదిలేనిది;** అనామయం-**రోగములేనిది;** చతుర్థం-**జాగ్రత్స్వప్న సుషుప్తలకు విలక్షణమైనది;** బ్రహ్మావిష్ణురుద్రాతీతం-**త్రిమూర్త్యతీతమైనది;** ఆశాస్యం-**సర్వమును శాసించునది (కోరదగినది).**

తా॥ సర్వశాసనము బ్రహ్మము. అశాస్యమనగా కోరదగినది. ధర్మార్థకామములు అనాశాస్యములు (కోరదగినవి కానివి). మోక్షము కోరదగినది. మోక్షమనగా బ్రహ్మము గావున, బ్రహ్మము ఆశాస్యమని వ్యవహరింపబడుటకు సందేహము లేశమైననుండదని భావము.

(656) 14.13. అద్వయ మనాద్యంత మశేష వేదవేదాంతవేద్య మనిర్దేశ్య మనిరుక్త మప్రచ్యవ మాశాస్య మవ్యయం సర్వాధార మనాధార మనిరీక్ష్యం

(అథర్వ; 87-భస్మజాబాల-అ 2)

టీ. అద్వయం-**అద్వితీయము;** అనాద్యంతం-**ఆద్యంతములులేనిది;** అశేష వేదవేదాంత వేద్యం-**సమస్త వేదాంతములచే తెలియబడునది;** అనిర్దేశ్యం-**నిర్దేశింపశక్యము కానిది;** అనిరుక్తం-**నిశ్చయింప శక్యముగానిది;** అప్రచ్యవం-**చ్యుతములేనిది;** అశాస్యం-**సర్వమును శాసించునది;** అవ్యయం-**నాశములేనిది;** సర్వాధారం-**సమస్తమున కాధారమైనది;** అనాధారం-**తనకాధారములేనిది;** అనిరీక్ష్యం-**చూడశక్యముగానిది.**

తా॥ బ్రహ్మము సర్వమున కాధారమగుటచే ననాధారమైనది.

(657) 14.14. అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం తథాఽరసం నిత్య మగంధవచ్చ యత్

(శు.య; 108-ముక్తిక-అ 2; కృ.య; 86-యోగకుండలీ)

(కృ.య; 3-కఠ-అ 1వ 3; శు.య; 59-పైంగల-అ 3)

టీ. అశబ్దం-**శబ్దముగానిది;** అస్పర్శం-**స్పర్శముగానిది;** అరూపం-**రూపముగానిది;** అవ్యయం-**నాశము గానిది;** తథా-**అట్లు;** అరసం-**రసముగానిది;** నిత్యం-**నిత్యమైనది;** అగంధవత్-**గంధవంతముగానిది;** యత్-**ఏదియో (అది బ్రహ్మము).**

తా॥ జ్ఞానేంద్రియములచే నెరుగదగిన విషయమేదియు బ్రహ్మముకాదు.

(658) 14.15. పరం విజ్ఞానా ద్యద్వరిష్ఠం ప్రజానాం యదర్చిమ దణుభ్యోఽణుయచ్చ

(అథర్వ; 5-ముండక-ముం 2)

టీ. విజ్ఞానాత్-**విజ్ఞానశోకముకన్న;** యత్-**ఏది;** పరం-**పరమైనదో;** వరిష్ఠం-**శ్రేష్ఠమైనదో;** యత్-**ఏది;** ప్రజానాం-**ప్రజలకు;** అర్చిమత్-**పూజ్యమైనదో;** యత్-**ఏది;** అణుభ్యః-**అణువులకన్న;** అణు-**అణువైనదో (అది బ్రహ్మము).**

తా॥ విజ్ఞానమయకోశముకన్న పరమైనదియును శ్రేష్ఠమైనదియునై ముముక్షువులకు పూజ్యమై బ్రహ్మమున్నది.

(659) 14.16. బృహచ్చ యద్దివ్య మచింత్యరూపం సూక్ష్మాచ్చ తత్సూక్ష్మతరం విభాతి

(అథర్వ; 5-ముండక-ముం 3; ఖం 1)

టీ. యత్-**ఏది;** బృహచ్చ-**మిక్కిలి గొప్పదియో;** దివ్యం-**ప్రకాశరూపమైనదియో;** అచింత్య రూపం-**చింతింపశక్యముగానిదో;** సూక్ష్మాచ్చ-**సూక్ష్మమైన పరమాణువుకన్నను;** సూక్ష్మతరం-**మిక్కిలి సూక్ష్మమై;** విభాతి-**ప్రకాశించుచున్నదో;** తత్-**అది బ్రహ్మము.**

తా॥ బ్రహ్మమనంతమైనది. యచింత్యమైన స్వరూపముగలది.

(660) 14.17. ఏతద్జ్ఞేయం నిత్యమే వాత్మసంస్థం నాతఃపరం వేదితవ్యం హి కించిత్

(అథర్వ; 43-నారదపరివ్రాజక; శు.య; 14-శ్వేతాశ్వతర)

టీ. ఏతత్-**ఈ బ్రహ్మము;** జ్ఞేయం-**తెలిసికొనదగినది;** నిత్యమేవ-**నాశములేనిదియే;** ఆత్మసంస్థం- **తనయందేయున్నది;** అతఃపరం-**దీనికన్న నన్యము;** వేదితవ్యం-**తెలిసి కొనదగినది;** కించిత్-**మఱియొకటి కొంచమును;** నహి-**లేదు.**

తా॥ బ్రహ్మమే తెలిసికొనదగినది. దీనికన్న మరియొకటి తెలిసికొనదగినది లేదు. తనయందే తానై బ్రహ్మమున్నది. బ్రహ్మమెరుంగుటకు తీర్థాదులకుబోవబనిలేదు.

(661) 14.18. అఘోష మవ్యంజన మస్వరంచ అతాలుకంఠోష్ఠ మనాసికంచయత్

(662) 14.19. అరేఫజాత ముభయోష్మవర్జితం యదక్షరం నక్షరతే కథంచిత్

(కృ.య; 21-అమృతనాద)

టీ. అఘోషం-**ఖఛ మొదలైన ఘోషాక్షరములు కానిది;** అవ్యంజనం-**కకారాది వ్యంజనములుగానిది;** అస్వరం-**అకారాది స్వరములుకానిది;** అతాలుకంఠోష్ఠం-**ఇ చవర్గయశలు (తాలువులు) కానిది; అకవర్గహ (కంఠ్యములు) కానిది; ఉఊపఫబభమ (ఓష్ఠ్యములు) కానిది;** అనాసికం-**వర్గపంచమాక్షరములు కానిది;** అరేఫజాతం-**రేఫజాతి కానిది;** ఉభయోష్మవర్జితం-**సంయుక్తాక్షరములు శషసలుగానిది;** కథంచిత్-**ఏ విధములననైనను;** యదక్షరం-**ఏ యక్షరము;** నక్షరతే-**నశింపదో (ఆయక్షరము బ్రహ్మము).**

తా॥ ఓంకారమే యక్షరమైన పరబ్రహ్మము. ఆయోంకారము సర్వాక్షర విలక్షణమైనది.

(663) 14.20. అగోచరం మనోవాచా మవధూతాది సంప్లవం

(సామ; 29-మైత్రేయ-అ 1)

టీ. మనోవాచాం-**మనోవాక్కులకు;** అగోచరం-**తెలియబడనిది;** అవధూతాది సంప్లవం-అవధూతాది-**అవధూతాదులకు;** సంప్లవం-**సంసారసాగరమును తరింపజేయుటకు సాధనమైన యోడయైనది.**

తా।। స్పష్టము.

(664) 14.21. సత్తామాత్రప్రకాశైక ప్రకాశం భావనాతిగం
(665) 14.22. అహేయ మనుపాదేయ మసామాన్యవిశేషణం

(సామ; 29-మైత్రేయ-అ 1)

టీ. సత్తామాత్రప్రకాశైక ప్రకాశం-సత్తామాత్రప్రకాశ-**సద్రూపమైన ప్రకాశమే;** ఏక-**ముఖ్యమైన;** ప్రకాశం-**ప్రకాశముగాగలది;** భావనాతిగం-**భావనకతీతమైనది;** అహేయం-**విడువదగినది కాదు;** అనుపాదేయం-**గ్రహింపదగనిది;** అసామాన్యవిశేషణం-**సామాన్యమైన విశేషణములు గలది కాదు.**

తా।। ఏ విధమైన విశేషములను చెప్పుట కశక్యమైనది బ్రహ్మము. బ్రహ్మమిట్టిదని చెప్పుటకు విశేషణములు లేవు. కేవల నిర్విశేషణమయినది (విశేష్య స్వరూపమైనది).

(666) 14.23. ధ్రువం స్తిమితగంభీరం నతేజో నతమస్తతం

(సామ; 29-మైత్రేయ-అ 1)

(667) 14.24. నిష్కలం నిర్మలం శాంతం సర్వాతీతం నిరామయం

(కృ.య; 41-యోగతత్త్వ)

టీ. ధ్రువం-**నిశ్చయమైనది;** స్తిమితగంభీరం-**శాంతముతో గూడిన గాంభీర్యముగలది;** నతేజః-**తేజస్సు కానిది;** నతమః-**చీకటికానిది;** తతం-**పరిపూర్ణమైనది;** నిష్కలం-**షోడశ కళలు లేనిది;** నిర్మలం-**స్వచ్ఛమైనది;** శాంతం-**శాంతమైనది;** సర్వాతీతం-**సమస్త దృశ్యములకు నతీతమైనది;** నిరామయం-**రోగహీనమైనది.**

తా।। బ్రహ్మము ఉష్ణస్పర్శగల తేజస్సుకానిది. ఆ లోకాభావమగు చీకటి కాదు. నిష్కళమైనది శాంతమైన గంభీర స్వరూపమైనది (తరంగహీన సముద్రము చందమున నిశ్చలమై గంభీరమైయున్నది.)

(668) 14.25. నశూన్యం నాపిచాకారి నదృశ్యం నాపిదర్శనం
(669) 14.26. చిన్మాత్రం చైత్యరహితం అనంత మజరం శివం

(సామ; 61-మహా-అ 2)

టీ. నశూన్యం-**శూన్యముకానిది;** ఆకారి-**ఆకారముగలది;** న-**కాదు;** నదృశ్యం-**దృశ్యముకాదు;**

దర్శనం-**చూచుటయును;** న-**కాదు;** చిన్మాత్రం-**జ్ఞానమాత్రమైనది;** చైత్యరహితం-**చిత్తవృత్తులు లేనిది;** అనంతం-**అంతములేనిది;** అజరం-**ముదిమిలేనిది;** శివం-**మంగళ స్వరూపమైనది.**

తా॥ బ్రహ్మము దర్శనముకానిది. దృశ్యము కానిది. చిన్మాత్రమైనది. ఆకారము గలది కాదు. శూన్యమైనది కాదు.

(670) 14.27. చైతన్యానుపాతరహితం సామాన్యేనచ సర్వగం

(671) 14.28. అనామయ మనాభావం అనామక మకారణం

(సామ; 61-మహో-అ 5)

టీ. చైతన్యానుపాతరహితం-**చిత్తవృత్తులతో సంబంధములేనిది;** సామాన్యేనచ-**సామాన్యముగ;** సర్వగం-**అంతటనున్నది;** అనామయం-**రోగము లేనిది;** అనాభాసం-**ఆభాసములేనిది;** అనామకం-**పేరులేనిది;** అకారణం-**తనకు హేతువులేనిది.**

తా॥ లేనిది యున్నట్లు కనబడుట యాభాసము. బ్రహ్మము నామరూపములేనిది. సర్వవ్యాపకమైనది. తనకు నితరమెద్దియు కారణములేనిది. స్వయముగానున్నది. సర్వకారణమైనది.

(672) 14.29. మనోవచోభి రగ్రాహ్యం పూర్ణాత్పూర్ణం సుఖాత్సుఖం

(673) 14.30. ద్రష్టృదర్శనదృశ్యాది వర్జితం తదిదం పదం

(సామ; 61-మహో-అ 5)

టీ. మనోవచోభిః-**మనోవాక్కులచే;** అగ్రాహ్యం-**గ్రహింపబడనిది;** పూర్ణాత్-**పూర్ణముకన్నను;** పూర్ణం-**పూర్ణమైనది;** సుఖాత్-**సుఖముకన్నను;** సుఖం-**సుఖమైనది;** ద్రష్టృదర్శనదృశ్యాది వర్జితం-**చూచువాడు చూపు చూడబడునది యను త్రిపుటి లేనిదియునైన;** ఇదంపదం-**ఈ స్థానము (అనగా నిట్టి స్థితి);** తత్-**ఆ బ్రహ్మము.**

తా॥ బ్రహ్మము పూర్ణమైన యాకాశము కన్న పూర్ణమైనది. సుఖమని యెంచబడు విషయానుభవముకన్న సుఖమైనది. ద్రష్టృదర్శన దృశ్యములను త్రిపుటిలేనిది. అగ్రాహ్యమైనది.

(674) 14.31. శుద్ధం సూక్ష్మం నిరాకారం నిర్వికారం నిరంజనం

(675) 14.32. అప్రమాణ మనిర్దేశ్యం అప్రమేయ మతీంద్రియం

(కృయ.; 63-యోగశిఖ-అ 2-3)

టీ. శుద్ధం-**శుద్ధమైనది;** సూక్ష్మం-**సూక్ష్మమని వ్యవహరింపబడుచున్నది;** నిరాకారం-**ఆకారము**

లేనిది; నిర్వికారం-**వికారములేనిది;** నిరంజనం-**నిర్దోషమైనది;** అప్రమాణం-**ప్రమాతృ గోచరమగు ప్రమాణముగానిది;** అనిర్దేశ్యం-**నిర్దేశింపబడనిది;** అప్రమేయం-**ప్రమాణ గోచరమగు ప్రమేయముకానిది;** అతీంద్రియం-**ఇంద్రియాతీతమైనది.**

తా॥ స్వాధిష్ఠానబుద్ధిస్థచిదాభాసుడు ప్రమాతయనబడును. కూటస్థ సహితమైన బుద్ధితోగూడిన జీవుడు ప్రమాతయని యర్థము. ప్రమాత వలన ప్రమాణము పుట్టుచున్నది. సాభాసాంతఃకరణవృత్తి ప్రమాణము. జీవునితో గూడిన మనోవృత్తి ప్రమాణమని యర్థము. ఈ ప్రమాణము వలన ప్రమేయము తెలియబడుచున్నది. ప్రమేయమనగా ఘటాది విషయము. ప్రమేయముతో గూడుట వలన ప్రమాణమందు విషయాకృతి విషయములు ప్రమాణముననున్నవి. మనస్సే సమస్త విషయ స్వరూపమని ఈ హేతువుచే చెప్పబడెను. బ్రహ్మము ప్రమాతృ ప్రమాణ ప్రమేయములు కాదని తెలియవలయును.

(676) 14.33. నిర్లేపకం నిరపాయం కూటస్థ మచలం ధ్రువం

(కృయ.; 73-అధ్యాత్మ)

(677) 14.34. సద్ఘనం చిద్ఘనం నిత్య మానందఘన మద్వయం

(శు.య.; 73-అధ్యాత్మ)

టీ. నిర్లేపకం-**నిరంజనమైనది;** నిరపాయం-**అపాయములేనిది;** కూటస్థం-**ప్రత్యగాత్మ స్వరూపమైనది;** అచలం-**నిశ్చలమైనది;** ధ్రువం-**నిశ్చయమైనది;** సద్ఘనం-**సద్ఘనమైనది;** చిద్ఘనం-**జ్ఞానఘనమైనది;** నిత్యం-**నాశములేనిది;** ఆనందఘనం-**ఆనందఘనమైనది;** అద్వయం-**అద్వితీయమైనది.**

తా॥ బ్రహ్మము నిస్సంగమైనది. ప్రత్యగాత్మ స్వరూపమైనది. సత్యజ్ఞానానంద ఘనమైనది. అద్వితీయమైనది.

(678) 14.35. ప్రత్యగేకరసం పూర్ణం మనంతం విశ్వతోముఖం

(679) 14.36. అహేయ మనుపాదేయ మనాధేయ మనాశ్రయం

(శు.య.; 73-అధ్యాత్మ)

టీ. ప్రత్యగేకరసం-**ప్రత్యగభిన్న బ్రహ్మ స్వరూపమైనది;** పూర్ణం-**అంతట నిండియున్నది;** అనంతం-**దేశకాలవస్తు పరిచ్ఛేదము లేనిది;** విశ్వతోముఖం-**విరాడ్రూపమున నంతటముఖములు గలది;** అహేయం-**విడువదగినది;** అనుపాదేయం-**గ్రహింపరానిది;** అనాధేయం-**ఆ ధేయముకానిది (ఆధారముకలది కాదు);** అనాశ్రయం-**ఆశ్రయములేనిది (ఒక దానిని ఆశ్రయించియుండనిది).**

తా॥ పరిచ్ఛేద త్రయములేని దౌటచే బ్రహ్మమనంతమైనది. ఆశ్రయము లేనిది. ఆధారములేనిది. సర్వపరిపూర్ణమైనది. అద్వితీయమైనది.

(680) 14.37. శుద్ధం బుద్ధం సదాముక్తం అనామక మరూపకం

(కృ.య.; 37-తేజోబిందు-అ 7)

టీ. శుద్ధం-**శుద్ధమైనది;** బుద్ధం-**బోధ స్వరూపమైనది;** సదాముక్తం-**ఎల్లప్పుడును ముక్తమైనది;** అనామకం-**నామము లేనిది;** అరూపకం-**రూపము లేనిది.**

తా॥ స్పష్టము.

(681) 14.38. సంకల్పసంక్షయవశాద్గలితేతు చిత్తే
సంసార మోహమిహికా గలితా భవంతి

(682) 14.39. స్వచ్ఛంవిభాతి శరదీవ ఖమాగతాయాం
చిన్మాత్రమేక మజ మాద్య మనంత మంతం

(సామ; 61-మహా-అ 5)

టీ. సంకల్పసంక్షయవశాత్-**సంకల్పములు నశించుట వలన;** చిత్తే-**చిత్తము;** గలితేతు-**జారినదగు చుండగా;** సంసారమోహమిహికాః-**సంసార మోహమను మంచు పెల్లలు;** గలితాః-**జారినవగుచున్నవి;** శరది-**శరత్కాలము;** ఆగతయాం-**వచ్చినదౌ చుండగా;** స్వచ్ఛం-**నిర్మలమైన;** ఖమివ-**ఆకాశమువలె;** చిన్మాత్రం-**జ్ఞానమాత్రమును;** ఏకం-**ఒక్కటియును;** అజం-**పుట్టువులేనిదియును;** అద్యం-**సమస్తమునంతయును;** అంతం-**సర్వమునంతము చేయునదియును (అన్నిటిని అతిక్రమించి యుండు నదియును) అగు బ్రహ్మము;** విభాతి-**ప్రకాశించుచున్నది.**

తా॥ మంచు నశింపగా నాకాశము స్వచ్ఛమైనట్లు సంకల్పములతో గూడిన మనస్సు నశించుచుంగా నిర్మలమైన సత్యజ్ఞానానంద స్వరూపమగు బ్రహ్మము ప్రకాశించు చుండును.

ఇతి సార్థాంతిక నపుంసకస్త్రీలింగస్వరూపవాక్యా న్యేకోనచత్వారింశత్

ఇట్లు సార్థాంతిక నపుంసకలింగస్వరూపవాక్యములు ముప్పదితొమ్మిది.

ఇట్లు చతుర్దశ ప్రకరణము సమాప్తము.

మహావాక్య రత్న ప్రభావళి

15. ఆత్మ స్వరూపవాక్య ప్రకరణము

(683) 15.1. ***ఆకాశోహవై నామ నామరూపయోర్నిర్వహితా తే***
యదంతరా తద్బ్రహ్మ తదమృతం స ఆత్మా
(సామ; ఛాందోగ్య-ప్ర 8-ఖం 14)

టీ. ఆకాశోహవై నామ-**ఆకాశమెట్టిదనిన;** నామరూపయోర్నిర్వహితా-**నామరూపములను నిర్వహించునదియగును;** తే-**ఆ నామరూపములను;** యత్-**ఏది;** అంతరా-**అంతర మగునట్లుచేయునో;** తత్-**అది;** బ్రహ్మ-**బ్రహ్మము;** అమృతం-**నాశములేనిది;** సఃఆత్మ-**అది యాత్మ.**

తా॥ శబ్దగుణమును కలిగియున్నందున ఆకాశమును రూపముగల భూతమువలె వ్యవహరింపబడుచున్నది. ఆ కారణమున నామరూపములు ఆకారము గల ఆకాశము మాయాకార్యమే. బ్రహ్మము నిర్గుణము కావున నామరూపములు లేనిది.

(684) 15.2. **యదిదం సర్వం యదయమాత్మా**
(అథర్వ; 27-నృసింహోత్తరతాపినీ; శు.య; 10-బృహదారణ్యక-అ 4-బ్రా 4; అ 6-బ్రా 5; శు.య; 48-మండల బ్రాహ్మణ)

టీ. యత్-**ఏది;** ఇదంసర్వం-**ఈ సర్వమో (అది);** అయమాత్మా-**ఈ ఆత్మయే.**

తా॥ వివర్త రూపముగా నేది ఈ జగత్తుగా గనబడుచున్నదో యదియే ఈ ప్రత్యగాత్మ స్వరూపముననున్నది.

(685) 15.3. **చిదేకరసో హ్యయమాత్మా**
(686) 15.4. **ఓతో హ్యయమాత్మా**
(అథర్వ; 27-నృసింహోత్తరతాపినీ)

టీ. అయమాత్మా-**ఈ యాత్మ;** చిదేకరసః హి-**చిదేకరసమైనవాడు;** అయమాత్మా-**ఈ యాత్మ;** ఓతః-**పొడువు మొదలైన వాని స్వరూపమైనవాడు;** హి-**నిశ్చయము.**

తా॥ స్పష్టము.

(687) 15.5. **అనుజ్ఞాతా హ్యయమాత్మా**
(688) 15.6. **హ్యనుజ్ఞైకరసోఽ హ్యమమాత్మా**
(అథర్వ; 27-నృసింహోత్తరతాపినీ)

టీ. అయమాత్మా-**ఈ యాత్మ;** అనుజ్ఞాతాహి-**అనుజ్ఞనిచ్చువాడు;** అయమాత్మా-**ఈ యాత్మ;** అనుజ్ఞైకరసఃహి-**అనుజ్ఞాస్వరూపుడు.**

తా॥ ఆజ్ఞ యిచ్చువాడు ఆజ్ఞయు నాత్మయేయని తాత్పర్యము.

(689) 15.7. అవికల్పో హ్యయమాత్మా
(అథర్వ; 27-నృసింహోత్తరతాపినీ)

(690) 15.8. దేహాదేః పరతరత్వా ద్బ్రహ్మైవ పరమాత్మా
(శు.య; 34-నిరాలంబ)

టీ. అయమాత్మా-**ఈ యాత్మ;** అవికల్పఃహి-**నిర్వికల్పుడు;** దేహాదేః-**దేహేంద్రియాదికమునకు,** పరతరత్వాత్-**పరముడగుట వలన;** పరమాత్మా-**పరమాత్మయనబడును;** బ్రహ్మైవ-**ఆ పరమాత్మ బ్రహ్మమే.**

తా॥ ఆత్మ నిర్వికల్పుడు. దేహేంద్రియాదులకు పరుడౌటచే పరమాత్మయనబడును. ఆ పరమాత్మయే బ్రహ్మము.

(691) 15.9. అఖండైకరసోఽ హ్యయమాత్మా

(692) 15.10. నిర్గుణ స్సాక్షీభూతో నిష్క్రియో నిరవయవోఽ యమాత్మా
(అథర్వ; 76-ఆత్మ)

టీ. అయమాత్మా-**ఈ యాత్మ;** అఖండైకరసఃహి-**అఖండానందస్వరూపుడు;** నిర్గుణః-**గుణ రహితుడు;** సాక్షీభూతం-**బుద్ధివృత్తులకు సాక్షియైనవాడు;** అయమాత్మా-**ఈయాత్మ;** నిష్క్రియః-**క్రియలేనివాడు (నైష్కర్మ్యమున బొందదగినవాడు);** నిరవయవః-**స్వగత భేదము లేనివాడు.**

తా॥ ఆత్మ స్వగతభేదములేక ఏకాకృతిగలవాడు. పశుపక్షి మనుష్య దేవతాదులకున్నట్లు శరీరములేనివాడు. సర్వేంద్రియసాక్షి. అఖండానందరూపుడు.

(693) 15.11. విరజః పర ఆకాశా దజ ఆత్మా మహాన్ ధ్రువః
(శు.య; 10-బృహదారణ్యక-అ 6-బ్రా 4)

టీ. ఆత్మ-**ఆత్మా;** విరజః-**రజోగుణము లేనివాడు;** ఆకాశాత్-**ఆకాశముకన్నను;** పరః-**పరుడు;** మహాన్-**గొప్పవాడు;** ధ్రువః-**నిశ్చయమైనవాడు;** అజః-**పుట్టువులేనివాడు.**

తా॥ ఆత్మ పరిశుద్ధుడు, పుట్టువులేనివాడు, ఆకాశతత్త్వముకన్న పరమైనవాడు.

(694) 15.12. ఏకోదేవ స్సర్వభూతేషు గూఢ స్సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా
(కృ.య; 14-శ్వేతాశ్వతర; కృ.య; 11-బ్రహ్మ)

టీ. ఏకః-**ఒక్కడను;** దేవః-**దేవుడును;** సర్వభూతేషు-**సమస్త భూతములందు;** గూఢః-**పైకిస్ఫురింపక కూటస్థ స్వరూపముగనున్నవాడు;** సర్వవ్యాపీ-**సర్వవ్యాపకుడు;** సర్వభూతాంతరాత్మా-**సమస్త భూతములకు అంతర్యామియైన ఈశ్వరుడు.**

తా॥ ఆత్మయే దేవుడు. సమస్త భూతములందు ప్రత్యగాత్మ స్వరూపమున గూఢముగనున్నవాడు. కూటస్థ జీవుల కన్యోన్యాధ్యాసముగలిగినందున కూటస్థుడు గూఢముగనున్నవాడు. జీవుడు పైకి గనబడుచున్నాడు. ఆత్మయే యంతర్యామిగనున్నవాడు.

(695) 15.13. నిశ్శబ్దం పరమం బ్రహ్మ పరమాత్మా సమీయతే
(ఋ; 38-నాదబిందు)

(696) 15.14. సకలే నిష్కళే భావే సర్వత్రాత్మా వ్యవస్థితః
(కృ.య; 39-ధ్యానబిందు)

టీ. ఆత్మా-**ఆత్మ;** నిశ్శబ్దం-**శబ్దములేనిదియు;** పరమం-**ఉత్కృష్టమైనదియు;** బ్రహ్మ-**పరబ్రహ్మమనియు;** పరమాత్మా-**పరమాత్మయనియు;** సమీయతే-**చెప్పబడుచున్నది;** సకలేభావే-**షోడశకళాయుతమైన;** ఇంద్రియమనః-**ప్రచారసమయమందు;** నిష్కళే-**కళారహితమైన తురీయమందు;** సర్వత్ర-**అంతట;** వ్యవస్థితః-**అంతట;** వ్యవస్థితః-**ఆత్మయున్నది.**

తా॥ ఆత్మ నిర్విషయము గావున నిశ్శబ్దమనబడును. శబ్దములేకున్న తక్కిన స్పర్శరూపరసగంధములును నుండవు. భూమియందు శబ్దస్పర్శరూపరసగంధములును, జలమునందు గంధేతరములయిన నాలుగు విషయములను, అగ్నియందు రస గంధేతరములైన మూడు విషయములును, వాయువునందు రూపరసగంధేతరములైన రెండు విషయములును, ఆకాశమున నొక్క శబ్దమునునున్నవి. ఆత్మయందు శబ్దమునూ లేదు గావున ఆత్మ నిర్విషయమనబడును. అదియే బ్రహ్మమనియు పరమాత్మయనియు చెప్పబడును. ఆ యాత్మ జాగ్రత్స్వప్న సుషుప్తి తురీయములయందునున్నది.

(697) 15.15. సర్వదా సర్వకృత్సర్వః పరమాత్మే త్యుదాహృతః
(సామ; 61-మహా-అ 4)

(698) 15.16. అనాద్యంతోఽవభాసాత్మా పరమాత్మేహ విద్యతే
(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 2)

టీ. సర్వదా-**ఎల్లప్పుడు;** సర్వకృత్-**సర్వమునుచేయువాడు;** సర్వః-**సర్వ స్వరూపుడు;** పరమాత్మేతి-**పరమాత్మయని;** ఉదాహృతః-**చెప్పబడెను;** అనాద్యంతః-**ఆద్యంతములు లేని;** పరమాత్మ-**పరమాత్మయే;** ఇహ-**ఈ లోకమందు (ఈ దేహమునందు);** అవభాసాత్మా-**జీవాత్మయై;** విద్యతే-**కనబడుచున్నాడు.**

తా॥ పరమాత్మయైన కూటస్థుడే యంతఃకరణోపాధిని ప్రతిబింబించి జీవుడుగా నున్నాడు.

(699) 15.17. నిత్య స్సర్వగతో హ్యాత్మా కూటస్థో దోషవర్జితః
(సామ; 90-దర్శన-ఖం 10; అథర్వ; 70-అన్నపూర్ణ-అ 5)
(700) 15.18. తత్పరః పరమాత్మాచ శ్రీరామః పురుషోత్తమః
(శు.య; 91-తారసార)

టీ. ఆత్మా-**ఆత్మ;** నిత్యః-నాశములేనివాడు; సర్వగతః హి-అంతటనున్నవాడు; దోషవర్జితః-**దోషమేమియు లేనివాడు;** కూటస్థః-**ప్రత్యగాత్మ;** తత్పరః-**తత్పదవాచ్యమైన ఈశ్వరునికిపరుడు కావున;** పరమాత్మా-**పరమాత్మ;** శ్రీరామః-**బ్రహ్మవిద్యయందు క్రీడించువాడు (శ్రీరాముడు);** పురుషోత్తమః-**పురుషుడైన హిరణ్యగర్భునికన్న నుత్తముడు.**

తా॥ ఆత్మయే పరమాత్మయనియు కూటస్థుడనియు పురుషోత్తముడనియు చెప్పబడును. భగవద్గీతలో 15వ అధ్యాయములో 'ద్వానిమౌ పురుషౌ లోకే' అను 16 శ్లోకము మొదలుగ 4 శ్లోకముల వలన పురుషోత్తముడు సర్వభూతములు కూటస్థుడు అను నిద్దరు పురుషులకంటే అన్యుడైన పరమాత్మయని కనబడుచున్నది. హిరణ్య గర్భునికంటె నన్యుడను నర్థము కనబడదు.

(701) 15.19. సర్వకారణకార్యాత్మా కార్యకారణవర్జితః
(702) 15.20. సర్వాతీతస్వభావాత్మా నాదాంత ర్జ్యోతిరేవ సః
(కృ.య; 37-తేజోబిందు-అ 5)

టీ. సః-**ఆయాత్మ;** సర్వకారణకార్యాత్మా-**సమస్త కారణ కార్యస్వరూపుడు;** కార్యకారణ వర్జితః-**కార్య కారణధర్మములు లేననివాడు;** సర్వాతీతస్వభావాత్మా-**సమస్తము నతిక్రమించు స్వభావముగలవాడు;** నాదాంతర్జ్యోతిరేవ-**నాదాంతమందు ప్రకాశించువాడు.**

తా॥ ఆత్మయైన బ్రహ్మమే మాయాభేదములైన యుపాధులను బూని కారణస్వరూపుడైన ఈశ్వరుడుగను కార్యస్వరూపమైన జగత్తుగను దోచుచున్నది. ఉపాధినాశమున కార్యకారణధర్మములు లేనిది సమస్తమునకు నతీతమైనది.

(703) 15.21. నిర్వికల్పస్వరూపాత్మా సవికల్పవివర్జితః
(704) 15.22. సదా సమాధిశూన్యాత్మా ఆదిమధ్యాంతవర్జితః
(కృ.య; 37-తేజోబిందు-అ 4)

టీ. నిర్వికల్పస్వరూపాత్మా-**నిర్వికల్పస్వరూపుడైన యాత్మ;** సవికల్ప వివర్జితః-**వికల్పము లేనివాడు;** సదా-**ఎల్లప్పుడును;** సమాధిశూన్యాతా-**సమాధిలేనివాడు;** ఆదిమధ్యాంత వర్జితః-**ఆదిమధ్యాంతములు లేనివాడు.**

తా॥ ఆత్మ నిర్వికల్పుడుగాని సవికల్పుడు గాడు. అవస్థాత్రయములేనివాడు. కావున సమాధిలేనివాడు. అవస్థాత్రయమున్నందున సమాధి వ్యవహరింపబడుచున్నది. అవస్థాత్రయములేకుండిన నిత్యము ఎప్పుడు సమాధియే అయినను నట్టి పేరుచే వ్యవహరింపబడదు. సమాధికన్న నితరములేదు గావున నిట్టిదట్టిదని చెప్ప శక్యము గాని కేవల సచ్చిదానంద పరబ్రహ్మము ప్రకాశించుచున్నది.

(705) 15.23. **ప్రజ్ఞానవాచ్యహీనాత్మా అహం బ్రహ్మాస్మివర్జితః**
(706) 15.24. **తత్త్వమస్యాదిహీనాత్మా అయమాత్మా వివర్జితః**
(కృ.య; 37-తేజోబిందు-అ 4)

టీ. ప్రజ్ఞావాచ్యహీనాత్మా-**ఆత్మ ప్రజ్ఞానమను శబ్దముచే చెప్పబడువాడు కాడు (అంతఃకరణవృత్తులతో గూడి ఇంద్రియముల ద్వారమున విషయముల నెరుంగనిది ప్రజ్ఞానము. పరమార్థమున నంతఃకరణములు ఇంద్రియములు మిథ్యలగుటచే తెలిసికొనుట యుండదు. కావున ప్రజ్ఞాననామమున కవకాశములేదు. బోధకొరకు ప్రజ్ఞానము బ్రహ్మయని చెప్పబడెను. వాస్తవమున నేపేరును లేదు. ఉపాధులను బట్టి యాత్మకు బోధార్థము ఆయా పేరులు గలిగెను. అట్లే తక్కిన వాక్యములకు నూహింప వలెను).** అహంబ్రహ్మాస్మివర్జితః-**అహం బ్రహ్మాస్మియను వాక్యమునకు వాచ్యుడుగాడు;** తత్త్వమస్యాదిహీనాత్మా-**తత్త్వమసి యను వాక్యమునకు వాచ్యుడుగాడు;** అయమాత్మా వివర్జితః-**'అయమాత్మా'యను దానికి వాచ్యుడుగాడు.**

తా॥ స్పష్టము.

(707) 15.25. **ఓంకారవాచ్యహీనాత్మా సర్వవాచ్యవివర్జితః**
(708) 15.26. **సర్వత్రపూర్ణ రూపాత్మా విశ్వాత్మా విశ్వహీనకః**
(కృ.య; 37-తేజోబిందు-అ 4)

టీ. ఓంకారవాచ్యహీనాత్మా-**ఓంకారవాచ్యుడుగాడు;** సర్వవాచ్యవివర్జితః-**ఏ శబ్దమునకును వాచ్యుడుగాడు;** సర్వత్రపూర్ణరూపాత్మా-**తనయందు కల్పింపబడిన మాయాకార్యమైన జగత్తున నిండియున్నవాడు;** విశ్వాత్మా-**సమస్తమునకును ఆత్మయైనవాడు;** విశ్వ హీనకః-**మాయాతిరోభావమున తత్కార్యమైన జగత్తులేనివాడు.**

తా॥ ఆత్మస్వరూపమును తెలియజేయు శబ్దములు లేవనియు, నా శబ్దములకు ఆత్మవాచ్యము గాదనియు, కేవలానుభవ వేద్యమైన స్వరూము గలదనియు తాత్పర్యము.

(709) 15.27. శుద్ధచైతన్యరూపాత్మా సర్వసిద్ధివివర్జితః
(710) 15.28. శూన్యాత్మా సూక్ష్మరూపాత్మా సర్వత్రాత్మావశేషకః
(కృ.య; 37-తేజోబిందు)

టీ. ఆత్మా-**ఆత్మ;** శుద్ధచైతన్యరూపాత్మా-**శుద్ధచైతన్యస్వరూపమైనది (ఉపాధి రహితమైన చైతన్యము);** సర్వసిద్ధివివర్జితః-**అణిమాద్యష్టసిద్ధుల వికారములేనిది;** శూన్యాత్మా-**మాయా వికారము లేమియులేనిది;** సూక్ష్మరూపాత్మా-**శరీరములేమి సూక్ష్మముగ నున్నట్లు వ్యవహరింపబడునది;** సర్వత్ర-**అంతటను;** అవశేషకః-**మిగిలియుండునది.**

తా॥ సర్వోపాధివిరహితమైన చైతన్యము శుద్ధచైతన్య మనబడును. అదియే శుద్ధమనియు వ్యవహరింప బడును. నేతినేతి వాక్యముల సమస్తము నిషేధింపగ నాత్మయే శేషించును.

(711) 15.29. ఆనందాత్మా ప్రియోహ్యాత్మా మోక్షాత్మా బంధవర్జితః
(712) 15.30. సత్తామాత్రస్వరూపాత్మా నాన్యత్కించి జ్జగద్భయం
(కృ.య; 37-తేజోబిందు)

టీ. ఆనందాత్మా-**ఆనందస్వరూపమైనది;** ప్రియఃహి-**ప్రేమస్వరూపమైనది;** మోక్షాత్మా-**మోక్ష స్వరూపమైనది;** బంధవర్జితః-**అవిద్యాబంధములేనిది;** సత్తామాత్ర స్వరూపాత్మా-**సత్తయే స్వరూపముగాగలది;** అన్యత్-**ఆత్మకన్న నితరమైనదగు;** జగద్భయం-**మిథ్యయగు జగద్భయము;** కించిత్-**కొంచెమును;** న-**లేదు.**

తా॥ ఆత్మ నిత్యముక్త స్వరూపమైనది. అవిద్యాబంధములేనిది. సత్తామాత్రమైనది. నిరతిశయ ప్రేమ స్వరూపమైనది.

(713) 15.31. సాక్ష్యసాక్షివిహీనాత్మా కించిత్కించి న్నకించన
(714) 15.32. ముక్తాముక్త స్వరూపాత్మా ముక్తాముక్త వివర్జితః
(కృ.య; 37-తేజోబిందు-అ 4)

టీ. సాక్ష్యసాక్షి విహీనాత్మా-**సాక్ష్యత్వమును సాక్షియులేనిది;** కించన-**కొంచమును;** కించిత్కించిత్-**కొంచము కొంచమును (ఈ దేహమందు కొంచము నాదేహమందు కొంచముగ నుండునది);** న-**కాదు;** ముక్తాముక్త స్వరూపాత్మా-**ముక్త స్వరూపమైనది. అముక్తస్వరూపమైనది (విద్యచే ముక్త స్వరూపమైనది, యవిద్యచే నముక్త స్వరూపమైనది);** ముక్తాముక్త వివర్జితః-**నిరుపాధికమగుటచే ముక్తాముక్త ధర్మములు లేనిది.**

తా॥ దృశ్యములేదు గావున సాక్ష్యసాక్షి ధర్మములు లేనిది. నిరుపాధికము గావున బంధ మోక్షములు లేనిది. అవిద్యచే బంధమును పొందినట్టును నవిద్యానాశమున ముక్త మైనట్లును మూఢులకు గనబడుచున్నది.

(715) 15.33. అపరిచ్ఛిన్నరూపాత్మా అణుస్థూలాదివర్జితః

(716) 15.34. నామరూప విహీనాత్మా పరసంవిత్సుఖాత్మకః

(కృ.య; 37-తేజోబిందు)

టీ. అపరిచ్ఛిన్నరూపాత్మా-**దేశకాలవస్తు పరిచ్ఛేదము లేనిది;** అణుస్థూలాదివర్జితః-**శరీరములేదు అణుస్థూలాదులు లేనిది**; నామరూపవిహీనాత్మా-**నామరూపములులేనిది;** పరసంవిత్-**బుద్ధి వృత్తులకు పరమైన జ్ఞానస్వరూపమును;** సుఖాత్మకః-**నిరతిశయ సుఖ స్వరూపము.**

తా॥ దేశకాలవస్తుపరిచ్ఛేదములేమిచే నాత్మ యసంతమైనది. శరీరత్రయము లేమిచే నణుస్థూలాదులు లేనిది. నామరూపములులేనిది. చిద్రూపమైనది. సుఖస్వరూపమయినది.

(717) 15.35. ద్వైతాద్వైత స్వరూపాత్మా ద్వైతాద్వైతవివర్జితః

(718) 15.36. నిష్ఫలాత్మా నిర్మలాత్మా బుద్ధాత్మా పురుషాత్మకః

(కృ.య; 37-తేజోబిందు-అ 4)

టీ. ద్వైతాద్వైతస్వరూపాత్మా-**ద్వైతాద్వైత స్వరూపముగనున్నది;** ద్వైతాద్వైతవివర్జితః-**ద్వైతాద్వైతధర్మములు లేనిది;** నిష్ఫలాత్మా-**నిష్ఫలమైనది;** నిర్మలాత్మా-**మాలిన్యములేనిది;** బుద్ధాత్మా-**బోధస్వరూపమైనది;** పురుషాత్మకః-పురుష స్వరూపకమైనది-**ఈ పురుష శబ్దమునకు స్త్రీ భిన్నత్వ మర్థము కాదు.**

తా॥ అజ్ఞానికి నానాత్వమైన ద్వైతముగను తత్త్వజ్ఞానికి నభిన్నమైన ద్వైతముగను గనబడును. ఈ యవిద్యా జ్ఞానములు పరమార్థమున లేవుగాన నాత్మ ద్వైతాద్వైతములు లేనిది. ఆత్మనెఱిగిన పిదప వేరుఫలము లేదు గావున నిష్ఫలమైనది నిర్మలమైనది. శరీరములను పురములందుండుటచే పురుషుడనబడును.

(719) 15.37. ఆత్మేతిశబ్దహీనోఽయం ఆత్మశబ్దార్థవర్జితః

(720) 15.38. సచ్చిదానందహీనోఽయ ఏషైవాత్మా సనాతనః

(కృ.య; 37-తేజోబిందు)

టీ. అయం-**ఈ యాత్మ;** ఆత్మేతిశబ్దహీనః-**ఆత్మయను శబ్దములేనివాడు;** ఆత్మశబ్దార్థ వర్జితః-**ఆత్మయను శబ్దముయొక్క అర్థములేనివాడు;** యః-**ఏ ఆత్మ;** సచ్చిదానంద హీనః-**సత్యజ్ఞానానంద స్వరూపుడను వ్యవహారము లేనివాడో;** ఏషైవాత్మా- **ఈ ఆత్మయే;** సనాతనః-**అనాదిస్థిరమైనవాడు.**

తా॥ మాయాకార్యమైన జగుత్త అనృత దుఃఖస్వరూపమైయున్నది గావున జగద్వ్యతిరేకమైన యాత్మ సత్యజ్ఞానానన్దస్వరూపమని చెప్పబడెనుగాని మాయాతత్కార్యములు లేని


పరమార్థదశయందు ఆత్మ సత్యజ్ఞానానంద స్వరూపమని చెప్పుట కవకాశములేదు. అనృతజడదుఃఖమైన జగత్తెవరికి తోచునో, వారికి జగత్తు మిథ్యయనియు, నాత్మ సత్యజ్ఞానానందరూపమనియు చెప్పబడెను.

(721) 15.39. యస్యకించి ద్బహి ర్నాస్తి కించిదంతః కియచ్ఛన
(722) 15.40. యస్యలింగం ప్రపంచంవా బ్రహ్మైవాత్మా న సంశయః
(కృ.య; 37-తేజోబిందు)

టీ. యస్య-**పరిపూర్ణమైన యే యాత్మకు;** కించిత్-**కొంచెమైనను;** బహిః-**బాహ్యము;** నాస్తి-**లేదో;** కించిత్-**కొంచెమైనను;** అంతః-**లోపలి భాగమును; (నాస్తి-లేదో);** యస్య-**ఏ యాత్మకు;** కియచ్ఛ-**ఏ మాత్రమును;** లింగం-**చిహ్నమును;** ప్రపంచంవా-**ప్రపంచమును;** న-**లేవో;** ఆత్మా-**ఆయాత్మ;** బ్రహ్మైవ-**పరబ్రహ్మమే;** నసంశయః-**సందేహము లేదు.**

తా॥ ఆత్మ పరిపూర్ణము గావున అంతర్బాహ్యములు లేనిది. ఏ చిహ్నమును లేని ప్రత్యగాత్మయైన నదియే పరబ్రహ్మము. సందేహము లేదు.

ఇతి సార్థాంతికాత్మ స్వరూపవాక్యాని చత్వారింశత్.
ఇట్లు సార్థాంతిక ఆత్మస్వరూపవాక్యములు నలుబది.
ఇట్లు పంచదశ ప్రకరణము సమాప్తము.



మహావాక్య రత్న ప్రభావళి

16. సర్వ స్వరూపవాక్య ప్రకరణము

(723) 16.1. **ఓంకారఏదం సర్వం**
(సామ; ఛాందోగ్య-ప్ర 2-ఖం 23)

టీ. ఇదంసర్వం-**ఈ జగత్తు అంతయు;** ఓంకార ఏవ-**ఓంకారమే.**

తా॥ ఈశ్వర త్రయము జీవత్రయము ప్రత్యగాత్మ పరమాత్మయను భేదము మాయచే గలిగెను. ఈ యెనిమిది యంగములు, ఆకారోకారమకారార్ధ మాత్రలు చతుష్పాదములు. జాగ్రత్స్వప్న సుషుప్తులు త్రిస్థానములు, బ్రహ్మ-విష్ణు-మహేశ్వర-రుద్ర-సదాశివులను పంచదేవతలతో గూడినది జగత్తు. ఇదియే యోంకారము. దీని నెరుగువాడు బ్రాహ్మణుడు.

(724) 16.2. **స ఏవాధస్తా త్సఉపరిష్టా త్సపశ్చా త్సపురస్తా త్సదక్షిణత స్సఉత్తరతస్స ఏవేదం సర్వం**
(సామ; 9-ఛాందోగ్య-ప్ర 7-ఖం 25; అథర్వ; 58-శాండిల్య-అ 3)

టీ. సః-**ఆయోంకారమే;** అధస్తాత్-**క్రిందు భాగముననున్నది;** సః-**ఆయోంకారమే;** ఉపరిష్టాత్-**మీదుభాగముననున్నది;** సః-**ఆయోంకారమే;** పురస్తాత్-**ముందుగానున్నది;** సః-**ఆయోంకారమే;** దక్షిణతః-**కుడివైపుననున్నది;** సః-**ఆయోంకారమే;** ఉత్తరతః-**ఎడమ భాగముననున్నది;** స ఏవ-**ఆయోంకారమే;** ఇదంసర్వం-**ఈ జగత్తుంతయును.**

తా॥ ఈ జగమంతయు నోంకారమే. ఓంకారమే సర్వభాగములనున్నది.

(725) 16.3. **అహమేవాధస్తాత్ అహముపరిష్టాత్ అహంపశ్చా దహంపురస్తా దహందక్షిణతోహముత్తరత అహమేవేదం సర్వం**
(సామ; 9-ఛాందోగ్య-ప్ర 7-ఖం 25)

టీ. అహమేవ-**నేనే;** అధస్తాత్-**క్రిందుగానున్నవాడను;** అహం-**నేను;** ఉపరిష్టాత్-**మీదుగానున్నవాడను;** అహం-**నేను;** పశ్చాత్-**వెనుకగానున్నవాడను;** అహం-**నేను;** పురస్తాత్-**ముందుగనున్నవాడను;** అహం-**నేను;** దక్షిణతః-**దక్షిణముగనున్న వాడను;** అహం-**నేను;** ఉత్తరతః-**ఉత్తరముగనున్నవాడను;** అహమేవ-**నేనే;** ఇదంసర్వం-**ఈ జగమంతయు.**

తా॥ పరిపూర్ణమగు నేనే ఈ సమస్తమును.

(726) 16.4. ***ఆత్మైవాధస్తాత్ ఆత్మోపరిష్టాత్ ఆత్మాపశ్చాత్ ఆత్మాపురస్తాత్ ఆత్మాదక్షిణతః ఆత్మోత్తరతః ఆత్మైవేదం సర్వం***
(సామ; 9-ఛాందోగ్య-ప్ర 7-ఖం 27)

టీ. ఆత్మైవాధస్తాత్-**ఆత్మయే క్రిందుగానున్నది;** ఆత్మోపరిష్టాత్-**ఆత్మయే మీదుగానున్నది;** ఆత్మాపశ్చాత్-**ఆత్మయే వెనుకగానున్నది;** ఆత్మాపురస్తాత్-**ఆత్మముందుగానున్నది;** ఆత్మాదక్షిణతః-**ఆత్మయే అపసవ్యముగానున్నది;** ఆత్మా ఉత్తరతః-**ఆత్మయే సవ్యముగా నున్నది;** ఇదంసర్వం-**ఈ జగమంతయు;** ఆత్మైవ-**ఆత్మయే.**

తా॥ ఈ జగమంతయు ఆత్మ. ఆత్మకన్న నితరములేదని తాత్పర్యము.

(727) 16.5. ఆత్మైవేద మమృతమిదం బ్రహ్మైదం సర్వం

(శు.య; 19-బృహదారణ్యక-అ 4-బ్రా 5)

టీ. ఇదం-**ఈ జగమంతయు;** ఆత్మైవ-**ఆత్మయే;** ఇదం-**ఈ జగమంతయు;** అమృతం-**నాశన రహితమైన పరమాత్మయే;** ఇదంసర్వం-**ఈ జగమంతయు;** బ్రహ్మైవ-**పరబ్రహ్మమే.**

తా॥ త్రాడునందారోపింపబడిన పాము త్రాడునకు విరుద్ధమైనది యెట్లుకాదో, అట్లే సద్వస్తువున కల్పింపబడిన జగత్తు సద్వస్తువు కన్న వ్యతిరేకమైనది కాదు. మిథ్యయే.

(728) 16.6. ఏతద్బ్రహ్మైతత్సర్వం

(అథర్వ; 17-నృసింహోత్తరతాపినీ)

(729) 16.7. నారాయణ ఏ వేదం సర్వం

(కృ.య; 18-నారాయణ)

టీ. ఏతత్సర్వం-**మిథ్యారూపమైన ఈ జగమంతయు;** ఏతత్బ్రహ్మ-**పరమార్థమున సద్వస్తువైన ఈ బ్రహ్మమే;** ఇదంసర్వం-**ఈ సర్వము;** నారాయణ ఏవ-**నారాయణ స్వరూపమే (నర సంబంధమైన బుద్ధియందు సేవించుటచే నారాయణుడనబడును);** నరస్యఇదం-నారం-**నరుని సంబంధమైన యంతఃకరణము;** నారం-**నారము; ఈయంతఃకరణ;** అయనం-**స్థానము, ఎవనికోవాడు (నారాయణుడు). నరస్యఇదంనారం;** నారం అయనం యస్యసః నారాయణః-**ఇతి వృద్ధ సంవాద శ్రూయతే.**

(730) 16.8. సచ్చిదానందరూప మిదంసర్వం

(అథర్వ; 17-నృసింహోత్తరతాపినీ-ఖం 9)

(731) 16.9. సత్తామాత్రంహీదం సర్వం

(అథర్వ; 27-నృసింహోత్తరతాపినీ-ఖం 9)

టీ. ఇదంసర్వం-**ఈ జగమంతయు;** సచ్చిదానందరూపం-**జ్ఞానదృష్టిచే సత్యజ్ఞానానంద స్వరూపమైనది;** ఇదంసర్వం-**ఈ జగమంతయు;** సత్తామాత్రంహి-**సద్రూపమైనది.**

తా॥ ఆరోపితమైన జగత్తు వస్తువిచారమున మిథ్యయై యధిష్ఠాన బ్రహ్మమే యగుచున్నది. కావున సత్యమై సచ్చిదానందరూపమని చెప్పబడుచున్నది.

(732) 16.10. సత్స్వరూపమేవేదం సర్వం

(733) 16.11. స ఏవ సర్వం యద్భూతం యచ్చభవ్యం సనాతనం

(కృ.య; 12–కైవల్య)

టీ. ఇదంసర్వం–**ఈ యావత్తును;** సత్స్వరూపమేవ–**సద్రూపమే;** యద్భూతం–**ఏది అయినచో;** యచ్ఛభవ్యం–**ఏది కాదగినదో;** స ఏవ–**అదియే;** సనాతనం–**ప్రాక్తనమయినది.**

తా॥ సత్తునక అభావములేదు అసత్తునకు భావములేదు. ఉన్నది త్రికాలములందున్నదే. లేనిది కాలత్రయమందు లేనిదే. మిథ్యయనగా నంతకుముందు లేక తర్వాత స్వకాలమున నున్నట్లు గనబడునది.

(734) 16.12. స్వయం బ్రహ్మ స్వయం విష్ణు స్స్వయమింద్ర స్స్వయం శివః

(735) 16.13. స్వయంవిశ్వ మిదంసర్వం స్వస్మాదన్యం నకించన

(కృ.య; 73–అధ్యాత్మ)

టీ. స్వయం–**పరమాత్మ స్వరూపుడగు తానే;** బ్రహ్మ–**బ్రహ్మము (చతుర్ముఖుడు);** స్వయం–**తానే;** విష్ణుః–**విష్ణువు;** స్వయం–**తానే;** ఇంద్రః–**ఇంద్రుడు;** స్వయం–**తానే;** శివః–**శివుడు;** స్వయం–**తానే;** ఇదంసర్వంవిశ్వం–**ఈ సమస్తమయిన జగత్తును;** స్వస్మాత్–**సర్వ పరిపూర్ణుడగు తనకంటె;** అన్య–**ఇతరము;** కించన–**కొంచెమును;** న–**లేదు.**

తా॥ స్పష్టము.

(736) 16.14. మరుభూమౌ జలంసర్వం మరుభూమాత్రమేవ తత్

(737) 16.15. జగత్త్రయ మిదం సర్వం చిన్మాత్రం స్వవిచారతః

(కృ.య; 98–వరాహ; సామ; 61–మహా–అ 4)

టీ. మరుభూమౌ–**నీరులేని స్థలమందు (ఎండమావులందు);** సర్వం–**సమస్తమైన;** తజ్జలం–**(ఆరోపింపబడిన) ఆనీరు;** మరుభూమాత్రమమేవ–**ఎండమావి మాత్రమే; (కాని, నీరుకాదు);** ఇదంసర్వం–**ఈ సమస్తమైన;** జగత్త్రయం–**ముజ్జగమును;** స్వవిచారతః–**ఆత్మ విచారమున;** చిన్మాత్రం–**అధిష్ఠానమైన చిద్వస్తువే యగును.**

తా॥ మృగతృష్ణయం దారోపింపబడినది నీరుగాక మృగతృష్ణయే యెట్లగునో చిద్వస్తువైన బ్రహ్మమున నధ్యస్తమైన జగత్తు జగత్తుగాక బ్రహ్మమేయగును.

(738) 16.16. భావవర్జిత చిన్మాత్రం సర్వచిన్మాత్రమేవహి
(739) 16.17. యత్కించిద్యన్నకించిచ్చ సర్వం చిన్మాత్రమేవహి
(కృ.య; 37-తేజోబిందు)

టీ. భావవర్జితచిన్మాత్రం-**నిర్విషయచిన్మాత్రమైనది;** సర్వం-**సమస్తమును;** చిన్మాత్రమేవ హి-**చిన్మాత్రమైన బ్రహ్మమే;** యత్-**ఏది;** కించిత్-**కొంచెమో;** యత్-**ఏది;** నకించిత్-**కొంచెముగాదో;** సర్వం-**ఆ సమస్తము;** చిన్మాత్రమేవహి-**చిన్మాత్రమైన బ్రహ్మమే.**

తా॥ సమస్తము బ్రహ్మమే ఆ బ్రహ్మము చిన్మాత్రమైనది. నిర్విషయమైనది. బ్రహ్మము కన్న నన్యమెద్దియును లేదు.

(740) 16.18. అఖండైకరసం సర్వం యద్యచ్చిన్మాత్రమేవహి
(741) 16.19. భూతం భవ్యం భవిష్యచ్చ సర్వం చిన్మాత్రమేవహి
(కృ.య; 37-తేజోబిందు)

టీ. సర్వం-**సమస్తమును;** అఖండైకరసం-**అఖండ బ్రహ్మస్వరూపము;** యద్యత్-**ఏదేదిగలదో;** చిన్మాత్రమేవహి-**అదియంతయు చిన్మాత్రమే;** భూతం-**జరిగినది;** భవ్యం-**కాదగినది;** భవిష్యచ్చ-**కాబోవునది;** సర్వం-**సమస్తమును;** చిన్మాత్రమేవహి-**చిద్రూపమైన బ్రహ్మమే.**

తా॥ భూతభవిష్యద్వర్తమానములు బ్రహ్మమే. ఏదేదిగలదో దాని నధిష్ఠానమైన బ్రహ్మముగ నెంచవలెను.

(742) 16.20. జ్ఞాతా చిన్మాత్రరూపశ్చ సర్వం చిన్మాత్రమేవహి
(743) 16.21. యచ్చ యావచ్చ దూరస్థం సర్వం చిన్మాత్రమేవహి
(కృ.య; 37-తేజోబిందు)

టీ. జ్ఞాతా-**జీవుడు;** చిన్మాత్రరూపః-**చిద్రూపుడే;** సర్వం-**సమస్తమును;** చిన్మాత్రమేవహి-**చిన్మాత్ర స్వరూపమే;** యచ్చ-**ఏదియో;** యావచ్చదూరస్థం-**ఎంతదూరముననున్నదియు;** సర్వం-**సమస్తమును;** చిన్మాత్ర మేవహి-**చిద్రూపము.**

తా॥ మనోవాక్కుల కగోచరమైనదంతయు నధిష్ఠానమయిన బ్రహ్మమే జీవుడు బ్రహ్మమే.

(744) 16.22. చిన్మాత్రా న్నాస్తి లక్ష్యంచ సర్వం చిన్మాత్రమేవహి
(745) 16.23. ఆత్మనోఽన్యగతి ర్నాస్తి సర్వమాత్మమయం జగత్
(కృ.య; 37-తేజోబిందు)

టీ. చిన్మాత్రాత్-**చిన్మాత్రమైన బ్రహ్మముకన్న;** లక్ష్యంచ-**ఇతరమైన లక్ష్యము;** నాస్తి-**లేదు;** సర్వం-**సమస్తమును;** చిన్మాత్రమేవహి-**చిన్మాత్రమే;** ఆత్మనః-**తనకన్న;** అన్యగతిః-**ఇతరమైన**

గతి; నాస్తి-**లేదు;** సర్వంజగత్-**సమస్త జగత్తును;** ఆత్మమయం-**ఆత్మమయము.**

తా॥ బ్రహ్మముకన్న ఇతరమైన లక్ష్యములేదు. బ్రహ్మముకన్న నన్యమైన గతిలేదు. జగమంతయు బ్రహ్మమయము.

(746) 16.24. ఆత్మనోఽ న్యత్తు యన్నాస్తి సర్వ మాత్మమయం జగత్
(747) 16.25. సర్వమాత్మైవ శుద్ధాత్మా సర్వం చిన్మాత్రమద్వయం
(కృ.య; 37-తేజోబిందు-అ 4)

టీ. యత్-**ఏది;** ఆత్మనః-**ఆత్మకన్న;** అన్యత్తు-**ఇతరమైనదో యది;** నాస్తి-**లేదు;** సర్వంజగత్-**సమస్త జగత్తును;** ఆత్మమయం-**ఆత్మమయము;** సర్వం-**సమస్తమును;** ఆత్మైవ-**ఆత్మయే;** శుద్ధాత్మా-**కేవలాత్మయే;** సర్వం-**సమస్తమును;**అద్వయం-**అద్వితీయమైన;** చిన్మాత్రం-**చిద్రూప బ్రహ్మము.**

తా॥ ఆత్మకన్న నితరమైనది లేనిదే ఈ జగమంతయు తత్త్వదృష్టిని కేవలాత్మయే యగును. కాని యన్యముగాదు. సమస్తమును నద్వితీయమైన చిద్రూప బ్రహ్మమే.

(748) 16.26. సర్వంచ ఖల్విదం బ్రహ్మ నిత్యం చిద్ఘన మక్షతం
(సామ; 61-మహా-అ 4)

(749) 16.27. సమస్తం ఖల్విదం బ్రహ్మ సర్వమాత్మేద మాతతం
(సామ; 61-మహా-అ 6)

టీ. ఇదంసర్వంచ-**ఈ సమస్తమును;** నిత్యం-**నాశనరహితమైనదియు;** చిద్ఘనం-**చిద్ఘన మైనదియు;** అక్షతం-**వికారములేననిదియు (దెబ్బలేనిదియు)నగు;** బ్రహ్మఖలు-**బ్రహ్మమే;** ఇదంసమస్తం-**ఈ సమస్త జగమును;** బ్రహ్మఖలు-**బ్రహ్మమే;** ఇదంసర్వం-**ఇదంతయు;** ఆతతం-**సర్వవ్యాపకమైన;** ఆత్మా-**ఆత్మయే.**

తా॥ సమస్తము బ్రహ్మమున నారోపింపబడెను. కావున వాస్తవముననంతయు బ్రహ్మమే.

(750) 16.28. సత్వం నాహంచ నాన్యద్వా సర్వం బ్రహ్మైవ కేవలం
(751) 16.29. నతదస్తి నయత్రాహం నతదస్తి నతన్మయం
(కృ.య; 37-తేజోబిందు-అ 5)
(752) 16.30. కిమన్య మభివాంఛామి సర్వం సచ్చిన్మయం తతం
(సామ; 61-మహా-అ 6)

టీ. నత్వం-**నీవు లేవు;** నాహంచ-**నేనును లేను;** నాన్యద్వా-**అన్యమైనదియులేదు;** సర్వం-

సమస్తమును; కేవలం బ్రహ్మైవ-**ఒక్కటియైన బ్రహ్మమే;** నతదస్తి-**అదిలేదు;** యత్ర-**ఎక్కడను;** నాహం-నేనులేనో; అక్కడను; నతదస్తి-అదియును లేదు; నతన్మయం-**దాని సంబంధమును లేదు;** కిమన్యం-**ఇతరమైన దేనిని;** అభివాంఛామి-**కోరు చున్నాను;** సర్వం-**సమస్తమును;** తతం-**పరిపూర్ణమైన;** సచ్చిన్మయం-**సత్యజ్ఞానమయమైన బ్రహ్మమే.**

తా॥ నేను లేను, నీవు లేవు, ఇతరమైనది లేదు, ఇరవస్తు సంబంధమైనది లేదు. సమస్తము సత్యజ్ఞానానందమైన బ్రహ్మమే. ద్వైతమైన జగత్తు మిథ్య. తత్త్వమిట్లుండగా దేనిని జ్ఞాని కోరును; సర్వము బ్రహ్మమని నిశ్చయము గావున దేనిని కోరడు.

(753) 16.31. భ్రాంతి రభ్రాంతి ర్నాస్త్యేవ సర్వం బ్రహ్మైవ కేవలం

(754) 16.32. నదేహో నచకర్మాణి సర్వం బ్రహ్మైవ కేవలం

(కృ.య; 37-తేజోబిందు)

టీ. భ్రాంతిః-**భ్రమయును;** అభ్రాంతిః-**అభ్రమయును;** నాస్త్యేవ-**లేనేలేదు;** సర్వం-**సమస్తమును;** కేవలం-**అద్వితీయమైన;** బ్రహ్మైవ-**బ్రహ్మమే;** నదేహః-**దేహము లేదు;** నచకర్మాణి-**కర్మలు లేవు;** సర్వం-**సమస్తమును;** కేవలం-**అద్వితీయమైన;** బ్రహ్మైవ-**బ్రహ్మమే.**

తా॥ వాస్తవమున అద్వితీయమైన బ్రహ్మమేయున్నది. కాని భ్రాంతియు నభ్రాంతియును లేవు. దేహము లేదు. కర్మము లేదు. అద్వితీయమైన బ్రహ్మమే సమస్తము. దానికన్న నితరమగునది ఎద్దియును లేదు. ములు గుచ్చుటకు సందులేక నిండియున్నది.

(755) 16.33. లక్షణాత్రయవిజ్ఞానం సర్వం బ్రహ్మైవ కేవలం

(కృ.య; 37-తేజోబిందు)

(756) 16.34. జగన్నామ్నా చిదాభాతి సర్వం బ్రహ్మైవ కేవలం

(శు.య;63-యోగశిఖా-అ 4)

టీ. లక్షణాత్రయ విజ్ఞానం-**జహదజహద్భావలక్షణాత్రయమున గలుగు జ్ఞానము;** సర్వం-**సమస్తమును;** కేవలం-**ఒక్కటియును;** బ్రహ్మైవ-**బ్రహ్మమే;** జగన్నామ్నా-**జగత్తను పేరుచే;** చిదాభాతి-**చిత్తే ప్రకాశించుచున్నది;** సర్వం-**సమస్తమును;** కేవలం-**అద్వితీయమైన;** బ్రహ్మైవ-**బ్రహ్మమే.**

తా॥ లక్షణాత్రయ విజ్ఞానము బ్రహ్మమే. మన్నే కుండరూపమున ప్రకాశించునట్లు చిత్తే జగద్రూపమున ప్రకాశించుచున్నది. బ్రహ్మము కన్న నన్యమైనది లేదు.

(757) 16.35. బ్రహ్మమాత్ర మిదంసర్వం బ్రహ్మమాత్ర మసన్నహి

(కృ.య; 37-తేజోబిందు)

(758) 16.36. బ్రహ్మమాత్రం వ్రతం సర్వం బ్రహ్మమాత్రం రసం సుఖం

(కృ.య; 37-తేజోబిందు, 6-48)

టీ. ఇదంసర్వం-**ఈ జగమంతయు;** బ్రహ్మమాత్రం-**బ్రహ్మమాత్రము;** బ్రహ్మమాత్రం-**బ్రహ్మమాత్రము;** అసత్-**శూన్యము;** నహి-**కాదు;** అసత్-**బ్రహ్మేతరమైన అసత్తు;** నహి-**లేదు;** వ్రతంసర్వం-**సమస్త వ్రతములు;** బ్రహ్మమాత్రం-**బ్రహ్మమే;** రసం-**అనుభవమును;** సుఖం-**సుఖమును;** బ్రహ్మమాత్రం-**బ్రహ్మమాత్రమే.**

తా॥ సమస్త వ్రతములు సమస్తానుభవములు సమస్త సుఖములు కేవల పరబ్రహ్మమే గాని యితరములు గాదని తెలియుడు.

(759) 16.37. బ్రహ్మమాత్రం శ్రుతం సర్వం స్వయం బ్రహ్మైవ కేవలం
(కృ.య; 37-తేజోబిందు, 6-48)

(760) 16.38. బ్రహ్మైవ సర్వచిన్మాత్రం బ్రహ్మమాత్రం జగత్త్రయం
(కృ.య; 37-తేజోబిందు, 6-43)

టీ. శ్రుతం-**సమస్త వేదవేదాంత శ్రవణమును;** బ్రహ్మమాత్రం-**బ్రహ్మమాత్రము;** స్వయం-**తాను;** కేవలం-**అద్వితీయమైన;** బ్రహ్మైవ-**బ్రహ్మమే;** సర్వం-**సమస్తమును;** చిన్మాత్రం-**చిన్మాత్రమైన;** బ్రహ్మైవ-**బ్రహ్మమే;** జగత్రయం-**ముజ్జగములును;** బ్రహ్మ మాత్రం-**బ్రహ్మస్వరూపము.**

తా॥ సమస్తము బ్రహ్మము.

(761) 16.39. సర్వం ప్రశాంత మజమేక మనాదిమధ్య
మాభాస్వరం స్వదనమాత్ర మచైత్యచిహ్నం

(762) 16.40. సర్వం ప్రశాంతమితి శబ్దమయీచ దృష్టి
ర్బోధార్థమేవహి ముధైవతదోమితీదం
(సామ; 61-మహో-అ 4)

టీ. సర్వం-**సమస్తమును;** ప్రశాంతం-**అత్యంత శాంతమును;** అజం-**పుట్టువు లేనిదియును;** ఏకం-**అద్వితీయమైనదియును;** అనాదిమధ్యం-**ఆదిమధ్యములు లేనిదియును;** అభా స్వరం-**అంతట ప్రకాశించునదియు;** స్వదనమాత్రం-**అనుభవమాత్రమైనదియు;** అచైత్య చిహ్నం-**చిత్తవృత్తి లేకుండుటయే చిహ్నమైనదియు (బ్రహ్మమే);** సర్వం ప్రశాంతమితి శబ్దమయీచ దృష్టిః-**సమస్తము శాంతము అజమునను శబ్ద జ్ఞానము;** బోధార్థమేవ-**బోధకొరకే;** ముధైవః-**బ్రహ్మస్వరూపమును శబ్దములతో చెప్పుట వృథయే (చెప్ప శక్యము గాదు);** ఇదం-**ఈ జగమంతయు;** తదోమితి-**బ్రహ్మ స్వరూపమైన ఓంకారమని తెలియవలెను.**

తా॥ బ్రహ్మ మిట్టిదని శబ్దములచే చెప్పుట శిష్యునకు బోధకొరకేగాని పరమార్థమున బ్రహ్మమే శబ్దవాచ్యమును గానిది. అనుభవైక వేద్యమని తెలియవలెను.

ఇతి సార్థాంతిక సర్వస్వరూపవాక్యాని చత్వారింశత్.

ఇట్లు సార్థాంతిక సర్వస్వరూపవాక్యములు నలుబది.

ఇట్లు షోడశ ప్రకరణము సమాప్తము.

మహావాక్య రత్న ప్రభావళి

17. బ్రహ్మ స్వరూపవాక్య ప్రకరణము

(763) 17.1. సర్వంహ్యేతద్బ్రహ్మ
(అథర్వ; 9-మాండూక్య; 27-నృసంహపూర్వతాపినీ-ఖం 4)

టీ. ఏతత్సర్వం-**ఈ జగమంతయు;** బ్రహ్మ-**బ్రహ్మము;** హి-**నిశ్చయము.**

తా॥ జగత్తు బ్రహ్మము యొక్క వివర్తముగాన వాస్తవముగ బ్రహ్మమే. ఆరంభవాదమనియు, పరిణామవాద మనియు, వివర్తవాదమనియు, సృష్టివిషయమై మూడువాదములు గలవు. కుమ్మరి కుండలను చేయునట్లు పరమేశ్వరుడు జగుత్తు సృష్టించెననుట యారంభవాదము. మన్ను కుండయైనట్లు పరమేశ్వరుడే జగత్తుగా నయ్యెననుట పరిణామవాదము. భ్రాంతిచే త్రాడు పాముగా తోచినట్లు మాయచే బ్రహ్మమే జగత్తుగా తోచుననుట వివర్తవాదము. ఈ మూడువాదములందు సృష్టికి హేతువైన యొక వస్తువున్నది గావున నివి యాస్తికవాదమనబడును. నిస్సంగుడు నద్వితీయుడు నగు నీశ్వరునకు జగదారంభమును జగత్తుండుటయు గూడదు. నిరవయవునకు నిర్వికారునకు పరిణామము కూడదు. ఆ హేతువుచే వివర్తవాద మనుసరించి త్రాడు భ్రాంతిచే సర్పముగ వివర్తమగునటుల మాయచే బ్రహ్మము జగద్రూపముగ వివర్తమాయెను. కావున భ్రాంతికల్పితమైన సర్పము యథార్ధ రజ్జు జ్ఞానమున నశించి సంపూర్ణముగ త్రాడే స్ఫురించుచున్నట్లు, యథార్థమగు బ్రహ్మజ్ఞానమున మాయాకల్పితమైన జగన్నిరసన పూర్వకముగ కేవల బ్రహ్మమే యవశేషించును గాన సర్వము బ్రహ్మమని ఈ వాక్యమున చెప్పబడెను.

***(764) 17.2.* అయమాత్మా బ్రహ్మ**
(అథర్వ; 6-మాండూక్య; 27-నృసంహపూర్వతాపినీ-ఖం 4)

టీ. అయమాత్మా-ఈ **ప్రత్యగాత్మ;** బ్రహ్మ-**బ్రహ్మమే.**

తా॥ ప్రత్యగాత్మ బ్రహ్మమే యని తాత్పర్యము.

***(765) 17.3.* సత్యం జ్ఞానమ నంతం బ్రహ్మ**
(కృ.య; 7-తైత్తిరీయ-ఆనందవల్లి)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** సత్యం-**సత్యమైనది;** జ్ఞానం-**జ్ఞానమైనది;** అనంతం-**అనంతమైనది.**

తా॥ బ్రహ్మము సత్యజ్ఞానానంద స్వరూపమైనది. కాలత్రయాబాధ్యమైయుండుట సత్యము (సత్తు). ఒకదానిచేత తెలియబడక ఇతర సాహాయ్యములేక సర్వమును తెలిసికొనుచు దీపమువలె స్వయముగ ప్రకాశించుట జ్ఞానము (చిత్తు). దేశకాలవస్తు పరిచ్ఛేదము లేకుండుట

యనంతము. ఇటువంటిది బ్రహ్మము. తనయందు మాయచే గల్పింపబడిన యుపాధులలోనుండుటచే బ్రహ్మమునకే కూటస్థుడని (ప్రత్యగాత్మయని) పేరు వ్యవహారకాలమున గలిగెను. కూటమనగా వాస్తవముగాని కృత్రిమము. కూటస్థమైన స్థూలసూక్ష్మ శరీరములకు అధిష్ఠానమైయుండుటచే బ్రహ్మము కూటస్థుడనబడెను. వాస్తవమున కూటస్థుడు బ్రహ్మమే గావున బ్రహ్మలక్షణములైన సత్యజ్ఞానానంతత్వములు గలిగియున్నాడు. ఇట్లు కలిగియుండుట జాగ్రత్స్వప్న సుషుప్తులయందు అనుభవమున తెలియనగును. ఆ యవస్థలందు దృశ్యములు సత్యములై తెలియబడునవియై జడములై యున్నవి. వాని నెరుంగు సంవిత్తు (తెలివి) సత్యజ్ఞానానంతస్వరూపమై యున్నది. ఆ తెలివియే కూటస్థ చైతన్యము ఉపాధులనుండగా వస్తుపరిచ్ఛేదము గలుగుచుండగా ననంతస్వభావ మెట్లు గలుగునని శంక గలుగును. సూర్యకాంతి అద్దములయందును, అద్దముల మధ్యభాగములందును నేకతీరుగనేయున్నది. అద్దమునందున్నది సూర్యప్రతిబింబమునకు హేతువగుచున్నది. అద్దములనడుమనున్నది ప్రతిబింబములకు హేతువుగా నున్నది. సూర్యకాంతి యనంతముగ నద్దముల వలన బాధింపబడకయే యున్నది. అట్లే పరిపూర్ణ బ్రహ్మమును, బుద్ధులందును (లింగదేహము స్థూల దేహము) బుద్ధులనడుమను అనంతమైయున్నది. బుద్ధియందున్నది కూటస్థుడు (చిదాభాసుడైన జీవుడు) గలుగుటకు హేతువగుచున్నది. ఇతరత్రనున్నది జీవులు గలుగుటకు హేతువుగా నున్నది. కావున దేశకాలవస్తుపరిచ్ఛేదములేక యనంతమైయున్నదని తెలియవలయును. ఉపాధినాశమున కూటస్థచైతన్యము, ఆ పేరుపోయి శుద్ధచైతన్యమేయగును. బ్రహ్మము సత్యజ్ఞానానంత స్వరూపమైనది. దానికి వ్యతిరేకమైనది అనృతజడమైనది. అనృతమెట్లు సత్యమగును. కావున జగత్తు మిథ్యయని నిశ్చయముగా తెలియవలెను.

(766) 17.4. ***ప్రజ్ఞా ప్రతిష్ఠా ప్రజ్ఞానం బ్రహ్మ***

(ఋ; 8-ఐతరేయ-అ 3; ఋ; 42-ఆత్మబోధ)

(767) 17.5. ***తదేతద్బ్రహ్మ అపూర్వ మనపర మనంతర మబాహ్య మయ మాత్మా బ్రహ్మ సర్వానుభూః***

(శు.య; 10-బృహదారణ్యక-అ 4-బ్రా 5)

టీ. ప్రజ్ఞా-ప్రజ్ఞ **(నిర్వికల్పమైన చిన్మాత్రమగు వృత్తి ప్రజ్ఞమనియు ప్రజ్ఞానమనియు చెప్పబడును);** ప్రతిష్ఠా-**సర్వమునకు స్థానమైనది (ఆధారమైనది);** ప్రజ్ఞానం-**జ్ఞానమైనది;** బ్రహ్మ-**బ్రహ్మము;** ఏతత్-**ఇది;** తద్బ్రహ్మ-**ఆ బ్రహ్మమే;** అపూర్వం-**పూర్వములేనిదియు (పూర్వమనగా కారణము, తనకు కారణములేనిది);** అనపరం-**పరము లేనిది (పరమనగా తన తరువాత గలిగినది, తనవలననైన కార్య రూపమయిన జగత్తు లేనిది);** అనంతరం-**అంతరము లేనిది;** అబాహ్యం-**బాహ్య ప్రదేశము లేనిది (పరిపూర్ణము గావున**

బాహ్యాంతరములు లేనిదియు); సర్వానుభూః-**సమస్త బ్రహ్మవిదులకు అనుభవ స్వరూపమైన;** అయమాత్మా-**ఈ ప్రత్యగాత్మ;** బ్రహ్మ-**పరబ్రహ్మమే.**

తా॥ ప్రజ్ఞా స్వరూపమున ప్రజ్ఞానమే సమస్తమునకు నాధారమైనది. అదియే బ్రహ్మము. కార్యకారణములు లేనిదియు, పరిపూర్ణమైనదియు, జాగ్రత్స్వప్న సుషుప్తులయందేకాకృతిగ సమస్త బ్రహ్మవిదులకు ననుభవైకవేద్యమై యున్నదియు నగు నీ ప్రత్యగాత్మ కేవల పరబ్రహ్మమే. కార్యకారణములు లేనిదగుటచే నిస్సంగమైనదని యభిప్రాయము.

(768) 17.6. విజ్ఞానమానందం బ్రహ్మ
(శు.య; 10-బృహదారణ్యక-అ 5-బ్రా 9)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** విజ్ఞానం-**అనుభవ స్వరూపమయినది;** ఆనందం-**ఆనంద స్వరూపమయినది.**

తా॥ అనుభవజ్ఞాన మమనస్కము గావున బ్రహ్మ మమనస్కమైనది, యనంత స్వరూపమయినది.

(769) 17.7. అజరోఽమరోఽభయోఽమృతో బ్రహ్మ అభయం వై బ్రహ్మ స
(శు.య; 10-బృహదారణ్యక-అ 6-బ్రా 4)

(770) 17.8. సర్వభూతస్థ మేకం నారాయణం కారణపురుషం అకారణం పరం బ్రహ్మోం
(కృ.య; 18-నారాయణ)

(771) 17.9. స్వయం ప్రకాశం స్వయం బ్రహ్మ
(అథర్వ (23) ; అథర్వశిఖ-17)

టీ. అజరః-**ముదిమిలేనియు;** అమరః-**మరణములేనియు;** అభయః-**భయములేనియు;** అమృత-**కైవల్య స్వరూపమైనట్టి ప్రత్యగాత్మయే;** బ్రహ్మ-**బ్రహ్మము;** అభయం-**భయము లేనిది;** సర్వభూతస్థ-**సమస్త భూతములందున్నది;** ఏకం-**ఏకాకృతియయినది;** నారాయణం-**నారాయణ స్వరూపమైన;** కారణపురుషం-**కారణపురుషాత్మకమయినది;** అకారణం-**తనకు కారణములేనిది;** పరం-**ప్రకృతికి పరమైనది;** బ్రహ్మ-**బ్రహ్మము;** ఓం-**ఓంకారమయినది;** స్వయంప్రకాశం-**ఇతర ప్రకాశమపేక్షింపక తనంత ప్రకాశించునది;** స్వయం-**తానైయున్నదియై;** బ్రహ్మ-**బ్రహ్మమయినది.**

తా॥ శరీరము లేదు గావున నజరమనియు అమృతమనియు నిట్లు చెప్పబడెను. బ్రహ్మము భయము కలగుజేయునది కాదు. బ్రహ్మము భయముకలిగినది కాదు. జ్ఞానుల భయమును పోగొట్టును గావున నభయ మనబడును. నేను స్వయముగ చూచుచున్నాను, నీవు స్వయముగ చూచితివి, వాడు స్వయముగ బోయె - ననుచో స్వయం శబ్దము మూడు పురుషలయందు వర్తించుచున్నది. ఆ విధమున అహం శబ్దము సాధారణమైనది. బ్రహ్మము స్వయంశబ్ద వాచ్యమయినది. ఇతర సాహాయ్య మపేక్షింపక తనంతనున్నది కావున స్వయంశబ్దవాచ్య మయ్యెను.

(772) 17.10. తదేత దద్వయం స్వయంప్రకాశ మహానందాత్మైవ తదమృత మభయమేత ద్బ్రహ్మ

(అథర్వ; 27-నృసింహోత్తరతాపినీ-ఖం 8)

టీ. ఏతత్-**ఈ కూటస్థ చైతన్యము;** తత్-**తత్పదలక్ష్యమయిన బ్రహ్మము;** అద్వయం-**అద్వితీయ మయినది;** స్వయంప్రకాశ మహానందాత్మైవ-**తనంత ప్రకాశించు మహానందరూపమైన యాత్మయే;** ఏతద్బ్రహ్మ-**ఈబ్రహ్మము;** తత్-**ఆ కూటస్థ చైతన్యమే;** అమృతం-**నాశము లేనిది;** అభయం-**భయములేనిది.**

తా॥ బ్రహ్మమే ప్రత్యగాత్మ. ప్రత్యగాత్మ బ్రహ్మము.

(773) 17.11. సదేవ పురస్తా త్సిద్ధం బ్రహ్మ
(అథర్వ; 27-నృసింహోత్తరతాపినీ-ఖం 9)

టీ. బ్రహ్మ-**బ్రహ్మమయిన;** సదేవ-**సద్వస్తువే;** పురస్తాత్-**సృష్టికిముందు;** సిద్ధం-**ఉన్నది.**

తా॥ సృష్టికి ముందున్న వస్తువే బ్రహ్మము. అదియే సమస్తమునకు అధిష్ఠానమయ్యెను.

(774) 17.12. ఆకాశవ త్సూక్ష్మం కేవలసత్తామాత్రస్వభావం పరంబ్రహ్మ

(కృ.య; 33-సర్వసార 9)

టీ. పరం-**సమస్తమునకు పరమైన, బ్రహ్మము;** ఆకాశవత్-**ఆకాశమువలె;** సూక్ష్మం-**నిరవయవ మగుటచే సూక్ష్మమని వ్యవహరింపబడుచున్నది;** కేవలసత్తామాత్ర స్వరూపం-**కేవల-అన్యధర్మము లేకుండుటయు;** సత్తామాత్ర-**సత్తుగా నుండుటయు;** స్వభావం-**స్వభావముగా గలది.**

తా॥ స్పష్టము.

(775) 17.13. అద్వితీయ మఖిలోపాధి వినిర్ముక్తం తత్సకలశక్త్యుపబృంహిత మనాద్యనంతం శివం శాంతం నిర్గుణం ఇత్యాది వాచ్య మనిర్వాచ్యం చైతన్యం బ్రహ్మ

(శు.య; 34-నిరాలంబ)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** అద్వితీయం-**విజాతి భేదములేనిది;** అఖిలోపాధి వినిర్ముక్తం-**మాయా విద్యాది సకలలోపాధులు లేనిది;** తత్సకలశక్త్యుపబృంహితం-**అమాయా విద్యాద్యుపాధి శక్తులచే వ్యాప్తమయినది;** అనాద్యంతం-**అద్యంతములు లేనిది;** శివం-**మంగళ స్వరూప మైనది;** శాంతం-**శాంతమైనది;** నిర్గుణం-**గుణములేనిది;** ఇత్యాది వాచ్యం-**శాంతము నిర్గుణమును నీ మొదలయిన శబ్దములకు వాచ్యమైనది (బోధార్థం వాచ్యమైనది);**

అనిర్వాచ్యం-**అనుభవైక గమ్యమగుటచే నిట్టిదని మాటలచే చెప్పరానిది;** చైతన్యం-**శుద్ధచైతన్య స్వరూపమైనది.**

తా॥ స్పష్టము.

(776) 17.14. ఏక మేవాద్వితీయం బ్రహ్మ
(అథర్వ; 52-మహా-అ 3)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** ఏకం-**ఏకాకృతియైనది (నిరవయవమైనది);** ఏవ-**(ఒక్కటియే) తనవంటిది మరియొకటిలేనిది;** అద్వితీయం-**(రెండవది లేనిది) (తనకంటె వ్యతిరేకమైనది మరియొకటి లేనిది).**

తా॥ ఏకమను శబ్దము స్వగతభేదమును లేమిని తెలియచేయుచున్నది. ఏవయనునది సజాతీయ భేదములేవమిని తెలియచేయుచున్నది. అద్వితీయమను శబ్దము విజాతీయ భేదములేమిని తెలియచేయుచున్నది. బ్రహ్మము సజాతీయ విజాతీయ స్వగత భేదములు లేనిదని యీ వాక్యము తెలియజేయుచున్నది.

(777) 17.15. సర్వదానవచ్ఛిన్నం బ్రహ్మ
(సామ; 46-యోగచూడామణి)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** సదా-**ఎప్పుడును;** అనవచ్ఛిన్నం-**ఆవరింపబడనిది.**

తా॥ దేశకాల వస్తువులచే నావరింపబడనిది గావున ననంతమని బ్రహ్మము చెప్పబడును.

(778) 17.16. సచ్చిదానందతేజః కూటస్థరూపం తారకం బ్రహ్మ
(శు.య; 48-మండలబ్రాహ్మణ-బ్రా 1)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** సచ్చిదానందతేజః-**సత్యజ్ఞానానంద ప్రకాశమైన;** కూటస్థ రూపము-**ప్రత్యగాత్మ స్వరూపము;** తారకం-**సూర్యచంద్రాగ్ని మండల మధ్యమున హిరణ్మయమయి నీవారశూకమువంటి సూక్ష్మరూపముగ నున్న తేజస్సు.**

తా॥ షణ్ముఖీ, ఖేచరీ, శాంభవీ మొదలయిన ముద్రలచే స్థిరదృష్టిని జూడ నానావిధములయిన చిత్కళలు మొదట గనబడును. పిదప నగ్నిమండలము, దాని యంతరమున సూర్యమండలము, దానినడుమ చంద్రమండలమును గనబడును. ఆ చంద్రమండల మధ్యమందు నీలమేఘమందలి విద్యుల్లేఖవలె నీవారశూకమువోలె సూక్ష్మమయిన తేజస్సు హిరణ్యయమై గనబడును. అదియే త్రిమూర్తులు (తారకము).

(779) 17.17. తన్నిత్య ముక్త మవిక్రియం సత్యజ్ఞానానంతానంద పరిపూర్ణం సనాతన మేకమేవాద్వితీయం బ్రహ్మ
(శు.య; 59-పైంగల)

టీ. తద్బ్రహ్మ-**ఆ బ్రహ్మము;** నిత్యముక్తం-**ఎప్పుడును ముక్తమై యున్నది;** అవిక్రియం-**వికారములేనిది;** సత్యజ్ఞానానంతానంద పరిపూర్ణం-**సత్యమైనది, జ్ఞానమైనది, అనంతమైనది ఆనందమైనది, పరిపూర్ణమైనది;** సనాతనం-**అనాది సిద్ధమైనది;** ఏక మేవ-**ఒక్కటియేయైనది;** అద్వితీయం-**రెండవది లేననిది.**

తా॥ సూర్యుడు మేఘావరణతో గూడినవాడైనను నెట్లు బాధింపబడలేదో యట్లే మాయావిద్యా ద్యుపాధులచేగూడినను బ్రహ్మము నిత్యముక్తమే. మరియు బ్రహ్మము నిర్వికారమైనది. సత్యజ్ఞానానంతానంద పరిపూర్ణమైనది. సనాతనమైనది. ఏ భేదము లేనిది (భేదత్రయములేనిది).

(780) 17.18. చిత్స్వరూప నిరంజనం పరం బ్రహ్మ
(అథర్వ; 52-మహానారాయణ-అ 7)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** చిత్స్వరూపనిరంజనం-**జ్ఞాన స్వరూపమైనది, దేనినంటనిది (నిర్దోషమయినది);** పరం-**సమస్తమునకు పరమయినది.**

తా॥ సూర్యుడు సమస్తమును వెలిగించుచు వాని వ్యాపారము తాను బొందక నిరంజను డగునట్లు ప్రత్యగాత్మ స్వరూపబ్రహ్మము సమస్త దృశ్యములకు సాక్షియై వాని వృత్తులను బొందకయుండుటచే నిరంజనుడయ్యెను.

(781) 17.19. తత్త్వంపదలక్ష్యం ప్రత్యగభిన్నం బ్రహ్మ
(శు.య; 59-పైంగల-అ 3)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** తత్త్వంపదలక్ష్యం-**తత్పదమునకును త్వంపదమునకును లక్ష్యమయిన పరమాత్మయును ప్రత్యగాత్మయును స్వరూపముగాగలది;** ప్రత్యగభిన్నం-**ప్రత్యగాత్మకంటె భిన్నముగానిది.**

తా॥ తత్పదలక్ష్యమైన పరమాత్మయు, త్వంపదలక్ష్యమైన ప్రత్యగాత్మయు, బ్రహ్మమే. మాయావిద్యోపాధులను బట్టి యా పేరులు గలిగెను.

(782) 17.20. అఖండార్థం పరంబ్రహ్మ
(ఋ; 107-బహ్వృచ)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** అఖండార్థం-**అంతరములులేక పరిపూర్ణమైనందున నఖండమైనది;** పరం-**శ్రేష్ఠమైనది. ప్రకృతికి నతీతమైనందున పరమని శ్రేష్ఠమని చెప్పబడుచున్నది.**

తా॥ అఖండార్థమనగా భేదములేక యఖండార్థము గలది. తత్త్వమస్యాది వాక్యముల యొక్క

సంసర్గార్థముగాని విశిష్టార్థముగాని లేక యఖండార్థము గలది. "సంసర్గోవా విశిష్టోవా వాక్యార్థో నాత్ర సమ్మతః, అఖండార్థైకబోధస్తు వాక్యార్థో విదుషాం మతః" - అని శంకరాచార్యులవారు.

(783) 17.21. సర్వకాలాబాధితం బ్రహ్మ
(అథర్వ; 52-మహానారాయణ-అ 1)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** సర్వకాలాబాధితం-**కాలత్రయాబాధ్యమైనది.**

తా॥ సత్యమైనదని తాత్పర్యము.

(784) 17.22. సగుణనిర్గుణ స్వరూపకం బ్రహ్మ
(అథర్వ; 52-మహానారాయణ-అ 7)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** సగుణనిర్గుణస్వరూపకం-**సగుణనిర్గుణస్వరూకమైనది.**

తా॥ వ్యవహారదశయందు బ్రహ్మమే మాయోపాధికమై ఈశ్వరుడనబడి జగత్సృష్టిస్థితిలయములు చేయుచుండుటచే సగుణ మనబడును. మాయలేని పరమార్థ దశయందు నిర్గుణ మనబడును.

(785) 17.23. ఆదిమధ్యాంత శూన్యం బ్రహ్మ
(అథర్వ; 52-మహానారాయణ-అ 1)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** ఆదిమధ్యాంత శూన్యం-**ఆదిమధ్యాంతములు లేనిది. సత్యమయినది.**

తా॥ స్పష్టము.

(786) 17.24. మాయాతీతం గుణాతీతం బ్రహ్మ
(అథర్వ; 52-మహానారాయణ-అ 1)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** మాయతీతం-**మాయకతీతమైనది;** గుణాతీతం-**గుణముల కతీత మయినది.**

తా॥ నిస్సంగమైనది, నిర్గుణమైనది, బ్రహ్మము. శుద్ధచైతన్య స్వరూపమైనది.

(787) 17.25. అనంత మప్రమేయం అఖండం పరిపూర్ణం బ్రహ్మ
(అథర్వ; 52-మహానారాయణ-అ 1)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** అనంతం-**దేశకాలవస్తు పరిచ్ఛేదములేనిది;** అప్రమేయం-**ఏ ప్రమాణములచే తెలియబడు విషయముగానిది;** అఖండం-**ఖండముగానిది;** పరిపూర్ణం-**ఖండముగామి పరిపూర్ణమయినది.**

తా॥ పరిస్ఫుటమైయున్నదని సమ్మతి.

(788) 17.26. అద్వితీయపరమానంద నిత్య శుద్ధ బుద్ధ ముక్త సత్యరూప వ్యాపకాభిన్నా పరిచ్ఛిన్నం బ్రహ్మ

(అథర్వ; 52-మహానారాయణ-అ 1)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** అద్వితీయ-**అద్వితీయమై;** పరమానంద-**పరమానందమై;** నిత్య **నాశన రహితమై;** శుద్ధ-**నిస్సంగమగుటచే పరిశుద్ధమై;** బుద్ధ-**బోధ స్వరూపమై;** ముక్త-**అవిద్యా ముక్తమై;** సత్యరూప-కాలత్రయాబాధ్యమైన రూపమై; వ్యాపక-**సర్వవ్యాపకమై;** అభిన్న-**సజాతీయ విజాతీయ స్వగత భేదములు లేనిదై;** అపరిచ్ఛిన్నం-**దేశకాల వస్తుపరిచ్ఛిన్నము గాని యనంతము.**

తా॥ స్పష్టము

(789) 17.27. సచ్చిదానందస్వప్రకాశం బ్రహ్మ
(అథర్వ; 52-మహానారాయణ-అ 1)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** సచ్చిదానంద స్వప్రకాశం-**సత్యజ్ఞానానంద స్వప్రకాశరూపమయినది.**

తా॥ స్పష్టము.

(790) 17.28. మనోవాచామగోచరం బ్రహ్మ

టీ. మనోవాచాం-**మనోవాక్కులకు;** అగోచరం-**గోచరముగానిది;** బ్రహ్మ-**బ్రహ్మ**

తా॥ స్పష్టము.

(791) 17.29. అఖిలప్రమాణాగోచరం బ్రహ్మ
(అథర్వ; 52-మహానారాయణ-అ 1)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** అఖిలప్రమాణాగోచరం-**సమస్త ప్రమాణములకగోచరమైనది, ఏ ప్రమాణముచేతను తెలియబడనది.**

తా॥ ప్రత్యక్షము, అనుమానము, శబ్దము, ఉపమానము, అర్థాపత్తి, అనుపలబ్ధి, సంభవము, ఐతిహ్యమునని ప్రమాణము లెనిమిది విధములు. బ్రహ్మము తెలియబడునది (దృశ్యము) కామిచే నీ ప్రమాణముల కగోచరమైనది. ఒకరు చెప్పినను చెప్పకున్నను తనంత వస్తు స్వరూపమును తెలిసికొనుట ప్రత్యక్షము. ఉదాహరణము - అగ్నిని ముట్టి యది వేడిగనుండునని తెలిసికొనుట. కారణమును జూడకున్నను కార్యమునుబట్టి కారణమున్నదని యెరుంగుట యనుమానము. ఉదాహరణము - పొగ వచ్చుచుండ నగ్నిని జూడకయే యగ్నిగలదని నిశ్చయించుట. ఈ యనుమాన ప్రమాణమున

నిశ్చయించినది ప్రత్యక్షముగ మున్నెప్పుడైనను తెలిసియే యుండుననియు నిది ప్రత్యక్షములో చేరినదియే యనియు చార్వాకులు చెప్పుదురు. వారికి ప్రత్యక్ష మొక్కటియే ప్రమాణము. తక్కినవి లేవు. ఆప్త వాక్యమును గాని వేదాది గ్రంథవాక్యములను గాని విశ్వసించుట శబ్ద ప్రమాణము. ఉదాహరణము అన్నదానము చేసినవానికి స్వర్గము గలుగునను శాస్త్ర వాక్యమును విశ్వసించి యట్లు చేయుట. ఒక వస్తువువంటి మరియొక వస్తువును విని (రెండు వస్తువులకు కొన్ని ధర్మములు సమానముగ నుండవలయును) యా వస్తువు దీనివలె నుండుననుట యుపమానము. ఉదాహరణము – స్త్రీ ముఖము చంద్రునివలె నున్నదని విని చంద్రుని జూచి యట్లే గుండ్రముగను మనోహరముగను స్త్రీ ముఖమున్నదని యెరుంగుట. కొన్ని లక్షణములను బట్టి యీ వస్తువు ఇట్లుండవచ్చునని యెరుగుట యర్థాపత్తి. ఉదాహరణము – ఒకడు రామాయణమును జదువకున్నను రామకథ బాగుగా నెరిగియున్నాడని వినినప్పుడు, వాడు చదువకున్నను రామకథ బాగుగ వినియుండవచ్చునని. పదార్థము లేకపోవుట తెలిసికొనుటయే యనుపలబ్ధి. ఉదాహరణము – తనకు చదువురానప్పుడు చదువురాలేదని తెలిసికొనుట. మొత్తమునందు దాని భాగములున్నవని యెరుంగుట సంభవ ప్రమాణము. ఉదాహరణము – మొత్తమైన నూటిలో దాని భాగమైన యైదున్నదని యెరుంగుట. ఈ భాగము లేనప్పుడును నా మొత్తము కన్న నెక్కువ కాజాలవు. ఒకరొకమాట చెప్పిన విని ప్రత్యక్షముగ దానిని గూర్చి భయాదులను బొందుట ఐతిహ్యము. ఉదాహరణము – ఒక చెట్టు మీద దయ్యమున్నదని విని యా చెట్టు దగ్గరకు బోయి యామాట జ్ఞాపకముంచుకొని భయమునొందుట. దీనికి శబ్ద ప్రమాణమునకు భేదమా యనిన ప్రత్యక్షముగ జూడక విశ్వసించుటయే శబ్దప్రమాణముగావున దీనికిని శబ్దమునకును భేదమున్నదని తెలియవలయును.

(792) 17.30. దేశతః కాలతో వస్తుతః పరిచ్ఛేదరహితం బ్రహ్మ

(అథర్వ; 52–మహానారాయణ–అ 1)

టీ. బ్రహ్మ–**బ్రహ్మము;** దేశతః–**దేశమునను;** కాలతః–**కాలమునను;** వస్తుతః–**వస్తువునను;** పరిచ్ఛేదరహితం–పరిచ్ఛేదము (ఆవరణము) లేనిది–**అనంతమైనదని యర్థము.**

తా॥ స్పష్టము.

(793) 17.31. తురీయం నిరాకార మేకం బ్రహ్మ

(అథర్వ; 52–మహానారాయణ–అ 1)

టీ. తురీయం–**అవస్థాత్రయాతీతమైనది;** నిరాకారం–**ఆకారము లేనిది;** ఏకం–**అద్వితీయమైనది.**

తా॥ స్పష్టము.

(794) 17.32. అద్వైత మనిర్వాచ్యం బ్రహ్మ
(అథర్వ; 52-మహానారాయణ-అ 1)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** అద్వైతం-**ద్వైతము కానిది;** అనిర్వాచ్యం-**ఇట్టిదని చెప్పరానిది.**

తా॥ స్పష్టము.

(795) 17.33. శివం ప్రశాంత మమృతం పరంబ్రహ్మ
(అథర్వ; 58-శాండిల్య-అ 2)

(796) 17.34. యదేక మక్షరం నిష్క్రియం శివం సన్మాత్రపరం బ్రహ్మ
(అథర్వ; 58-శాండిల్య-అ 3)

టీ. యత్-**ఏది;** శివం-**మంగళ స్వరూపమైనదో;** ప్రశాంతం-**శాంతమైనదో;** అమృతం-**నాశ రహితమైనదో;** పరం-**ప్రకృతికి పరమైనదో;** ఏకం-**అద్వితీయమైనదో;** అక్షరం-**నశింపనిదో;** నిష్క్రియం-**నిష్క్రియమైనదో;** శివం-**శుభమైనదో;** సన్మాత్రపరం-**సద్రూపమున నుత్కృష్టమైనదో, అది బ్రహ్మము.**

తా॥ స్పష్టము.

(797) 17.35. అసావాదిత్యో బ్రహ్మ
(అథర్వ; 71-సూర్య)

టీ. అసౌ-**ఈ;** ఆదిత్యః-**సూర్యుడు;** బ్రహ్మ-**బ్రహ్మము.**

తా॥ బ్రహ్మము ఈ సూర్యుడు. 'జ్యోతిషాం రవి రంశుమాన్' అను గీతావాక్యము చొప్పున ప్రకాశించు వస్తువులందు సూర్యుడే చివరివాడు గావున ప్రకాశ స్వరూపమైనదని చెప్పుటకుపమానములో సూర్యునిమించిన పదార్థములేమి సూర్యుడే బ్రహ్మమని చెప్పబడెను. బ్రహ్మమిట్టి స్వప్రకాశ స్వరూపమైన యుత్కృష్టవస్తువని ఎఱుంగవలయును.

(798) 17.36. ఓమిత్యేతదక్షరం పరంబ్రహ్మ
(అథర్వ; 23-అథర్వశిఖ; శు.య; 91-తారసార)

టీ. ఓమితి-**ఓంకారమను;** ఏతదక్షరం-**ఈ యక్షరము;** బ్రహ్మ-**బ్రహ్మము.**

తా॥ 'ఓమిత్యేకాక్షరం బ్రహ్మ' యను గీతావాక్యము (8-13) చొప్పున ఓంకారమే బ్రహ్మమని తెలియ వలయును.

(799) 17.37. బ్రహ్మైవేద మమృతం పురస్తాద్బ్రహ్మ పశ్చాద్బ్రహ్మ దక్షిణత శ్చోత్తరేణ
(అథర్వ; 5-ముండక-2-ఖం 2)

టీ. ఇదం-**ఈ జగత్తు;** అమృతం-**నాశనరహితమైన;** బ్రహ్మైవ-**బ్రహ్మమే;** పురస్తాత్-**ముందును;** బ్రహ్మ-**బ్రహ్మము;** పశ్చాత్-**వెనుకను;** బ్రహ్మ-**బ్రహ్మము;** దక్షిణతః-**దక్షిణముననను;** ఉత్తరేణచ-**ఉత్తరముననను; బ్రహ్మమే. సర్వపరిపూర్ణము బ్రహ్మమని తాత్పర్యము.**

తా॥ స్పష్టము.

(800) 17.38. అథశ్చోర్ధ్వంచ ప్రసృతం బ్రహ్మైవేదం విశ్వమిదం వరిష్ఠం
(అథర్వ; 5-ముండక-ముం 2-ఖం 2)

టీ. ఇదం-**ఈ;** అథశ్చ-**క్రిందు భాగము;** ఊర్ధ్వంచ-**మీదు భాగమును;** ప్రసృతం-**వ్యాప్తమైన;** ఇదంవిశ్వం-**ఈ విశ్వము;** వరిష్ఠం-**శ్రేష్ఠమైన;** బ్రహ్మ-**బ్రహ్మము.**

తా॥ సమస్తము బ్రహ్మమని తాత్పర్యము.

(801) 17.39. తదేవ నిష్కలం బ్రహ్మ నిర్వికల్పం నిరంజనం
(802) 17.40. చైతన్యమేకం బ్రహ్మాతః ప్రజ్ఞానం బ్రహ్మమయ్యపి
(శు.య; 20-అమృతబిందు; అథర్వ; 80-త్రిపురతాపినీ-ఉ 5)

టీ. తద్బ్రహ్మైవ-**ఆ బ్రహ్మమే;** నిష్కళం-**షోడశ కళలులేనిది;** నిర్వికల్పం-**వికల్పములేనిది;** నిరంజనం-**దేనినంటనిది;** ఏకం-**సమస్త భూతములందు నేకాకృతిగనున్న;** చైతన్యం-**చైతన్యము;** బ్రహ్మ-**బ్రహ్మము;** అతః-**ఆ కారణము వలన;** మయ్యపి-**నాయందు నున్న;** ప్రజ్ఞానం-**ప్రజ్ఞానము కూడా;** బ్రహ్మ-**బ్రహ్మము.**

తా॥ సమస్తము భూతములందున్న చైతన్యమే (బ్రహ్మమే) మాయాభేదములైన యుపాధుల బట్టి సర్వజ్ఞత్వ కించిద్జ్ఞత్వాది గుణవిశిష్టములైన ఈశ్వరత్వ జీవత్వముల నొప్పుచుండు గావున నాయందు కించిద్జ్ఞత్వవిశిష్టమైయున్న చైతన్యము బ్రహ్మమే. అవిద్యోపాధిచే కించిద్జ్ఞత్వము కలిగెను.

(803) 17.41. బ్రహ్మశబ్దేన తద్బ్రహ్మ స్వప్రకాశాత్మరూపకం
(804) 17.42. ఏతద్భావ వినిర్ముక్తం తద్బ్రహ్మ బ్రహ్మతత్పరం
(కృ.య; 37-తేజోబిందు)

టీ. బ్రహ్మశబ్దేన-**జగత్తున కధిష్ఠానమైన వస్తువు బ్రహ్మ శబ్దమున చెప్పబడును గాన;** తద్బ్రహ్మ-**ఆ బ్రహ్మము;** స్వప్రకాశాత్మరూపకం-**స్వప్రకాశ స్వరూపమైన ప్రత్యగాత్మయే యగును;** ఏ తద్భావ-**స్వాతిరిక్తమైన ఈ జగద్భావము నుండి;** వినిర్ముక్తం-**విడువబడినది (జగద్భావములేనిది);** బ్రహ్మ-**బ్రహ్మము;** తత్‌బ్రహ్మ-**తత్పదలక్ష్యమైన బ్రహ్మ;** తత్పరం-**తత్పదవాచ్యుడైన ఈశ్వరునకు పదమైనది.**

తా॥ సృష్టికి ముందున్న బ్రహ్మమే సృష్టియైన తరువాత శిష్యునకు తెలియుటకు సృష్టికంటె విలక్షణమైనదని తత్తనుపదమున చెప్పబడెను. తత్తని చెప్పుట వలన నింక ప్రత్యక్షముగా లేదని తెలియవలయును.

(805) 17.43. చిన్మాత్రా త్పరమం బ్రహ్మ చిన్మాత్రా న్నాస్తి కోపివా

(806) 17.44. అఖండైక రసం బ్రహ్మ చిన్మాత్రా న్నహి విద్యతే

(కృ.య; 37-తేజోబిందు)

టీ. చిన్మాత్రాత్-**చిద్రూపముగా నుండుట వలన;** బ్రహ్మ-**బ్రహ్మము;** పరమం-**ఉత్కృష్టమైనది;** చిన్మాత్రాత్-**చిన్మాత్రము కన్న;** కోపివా-**ఎవడును;** నాస్తి-**లేదు;** అఖండైకరసం-**అఖండాను భవమైనది;** బ్రహ్మ-**బ్రహ్మము;** చిన్మాత్రాత్-**చిద్వస్తువుకన్న;** నహి విద్యతే-**ఏదియును లేదు.**

తా॥ చిత్సాన్నిధ్యముననే జడము చైతన్యమును వహించి పనిచేయుచున్నది. చిద్వస్తువు లేనియడను సర్వము మృతమై జడమై యుండును. బ్రహ్మము చిద్వస్తువగుటచే సర్వోత్కృష్టమైనది. కావున చిత్తుకంటె నితరమైనది లేదు.

(807) 17.45. సదోదితం పరంబ్రహ్మ జ్యోతిషా ముదయో యతః

(ఋ; 38-నాదబిందు)

(808) 17.46. యస్మి న్సంలీయతే శబ్ద స్తత్పరబ్రహ్మ గీయతే

(కృ.య; 40-బ్రహ్మవిద్యా-అ 2)

టీ. జ్యోతిషాం-**స్వప్రకాశస్వరూపులైన సూర్యాదులకు;** యతః-**దేనివలన;** ఉదయః-**ఉత్పత్తియగుచున్నదో;** యస్మిన్-**దేనియందు;** శబ్దః-**శబ్దము;** సంలీయతే-**లయించు చున్నదో;** తత్-**అది;** సదోదితం-**ఎల్లప్పుడు ప్రకాశించునదియు;** పరంబ్రహ్మ-**ఉత్కృష్టమైన బ్రహ్మయై;** పరబ్రహ్మ-**పరబ్రహ్మమని;** గీయతే-**చెప్పబడుచున్నది.**

తా॥ ప్రకాశస్వరూపులగు సూర్యాదులకు కారణమైనందున బ్రహ్మము సదోదితమనబడును. నిర్విషయమైనందున పరమనబడును. శబ్దము లయించిన తక్కిన నాలుగు విషయములు లయించును గాన బ్రహ్మము నిర్విషయమైనది. అఖండ ప్రకాశ స్వరూపమైనది.

(809) 17.47. సర్వశక్తి పరంబ్రహ్మ నిత్య మాపూర్ణ మద్వయం

(810) 17.48. సత్తా సర్వపదార్థానాం గమ్యం బ్రహ్మాభిదం పరం

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** సర్వశక్తిపరం-**సర్వశక్తియుక్తమైన ప్రకృతికి పరమైనది;** నిత్యం-**నాశనరహితమైనది;** ఆపూర్ణం-**పరిపూర్ణమైనది;** అద్వయం-**అద్వితీయమైనది;** సర్వపదార్థానాం-**సమస్త పదార్థములకు;** సత్తా-**సత్తయైనది (సద్ధర్మమైనది);** బ్రహ్మాభిదం-**బ్రహ్మమను పేరనొప్పు;** పదం-**స్థానము;** గమ్యం-**పొందదగినది.**

తా॥ ఘటమున్నది పటమున్నది యనుచో నాయుండుటయే సత్తయనబడును. అదియే బ్రహ్మాంశము. ఈ బ్రహ్మాంశము సర్వపదార్థములనున్నది. బ్రహ్మమున తోచిన మాయయందు మాయాంశమైన మిథ్యాత్వమును, బ్రహ్మాంశమైన సత్తయును గలవు. మాయయున్నదనుచోట బ్రహ్మాంశము యథార్థముగా లేకపోవుట (మిథ్యాత్వము). మాయ వలన గలిగిన యాకాశమున బ్రహ్మాంశమును, మాయాంశమును, నాకాశాంశమును గలవు. ఆకాశమున్నదనుట బ్రహ్మాంశమైన సత్త శబ్దము. ఆకాశ గుణము వాస్తవమున నుండదు గావున మిథ్యాత్వమైన మాయాంశమునున్నది. ఇట్లే యాకాశము నుండి గలిగిన వాయువు నందు వాయుగుణమైన స్పర్శమును నాకాశాంశమైన శబ్దమును మాయాంశమైన మిథ్యాత్వమును బ్రహ్మాంశమైన సత్తయును గలవు. ఇట్లే సమస్త పదార్థములు నూహింపవలయును. బ్రహ్మాంశమైన సత్తను విడువగా సమస్త పదార్థములును మిథ్యాత్వమును మిథ్యాభూతములైన గుణములును మిలిగియుండు గావున మిథ్యలగుచున్నవి. కావున బ్రహ్మవ్యతిరిక్తమగు సర్వమును మిథ్యయనబడును. మిథ్యయనగా సత్యముననుండక యున్నట్లుకనబడుటగాని శూన్యము గాదు. మిథ్యా భూతమున కధిష్ఠానమైన సత్తుండును. శూన్యమున కధిష్ఠానముగాని మిథ్యారూపమునకు శూన్యమధిష్ఠానముగాగాని యుండదు. ఈ హేతువుచే మిథ్యయైన సృష్టికి ముందు సత్తైన బ్రహ్మమున్నదని యెరుగవలెను.

(811) 17.49. పరంబ్రహ్మ పరంతత్త్వం సచ్చిదానంద లక్షణం

(శు.య; 63-యోగశిఖ-అ 2)

(812) 17.50. అక్షరం పరమం బ్రహ్మ నిర్విశేషం నిరంజనం

(కృ.య; 63-యోగశిఖ-అ 3)

టీ. పరంబ్రహ్మ-**పరబ్రహ్మము;** పరంతత్వం-**పరతత్త్వమైనది;** సచ్చిదానందలక్షణం-**సత్యజ్ఞానా నంద స్వరూపమైనది;** అక్షరం-**నశింపనిది;** పరమం-**ఉత్కృష్టమైనది;** బ్రహ్మ-**బ్రహ్మమైనది;** నిర్విశేషం-**గుణములు లేనిది (తనకన్న మిగిలినది మరియొకటిలేనిది);** నిరంజనం-**దేనినంటక పరిశుద్ధమైనది.**

తా॥ బ్రహ్మ మసంగము. సచ్చిదానంద స్వరూపము.

(813) 17.51. బ్రహ్మైవైక మనాద్యంత మబ్ధివ త్ప్రవిజృంభతే

(814) 17.52. నకించిద్భావనాకారం యత్తద్బ్రహ్మ పరం విదుః

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 5)

టీ. ఏకం-**అద్వితీయమైన;** అనాద్యంతం-**అద్యంతములులేని;** బ్రహ్మైవ-**బ్రహ్మమే;** అబ్ధివత్-**సముద్రము వలె;** ప్రవిజృంభతే-**మాయవలన విజృంభించుచున్నది;** యత్-**ఏది;**

భావనాకారం-**భావించుటకు తగిన యాకారము;** నకించిత్-**కొంచెమునుగాదో;** తత్-**అది;** పరంబ్రహ్మ-**పరబ్రహ్మము అని;** విదుః-**పెద్దలు తెలియుదురు.**

తా॥ మాయా శక్తి వలన సముద్రమువలె బ్రహ్మమే విజృంభించి సర్వ ప్రపంచ రూపమయ్యెను. అవాఙ్మానస గోచరమైన దానిని బ్రహ్మమని పెద్దలు తెలియుదురు.

(815) 17.53. ఏక మేవాద్వయం బ్రహ్మ నేహ నానాస్తి కించన

(అథర్వ; 52-మహానారాయణ-అ 3)

(816) 17.54. బ్రహ్మైవ విద్యతే సాక్షాత్ వస్తుతో వస్తుతోఽపి చ

(అథర్వ; 77-పాశుపత బ్రాహ్మణ)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** ఏకమేవ-**ఒక్కటియేయైనది;** అద్వయం-**అద్వితీయమైనది;** ఇహ-**ఈ బ్రహ్మమునందు;** నానా-**భేద ప్రకారము;** కించన-**కొంచెమును;** నాస్తి-**లేదు;** సాక్షాత్-**ప్రత్యక్షముగ;** వస్తుతోవస్తుతోఽపి చ-**సదసత్తులచేతను;** బ్రహ్మైవ-**బ్రహ్మమే;** విద్యతే-**ఉన్నది.**

తా॥ సజాతీయ విజాతీయ స్వగతభేదములేని బ్రహ్మమున నానాత్వము కొంచెమును లేదు. సత్తని వ్యవహరించినను అసత్తని వ్యవహరించినను బ్రహ్మమే కాని యన్యము లేదు.

(817) 17.55. తద్విద్యా విషయం బ్రహ్మ సత్యజ్ఞానసుఖాద్వయం

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 5)

(818) 17.56. శాంతంచ తదతీతంచ పరబ్రహ్మ తదుచ్యతే

(కృ.య; 63-యోగశిఖ-అ 6)

టీ. తద్బ్రహ్మ-**తత్పదలక్ష్యమైన బ్రహ్మము;** విద్యావిషయం-**జ్ఞానవిషయమైనది;** సత్యజ్ఞాన సుఖాద్వయం-**సత్యజ్ఞానానంద ద్వితీయ స్వరూపమైనది;** శాంతంచ-**శాంతమును;** తదతీతంచ-**శాంతమున కతీతమైనదియు;** తత్పరబ్రహ్మ-**ఆ పరబ్రహ్మము;** ఉచ్యతే-**చెప్పబడుచున్నది.**

తా॥ ఏకాదశేంద్రియములకు గోచరమగు విషయముగాక బ్రహ్మము శుద్ధబోధ విషయమైనది. బోధార్థము శాంత స్వరూపమని చెప్పబడును కాని శాంతమున కతీతమైనది. అద్వితీయమైనది. సత్యజ్ఞాన సుఖ స్వరూపమైనది.

(819) 17.57. అనుభూతిపరం తస్మాత్సారం బ్రహ్మేతి కథ్యతే

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 5)

(820) 17.58. యదిదం బ్రహ్మపుచ్ఛాఖ్యం సత్యజ్ఞానాద్వయాత్మకం

(కృ.య; 83-కఠ)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** అనుభూతిపరం-**అనుభవమునకు పరమైనది;** తస్మాత్-**ఆ హేతువు వలన;** సారమితి-**సర్వ విలక్షణమై శేషించినదని;** కథ్యతే-**చెప్పబడుచున్నది;** బ్రహ్మపుచ్ఛాఖ్యం-**బ్రహ్మ పుచ్ఛమని చెప్పబడిన;** ఇదం-**ఇది;** యత్-**ఏదియో అది;** సత్య జ్ఞానాద్వయాత్మకం-**సత్యజ్ఞానా ద్వితీయ స్వరూపమైనది.**

తా॥ ఆనందమయకోశము బ్రహ్మపుచ్ఛ మనబడును. బ్రహ్మమానంద స్వరూపము.

(821) 17.59. సద్రూపం పరమం బ్రహ్మ త్రిపరిచ్ఛేద వర్జితం
(822) 17.60. తద్బ్రహ్మానంద మద్వంద్వం నిర్గుణం సత్యచిద్ఘనం
(కృ.య; 83-కఠ)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** సద్రూపం-**సత్యస్వరూపమైనది;** పరమం-**ఉత్కృష్టమైనది;** త్రిపరిచ్ఛేదవర్జితం-**దేశకాలవస్తుపరిచ్ఛేదము లేనిది;** తద్బ్రహ్మ-**ఆ బ్రహ్మము;** ఆనందం-**ఆనంద స్వరూపమైనది;** అద్వంద్వం-**సుఖదుఃఖాది ద్వంద్వములులేనిది;** నిర్గుణం-**గుణరహితమైనది;** సత్యచిద్ఘనం-**సత్యజ్ఞానఘనమైనది.**

తా॥ చెదరని సత్యజ్ఞానములు స్వరూపముగావున సత్యచిద్ఘన మనబడెను. వడగళ్ళు జలఘనమగు విధముననే పరబ్రహ్మము సచ్చిదానందఘనమని చెప్పబడుచున్నది. కేవల జ్ఞప్తి మాత్రమే బ్రహ్మము.

(823) 17.61. సర్వాదిష్ఠాన మద్వంద్వం పరబ్రహ్మ సనాతనం
(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 3; కృ.య; 85-రుద్రహృదయ)

(824) 17.62. ప్రజ్ఞానమేవ తద్బ్రహ్మ సత్య ప్రజ్ఞానలక్షణం
(అథర్వ; 61-మహా-అ 4; కృ.య; 85-రుద్రహృదయ)

టీ. సర్వాధిష్ఠానం-**సర్వమునకు నధిష్ఠానమైన;** పరబ్రహ్మ-**పరబ్రహ్మము;** అద్వంద్వం-**సుఖ దుఃఖాది ద్వంద్వములేనిది;** సనాతనం-**అనాది సిద్ధమైనది;** తద్బ్రహ్మ-**ఆ బ్రహ్మము;** ప్రజ్ఞానమేవ-**ప్రజ్ఞానమే;** సత్యప్రజ్ఞానలక్షణం-**సత్యప్రజ్ఞాన స్వరూపమైనది.**

తా॥ బ్రహ్మము సద్రూపమైనది, చిద్రూపమైనది.

(825) 17.63. అస్తీత్యుక్తే జగత్సర్వం సద్రూపం బ్రహ్మ తద్భవేత్
(826) 17.64. భాతీత్యుక్తే జగత్సర్వం భావం బ్రహ్మైవ కేవలం
(కృ.య; 98-వరాహ)

టీ. జగత్సర్వం-**సమస్త జగత్తును;** అస్తీత్యుక్తే-**ఉన్నదని చెప్పబడుచుండగా;** తత్‌సద్రూపం-**ఆ సద్రూపము;** బ్రహ్మ-**బ్రహ్మము;** భవేత్-**అగును;** జగత్సర్వం-**సర్వజగత్తు;** భాతీత్యుక్తే-

ప్రకాశించుచున్నదని చెప్పబడుచుండగా; భావం-**ఆ ప్రకాశము;** కేవలం-**అద్వితీయమైన;** బ్రహ్మైవ-**బ్రహ్మమేయగును.**

తా॥ అస్తియను నంశమును భాతియను నంశమును బ్రహ్మమగును. తక్కిన నామరూపములు జగత్తగును. బ్రహ్మాంశములను విడువగ జగత్తునకు మిథ్యాత్వమే శేషించును. ప్రియము మొదటి రెండు అంశములందే యుండునుగాన అస్తి భాతి ప్రియములు బ్రహ్మాంశములు. నామరూపములు జగత్తు. అస్తి భాతిప్రియములనగ సత్యజ్ఞానానందములే.

(827) 17.65. బ్రహ్మమాత్ర చిదాకాశం సచ్చిదానంద మద్వయం
(828) 17.66. బ్రహ్మణోఽన్య త్పరం నాస్తి బ్రహ్మణోఽన్యజ్జగన్నచ

టీ. బ్రహ్మసూత్రచిదాకాశం-**బ్రహ్మస్వరూపమైన చిదాకాశము;** సచ్చిదానందం-**సత్యజ్ఞానానంద స్వరూపమైనది;** అద్వయం-**అద్వితీయమైనది;** బ్రహ్మణః-**బ్రహ్మముకన్న;** అన్యత్పరం-**ఇతరమైనదొకటి;** నాస్తి-**లేదు;** బ్రహ్మణః-**బ్రహ్మముకన్న;** అన్యత్-**ఇతరమైన;** జగత్-**జగత్తును;** న-**లేదు.**

తా॥ సత్యజ్ఞానానంద స్వరూపమైన బ్రహ్మమున కితరమైనది యనృత దుఃఖ స్వరూపమైనది గావున లేనిదగును.

(829) 17.67. బ్రహ్మణోఽన్య దహం నాస్తి బ్రహ్మణోఽన్య త్ఫలం నహి
(830) 17.68. బ్రహ్మణోఽన్యత్తృణం నాస్తి బ్రహ్మణోఽన్య త్పదం నహి

(కృ.య; 37-తేజోబిందు)

టీ. బ్రహ్మణః-**బ్రహ్మముకన్న;** అన్యత్-**ఇతరమైన;** అహం-**అహం వృత్తియైన బుద్ధి;** నాస్తి-**లేదు;** బ్రహ్మణః-**బ్రహ్మముకన్న;** అన్యత్-**ఇతరమైన;** ఫలం-**ఫలము;** నహి-**లేదు; బ్రహ్మమును తెలిసికొనుట తప్ప ఇతర కార్యముల జేసిన ఫలము లేదు;** బ్రహ్మణః-**బ్రహ్మముకన్న;** అన్యత్-**ఇతరము;** తృణం-**తృణమైనను;** నాస్తి-**లేదు;** బ్రహ్మణః-**బ్రహ్మముకన్న;** అన్యత్-**ఇతరమైన;** పదం-**స్థానము (గతి);** నహి-**లేదు.**

తా॥ బ్రహ్మము కన్న నితరమైన గతిలేదు. బ్రహ్మేతరమైనది తృణమైనను లేదని భావము.

(831) 17.69. బ్రహ్మణోఽన్యో గురు ర్నాస్తి బ్రహ్మణోఽన్య దసద్వపుః
(832) 17.70. నిత్యానందమయం బ్రహ్మ కేవలం సర్వదా స్వయం

(కృ.య; 37-తేజోబిందు)

టీ. బ్రహ్మణః-**బ్రహ్మముకన్న;** అన్యః-**ఇతరుడైన;** గురుః-**గురువు;** నాస్తి-**లేదు;** బ్రహ్మణః-**బ్రహ్మముకన్న;** అన్యత్-**ఇతరమైన;** వపుః-**శరీరము;** అసత్-**లేనిదే;**

బ్రహ్మ-**బ్రహ్మము;** నిత్యానందమయం-**నిత్యానంద స్వరూపమైనది;** కేవలం-**అద్వితీయ మైనది;** సర్వదా-**ఎల్లప్పుడు;** స్వయం-**తానుదక్క నితరములేనిది, స్వతంత్రమైనది.**

తా॥ ఇతరాధారములేక బ్రహ్మము స్వయముగా నుండును.

(833) 17.71. బీజమాయా వినిర్ముక్తం పరంబ్రహ్మేతి కథ్యతే

(అథర్వ (55) ; రామరహస్య 5-2)

(834) 17.72. సద్రూప మద్వయం బ్రహ్మ ఆదిమధ్యాంతవర్జితం

(సామ; 56-వాసుదేవ)

టీ. బీజమాయా-**మూలప్రకృతి నుండి;** వినిర్ముక్తం-**విడువబడినది;** ఇతి-**ఇట్లని;** పరబ్రహ్మ-**పరబ్రహ్మము;** కథ్యతే-**చెప్పబడుచున్నది;** బ్రహ్మ-**బ్రహ్మము;** సద్రూపం-**సద్రూపము;** అద్వయం-**అద్వితీయమైనది;** ఆదిమధ్యాంతవర్జితం-**ఆదిమధ్యాంతములు లేనిది.**

తా॥ మూల ప్రకృతిలేని శుద్ధచైతన్యము పరబ్రహ్మమనబడును. బ్రహ్మమున కుత్పత్తి వినాశములు లేవు.

(835) 17.73. సర్వత్రావస్థితం శాంతం చిద్బ్రహ్మే త్యభిధీయతే

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 5)

(836) 17.74. సిద్ధాంతోధ్యాత్మశాస్త్రాణాం సర్వాపహ్నవ ఏవహి

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 5)

టీ. సర్వత్ర-**అంతట;** అవస్థితం-**ఉన్నది;** శాంతం-**శాంతమైనది;** చిద్బ్రహ్మ-**చిద్రూపమైన బ్రహ్మము;** ఇతి-**అని;** అభిధీయతే-**చెప్పబడుచున్నది;** అధ్యాత్మశాస్త్రాణాం-**వేదాంత శాస్త్రముల యొక్క;** సిద్ధాంతం-**సిద్ధాంతము;** సర్వాపహ్నవ ఏవహి-**సమస్తమును మిథ్యయని నిషేధించుటయే.**

తా॥ బ్రహ్మసూత్రములు మొదలైన వేదాంత శాస్త్రముల యొక్క సిద్ధాంతము బ్రహ్మముదక్క నితరమైనది మిథ్యయని నిషేధించుటయే యగును. జగజ్జీవేశ్వరాదికము మిథ్య యనుటయే వేదాన్త సిద్ధాంతము.

(837) 17.75. నావిద్యామస్తీహనోమాయా శాంతం బ్రహ్మేద మక్లమః

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 5)

(838) 17.76. స్వాత్మన్యారోపితాశేషాభాసవస్తు నిరాసతః

(అథర్వ; 73-అధ్యాత్మ)

టీ. స్వాత్మని-**పరమాత్మయందు;** ఆరోపితః-**కల్పింపబడిన;** అశేష-**సమస్తమయిన;** ఆభాసవస్తు-**మిథ్యారూపములయిన వస్తువుల యొక్క;** నిరాసతః-**నిరాకరణము వలన;** ఇహ-**ఈ బ్రహ్మమునందు;** నోమాయా-**మాయ లేదు;** అవిద్యా-**అవిద్యయును;**

నాస్తి-**లేదు;** ఇదంబ్రహ్మ-**ఈ బ్రహ్మము;** శాంతం-**శాంత స్వరూపమైనది;** అక్లమం-**శ్రమము లేనిది.**

తా॥ బ్రహ్మము నందు మాయచే గల్పింపబడి కార్యరూపములైన సమస్త పదార్థములను నిరాకరించుట వలన వారికి కారణమైన మాయయును నశించును. ఆ హేతువుచే నవిద్య లేదు. మాయ లేదు. త్రాడునందు భ్రాంతిచే కల్పింపబడిన పాము మిథ్యయని తోచగానే దానికి కారణమైన భ్రాంతియును మరికొంత సేపునకు నశించునట్లు కార్యమైన జగద్భావము జీవభావము నశింపగ కారణమైన మాయా విద్యా స్వరూపమును నశించును.

(839) 17.77. స్వయమేవ పరంబ్రహ్మ పూర్ణమద్వయ మక్రియం

(అథర్వ; 73-అధ్యాత్మ)

టీ. పరంబ్రహ్మ-**పరబ్రహ్మము;** స్వయమేవ-**తానుగనే యున్నది;** పూర్ణం-**పరిపూర్ణమయినది;** అద్వయం-**అద్వితీయమయినది;** అక్రియం-**క్రియలేనిది.**

తా॥ స్పష్టము.

(840) 17.78. రామఏవ పరం బ్రహ్మ రామఏవ పరం తపః

(841) 17.79. రామఏవ పరంతత్త్వం శ్రీరామో బ్రహ్మతారకం

(అథర్వ; 54-రామరహస్య)

టీ. రామఏవ-**రాముడే;** పరంబ్రహ్మ-**పరబ్రహ్మము;** రామఏవ-**రాముడే;** పరంతపః-**పరం తపుడు;** రామఏవ-**రాముడే;** పరంతత్త్వం-**పరతత్త్వము;** శ్రీరామః-**శ్రీరాముడే;** బ్రహ్మతారకం-**తారక బ్రహ్మము.**

తా॥ శ్రీరామ బ్రహ్మల కభేదాధ్యవసాయముచేసి బ్రహ్మస్వరూపునిగ రాముని నీ వాక్యమున వర్ణించిరి. "వృష్ణీనాం వాసుదేవోఽస్మి, పాండవానాం ధనంజయః-" అని గీతయందు (10-37)చెప్పబడియున్నది. "రామోఽస్మి ధనుర్భృతా"మని గీతయందు శ్రీకృష్ణభగవానులు చెప్పినందున, రాజులలో ధనుర్ధరులలో శ్రీరాములు పరబ్రహ్మ స్వరూపులని యాశయము. 'యద్యద్విభూతి మత్తత్సత్వ' (10-41) మని చెప్పుట వలన శ్రీరాములు పరబ్రహ్మమే.

(842) 17.80. చిద్రూపమాత్రం బ్రహ్మైవ సచ్చిదానంద మద్వయం

(కృ.య; 37-తేజోబిందు-అ 3)

(843) 17.81. ఋతం సత్యం పరంబ్రహ్మ సర్వసంసార భేషజం

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 5; సామ; 90-దర్శన)

టీ. బ్రహ్మైవ-**బ్రహ్మమే;** చిద్రూపమాత్రం-**చిద్రూపమైనది;** సచ్చిదానందం-**సత్యజ్ఞానానంద స్వరూపమయినది;** అద్వయం-**అద్వితీయమైనది;** ఋతం-**వ్యావహారికమును;**

సత్యం-**పారమార్థికమును;** సర్వసంసారభేషజం-**సంసారమను రోగమున కౌషధమునైనది;** పరంబ్రహ్మ-**బ్రహ్మమే.**

తా॥ వ్యవహారాదశయందు యథార్థమయినది ఋతమనంబడును. పారమార్థికము సత్యమనబడును. ఈయుభయమును బ్రహ్మస్వరూపమే. బ్రహ్మమే సత్యజ్ఞానానంద రూపమయినది.

(844) 17.82. బ్రహ్మచి ద్బ్రహ్మభువనం బ్రహ్మభూతపరంపరా
(845) 17.83. బ్రహ్మాహం బ్రహ్మచిచ్ఛత్రు ర్బ్రహ్మ చిన్మాత్రబాంధవాః

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 5)

టీ. బ్రహ్మ-**బ్రహ్మమే;** చిత్-**జ్ఞానము;** భువనం-**లోకము;** బ్రహ్మ-**బ్రహ్మమే;** భూతపరంపరా-**భూతసముదాయము;** బ్రహ్మ-**బ్రహ్మమే;** అహం-**నేను;** బ్రహ్మ-**బ్రహ్మమే;** చిత్-**చిత్తు;** శత్రుః-**శత్రువు;** బ్రహ్మ-**బ్రహ్మమే;** చిన్మాత్రబాంధవాః-**చిద్రూప బంధువులు.**

(846) 17.84. బ్రహ్మరూపతయా బ్రహ్మ కేవలం ప్రతిభాసతే
(847) 17.85. జగద్రూపం తథాప్యేత ద్బ్రహ్మైవ ప్రతిభాసతే

(అథర్వ; 76-ఆత్మ)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** బ్రహ్మరూపతయా-**బ్రహ్మరూపముచేతనే;** కేవలం-**అద్వితీయమయి;** ప్రతిభాసతే-**ప్రకాశించుచున్నది;** తథాపి-**అట్లే;** ఏతజ్జగద్రూపం-**ఈ జగద్రూపమున;** బ్రహ్మమే (ప్రతిభాసతే-**ప్రకాశించుచున్నది.**)

తా॥ బ్రహ్మము బ్రహ్మరూముగనే ప్రకాశించును. దాని కదియే యుపమానము గాని యన్యము లేదు. వివర్తమై జగద్రూపముగ బ్రహ్మమే ప్రకాశించుచున్నది అన్యమేమయును లేదు.

(848) 17.86. విద్యావిద్యాదిభేదేన భావాభావాదిభేదతః *
గురుశిష్యాదిభేదేన బ్రహ్మైవ ప్రతిభాసతే

(అథర్వ; 76-ఆత్మ)

**ఈ వాక్యమందు బ్రహ్మశబ్దము లేదు. కాబట్టి బ్రహ్మస్వరూపవాక్యముగ గ్రహించుటకు వీలులేదని తోస్తుంది. పైగా నొకటి విడిస్తేనేతప్ప ఈ ప్రకరణమందు 93 వాక్యములు కావు. దీనిని కూడ లెక్కించిన 94 వాక్యములు అవుతవి. మెట్టు మొత్తమున 1009 వాక్యములు అవుతవి. అట్లవుట మహావాక్యసంఖ్యానియమ విరుద్ధము. మహావాక్య సంఖ్య (1008) అష్టోత్తర సహస్రము అని సుప్రసిద్ధమే. పై చెప్పిన ప్రకారము తప్ప మరియొక పద్ధతిగా సంఖ్యను తగ్గించుటకు వీలుకనబడలేదు. కాబట్టి ఈ విధముగ తగ్గించి లెక్కించడమైనది. పెద్దలు మరియొక విధమున తగ్గించిన సమ్మతమే. ఏ విధమునైన తగ్గించక మాత్రము తప్పదు.*

టీ. విద్యావిద్యాదిభేదేన-**విద్యావిద్యాది భేదమునను;** భావాభావాదిభేదతః-**విషయనిర్విషయ భేదము చేతను;** గురుశిష్యాదిభేదేన-**గురుశిష్యాది భేదమునను;** బ్రహ్మైవ-**బ్రహ్మమే;** ప్రభాసతే-**ప్రకాశించుచున్నది.**

తా॥ విద్యాయోగమున గురురూపమునను, అవిద్యాయోగమున శిష్యరూపమునను, విషయయోగమున రాగిగను, నిర్విషయయోగమున విరాగిగను, నిట్లే సజ్జన దుర్జన రూపముగ నుపాధులనుబట్టి చిద్రూపమైన బ్రహ్మమే ప్రకాశించును. చిద్యోగమున త్రిగుణాత్మకమైన ప్రకృతియే గుణభేదమున చైతన్యము వహించి యాయారూపములుగ పరిణమించుచున్నది. మంచి చెడ్డలకు ప్రకృతి హేతువు. చైతన్యమున వ్యవహరించుటకు చిత్తు హేతువు.

(849) 17.87. ఇదం బ్రహ్మపరం బ్రహ్మ సత్యం బ్రహ్మ ప్రభుర్హిసః
(850) 17.88. కాలో బ్రహ్మ కలా బ్రహ్మ సుఖం బ్రహ్మ స్వయం ప్రభం
(కృ.య; 37-తేజోబిందు-అ 6)

టీ. ఇదం-**ఈలోకము;** బ్రహ్మ-**బ్రహ్మము;** పరం-**పరలోకము;** బ్రహ్మ-**బ్రహ్మము;** సత్యం-**సత్యము;** బ్రహ్మ-**బ్రహ్మము;** సః-**ఆ బ్రహ్మరూపమగు నాత్మయే;** ప్రభుర్హి-**ఈశ్వరుడు;** కాలః-**కాలము;** బ్రహ్మ-**బ్రహ్మము;** కలా-**షోడశకళా స్వరూపము;** బ్రహ్మ-**బ్రహ్మము;** సుఖం-**సుఖము;** బ్రహ్మ-**బ్రహ్మము;** స్వయంప్రభం-**స్వప్రకాశ స్వరూపమైనది.**

తా॥ సమస్తము బ్రహ్మమని యభిప్రాయము.

(851) 17.89. ఏకం బ్రహ్మ ద్వయం బ్రహ్మ మహోబ్రహ్మ శమాధికం
(852) 17.90. దోషో బ్రహ్మ గుణో బ్రహ్మ దమశ్శాంతం విభుః ప్రభుః
(కృ.య; 37-తేజోబిందు-అ 6)

టీ. బ్రహ్మ-**బ్రహ్మము;** ఏకం-**సజాతీయ విజాతీయ స్వగత భేదములేననిది;** బ్రహ్మ-**బ్రహ్మము;** అద్వయం-**అద్వితీయమయినది;** క్షమాదికం-**క్షమాదిషట్క సంపత్తియు;** దోషః-**దోషమును;** గుణః-**గుణమును;** దమః-**బాహ్యేంద్రియ నిగ్రహమును;** శాంతః-**అంతరింద్రియ నిగ్రహమును;** విభుః-**తత్వావధారణ సమర్థుడును;** ప్రభుః-**ప్రభువును;** బ్రహ్మ-**బ్రహ్మము;**

తా॥ సమస్తము బ్రహ్మమని యభిప్రాయము.

(853) 17.91. లోకో బ్రహ్మ గురుర్బ్రహ్మ శిష్యో బ్రహ్మ సదాశివః
(854) 17.92. పూర్వం బ్రహ్మ పరం బ్రహ్మ శుద్ధం బ్రహ్మ శుభాశుభం
(కృ.య; 37-తేజోబిందు-అ 6)

టీ. లోకః-**మనుష్యుడు;** బ్రహ్మ-**బ్రహ్మము;** గురుః-**గురువు;** బ్రహ్మ-బ్రహ్మము; శిష్యః-**శిష్యుడును;** సదాశివః-**సదాశివుడును;** బ్రహ్మ-**బ్రహ్మము;** పూర్వం-**పూర్వము;** బ్రహ్మ-**బ్రహ్మము;** పరం-**పరమును;** బ్రహ్మ-**బ్రహ్మము;** శుద్ధం-**శుద్ధ చైతన్యమును;** శుభాశుభం-**శుభాశుభ స్వరూపమును;** బ్రహ్మ-**బ్రహ్మమే.**

తా॥ సర్వము బ్రహ్మమే. చైతన్యము-శుద్ధచైతన్యమనియు, నీశ్వరచైతన్యమనియు, జీవచైతన్యమనియు, ప్రమాణ చైతన్యమనియు, ప్రమాతృ చైతన్యమనియు, ప్రమేయ చైతన్యమనియు, ఫలచైతన్య మనియు-నేడు విధములుగ నుండును. శుద్ధము కాక తక్కిన యారును బ్రహ్మమునకు, నుపాధి భేదము వలన గలిగినవి. మాయోపాధి గల చైతన్యము ఈశ్వర చైతన్యము. అవిద్యోపాధి గల చైతన్యము జీవచైతన్యము. బుద్ధితో గూడిన కూటస్థ చైతన్యము ప్రమాతృ చైతన్యము. మనోవృత్తితో గూడిన కూటస్థ చైతన్యము ప్రమాణ చైతన్యము. విషయములందు తెలియబడని చైతన్యము ప్రమేయ చైతన్యము. వానియందు తెలియబడు చైతన్యము ఫలచైతన్యము సకలోపాధి వినిర్ముక్తమగు చైతన్యము శుద్ధచైతన్యము (శుద్ధ బ్రహ్మము).

(855) 17.93. జీవఏవ సదా బ్రహ్మ స్వయం బ్రహ్మ సనాతనః
(శు.య; 37-తేజోబిందు-అ 6)

టీ. జీవ ఏవ-**జీవుడే;** సదా-**ఎల్లప్పుడు;** బ్రహ్మ-**బ్రహ్మమైయున్నాడు;** స్వయం-**తాను;** సనాతనః-**అనాది సిద్ధమైనవాడు (ఉత్పత్తి లేనివాడు);** బ్రహ్మ-**బ్రహ్మము.**

తా॥ త్రాడునందు భ్రాంతిచే తోచిన పాము భ్రాంతికి పూర్వమునను భ్రాంతికాలమందును భ్రాంతికి తరువాతను వాస్తవముగ పాముగాక యెట్లు త్రాడై యున్నదో యట్లే మిథ్యయై మాయచే గల్పింపబడిన జీవుడు త్రికాలములందును బ్రహ్మముగ వాస్తవముననున్నవాడు. ఇక్కడ మాయయనగా మాయా భేదమైన యవిద్యయని తెలియవలయును. తానే బ్రహ్మమని ముఖ్యాశయము.

ఇతి సార్థాంతికాత్మ బ్రహ్మస్వరూపవాక్యాని త్రినవతిః.
ఇట్లు సార్థాంతిక బ్రహ్మస్వరూపవాక్యములు తొంబదిమూడు.
ఇట్లు సప్తదశ ప్రకరణము సమాప్తము.



మహావాక్య రత్న ప్రభావళి

18. అవశిష్ట స్వరూపవాక్య ప్రకరణము

(856) 18.1. ***సర్వవిశేషం నేతినేతీతి విహాయ యదవశిష్యతే తదద్వయం బ్రహ్మ***

(శు.య; 53-అద్వయతారక)

టీ. సర్వవిశేషం-**సమస్త దృశ్యపదార్థమును;** నేతినేతీతి-**నేతినేతియని (ఇది కాదిదికాదని నేతినేతివాక్యములచే);** విహాయ-**విడిచి (విడువగా);** యత్-**ఏది;** అవశిష్యతే-**శేషించు చున్నదో;** తత్-**అది;** అద్వయం-**అద్వితీయమైన;** బ్రహ్మ-**బ్రహ్మము.**

తా॥ ఏకాదశేంద్రియములచేతను యుక్తులచేతను శాస్త్రముచేతను తెలియబడు సమస్త దృశ్యములను, ఇది బ్రహ్మము కాదిది బ్రహ్మముకాదని నిషేధింపగా, మనోవాక్కుల కందకయేది శేషించునో, యేది శేషించిన దాని నుండి మనోవాక్కులు మరలుచున్నవో, యదియే యద్వితీయమైన బ్రహ్మము. బ్రహ్మమును దెలియుట కిచ్చగింపనందాక మదించిన ఏనుగువలె మనస్సు తన పూర్ణప్రభతో సర్వజ్ఞత్వ మభినయించి చరించుచు సర్వమును నిషేధించును. బ్రహ్మము లెరుంగుట కిచ్ఛగించునపుడు సింహమును చూచిన ఏనుగువలెను, పట్టపగటి యెండలో దీపమువలెను, తనవికార మడగగ బ్రహ్మ తేజస్సు కనుగొనలేక నిశ్చలమైయుండును. ఎక్కడ మనస్సు తన చాంచల్యము మాని నిశ్చల మగుచున్నదో అక్కడనే బ్రహ్మమున్నది. అప్పుడు తాను బ్రహ్మమగుచున్నాడు.

(857) 18.2. **జీవభావ జగద్భావ బాధే ప్రత్యగభిన్నం బ్రహ్మైవావశిష్యతే**

(శు.య; 59-పైంగల)

టీ. జీవభావ-**జీవత్వమునకును;** జగద్భావ-**జగద్భావమునకును;** బాధే-**బాధకలుగుచుండగా;** ప్రత్యగభిన్నం-**ప్రత్యగాత్మకన్నవేరుగాని;** బ్రహ్మైవ-**బ్రహ్మమే;** అవశిష్యతే-**శేషించుచున్నది.**

తా॥ మేఘావరణ నశింపగ నదివరకున్న సూర్యబింబము స్పష్టముగ ప్రకాశించువిధమున, బ్రహ్మమున కల్పింబడిన మాయ కార్యమైన జగజ్జీవేశ్వరాది భేదము నశించుచుండగా బ్రహ్మము శేషించి ప్రకాశించుచుండును.

(858) 18.3. **పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే**

(859) 18.4. **పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే**

(శు.య; 10-బృహదారణ్యక; అ-7)

టీ. అదః-**పరోక్షముగనున్నదియు;** పూర్ణం-**బ్రహ్మముచే పూర్ణమయినది;** ఇదం-**ప్రత్యక్షముగ**

నున్నదనియు; పూర్ణం-బ్రహ్మముచే **పూర్ణమయినదియు;** పూర్ణాత్-**పూర్ణముకన్న (పూర్ణముగానున్నదని యూహించబడిన జగత్తుకన్న);** పూర్ణం-**పరిపూర్ణమయిన బ్రహ్మము;** ఉదచ్యతే-**అతిక్రమించు చున్నది;** పూర్ణస్య-**పూర్ణమైన బ్రహ్మముయొక్క;** పూర్ణం-**పూర్ణమును; అహం బ్రహ్మాస్మీయను భావమును;** ఆదాయ-**గ్రహించి (పొంది);** పూర్ణమేవ-**అసంగమైన కూటస్థ స్వరూప బ్రహ్మమే;** అవశిష్యతే-**శేషించుచున్నది.**

తా॥ సమస్తము పరిపూర్ణమైన బ్రహ్మమే. ఒకపాదమున నుండి పూర్ణముగనున్నట్లు గనబడు మాయకార్యమైన జగత్తు నతిక్రమించుచు బ్రహ్మము పరిపూర్ణముగనున్నది. ఉపాధులు నశింపగ కూటస్థ చైతన్యమే పరిపూర్ణ బ్రహ్మమై శేషించుచున్నది.

(860) 18.5. కార్యోపాధి రయంజీవః కారణోపాధిరీశ్వరః
(861) 18.6. కార్యకారణతాం హిత్వాపూర్ణ బోధోఽవశిష్యతే
(కృ.య; 35-శుకరహస్య)

టీ. అయంజీవః-**ఈ జీవుడు;** కార్యోపాధిః-**అవిద్యాకార్యమైన శరీరమునుపాధిగాగలవాడు;** ఈశ్వరః-**ఈశ్వరుడు;** కారణోపాధిః-**మాయాకారణమైన శరీరముపాధిగా గలవాడు;** కార్యకారణతాం-**కార్య కారణత్వమయిన యుపాధిద్వయమును;** హిత్వా-**విడిచి (విడువగ);** పూర్ణబోధః-**పూర్ణజ్ఞాన స్వరూపమగు బ్రహ్మము;** అవశిష్యతే-**శేషించుచున్నది.**

తా॥ కారణరూపముగ నుండు మాయనుపాధిగా గలిగియుండు బ్రహ్మమే ఈశ్వరుడనంబడును. కార్యమైన శరీరము నుపాధిగలిగియుండు బ్రహ్మమే జీవుడనంబడును. కార్యకారణములైన యుపాధిద్వయమును విడువగ శుద్ధ చైతన్యము శేషించును.

(862) 18.7. తత స్త్విమితగంభీరం నతేజో నతమస్తతం
(863) 18.8. అనాఖ్య మనభివ్యక్తం సత్కించి దవశిష్యతే
(సామ; 61-మహో-అ 2; కృ.య; 86-యోగకుండలీ-అ 2)

టీ. తతస్త్విమితగంభీరం-తతః-**మాయాకార్యమైన సమస్త ద్వైతమును నిషేధింపగ;** స్తిమితగంభీరం-**శాంతమును దురవగాహమైనదియు;** న తేజః-**తేజస్సుగానిదియు;** న తమః-**చీకటిగా నిదియు;** తతం-**పరిపూర్ణమయినదియు;** అనాఖ్యం-**పేరులేనిదియు;** అనభివ్యక్తం-**స్పష్టమయినది కానిదియు;** కించిత్-**ఏకాదశేంద్రియములకు విషయీకరించుటకు శక్యముగానిదియునగు;** సత్-**శూన్యముగాని యొక వస్తువు;** అవశిష్యతే-**శేషించుచున్నది.**

తా॥ కారణరూపమగు మాయను, తత్కార్యమగు నీశ్వరుని, యవిద్యను తత్కార్యమైన జీవుని, నేతినేతివాక్యములచే నిషేధించగా నవాఙ్మానసగోచరమయిన శూన్యముకాని యొక వస్తువు

శేషించుచున్నది. అదియే బ్రహ్మము. సమస్త ప్రపంచరూపమగు మనస్సు వృత్తిహీనమై నశించగ, శేషించినది బ్రహ్మమేయని భావము.

(864) 18.9. సంకల్పమనసీ భిన్నే నకదాచన కేనచిత్
(865) 18.10. సంకల్పజాతే గలితే స్వరూప మవశిష్యతే

(సామ; 61-మహా-అ 4)

టీ. కేనచిత్-**దేనిచేతనయినను;** కదాచన-**ఎప్పుడయినను;** సంకల్పమనసీ-**సంకల్పమనస్సులు;** నభిన్నే-**బిన్నములు గావు;** సంకల్పజాతే-**సంకల్ప సమూహము;** గలితే-**జారుచుంగా;** స్వరూపం-**తన రూపము (పరమాత్మ రూపము);** అవశిష్యతే-**శేషించుచున్నది.**

తా॥ ఎప్పుడును సంకల్పము మనస్సు భిన్నములు గావు. సంకల్పములు నశింపగ స్వరూపమైన పరమాత్మయే శేషించును. సంకల్పము నశింప మనస్సు వృత్తి శూన్యమగును. అమనస్క స్థితిని బ్రహ్మము శేషమయి ప్రకాశించును.

(866) 18.11. మహాప్రళయసంపత్తౌ హ్యసత్తాం సముపాసతే
(867) 18.12. అశేషదృశ్యేసర్గాదౌ శాంతమేవా శిష్యతే

(సామ; 61-మహా-అ 4)

టీ. మహా ప్రళయంసంపత్తౌ-**మహా ప్రళయమందును;** సర్గాదౌ-**సృష్టికి మొదటను;** అశేషదృశ్యే-**మాయావికారమైన సమస్త దృశ్య సమూహమును;** అసత్తాంహి-**అపహ్నవత్వమును (మిథ్యను);** సముపాసతే-**పొందుచున్నది, అప్పుడు;** శాంతం-**నిశ్చలమైన బ్రహ్మము;** అవశిష్యతే-**శేషించుచున్నది.**

తా॥ సుఖదుఃఖాది భేదములచే నానావిధములయిన సంకల్పములను నభ్యాసరూపమగు తన ప్రయత్నముచే నశింపజేయగా సమత్వమైన బ్రహ్మమే శేషించును. నడుమ పుట్టి నడుమనే నశించు స్వభావము గల మాయాకార్యమైన దృశ్యసమూహము సృష్టికి మొదటను కల్పాంతమునందును లేనిదగుచుండగా, శాంత స్వరూపమైన పరిపూర్ణ బ్రహ్మము నిస్తరంగ సముద్రమువలె శేషించియుండును.

(868) 18.13. ఖేదోల్లాసవిలాసేషు స్వాత్మకర్తృతయానయా
(869) 18.14. స్వసంకల్పే క్షయంయాతే సమతైవావశిష్యతే

(సామ; 61-మహా-అ 4)

టీ. ఖేదోల్లాసవిలాసేషు-**దుఃఖసంతోషవిలాసములందు;** అనయా-**ఈ;** స్వాత్మకర్తృతయా-**ప్రయత్న రూపమైన తనకర్తృత్వము చేతను;** స్వసంకల్పే-**తన సంకల్పము;** క్షయంయాతే-**నాశనము నొందుచుండగా;** సమతైవ-**సమత్వమైన బ్రహ్మమే;**అవశిష్యతే-**శేషించుచున్నది.**

తా॥ సుఖదుఃఖాది భేదములచే నానావిధములైన సంకల్పములను నభ్యాసరూపమగు తన ప్రయత్నముచే నశింపజేయగా సమత్వమైన బ్రహ్మమే శేషించును. 'అభ్యాసవైరాగ్యాభ్యాం తన్నిరోధః' అను యోగ సూత్రముచొప్పున నభ్యాస వైరాగ్యముల సంకల్పము నశించును.

(870) 18.15. సమతా సర్వభావేషు యాసౌ సత్యవరాస్థితిః
(సామ; 61-మహా-అ 6)

(871) 18.16. పరమామృతనామ్నీ సాసమతైవావశిష్యతే
(సామ; 61-మహా-అ 4, 6)

టీ. సర్వభావేషు-**సమస్త విషయములందును;** యాసమతా-**ఏసమత్వముగలదో;** అసౌ-ఈ **సమత్వము;** సత్యవరాస్థితిః-**శ్రేష్ఠమైన సత్యస్థితి;** సా-ఆ సమత్వమైన-**యాసత్యస్థితి;** పరమామృతనామ్నీ-**పరమామృతమని పేరుగలది;** సమతైవ-**ఆ సమత్వరూపమైన బ్రహ్మమే;** అవశిష్యతే-**శేషించుచున్నది.**

తా॥ సమస్త విషయములందు సమభావము గలిగియుండవలెను. అ సమభావమే సత్యమైన స్థితి. ఆ సమభావము సత్యమైనది. సమభావమనగా రాగద్వేషములు లేకుండుట. అట్టి సమత్వమే శేషించును. అదియే బ్రహ్మము. శేషించుట యనగా సమస్తము నశించుచుండగా నిత్యమై ఈ వస్తువుండుట.

(872) 18.17. కాలత్రయ ముపేక్షిత్ర్యా హీనాయా శ్చైత్యబంధనైః
(873) 18.18. చితశ్చైత్యముపేక్షిత్ర్యా స్సమతై వావశిష్యతే
(సామ; 61-మహా-అ 4)

టీ. కాలత్రయము పేక్షిత్ర్యాః-**మూడుకాలముల నపేక్షించునట్టియు;** చైత్యబంధనైః-**చిత్త వృత్తులను బంధములచే;** హీనాయాః-**హీనమైనట్టియు (చిత్త వృత్తులు లేనట్టియు);** చైత్యము పేక్షిత్ర్యాః-**చిత్తవృత్తి నుపేక్షించునట్టియు;** చితః-**చిత్తు యొక్క;** సమతైవ-**సమత్వమే;** అవశిష్యతే-**శేషించుచున్నది.**

తా॥ దేహేంద్రియ వృత్తులు మంచివైనను చెడ్డవైనను వాని నేవికారములు పొందక చిద్వస్తువు సమముగా తెలిసికొనుచున్నది. మంచి వృత్తుల నెరుగునపుడు వికసింపలేదు. దుర్వృత్తుల నెరుగునపుడు క్షీణించలేదు. కావున సమముగా నెరుగు చున్నదని తెలియవలయును. ఆ చిద్వస్తువు మూడుకాలముల నపేక్షింపక చిత్తవృత్తులు లేక చిత్తవృత్తుల నపేక్షింపక స్వయముగ సత్యమై ప్రకాశించుచున్నది. సమత్వము గలిగిన ఆ చిత్తే శేషించుచున్నది.

(874) 18.19. సాహి వాచా మగమ్యత్వా దసత్తా మివ శాశ్వతీం
(875) 18.20. నై రాత్మ్య సిద్ధాంత దశా ముపయాతేవశిష్యతే
(సామ; 65-సన్న్యాస)

టీ. సా–ఆ **సమత్వము;** వాచాం–**వాక్కులకు;** అగమ్యత్వాత్–**అగమ్యమగుట వలన;** శాశ్వతీం–శాశ్వతమైన; నైరాత్మ్య సిద్ధాంతదశాం–**ఆత్మయున్నదని చెప్పుట కవకాశములేని స్థితిని;** అసత్తాం–**అసత్తును పొందినట్లు;** ఉపయాతే–**పొందుచున్నది;** అవశిష్యతే–**శేషించు చున్నది.**

తా॥ అసత్యమైన యాస్థితి వాగాదీంద్రియముల కగోచరమైనందున నితర దృశ్యములుగాని యితర జ్ఞానములుగాని లేనందున శూన్యమువలె నాత్మలేని స్థితి యట్లుండునుగాని, వాస్తవమున నా స్థితి శేషించుచున్నది.

(876) 18.21. యావద్యావ న్మునిశ్రేష్ఠ స్వయం సంత్యజ్యతేఽఖిలం
(877) 18.22. తావత్తావ త్పరోలోకః పరమాత్మైవ శిష్యతే

(అథర్వ; 70–అన్నపూర్ణ)

టీ. మునిశ్రేష్ఠ–**ఓ నిదాఘుడ;** యావద్యావత్–**ఎంతయెంత వరకు;** స్వయం–**తాను;** అఖిలం–**సమస్తమును;** సంత్యజ్యతే–**విడుచుచున్నాడో;** తావత్తావత్–**అంతయంత వరకు;** పరమాత్మైవ–**పరమాత్మయే;** శిష్యతే–**శేషించుచున్నది;** లోకః–**అట్లెరిగిన మనుష్యుడు;** పరః–**శ్రేష్ఠుడు.**

తా॥ దృశ్యరూపమే యాత్మయను నితర సిద్ధాంతముల నొకదానని తరువాత నొకదానినని విడువవచ్చును. అట్లు వానిని విడుచుచుండగ నద్వైతసిద్ధాంతోక్తమయిన నిర్గుణబ్రహ్మము విడుచుటకశక్యమై శేషించియుండును. ఇట్లు ఉభయ సిద్ధాంతముల నెరిగినవాడే శ్రేష్ఠుడు. అన్నమయకోశమగు స్థూలదేహమే యాత్మయని చార్వాక సిద్ధాంతము, స్థూలదేహము దృశ్యమగుటను స్వప్నావస్థలలో లేకుండుట తెలియుటవలనను విడువవచ్చును. అట్లు వానిని విడుచుచుండగా నద్వైత సిద్ధాంతోక్తమయిన నిర్గుణబ్రహ్మము విడుచుట కశక్యమై శేషించియుండును. ఇట్లే ప్రాణమనో విజ్ఞానానందాదులు ఆత్మయను సిద్ధాంతము విడుచుచుండగా నిర్విశేషబ్రహ్మము మాత్రము శేషించియుండును. అన్వయ వ్యతిరేకములచే దెలియవచ్చును. అన్వయమనగా సర్వావస్థలందును విడుచుటకు శక్యముగాక ప్రకాశించుచుండుట. వ్యతిరేకమనగానొక యవస్థయందుండి మఱియొక యవస్థయందు లేకుండుట. స్థూలదేహము జాగ్రదవస్థయందుండుట యన్వయము. స్వప్నావస్థయందు లేకుండుట వ్యతిరేకము. లింగదేహము (మనస్సు) స్వప్నములో నుండుట యన్వయము. సుషుప్తిలో లేకుండుట వ్యతిరేకము. కారణశరీరము (అవిద్య) సుషుప్తియందున్నది. సమాధియందు లేదు. ఇట్లు నిర్విశేష బ్రహ్మావరణములైన చార్వాక బౌద్ధప్రాభాకరాది సిద్ధాంతములను విడుచుచుండగా నవస్థాత్రయ సాక్షియై సత్యజ్ఞానానంత స్వరూపమై భేదత్రయ రహితమైన యద్వైత సిద్ధాంతోక్త బ్రహ్మము విడువబడక శేషించియుండును. అట్లెరిగినవాడే బ్రహ్మవిదుడు.

(878) 18.23. అభ్యాసేన పరిస్పందే ప్రాణానాం క్షయమాగతే
(879) 18.24. మనః శ్రమమాయతి నిర్వాణ మవశిష్యతే

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 2)

టీ. అభ్యాసేన-**ధ్యానయోగాభ్యాసముచే;** ప్రాణానాం-**ప్రాణముల యొక్క;** పరిస్పందే-**చలనము;** క్షయమాగతే-**క్షయమగుచుండగా;** మనః-**మనస్సు;** ప్రశమం-**ప్రశాంతమును;** ఆయాతి-**పొందుచున్నది;** నిర్వాణం-**మోక్షరూపమైన సుఖము;** అవశిష్యతే-**శేషించుచున్నది.**

తా॥ దృఢధ్యానమునగాని ప్రాణామామమున గాని వాయువు చలింపక కుంభక స్థితినుండగ మనస్సు శాంతము నొందును. నిర్వాణము శేషించియుండును. ప్రాణాయామమున నుచ్ఛ్వాసనిశ్వాసములు లేక వాయువు నిలుచును. ధ్యానమున ధ్యేయముదక్క నితరము గోచరముగాదు. కనుక శ్వాసములు వచ్చుచున్నవాని యెడ స్ఫురణయుండదు. సుషుప్తి స్థితివలెనే యుండును. సుషుప్తియందు శ్వాసములు వచ్చుచున్న నవి వచ్చుచున్నట్లు తెలియుటలేదు. ధ్యానమునను నట్లే యుండగా మనస్స శాంతించును. నిర్వాణమైన బ్రహ్మము శేషించును. సుషుప్తియందు ధ్యేయముగాక యజ్ఞానము శేషించుటచే ధ్యానమునకును సుషుప్తికిని భేదముగలదని తెలియవలయును.

(880) 18.25. జ్ఞేయవస్తు పరిత్యాగే విలయం యాతి మానసం
(881) 18.26. మానసే విలయం యాతే కైవల్య మవశిష్యతే

(అథర్వ; 53-శాండిల్య)

టీ. జ్ఞేయవస్తుపరిత్యాగే-**దృశ్యత్యాగమున (విషయము నవలంభింపనపుడు);** మానసం-**మనస్సు;** విలయం-**నాశమును;** యాతి-**పొందుచున్నది;** మానసే-**మానసము;** విలయంయాతే- **లయము నొందుచుండగ;** కైవల్యం-**కేవలత్వమే;** అవశిష్యతే-**శేషించు చున్నది.**

తా॥ విషయము నవలంబివనపుడు సంకల్పరహితమయిన మనస్స నశించును. మనోజృంభణము లేనపుడు కేవల ప్రత్యేగాత్మయే శేషించును.

(882) 18.27. యతో వాచో నివర్తంతే వికల్పకలనాన్వితా
(883) 18.28. వికల్పసంక్షయా జ్జంతోః పదం తదవశిష్యతే

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 2)

టీ. యతః-**ఏ బ్రహ్మము నుండి;** వికల్పకలనాన్వితాః-**అంతరత్వము గలిగిన;** వాచః-**వాగాదీంద్రియములు; నివర్తతే (బ్రహ్మము నెరుంగలేక) మరలుచున్నవో (ఆ కారణము వలన);** జంతోః-**జంతువునకు;** వికల్పసంక్షయాత్-**వాగ్వికల్పనాశమున;** తత్పదం-**బ్రహ్మాపదము;** అవశిష్యతే-**శేషించుచున్నది.**

తా॥ నిర్వికల్పములు కాని మనోవాక్కులు బ్రహ్మము నెరుంగ ప్రయత్నించి యెరుగలేక నిర్వికల్ప బ్రహ్మము నుండి మరలుచున్నవి. వికల్పములైన మనోవాక్కులు నశింప బ్రహ్మము నిర్వికల్పముగాన శేషించును. ఒకప్పుడుండి యొకప్పుడు లేకుండుట వికల్పము.

(884) 18.29. చిద్వ్యోమైవ కిలాస్తీహ పరాపరవివర్జితః

(885) 18.30. సర్వత్రాసంభవాచ్చైత్యం యత్కల్పాంతేఽవశిష్యతే

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 5)

టీ. ఇహ-**ఈ జగమునందు;** కల్పాంతే-**కల్పాంతమునందు;** యచ్చైతన్యం-**ఏ చిత్తవ్యాపారము;** సర్వత్ర-**అంతట;** అసంభవాత్-**సంభవింపమివలన;** పరాపరవివర్జితః-**జీవేశ్వర వ్యవహారములేని;** చిద్వ్యోమైవ-**చిదాకాశమే;** అస్తికిల-**ఉన్నదిగదా;** అవశిష్యతే-**చిదాకాశమే శేషించుచున్నది.**

తా॥ వికల్పమైన చిత్తవృత్తి కల్పాంతమందు (సుషుప్తియందు) నశించుచుండగా జగజ్జీవేశ్వరాది భేదములేని చిదాకాశమే నిర్వికల్పమై శేషించుచున్నది.

(886) 18.31. పంచరూపపరిత్యాగా దర్వరూపప్రహాణతః

(887) 18.32. అధిష్ఠానం పరంతత్వ మేకం సచ్ఛిష్యతే మహత్

(ఋ; 107-బహ్వృచ)

టీ. పంచరూప పరిత్యాగాత్-**బ్రహ్మవిష్ణుమహేశ్వర రుద్ర సదాశివ రూపములను పరిత్యజించుట వలనను;** అర్వరూపప్రహాణతః-**అర్వ రూపనాశము వలనను;** అధిష్ఠానం-**జగత్తున కాధారమగు;** మహత్- **గొప్పదియగు;** సత్-**సద్వస్తువు;** శిష్యతే-**శేషించు చున్నది.**

తా॥ అర్వమనగ పంచభూతములును, వాని కార్యమైన జగత్తును. నామరూపాత్మకమైనది (సృష్టి) యెట్లు గలిగినో యట్లే నశింప సద్వస్తువులైన బ్రహ్మమే శేషించుచున్నది. మనోజృంభణము నశింప జగదధిష్ఠానమైన సద్వస్తువు కేవలమై ప్రకాశించును. "మనోజృంభణ రాహిత్యే యథా సాక్షి నిరాకులః। మాయాజృంభణ రాహిత్యే సత్తథైవ నిరాకులం"అని విద్యారణ్యవచనము గలదు. బ్రహ్మమే యేకవ్యష్టి స్థూలలింగాత్మకమైన శరీరమున నుండుటచే ప్రత్యగాత్మయనియు కూటస్థుడనియు చెప్పబడినట్లు, మాయయు నావ్యష్టి స్థూల లింగాత్మకమైన శరీరముననుండి మనస్సని వ్యవహరింపబడుచున్నది. కూటస్థ బ్రహ్మముల కెట్లు భేదములేదో యట్లే మనస్సునకు మాయకు భేదము లేదు. మాయయు తత్కార్యమైన సమస్తమును నశింప సత్తే శేషించును.

(888) 18.33. సర్వవేదాంత సిద్ధాంతసారం వచ్మి యథార్థతః

(889) 18.34. స్వయంమృత్వా స్వయంభూత్వా స్వయమేవావశిష్యతే

(కృ.య; 3-కఠ)

టీ. సర్వవేదాంత సిద్ధాంతసారం-**సమస్తోపనిషత్సిద్ధాంత సారమును;** యథార్థతః-**ఉన్నదియున్నట్లుగ;** వచ్మి-**చెప్పుచున్నాను (అదెట్లనిన);** స్వయం-**బ్రహ్మమగుతాను;** మృత్వా-**చచ్చినను (తనయందు కల్పింపబడిన శరీరములందు ప్రవేశింపగ నా శరీరములు నశించునపుడు తాను నశించునట్లు మూఢులకు గనపడుచున్నను);** స్వయం-**బ్రహ్మమగుతాను;** భూత్వా-**పుట్టినను (తనయందు గల్పింపబడి శరీరములు పుట్టుచుండగా తాను పుట్టుచున్నట్లు గనబడుచున్నను);** స్వయమేవ-**బ్రహ్మమగు తానే;** అవశిష్యతే-**శేషించుచున్నాడు.**

తా॥ ఘటము పుట్టునపుడును నశించునపుడును ఘటాకాశము పుట్టుచున్నట్లు నశించుచున్నట్లు గనపడుచున్నను వాస్తవమున నెట్లు శేషించియున్నదో, యట్లే శరీరములు పుట్టుచుండ నశించుచుండ మూర్ఖులకు తాను పుట్టచు నశించుచున్నట్లు గనపబడును గాని దేహాత్మబుద్ధిలేని జ్ఞానికి తాను శేషించుటయే తెలియును. "నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః" - అను గీతా వాక్యము (2-16) చొప్పున సద్వస్తువున కెప్పుడును లేకుండుట యుండదు. అసత్తుకుండుట యుండదు. ఇదియే సర్వవేదాంత సిద్ధాంతము.

(890) 18.35. అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం
తథా రసం నిత్య మగంధవచ్చ యత్
(891) 18.36. అనా ద్యనంతం మహతః పరం ధ్రువం
తదేవ శిష్యత్య మలం నిరామయం
(శు.య; 59-పైంగల; కృ.య; 86-యోగకుండలీ)

టీ. యత్-**ఏది;** అశబ్దం-**శబ్దముగానిదో;** అస్పర్శం-**స్పర్శముగానిదో;** అరూపం-**రూపముగానిదో;** అవ్యయం-**నాశముగానిదో;** తథా-**అట్లే;** అరసం-**రసము గానిదో;** నిత్యం-**నిత్యమైనదో;** అగంధవత్-**గంధవంతముగానిదో;** అనాది-**ఆది లేనిదో;** అనంతం-అంతము లేనిదో; మహతఃపరం-**మహత్తత్వమునకు పరమైనదో;** ధ్రువం-**నిశ్చయమైనదో;** అమలం-**శుద్ధచైతన్య స్వరూపమైనదో;** నిరామయం-**రోగ హీనమైనదో;** తదేవ-**అదియే;** శిష్యతి-**శేషించుచున్నది.**

తా॥ ఏకాదశేంద్రియము వాని విషయములును నశించుచుండగా వాని కన్నిటికిని విలక్షణమైన బ్రహ్మము నిత్యమై శేషించుచున్నది.

ఇతి సార్థాంతికావశిష్ట స్వరూపవాక్యాని షట్త్రింశత్.
ఇట్లు సార్థాంతికావశిష్టవిధస్వరూపవాక్యములు ముప్పదియారు.
ఇతి సార్థాంతికాష్టవిధస్వరూపవాక్యా న్యాహత్యతు ద్వావింశత్యధిక త్రిశతక.
ఇట్లు సార్థాంతికాష్టవిధ స్వరూపవాక్యములు మొత్తం మూడువందల యిరువదిరెండు.
ఇట్లు పదునెనిమిదవ ప్రకరణము సమాప్తము.

మహావాక్య రత్న ప్రభావళి

19. ఫలవాక్యములు

(892) 19.1. **సర్వోహవై తత్పరమం బ్రహ్మ వేదబ్రహ్మైవ భవతి**
(అథర్వ; 5-ముండక-ముం 3)

టీ. సర్వోహవై-**సమస్తమును;** తత్-**తత్పదలక్ష్యమైనట్టియు;** పరమం-**ఉత్కృష్టమైనట్టియు;** బ్రహ్మ-**బ్రహ్మమును;** వేద-**తెలిసికొన్నట్టివాడు;** బ్రహ్మైవ-**బ్రహ్మమే;** భవతి-**అగుచున్నాడు.**

తా॥ సమస్తమును బ్రహ్మమని తెలిసికొనువాడు బ్రహ్మమే యగుచున్నాడు.

(893) 19.2. **బ్రహ్మవిదాప్నోతి పరం**
(కృ.య; 7-తైత్తిరీయ; ఆనందవల్లి)

టీ. బ్రహ్మవిత్-**బ్రహ్మవిదుడు;** పరం-**పరమపదమును;** ఆప్నోతి-**పొందుచున్నాడు.**

తా॥ బ్రహ్మజ్ఞాని ప్రకృతికతీతమైన పరమపదమును బొందును.

(894) 19.3. **బ్రహ్మసంస్థోఽ మృతత్వ మేతి**
(సామ; 9-ఛాందోగ్య-ప్ర 2-ఖం 23)

టీ. బ్రహ్మసంస్థః-**బ్రహ్మముననున్నవాడు;** అమృతత్వం-**నాశనరహితమైన కైవల్యమును;** ఏతి-**పొందుచున్నాడు.**

తా॥ బ్రహ్మమును తెలిసికొనువాడు బ్రహ్మసంస్థుడు.

(895) 19.4. **తరతి శోక మాత్మవిత్**
(సామ; 9-ఛాందోగ్య-ప్ర 7-ఖం 1)

టీ. ఆత్మవిత్-**ఆత్మజ్ఞాని;** శోకం-**శోకమును;** తరతి-**దాటుచున్నాడు.**

తా॥ సచ్చిదానంద స్వరూపమగు నాత్మయే తానని తెలిసికొనువాడు అనృత జడ దుఃఖమైన జగత్తును దాటుచున్నాడు.

(896) 19.5. **య ఏవం వేదాహం బ్రహ్మాస్మీతి స ఇదం సర్వం భవతి**
(శు.య; 10-బృహదారణ్యక-బ్రా 4)

టీ. యః-**ఎవడు;** ఏవం-**ఈ రీతిగ;** అహం-**నేను;** బ్రహ్మ-**బ్రహ్మము;** అస్మి-**అగుచున్నాను;** **అని;** వేద-**తెలిసికొనుచున్నాడో;** సః-**వాడు;** ఇదం సర్వం-**ఈ సమస్తమును;** భవతి-**అగుచున్నాడు.**

తా॥ ఎవ్వడు బ్రహ్మమే నేనని తెలిసికొనుచున్నాడో వాడే సర్వాత్మ యగుచున్నాడు.

(897) 19.6. స ఏష విసుకృతో విదుష్కృతో బ్రహ్మవిద్వాన్ బ్రహ్మైవ వాభిప్రైతి
(ఋ; 25-కౌషీతకి బ్రాహ్మణ)

టీ. సఏష బ్రహ్మవిద్వాన్-**ఆ ఈ బ్రహ్మజ్ఞాని;** విసుకృతః-**పుణ్యములేనివాడై;** విదుష్కృతః-**పాపములేనివాడై;** బ్రహ్మైవ-**బ్రహ్మమునే;** అభిప్రైతి-**పొందుచున్నాడు.**

తా॥ బ్రహ్మజ్ఞాని పుణ్యపాప స్వరూపమగు కర్మము నశింపగ నిరంజనుడై బ్రహ్మమును పొందుచున్నాడు. పునర్జన్మము నొందదు. పుణ్యకర్మము నొనర్చిన బ్రహ్మలోకాదులకు బోయి మరల జనించును. పుణ్యపాపముల వలన కర్మము అభివృద్ధి నొందునుగాని నశింపదు. బ్రహ్మజ్ఞానమున కర్మక్షయము కాగా మోక్షమును నొందుచున్నాడు.

(898) 19.7. య ఏవం నిర్బీజం వేద నిర్బీజ ఏవ స భవతి
(శు.య; 30-సుబాల-ఖం 9)

టీ. యః-**ఎవడు;** ఏవం-**ఈ రీతిగ;** నిర్బీజం-**కారణములేని బ్రహ్మమును;** వేద-**తెలిసికొనుచున్నాడో;** సః-**వాడు;** నిర్బీజ ఏవ-**బ్రహ్మమే (కర్మబీజము లేనివాడే);** భవతి-**అగుచున్నాడు.**

తా॥ ఎవడు నిష్కారణమైన బ్రహ్మము నెరుగుచున్నాడో వాడు జన్మకారణమైన కర్మము లేనివాడై బ్రహ్మమే యగుచున్నాడు.

(899) 19.8. తద్బ్రహ్మైవాహ మస్మీతి బ్రహ్మ ప్రణవ మనుస్మరన్ భ్రమరకీట
న్యాయేన శరీరత్రయ ముత్సృజ్య సన్న్యాసేనైవ దేహత్యాగం
కరోతి స కృతకృత్యో భవతి
(అథర్వ; 43-నారదపరివ్రాజక)

టీ. అహం-**నేను;** తద్బ్రహ్మైవ-**ఆ బ్రహ్మమే;** అస్మీతి-**అగుచున్నానని;** బ్రహ్మప్రణవం-**బ్రహ్మ స్వరూపమైన యోంకారమును;** అనుస్మరన్-**స్మరించుచు;** భ్రమరకీటన్యాయేన-**భ్రమరకీట న్యాయముచేత;** శరీరత్రయం-**శరీరత్రయాభిమానమును (శరీరమే నేనను నభిమానమును);** ఉత్సృజ్య-**విడిచి;** సన్న్యాసేనైవ-**శాస్త్రోక్తముగ స్వీకరించిన సన్న్యాసాశ్రమముచేతనే;** దేహత్యాగం-**స్థూలదేహత్యాగమును;** కరోతి-**చేయుచున్నాడో;** సః-**వాడు;** కృతకృత్యః-**చేయబడిన కార్యముగలవాడు;** భవతి-**అగుచున్నాడు. ఇక చేయుటకు గార్యమేదియును లేనివాడని తాత్పర్యము.**

తా॥ భ్రమరము పురుగును తీసికొనివచ్చి దాని చుట్టు తిరుగుచు ధ్వనిచేయుచుండును. ఆ ధ్వనియందే చిత్తముగలదియై కీటకము క్రమముగభ్రమరమగును. ఇదియే భ్రమరకీటక

న్యాయము. బ్రహ్మస్వరూపమైన యోంకారమును మనస్సు ధ్యానించుచుండగ నా యోంకారమేయగును. ఎవ్వడు దేహాభిమానమును విడిచి సన్న్యాసాశ్రమమును స్వీకరించి ప్రణవమును ధ్యానించుచు స్థూలదేహమును విడుచునో వాడు కృతకృత్యుడగును. మోక్షము నొందుచున్నాడు.

(900) 19.9. తమేవం జ్ఞాత్వా విద్వాన్ మృత్యుముఖా త్ప్రముచ్యతే
(అథర్వ; 43-నారదపరివ్రాజక)

(901) 19.10. తదైవ విద్వాంస ఇహైవామృతా భవంతి
(శు.య; 99-కాత్యాయనీయ)

టీ. తం-**ఆ బ్రహ్మమును;** ఏవం-**శ్రవణమనన నిధిధ్యాసన పూర్వముగ;** జ్ఞాత్వా-**ఎరిగి;** విద్వాన్-**జ్ఞాని;** మృత్యుముఖాత్-**సంసారరూప మృత్యుముఖము నుండి;** ప్రముచ్యతే-**విడువబడుచున్నాడు;** తదా-**అప్పుడు;** ఏవం-**ఈ రీతిగ;** విద్వాంసః-**పండితులు;** ఇహైవ-**ఈ దేహమునందే;** అమృతాః భవంతి-**బ్రహ్మస్వరూపులగు చున్నారు.**

తా॥ అపరోక్ష జ్ఞానమున బ్రహ్మసాక్షాత్కారము గల పండితులు సంసారరూప మృత్యు ముఖము నుండి విడువబడినవారై ఈ దేహముతో నుండియు బ్రహ్మమగుచున్నారు. వారే జీవన్ముక్తులు.

(902) 19.11. అనాద్యనంతం మహతఃపరం ధ్రువం నిచాయ్య తన్మృతుముఖా త్ప్రముచ్యతే
(కృ.య; 3-కఠ-అ 1-వ 3)

టీ. అనాది-**తనకాదిలేనట్టియు;** అనంతం-**అంతములేనట్టియు;** మహతఃపరం-**మహ తత్త్వమునకు పరమైనదియు;** ధ్రువం-**నిశ్చయమైనదియునగు బ్రహ్మమును;** నిచాయ్య-**ఎరిగి;** తన్మృత్యుముఖాత్-**ఆ మృత్యుముఖము నుండి;** ప్రముచ్యతే-**విడువబడు చున్నాడు.**

తా॥ బ్రహ్మజ్ఞాని సంసార రూపముగ నున్న మృత్యువు నుండి విడువబడుచున్నాడు.

(903) 19.12. యద్జ్ఞాత్వా ముచ్యతే జంతుః అమృతత్త్వంచ గచ్ఛతి
(కృ.య; 3-కఠ-అ 3-వ 6)

టీ. జంతుః-**విద్వాంసుడు;** యత్-**ఏ బ్రహ్మమును;** జ్ఞాత్వా-**ఎరిగి;** ముచ్యతే-**ముక్తుడగు చున్నవాడై;** అమృతత్త్వంచ-**నాశరహితమైన కైవల్యమును గూర్చి;** గచ్ఛతి-**పొందుచున్నాడు.**

తా॥ బ్రహ్మము తానేనని ఎరిగిన విద్వాంసుడు ముక్తుడై బ్రహ్మమే యగుచున్నాడు.

(904) 19.13. యదాపశ్యః పశ్యతి రుక్మవర్ణం
కర్తారమీశం పురుషం బ్రహ్మయోనిం
(905) 19.14. తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ
నిరంజనః పరమం సామ్యమభ్యుపైతి
(అథర్వ; 5-ముండక-ముం 3-ఖం 1)

టీ. యదా-**ఎప్పుడు;** పశ్యః-**చూచువాడు (జ్ఞాని);** రుక్మవర్ణం-**బంగారు వర్ణము గలిగినట్టి (స్వయంప్రకాశ మానుడగు);** కర్తారం-**సకల జగత్కర్తయైనట్టియు;** పురుషం-**పురుషుడగు నట్టియు;** బ్రహ్మయోనిం-**బ్రహ్మకు కారణమగునట్టియు (వేదమునకు కారణమగునట్టియు);** ఈశం-**నియామకుడునంతర్యామియునగు నీశ్వరుని;** పశ్యతి-**చూచుచున్నాడో;** తదా-**అప్పుడు;** విద్వాన్-**అజ్ఞాని;** పుణ్యపాపే-**పుణ్యపాపములను (కర్మబంధమును);** విధూయ-**ఎగరగొట్టి;** నిరంజనః-**నిర్దోషుడై (దేనినంటనివాడై);** సామ్యం-**సమత్వమైన;** పరమం-**ప్రకృతికి పరమైన బ్రహ్మమును;** అభ్యుపైతి-**పొందుచున్నాడు.**

తా॥ జగత్తు ఇంద్రజాలమునవంటిది. జగత్కర్తయగు నీశ్వరుడు ఇంద్రజాలకుని వంటివాడు. ఇంద్రజాలకుని జూడనంతవరకు నింద్రజాలము సత్యముగ నున్నట్లుండును. మనుష్యుడెప్పుడింద్ర జాలకు నెరుగుచున్నాడో యపుడింద్రజాలము మిథ్యయని నిరసించుచు స్థిమితుడగును. అట్లే జగత్తునకు నిమిత్తకారణభూతుడైన ఈశ్వరునెరింగిన జగత్తునందలి వ్యామోహము నశించును. అప్పుడు శుద్ధశాంతమైన బ్రహ్మము నొందుచున్నాడు.

(906) 19.15. ఏతద్యోవేదవిహితం గుహాయా మవిద్యాగ్రంథిం వికిరతీహ సౌమ్య
(అథర్వ; 5-ముండక-ముం 2)

టీ. సౌమ్య-**ఓ శ్వేతకేతూ;** గుహాయాం-**పంచకోశాత్మకమైన గుహయందు;** నిహితం-**ఉన్నట్టి;** ఏతత్-**ఈ బ్రహ్మమును;** యః-**ఎవడు;** వేద-**తెలిసికొనుచున్నాడోవాడు;** ఇహ-**ఈ దేహ మందే;** అవిద్యాగ్రంథిం-**అ విద్యయను ముడిని;** వికిరతి-**చిమ్ముచున్నాడు.**

తా॥ పంచకోశములకు గుహయని పేరు. ఆ గుహయందున్న బ్రహ్మము నెరుంగువాడు అవిద్యా బంధమును త్రెంచుచున్నాడు. పంచకోశాతీతమే బ్రహ్మమని తెలియవలయును.

(907) 19.16. భిద్యతే హృదయగ్రంథి శ్ఛిద్యంతే సర్వసంశయాః
(908) 19.17. క్షీయంతే చాస్యకర్మాణి తస్మిన్ దృష్టే పరావరే
(సామ; 61-మహా-అ 4; అథర్వ; 70-అన్నపూర్ణ-అ 4; కృ.య; 106-సరస్వతీరహస్య; కృ.య; 63-యోగశిఖ; అథర్వ; 5-ముండక-ముం 2-ఖం 2-ఇంక చాలా యున్నవి)

టీ. పరావరే-**సర్వోత్కృష్టమైన;** తస్మిన్-**ఆ బ్రహ్మము;** దృష్టే-**తెలియబడినదగుచుండగా;** అస్య-**బ్రహ్మమునెరిగిన జ్ఞానియొక్క;** హృదయగ్రంథిః-**హృదయమందు ముడివలెనున్న యజ్ఞానము;** భిద్యతే-**భేదింపబడుచున్నది;** సర్వసంశయాః-**సమస్త సందేహమ్ములు;** ఛిద్యంతే-**ఛేదింపబడుచున్నవి;** కర్మాణి-**సర్వకర్మలు;** క్షీయంతే-**క్షీణించుచున్నవి.**

తా॥ బ్రహ్మమందు దృష్టిగల జ్ఞానికి సందేహములు నశించును, అజ్ఞానము నశించును, కర్మము నశించును అని తాత్పర్యము.

(909) 19.18. యథా నద్య స్స్యందమానా స్సముద్రే
ఽస్తం గచ్ఛంతి నామరూపే విహాయ
(910) 19.19. తథా విద్వా న్నామరూపా ద్విముక్తః
పరాత్పరం పురుష ముపైతి దివ్యం
(అథర్వ; 5-ముండక-ముం 3-ఖం 2)

టీ. యథా-**ఏ ప్రకారము;** స్యందమానాః-**చలించు;** నద్యః-**నదులు;** నామరూపే-**నామ రూపములను;** విహాయ-**విడిచి;** సముద్రే-**సముద్రమునందు;** అస్తంగచ్ఛంతి-**లయము నొందుచున్నవో;** తథా-**అట్లే;** విద్వాన్-**జ్ఞాని;** నామరూపాత్-**నామసహితమగు రూపము నుండి (జగత్తు నుండి);** విముక్తః-**ముక్తుడై;** దివ్యం-**ప్రకాశ స్వరూపుడైన;** పురుషం-**పురుషుడైన;** పరాత్పరం-**పరమాత్మను;** ఉపైతి-**పొందుచున్నాడు.**

తా॥ నదులు సముద్రమున కలియునపుడు తమ నామరూపములను విడిచి సముద్రము నందైక్యము నొందునటుల బ్రహ్మజ్ఞాని నామరూపాత్మకమైన జగత్తు నుండి ముక్తుడై శరీర త్రయరహితుడై యాత్మయం దైక్యము నొందును.

(911) 19.20. జ్ఞాత్వా తం మృత్యుమత్యేతి నాన్యః పంథా విముక్తయే
(కృ.య; 12-కైవల్య)

టీ. తం-**ఆ పరమాత్మను;** జ్ఞాత్వా-**ఎరిగి;** మృత్యుం-మృత్యువును; అత్యేతి-**అతిక్రమించు చున్నాడు;** విముక్తయే-**మోక్షము కొరకు;** అన్యః-**ఇతరమైన;** పంథాః-**మార్గము;** న-**లేదు.**

తా॥ జ్ఞానమున తానే పరమాత్మయని యెరిగినవాడు జననమరణరహితుడగుచున్నాడు. ఆత్మజ్ఞానమదక్క ముక్తి కితరమార్గము లేదు.

(912) 19.21. తద్బ్రహ్మామితి జ్ఞాత్వా బ్రహ్మసంపద్యతే ధ్రువం
(అథర్వ; 8-త్రిపురతాపినీ-ఉ 5)

టీ. అహం-**నేను;** తద్బ్రహ్మేతి-**ఆ బ్రహ్మమేయని;** జ్ఞాత్వా-**ఎరిగి;** బ్రహ్మ-**బ్రహ్మమును;** ధ్రువం-**నిశ్చయముగ;** సంపద్యతే-**పొందుచున్నాడు.**

తా॥ నేనే బ్రహ్మమని దృఢముగ నెరిగినవానిచే బ్రహ్మము పొందబడుచున్నది.

(913) 19.22. యత్రయత్ర మృతో జ్ఞానీ పరమాదరవిత్సదా

(కృ.య; 40-బ్రహ్మవిద్యా)

(914) 19.23. పరబ్రహ్మణి లీయేత నతస్యోత్క్రాంతి రిష్యతే

(కృ.య; 41-యోగతత్త్వ)

టీ. సదా-ఎల్లప్పుడు; పరమాదరవిత్-**ఉత్కృష్టమైన యాదరణము నెరిగిన (సర్వత్ర సమబుద్ధిగలిగిన)**; జ్ఞానీ-**ఆత్మజ్ఞాని**; యత్రయత్ర-**ఎక్కడెక్కడ**; మృతః-**చచ్చినవాడగునో (అచ్చటచ్చట ఆ చచ్చినవాడు)**; పరబ్రహ్మణి-**బ్రహ్మమునందు**; లీయేత-**ఐక్యమునొందును (కాని)**; తస్య-**ఆ జ్ఞాని యొక్క**; ఉత్క్రాంతిః-**ప్రాణముపోవుట**; నేష్యతే-**ఇచ్ఛగింపబడదు.**

తా॥ జ్ఞాని మృతినొందినట్లగుపడునపుడు బ్రహ్మమునందైక్యము నొందును గాని ప్రాకృతులవలె లోకాంతరములకు బోయి మరల జన్మింపడు.

(915) 19.24. యద్య త్స్వాభిమతం వస్తు తత్త్యజన్ మోక్ష మశ్నుతే

(సామ; 61-మహో-అ 4)

టీ. యద్యత్-**ఏదేది**; స్వాభిమతం-**తనకిష్టమైన**; వస్తు-**వస్తువో**; తత్-**దానిని**; త్యజత్-**విడుచుచు**; మోక్షం-**మోక్షమును**; అశ్నుతే-**పొందుచున్నాడు.**

తా॥ కామాదులను విడిచిన మోక్షము నొందునని యభిప్రాయము.

(916) 19.25. అసంకల్పనశస్త్రేణ ఛిన్నం చిత్త మిదం యదా

(917) 19.26. సర్వం సర్వగతం శాంతం బ్రహ్మసంపద్యతే తదా

(సామ; 61-మహో-అ 4)

టీ. యదా-**ఎప్పుడు**; అసంకల్పనశస్త్రేణ-**అ సంకల్పమను ఖడ్గముచేత**; ఇదంచిత్తం-**ఈ చిత్తము**; ఛిన్నం-**ఛేదించబడునో**; తదా-**అప్పుడు**; సర్వం-**సమస్తమును**; సర్వగతం-**సర్వమందున్నదియు**; శాంతం-**శాంతమయినదియునగు**; బ్రహ్మ-**బ్రహ్మము**; సంపద్యతే-**పొందబడుచున్నది.**

తా॥ సంకల్పరహితమై చిత్తమెపుడు నశించునో యపుడు శాంత స్వరూపమగు బ్రహ్మము పొంద బడుచున్నది.

(918) 19.27. ప్రియేషు స్వేషు సుకృత మప్రియేషుచ దుష్కృతం

(919) 19.28. విసృజ్య ధ్యానయోగేన బ్రహ్మేప్యేతి సనాతనం

(అథర్వ; 43-నారదపరివ్రాజక)

టీ. స్వేషు-**తన;** ప్రియేషు-**ప్రియవస్తువులయందు;** సుకృతం-**సుకృతమును (మంచి పని);** అప్రియేచ-**తనకిష్టముకాని వానియందు;** దుష్కృతం-**దుష్కృతమును (చెడ్డపని);** విసృజ్య-**విడిచి; ధ్యానయోగేన ధ్యానయోగముచే;** సనాతనం-**అనాది సిద్ధమైన;** బ్రహ్మోపి-**బ్రహ్మమునే;** ఏతి-**పొందు చున్నాడు.**

తా॥ శాస్త్ర సమ్మతముకాని వస్తువు తనకిష్టమగునపుడది మంచిదని దానియందు సుకృతము నారోపించక దానిని విడిచి, శాస్త్రసమ్మతమైన వస్తువు తన కిష్టముగానియపుడది మంచిది కాదని దానియందు ద్వేషము విడిచి ధ్యానమున బ్రహ్మము నొందవలయును. రాగద్వేషముల విడిచి ధ్యానము బ్రహ్మము పొందవలయును.

(920) 19.29. ఘటాకాశ మివాత్మీయవిలయం వేత్తి తత్త్వతః
(921) 19.30. సగచ్ఛతి నిరాలంబం జ్ఞానాలోకం సమంతతః

(శు.య; 59-పైంగల-అ 4)

టీ. యః-**ఎవడు;** ఘటాకాశమివ-**ఘటాకాశమువలె (ఘటము నశింపగా ఘటాకాశము మహాకాశమున గలియునట్లు);** ఆత్మీయవిలయం-**ప్రత్యగాత్మ స్వరూపుడైన తనయైక్యము;** తత్త్వతః-**తత్త్వజ్ఞానముచే;** వేత్తి-**తెలిసికొనుచున్నాడో;** సః-**వాడు;** సమంతతః-**అంతటను;** జ్ఞానాలోకం-**జ్ఞానదృష్టిని;** నిరాలంబం-**ఆధారములేని బ్రహ్మమును;** గచ్ఛతి-**పొందు చున్నాడు.**

తా॥ ఘటము నశింపగ ఘటాకాశము మహాకాశమగునని యెరుగునట్లు తత్త్వజ్ఞానమున నుపాధి నశింపగ ప్రత్యగాత్మయగు తాను బ్రహ్మమగునని యెరుగు వాడు బ్రహ్మమగుచున్నాడు.

(922) 19.31. తృణాగ్రే ష్వంబరౌ భానౌ నరనాగామరేషుచ
(923) 19.32. యత్తిష్ఠతి తదేవాహం ఇతిమత్వా నశోచతి

(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 5)

టీ. తృణాగ్రేషు-**అతి స్వల్పములయిన తృణాగ్రములందును;** అంబరే-**అనంతమైన ఆకాశమందును;** భానౌ-**తేజోరాశియగు సూర్యునియందును;** నరనాగామరేషుచ- **మనుష్య గజాదిజంతు దేవతలయందును;** యత్-**ఏ బ్రహ్మము;** తిష్ఠతి-**ఉన్నదో;** తదేవ-**ఆబ్రహ్మమే;** అహమితి-**నేనని;** మత్వా-**తలచి;** నశోచతి-**శోకింపడు.**

తా॥ సర్వపరిపూర్ణమగు బ్రహ్మమే తానని, దేహేంద్రియాదులు తానుగానని లెస్సగ నెరిగి, ఈ దేహేంద్రియాలకు గలుగు నుపద్రవములకు తాను శోకింపడు. బ్రహ్మమే తానను జ్ఞానమున తాను గాని దేహేంద్రియాదులకు శోకింపకుండుటయు వ్యామోహము చెందకుండుటయు ఫలము.

(924) 19.33. సర్వసాక్షిణ మాత్మానం వర్ణాశ్రమ వివర్జితం
(925) 19.34. బ్రహ్మరూపతయా పశ్యన్ బ్రహ్మైవ భవతి స్వయం
(కృ.య; 98-వరాహ)

టీ. సర్వసాక్షిణం-**సమస్త దేహేంద్రియ వృత్తులకు సాక్షియు;** వర్ణాశ్రమ వివర్జితం-**వర్ణాశ్రమములు లేనిదియు;** ఆత్మానం-**ప్రత్యగాత్మయగు తన్ను;** బ్రహ్మ రూపతయా-**పరబ్రహ్మ స్వరూపమున;** పశ్యన్-**చూచుచు;** స్వయం-**తాను;** బ్రహ్మైవ-**బ్రహ్మమే;** భవతి-**అగుచున్నాడు.**

తా॥ సమస్తమునకు సాక్షియు వర్ణాశ్రమములు లేనిదియునగు ప్రత్యగాత్మను (తనను) బ్రహ్మముగ నిశ్చయించు తాను బ్రహ్మమగును.

(926) 19.35. తద్బ్రహ్మానంద మద్వంద్వం నిర్గుణం సత్యచిద్ఘనం
(927) 19.36. విదిత్వా స్వాత్మనోరూపం నబిభేతి కుతశ్చన
(శు.య; 59-పైంగల-అ 4)

టీ. ఆనందం-**ఆనందమును;** అద్వంద్వం-**సుఖదుఃఖాది ద్వంద్వములు లేనిదియు;** నిర్గుణం-**త్రిగుణ రహితమును;** సత్యచిద్ఘనం-**సత్యజ్ఞానఘనమునునగు;** తద్బ్రహ్మ-**ఆ బ్రహ్మము;** స్వాత్మనః-**తన యొక్క;** రూపం-**రూపమని;** విదిత్వా-**తెలిసి;** కుతశ్చన-**దేని వలనను;** నబిభేతి-**భయపడడు.**

తా॥ సత్యజ్ఞానానంద స్వరూపమగు బ్రహ్మమే తానని జ్ఞాని ఎప్పుడును భయపడడు.

(928) 19.37. వాసనాం సంపరిత్యజ్య మయి చిన్మాత్రవిగ్రహే
(929) 19.38. యస్తిష్ఠతి గత స్నేహ స్సోఽహం సచ్చిత్సుఖాత్మకః
(శు.య; 108-ముక్తిక)

టీ. వాసనాం-**చిత్తవృత్తులకు బీజమైనవాసనను;** సంపరిత్యజ్య-**లెస్సగను విడిచి;** యః-**ఎవడు;** గతస్నేహః-**రాగద్వేషాదికము లేనివాడై;** చిన్మాత్రవిగ్రహే-**చిన్మాత్ర స్వరూపుడనగు;** మయి-**నాయందు;** తిష్ఠతి-**ఉన్నవాడగునో;** సచ్చిత్సుఖాత్మకః-**సత్యజ్ఞానానంద స్వరూపుడగు;** సః-**వాడు;** అహం-**నేను.**

తా॥ వాసనాత్రయమును విడిచి వ్యామోహములేక ఎవడు బ్రహ్మమందుండునో సత్యజ్ఞానానంద స్వరూపుడగు వాడే బ్రహ్మము.

(930) 19.39. దర్శనాదర్శనేహిత్వా స్వయం కేవలరూపతః
(931) 19.40. య ఆస్తే కపిశార్దూల బ్రహ్మ తద్బ్రహ్మవి త్స్వయం
(శు.య; 108-ముక్తిక)

టీ. కపిశార్దూల-**కపిశ్రేష్ఠుడవగు హనుమంతుడా;** దర్శనాదర్శనే-**జ్ఞానాజ్ఞానములను (శాస్త్రా శాస్త్రములను);** హిత్వా-**విడిచి;** స్వయం-**తాను;** కేవలరూపతః-**దృక్కైనయద్వితీయ బ్రహ్మస్వరూపమున;** యః-**ఎవడు;** ఆస్తే-**ఉన్నాడో;** తద్బ్రహ్మవిత్-**ఆ బ్రహ్మము నెరుగు జ్ఞాని;** స్వయం-**తానే;** బ్రహ్మ-**బ్రహ్మమైయున్నాడు.**

తా॥ విధి నిషేధములను విడిచి స్వస్వరూపమున నున్నవాడు బ్రహ్మమేయైయుండును. బ్రహ్మజ్ఞానమున సర్వదుఃఖనివృత్తియును బ్రహ్మమగుటయును ఫలమని తెలియవలెను.

ఇతి సార్థాంతిక ఫలవాక్యానని చత్వారింశత్
ఇట్లు సార్థాంతిక ఫలవాక్యములు నలుబది.
ఇట్లు ఏకోనవింశతి ప్రకరణము సమాప్తము.



మహావాక్య రత్న ప్రభావళి

20. విదేహముక్తి వాక్యములు

(932) 20.1. **విముక్త శ్చ విముచ్యతే**

(933) 20.2. **గుహాగ్రంథిభ్యో విముక్తోஉమృతో భవతి**

(అథర్వ; 5-ముండక-ముం 3-ఖం 2)

టీ. విముక్తశ్చ-**విముక్తుడు;** విముచ్యతే-**విడువబడుచున్నాడు;** గుహాగ్రంథిభ్యః-**గుహాగ్రంథుల వల్ల నుండి;** విముక్తః-**విడువబడుచున్నాడు;** అమృతోభవతి-**నాశనరహితమైన బ్రహ్మమగుచున్నాడు.**

తా॥ తాను స్వతసిద్ధముగ మక్తుడై యున్నాడు గాన ముక్తుడనబడును. అట్టివాడు అవిద్యావతరణచే బద్ధుడైనట్లు గనబడుటచే జ్ఞానమున నవిద్య నశించగా ముక్తుడైనట్లు గనబడుచున్నాడు. పంచకోశములు గుహయనబడును. గ్రంథియనగా ముడి. ఏ కోశమందైన నభిమానముబూనని యాకోశమే తానని భ్రమనొందుటయే గుహాగ్రంథి. అట్టి గుహాగ్రంథి నుండి విడువబడినవాడు బ్రహ్మమగుచున్నాడు.

(934) 20.3. **అథ కామయమానో నిష్కామ ఆప్తకామ ఆత్మకామో న తస్యప్రాణా ఉత్క్రామ్యంత్యత్రైవ సమవలీయంతే బ్రహ్మైవ స బ్రహ్మాప్యేతి**

(శు.య; 10-బృహదాణ్యక-అ 6-బ్రా 4)

టీ. అకామయమానః-**కోరికలను కోరనివాడగుచు;** నిష్కామః-**కోరికలేనివాడై;** ఆప్తకామః-**పొందబడిన కోరికగలవాడై;** ఆత్మకామః-**ఆత్మయందు కోరిగలవాడగును;** తస్య-**ఆ బ్రహ్మజ్ఞాని యొక్క;** ప్రాణాః-**ప్రాణములు;** నోత్క్రామ్యంతి-**మరియొక చోటికి బోవు;** అత్రైవ-**ఈ శరీరమునందే;** సమవలీయంతే-**బ్రహ్మమునందైక్యమును చెందుచున్నవి;** సః-**ఆ జ్ఞాని;** బ్రహ్మాప్యేతి-**బ్రహ్మము నొందుచున్నాడు;** బ్రహ్మైవ-**బ్రహ్మమే యగుచున్నాడు.**

తా॥ జ్ఞాని నిష్కాముడు ఆప్తకాముడునై ఆత్మకాముడగుటచే నతని ప్రాణములు స్వర్గాది లోకములకు బోక బ్రహ్మమునందైక్యము నొందును. అప్పుడతడు బ్రహ్మమే యగుచున్నాడు. నిష్కాముడై యాత్మకాముడు గాక మరియొక దానిని గోరిన బ్రహ్మమునొందక యాయాలోకమునకుబోయి మరల జన్మించును. మరణకాలమందే దేవతను స్మరించునో యా దేవతాలోకమునకు బోయిన యా స్వరూపము నొందునని "యంయంవాపి స్మరన్భావం త్యజత్యంతే కళేబరం । తంతమేనైతి కౌంతేయ సదా తద్భావ భావితః" - అని గీతావాక్యము (8-6) గలదు గావున నాత్మ కాముడై యుండవలయును. లేకుండిన "ఆ బ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోஉర్జున" అను గీతా వాక్యము (8-16) చొప్పున నేలోకమునకు బోయినను పునర్జన్మము గలుగును.

(935) 20.4. **తద్యథాహి నిర్లయనీ వల్మీకే మృతా ప్రత్యస్తా శయీతైవ మిదంశరీరం శేతే తథా యమశరీరో మృతః**

(శు.య; 10-బృహదారణ్యక-అ 6-బ్రా 4)

టీ. అయం-**ఈ** జ్ఞాని; అశరీరః-**శరీరములేనివాడును;** అమృతః-**నాశన రహితమైన బ్రహ్మమునగుచుండ;** ఇదంశరీరం-**ఈ స్థూల శరీరము;** శేతే-**పడియుండును (జ్ఞానికి దేహాభిమానముండదు గావున శరీరము సంరక్షింపబడక పడియుండుననియు నభిప్రాయము గలదు);** తద్యథా-**అదియెట్లనిన;** మృతా-**నిర్జీవమైన;** అహినిర్లయినీ-**పాము పొర;** వల్మీకే-**పుట్టయందు;** ప్రత్యస్తా-**ఉంచబడినదై;** తథాశయీతైవ-**పడియుండునట్లే.**

తా॥ పాము తనచే విడువబడిన పొరయేమగుచున్నను దానిని స్మరింపనట్లు జ్ఞాని తాను బ్రహ్మమని యెరిగి తన శరీర మేమగుచున్నను దానిని స్మరింపడు.

(936) 20.5. **అశరీర నిరింద్రియోఽప్రాణస్సచ్చిదానందమాత్ర స్స్వస్వరాడ్భవతి**

(అథర్వ; 27-నృసింహోత్తరతాపినీ-ఖం 7)

టీ. అశరీరః-**స్థూలదేహములేనివాడును;** నిరింద్రియః-**ఇంద్రియములులేనివాడును;** అప్రాణః-**ప్రాణములేనివాడును;** సచ్చిదానందమాత్రః-**సత్యజ్ఞానానంద స్వరూపుడనై;** స్వస్వరాట్-**స్వయంప్రకాశమానుడు;** భవతి-**అగుచున్నాడు.**

తా॥ విదేహముక్తుడు దేహేంద్రియ ప్రాణములు లేనివాడై సత్యజ్ఞానానంద స్వరూపమగు బ్రహ్మమగుచున్నాడు. దేహేంద్రియప్రాణములు లేనివాడగుటచే జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలతో గూడిన స్థూల సూక్ష్మకారణ శరీరములు లేనివాడని యభిప్రాయము. స్థూల శరీరము జాగ్రదవస్థలో నుండును. ఇంద్రియములు మనస్సు స్వప్నావస్థలో నుండును. ప్రాణములు సుషుప్తియందును వృత్తి విడువకుండును. విదేహముక్తునకు మూడు శరీరములు నశించునుగాన దేహేంద్రియప్రాణము లుండవనియును జీవన్ముక్తున కుండుననియు తాత్పర్యము. అయితే జీవన్ముక్తునికి ఇంద్రియార్థముల దగులని ఇంద్రియములును వాసనలు లేని చిత్తము నుండును.

(937) 20.6. **పృథి వ్యప్సు ప్రలీయతే ఆపో జ్యోతిషి ప్రలీయంతే జ్యోతి ర్వాయౌ విలీయతే వాయు రాకాశే ఆకాశ మింద్రియే ష్వింద్రియాణి తన్మాత్రేషు తన్మాత్రాణి భూతాదౌ విలీయంతే భూతాది ర్మహతి విలీయతే మహా నవ్యక్తే విలీయతేఽవ్యక్త మక్షరే విలీయతే అక్షరం తమసి విలీయతే తమః పరేదేవ ఏకీభవతి**

(శు.య; 30-సుబాల-ఖం 2)

టీ. పృథివీ-**భూమి;** అప్సు-**ఉదకములందు;** ప్రలీయతే-**లయించుచున్నది;** అపః-**ఉదకములు;** జ్యోతిషు-**అగ్నియందు;** ప్రలీయన్తే-**లయించుచున్నవి;** జ్యోతిః-**అగ్ని;** వాయౌ-**వాయువునందు;** విలీయతే-**లయించుచున్నది;** వాయుః-**గాలి;** ఆకాశే-**ఆకాశమునందును;** ఆకాశః-**ఆకాశము;** ఇంద్రియేషు-**ఇంద్రియమునందును;** ఇంద్రియాణి-**ఇంద్రియములు;** తన్మాత్రేషు-**పంచతన్మాత్ర లందును;** తన్మాత్రాణి-**తన్మాత్రలు;** భూతాదౌ-**భూతాదియైన విక్షేపబీజమందును;** విలీయంతే-**లయించుచున్నవి;** భూతాదిః-**భూతాదియగు విక్షేపజీజము;** మహతి-**మహాతత్త్వమున;** విలీయంతే-**లయించుచున్నది;** మహాన్-**మహతత్త్వము;** అవ్యక్తే-**అవ్యక్తమందు;** విలీయంతే-**లయించుచున్నది;** అవ్యక్తం-**అవ్యక్తము;** అక్షరే-**కూటస్థునియందు;** విలీయంతే-**లయించుచున్నది;** అక్షరం-**అక్షరము;** తమసి-**ప్రకృతియందు;** విలీయంతే-**లయించుచున్నది;** తమః-**ప్రకృతి;** పరే-**సమస్తమునకు పరుడైన;** దేవే-**దేవునియందు (చిదానందమైన సద్వస్తువున);** ఏకీభవతి-**ఐక్యమునొందుచున్నది.**

తా॥ స్పష్టము.

(938) 20.7. **బ్రహ్మాండం తద్గతలోకాని కార్యరూపాంశ్చ కారణత్వం ప్రాపయిత్వా**
తతస్సూక్ష్మాంగం కర్మేంద్రియాణి బ్రాణాంశ్చ జ్ఞానేంద్రియాణి అంతః
కరణచతుష్టయం చైకీకృత్య సర్వాణిభౌతికాని కారణేభూతపంచకే
సంయోజ్య భూమిం జలే జలం వహ్నౌ వహ్నిం వాయౌ వాయు
మాకాశే చాకాశ మహంకారే చాహంకార మహతి మహదవ్యక్తే
అవ్యక్తం పురుషే క్రమేణ విలీయతే విరాడ్డిరణ్యగర్భేశ్వరా
ఉపాధివిలయాత్పరమాత్మని లీయంతే

(శు.య; 59-పైంగల-అ 3)

టీ. బ్రహ్మాండం-**బ్రహ్మాండమును;** కార్యరూపాంశ్చ-**కార్యరూపములుగానున్న;** తద్గతలోకాని-**బ్రహ్మాండముననున్న లోకములను;** కారణత్వం-**కారణ స్వరూపమును;** ప్రాపయిత్వా-**పొందింపజేసి;** తతః-**తరువాత;** సూక్ష్మాంగం-**సూక్ష్మ శరీరాంగ సుముదాయమైన;** కర్మేంద్రియాణి-**కర్మేంద్రియములను;** ప్రాణాంశ్చ-**ప్రాణములను;** జ్ఞానేంద్రియాణి-**జ్ఞానేంద్రియములను;** అంతఃకరణ చతుష్టయంచ-**అంతఃకరణ చతుష్టయమైన మనోబుద్ధి చిత్తాహంకారములను;** ఏకీకృత్య-**ఒక్కటిగాజేసి (లింగ దేహమును నాశము చేసి);** సర్వాణి-**సమస్తమైన;** భౌతికాని-**భూతకార్యములను;** కారణే-**ఆ భౌతికములకు కారణమైన;** భూతపంచకే-**భూతపందకముననను (పంచభూతము లందు);** భూమిం-**భూమిని;** జలే-**జలమునందును;** జలం-**జలమును;** వహ్నౌ-**అగ్ని యందు;** వహ్నిం-**అగ్నిని;** వాయౌ-**వాయువునందును;** వాయుం-**వాయువును;** ఆకాశేచ-

ఆకాశమునందును; ఆకాశం-**ఆకాశమును;** అహంకారేచ-**అహంకారము నందును;** అహంకారం-**అహంకారమును;** మహతి-**మహతత్త్వము నందును;** మహత్-**మహత్తును;** అవ్యక్తే-**అవ్యక్తమందును;** అవ్యక్తం-**అవ్యక్తమును;** పురుషే-**పరమాత్మయందును;** క్రమేణ-**క్రమముగా;** సంయోజ్య-**కూర్చి;** విలీయతే-**తానైక్యమగుచున్నాడు;** ఉపాధివిలయాత్-**ఉపాధినాశమున;** విరాట్-**వైశ్వానరుడును;** హిరణ్యగర్భ -**సూత్రాత్మ యును;** ఈశ్వరాః-**అంతర్యామియును;** పరమాత్మని-**పరబ్రహ్మమున;** లీయంతే-**ఐక్యమగు చున్నారు.**

తా॥ బ్రహ్మాండము తద్గతలోకములు కార్యరూపములు గావున వానిని వానికి కారణమైన మాయయందు గలిపి మిథ్యగా నెంచి లింగాంగభంగముజేసి, ప్రత్యగాత్మ స్వరూపుడగు తాను బ్రహ్మమగుచున్నాడు. వాడే విదేహముక్తుడు. స్థూలసూక్ష్మకారణశరీర భేదముచే బ్రహ్మమే విరాడ్డిరణ్యగర్భేశ్వరులను నామముల వ్యవహరించబడుచున్నది. కావున నాయుపాధినాశమున నాయీశ్వరత్రయము నశింప బ్రహ్మమే అవును.

(939) 20.8. ప్రారబ్ధక్షయవశాద్దేహత్రయభంగం ప్రాప్యోపాధివినిర్ముక్త ఘటాకాశవత్పరిపూర్ణతా విదేహముక్తిః

(శు.య; 108-ముక్తిక-అ 1)

టీ. ఉపాధివినిర్ముక్త ఘటాకాశవత్-ఉపాధివినిర్ముక్త-**ఉపాధియైన ఘటము నశింప దాని నుండి విడువబడిన;** ఘటాకాశవత్-**ఘటాకాశమువలె (ఆ ఘటాకాశము మహాకాశమున గలిసి పరిపూర్ణమైనట్లు);** ప్రారబ్ధక్షయవశాత్-**ప్రారబ్ధనాశమున (ఇతరులచే నారోపింపబడిన ప్రారబ్ధము);** దేహత్రయభంగం-**స్థూలసూక్ష్మకారణ శరీరముల యొక్క భంగమును;** ప్రాప్య-**పొంది;** పరిపూర్ణతా-**(పొందగాగలిగిన) పరిపూర్ణత్వము;** విదేహముక్తిః-**విదేహముక్తియగును.**

తా॥ ఘటనష్టమున ఘటాకాశము మహాకాశమై పరిపూర్ణత్వము నొందినట్లు ప్రత్యగాత్మ స్వరూపుడగు తాను శరీర త్రయనాశమున బ్రహ్మమై యనంతత్వము నొందును. శరీరత్రయభంగమే విదేహముక్తియని ముఖ్యాభిప్రాయము.

(940) 20.9. యదా సర్వే ప్రముచ్యంతే కామాయేఽస్యహృదిస్థితాః

(941) 20.10. అథమర్త్యోఽమృతోభవ త్యత్ర బ్రహ్మ సమశ్నుతే

(కృ.య; 3-కఠ-అ 2-వ 6)

టీ. యదా-**ఎప్పుడు;** అస్య-**ఈ పురుషుని యొక్క;** హృదిస్థితాః-**హృదయమునందున్న;** యేకామాః-**ఏ కోరికలు;** సర్వే-**అన్నియును;** ప్రముచ్యన్తే-**విడువబడుచున్నవో (అప్పుడు అనగ);** అథ-**అనంతరమున;** మర్త్యః-**ఈ పురుషుడు;** అమృతః-**అమృతుడు;** భవతి-

అగుచున్నాడు; అత్ర-**ఈ దేహమునందే;** బ్రహ్మ-**బ్రహ్మమును;** సమశ్నుతే-**పొందుచున్నాడు.**

తా॥ సమస్త కామములను విడిచిన ఈ పురుషుడు ఈ దేహమునందే బ్రహ్మమును పొందుచున్నాడు. కామము నశించిన స్వర్గాదులందువలె పరోక్షముగ కాక ఈ దేహమునందే ప్రత్యక్షముగ ఫలమునొందునని తాత్పర్యము.

(942) 20.11. వేదాంతవిజ్ఞాన సునిశ్చితార్థా స్సన్న్యాయోగా ద్యతయ శ్శుద్ధసత్త్వాః

(943) 20.12. తే బ్రహ్మలోకేతు పరాంతకాలే పరామృతా త్పరిముచ్యంతి సర్వే

(కృ.య; 12-కైవల్య; అథర్వ; 5-ముండక-ముం 3-ఖం 2)

టీ. వేదాంతవిజ్ఞాన-**వేదాంతానుభవ జ్ఞానమున;** సునిశ్చిత-**లెస్సగ నిశ్చయించబడిన;** అర్థాః-**విషయముగలవారును;** సన్న్యాసయోగాత్-**సన్యాసయోగము వలన (కర్మసన్యాసమున);** యతయః-**యతులైనవారును;** శుద్ధసత్త్వాః-**శుద్ధసత్వ ప్రధానులును జగత్తు మిథ్యగ దలచువారు;** తేసర్వే-**వారందరు;** బ్రహ్మలోకేతు-**బ్రహ్మలోకమందు;** పరాంతకాలే-**ప్రళయ కాలమున;** పరామృతాత్-**అమృత స్వరూపమైన బ్రహ్మమగుట వలన;** పరిముచ్యంతి-**విదేహముక్తులగుచున్నారు.**

తా॥ శుద్ధసత్వగుణ ప్రధానులును, కర్మసన్న్యాసమొనర్చి యతులైనవారును, వేదాంతానుభవ జ్ఞానమున తామే బ్రహ్మమను నిశ్చయముగలవారును, నేదేని యొక కారణమున (ఆగామిప్రతిబంధమున) బ్రహ్మలోకముబొంద కోరికగలవారగుదురేని, వారు బ్రహ్మ లోకమునకు బోయి బ్రహ్మతో విదేహముక్తులగుదురుగాని మరల పునర్జన్మమెత్తరు. వీరుగాక యితరకర్మములచే బ్రహ్మలోకము పొందువారు మరల జన్మింతురు. బ్రహ్మజ్ఞాని సత్యలోకముబొంద నిచ్ఛించిన ముక్తిని బొందక బ్రహ్మలోకమునకు బోవుననుటకు "బ్రహ్మలోకాభివాంఛాయాం సమ్యక్సత్యాం నిరుధ్యతాం విచారయేద్య ఆత్మానం నతు సాక్షాత్కరోత్యయం। వేదాన్త విజ్ఞాన సునిశ్చితార్థా ఇతి శాస్త్రతః బ్రహ్మలోకేశ కల్పాంతే బ్రహ్మణాసహ ముచ్యతే" - అని విద్యారణ్యులును చెప్పుచున్నారు. ఈ వాక్యములకు నీ యుపనిషత్తులయందు స్వరములేదు. అయినప్పటికిని తైత్తిరీయ యాజ్ఞికోపనిషత్తు అను నారాయణమందున్న స్వరము వేయడమైనది.

(944) 20.13. జీవన్ముక్త పదం త్యక్త్వా స్వదేహే కాలసాత్కృతే

(945) 20.14. విశ త్యదేహముక్తత్వం పవనోఽ స్పందతా మిహ

(శు.య; 59-పైంగల-అ 3; కృ.య; 86-యోగకుండలీ; శు.య; 108-ముక్తిక; సామ; 61- మహా-అ 2)

టీ. స్వదేహే-**తన దేహము;** కాలసాత్కృతే-**మృతినొందుచుండగా;** జీవన్ముక్తపదం-**జీవన్ముక్త స్థితిని;** త్యక్త్వా-**విడిచి;** అదేహముక్తత్వం-**విదేహము స్థితిని;** విశతి-**పొందుచున్నాడు;**

పవనః-**అతని ప్రాణవాయువు;** ఇహ-**ఇక్కడనే;** అస్పందతాం-**నిశ్చలత్వమును పొందుచున్నది.**

తా॥ స్థూలదేహము నశించుచుండగా జీవన్ముక్త స్థితి విడిచి విదేహముక్త స్థితిని పొందును. అప్పుడు ప్రాణము బ్రహ్మము నైక్యమగును. జ్ఞాని స్థూల దేహముతో నుండుట జీవన్ముక్తియగును. నిరుపాధిక మైన బ్రహ్మమున నైక్యముగుట విదేహముక్తి.

(946) 20.15. తస్యాభిధ్యానా ద్యోజనా త్తత్త్వభావాత్ భూయశ్చాంతే విశ్వమాయా నివృత్తిః
(కృ.య; 14-శ్వేతాశ్వతర-అ 1)

టీ. భూయశ్చ-**మాటిమాటికి;** అభిధ్యానాత్-**దృఢధ్యానము వలనను;** యోజనాత్-**జీవేశ్వరైక్యానుసంధానమునను;** తత్త్వభావాత్-**బ్రహ్మసత్యము జగత్తు మిథ్యయను తత్త్వజ్ఞానమునను;** తస్య-**అజ్ఞాని యొక్క;** విశ్వమాయా-**తన కార్యముతో గూడిన మాయ యొక్క (మాయము మాయాకార్యమైన జగత్తును);** నివృత్తిః-**నాశనమగును.**

తా॥ ఎల్లప్పుడు తత్త్వవిచారముచేయుచు తానే బ్రహ్మమనియు జగత్తు మిథ్యయనియు తలంచు జ్ఞానికి మాయయు మాయాకార్యమగు జగత్తును నివృత్తి యగును.

(947) 20.16. తత స్సత్సంబభూవాసౌ యద్గిరామ ప్యగోచరం
(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 3)

టీ. తతః-**విదేహముక్తి గలిగిన తరువాత;** అసౌ-**ఈ జ్ఞాని;** యత్-**ఏది;** గిరామపి-**వేదములకును (వాక్కులకును);** అగోచరం-**తెలియబడనిదో;** సత్-**ఆ సద్వస్తువే;** సంబభూవ-**ఆయెను.**

తా॥ సృష్టికి పూర్వమున భేదత్రయములేని యే సద్వస్తువు గలదో యాసద్వస్తువే ఈ విదేహ ముక్తుడగుచున్నాడు.

(948) 20.17. యచ్ఛూన్యవాదినాం శూన్యం బ్రహ్మ బ్రహ్మవిదాంచ యత్
(949) 20.18. విజ్ఞానమాత్రం విజ్ఞానవిదాం యదమలాత్మకం
(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 3)

టీ. యత్-**ఏది;** శూన్యవాదినాం-**శూన్యమని వాదించువారికి (నాస్తికులకు);** శూన్యం-**శూన్యమగునో;** యత్-**ఏది;** బ్రహ్మవిదాం-**బ్రహ్మవేత్తలకు;** బ్రహ్మ-**బ్రహ్మమో;** విజ్ఞానవిదాం-**విజ్ఞానవాదులకు;** యత్-**ఏది;** అమలాత్మకం-**నిర్మల రూపమైన;** విజ్ఞానమాత్రం-**విజ్ఞానమో.**

తా॥ శూన్యవాదుల కేది శూన్యమో, బ్రహ్మవాదులకేది బ్రహ్మమో, విజ్ఞానవాదులకేది విజ్ఞానమో, విదేహముక్తుడదియే.

(950) 20.19. పురుష స్సాంఖ్యదృష్టీనాం ఈశ్వరో యోగవాదినాం
(951) 20.20. శివ శైవాగమస్థానాం కాలః కాలైకవాదినాం
(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 3)

టీ. సాంఖ్యదృష్టీనాం-**సాంఖ్యజ్ఞానులకు;** పురుషః-**పురుషుడును;** యోగవాదినాం-**యోగ మతస్థులకు;** ఈశ్వరః-**ఈశ్వరుడు;** శైవాగమస్థానాం-**శైవ మతస్థులకు;** శివః-**శివుడును;** కాలైకవాదినాం-**కాలమే దైవమని వాదించువారికి;** కాలః-**కాలమును.**

తా॥ సాంఖ్యుల కేది పురుషుడో, యోగులకేది ఈశ్వరుడో, శైవులకేది శివుడో, కాలవాదులకేది కాలమో, యదియే విదేహముక్తుడగుచున్నాడు.

(952) 20.21. యత్సర్వశాస్త్ర సిద్ధాంతం యత్సర్వహృదయానుగం
(953) 20.22. యత్సర్వం సర్వగం వస్తు యత్తత్త్వం తదసౌ స్తితః
(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 3)

టీ. యత్-**ఏది;** సర్వశాస్త్ర-**ఈశ్వరుని గూర్చి చెప్పెడు సమస్త శాస్త్రముల యొక్క;** సిద్ధాంతం-**సిద్ధాంతమో;** యత్-**ఏది;** సర్వహృదయానుగం-**సమస్త భూత హృదయము లందున్నదో;** యత్-**ఏది;** సర్వం-**సమస్తమో;** సర్వగం-**అంటతనున్నదో;** వస్తు-**వాస్తవ మైనదో;** యత్-**ఏది;** తత్త్వం-**జగత్తున కధిష్ఠానమైనదో;** తత్-**అదియే అయి;** అసౌ-**ఈ విదేహముక్తుడు;** స్థితః-**ఉన్నవాడు.**

తా॥ శూన్యవాదులకేది శూన్యమో, బ్రహ్మవాదులకేది బ్రహ్మమో, సాంఖ్యులకేది పురుషుడో, యోగులకేది ఈశ్వరుడో, శైవులకేది శివుడో, విజ్ఞానవాదులకేది విజ్ఞానమో, కాలవాదులకేది కాలమో, యేది సమస్త శాస్త్ర సిద్ధాంతమో, యేది సర్వగతమో, యేది జగదధిష్ఠానమో, యా వస్తువే ఈ విదేహముక్తుడగుచున్నాడు. నాస్తికులు సృష్టికి పూర్వము శూన్యమే (అసత్తే) యున్నదని చెప్పుదురు. అట్టి శూన్యము నుండి ఈ జగత్తు గలిగెనని వారిమత ప్రకారము చెప్పవలెను. అప్పుడీ జగత్తును కారణముకన్న కార్యము వేరుగా నుండదు గావున శూన్యమై యుండవలయును. జగత్తున్నట్లు కనబడుచ్నుది కావున శూన్యమని చెప్పరాదు. నాస్తి కులమత ప్రకారము జగత్తు సత్యమనిన, నసత్తు నుండి సత్తు కలుగుట యసంభవముగాన నట్లు చెప్పరాదు. జగత్తు మిథ్యయనిన సధిష్ఠానముగానని యుండవలమును. అది యెన్నటికిని శూన్యము గానేరదు. కావున నాస్తి కమతము నిషిద్ధమైనది. నాస్తికులు సృష్టికి ముందున్న దేనిని శూన్యమని చెప్పుదురో (శూన్యమను పేరు సరియైనది గాదు) దానినే బ్రహ్మవేత్తలు బ్రహ్మమనియు, యోగు లీశ్వరుడనియు, శైవులు శివుడనియు, నిట్లాయామతములవా రాయానామములను చెప్పుదురు. ఆ వస్తువే ఈ విదేహముక్తుడగునని తాత్పర్యము. ఇంతకన్న నింక నుత్కృష్టదశ మఱిలేదు. ఇంత

సర్వోత్కృష్టదశ నితరమతస్థులు చెప్పరు. బ్రహ్మవేత్తలు (అద్వైతులు) సృష్టికి పూర్వ మీజగము సజాతీయ విజాతీయ స్వగతభేదములులేని సద్వస్తువుగా నున్నదని చెప్పుదురు. ఆ సద్వస్తు (బ్రహ్మము) సత్యజ్ఞానానంద స్వరూపమైనది. అట్టి సద్వస్తువున (త్రాడునందు భ్రాంతిచే సర్పమారోపింపబడిన విధమున) మాయచే జగత్తు కల్పింపబడెను. అనగా మాయచే బ్రహ్మమే జగత్తుగా కనబడుచున్నదని యభిప్రాయము. ఈ మాయ యున్నట్లు కనబడుటచే నసత్తుగాదు. వస్తు విచారమున బాధింపబడుట వలన సత్తుగాదు, సదసత్తుగాదు. ఆ హేతువుచే నది యనిర్వచనీయ మనబడును. మాయా స్వరూపము నెరిగి యనిర్వచనీయమనిరిగాని యితరమతస్థులను కొనునట్లు తెలియక చెప్పలేమని యద్వైతులు చెప్పినవారు కారు. అనిర్వచనీయమను శబ్దముననే దాని విధమును బుద్ధిమంతులూహింపవచ్చును. అట్టి మాయనంగీకరించినను బ్రహ్మము యొక్క యద్వితీయత్వమునకు భంగము లేదు. మాయా కార్యములగు నుపాధులను బ్రహ్మముండుటచే జీవేశ్వరాది భేదములను పొందెను. ఉపాధులు నశింప బ్రహ్మమొక్కటియే శేషించును. అనంతమై ఉపాధినాశమున నా బ్రహ్మమే ఈ విదేహముక్తుడగుచున్నాడు. అహంవృత్తియే బుద్ధియనియు విజ్ఞానమనియు చెప్పబడును. ఈ విజ్ఞానము నిర్మలమైనది. విజ్ఞానవాదులు బాహ్య ప్రపంచము లేదనియు, విజ్ఞానమే మాయా రూపములుగ పరిణమించి బాహ్య ప్రపంచముగ గనబడుచున్నదనియు చెప్పుదురు. ఈ విజ్ఞానము వృత్తి రూపముగనుండును. వృత్తి పుట్టుచు నశించుచుండును గావున విజ్ఞానము క్షణికమయ్యెను. క్షణికమై నశించుచుండుటచే నది యాత్మగాదు. ఆత్మ క్షణికమైన యా విజ్ఞానమునకు సాక్షియైయున్నది. సాంఖ్యుల మత ప్రకారము, పురుషుడు ప్రకృతియని రెండు పదార్థములు శాశ్వతములు. పురుషుడు చిన్మాత్రుడు. ప్రకృతి జడమోహకమైనది. ప్రకృతి పురుషయోగమున సుఖదుఃఖములు గలుగును. ఈ ప్రకృతి పురుషుని కొరకు భోగబంధమోక్షములు కలుగజేయుచున్నది (కల్పించుచున్నది). ప్రకృతి పురుష వివేకము గలుగుచుండగ పురుషునికి మోహము గలుగుచున్నదని సాంఖ్యులు చెప్పుదురు. భార్య తన దోషముల నెరిగిన భర్త ముఖము చూచుటకు సిగ్గుపడి ఎట్లు మరలునో, యట్లే తా నసంగ చిద్రూపుడనియు ప్రకృతి జగమోహకమైనదనియు నెరిగిన పురుషుని నా ప్రకృతి విడుచును. ఆ విడుచుటయే మోక్షము. ప్రకృతి నిత్యముగావున వివేక దశయందును బురుషుని విడుచుట కవకాశముండదు. మరియు తన పనినే (మోహింపజేయుట) చేయుచుండును. ఇదియే ఇతరులచే నీ సాంఖ్యమతమున గల్పింపబడిన దోషము. ప్రకృతి విడువక తన పని చేయుచుండిన, మోక్షమున కవకాశము లేదు. యోగమతమున ప్రకృతి జీవుడు నీశ్వరుడు అని మూడు పదార్థములు శాశ్వతములు. జీవుడు నీశ్వరుడు నసంగ చిద్రూపులైనను నీశ్వరుడు క్లేశ కర్మ విపాకాశయములచే కాలత్రయమునను బాధింపబడనివాడై జీవులకు

నియామకుడగుటచే పురుష శ్రేష్ఠుడనబడును. జీవులు మాత్రము ప్రకృతికి వశులగుదురు. వారు పురుషులనబడుదురు. అవిద్యాస్మితరాగద్వేషాభినివేశములు పంచక్లేశములు. పుణ్యపాపమిశ్రస్వరూపమైన క్రియ కర్మము. జాత్యాయుర్భోగములు విపాకము. మలినములైన చిత్తవృత్తులాశయములు. ఇవి ప్రకృతిలో చేరును. ఈశ్వర ధ్యానమున జీవులకు క్లేశాదుల వల్ల నుండి ముక్తి గలుగుచున్నది. చిత్తవృత్తి నిరోధమైన పురుషుడు చిద్రూపముననుండును. అట్లుండుటయే మోక్షము. తాను చిద్రూపుడయిన నీశ్వరు నేల ధ్యానించవలెననిన, తనంత ప్రకాశించు బంగారము మాలిన్యముతో గూడినపుడు నగ్నితప్తమయిన మాలిన్యము విడిచి యెట్లు ప్రకాశించునో యట్లే తాను చిద్రుపుడైనను క్లేశాదులతో సంబంధముగలిగినందున నీశ్వర ధ్యానము చేయగా, క్లేశాదులు తొలగగ పురుషుడు చిన్మాత్రుడగుచున్నాడు. అసంగుడైన ఈశ్వరునకు నియామకత్వము కూడదనియు, క్లేశాదులను విడిచిన జీవులను నీశ్వరుడు పూర్వమువలె వారిని నియమించుచుండుటచే వారికి మోక్షము గలుగునేరదనియు, నితరు లీయోగమతము నాక్షేపింతురు. క్లేశాదుల నుండి ముక్తులయిన జీవుని నీశ్వరుడు నియమింపబడని నీశ్వరుని యాధిక్యము చెడును. ఇక నధిక ప్రసంగమగును. శైవులకు శివుడే పరమాత్మ. పార్వతి సహితుడై యతడే సృష్టి స్థితిలయముల చేయుచుండును. అతని యందు భక్తి గలిగి పాపములు చేయక యాశాస్త్రోక్తముగ నున్నవారికి మోక్షము గలుగునని శైవులు చెప్పుదరు. శంభుసాన్నిధ్యయమున నుండుటయే మోక్షము. కాలమే యాత్మయనియు, కాలమువలననే సమస్తము పుట్టుచున్నదనియు, వృద్ధినొందుచున్నదనియు, నశించుచున్నదనియు, కాలవాదులు చెప్పుదురు. కాలము జడము గావున నాత్మగాదు. ఇతర సహాయము లేకుండ కేవల జడమునకు సృష్టి స్థితిలయాదుల చేయుట కవకాశము లేదు. ఈ విధముల నాయామతములవా రాయా విధములుగ చెప్పుదురు. పేరు భేదమేగాని పరమార్థమున వస్తుభేదము లేదు గావున, సృష్టికి ముందేది యున్నను దాని నెవ్వ రెట్లు వర్ణించినను నది యొకటియే. అదియే బ్రహ్మము. ఆ బ్రహ్మమే ఈ విదేహముక్తుడగుచున్నాడు. మరియు నీ వాక్యముల నద్వైతికి సర్వమతములు తన మతమున కంతరంగములగుటచే నన్నియు సమ్మతమే యని తెలియవచ్చుచున్నది.

(954) 20.23. తదనుత్తమ నిష్పంధం దీపకం తేజసా మపి

(955) 20.24. స్వానుభూత్యేకమానంద యత్తత్త్వం తదసౌ స్థితః

(అథర్వ; 70–అన్నపూర్ణ–అ 3)

టీ. తదనుత్తమనిష్పందం–తదనుత్తమ–**దానికన్న నుత్తమమైనది లేనట్టి;** నిష్పంధం–**నిశ్చలమైనది;** తేజసామపి–**తేజస్సులకును (సూర్యాదులకు);** దీపకం–**ప్రకాశము నిచ్చునది;** స్వానుభూత్యేకమానం–**స్వానుభవైక గమ్యమైనదియు;** తత్త్వం–**ఏ తత్త్వమో;** తత్–**ఆతత్త్వమై;** అసౌ–**విదేహముక్తుడు;** స్థితః–**ఉన్నవాడు.**

తా॥ తదనుత్తమమై సూర్యాదులకు దీపకమై ఏ తత్త్వమున్నదో యాతత్త్వమే విదేహముక్తుడగుచున్నాడు.

(956) 20.25. యదేకం చాప్యనేకంచ సాంజనంచ నిరంజనం
(957) 20.26. యత్సర్వంచా ప్యసర్వంచ యత్తత్త్వం తదసౌ స్థితః
(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 3)

టీ. యత్-ఏది; ఏకంచాపి-**ఒకటియైనను;** అనేకంచ-**ఉపాధిభేదములచే ననేకముగనున్నట్లు గనబడుచున్నదో;** సాంజనంచ-**ఉపాధి సంబంధము గలిగియున్నను;** నిరంజనం-**(తామరాకుమీద నీటివలె) దేనినంటకయున్నదో;** యత్-ఏది; సర్వమపి-**వివర్తమున సర్వజగద్రూపమున నున్నదైనను;** అసర్వంచ-**విచారమున ఈ సర్వమును కానిదో;** యత్-ఏది; తత్త్వం-**జగత్తున కధిష్ఠానమైనదో;** తత్-**అదియై;** అసౌ-**ఈ విదేహముక్తుడు;** స్థితః-**ఉన్నాడు.**

తా॥ ఏది యొక్కటియైన నుపాధిభేదములచే ననేకవిధములుగ తోచుచున్నదో, యుపాధిసంబంధమున్నను నిరంజనమై యేది యున్నదో, సమస్తజగద్రూపము దోచినను నేది ఈ జగత్తుగాక దీని కధిష్ఠానమైయున్నదో, యా తత్త్వమే ఈ విదేహముక్తుడగుచున్నాడు.

(958) 20.27. నిరానందోపి సానందః సచ్చాసచ్చ బభూవ సః
(959) 20.28. నచేతనో నచజడో నచై వాస న్నసన్మయః
(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 3)

టీ. సః-**ఆ విదేహముక్తుడు;** నిరానందోపి-**ఆనందంలేనివాడైనను (ఉపాధి లేమి);** సానందః-**ఆనందముతో గూడినవాడును;** సచ్చ-**సత్తును;** అసచ్చ-**అసత్తును;** బభూవ-**అయ్యెను;** నచేతనః-**చేతనుడుగాడు;** నచజడః-**జడుడుగాడు;** నచై వాసత్-**అసత్తుగాడు;** నసన్మయః-**సద్రూపుడుగాడు.**

తా॥ అద్వితీయుడగుటచే నానందములేనివాడైనను నన్ృతజడదుఃఖ స్వరూపమైన ప్రకృతిచే నానందముగలవాడుగ భేదింపబడుచున్నాడు. పరమార్థమున నన్ృత దుఃఖ జడ స్వరూపమైన సమస్తము లేదు గావున నాతడు చేతనుడు గాడు, జడుడుగాడు, అసత్తుగాడు, సత్తుగాడు అని భావము.

(960) 20.29. అజ మమర మనాద్య మాద్య మేకం
పద మమలం సకలంచ నిష్కలంచ
(961) 20.30. స్థిత ఇతి స తదా నభస్స్వరూపా
దపి విమలస్థితి రీశ్వరః క్షణేన
(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 3)

టీ. అజం-**పుట్టువులేనిదియును;** అమరం-**నాశములేనిదియును;** అనాద్యం-**తనకాది లేనిదియును;** ఆద్యం-**సమస్తమునకు దానాదియైనదియును;** ఏకం-**ఒక్కటియును;** పదం-**ముక్తులకు బొందదగిన స్థానమైనదియును;** అమలం-**శుద్ధచైతన్యస్వరూపమైనదియు;** సకలం-**షోడశకళలతో గూడినదియును;** నిష్కలంచ-**షోడశకళలు లేనిదియునైన;** ఇతి-**ఇట్టి బ్రహ్మమందు;** స్థితః-**ఉన్నవాడై;** సః-**ఆ విదేహముక్తుడు;** తదా-**అప్పుడు (దేహత్రయ భంగమున);** క్షణేన-**ఆ క్షణముననే;** నభస్స్వరూపాదపి-**ఆకాశ స్వరూపముకన్నను;** విమలస్థితిః-**వికారములేని స్వచ్ఛస్థితిగలవాడై;** ఈశ్వరః-ఈశ్వరుడే యగును-**అనగ నిచ్చట బ్రహ్మమేయగును.**

తా॥ విదేహముక్తుడు సత్యజ్ఞానానంద స్వరూపమైన బ్రహ్మమే యగునని తాత్పర్యము. కూటస్థజీవులవలె నీశ్వర బ్రహ్మములకు నన్యోన్యాధ్యాసమును జెప్పి బ్రహ్మమను భావముతోనే విదేహముక్తుడీశ్వరు డగుచున్నాడని చెప్పబడెను. వాస్తవమున నీశ్వరుడు లేడు కావున బ్రహ్మమే యగునని తాత్పర్యము.

(962) 20.31. వ్యపగత కలనాకలంక శుద్ధేః
స్వయ మమలాత్మని పావనే పదేऽసౌ
(963) 20.32. సలిలకణ ఇవాంబుధౌ మహాత్మా
విగలితవాసన మేకతాం జగామ
(సామ; 61-మహా-అ 2)

టీ. వ్యపగత కలనాకలంక శుద్ధేః-వ్యపగత-**నశించిన;** కలనాకలంక-**వ్యవహారకళంకము నుండి కలిగిన;** శుద్ధేః-**పరిశుద్ధి వలన;** పావనేపదే-**పవిత్రపదమైన;** అమలాత్మని-**శుద్ధచైతన్యమందు;** అసౌమహాత్మా-**ఈ మహాత్ముడు;** స్వయం-**స్వయముగ;** అంబుధౌ-**సముద్రమందు;** సలిలకఇవ-**నీటి కణమువలె;** విగలితవాసనం-**వాసన నశించుటు;** ఏకతాం-**బ్రహ్మైక్యమును;** జగామ-**పొందెను.**

తా॥ సముద్రమున జలబిందు వైక్యమగునట్లు జగజ్జీవేశ్వరాది భేద వ్యవహారనాశనమున బరిశు ద్ధుడైన బ్రహ్మమున నైక్యమగుచున్నాడు.

(964) 20.33. సశాంతదుఃఖ మజడాత్మక మేకసుప్త
మానందమంథర మపేత రజ స్తమో యత్
(965) 20.34. ఆకాశకాశ తనవోऽతనవో మహాన్త
స్తస్మిన్పదే గలిత చిత్త లవా భవన్తి
(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 4)

టీ. ఆకాశకాశతనవః-ఆకాశ-**ఆకాశమువలె;** కాశ-**ప్రకాశించుచున్న;** తనవః-**శరీరములు గలవారగుటచే, ననగ;** అతనవః-**శరీరములేనివారై;** మహాంతః-**మహాత్ములగు విదేహముక్తులు;** సశాంతదుఃఖం-**శాంతించిన దుఃఖముగలదియు (అధ్యస్తమైన దుఃఖము పోయినదియు);** అజడాత్మకం-**జడరూపముకానిదియు (చిద్రూపమైనదియు);** ఏకం-**భేదత్రయములేనిదియు; సద్రూపమైనదియు;** సుప్తం-**ఏవృత్తియును లేనిదియును (నిర్వికారమైనది);** ఆనందమంథరం-**ఆనంద ఘనమైనదియు;** అపేతరజస్తమః-**రజస్తమో గుణముల లేనిదియు;** యత్-**ఏదియో;** తస్మిన్పదే-**ఆ బ్రహ్మమందు;** గలిత-చిత్తలవాః-**నశించిన చిత్తలేశములు గలవారై;** భవంతి-**ఐక్యమగుచున్నారు.**

తా॥ మహాత్ములు విదేహముక్తులు, శరీరత్రయము లేనివారగుటచే నాకాశము వలె నిర్వికారులై బ్రహ్మమున నైక్యమగుదురు.

(966) 20.35. విదేహముక్త ఏవాసౌ విద్యతే నిష్కలాత్మకః
(967) 20.36. సమగ్రాగ్ర్యగుణాధార మపి సత్వం ప్రలీయతే
(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 4)

టీ. సమగ్ర-**పరిపూర్ణమైన;** అగ్ర్య-**ఉత్కృష్టమైన;** గుణాధారం-**గుణములకాధారమైన;** సత్వం-**సత్వగుణమును;** ప్రలీయతేఅపి-**లయించుచున్నదియైనప్పటికిని (లయించుచుండగ);** నిష్కలాత్మకః-**షోడశకళలు లేనివాడై;** అసౌ-**వీడు;** విదేహముక్త ఏవ-**విదేహముక్తుడై;** విద్యతే-**ఉన్నాడు.**

తా॥ సమస్త గుణముల కాధారమైన సత్వగుణమును లయించుచుండగా షోడశకళలు లేనివాడై ఈ విదేహముక్తుడుండును. బ్రహ్మమై త్రిశరీరములు లేకయుండును. పంచ ప్రాణ దశేంద్రియాంతఃకరణ చతుష్టయము షోడశకళలు.

(968) 20.37. విదేహముక్తౌ విమలే పదే పరమపావనే
(969) 20.38. విదేహముక్తి విషయే తస్మి న్సత్వక్షయాత్మకే
(970) 20.39. చిత్తనాశే విరూపాఖ్యే నకించిదిహ విద్యతే
(971) 20.40. నగుణా నాగుణాస్తత్ర నశ్రీ ర్నాశ్రీర్నచైకతా
(అథర్వ; 70-అన్నపూర్ణ-అ 4)

టీ. విమలే-**నిర్మలమైనదియు;** పదే-**ముక్తులకు గమ్యస్థానమును;** పరమపావనే-**అత్యంత పావనమును;** విదేహముక్తివిషయే-**విదేహముక్తి విషయమైనదియును;** సత్త్వక్షయాత్మకే-**సత్త్వ గుణములేనిదియును;** చిత్తనాశే-**చిత్తములేనిదియును;** విరూపాఖ్యే-**నామరూపములు లేనిదియునగు;** తస్మిన్-**ఆ;** విదేహముక్తౌ-**విదేహముక్తియందు;** కించిత్-**ఇతరమైనది**

కొంచెమును; ఇహ-**ఇచ్చట;** నవిద్యతే-**లేదు;** తత్ర-**ఆ ముక్తియందు;** నగుణాః-**గుణములు లేవు;** నాగుణాః-**ఆ గుణములు లేవు;** నశ్రీః-**శ్రీలేదు;** నాశ్రీః-**అశ్రీయును లేదు;** నచైకతా-**ఏకత్వమును లేదు.**

తా॥ పరమార్థమైన విదేహముక్తిదశయందు మనోవాగాదీంద్రియములును, దృశ్యరూపమైన జగత్తును లేవు గావున వ్యవహరించుటకు శ్రీగాని యశ్రీగాని గుణములుగాని యగుణములుగాని యేకత్వముగాని నానాత్వముగాని లేవు.

(972) 20.41. జీవన్నేవ సదాముక్తః కృతార్థో బ్రహ్మవిత్త మః
(973) 20.42. ఉపాధినాశా ద్బ్రహ్మైవ సద్బ్రహ్మాప్యేతి నిర్భయం

(అథర్వ; 76-ఆత్మ)

టీ. కృతార్థః-**కృతకృత్యుడగు (పొందబడిన విషయముగల);** బ్రహ్మవిత్తమః-**బ్రహ్మవిదులలో శ్రేష్ఠుడు;** జీవన్నేవ-**బ్రతికియుండియును;** సదా-**ఎల్లప్పుడును;** ముక్తః-**ముక్తుడే;** ఉపాధినాశాత్-**శరీర నాశమున;** నిర్భయం-**అభయమైన;** సద్బ్రహ్మ-**సద్వస్తువైన బ్రహ్మమును;** ఆప్యేతి-**పొందుచున్నాడు;** బ్రహ్మైవ-**బ్రహ్మమేయగుచున్నాడు.**

తా॥ కృతార్థుడైన బ్రహ్మవిద్వరిష్ఠుడు బ్రతికియుండినను ముక్తుడే. ఉపాధి నాశమున ఘటాకాశము మహాకాశమైనట్లు సత్యజ్ఞానానంద స్వరూపమగు బ్రహ్మమగుచున్నాడు. అదియే విదేహముక్తి యనబడును.

(974) 20.43. శాస్త్రేణ నశ్యే త్పరమార్థదృష్టిః
కార్యక్షమం నశ్యతి చాపరోక్షాత్
(975) 20.44. ప్రారబ్ధనాశా త్ప్రతిభాసనాశః
ఏవం త్రిధా నశ్యతి చాత్మమాయా

(కృ.య; 98-వరాహ)

టీ. శాస్త్రేణ-**శాస్త్రజ్ఞానమున (పరోక్ష జ్ఞానమున);** పరమార్థదృష్టిః-**జగత్తు సత్యమనుబుద్ధి;** నశ్యేత్-**నశించును;** కామ్యక్షహం-**అభిమాన పూర్వకమైన వ్యవహారము;** అపరోక్షాత్-**అనుభవ జ్ఞానమున;** నశ్యతిచ-**నశించుచున్నది;** ప్రారబ్ధనాశాత్-**ప్రారబ్ధ కర్మనాశమున;** ప్రతిభాసనాశః-**శరీరత్రయ జీవత్వము (మూడు దేహములు) వీని యొక్క;** నాశః-**నాశ మగును;** ఏవం-**ఇట్లు;** త్రిధా-**మూడురీతులుగ;** ఆత్మమాయాచ-**తన మాయయును;** నశ్యతి-**నశించుచున్నది.**

తా॥ మొదట గురూపదేశముననను శాస్త్రముననను గలుగు జ్ఞానమున జగత్తు సత్యమనుబుద్ధి నశించును. జగత్తు మిథ్యయని తెలియును. పిమ్మట 'అహం బ్రహ్మాస్మి' యను

నపరోక్షజ్ఞానమున నభిమాన పూర్వకమైన జగద్వ్యాపారము స్వప్నగత వృత్తాంతము ప్రబోధమున తోచి నట్లుండును. అదియే జీవన్ముక్తి. పిదప ప్రారబ్ధనాశమున శరీరము నశింప ఘటాకాశము మహాకాశమైనట్లు ప్రత్యగాత్మ స్వరూపుడగు తాను బ్రహ్మమగును. అదియే విదేహముక్తి యనబడును.

(976) 20.45. అహినిర్లయినీ సర్పనిర్మోకో జీవవర్జితః

(977) 20.46. వల్మీకే పతిత స్తిష్ఠేత్తం సర్పో నాభిమన్యతే

(కృ.య; 98-వరాహ)

టీ. అహినిర్లయినీ-**పాముండనట్టియు;** జీవవర్జితః-**జీవములేనిదియునగు;** సర్పనిర్మోకః-**పాము పొరకు బుసలు;** వల్మీకే-**పుట్టయందు;** పతితః-**పడినదై;** తిష్ఠేత్-**ఉండును;** సర్పః-**పాము;** తం-**ఆ నిర్మోకమును;** నాభిమన్యతే-**తలపదు.**

తా॥ తనచే విడువబడిన పొరపై పాముని కభిమానముండదు. అట్లే జ్ఞానికి తాను శరీర విలక్షణుడని తెలియగనే శరీరమందభిమానముండదని ముందు వాక్యమున చెప్పబడుచున్నది.

(978) 20.47. ఏవం స్థూలంచ సూక్ష్మంచ శరీరం నాభిమాన్యతే

(979) 20.48. ప్రత్యజ్ఞానశిఖి ధ్వస్తే మిథ్యాజ్ఞానే సహేతుకే

(కృ.య; 98-వరాహ)

టీ. సహేతుకే-**కారణముతో గూడిన;** మిథ్యాజ్ఞానే-**మిథ్యయగు జగత్తు; కలదను జ్ఞానము;** ప్రత్యజ్ఞాన శిఖిధ్వస్తే-**ఆత్మజ్ఞానమను నగ్నిచే ధ్వంసము చేయబడగా;** ఏవం-**ఈ రీతిగ (పాము తనచే విడువబడిన నిర్మోకముదలచనట్లు);** స్థూలంచ-**స్థూలమయినట్టియు;** సూక్ష్మంచ-**సూక్ష్మమయినట్టియు;** శరీరం-**శరీరమును;** నాభిమన్యతే-**తలపదు.**

తా॥ పాము తనచే విడువబడిన పొర యేమగుచున్నను దానిని దలచనట్లు, జ్ఞాని మాయాకార్యమైన జగత్తువిషయమై గలిగిన మిథ్యాజ్ఞాన మాత్మజ్ఞానమున నశింప, దాను శుద్ధచైతన్య స్వరూపుడై స్థూలసూక్ష్మశరీరముల దలపడు. కారణ శరీరమయిన యవిద్య మొదట నశించెగావున నాత్మజ్ఞానమున గారణ శరీరమును గూర్చి యిక్కడ చెప్పలేదు. కారణమైన యవిద్య నశించినను దాని కార్యమైన సూక్ష్మస్థూలశరీరములు మఱికొంత కాలముండును గావున జ్ఞాని వాని గూర్చి చింతింపడు. కారణము నశించి కార్యము మఱికొంత కాలమెట్లుండునని శంక కలుగును. ఉపాదానకారణము నశించినను కార్యము క్షణమాత్ర ముండునని తార్కికులు చెప్పుదురు. అట్లే వేదాంత శాస్త్రముననను నా వృత్తి స్వరూమైన యవిద్య నశించినను విక్షేపరూపమై యవిద్యాకార్యమైన సూక్ష్మ స్థూల

శరీరములు కొంతకాలముండును. తార్కికులు క్షణకాలమని చెప్పిరిగాని కొంతకాలమని చెప్పబడెను. ఇట్టిశంకకే మా పక్షమున విద్యారణ్యులవారు–

"ఉపాదానే వినష్టేఽపి క్షణం కార్యం ప్రతీక్షతే
ఇత్యాహు స్తార్కికా స్తద్వ దస్మాకం కిం నసంభవేత్
తంతూనాం దినసంఖ్యానాం తై స్తాదృక్ క్షణఈరితః
భ్రమస్యాసంఖ్యకల్పస్య యోగ్యః క్షణ ఇహేష్యతాం"–

అని సమాధానము చెప్పుచున్నారు.

(980) 20.49. నేతినేతీతి రూపత్వా దశరీరో భవత్యయం

(కృ.య; 98–వరాహ)

టీ. అయం–**ఈ జ్ఞాని;** నేతినేతీతి రూపత్వాత్–**నేతినేతివాక్యములచే సమస్తమును నిషేధించగ పరమాత్మ శేషించిన స్వరూపుడౌట వలన;** అశరీరః–**శరీరత్రయములేనివాడు;** భవతి–**అగుచున్నాడు.**

తా॥ నేతినేతివాక్యములచే సమస్త దృశ్యపదార్థములను నిషేధింపగ పరమాత్మయే శేషించిన స్వరూపము గలవాడౌటచే, నీ జ్ఞాని శరీరములేని విదేహముక్తుడౌచున్నాడు.

(981) 20.50. విశ్వశ్చ తైజసశ్చైవ ప్రాజ్ఞశ్చేతిచ తే త్రయః
(982) 20.51. విరాడ్ఢిరణ్యగర్భ శ్చేశ్వరశ్చేతి తే త్రయః
(983) 20.52. బ్రహ్మాండంచైవ పిండాండం లోకాభూరాదయః క్రమాత్
(984) 20.53. స్వస్వోపాధిలయాదేవ లీయంతే ప్రత్యగాత్మని

(కృ.య; 86–యోగకుండలీ)

టీ. విశ్వశ్చ–**విశ్వుడు;** తైజసఃచైవ–**తేజసుడును;** ప్రాజ్ఞఃచేతిచ–**ప్రాజ్ఞుడునను;** తేత్రయః–**ఆ ముగ్గురు జీవులును;** విరాట్–**వైశ్వానరుడును;** హిరణ్యగర్భశ్చ–**సూత్రాత్మయును;** ఈశ్వరశ్చేతి–**అంతర్యా మియునను;** తేత్రయః–**ఆ ముగ్గురీశ్వరులును;** బ్రహ్మాండంచైవ–**బ్రహ్మాండమును (బాహ్య ప్రపంచము);** పిండాండం–**పిండాండమును (అంతఃప్రపంచము);** భూరాదయః–**భూమి మొదలైన;** లోకాః–**లోకములును;** క్రమాత్–**క్రమముగ;** స్వస్వోపాధిలయాదేవ–**తమతమ యుపాధులు నశింపగనే; ప్రత్యగాత్మయందు;** లీయంతే–**లయించుచున్నవి.**

తా॥ స్థూలసూక్ష్మకారణోపాధికులగు విశ్వతైజసప్రాజ్ఞులను జీవులును, విరాడ్ఢిరణ్య గర్భేశ్వరులను నీశ్వరులును, మాయాకార్యమైన బ్రహ్మాండమును, మనఃకార్యమైన పిండాండమును, భూరాది లోకములును, నుపాధులు నశింపగ ప్రత్యగాత్మయందులయించును.

ఉపాధులన్నియును నశింప ప్రత్యగాత్మయే పరమాత్మ స్వరూపమున శేషించు గావున నయ్యాత్మయందే సమస్తమును లయించును.

(985) 20.54. తూష్ణీమేవ స్థితి స్తూష్ణీం తూష్ణీం సత్యం న కించన

టీ. తూష్ణీం-**నిర్వాసనామౌనమే;** సత్యం-**కాలత్రయాభాధ్యమైనది;** తూష్ణీమేవ-**నిర్వాసనా మౌనమే;** స్థితః-**పరమార్థముననున్నది;** తూష్ణీం-**నిర్వికల్పముగనున్నది;** నకించిన-**దానికన్న నితరము కొంచెమును లేదు.**

(986) 20.55. జీవేశ్వరేతి వాక్యేతి వేదశాస్త్రాః కథం త్వితి
(987) 20.56. ఇదం చైతన్య మేవేతి అహంచైతన్య మిత్యపి
(988) 20.57. ఇతి నిశ్చయశూన్యోయా వై దేహేముక్త ఏవ సః
(989) 20.58. బ్రహ్మభూత్ణ ప్రశాంతాత్మా బ్రహ్మానందమయ స్సుఖీ

(కృ.య; 37-తేజోబిందు)

టీ. జీవేశ్వరేతి-**జీవేశ్వరులనియు;** వాక్యేతి-**వాక్యములనియు;** వేదశాస్త్రాః-**వేదశాస్త్రములు;** కథంత్వితి- **ఎట్లనియు;** ఇదం-**ఇది;** చైతన్యమేవేతి-**చైతన్యమేయనియు;** ఇతి నిశ్చయశూన్యః-**ఇట్టి నిశ్చయము లేనివాడు;** యః-**ఎవడో;** సః-**వాడు;** వైదేహీముక్తః-**విదేహముక్తుడు;** బ్రహ్మభూతః-**బ్రహ్మమైనవాడు;** ప్రశాంతాత్మా-**శాంత స్వరూపుడు;** బ్రహ్మానందమయః-**బ్రహ్మానందమయుడు;** సుఖీ-**సుఖవంతుడు.**

తా॥ పొంద ప్రయత్నించు బ్రహ్మము బొందువానికి - వీరు జీవేశ్వరులు, వేద శాస్త్రము లిట్లున్నవి, నేను చైతన్య స్వరూపుడ - నను నిట్టి తలంపు లుండవు. అట్టి తలంపులు గలవాడభ్యాసి యౌను. బ్రహ్మమైన పిదప నట్టితలపు లుండవు గావున వాడు విదేహముక్తుడు. 'వేదశాస్త్రాణి' యని యుండవలయును. 'వేదశాస్త్రాః' అనియు, 'వాక్యేతి' యనియు వేదప్రయోగములని యనుకొనవలెను.

(990) 20.59. కాల భేదం వస్తు భేదం దేశ భేదం స్వభేదకం
(991) 20.60. కించిద్భేదం సతస్యాస్తి కించిద్వాపి నవిద్యతే

(కృ.య; 37-తేజోబిందు)

టీ. తస్య-**ఆ విదేహముక్తునకు;** కాలభేదం-**కాలభేదమును;** వస్తుభేదం-**వస్తు భేదమును;** దేశభేదం-**దేశ భేదమును;** స్వభేదకం-**స్వగత భేదమును;** కించిద్భేదం-**మరైన కొంచెము భేదమును;** నాస్తి-**లేవు;** కించిద్వాపి-**అభిమానము మొదలైనది మరియొకటి కొంచమైనదియును;** నవిద్యతే-**లేదు.**

తా॥ అనంతమైన బ్రహ్మస్వరూపుడౌటచే విదేహముక్తునకు దేశకాలవస్తు భేదములుండవు. స్వగత భేదముండదు. ఇతరమైనదేదియు నుండదు.

(992) 20.61. స్వచ్ఛరూపో మహామౌనీ వైదేహీముక్త ఏవ సః

(993) 20.62. బ్రహ్మైవాహం చిదేవాహం ఏవంవాపి నచింత తే

(కృ.య; 37-తేజోబిందు)

టీ. వేదేహీముక్తః-**విదేహముక్తుడు;** స్వచ్ఛరూపః-**శుద్ధచైతన్య స్వరూపుడు;** మహామౌనీ-**సర్వేంద్రియములు లేమిచే మహామౌనములగలవాడు;** ఏవంవాపి-**ఈ ప్రకారమునైనను;** నచింత్యతే-**చింతింపడు.**

తా॥ శరీత్రయము లేదు గావున, మహామౌని నేను బ్రహ్మమని చింతజేయువాడు గాడు. కేవల బ్రహ్మమే యతడని యభిప్రాయము.

(994) 20.63. చిన్మాత్రేణైవ యస్తిష్ఠే ద్వైదేహీముక్త ఏవ సః

(కృ.య; 37-తేజోబిందు)

టీ. యః-**ఎవడు;** చిన్మాత్రేణైవ-**చిద్రూపముననే;** తిష్ఠేతి-**ఉండుచున్నోడో;** సఏవ-**వాడే;** వైదేహముక్తః-**విదేహముక్తుడు.**

తా॥ శరీరత్రయము నశింప నితరసంబంధములేక కేవల చిన్మాత్రుడుగా నీ విదేహముక్తుడుండును.

(995) 20.64. చైతన్యమాత్రసంసిద్ధ స్స్వాత్మారామ స్సుఖాసనః

(996) 20.65. తుర్యతుర్యః పరానందో వైదేహీముక్త ఏవ సః

(కృ.య; 37-తేజోబిందు)

టీ. చైతన్యమాత్రసంసిద్ధః-**శుద్ధచైతన్య స్వరూపుడును;** స్వాత్మారామః-**ఆత్మయందే క్రీడించువాడును;** సుఖాసనః-**నిరతిశయ సుఖమే ఆసనముగాగలవాడును;** తుర్యతుర్యః-**తురీయమునకు తురీయమైనవాడును (తురీయాతీతుడు);** పరానందః-**బ్రహ్మానంద స్వరూపుడు నెవడో;** స ఏవ-**వాడే;** వైదేహీముక్తః-**విదేహముక్తుడు.**

తా॥ ఇందుకొన్ని జీవన్ముక్త లక్షణములు చెప్పబడినవి. స్వాత్మారామఃసుఖాసనః-ఈ మొదలైనవి మోక్షమున జీవన్ముక్త విదేహముక్తులకు భేదము లేదు. కావున కొన్ని వేళలందు జీవన్ముక్తుడు విదేహముక్తుడుగా గణింపబడుచున్నవాడు. వాస్తవమున ముక్తి ఇన్ని విధములు లేదు. జీవన్ముక్తియనియు విదేహముక్తి యనియు వ్యావహారికమున చెప్పబడుచున్నవి.

(997) 20.66. యస్య ప్రపంచభావం నబ్రహ్మాకారం నచాపిహి

(998) 20.67. అతీతాతీతభావో యో వైదేహీముక్త ఏవ సః

(కృ.య; 37-తేజోబిందు)

టీ. యస్య-**ఎవనికి;** ప్రపంచభావం-**ప్రపంచస్ఫురణము;** న-**ఉండదో;** బ్రహ్మాకారమపి-**బ్రహ్మాకారమును;** నహి-**ఉండదో;** అతీతాతీతభావః-**సమస్తమునకతీతమైన తురీయమునకతీతమైనవాడు;** యః-**ఎవడో;** స ఏవ-**వాడే;** వైదేహీముక్తః-**విదేహముక్తుడు.**

తా॥ శరీరములేదు గావున ప్రపంచస్ఫురణ ముండదు. తానే బ్రహ్మముగావున బ్రహ్మాకారస్ఫురణ ముండదు. సర్వాతీతుడుండును. అట్టివాడే విదేహముక్తుడు.

(999) 20.68. చిత్త వృత్తే రతీతోయ శ్చిత్తవృత్త్యవభాసకః

(1000) 20.69. సర్వవృత్తి విహీనాత్మా వైదేహీముక్త ఏవ సః

(కృ.య; 37-తేజోబిందు)

టీ. యః-**ఎవడు;** చిత్తవృత్తేః-**చిత్తవృత్తికి;** అతీతః-**అతీతుడో;** చిత్తవృత్త్యవభాసకః-**చిత్తవృత్తిని ప్రకాశింప జేయువాడో;** సర్వవృత్తివిహీనాత్మా-**సమస్త వృత్తులు లేనివాడో;** సః-**వాడు;** వైదేహీముక్త ఏవ-**విదేహముక్తుడే.**

తా॥ ఈ వాక్యమున వృత్తి రహితుడైన సమాధియందుండువాడే విదేహముక్తుడని చెప్పబడెను. దీని వలన జీవన్ముక్తునకు వ్యవహారముండుననియు విదేహముక్తునకుండదనియు దెలియబడుచున్నది. సుషుప్తి యందునట్లే యుండువాడు విదేహముక్తుడు. స్వప్నవృత్తాంతమును మేల్కొనిన పిదప నెంచునట్లు వ్యవహరించుచున్నను కర్మఫలములయెడ నిస్పృహుడై జగత్తు మిథ్యగ జూచువాడు జీవన్ముక్తుడు.

(1001) 20.70. సర్వమాత్మాహ మాత్మాస్మి పరమాత్మా పరాత్పరః

(1002) 20.71. నిత్యానంద స్వరూపాత్మా వైదేహీముక్త ఏవ సః

(కృ.య; 37-తేజోబిందు)

టీ. సర్వమాత్మా-**సమస్త మాత్మయనియు;** అహం-**నేను;** ఆత్మాస్మి-**ఆత్మనగుచున్నానని;** పరమాత్మా-**పరమాత్మగను;** పరాత్పరః-**ప్రకృతికి పరుడుగను;** నిత్యానందస్వరూపాత్మా-**సదానంద స్వరూపుడుగ నుండునట్టి;** స ఏవ-**వాడే;** వైదేహీముక్తః-**విదేహముక్తుడు.**

తా॥ సర్వము నాత్మనేను నాత్మయే యని యెవడు బ్రహ్మముగ నుండునో వాడు విదేహముక్తుడు.

(1003) 20.72. జీవాత్మపరమాత్మేతి చింతాసర్వవివర్జితః

(1004) 20.73. సర్వసంకల్పహీనాత్మా వైదేహీముక్త ఏవ సః

(కృ.య; 37-తేజోబిందు)

టీ. జీవాత్మపరమాత్మేతి-**ఇది జీవాత్మ ఇది పరమాత్మయను;** చింతాసర్వవివర్జితః-**సమస్త చింతలులేని వాడును;** సర్వసంకల్పహీనాత్మా-**సమస్త సంకల్పములు లేనివాడును ఎవడో;** స ఏవ-**వాడే;** వైదేహీముక్తః-**విదేహముక్తుడు.**

తా॥ సర్వసంకల్పశూన్యుడై బ్రహ్మమాత్రముగ నుండువాడు విదేహముక్తుడు.

(1005) 20.74. ఆత్మజ్ఞేయాది హీనాత్మా యత్కించి దిదమాత్మకః
(1006) 20.75. భావాభావవిహీనాత్మా వైదేహీముక్త ఏవ సః
(కృ.య; 37-తేజోబిందు)

టీ. ఆత్మజ్ఞేయాదిహీనాత్మా-**తన వలన తెలియబడునది మొదలైనది లేక యాత్మరూపమున నుండువాడు;** యత్కించిదిదమాత్మకః-**ఏ కొంచెము వస్తువు నాత్మయని తలచి యాత్మగనుండువాడును;** భావాభావవిహీనాత్మా-**విషయనిర్విషయములు లేనివాడును (ఎవడో);** సః-**వాడు;** వైదేహీముక్తః-**విదేహముక్తుడు.**

తా॥ ఇది విషయ మిది నిర్విషయమను భేదజ్ఞానములేక సత్యజ్ఞానానంద స్వరూపమైన యాత్మగనుండు వాడే విదేహముక్తుడు అని అభిప్రాయము.

(1007) 20.76. ఓంకారవాచ్యహీనాత్మా సర్వవాచ్యవివర్జితః
(1008) 20.77. అవస్థాత్రయహీనాత్మా వైదేహీముక్త ఏవ సః
(కృ.య; 37-తేజోబిందు)

టీ. వైదేహీముక్తః-**విదేహముక్తుడగు;** సఏవ-**అతడే;** ఓంకారవాచ్యహీనాత్మా-**ఓంకారమవాచ్యుడు కాడు;** సర్వవాచ్యవివర్జితః-**సమస్త శబ్దవాచ్యత్వమును లేనివాడు;** అవస్థాత్రయ హీనాత్మా-**జాగ్రత్స్వప్న సుషుప్తులు లేనివాడు.**

తా॥ విదేహముక్తుడు పరబ్రహ్మయౌటవలననే శబ్దముచేనైనను జెప్పబడువాడు కాడు. శుద్ధచైతన్యస్వరూపుడు గావున నుపాధులు, వాని యవస్థలు నగు జాగ్రత్స్వప్న సుషుప్తులును

లేనివాడు. జీవన్ముక్తునకు ప్రారబ్ధక్షయమున స్థూలశరీరము నశింప విదేహముక్తి గలుగుచున్నది. సప్త భూమికలలో నంత్యభూమికయైన తృప్తి జెందువాడు జీవన్ముక్తుడు. సప్త భూమికలనతిక్రమించి యుపాధి రహితమైనవాడు విదేహముక్తుడు. **అవిద్య, ఆవృత్తి, విక్షేపము, పరోక్షజ్ఞానము, అపరోక్షజ్ఞానము, దుఃఖనివృత్తి, తృప్తి** యనునవి జీవునకు సప్తభూమికలు. కూటస్థ బ్రహ్మము నెఱుగక నుండుట యవిద్య. ఇవి కారణశరీరము. కూటస్థ బ్రహ్మము కలదని పండితులు బోధించినను నెరుగక విశ్వసింపకయుండుట యావృత్తి. ఇది కారణలింగ శరీరములకు సంధియైనది. తాను జీవుడని సంసారమున వ్యవహరించుట విక్షేపము. ఇది స్థూలసూక్ష్మశరీర స్వరూపమైనది. ఇదియంతయు

నవిద్యాకార్యము. ఈ భూమికల జ్ఞానబూమికలనబడును. సంసారమున విసిగి మోక్షాపేక్షగలవాడై సద్గురువు నాశ్రయించి యతని వలన కూటస్థ బ్రహ్మమున్నదని యెరుగుట పరోక్ష జ్ఞానము. తాను కూటస్థ బ్రహ్మమని యెఱిగిన తోడనే యంతకుముందు శరీరాదులందు గల యహంకార మమకారములు నశించును. తాను శరీరాదులుగానని యెఱుగునపుడు ఆశరీరాదులకు గలుగు జననమరణాదులకు దాను దుఃఖింపడు. ఇదియే దుఃఖనివృత్తి. నడుమవచ్చిన యీ దుఃఖము నివృత్తి నొందుచుండగా దానే బ్రహ్మమను నిరతిశయసుఖము సదా స్ఫురించుచుండును. సుఖస్థితినున్న యొకనికి దాహమగునపు సుఖము మఱుగుపడి దుఃఖము పైకి స్ఫురించుచున్నది. శీతలజలముద్రావగ దుఃఖము బోయి యదివరకున్న సుఖమే యెప్పటియట్లు స్ఫురించుచున్నది. కావున శాశ్వతమైనది సుఖమనియు, దుఃఖ మాగంతుకమనియు దెలియవలెను. ఇట్లు నిరతిశయానందము స్ఫురించుచుండుటయే తృప్తి. ఇందు మొదటి మూడు భూమికలును మూఢులు కుందును. ఈ మూఢులే పాపాత్ములు. నాల్గవ భూమిక మధ్యమున కుందును. ఈ మధ్యముడే పరిపక్వమైన పుణ్యముగలవాడు. తక్కిన మూడు భూమికలు నుత్తములకుండును. వీరే జ్ఞానులు. అభ్యాసపాటవమున గ్రమక్రమముగా దుఃఖనివృత్తియై తృప్తి గలుగును. వైరాగ్యము, బోధ, యుపరతి ఈ మూడును హేతు స్వరూప కార్యములను భేదముతో నుండును. వీనిని దృఢముగ నభ్యసించిన దృప్తి గలుగును. విషయములందు దోషదృష్టి గలుగుట వైరాగ్యమునకు హేతువగును. భోగములను విడచుట వైరాగ్యమునకు స్వరూపమగును. మరల భోగములను గోరకయుండుట వైరాగ్యమునకు గార్యమగును. శ్రవణ మనన నిధి ధ్యాసలు బోధకు హేతువులగును. శరీరాహంకారాదుల కంటె కూటస్థుడు విలక్షణుడై యున్నాడని కూటస్థు నెఱుగుట బోధకు స్వరూపము. ఇట్టి జ్ఞానము మఱుగుపడక యజ్ఞాన ముదయింపక యుండుటయే బోధకు కార్యము. యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహారములను యోగపంచాంగములు నుపరతికి హేతువలగును. చిత్తవృత్తి నిరోధమే యుపరతికి స్వరూపము. సర్వవ్యవహార సంక్షయమే యుపరతికి కార్యమగును. హేతువు కన్నను స్వరూపమును, స్వరూపముకన్న గార్యము ప్రబలమైనది. ఈ వైరాగ్యబోధోపరతులలో బోధము ప్రధానమై ప్రత్యక్షమోక్షప్రద మగును. బోధగలిగినవానికి వైరాగ్యోపరతు లెంతయుండిన నంత సుఖము గలుగును. బోధలేక వైరాగ్యోపరతులుండినను బ్రయోజనము లేదు. ఈ మూడు భూమికలలోనుండువారికి బునర్జన్మము లేదు. నిత్యానిత్యవివేకము, ఇహాముత్రఫలభోగవిరాగము, శమాదిషట్కసంపత్తి, ముముక్షుత్వము-ఇవి సాధనచతుష్టయమనబడును. ఈ సాధన చతుష్టయ సంపన్నుడే వేదాంత శాస్త్రమున కధికారి. ఈయధికారికి గురుశుశ్రూష యావశ్యకము. గురువులేనిది బ్రయోజనము లేదు గురుశుశ్రూష వలన దనకు గల యహంకారము, నభిమానము, గోపము మొదలయిన దుర్గుణములు నశించును. వినయము, విధేయత, శాంతము

మొదలగు సద్గుణములు పట్టుబడును. సద్గురుసన్నిధిని బ్రహ్మము సత్యము జగత్తు మిథ్యయని యెఱుగుటయే నిత్యానిత్యవివేకము. ఐహికాముష్మికభోగము లశాశ్వతములు. దుఃఖ ప్రదములనియెంచి, కక్కిన యన్నమటులు వాని జూచుట ఇహాముత్ర ఫలభోగవిరామము. ఇదియే వైరాగ్యము. శమము, దమము, తితీక్ష, ఉపరతి, శ్రద్ధ, సమాధానము–ఇవి శమాదిషట్క మనబడును. శమమనగా నంతరింద్రియని గ్రహము. దమమనగా బాహ్యేంద్రియని గ్రహము. ప్రతిక్రియచేయక విలపించక సర్వదుఃఖముల నోర్చుట తితీక్ష. గురువేదాన్త శాస్త్ర వాక్యములగల దృఢవిశ్వాసము శ్రద్ధ. విధ్యుక్తముగ గర్మసన్యాస మొనర్చుట యుపరతి. చిత్తవృత్తి కవకాశమీయక బ్రహ్మమున బుద్ధినిల్పుట సమాధానము. ఈ శమాదులందు కొన్ని మొదటలేకయున్నను గ్రమక్రమముగా వేదాంత విచారము జేయుచు దక్కినవానిని గూర్చుకొనవలయును. సంసారమున జిక్కితి, దీని నుండి ఎట్లు తప్పించుకొనగలను, ఎవడు రక్షించును, మోక్షమెట్లు నాకు గలుగును – అని యత్యాతురతతో మోక్షము జెందగోరుటయే ముముక్షుత్వము. ఇట్టి సాధనచతుష్టయ సంపన్నుడైన యధికారికి సద్గురుకటాక్షమున బ్రహ్మసాక్షాత్కారము శీఘ్రమున సంభవించును. వేదాంత విచారముచేయు సుకృతాత్ములు తమయందు వైరాగ్యబోధోపరతు లెట్లున్నవని తలచుచు, జ్ఞానభూమికలందు నుత్తరోత్తర భూమిక నుండ బ్రయత్నింపవలయును. ఈ మహావాక్యములను సతాత్పర్యముగ శ్రద్ధాభక్తులతో బఠించు గురుశిష్యులకు మనస్సంశయము నశించును. అపరోక్షజ్ఞాన ముందయించును. జీవన్ముక్తి లభించును. ప్రారబ్ధక్షయమున విదేహముక్తి ప్రాప్తించును. సందేహము లేదు. బ్రహ్మముకన్న నన్యమెద్దియును లేదు. ఉన్నట్లు తోచిననది యెండమావి యందలి జలము వలె మిథ్యయగును. తానే బ్రహ్మము. ఇదియే వేదాంత సిద్ధాంతము.

ఇతి సార్ధాంతిక విదేహముక్తి వాక్యాని సప్తసప్తతిః

ఇట్లు సార్ధాంతిక విదేహముక్తి వాక్యములు డెబ్బదియేడు.

ఇట్లు వింశతి ప్రకరణము సమాప్తము.






ఇత్యేవం సార్థాంతిక విధ్యాది విదేహముక్త్యంత మహావాక్యాన్యష్టోత్తర సహస్రం
ఇట్లు సార్థాంతిక విధివాక్యప్రభృతి విదేహముక్తివాక్యపర్యంతము
మహావాక్యములు వెయ్యిన్ని యెనిమిది.

ఇతి శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీవాసుదేవేంద్ర సరస్వతీ
చరణకమలమకరందతృప్తాస్వాంత రామచంద్రేంద్ర
గ్రథితేశావాస్యాద్యష్టోత్తరశతోపనిషత్సారసంగ్రహభూతాష్టోత్తర సహస్ర

మహావాక్యరత్నావళిః సంపూర్ణా

శ్రీ మత్పరమహంస శ్రీ సదానందేంద్ర సరస్వతీ స్వామి
కృత టీకా తాత్పర్యములు సమాప్తము.
హరిః ఓం తత్సద్బ్రహ్మార్పణమస్తు.



సంకేత పదానుక్రమణిక

1. అంతఃకరణ చతుష్టయము - మనోబుద్ధిచిత్తాహంకారములు (20-35, 36)
2. అంతఃకరణవృత్తులు - అహంవృతి, ఇదంవృత్తి మొదటిది యహంకారము, రెండవది మమకారము (8-82, 83)
3. అణిమాద్యష్టసిద్ధులు - అణిమ, మహిమ, లఘిమ, గరిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము (2-4)
4. అనాశాస్యములు - కోర తగనివి - ధర్మార్థ కాములు (14-12)
5. అరిషడ్వర్గము - కామ, క్రోధ, లోభ, మోహ, మద మాత్సర్యములు (5-17, 18)
6. అర్వము - పంచ భూతములు, వాని కార్యమైన జగత్తు (18-31, 32)
7. అవస్థాత్రయము - జాగ్రత్స్వప్న సుషుప్తులు (1-5)
8. అష్ట ప్రమాణములు - ప్రత్యక్షము, అనుమానము, శబ్దము, ఉపమానము, అర్థాపత్తి, అనుపలబ్ధి, సంభవము, ఐతిహ్యము (17-29)
9. అష్టాంగములు - విశ్వతైజస ప్రాజ్ఞ విరాడ్ఢిరణ్యగర్భాంతర్యామి కూటస్థ పరమాత్మలు (3-7)
10. అహంకారము - ఇది 3 విధములు-ప్రభ, మనస్సు, బుద్ధియని (10-47, 48)
11. ఆకాశ చతుష్టయము - మహాకాశము, మేఘాకాశము, ఘటాకాశము, జలాకాశము (9-95, 96)
12. ఆకాశత్రయము - చిత్తాకాశ చిదాకాశ భుతాకాశములు (5-15)
13. ఆశాస్యము - కోర తగినది - మోక్షము (14-12)
14. ఈశ్వర త్రయము - విరాడ్ఢిరణ్యగర్భేశ్వరులు - వైశ్వానర సూత్రాత్మ అంతర్యాములు (16-1, 20-7)
15. ఈషణత్రయము - దారేషణ, పుత్రేషణ, ధనేషణములు (1-60)
16. ఋణత్రయము - దేవ పితృ ఋషి ఋణములు (1-60)
17. ఋత సత్యములు - వ్యావహారిక పారమార్థిక యథార్థములు (17-81)
18. కర్మేంద్రియములు - వాక్పాణికపాద పాయూపస్థలు (6-26, 27)
19. కారణద్వయము - ఉపాదాన నిమిత్త కారణములు (4-13)
20. కాలత్రయము - భూతభవిష్యద్వర్త మానకాలములు (11-27)
21. గుణత్రయము - సత్వరజస్తమో గుణములు (6-26, 27)

22. చతుర్వింశతితత్త్వములు - పంచభూత, దశేంద్రియ, పంచప్రాణ, అంతఃకరణ చతుష్టయములు (8-26)

23. చతుష్పాదములు - అకారోకారమకారార్ధమాత్రలు (16-1)

24. చిత్తవృత్తులు - ప్రమాణము, విపర్యయము, వికల్పము, నింద, స్మృతి అని అయిదు విధములు (9-91)

25. చైతన్యసప్తకము - శుద్ధచైతన్యము, ఈశ్వరచైతన్యము, జీవచైతన్యము, ప్రమాతృచైతన్యము, ప్రమాణ చైతన్యము, ప్రమేయ చైతన్యము, ఫలచైతన్యము (17-92)

26. జడతత్త్వములు - పంచభూతములు, పంచజ్ఞానేంద్రియములు, పంచ కర్మేంద్రియములు, పంచతన్మాత్రలు, అంతఃకరణ చతుష్టయము అను నిరువది నాలుగు తత్త్వములు (10-45, 46)

27. జీవత్రయము - విశ్వతైజసప్రాజ్ఞులు (11-28)

28. తాపత్రయము - ఆధ్యాత్మికాధిదైవికాధిభౌతికములు (11-28)

29. తారకము - త్రిమూర్తులు (17-16)

30. త్రిధామలు - జాగ్రత్స్వప్న సుషుప్తులు (9-11, 12)

31. త్రిపుటి - ద్రష్టృ దర్శన దృశ్యములు (1-55, 56) ధ్యానము, ధ్యేయము, ధ్యాత(10-1)

32. త్రిపురములు - జాగ్రత్స్వప్న సుషుప్తులు (13-2)

33. త్రిమూర్తులు - బ్రహ్మ, విష్ణు, రుద్రులు (14-12; 17-16)

34. త్రివృత్తులు - సద్వృత్తి, అసద్వృత్తి, సదసద్వృత్తి (8-8)

35. త్రిస్థానములు - జాగ్రత్స్వప్న సుషుప్తులు (3-7)

36. దుఃఖ త్రయము - పరిణామ తాప సంస్కార దుఃఖములు (5-35)

37. దోషత్రయము - అతివ్యాప్తి, అవ్యాప్తి, అంసభవము (11-27)

38. నియమములు - శౌచము, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వర ప్రణిధానము (1-61)

39. పంచకర్మేంద్రియ విషయములు - వచనాదాన గమన విసర్గానందములు (6-26, 27)

40. పంచక్లేశములు - అవిద్యా, అస్మిత, రాగము, ద్వేషము, అభినివేశము (20-21, 22)

41. పంచజ్ఞానేంద్రియములు - శబ్ద స్పర్శరూపరస గంధములు (6-26, 27)

42. పంచజ్ఞానేంద్రియములు - శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణములు (6-26, 27)
43. పంచతన్మాత్రలు - శబ్ద స్పర్శరూపరస గంధములు (10-45, 46)
44. పంచదైవతములు - బ్రహ్మ విష్ణు మహేశ్వర రుద్ర సదాశివులు (3-7)
45. పంచ ప్రాణములు - ప్రణాపానవ్యానోదాన సమానములు (6-26, 27)
46. పంచరూపములు - బ్రహ్మవిష్ణు మహేశ్వర రుద్ర శివ రూపములు (18-31, 32)
47. పరిచ్ఛేద త్రయము - దేశకాల వస్తు పరిచ్ఛేదములు (9-66; 44-35, 36)
48. ప్రభామనోబుద్ధులు - జాగ్రత్స్వప్న సుషుప్తులు (10-4, 39, 40, 47, 48)
49. ప్రమాణ త్రయము - ప్రమాణము, అనుమానము, శబ్దము (9-91)
50. ప్రాణాయామము - రేచక పూరక కుంభకములు (1-61)
51. భూరాదులు - భూలోక భువర్లోక స్వర్లోకములు (20-50, 51, 52, 53)
52. భేదత్రయము - సజాతీయ విజాతీయ స్వగత భేదములు (4-6)
53. మాత్రాత్రయము - అకార, ఉకార, మకారములు (12-3)
54. మూర్తములు - కనబడుచున్న పృథివ్యాపస్తేజస్సులు (11-25, 26)
55. యమములు - అహింస, అస్తేయ, బ్రహ్మచర్య, సత్య, అపరిగ్రహములు (1-61)
56. యోగపంచాంగం - యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహారములు (20-77)
57. యోగాష్టాంగములు - యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధారణ ధ్యాన సమాధులు (2-5)
58. లక్షణాత్రయము - జహల్లక్షణము, అజహల్లక్షణము, జహదజహల్లక్షణము అనగా భాగ లక్షణము (5-4)
59. లోకత్రయము - స్వర్గమర్త్య పాతాళలోకములు (11-29)
60. వాదత్రయము - ఆరంభవాదము, పరిణామవాదము, వివర్తవాదము (17-1)
61. వాసనాత్రయము - లోకవాసన, దేహవాసన, శాస్త్ర వాసన (2-25)
62. శమాదిషట్కసంపత్తి - శమము, దమము, తితీక్ష, ఉపరతి, శ్రద్ధ, సమాధానము (17-89, 90; 20-77)
63. శరీరత్రయము - స్థూల సూక్ష్మ కారణ శరీరములు (6-35)
64. షట్కోశములు - త్వక్కు, మాంసము, రుధిరము, స్నాయువు, మజ్జ, అస్థి (9-65)
65. షడ్భావ వికారములు - అస్తి, జాయతే, వర్ధతే, పరిణమతే, అపక్షీయతే, వినశ్యతి (9-65)

66. షడూర్ములు - జననమరణక్షుత్పిపాస శోకమోహములు **(7-23, 24)**

67. షోడశకళలు - పంచజ్ఞానేంద్రియములు, పంచకర్మేంద్రియములు, పంచప్రాణములు, అంతరింద్రియము **(6-9)**

68. సప్తచైతన్యములు - శుద్ధ, ఈశ్వర, జీవ, ప్రమాతృ, ప్రమాణ, ప్రమేయ, ఫల చైతన్యములు **(17-92)**

69. సప్త భూమికలు - అవిద్య, ఆవృత్తి, విక్షేపము, పరోక్ష జ్ఞానము, అపరోక్ష జ్ఞానము, దుఃఖ నివృత్తి, తృప్తి. **(20-77)**


70. సాధన చతుష్టయము - నిత్యానిత్యవస్తువివేకము, ఇహాముత్రార్థ ఫలభోగ విరామము, శమాదిషట్క సంపత్తి, ముముక్షత్వము **(20-77)**

71. సుఖ త్రయము - ప్రియ మోద ప్రమోదములు **(7-19)**



మహావాక్య చతుష్టయము

1. ప్రజ్ఞానం బ్రహ్మ (6-10, 11, 12, 13)
2. అహం బ్రహ్మాస్మి (6-14, 15, 16, 17)
3. తత్త్వమసి (6-18, 19, 20, 21)
4. అయమాత్మా బ్రహ్మ (6-22, 23, 24, 25)



మహావాక్యరత్నానుక్రమణిక

క్ర.స.	మహావాక్యము	వాక్యము	క్ర.స.	మహావాక్యము	వాక్యము
173.	ఆత్మేతి	15-37	203.	ఉపదేశాదయం	4-12
174.	ఆత్మైవాధాస్తాత్	16-4	204.	ఉపాధినాశాత్	20-42
175.	ఆత్మైవేదం	16-5	205.	ఉభే సత్యానృతే	5-22
176.	ఆదిచైతన్య	9-105	206.	ఊర్ధ్వపూర్ణం	10-49
177.	ఆదిమధ్యాంత	9-86	207.	ఋతం సత్యం	17-81
178.	ఆదిమధ్యాంతశూన్యం	17-23	208.	ఏకం బ్రహ్మ	17-89
179.	ఆదిమధ్యావసానేషు	5-35	209.	ఏకతా గ్రాహ్యతే	6-21
180.	ఆదిరంతంచ	11-22	210.	ఏకథా చింత్యమానో	9-47
181.	ఆనందఘన	9-99	211.	ఏక మద్వైతం	14-12
182.	ఆనందత్వాత్	7-22	212.	ఏక మాద్యంత	5-27
183.	ఆనందబుద్ధి	7-10	213.	ఏక మేవాద్వయం	17-53
184.	ఆనందమంతర్	7-25	214.	ఏక మేవాద్వితీయం	17-14
185.	ఆనందాత్మా	15-29	215.	ఏక మేవాద్వితీయం	9-107
186.	ఆనందార్భిర్యః	9-20	216.	ఏక మేవాద్వితీయం	6-18
187.	ఆప్తకామోహం	9-37	217.	ఏకాకీ	1-42
188.	ఆలోకయంతం	7-26	218.	ఏకో దేవః	15-12
189.	ఆవయోరంతరం	6-7	219.	ఏతద్జ్ఞేయం	14-17
190.	ఆశాంబరో న	1-10	220.	ఏతద్భావ	17-42
191.	ఆశాయాతు	5-25	221.	ఏతద్బ్రహ్మ	16-6
192.	ఇచ్ఛాద్వేష	3-20	222.	ఏతద్యోవేద	19-15
193.	ఇచ్ఛామాత్ర	2-16	223.	ఏతద్ధ్యశబ్దం	14-7
194.	ఇతరత్ర	1-66	224.	ఏవం స్థూలంచ	20-47
195.	ఇతి నిశ్చయ	20-57	225.	ఏషశుద్ధః	12-9
196.	ఇదంచైతన్య	20-56	226.	ఓంకారం యో	3-8
197.	ఇదం జగత్	8-106	227.	ఓంకారేవ వేదం	16-1
198.	ఇదం ప్రపంచం	4-15	228.	ఓంకారవాచ్య	20-76
199.	ఇదం బ్రహ్మ	17-87	229.	ఓంకారవాచ్య	15-25
200.	ఇదం సర్వం	15-2	230.	ఓంశక్త్యాత్మిక	12-8
201.	ఈదృక్చేష్టః	8-21	231.	ఓతోహి	15-4
202.	ఉద్వేగానంద	8-70	232.	ఓమిత్యేదక్షరం	17-36

క్ర.స.	మహావాక్యము	వాక్యము
595.	బుద్ధిశ్చ	10-8
596.	బుద్ధేస్సాక్షితయా	6-15
597.	బృహచ్ఛయత్	14-6
598.	బ్రహ్మచర్యం	5-3
599.	బ్రహ్మచిత్	17-82
600.	బ్రహ్మణోన్యత్	17-66
601.	బ్రహ్మణోన్యతృణం	17-68
602.	బ్రహ్మణోన్యదహం	17-67
603.	బ్రహ్మణోన్యోగురుః	17-69
604.	బ్రహ్మన్ సమాధిశబ్దేన	10-34
605.	బ్రహ్మన్ సమాధిశబ్దేన	10-32
606.	బ్రహ్మభూతః	20-58
607.	బ్రహ్మమాత్రం వ్రతం	16-36
608.	బ్రహ్మమాత్రం శ్రుతం	16-37
609.	బ్రహ్మమాత్ర చిదాకాశం	17-65
610.	బ్రహ్మమాత్రమిదం	16-35
611.	బ్రహ్మరూపతయా	19-34
612.	బ్రహ్మరూపతయా	17-84
613.	బ్రహ్మవిదాప్నోతి	19-2
614.	బ్రహ్మవిద్గ్రసతి	8-50
615.	బ్రహ్మశబ్దేన	6-25
616.	బ్రహ్మశబ్దేన	17-41
617.	బ్రహ్మసంస్థో	19-3
618.	బ్రహ్మసమాధి	10-30
619.	బ్రహ్మాండంచైవ	20-52
620.	బ్రహ్మాండంతద్గత	20-7
621.	బ్రహ్మాకారమనోవృత్తిః	10-41
622.	బ్రహ్మాహం	17-83
623.	బ్రహ్మాహమితి	8-113
624.	బ్రహ్మైవవిద్యతే	17-54
625.	బ్రహ్మైవసర్వ	16-38
626.	బ్రహ్మైవాహం	9-17
627.	బ్రహ్మైవాహం చిదేవాహం	20-62
628.	బ్రహ్మైవాహ మస్మీతి	8-10
629.	బ్రహ్మైవేద	17-37
630.	బ్రహ్మైవేకం	17-51
631.	బ్రాహ్మణ స్సమాహితో	1-8
632.	బ్రాహ్మణ్యం	7-15
633.	భాతీత్యుక్తే	17-64
634.	భావనామఖిలాం	5-12
635.	భావవర్జిత	16-16
636.	భావాభావకలా	8-11
637.	భావాభావకలా	13-2
638.	భావాభావవిహీనాత్మా	20-75
639.	భావాభావవిహీనోస్మి	9-53
640.	భావాభావౌ	5-45
641.	భిద్యతే హృదయ గ్రంథిః	19-16
642.	భూతం భవ్యం	16-19
643.	భూమానంద	9-89
644.	భోగేచ్ఛామాత్రకో	2-17
645.	భోగైకవాసనాం	5-19
646.	భ్రాంతాఏవాఖిలా	3-17
647.	భ్రాంతి రభ్రాంతిః	16-31
648.	మత్యక్తం నాస్తి	5-31
649.	మనః ప్రచారశూన్యం	10-3
650.	మనః ప్రశమ మాయాతి	18-24
651.	మనఏవ మనుష్యాణాం	2-10
652.	మననోత్థే	2-29
653.	మనో మారయ	5-18
654.	మనోవచోభి	14-29

క్ర.స.	మహావాక్యము	వాక్యము	క్ర.స.	మహావాక్యము	వాక్యము
891.	సమస్త నష్టసంకల్పః	10-38	921.	సర్వదా సర్వకృత్	15-15
892.	సమాధి మథకర్మాణి	8-51	922.	సర్వద్వంద్వైః	8-17
893.	సమాధి స్సంవిదుత్పత్తిః	10-27	923.	సర్వధర్మాన్ పరిత్యజ్య	8-5
894.	సమాధి స్సతు విజ్ఞేయః	10-26	924.	సర్వప్రకాశ	9-69
895.	సమాహితా	10-29	925.	సర్వభూతస్థ	17-8
896.	సముద్రే లీయతే	7-6	926.	సర్వమంత్రాన్	9-117
897.	సమ్యగ్ జ్ఞానావరోధేన	8-30	927.	సర్వమాత్మాహం	20-70
898.	సయ ఏషోణిమా	5-1	928.	సర్వమాత్మైవ	16-25
899.	సయశ్చాయం	6-1	929.	సర్వవర్జిత చిన్మాత్రం	11-21
900.	సర్వం ఖల్విదం	1-1	930.	సర్వవర్జిత చిన్మాత్రః	12-21
901.	సర్వంచ ఖల్విదం	16-26	931.	సర్వవిశేషం	18-1
902.	సర్వం ప్రశాంతం	16-39	932.	సర్వవృత్తి	20-69
903.	సర్వం ప్రశాంతమితి	16-40	933.	సర్వవేదాంత	18-33
904.	సర్వం వికారజాతం	4-7	934.	సర్వవ్యాపార	5-39
905.	సర్వం సర్వగతం	19-26	935.	సర్వశక్తిపదం	17-47
906.	సర్వహ్యేతత్	17-1	936.	సర్వశూన్యం	10-40
907.	సర్వకారణ	15-19	937.	సర్వసంకల్పరహితః	12-20
908.	సర్వకాలాభాధితం	17-21	938.	సర్వసంకల్పరహితా	13-3
909.	సర్వజ్ఞాన	9-109	939.	సర్వసంకల్పహీనాత్మా	20-73
910.	సర్వచింతాం	1-63	940.	సర్వసాక్షిణం	19-33
911.	సర్వత స్స్వరూపమేవ	1-11	941.	సర్వాతీత స్వభావాత్మా	15-20
912.	సర్వత్ర నహ్యస్తి	4-8	942.	సర్వాధిష్ఠాన చిన్మాత్రే	8-76
913.	సర్వత్ర పూర్ణరూపాత్మా	15-26	943.	సర్వాధిష్ఠాన మద్వంద్వం	17-61
914.	సర్వత్ర పూర్ణరూపోహం	9-106	944.	సర్వాధిష్ఠానరూపోస్మి	9-90
915.	సర్వత్రాద్వైత	1-9	945.	సర్వానుభవ	12-22
916.	సర్వత్రావస్థితం	17-73	946.	సర్వాశాసంక్షయే	2-27
917.	సర్వాత్రాసంభవాత్	18-30	947.	సర్వాశా స్సకలాః	8-72
918.	సర్వదానవచ్ఛిన్నం	17-15	948.	సర్వాశ్చర్యంచ	11-24
919.	సర్వదా భేదకలనం	4-31	949.	సర్వేంద్రియ	9-63
920.	సర్వదా సమరూపోస్మి	9-73			

శ్రీ చిచ్ఛిదాష్టోత్తరశత సిద్ధనామావళిః

ఓం శ్రీ దక్షిణమూర్తి గురవే నమః

ఓం శ్రీ చిదంబర ప్రభవే నమః

1. ఓం చిచ్ఛివాయ నమః
2. ఓం చిద్ఘనాయ నమః
3. ఓం అచింత్యాయ నమః
4. ఓం చిదంబర మహాలయాయ నమః
5. ఓం చిదాకారమహాద్దీపమధ్యదేశ సదాలయాయ నమః
6. ఓం చిదంబుధిమథోద్భూత చిత్సారమణిమండలాయ నమః
7. ఓం విజ్ఞానకోశవిలసదానందామృతమండలాయ నమః
8. ఓం వాచామగోచరానంత శుద్ధచైతన్యవిగ్రహాయ నమః
9. ఓం మూలకందస్థచిద్దేశ మహాతాండవపండితాయ నమః
10. ఓం షట్కోణమార్గవిలసత్పరమండల సుస్థితాయ నమః
11. ఓం దశారాఖ్యమహాచక్ర మధ్యమండల చిన్మణయే నమః
12. ఓం ద్వాదశార మహాపద్మస్థిత చిద్వ్యోమభాసురాయ నమః
13. ఓం షోడశార మహాపీఠస్థిత చిచ్ఛక్తినాయకాయ నమః
14. ఓం దళద్వయ మహాసంధిస్థిత చిద్వహ్నిరంధ్రగాయ నమః
15. ఓం బిందుమండల మధ్యస్థచిద్విలాస ప్రకాశాయ నమః
16. ఓం దహరాఖ్య మహాచక్ర మధ్యస్తంభ శిరోమణయే నమః
17. ఓం ప్రథమాక్షరనిర్దిష్ట పరమార్థార్థ విగ్రహాయ నమః
18. ఓం ధ్రువమండలమధ్యస్థ మహాచిత్యారసంగ్రహాయ నమః
19. ఓం దీపకూటమహాపేటి మధ్యవర్తిత మహామణయే నమః
20. ఓం సదాశివ మహాకాశచక్రమండల మధ్యగాయ నమః
21. ఓం గ్రంథిత్రయమహాభేదచతురాయ నమః
22. ఓం శక్తిపాలకాయ నమః
23. ఓం హృదయాంబుజమధ్యస్థ విరజివ్యోమనాయకాయ నమః
24. ఓం లలాటమండలస్థ మహామాయా విభాసకాయ నమః
25. ఓం కపాలకుహరాంతస్థ విశుద్ధగ్రామదీక్షితాయ నమః

26. ఓం మహానంద మహాపూర్ణబోధాచల విరాజితాయ నమః
27. ఓం మాయాతీతాయ నమః
28. ఓం మహాదేవాయ నమః
29. ఓం మహానందాయ నమః
30. ఓం మలాపహాయ నమః
31. ఓం మూలాధారముఖోత్పన్న బ్రహ్మరంధ్ర చిదాలయాయ నమః
32. ఓం మధ్యనాడీ మహామార్గ స్థితమండల మధ్యగాయ నమః
33. ఓం హంసమార్గైక నిరతజ్ఞానమండల చిద్రసాయ నమః
34. ఓం హిరణ్మయమహాకాశ దివ్యమండల మధ్యగాయ నమః
35. ఓం సదోదితమహాప్రజ్ఞా ప్రపంచాధారమండలాయ నమః
36. ఓం సహస్రకమలాంతస్థ బిందుకూట మహాగురవే నమః
37. ఓం స్వాత్మన్యారోపితాశేష జగదాధార విగ్రహాయ నమః
38. ఓం సర్వాధిష్ఠాన చిన్మాత్రస్థాన మధ్యవిరాజితాయ నమః
39. ఓం సర్వోపనిషదుద్ఘుష్ట మహాకీర్తిధరాయ నమః
40. ఓం పరస్మై నమః
41. ఓం స్వాత్మరాజ్య సుఖాసీన స్వతాంజ్యోతిస్స్వరూపకాయ నమః
42. ఓం సర్వవేదాంత సిద్ధాంత మహాసామ్రాజ్యదీక్షితాయ నమః
43. ఓం స్వప్రకాశమహాశైలశృంగరంధ్రనివాసకాయ నమః
44. ఓం ఉన్మన్యంత మహామార్గ సీమాగ్రాచలమండలాయ నమః
45. ఓం శుద్ధచైతన్యకాంతారసిద్ధాయ నమః
46. ఓం సత్యాదిలక్షణాయ నమః
47. ఓం భానుకూట ప్రతీకాశ చిత్పర్వతశిఖామణయే నమః
48. ఓం భావాభావకలాతీత శూన్యగ్రామమహేశ్వరాయ నమః
49. ఓం బ్రహ్మవిద్యామయ గ్రామచిదాలయ మహాప్రభవే నమః
50. ఓం ప్రత్యగ్భూత మహామౌన గోచరాయ నమః
51. ఓం శుద్ధచిద్రసాయ నమః
52. ఓం అజ్ఞానహృదయ గ్రంథిభేద విద్యావిశారదాయ నమః
53. ఓం అనేక కోటిసూర్యాభాబిందుచక్ర విభాసకాయ నమః
54. ఓం అంగుష్ఠమాత్రదేశస్థ బ్రహ్మనాడ్యైక గోచరాయ నమః
55. ఓం అత్యంత నిర్మాలాకాశ చైతన్యగిరిమధ్యగాయ నమః

56. ఓం అద్వైతపరమానంద చిద్విలాసమహానిధయే నమః
57. ఓం అనేకకోటి బ్రహ్మాండధారిణే నమః
58. ఓం సర్వాత్మకాయ నమః
59. ఓం విభవే నమః
60. ఓం ఆదిమధ్యాంతరహిత బ్రహ్మానందనిధయే నమః
61. ఓం ఆధారమార్గ సీమాంతవాసినే నమః
62. ఓం నిత్యనిరంతరాయ నమః
63. ఓం అత్యచ్ఛనిర్మలాకారాయ నమః
64. ఓం అత్యాశ్చరాయ నమః
65. ఓం అజరాయ నమః
66. ఓం అమరాయ నమః
67. ఓం అనామకులగోత్రాయ నమః
68. ఓం అప్రమేయ మహాగురవే నమః
69. ఓం ఆబ్రహ్మరంధ్రదేశస్థాయ నమః
70. ఓం నిస్తరంగసుఖార్ణవాయ నమః
71. ఓం అప్రమేయవరానంద ప్రత్యగ్రూపచిదంబుదయే నమః
72. ఓం అవిముక్తమహాపీఠస్థిత చిద్రూప విగ్రహాయ నమః
73. ఓం ఆజ్ఞాచక్రనివిష్టాయ నమః
74. ఓం అతిహర్ష చిదాలయాయ నమః
75. ఓం అమితానంతబోధాంతనాదాంత స్థితమండలాయ నమః
76. ఓం అఖండ శుద్ధచైతన్య పంజరస్థ మహాశుకాయ నమః
77. ఓం ఆగమాంతైకవేద్యాయ నమః
78. ఓం అణుమండల సుస్థితాయ నమః
79. ఓం అనేకకోటిహృత్పద్మప్రకాశక మహారవయే నమః
80. ఓం షడంబురుహచక్రాంత స్ఫూర్తి సౌదామినీ ప్రభాయ నమః
81. ఓం షడ్విధైక్యానుసంధాన పరహృద్వ్యోమ సంస్థితాయ నమః
82. ఓం నిస్త్రైగుణ్య మహామార్గగామినే నమః
83. ఓం జ్ఞానైక గోచరాయ నమః
84. ఓం నిత్యాశ్చర్య చిదానంద నిర్మలాఖండమండలాయ నమః
85. ఓం నిరాధార మహాదేశస్థిత చిన్మండలాయ నమః

86. ఓం నిత్యశుద్ధ చిదానంద నిరాకార శుభోదధయే నమః
87. ఓం నిత్యపూర్ణ చిదాకాశ స్థిత నిర్వాణసుందరాయ నమః
88. ఓం నిర్వికల్పనిరాభాస శుద్ధచైతన్యరూపకాయ నమః
89. ఓం నిరవద్యనిరాధార నిస్సంశయ నిరంకుశాయ నమః
90. ఓం నాదబిందు కళాతీతాయ నమః
91. ఓం పరాత్పరగ్రహ ప్రభవే నమః
92. ఓం నిత్యపూతశుభాకార హృత్పంకజ మనోరమాయ నమః
93. ఓం నిర్వాణశైలనిలయ మహాచిన్మంటప స్థితాయ నమః
94. ఓం కోటిసూర్యప్రతీకాశ మహాచిన్మండల స్థితాయ నమః
95. ఓం కార్యకారణ నిర్ముక్తాయ నమః
96. ఓం దివ్యనాదాంత భాసురాయ నమః
97. ఓం పరమండల మధ్యస్థ చిత్కూటాగ్ర విభాసకాయ నమః
98. ఓం పరాత్పర మహావ్యోమభాసమానమహారవయే నమః
99. ఓం ప్రత్యగాత్మ స్వరూపాయ నమః
100. ఓం సచ్చిదానందవిగ్రహాయ నమః
101. ఓం ప్రాదేశమాత్రసంలగ్న పశుపాశ విమోచకాయ నమః
102. ఓం ప్రాణాపానమహామార్గధ్యానతత్పర సేవితాయ నమః
103. ఓం ప్రణవాబ్ధిమథోత్పన్నజ్ఞానపీయూష విగ్రహాయ నమః
104. ఓం పరిపూర్ణ పరానంద ప్రజ్ఞానఘనలక్షణాయ నమః
105. ఓం పూర్ణానంద మహాసింధుమధ్యస్థిత మహాచలాయ నమః
106. ఓం అఖండైకరసస్ఫూర్తి ప్రవాహాశ్రయమండలాయ నమః
107. ఓం పరిశిష్ట పరానందపరా శ్రీ గురవే నమః
108. ఓం అఖండైకరసపరమాత్మనే నమః
109. ఓం పరబ్రహ్మణే నమః
110. ఓం తత్సద్బ్రహ్మార్పణమస్తు - హరిః ఓం.

ఇతి శ్రీ చిచ్చిదాత్మాష్టోత్తరశత సిద్ధనామావళిః

సంపూర్ణా.

మహావాక్య రత్నావళి

(శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య ఉపనిషత్ బ్రహ్మయోగి రామచంద్రయతి)

మహావాక్య రత్న ప్రభావళి

(శ్రీ మత్పరమహంస శ్రీ సదానందేంద్ర సరస్వతి స్వామి)

(బ్రహ్మశ్రీ వెంపటి అమ్మన్నశాస్త్రి)

అనుబంధములు

నారాయణ

08-07-2017

అనుబంధములు-అనుక్రమణిక

బహిర్ముఖము

శ్రీ మహావాక్య రత్న ప్రభావళి 1988లో ముద్రించబడినది. తిరిగి దాదాపు 20 సంవత్సరాల తర్వాత శ్రీ గట్టు నారాయణ గురూజీ గారి ఔదార్యంతో తిరిగి ముద్రణా భాగ్యాన్ని పొందుతున్నది. ఆధ్యాత్మిక జిజ్ఞాసువులకు, ముముక్షువులకు ఎంతో ప్రయోజనకరమైన ఈ గ్రంథం వారికి దిశ, దశ నిర్దేశిస్తూ ఉత్తమ గతులకు మార్గదర్శకం అవుతుంది.

1988లో వచ్చిన ప్రతిలో అంతర్ముఖమనే శీర్షికతో ఈ గ్రంథంలోని ముఖ్యమైన విషయాలనన్నింటిని స్పృశిస్తూ, విశ్లేషిస్తూ ముందుమాట వ్రాయటం జరిగింది. అందులో కేవలం గ్రంథానికి సంబంధించిన విషయం కావటం వలన ఏ రకమైన మార్పులు లేకుండా విషయ వివరణ మాత్రమే చేయటము జరిగింది. గురూజీ గారి ఇప్పటి సంస్కరణ ప్రతిలో గ్రంథానికి ఎన్నో రకములైనటువంటి మార్పులు, చేర్పులు చేస్తూ మెరుగులు దిద్దటమైనది.

గురూజీ గారి ప్రతి పుస్తకములోనూ ఏదో ఒక రకమైన విలక్షణమైన మార్పు కనిపిస్తుంది. గతానుగతికంగా ఉన్నది ఉన్నట్టు ముద్రిస్తే దానికి ప్రత్యేకత ఉండదు గదా ! అందువలన గురూజీ తమ ప్రతి గ్రంథంలోనూ ఏదో ఒక ప్రత్యేకమైన, విశేషమైన మార్పులు చేసి దానిని వెలువరిస్తారు. అలాగే ఈ ప్రతిలో కూడా ఎన్నో విశేషాలను సమకూర్చి ఈ గ్రంథాన్ని ఒక ఆధ్యాత్మిక విజ్ఞాన సర్వస్వంగా, విస్తృతంగా తీర్చిదిద్దారు. ఆ విశేషాలు అందరికి కనబడేవి కావు కనుక ఈ బహిర్ముఖములో వాటిని పొందుపర్చడం జరిగింది.

1. ముద్రణలోనే మొట్టమొదటి విశేషం ఈ గ్రంథం యొక్క అక్షరరూపం (Font)లో చేసిన మార్పు. సాధారణంగా ఇలాంటి పుస్తకాలు 60 సం॥లు దాటిన వయోవృద్ధులు ఎక్కువ చదువుతూ ఉంటారు. వాళ్ళకి చదువుకోవడానికి అనుకూలంగా ఉండటానికి పెద్ద సైజు అక్షరాలను ఎన్నుకోవడం జరిగింది. ఇది వారికి ఎంతో అనుకూలమైన మార్పు.

2. ప్రాచీన గురుకులాలలో బోధించే పద్ధతిలో ఈ గ్రంథం మొదట కూర్చబడినది. అంటే సూత్రము, ఖండాన్వయము, దండాన్వయము, టీక, తాత్పర్యము, వివరణ అనే విశేషాలు వరుసగా కూర్చబడినాయి. దీనిలో గురూజీ చేసిన మార్పుతో ప్రతిపదార్థాలను పెద్ద లిపిలో (Block Letters) ముద్రించారు. దీని వలన ఆ ప్రతిపదార్థాలను వరుసగా చదువుకుంటే సూత్రార్థం నేరుగా అర్థమవుతుంది. ఇంకా విశేషాలు తెలుసుకోదలచితే తాత్పర్యము, వివరణలు సహకరిస్తాయి.

3. ప్రాచీన గ్రంథాలలో కనబడనిది ఆధునిక గ్రంథాలలో మాత్రమే కనబడేది అకారాది సూత్రానుక్రమణిక. దీనికి పుట సంఖ్య ఇస్తే ముద్రణ మారినప్పుడల్లా దాన్ని కూడా మార్చాల్సి వస్తుంది. ఈ విధంగా కాక ప్రకరణము, సూత్రసంఖ్య ఇవ్వటం వలన ఎన్ని రకాల ముద్రణలు అయినా సూత్రాలను గుర్తించడం సులభమవుతుంది.

4. ఈ విధంగా పుస్తకం అంతా కూర్చిన తర్వాత చిచ్చిదాష్టోత్తర శత సిద్ధనామావళిః కూర్చబడింది. అది కూడా హవిర్యాజి అనే సిద్ధయోగి ద్వారా అమ్మన్న శాస్త్రి గారికి సంబంధించినది కావటం వలన పరమ పవిత్రమైనది, నిత్యము పారాయణ యోగ్యమైనది.

5. అనుబంధములు ఈ గ్రంథానికి ఒక ప్రత్యేక ఆకర్షణ. ఈ మహావాక్య రత్నావళికి మూలమైన ఉపనిషద్బ్రహ్మయోగి శ్రీ రామచంద్రేంద్ర సరస్వతి గారు రచించిన “మహావాక్య రత్నావళి” పొందుపర్చడమైనది. దీని వలన మూల ప్రతికి వ్యాఖ్యాన ప్రతికి ఉన్న సంబంధం గుర్తించవచ్చును.

6. మహావాక్య రత్న ప్రభావళిలో ఉపనిషత్తుల వివరములు అలభ్యమైన 23 మహావాక్యముల నుండి 16 మహావాక్యముల ఉపనిషత్తుల వివరములు పరిశోధన ద్వారా గుర్తించి దీనిలో జతపర్చడమైనది. ఇప్పుడు ఈ ముద్రణలో కేవలం 7 మహావాక్యముల వివరములు అలభ్యముగా ఉన్నవి. దీని కొరకు గురూజీ గారు పలుమార్లు శోధించి, పరిశోధించి,

వివరణలు పొందుపర్చారు. మూల గ్రంథ రచయిత అయిన శ్రీ ఉపనిషద్బ్రహ్మయోగి, శ్రీ రామచంద్రయతి జీవన చరిత్ర, వివరములు శోధించి ఈ ముద్రణలో జతపర్చినారు.

7. జీవన్ముక్తి కలగడానికి ఒక మాండూక్యోపనిషత్తే చాలు అన్న సూక్తికి నిదర్శనంగా మాండూక్యోపనిషత్ యొక్క తెలుగు సేత అందించినారు.

8. దీనితో పాటు మొత్తం మహావాక్య రత్న ప్రభావళి సారాన్ని అందించే 20 ప్రకరణములలోని, 20 మహావాక్యములను అర్థయుక్తంగా వివరించడమైనది. ఈ 20 మహావాక్యములు ప్రసిద్ధమైన 20 ప్రకరణములకు ప్రాతినిధ్యం వహిస్తాయి. అదేకాక 108 ఉపనిషత్తుల నుండి ఒక్కొక్క మహావాక్యమును ఎన్నుకొని ఆయా ఉపనిషత్తుల ప్రాతినిధ్యం వహించే విధంగా అందించారు. దీని వలన సర్వోపనిషదాం సార సార సంగ్రహం మనకు లభించినది.

9. ఇదేకాక గురూజీ గారి ఇతర రచనలైన ఈశావాస్యోపనిషత్తు, AUM - All Unifying Magnificence, Amrithabhindu Upanishad, Vajra Suchikopanishad, Upanishads Golden Secrets for a Powerful Personality, Sarva Saropanishad, ముక్తికోపనిషత్తులు దీనిలో జోడించబడినవి. దీని వలన ముఖ్య ఉపనిషత్తుల సార సందేశములు తెలుగులోనూ, ఆంగ్లములోనూ ఈ గ్రంథములో లభ్యమవుతున్నాయి.

10. ఈ అనుబంధములో గురూజీ గారి "శ్రీమదాంధ్ర భగవద్గీత"లోని సాంఖ్యయోగము నుండి "ఆత్మ తత్త్వము–భగవద్గీత" (పేజీ 378) మరియు "శ్రీ బ్రహ్మసూత్ర బోధామృత లహరి" నుండి "బ్రహ్మ తత్త్వము–బ్రహ్మ సూత్రములు" (పేజీ 398) జతపరచటములో ఈ గ్రంథమునకు ప్రస్థానత్రయ స్పర్శ అయినది.

11. ప్రతి గ్రంథంలోను విషయాన్ని వివరించడానికి గురూజీ చిత్రపటాలను ఆశ్రయిస్తారు. తద్వారా చెప్పవలసిన విషయం సులభంగా, సుభోదకంగా అవుతుంది. అనుబంధములలో ఎన్నియో అలాంటి చిత్ర పటములను చూడవచ్చును. ముఖ్యముగా "Sarva Saropanishad" మొత్తం చిత్రములలోనే వివరించబడినది. దానిలోని ఒక చిత్రమే అయిన వెనుక కవర్ పేజి పైన ఉన్న "జీవాత్మ జాగృత స్థితి" మరియు ముందు కవర్‌పేజి వెనుకాల వున్న "పురుషుడు మరియు 24 తత్త్వములు" అనే చిత్రపటములు ఎంతో ఉపయోగకరము. ముందు కవర్ పైన వున్న హనుమత్సమేత శ్రీ సీతారామలక్ష్మణ స్వాములు మరియు వెనుక కవర్ లోపల వున్న పరబ్రహ్మ స్వరూపిణియైన శ్రీ మహాత్రిపుర సుందరి అనుగ్రహము మా పాఠకులందరికి కలగాలని ప్రార్థిస్తున్నాను.

12. చివరన ఉపయుక్తమైన గ్రంథముల వివరములు, యోగ దానము చేసిన వారికి ధన్యవాదములతో గ్రంథము సంపన్నమవుతున్నది.

గ్రంథము ముద్రణ వెళ్ళే సమయము చివరి ఘడియలో జతపరిచిన "శ్రీ రామ హృదయము–శ్రీ రామాంజనేయ సంవాదము" ఎంతో విలువైనది. దీనికి గురూజీ వేసిన "శ్రీరామ హృదయము (పరమాత్మ–ఆత్మ–జీవాత్మ)" అనే చిత్రము అమూల్యము, అద్భుతము.

ఇన్ని విశేషాలతో కూడిన ఈ మహావాక్య రత్న ప్రభావళి మలి ముద్రణను ఎంతో భక్తి, శ్రద్ధ, నిష్ఠలతోనూ మనకందిస్తున్న శ్రీ గురూజీ గట్టు నారాయణ గారు, వారి సహధర్మచారిణి శ్రీమతి సుజనాదేవి గారు ధన్యులు, మనకందరికి ప్రాతః స్మరణీయులు. భగవంతుడు వారికి, వారి చిరంజీవులకు, కుటుంబ సభ్యులకు ఆయురారోగ్య, ఐశ్వర్యాలను ప్రసాదించి ఇలాంటి గ్రంథాలను మున్ముందు కూడా వెలువరించే శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలని మనసారా భగవంతున్ని ప్రార్థిస్తున్నాను.

హేవళంబి సం॥ర శ్రావణ పౌర్ణిమ

07-08-2017 **-హరి శివకుమార్**

శ్రీ మహావాక్య రత్న ప్రభావళి ప్రథమ ముద్రణలో ఉపనిషత్తుల వివరములు అలభ్యమైన మహా వాక్యములు

1. ఆత్మానమేవ వేదాహం బ్రహ్మాస్మీతి (విధి 1-2)
2. సర్వత్రాద్వైతబ్రహ్మబుద్ధిం కుర్యాత్ (విధి 1-9)
3. త్యక్తేషణో హ్యనృణస్తం విదిత్వా మౌనీవసే దాశ్రమే యత్రకుత్ర (విధి 1-60)
4. సర్వం వికారజాతం మాయామాత్రం (జగన్మిథ్యా 4-7)
5. భావాభావకళావినిర్ముక్త స్సర్వసంశయధ్వంసకః
   పూర్ణాహంభావః కృతకృత్యో భవతి (జీవన్ముక్తి 8-11)
6. తద్యోహం సోఽసౌ యోఽసౌ సోఽహం (స్వానుభూతి 9-2)
7. అవిద్యాకార్యహీనోహ మవాఙ్మానసగోచరః (స్వానుభూతి 9-35)
8. ఆత్మా చైతన్యరూపోహ మహ మానందచిద్ఘనః (స్వానుభూతి 9-36)
9. ద్వైతభావవిముక్తోఽస్మి సచ్చిదానందలక్షణః (స్వానుభూతి 9-21)
10. శుద్ధబోధస్వరూపోఽహం కేవలోఽహం సదాశివః (స్వానుభూతి 9-22)
11. మారుతే మధ్యసంచారే మనఃస్థైర్యం ప్రజాయతే (సమాధి 10-11)
12. యోమనస్సు స్థిరీభావః సై వావస్థా మతోన్మనీ (సమాధి 10-12)
13. సకృద్విభాతా విమలా నిత్యోదయవతీ సమా (స్త్రీలింగ 13-11)
14. సాబ్రహ్మ పరమాత్మేతి నామభిః పరిగీయతే (స్త్రీలింగ 13-12)
15. తజ్జ్యోతి రేక మద్వితీయం సర్వకల్పనాతీతం ధ్రువ మక్షర మేకం
    సదాచకాస్తి సచ్చిదానందం (నంపుంసకలింగ 14-10)
16. బ్రహ్మమాత్రం వ్రతం సర్వం బ్రహ్మమాత్రం రసం సుఖం (సర్వ స్వరూప 16-36)
17. బ్రహ్మమాత్రం శ్రుతం సర్వం స్వయం బ్రహ్మైవ కేవలం (సర్వ స్వరూప 16-37)
18. బ్రహ్మైవ సర్వచిన్మాత్రం బ్రహ్మమాత్రం జగత్త్రయం (సర్వ స్వరూప 16-38)
19. స్వయం ప్రకాశం స్వయం బ్రహ్మ (బ్రహ్మ స్వరూప 17-9)
20. ఆకాశవ త్సూక్ష్మం కేవలసత్తామాత్రస్వభావం పరంబ్రహ్మ (బ్రహ్మ స్వరూప 17-12)
21. సర్వశక్తి పరంబ్రహ్మ నిత్య మాపూర్ణ మద్వయం (బ్రహ్మ స్వరూప 17-47)
22. సత్తా సర్వపదార్థానాం గమ్యం బ్రహ్మేభిదం పరం (బ్రహ్మ స్వరూప 17-48)
23. బీజమాయా వినిర్ముక్తం పరంబ్రహ్మేతి కథ్యతే (బ్రహ్మ స్వరూప 17-71)

శ్రీ మహావాక్య రత్న ప్రభావళి ద్వితీయ ముద్రణలో ఉపనిషత్తుల వివరములు కొత్తగా లభ్యమైన మహా వాక్యములు

*(1) 1. ఆత్మానమేవ వేదాహం బ్రహ్మాస్మీతి (శు.య.(10) బృహదారణ్యక I-4-10, విధి 1-2)

(ఈ వాక్యములు ప్రథమ ముద్రణలో లభ్యము కాని మహావాక్యముల పట్టికలోని పేజీ( ) వాక్యముల సంఖ్యలు)

(3) 2. త్యక్త్వేషణో హ్యనృణస్తం విదిత్వా మౌనీవసే దాశ్రమే యత్రకుత్ర (శు.య.(99) శాట్యాయనీయ-2, విధి 1-60)

(7) 3. అవిద్యాకార్యహీనోహ మవాఙ్మానసగోచరః (కృ.య.(40) బ్రహ్మవిద్య-61, స్వానుభూతి 9-35)

(8) 4. ఆత్మా చైతన్యరూపోహ మహ మానందచిద్ఘనః (కృ.య.(40) బ్రహ్మవిద్య-61, స్వానుభూతి 9-36)

(9) 5. ద్వైతభావవిముక్తోఽస్మి సచ్చిదానందలక్షణః (అధర్వ (70) అన్నపూర్ణ V-9, స్వానుభూతి 9-21)

(10) 6. శుద్ధబోధస్వరూపోఽహం కేవలోఽహం సదాశివః (శు.య. (73) అధ్యాత్మ-13, స్వానుభూతి 9-22)

(11) 7. మారుతే మధ్యసంచారే మనఃస్థైర్యం ప్రజాయతే (అధర్వ (58) శాండిల్య I-23, సమాధి 10-11)

(12) 8. యోమనస్సు స్థిరీభావః సై వావస్థా మతోన్మనీ (అధర్వ (58) శాండిల్య I-23, సమాధి 10-12)

(13) 9. సకృద్విభాతా విమలా నిత్యోదయవతీ సమా (అధర్వ (70) అన్నపూర్ణ -5.7, స్త్రీలింగ 13-11)

(14) 10. సాబ్రహ్మ పరమాత్మేతి నామభిః పరిగీయతే (అధర్వ (70) అన్నపూర్ణ -5.7, స్త్రీలింగ 13-12)

(16) 11. బ్రహ్మమాత్రం వ్రతం సర్వం బ్రహ్మమాత్రం రసం సుఖం (కృ.య. (37) తేజోబిందు 6-48, సర్వస్వరూప 16-36)

(17) 12. బ్రహ్మమాత్రం శ్రుతం సర్వం స్వయం బ్రహ్మైవ కేవలం (కృ.య. (37) తేజోబిందు 6-48, సర్వస్వరూప 16-37)

(18) 13. బ్రహ్మైవ సర్వచిన్మాత్రం బ్రహ్మమాత్రం జగత్త్రయం (కృ.య. (37) తేజోబిందు 6-43, సర్వస్వరూప 16-38)

(19) 14. స్వయం ప్రకాశం స్వయం బ్రహ్మ (అధర్వ (23) అధర్వశిఖ-17, బ్రహ్మస్వరూప 17-9)

(20) 15. ఆకాశవ త్సూక్ష్మం కేవలసత్తామాత్రస్వభావం పరంబ్రహ్మ (కృ.య.(33) సర్వసార-9, బ్రహ్మ స్వరూప 17-12)

(23) 16. బీజమాయా వినిర్ముక్తం పరంబ్రహ్మేతి కథ్యతే (అధర్వ (54) రామరహస్య 5-2, బ్రహ్మస్వరూప 17-71)



ఉపనిషత్తుల వివరములు లభ్యము కాని మహావాక్య రత్నావళి మహా వాక్యములు

*(2) 1. సర్వత్రాద్వైత బ్రహ్మ బుద్ధిం కుర్యాత్ (విధి 1-9)

(4) 2. సర్వం వికారజాతం మాయామాత్రం (జగన్మిథ్య 4-7)

(5) 3. భావాభావ కళా వినిర్ముక్త సర్వ సంశయ విధ్వంసకః
పూర్ణాహంభావః కృతకృత్యో భవతి (జీవన్ముక్తి 8-11)

(6) 4. తద్యోహం సోఽసౌయోఽసౌ సోఽహం (స్వానుభూతి 9-2)

(15) 5. తజ్జ్యోతిరేక మద్వితీయం సర్వకల్పనాతీతం
ధృవమక్షరమేకం సదాచకాస్తి సచ్చిదానందం (నపుంసకలింగ 14-10)

(21) 6. సర్వశక్తిపరంబ్రహ్మ నిత్యమాపూర్ణమద్వయం (బ్రహ్మ స్వరూప 17-47)

(22) 7. సత్తాసర్వపదార్థానాం గమ్యం బ్రహ్మేభిదం పరం (బ్రహ్మ స్వరూప (17-48)

ఉపనిషద్బ్రహ్మయోగి

(పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ రామచంద్రేంద్ర సరస్వతి)

మహావాక్య రత్న ప్రభావళికి మూలము మహావాక్య రత్నావళి. వేదాంత సంగ్రహము, ఉపనిషద్సారము ఐన మహావాక్య రత్నావళి అనే సృజనాత్మక అష్టోత్తర సహస్ర మహావాక్య సంపుటమును రచించినది ఉపనిషద్బ్రహ్మయోగి, ఉపనిషద్బ్రహ్మేంద్ర స్వామి, ఉపనిషద్బ్రహ్మ అని పేరు గాంచిన శ్రీమత్పరమ హంస పరివ్రాజకాచార్య శ్రీరామచంద్రయతి సార్వభౌములు. ఆయన 1750 క్రీ.శ. ప్రాంతములో తమిళనాడులోని పాలారు నదీ తీరమున గల బ్రహ్మపురములో శివ కామేశ్వర అవధాని దంపతులకు జన్మించి శివరామ అనే నామధేయమునందినారు. తండ్రి ప్రేరణతో చిన్ననాటి నుండే వేద, వేదాంగ, వేదాంతములను నేర్చి పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ వాసుదేవేంద్ర సరస్వతి స్వాముల వద్ద సన్యాస దీక్ష, కాంచీపరములో నందినారు. కాంచీపురములో ఉపనిషద్ బ్రహ్మేంద్రమఠము స్థాపించినారు.

ఉపనిషద్బ్రహ్మయోగి శ్రీరామచంద్రయతి ముక్తికోపనిషత్తులో చెప్పబడిన 108 ఉపనిషత్తులకు వ్యాఖ్యానము వ్రాసినారు మరియు పరమవేదాంత సిద్ధాంత పరిభాష, ఉపేయ నామ వివేక అనే ఉత్కృష్ట వేదాంత గ్రంథములు, వ్యాఖ్యానములే కాక ఈశావాస్యాది అష్టోత్తర శత ఉపనిషద్సార సంగ్రహమైన మహావాక్య రత్న ప్రభావళిని రచించినారు. మొత్తము 45000 (శ్లోకములను) ఆయన రచించినారు.

సర్వవేదాంత శాస్త్రములకు, బ్రహ్మ సూత్రములకు, భగవద్గీతకు మూలములైన ఉపనిషత్తుల నుండి అమూల్యరత్నమలైన 1008 ఉపనిషద్వాక్యములను ఏరి, ఎన్నుకొని ఆశ్చర్యకరమైన జ్ఞానప్రకాశ మానముయైన మహావాక్య రత్నావళిగా కూర్చినారు.

ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రములు, భగవద్గీత కలిపి ప్రస్థాన త్రయము. ప్రస్థాన త్రయములోని మూల జ్ఞాన రాశులైన ఉనిషత్తుల అర్థాన్ని ఒక నవీన పద్ధతిలో విధివాక్యముల నండి విదేహముక్తి వాక్యముల వరకు ఒక వ్యవస్థగా క్రమపద్ధతిలో మనకు అందింపచేస్తుంది. ఈ మహావాక్య రత్నావళి.

ఈ రత్నావళికే శ్రీ సదానందేంద్ర సరస్వతివారు (శ్రీ వెంపటి అమ్మన్న శాస్త్రి గారు) అమృత ప్రాయంగా తెలగులో మహావాక్య రత్న ప్రభావళి అనే వ్యాఖ్య వ్రాసినారు. ఉపనిషద్బ్రహ్మగా వెలిగిన శ్రీరామచంద్రయతి వారు త్యాగ బ్రహ్మగా గౌరవ మందిన శ్రీ త్యాగరాజ స్వామి వారికి (క్రీ.శ. 1767-1847) సమకాలీనులు, సన్నిహితులు, ఆప్తకాములు. తమకంటే పెద్దవారైన శ్రీరామచంద్రయతి వారి కాంచీపురములోని శ్రీ త్యాగరాజ స్వామి వెళుతుండేవారు.

శ్రీ ముత్తుస్వామి దీక్షితుల వారు కూడా శ్రీ రామచంద్రయతి స్వాముల వారి సద్సాంగత్యానందమునందినారు.

శ్రీ త్యాగరాజ స్వాముల వారి కీర్తనలలో మెరిసే వేదాంత కాంతికి, శ్రీ రామచంద్రయతి స్వాముల వారి సద్సాంగత్యముకు సంబంధము వుండి వుంటంది ఇద్దరు మహానుబావులు నిరంతర శ్రీరామ భక్తులే. వారిద్దరికి వందనములు.

శ్రీ త్యాగ రాజస్వాముల వారికి, శ్రీరామచంద్రయతి యోగి వారికి, శ్రీ అమ్మన్న శాస్త్రి గారికి మన ధన్య వాదమలు, ప్రణామములు.

నారాయణ

వడోదరా, 28-6-2017

ఉపనిషద్బ్రహ్మయోగి



ఉపనిషద్బ్రహ్మేంద్ర మఠము, కాంచీపురము.



సర్వ తీర్థ కోనేరు, కాంచీపురము.

శ్రీ మహావాక్య రత్నావళి - ఉపనిషత్తులు - మహావాక్య సంఖ్యలు

అష్టోత్తరశత ఉపనిషత్తుల (108) నుండి శ్రీ మహావాక్య రత్నావళిలోని 1008 వాక్యముల 75 ఉపనిషత్తుల నుండి గ్రహించబడినవి. 33 ఉపనిషత్తుల వాక్యములు ఈ రత్నావళిలో లేవు.

ఏ ఉపనిషత్తుల నుండి ఎన్ని వాక్యములు తీసుకొనబడినాయో "మహావాక్య సంఖ్యలు–ఉపనిషత్తులు"లో తెలుసుకొందాము.

అయితే కొన్ని చోట్లలో ఒకే వాక్యము ఒకటి కన్న ఎక్కువ ఉపనిషత్తులలో ఉన్నందున సంఖ్యలలో తేడాలు వుండే అవకాశము వున్నది.

ముఖ్యమైన విషయము ఏమిటంటే 1008 వాక్యములలో ఒకే తేజోబిందు ఉపనిషత్తు నుండి 197 వాక్యములు కలవు. కేవలము నాలుగు ఉపనిషత్తుల నుండి (తేజోబిందు, మహా, అన్నపూర్ణ, వరాహ) 459 వాక్యములు కలవు.



మహావాక్య రత్నావళి మహావాక్య సంఖ్యలు - ఉపనిషత్తులు

క్ర.స.	ఉ.సంఖ్య	ఉపనిషత్తు	వాక్య.స.
1.	(37)	తేజోబిందు	197
2.	(61)	మహా	112
3.	(70)	అన్నపూర్ణ	86
4.	(98)	వరాహ	64
5.	(29)	మైత్రేయ	35
6.	(108)	ముక్తిక	27
7.	(10)	బృహదారణ్యక	26
8.	(43)	నారదపరివ్రాజక	25
9.	(5)	ముండక	22
10.	(9)	ఛాందోగ్య	21
11.	(27)	నృసంహతాపినీ	21
12.	(35)	శుకరహస్య	20
13.	(52)	మహానారాయణ	19
14.	(73)	అధ్యాత్మ	19
15.	(76)	ఆత్మ	19
16.	(40)	బ్రహ్మవిద్య	18
17.	(6)	మాండూక్య	12
18.	(34)	నిరాలంబ	12
19.	(42)	ఆత్మబోధ	11
20.	(59)	పైంగల	10
21.	(105)	సౌభాగ్యలక్ష్మీ	9
22.	(48)	మండలబ్రాహ్మణ	9
23.	(86)	యోగకుండలీ	9
24.	(3)	కఠ	8
25.	(40)	బ్రహ్మవిద్య	8
26.	(58)	శాండిల్య	7
27.	(12)	కైవల్య	7
28.	(63)	యోగశిఖ	7
29.	(65)	సన్న్యాస	6
30.	(7)	తైత్తిరీయ	6
31.	(33)	సర్వసార	6
32.	(42)	యోగతత్త్వ	6
33.	(54)	రామరహస్య	6
34.	(83)	కఠ రుద్ర	6
35.	(77)	పాశుపత బ్రాహ్మణ	6
36.	(2)	కేన	5
37.	(68)	అవ్యక్త	5
38.	(99)	శాట్యాయనీయ	5
39.	(80)	త్రిపురతాపినీ	5
40.	(74)	కుండిక	5
41.	(39)	ధ్యానబిందు	4
42.	(44)	త్రిశిఖీ బ్రాహ్మణ	4
43.	(46)	యోగచూడామణి	4
44.	(79)	అవధూత	4
45.	(107)	బహ్వృచ	4
46.	(14)	శ్వేతాశ్వతర	3
47.	(19)	పరమహంస	3
48.	(71)	సూర్య	3
49.	(87)	భస్మజాబాల	3
50.	(90)	దర్శన	3
51.	(1)	ఈశావాస్య	2
52.	(8)	ఐతరేయ	2
53.	(11)	బ్రహ్మ	2
54.	(16)	ఆరుణిక	2

మహావాక్య రత్నావళి మహావాక్య సంఖ్యలు - ఉపనిషత్తులు

క్ర.స.	ఉ.సంఖ్య	ఉపనిషత్తు	వాక్య.స.	క్ర.స.	ఉ.సంఖ్య	ఉపనిషత్తు	వాక్య.స.
55.	(18)	నారాయణ	2	82.	(32)	మంత్రిక	0
56.	(20)	అమృతబిందు	2	83.	(45)	సీత	0
57.	(21)	అమృతనాద	2	84.	(47)	నిర్వాణ	0
58.	(38)	నాదబిందు	2	85.	(49)	దక్షిణామూర్తి	0
59.	(55)	రామతాపినీ	2	86.	(50)	శరభ	0
60.	(56)	వాసుదేవ	2	87.	(51)	స్కంద	0
61.	(72)	అక్షి	2	88.	(60)	భిక్షుక	0
62.	(85)	రుద్రహృదయ	2	89.	(62)	శారీరక	0
63.	(91)	తారసార	2	90.	(67)	అక్షమాలిక	0
64.	(92)	మహావాక్య	2	91.	(68)	అవ్యక్త	0
65.	(97)	యాజ్ఞవల్క్య	2	92.	(69)	ఏకాక్షర	0
66.	(106)	సరస్వతీరహస్య	2	93.	(75)	సావిత్రి	0
67.	(23)	అథర్వశిఖ	1	94.	(78)	పరబ్రహ్మ	0
68.	(15)	హంస	1	95.	(81)	శ్రీదేవీ	0
69.	(24)	మైత్రాయణి	1	96.	(82)	త్రిపుర	0
70.	(25)	కౌషీతకీ బ్రాహ్మణ	1	97.	(84)	భావన	0
71.	(26)	బృహజ్జాబాల	1	98.	(88)	రుద్రాక్షజాబాల	0
72.	(53)	అద్వయతారక	1	99.	(89)	గణపతి	0
73.	(57)	ముద్గల	1	100.	(93)	పంచబ్రహ్మ	0
74.	(66)	పరమహంస పరి	1	101.	(94)	ప్రాణాగ్ని హోత్ర	0
75.	(4)	ప్రశ్న	1	102.	(95)	గోపాలతాపిని	0
76.	(13)	జాబాల	0	103.	(96)	కృష్ణ	0
77.	(17)	గర్భ	0	104.	(100)	హయగ్రీవ	0
78.	(22)	అథర్వశిర	0	105.	(101)	దత్తాత్రేయ	0
తా॥ విశ్వతైజస విరాడ్డిరణ్య గర్భాంతర్యామి కూటస్థ పరమాత్మలను ఎనిమిది లింగములును (అకార, ఉకార, మకార, అర్ధమాత్ర, నాద, బిందు, కళ, కళాతీతము, అ,ఉ,మ(.) అను నాలుగు పాదములును, జాగృత్స్వప్న సుషుప్తి మూడు స్థానములును బ్రహ్మ-విష్ణు-మహేశ్వర-రుద్ర-సదాశివులను పంచదైవతముల స్వరూపమైన ఓంకారమైన ప్రణవ ధ్యానము చేయనివాడు, దానిని తెలియనివాడు బ్రాహ్మణుడు కాదు.

---

40. బ్రహ్మవిద్య ఉపనిషత్తు

తా॥ దేనియందు శబ్దము బాగుగ లయించుచున్నదో అది పరబ్రహ్మమని చెప్పబడుచున్నది.

---

41. యోగతత్త్వ ఉపనిషత్తు

తా॥ షోడశ కళలులేనిది, నిర్మలమైనది, శాంతమైనది అన్ని దృశ్యములకు అతీతమైనది, నిరామయ మైనది అయిన బ్రహ్మమే పుణ్యపాపములతో గూడిన జీవరూపముగ నున్నది.

తా॥ నవ ద్వారములను బంధించి జనసంచారములేని ఉపద్రవము లేని, ఏకాంత ప్రదేశమున సాధన చేసి ఆత్మ (బ్రహ్మ) మాత్రముగా మిగిలి యుండవచ్చును. ఇది నిశ్చయము. ఇది ఉపనిషత్తు.

---

42. ఆత్మబోధ ఉపనిషత్తు

తా॥ ప్రాణములు తమ ధర్మములాచరించు గాక.
కామములు మనస్సును చలింపచేయు గాక.

తా॥ ఆనంద బుద్ధి పూర్ణుండనైన నాకు.
హాని, దుఃఖము ఎట్లు కలుగగలదు ?

తా॥ చైతన్య రూపమైనందువలన నాకు జాడ్యంబు లేదు.
సత్యరూపమైనందువలన అనృతంబు నాకు లేదు.

తా॥ ఆనందరూపమైనందు వలన దుఃఖంబిక నాకు లేదు
అజ్ఞానము వలన అవి ఉన్నట్లు కనిపించుచుండు.

---

43. నారదపరివ్రాజక ఉపనిషత్తు

తా॥ అధ్యాత్మారతిన ఆసీనుడైనవాడు
అపేక్షలు ఆశీస్సులు లేనివాడు

తా॥ సర్వద్వంద వినిర్ముక్తుడైనవాడు
బ్రహ్మమునందె తిష్ఠించియుండు

---

44. త్రిశిఖిబ్రాహ్మణ ఉపనిషత్తు

తా॥ నేనుయే బ్రహ్మమ్ము, బ్రహ్మమ్ము నేను
అను జ్ఞాన సంస్థితియందుడటమ్ము

44.3. ధ్యానస్య విస్మృతి స్సమ్య క్సమాధి రభిధీయతే

---

45. సీత-2 మహావాక్యములు లేవు.

45.1. మూల ప్రకృతి రూపత్వాత్సా సీతా ప్రకృతి స్స్మృతా
ప్రణవ ప్రకృతి రూపత్వాత్సా సీతా ప్రకృతి రుచ్యతే

---

46. యోగచూడామణి-5 జీవబ్రహ్మైక్య (233)6.28, (234)6.28, (235)6.30

46.1. సకారః ఖేచరీ ప్రోక్తః త్వంపదంచేతి నిశ్చితం

46.2. హకారః పరమేశ స్స్యాత్ తత్పదంచేతి నిశ్చితం

46.2. సకారో ధ్యాయతే జంతుర్హకారోహి భవేద్ధ్రువం

---

47. నిర్వాణ-1 మహావాక్యము లేదు.

47.1. పరమహంసస్సోహమ్
(పంచ కర్మేంద్రియములు, పంచ జ్ఞానేంద్రియములు, పంచ ప్రాణములు, అంతరంగము (16 కళలు)లకు ఆవలపైన ఆత్మ పరమహంసగా పరబ్రహ్మము అగును. ఆ పరమహంస నేనుయే.)

---

48. మండల బ్రాహ్మణ-1.2/2.2 బ్రహ్మ స్వరూప (778)17.16/ స్వానుభూతి (407)9.6

48.1. సచ్చిదానందతేజః కూటస్థరూపం తారకం బ్రహ్మ

48.2. శుద్ధాద్వైత బ్రహ్మోహం

---

49. దక్షిణామూర్తి-6 మహావాక్యములు లేవు.

49.1. మౌనముద్రా, సోఽహమితి యవదాస్థితిస్సానిష్ఠా
భవతి, తదభేదేన మన్వామ్రేడనం జ్ఞానసాధనం
చిత్తే తదేక భావనా పరకరః

తా॥ ఆ పరబ్రహ్మము, చిన్మాత్రుండు నేను అనెడి చింతన ధ్యానమనగబడియె ధ్యానము గూర్చి పూర్తి విస్మృతి అది యే సమ్యక్సమాధి అని చెప్పబడియె.

45. సీత ఉపనిషత్తు

తా॥ మూల ప్రకృతి రూపమ్ము వలన, ఆ సీత ప్రకృతిగ స్మరించబడియె.
ఓంకార ప్రకృతి రూపమ్ము వలన, ఆ సీత ప్రకృతి అని అనగబడియె.

46. యోగచూడామణి ఉపనిషత్తు

తా॥ సకారము జీవుడు, "త్వం" పదవాచ్యుడు. హకారము "తత్" పదవాచ్యము. తదుభయులకు నైక్యము కలుగచేసిన పదము బిందువనియు, బుద్ధిఅనియును చెప్పబడును. ఇట్లు హంస మంత్రమును (హంస-సోఽహం) ప్రతి భూత హృదయము బోధించుచున్నది. సద్గురు కటాక్షమున దాని రహస్యమునెరిగి బ్రహ్మానుసంధానము చేయుచుండవలయును.
(ఉచ్ఛ్వాసమున-గాలి పీల్చునపుడు - "సో" అగును.
నిశ్వాసమున-గాలి వదులునపుడు - "హం" అగును.
అట్లు ప్రతి శ్వాస-నిశ్వాస హంస, సోహం - "మంత్రము" యగును).

తా॥ సకారవాచ్యుడైన జీవుడు ధ్యానించుచున్నాడు. ఆ హేతువు వలన హకారవాచ్యమైన బ్రహ్మము నిశ్చయముగనగుచున్నాడు. (భ్రమరీ కీటకన్యాయముచే ధ్యానము వలన జీవుడు బ్రహ్మము యగుచున్నాడు).

47. నిర్వాణ ఉపనిషత్తు

తా॥ ఆ పరమహంసను నేనే.

48. మండలబ్రాహ్మణ ఉపనిషత్తు

తా॥ బ్రహ్మము సత్యజ్ఞానానంద ప్రకాశమైన ప్రత్యగాత్మ స్వరూపము, సూర్యచంద్రాగ్ని మండల మధ్యమున హిరణ్మయమై నీవారశూకము (వరిగింజకొన) వంటి సూక్ష్మరూపముగ నున్న తేజస్సు.

తా॥ శుద్ధమైన, మాయా సంబంధములేని, అద్వితీయమైన బ్రహ్మమును నేను. (అహంకారము లేని జ్ఞానభక్తి శుద్ధాద్వైతము)

49. దక్షిణామూర్తి ఉపనిషత్తు

తా॥ మౌనమే ముద్ర. "ఆ బ్రహ్మమే నేను" అను స్థితియే నిష్ఠ.
"సోఽహం" మంత్ర జపమే సాధనము. చిత్తమును ఏకాగ్రముచేసి ఆత్మ నిలుపుటయే పరికరము.

50. శరభ-7 మహావాక్యములు లేవు.

50.1. బ్రహ్మార్పణం బ్రహ్మహవిర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణాహతమ్
బ్రహ్మైవ తేన గంతవ్యం బ్రహ్మ కర్మ సమాధినా

---

51. స్కంద-5 మహావాక్యములు లేవు.

51.1. స ఏవ హి పరంబ్రహ్మ, తద్బ్రహ్మాఽహం నసంశయః
జీవశ్శివశ్శివో జీవ స్స జీవ కేవలః శివః

---

52. మహానారాయణ-4,5,6 బ్రహ్మ (788)17.26/స్త్రీలింగ (632)13.1/పుంలింగ (613)12.12

52.1. అద్వితీయపరమానంద నిత్య శుద్ధ బుద్ధ ముక్త
సత్యరూప వ్యాపకాభిన్నా పరిచ్ఛిన్నం బ్రహ్మ

52.2. అలౌకిక పరమానందలక్షణాఖండామిత తేజోరాశిః

52.3. అద్వైతపరమానందో విభుర్నిత్యో నిష్కలంకో
నిర్వికల్పో నిరంజనో నిరాఖ్యాత శ్శుద్ధో దేవ ఏకోనారాయణో నద్వితీయోస్తి కృశ్చిత్

---

53. అద్వయతారక-2 అవశిష్ట (856) 18.1

53.1. జీవేశ్వరౌ మాయికామితి విజ్ఞాయ
సర్వవిశేషం నేతినేతీతి విహాయ
యదవశిష్యతే తదద్వయం బ్రహ్మ

---

54. రామరహస్య-1.3/1.3, 5.2/5.2 బ్రహ్మ (840)17.77, (841)17.78, (843)17.71, అవిద్యాన్నింద (238)6.33, జీవబ్రహ్మైక (239)6.34

54.1. రామఏవ పరం బ్రహ్మ రామఏవ పరం తపః
54.2. రామఏవ పరంతత్త్వం శ్రీరామో బ్రహ్మతారకం
54.3. బీజమాయా వినిర్ముక్తం పరంబ్రహ్మేతి కథ్యతే
54.4. నమఃస్తమర్థో విజ్ఞేయో రామః తత్ పద ముచ్యతే
54.5. అసి ఇతి అర్థే చతుర్థీ స్యాత్
ఏవం మంత్రేషు యోజయేత్

50. శరభ ఉపనిషత్తు

తా॥ అర్పణము బ్రహ్మము నర్పింతంబు నరయ బ్రహ్మ
యర్పణాగ్ని బ్రహ్మంబు నర్పణాహతము బ్రహ్మ
కర్మలన్ని బ్రహ్మమ్ము యనుచు బ్రహ్మార్పణము చేయ
మది పొందెడిది బ్రహ్మము సర్వము బ్రహ్మమయము. *(భ.గీ. IV-24లో ఇదే శ్లోకం కలదు.)*

---

51. స్కంద ఉపనిషత్తు

తా॥ అతడె ఆ పరబ్రహ్మ చూడ
ఆ బ్రహ్మము నేనె సంశయమ్ము లేదు
జీవుడు శివుడు, శివుడు జీవుండు గూడ
ఆ జీవుడు కేవలమ్ము శివుడు.

---

52. మహానారాయణ ఉపనిషత్తు

తా॥ బ్రహ్మము అద్వితీయమై, పరమానందమై, నిత్యమై, నిస్సంగమగుటచే పరిశుద్ధమై, అవిద్యాముక్తమై, కాలత్రయాతీత సత్యరూపమై, సర్వవ్యాపకమై, సజాతీయ విజాతీయ స్వగత బేధములు లేనిదై దేశకాల వస్తు పరిచ్ఛిన్నము గాని అనంతము.

తా॥ పరబ్రహ్మమైన సంవిత్తు విషయ సంబంధము కాని నిరతిశయ ప్రేమ స్వరూపమైనది. ఆమె అఖండ తేజోరూపమైనది. (ఆమె లలితా మహాత్రిపుర సుందరి).

తా॥ అద్వితీయమైన పరమానందమే స్వరూపముగా కలవాడు, వ్యాపకుడు, శాశ్వతుడు, నిర్మలుడు, సంకల్పము లేనివాడు, అంటులేనివాడు, ఇట్టివాడని చెప్పవీలు కానివాడు, పరిశుద్ధుడు అయినవాడు దేవుడు ఒక్కడే నారాయణుడు, రెండవ వాడు ఒక్కడును లేడు.

---

53. అద్వయతారక ఉపనిషత్తు

తా॥ జీవుడు, ఈశ్వరుడు మాయా సంబంధము కలవారని తెలుసుకొని,
సర్వవిషయములను నేతి, నేతి-లేదు, లేదు అని విడిచిపెట్టగా, ఏది శేషించుచున్నదో, మిగులు చున్నదో, అదియే అద్వయమైన రెండవది లేని పరబ్రహ్మము.

---

54. రామరహస్య ఉపనిషత్తు

తా॥ రాముడే పరబ్రహ్మము, రాముడే పరమ తపము

తా॥ రాముడే పరమ తత్త్వము, శ్రీరాముడు తారక బ్రహ్మము

తా॥ మూల ప్రకృతి నుండి విడువబడిన శుద్ధ చైతన్యము బ్రహ్మమని చెప్పబడుచున్నది.

తా॥ నమః అనునది "త్వమ్" అని తెలుసుకొనవలెను-రామః అనునది "తత్" పదమని అనబడినది.
అయ-అనునది చతుర్థ్యంతము "అసి" అని తెలుసుకోవాలి.
రామయనమః అంటే "తత్త్వమసి" అని తెలుసుకోవాలి.
(అదే విధముగ నమః అంటే "అహం" అని రామః అంటే "బ్రహ్మ" అని, అయ అనునది "అస్మి" అని తెలుసుకోవాలి.)

55. రామోత్తరతాపిని-7 స్వానుభూతి (410) 9.9

51.1. సదోజ్జ్వలోవిద్యా తత్కార్యహీనః స్వాత్మాబంధహర స్సర్వదా
ద్వైతరహిత ఆనందరూప స్సర్వాధిష్ఠానచిన్మాత్రో నిరస్తావిద్యా
తమోమోహేవాహం ఓం, తద్యత్పరంబ్రహ్మ రామచంద్ర చిదాత్మ
కస్సోహమోంత ద్రామభద్రపరంజ్యోతి స్సోఽహమోం

56. వాసుదేవ-6 బ్రహ్మ స్వరూప (834) 17.72

56.1. సద్రూప మద్వయం బ్రహ్మ ఆదిమధ్యాంతవర్జితం

57. ముద్గల-7 నపుంసక (652) 14.9

57.1. తద్బ్రహ్మతాపత్రయాతీతం షట్కోశవినిర్ముక్తం షడూర్మివర్జితం
పంచకోశాతీతం షడ్భావవికారశూన్యం ఏవమాది సర్వవిలక్షణం
నిర్గుణం నిరుపప్లవం జ్యోతిరాభ్యంతరం సర్వమాయాతీతం
ప్రత్యగేకరస మద్వితీయం

58. శాండిల్య-2-40 సమాధి (520)10.1, నపుంసక (654)14.11

58.1. జీవాత్మపరమాత్మైక్యావస్థా త్రిపుటిరహితా పరమానందస్వరూపా శుద్ధచైతన్యాత్మికా సమాధిః

58.2. యత్త త్సత్యం విజ్ఞాన మానందం నిష్క్రియం నిరంజనం సర్వగతం
సుసూక్ష్మం సర్వతోముఖ మనిర్దేశ్యం అమృతం నిష్కలం

ఈ విధముగ "రామాయ నమః" అనునది "తత్త్వమసి" మరియు "అహం బ్రహ్మాస్మి" అనే రెండూ మహావాక్యములు గల మహామంత్రము).

(ఈ విధముగ ఏ మంత్రములోనైనను నమః, నమో అనునది 'త్వం' అని, మంత్ర లక్ష్యము (పరమాత్మ) 'తత్' అని, అయ అనునది 'అసి' అని తెలుసుకోవాలి. అదే విధముగ అహంబ్రహ్మాస్మి).

(అన్నీ మంత్రములు "తత్త్వమసి" అని, "అహంబ్రహ్మాస్మి" అని బోధిస్తున్నాయి.).

---

55. రామోత్తరతాపిని ఉపనిషత్తు

తా॥ నేను ఎల్లప్పుడు ప్రకాశించువాడను, అవిద్యయును తాత్కార్యమైన సంసారమును లేనివాడను, ఆత్మను బంధ రూపముగ నుంచు అవిద్యను హరించువాడను, ఎప్పుడును ద్వైతము లేనివాడను, ఆనందరూపుడను, కొట్టబడిన అవిద్యామయమైన చీకటిగలవాడను కావున శుద్ధ బ్రహ్మమును. ఓం. ప్రకృతికి పరమైన బ్రహ్మము ఏదియో అది చిద్రూపుడైన రామచంద్రుడు, రామచంద్రుడే నేను. ఆ బ్రహ్మము పరంజ్యోతి స్వరూపుడైన రామభద్రుడు, ఆ రామభద్రుడు నేను.

---

56. వాసుదేవ ఉపనిషత్తు

తా॥ మూల ప్రకృతి నుండి విడువబడినది అని పరబ్రహ్మము చెప్పబడుచున్నది. బ్రహ్మము సద్రూపము, అద్వితీయమైనది, ఆదిమధ్యాంతములు లేనిది.

---

57. ముద్గల ఉపనిషత్తు

తా॥ ఆ బ్రహ్మము తాపత్రయమతిక్రమించినది (తాపత్రయములు లేనిది), స్థూలదేహాంశములైన యారుకోశములు లేనిది ఊర్ములారును లేనిది, పంచకోశములు నతిక్రమించినది (కానిది), ఆరుభావ వికారములు కలదిగాదు, త్రిగుణములు లేనిది, ఉపద్రవము లేనిది, అంతర్బాహ్యము లందుండు ప్రకాశ స్వరూపము, శుద్ధ సత్వ మలిన సత్వములను భేదములనుండు మాయ నతిక్రమించినది, ప్రత్యగభిన్న స్వరూపమైనది, తనకంటె రెండవది లేనిది.

---

58. శాండిల్య ఉపనిషత్తు

తా॥ జీవాత్మ పరమాత్మ లిర్వురకు నైక్యమగు నవస్థయు, ధ్యానము, ధ్యేయము, ధ్యాతయను త్రిపుటిలేనిదియు, ఉత్కృష్టానందమే స్వరూపముగా గలదియు, శద్ధుచైతన్య స్వరూపమైనదియు, సమాధియనబడును.

తా॥ సద్రూపమును, చిద్రూపమును, ఆనందరూపమును, క్రియలేనిదియు, నిర్దోషమైనదియు, సమస్తముననున్నదియు, శరీరములేమి సూక్ష్మమని వ్యవహరింపబడుచున్నదియు, అంతట ముఖములుగలదియు, చెప్పుటకు శక్యము కానిది, నాశరహితమైనదియు, షోడశకళలు లేనిదియు, ఏదియో అది బ్రహ్మము.

59. పైంగల-I-2, 3-3 అవశిష్ట (857)18.2, (938)20.7

59.1. జీవభావ జగద్భావ బాధే ప్రత్యగభిన్నం బ్రహ్మైవానశిష్యతే

59.2. బ్రహ్మాండం తద్గతలోకాని కార్యరూపాంశ్చ కారణత్వం ప్రాపయిత్వా
తతస్సూక్ష్మాంగం కర్మేంద్రియాణి బ్రాణాంశ్చ జ్ఞానేంద్రియాణి అంతః
కరణచతుష్టయం చైకీకృత్య సర్వాణిభౌతికాని కారణేభూతపంచకే
సంయోజ్య భూమిం జలే జలం వహ్నౌ వహ్నిం వాయౌ వాయు
మాకాశే చాకాశ మహంకారే చాహంకార మహతి మహదవ్యక్తే
అవ్యక్తం పురుషే క్రమేణ విలీయతే విరాడ్డిరణ్యగర్భేశ్వరా
ఉపాధివిలయాత్పరమాత్మని లీయంతే

---

60. భిక్షుక-(3) మహావాక్యములు లేవు.

60.1. అథ జాతరూప ధరా నిర్ద్వందా నిష్పరిగ్రహ
శ్శుక్ల ధ్యానసరాయణా ఆత్మనిష్ఠాః ప్రాణ
సంధరకార్థం యధోక్తకాలే భైక్షమాచంత
శ్శూన్యాగార దేవ గృహ తృణకూట
వల్మీక వృక్షమాల కులాల శాలా
అగ్నిహోత్ర శాలా నదీపులిని గిరికందర
కోటర నిర్ఘర స్థండిలే తత్ర బ్రహ్మమార్గే
తత్ర బ్రహ్మమార్గే సమ్యంక్సంపన్నా శ్శుద్ధ
మానసాః పరమహంసా సన్యాసేన
దేహత్యాగం కుర్వంతి, తే పరమహంసా నామ ఇత్యుపనిషత్

---

61. మహా-3-4, 3-4, 2-11, 2-11, 4-14 విధి (33)1.33,(34)1.34, బ్రహ్మ ()17.62, అవశిష్ట ()18.7/()18.8

60.1. చిత్తం కారణ మర్థానాం తస్మిన్సతి జగత్త్రయం

60.2. తస్మిన్ క్షీణే జగత్క్షీణం తచ్చికిత్స్యం ప్రయత్నతః

60.3. ప్రజ్ఞానమేవ తద్బ్రహ్మ సత్య ప్రజ్ఞానలక్షణం

60.4. తత స్తిమితగంభీరం నతేజో నతమస్తతం

60.5. అనాఖ్య మనభివ్యక్తం సత్కించి దవశిష్యతే

59. పైంగల ఉపనిషత్తు

తా॥ మేఘావరణ నశించగ నది వరకు నున్న సూర్యబింబము స్పష్టముగ ప్రకాశించు విధమున బ్రహ్మమున కల్పించబడిన కార్యమైన జగజ్జీవేశ్వరాది బేధము నశించుచుండగా బ్రహ్మము శేషించి ప్రకాశించుచుండును.

తా॥ పరబ్రహ్మము బ్రహ్మాండమును కార్యరూపములుగానున్న బ్రహ్మాండములోని లోకములను కారణస్వరూపమును పొందింపచేసి, తరువాత సూక్ష్మ శరీరాంగ సముదాయమైన కర్మేంద్రియములను, ప్రాణములను, జ్ఞానేంద్రియములను అంతఃకరణ చతుష్టయమును ఒక్కటిగా చేసి, సమస్తమైన భూత కార్యములను, భూమిని జలమందు, జలమును అగ్నియందును, అగ్నిని వాయువు నందును, వాయువును ఆకాశమందును, ఆకాశమును అహంకారమునందును, అహంకారమును మహతత్త్వమునందును, మహత్తును అవ్యక్తమందును వరుసగా లయింపచేయుచున్నది. అవ్యక్తము కూటస్థునియందు, కూటస్థుడు ప్రకృతియందు, ప్రకృతి సమస్తమునకు పరుడైన పురుషుని (పరమాత్మ) యందు ఐక్యమునందుచున్నవి.

---

60. భిక్షుక ఉపనిషత్తు

తా॥ పరమహంసలు జాతరూపధర్ములై, ద్వందములు లేనివారై ఏమియును పరిగ్రహించక ఆత్మ ధ్యాన పరాయణులై, ఆత్మనిష్ఠులై ప్రాణములు నిలుచుటకు భిక్షవృత్తి చేయుచు, శూన్యమైన యిల్లు, గుడి, గద్దిపొదలు, పుట్ట, చెట్టు మొదలు, కుమ్మరి యిల్లు, అగ్నిహోత్రశాల, నదిలోని యిసుక తిన్నెలు, కొండ గుహలు, చెట్టు తోర్రలు, సెలయేరుల గట్లు మొదలైన చోట్ల నివసింతురు.

అచట బ్రహ్మనిష్ణాతులై పరిశుద్ధమైన మనసు కలవారై, పరమహంసల ఆచరించు సన్యాసములో దేహమును త్యజింతురు. వారు పరమహంసలు. ఇది ఉపనిషత్తు.

---

61. మహోపనిషత్తు

తా॥ చిత్తము పదార్థములకు కారణము.

తా॥ ఆ చిత్తము వుండగా మూడు జగములు వుండును. ఆ చిత్తము క్షీణించగా జగములు క్షీణించును. ప్రయత్నముచే, సాధనచే, చిత్తమును సరిచేయవలెను.

తా॥ కారణరూపమైన మాయను, తత్కార్యమైన నీశ్వరుని యవిద్యను తత్కార్యమైన జీవుని నిషేధించగా వేరులేనిదియు, స్పష్టము కానిది, ఇంద్రియములకు విషదీకరించుటకు శక్యము గానిదియు, శూన్యముగాని యొక వస్తువు గోచరించుచున్నది. అదియే పరబ్రహ్మము.

తా॥ ఆ బ్రహ్మము సత్యరూపము చిద్రూపము, ప్రజ్ఞాన స్వరూపము అయినది.

62. శారీరక-33 మహావాక్యములు లేవు.

62.1. మనోబుద్ధి రహంకారఃఖని లాగ్ని జలానిభూః ఏతా
ప్రకృతయ త్వష్టా వికారాష్షోడ పాపరే, శ్రోత్రం
త్వక్చక్షుషీ జిహ్వాఘ్రాణంచైవ తు పంచవమ్
శారీరక పాయూపస్థా కరౌపాదౌ వాక్చైవ దశి మీమతా
శబ్దః స్పర్శశ్చ రూపంచా రసోగంధోస్తై దైవచ,
త్రయోవింశతి రేతాని ప్రకృతాని, చతుర్వింశతిరవ్యక్తం ప్రధానం, పురుషః పర ఇత్యుపనిషత్

---

63. యోగశిఖ-II-3, II-4 నపుంసక (674)14.31,(675)14.32

63.1. శుద్ధం సూక్ష్మం నిరాకారం నిర్వికారం నిరంజనం

63.2. అప్రమాణ మనిర్దేశ్యం అప్రమేయ మతీంద్రియం

---

64. తురీయాతీత :(అవధూత) మహావాక్యములు లేవు.

64.1. స్వాత్మా నిష్ఠానుకూలేన సర్వం విస్మృత్య తురీయాతీతావధూత వేక్షేణఽద్వైత
నిష్ఠాపరః ప్రణవాత్మకత్వేన దేహత్యాగం కరోతియస్సోవధూతస్సకృతకృత్యో
భవతి, ఇత్యుపనిషత్

---

65. సన్న్యాస -2-11 బంధమోక్ష (86) 2-20

65.1. కర్మాణా బధ్యతే జంతు ర్విద్యయాచ విముచ్యతే

65.2. ప్రవృత్తిర్ద్వివిధా ప్రోక్తా మార్జారీచైవ వానరీ, జ్ఞానాభ్యాస వతాయోతుర్వానరీభాక్త మేవచ

---

66. పరమహంస పరివ్రాజక-12, 12 విధి (10)1-10, జీవన్ముక్తి (92) 8-10

66.1. బ్రహ్మైవాహస్మీతి త్యనవరతం బ్రహ్మప్రణవానుసంధానేన
కృత కృత్యో భవతి స పరమహంసపరివ్రాట్

---

67. అక్షమాలిక-1,2,3,4,5,6,7,8 మహావాక్యములు లేవు.

అక్షమాలిక ఉపనిషత్తు 51 అక్షర శక్తుల మహాశక్తిమంత్ర కూటము. 'అ' నుండి 'క్ష' వరకు 51 మంత్రములు పరాశక్తిని పరబ్రహ్మను ఆహ్వానము చేసి, అభిమంత్రించి, అభిస్థాపించి, అక్ష తలలో అక్షర పరబ్రహ్మమును, అక్షర పరాశక్తిని ప్రతిష్ఠామను చేస్తాయి. 51 శక్తులు ప్రతి అక్షర, అక్షయ శక్తి గల అక్షతలుగా అవతరిస్తాయి.

62. శారీరక ఉపనిషత్తు

తా॥ మనస్సు, బుద్ధి, అహంకారము, ఆకాశము, వాయువు, అగ్ని, జలము, భూమి అన్నవి. 8 ప్రకృతులు. చెవి, చర్మము, కన్ను, నాలుక, ముక్కు, గుదము, ఉపస్థ, చేతులు, కాళ్లు, వాక్కు, శబ్దము, స్పర్శ, రూపము, రసము, గంధము అను పదునేను. ముందు చెప్పబడిన 8 ప్రకృతులు మరియు ఈ 15 వికారములు కలిసి 23 తత్త్వములు. 23వ తత్త్వము అవ్యక్తమైన ప్రధానము. ఈ ప్రధానము కన్న పరమైనవాడు, శ్రేష్ఠుడు, పురుషుడు. ఇది ఉపనిషత్తు.

---

63. యోగశిఖ ఉపనిషత్తు

తా॥ శుద్ధమైనది, సూక్ష్మమైనది, ఆకారములేనిది, వికారము కానిది, నిర్దోషము, అంటులేనిది, ప్రమాణము గోచముకానిది, నిర్దేశించబడనిది, ఇంద్రియాతీతమైనది ఆ పరబ్రహ్మము.

---

64. తురీయాతీత ఉపనిషత్తు

తా॥ స్వాత్మానిష్ఠానుకూలముగా సర్వమును విస్మరించి, తురీయాతీత అవధూతగా (వేషముతో, రూపముతో) అద్వైత నిష్ఠాపరుడై ప్రణవాత్మకముగా ఎవరు దేవత్యాగము చేయునో, అతడు అవధూత, అతడు కృతకృత్యుడు అగును. ఇట్లు ఉపనిషత్తు.

---

65. సన్న్యాస ఉపనిషత్తు

తా॥ కర్మ వలన జీవి బంధించబడును, విద్య వలన జీవి విముక్తినందు.

తా॥ ప్రవృత్తి యది రెండు విధములుండు, మార్జాలీ మరియు వానరీ యనుచు
వానరీ యనగ జ్ఞానాభ్యాస మదియ మార్జాలీ యనగ పరాభక్తి నదియ.

---

66. పరమహంస పరివ్రాజక ఉపనిషత్తు

తా॥ బ్రహ్మమే నేనని ఎల్లప్పుడు యోజించుటచే, ఎవరు చేయబడిన కార్యములు గలవాడు (ఇంకను చేయుటకు మిగలనివాడు) అగుచున్నాడో అతడు పరమహంస.

---

67. అక్షమాలిక ఉపనిషత్తు

ఇపుడు నిదర్శనంగా అ, ఓం, క్ష అక్షరాల అక్షర శక్తులను, అక్షతలను దర్శించుకొందాము

67.1. ఓం అంకార మృత్యుంజయ, సర్వవ్యాపక ప్రథమేతిష్ఠ అక్షే ప్రతితిష్ఠ

....

67.2. ఓం ఓంకార సర్వవాఙ్మయ, వశ్యకర, చతుర్ధశే అక్షే ప్రతితిష్ఠ

....

67.3. ఓం క్షంకార పరాపరత్వ జ్ఞాపక, పరజ్యోతిరూప శిఖామణే ప్రతితిష్ఠ

....

అథోవాచ (గుహ)
"ఓం నమస్తే భగవతి మంత్రమాతృకే, అక్షమాలికే, సర్వవశంకరి,
ఓం నమస్తే భగవతి మంత్రమాతృకే, అక్షమాలికే శేషస్తంభిని
ఓం నమస్తే భగవతి మంత్రమాతృకే అక్షమాలికే, ఉచ్చాటని ఓంన్నమస్తే"

---

68. అవ్యక్త-68.1 — మహావాక్యములు లేవు.

68.1. పురాకిలేదం న కించనా సీద్ నద్యౌర్నాంతరిక్షం నపృధివీ కేవలజ్యోతిరూప
మనాద్యనంత మనణ్వ స్థూల రూపమరూపం రూపవద విజ్ఞేయం
జ్ఞానరూపమానంద మయమాసీద్, తదన్యత్తద్వైధాఽభూత్ హరితమేకమ్
రక్త మ పరమ్, తత్రక్తం తత్పుంసో రూపమభూత్, యద్ధరితం తన్మాయాయాః
తౌసమాగచ్ఛతః తయోర్వీర్య మేవ మనందత్,
తదవర్ధత, తదండభూద్హైయం, తత్పరిణవ మానయభూత్

---

69. ఏకాక్షర-1.1 — మహావాక్యములు లేవు.

69.1. ఏకాక్షరే త్వక్షరే తాస్తి సోమేసుపప్నో యాం దేహ ధ్రధీ స ఏకః
త్వం వివ్వభూర్భూతపతి, పురాణ పర్జన్య ఏకో భువనస్య గోప్తా
విశ్వేనిమగ్నః పదవీః కవీనాం త్వం జాతవేదో భువసన్య నాథః
అజాతమగ్రే న హిరణ్యరేతా యజ్ఞస్త్వమేకైక విభుః పురాణః

---

70. అన్నపూర్ణ-2.2/5.3 — బ్రహ్మస్వరూప (162)17.35,(163)5.12,(844)17.82.,(845)17.83./ జీవన్ముక్తి (316)8.34,(317)8.35, స్వానుభూతి (417)9.16.

70.1. మాభవ గ్రాహ్యభావాత్మా గ్రాహకాత్మాచ మాభవ

70.2. భావనా మఖిలాం త్యక్త్వా యచ్ఛేషం తన్మయోభవ

తా॥ ఓం అంకారము, మృత్యుంజయము, సర్వ వ్యాపకము ప్రథమ అక్షత ప్రతితిష్టము.

తా॥ ఓం ఓంకారము, సర్వవాఙ్మయము, వశ్యకరము, చతుర్ధశ అక్షత ప్రతితిష్టము.

తా॥ ఓం క్షంకారము, పరాపరత్వ జ్ఞాపక, పరజ్యోతి రూపంబు శిఖామణి అక్షత ప్రతితిష్టము.

అంత, గురు గుహుడు ప్రజాపతికిట్లని చెప్పెను.
"ఓం నమస్తే భగవతి మంత్రమాతృకా, అక్షమాలికా సర్వవశంకరీ ఓం నమస్తే
భగవతి మంత్రమాతృకా, అక్షమాలికా శేషస్తంభిని ఓం నమస్తే
భగవతి మంత్రమాతృకా, అక్షమాలికా, ఉచ్చాటనీ ఓం నమస్తే"

---

68 అవ్యక్త ఉపనిషత్తు

తా॥ పూర్వము ఇది అంతయు (సృష్టి) లేదు. స్వర్గము లేదు, అంతరిక్షము లేదు, పృథివి లేదు. కేవలము జ్యోతి రూపము, ఆది అంతములు లేనిది, అణువు కానిది, స్థూలము కానిది, రూపము కలది మరియు రూపము లేనిది, తెలియుటకు వీలుకానిది, జ్ఞాన రూపము, ఆనందమయము అయినది వుండెను. ఇతరములేనిది ఐన ఆ ఒకటి రెండయ్యెను. ఒకటి పచ్చనిది, రెండవది ఎర్రనిది. ఎర్రనిది పురుష రూపము, పచ్చనిది మాయారూపము. వారిద్దరు కలిసికొనిరి. వారి వీర్యము నిలచినది. అది వృద్ధిపొందినది. అది సువర్ణ అండము అయినది. అది పరిణితి చెందినది. *(ఆ విధముగా అవ్యక్తము వ్యక్తముగా నయ్యెను.)*

---

69 ఏకాక్షర ఉపనిషత్తు

తా॥ ఏకము అక్షరుడునైన బ్రహ్మ. బ్రహ్మ అక్షరమైన దీనియందు సోమదేవతాకమైన సుషుమ్నానాడి యందు, ధృడముగా ఒక్కడు వున్నాడు. నీవు విశ్వమునకు స్థానమగు, భూతములకు ప్రభువు నీవు, పురాతనుడవు, పర్జన్యుడవు, భువనములకు రక్షకుడవు, ఏకమైనవాడవు. విశ్వమందు నిమగ్నుడవై, బుద్ధిమంతులకు మార్గభూతుడవు, అన్నియు తెలిసినవాడవు, లోకములకు ప్రభువు, జన్మరహితుడవు, మొదలువుండిన హిరణ్య రేతసుడు, యజ్ఞము నీవే. నీవే పురాతన ఏకైక ప్రభువు.

---

70 అన్నపూర్ణ ఉపనిషత్తు

తా॥ గ్రహింపబడువాడవు కాకుము, గ్రహించువాడవును కాకుము, సమస్తమైన చింతను విడిచి ఏది మిగులునది యగునో ఆ రూపుడవు అగుము.

70.3. సుఖదుఃఖదశాధీరం సామ్యా న్న ప్రోద్ధరంతి యం
70.4. నిశ్వాసాఇవ శైలేంద్రం చిత్తం తస్య మృతం విదుః

70.5. చిదాత్మాస్మి నిరీశోసిమ పరాపరవివర్జితః

70.6. బ్రహ్మచి ద్బ్రహ్మభువనం బ్రహ్మభూతపరంపరా
70.7. బ్రహ్మాహం బ్రహ్మచిచ్ఛత్రు ర్బ్రహ్మ చిన్మాత్ర బాంధవాః
70.8. అనుభూతి మయా తస్మాద్ సారం బ్రహ్మేతి కథ్యతే

---

71. సూర్య-3 బ్రహ్మస్వరూప (797) 17.35
71.1. అసావాదిత్యో బ్రహ్మ
(ఆదిత్యాయ విద్మహే సహస్ర కిరణాయ ధీమహీ తన్నో సూర్యః ప్రచోదయాత్)

---

72. అక్షి-8 జీవన్ముక్తి (320)8.38,(321)8.39
72.1. నిర్గ్రంధి శ్శాంతసందేహో జీవన్ముక్తో విభావనః
72.2. అనిర్వాణోఽపి నిర్వాణ శ్చిత్రదీపివ స్థితః

---

73. అధ్యాత్మ-7/5/6 జీవబ్రహ్మైక్య (231)6.26,(232)6.27/సర్వస్వరూప (734)16.12,(735)16.13,/ బ్రహ్మస్వరూప (838)17.76,(839)17.77
73.1. మాయాఽవిద్యే విహాయైవాముపాధీ పరజీవయోః
73.2. అఖండం సచ్చిదానందం పరబ్రహ్మైవలక్ష్యతే

73.3. స్వయం బ్రహ్మ స్వయం విష్ణు స్స్వయంమింద్ర స్స్వయం శివః
73.4. స్వయంవిశ్వ మిదంసర్వం స్వస్మాదన్యం నకించన

73.3. స్వాత్మన్యారోపితాశేషాభాసవ నిరాసతః
73.4. స్వయమేవ పరంబ్రహ్మ పూర్ణమద్వయ మక్రియం

---

74. కుండిక-5 విధి (36)1.36,(37)1.37/స్వానుభూతి (426)9.25,(427)9.26,(428)9.27
74.1. గచ్ఛం స్తిష్ఠ న్నుపవిశం శ్చయానో వాన్యథాఽపి వా
74.2. యథేచ్ఛయా వసే ద్విద్వా నాత్మారామ స్సదామునిః

తా॥ సమస్తమున సమబుద్ధియుండుట వలన ఏ ధీరుని సుఖదుఃఖ సమయములు మేరుపర్వతమును నిశ్వాసవాయువులు వలె, హరింపజాలవో ఆ ధీరుని దీయొక్క చిత్తము చచ్చినదానిగ తెలయుదురు.

తా॥ చిద్రూడనైన ప్రత్యగాత్మనగుచున్నాను, ఈశ్వరుడు లేనివాడనగుచున్నాను, జీవాత్మ పరమాత్మ భేదములు లేనివాడును.

తా॥ బ్రహ్మమే జ్ఞానము, లోకము బ్రహ్మమే, భూతసముదాయము బ్రహ్మమే, నేను బ్రహ్మమే, చిత్తు, శత్రువు, బ్రహ్మమే, చిద్రూప బంధువులు.

తా॥ అనుభూతిమయమైన దాని నుండి సారమైనదే బ్రహ్మం అని చెప్పబడును.

---

71. సూర్య ఉపనిషత్తు

తా॥ ఈ సూర్యుడు బ్రహ్మమే.

---

72. అక్షి ఉపనిషత్తు

తా॥ అజ్ఞానము అను ముడి లేని వాడును, నశించిన సందేహములు గలవాడును, జీవన్ముక్తుడును, (జీవించియుండగా ముక్తిని పొందినవాడును), వృత్తులు లేనివాడును, నాశములేనివాడైనను, నాశము నొందినవాడునునై, చిత్రపటమునందలి దీపము వలె ఉన్నవాడగును.

---

73. అధ్యాత్మ ఉపనిషత్తు

తా॥ భాగ లక్షణా వృత్తిచే పరమాత్మ జీవాత్మలకు ఉపాధులైన మాయా విద్యలను విడిచి (విడువగ) ఖండముగాక పరిపూర్ణమైనదియు, సత్యజ్ఞానానంద స్వరూపమునైన పరబ్రహ్మమొక్కటియే కనబడుచున్నది.

తా॥ పరమాత్మ స్వరూపుడగు తానే బ్రహ్మము (చతుర్ముఖుడు), తానే విష్ణువు, తానే ఇంద్రుడు, తానే శివుడు, తానే ఈ సమస్తమయిన జగత్తును సర్వపరిపూర్ణుడగు తనకంటె ఇతరము కొంచమును లేదు.

తా॥ పరమాత్మయందు కల్పింపబడిన సమస్తమయిన మిథ్యారూపములయిన వస్తువుల యొక్క నిరాకరణము వలన ఈ బ్రహ్మమునందు మాయ లేదు. అవిద్యయును లేదు. ఈ బ్రహ్మము శాంత స్వరూపమైనది శ్రమయు లేనిది.

---

74. కుండిక ఉపనిషత్తు

తా॥ బ్రహ్మవేత్తయగు పురుషుడు నడుచుచున్నను, నిలుచున్నను, కూర్చున్నను, పడుకొని యున్న వాడయినను, మరియొక రీతిగానున్న వాడైనను, ఎల్లప్పుడు మునియై ఆత్మయందే రమించు వాడై చిత్తము వచ్చినటుల ఉంచవలయును.

74.3. నిష్క్రియో స్త్వవికారోస్మి నిర్గుణోస్మి నిరాకృతిః
74.4. నిర్వికల్పోస్మి నిత్యోస్మి నిరాలంబోస్మి నిర్ద్వయః

74.5. కేవలాఖండబోధోహం స్వానందోహం నిరంతరః

---

75. సావిత్రి–**1/6/9** మహావాక్యములు లేవు.

75.1. *కస్సవితా కాసావిత్రీ అగ్నిరేవ సవితా పృధివీ సావిత్రీ*
సమత్రాగ్నిస్తత్పృధివీ యత్రవాపృధివీ తత్రాగ్ని తే ద్వేయోసస్తదేకం మిధునం

75.2. *కస్సవితా కాసావిత్రీ ఆదిత్యఏవ సవితాద్యౌస్సావిత్రీ*
సయత్రాదిత్యస్తద్వ్యార్యత్ర వాద్యౌ స్తదాదిత్యః తే ద్వేయోసస్తదేకం మిధునం

75.3. *కస్సవితా కాసావిత్రీ పురుషఏవ సవితాస్త్రీ ఏవసావిత్రీ*
సయత్ర పురుషస్తత్ స్త్రీ యత్రవాస్త్రీ స పురుషః తే ద్వేయోసస్తదేకం మిధునం

---

76. ఆత్మ–**7/5/6/4** జీవబ్రహ్మైక్య (240)6.35,(241)6.36/జీవన్ముక్తి (322)8.40,(323)8.41,(324)8.42,(325)8.43/బ్రహ్మస్వరూప (846)17.84,(847)17.85,(848)17.86

76.1. క్షీరంక్షీరే యథాక్షిప్తం తైలంతైలే జలంజలే
76.2. సంయుక్త మేకతాం యాతి తథాత్మన్యాత్మవిన్మునిః

76.3. నిర్ధనోఽపి సదాతుష్టో ప్యసహాయో మహాబలః
76.4. నిత్యతృప్తో ప్యభుంజానో ప్యసమ స్సమదర్శనః

76.5. కుర్వన్నపి నకుర్వాణ శ్చాభోక్తా ఫలభోగ్యపి
76.6. శరీర్యప్యశరీర్యేష పరిచ్ఛిన్నోపి సర్వగః

76.7. బ్రహ్మరూపతయా బ్రహ్మ కేవలం ప్రతిభాసతే,
76.8. జగద్రూపం తథాప్యేత ద్బ్రహ్మైవ ప్రతిభాసతే

76.9. విద్యావిద్యాదిభేదేన భావాభావాదిభేదతః
గురుశిష్యాదిభేదేన బ్రహ్మైవ ప్రతిభాసతే

తా॥ క్రియలేనివాడనగుచున్నాను, నిర్వికారుడనగుచున్నాను, నిర్గుణడనగుచున్నాను, నిర్గుణుడనగుచున్నాను, ఆకారములేనివాడును, నిర్వికల్పుడనగుచున్నాను (ఎడతెగకుండువాడనగుచున్నాను), నాశములేనివాడనగుచున్నాను, అద్వితీయుడను.

తా॥ నేను కేవలము నఖండమైన జ్ఞానమునే నేను పరమానంద స్వరూపుడను అంతరములేనివాడను.

---

75. సావిత్రి ఉపనిషత్తు

తా॥ సవిత ఎవరు ? సావిత్రి ఎవరు ?
వరుణుడే సవిత, ఉదకము సావిత్రి. ఎక్కడ వరుణుడో అక్కడ ఉదకము. అది యొక జంట.

తా॥ సవిత ఎవరు ? సావిత్రి ఎవరు ?
అదిత్యుడే సవిత, స్వర్గము సావిత్రి. ఎక్కడ ఆ స్వర్గమో అక్కడ ఆదిత్యుడు. అది యొక జంట.

తా॥ సవిత ఎవరు ? సావిత్రి ఎవరు ?
పురుషుడు సవిత, స్త్రీ సావిత్రి, ఎక్కడ పురుషుడో అక్కడ స్త్రీ అది యొక జంట.
స్త్రీ మరియు పురుషుడు కూడి ప్రజనము చేసెదరు. (ఎక్కడ సవిత మరియు సావిత్రి కలిసెదరో అక్కడ సహ-యోగదాన ప్రజనము కలుగును).
ఇట్లు సావిత్రిని తెలియువారు మృత్యువును జయించెదరు.

---

76. అధ్యాత్మ ఉపనిషత్తు

తా॥ పాలయందు ఉంచబడిన పాలును, తైలమందు ఉంచబడిన నూనెయు, జలమందు సంయుక్తమై కూడిన నీరును ఏకత్వమును ఏలాగ పొందునో, అట్లే ఆత్మజ్ఞానియైన మునియును ఆత్మ యందైక్యమును జెందును.

తా॥ ధనములేనివాడైనను ఎల్లప్పుడును తృప్తిగలవాడగును, జన సాహాయ్యము లేనివాడైనను మహాబలవంతుడగును, భోజనము చెయ్యనివాడయ్యును నిత్యతృప్తుడగును, ప్రపంచమునకు సముడగచు సమస్తమును సమదృష్టిచే చూచు వాడగును.

తా॥ ఈ జీవన్ముక్తుడు కర్మమును చేయుచున్నను (కర్మఫలమును గోరనివాడనుటచే) చేయనివాడును కర్మఫలమును అనుభవించుచున్నవాడైనప్పటికి (భోక్తాత్వాభిమానము లేమి) భుజింపనివాడును, శరీరముగలవాడైనను, (దేహాభిమానము లేమిచే) శరీరములేనివాడును, శరీరముచే ఏర్పర్చ బడినను ఆత్మ రూపముననంతట నుండువాడును జీవన్ముక్తుడు.

తా॥ బ్రహ్మమే బ్రహ్మరూపము చేతనే అద్వితీయమయి ప్రకాశించుచున్నది. అట్లే ఈ జగద్రూపమున ప్రకాశించుచున్నది.

తా॥ విద్యావిద్యాది భేదమునను విషయనిర్విషయ భేదము చేతను గురుశిష్యాది భేదమునను బ్రహ్మమే ప్రకాశించుచున్నది.

77. **పాశుపతబ్రాహ్మణ-8/10** జీవన్ముక్తి (329)8.47,(330)8.48,(331)8.49,(332)8.50/బ్రహ్మస్వరూప (816)17.54

77.1. జగజ్జీవాదిరూపేణ పశ్యన్నపి పరాత్మవిత్

77.2. నతత్పశ్యతి చిద్రూపం బ్రహ్మవస్త్వేవ పశ్యతి

77.3. అహమన్నం సదాన్నాద ఇతిహి బ్రహ్మవేదనం

77.4. బ్రహ్మవిద్గ్రసతి జ్ఞానాత్సర్వం బ్రహ్మాత్మనైవతత్

77.5. బ్రహ్మైవ విద్యతే సాక్షాత్ వస్తుతో వస్తుతోపి చ

---

78. *పరబ్రహ్మ-1* మహావాక్యములు లేవు.

78.1. *దేవేభ్యః ప్రాణేభ్యః పరం బ్రహ్మ పురేవిరజం*
నిష్కళం శుభ్రమక్షరం విశోకం విభాతి

---

79. **అవధూత-4/1** మనన (270)7.27,(271)7.28,(272)7.29,(273)7.30/
జీవన్ముక్తి (335)8.53, (336)8.54,(337)8.55,(338)8.56

79.1. దేవార్చన స్నానశౌచ భిక్షాదౌ వర్తతాంవపుః

79.2. తారం జపతు వాక్తద్వత్ పఠ త్వామ్నాయమస్తకం

79.3. విష్ణుం ధ్యాయతు ధీర్యద్వా బ్రహ్మానందే విలీయతాం

79.4. సాక్ష్యహం కించిదప్యత్ర నకుర్వే నాపికారయే

79.5. అక్షరత్వా ద్వరేణ్యత్వా ద్ధూత సంసారబంధనాత్

79.6. తత్త్వమస్యాదిలక్ష్యత్వా దవధూత ఇతీర్యతే

79.7. యో విలంఘ్యాశ్రమాన్వర్ణా నాత్మన్యేవ స్థితతం పుమాన్

79.8. అతిర్ణాశ్రమీ యోగీ అవధూతస్సకథ్యతే

79.9. న కర్మణా న ప్రజయా ధనేన త్యాగైనే అమృతత్వమానశుః

---

80. **త్రిపురతాపిని-4.4/5.2** నానాలింగ (577)11.8,(578)11.9/
బ్రహ్మస్వరూప (801)17.39, (802)17.40/ ఫల (912)19.21

80.1. అథ గాయత్రీ సావిత్రీ సరస్వతి అజపా, మాతృకా ప్రోక్తా తయా సర్వమిదం వ్యాప్తమ్
ఐం వాగీశ్వరీ విద్మహే క్లీం కామేశ్వరీ ధీమహీ, సౌః తన్నః శక్తి ప్రచోదయాత్,
ఇతి గాయత్రీ ప్రాతః, సావిత్రీ మధ్యందినే, సరస్వతీ సాయమితి.

77. పాశుపతబ్రాహ్మణ ఉపనిషత్తు

తా॥ ఆత్మజ్ఞాని అయిన జీవన్ముక్తుడు జగత్తు జీవుడునను భేదబుద్ధితో (ఇతరులనుకొనునట్లు) చూచుచున్నను అట్లు భేదబుద్ధిచే జూడడు, జ్ఞానస్వరూపమైన బ్రహ్మముచే చూచుచున్నాడు.

తా॥ ఎల్లప్పుడు నేనే భోజ్యమైన యన్నమనియు నేనే యన్నమును తిను భోక్తననియు ఇట్లు నిశ్చయించుట బ్రహ్మ జ్ఞానము నిశ్చయము.

తా॥ సమాధిని గాని, కర్మలను గాని చేయకపోవుగాక, చేయుగాక. బ్రహ్మవిదుడైన జీవన్ముక్తుడు బ్రహ్మాత్మబుద్ధిచే గలిగిన జ్ఞానమువల్లనే సమస్త భేదములను మింగుచున్నాడు.

తా॥ బ్రహ్మము ఒక్కటియేయైనది అద్వితీయమైనది. ఈ బ్రహ్మమునందు భేద ప్రకారము కొంచెమును లేదు. ప్రత్యక్షముగ సదసత్తుల చేతను బ్రహ్మమే ఉన్నది.

---

78. పరబ్రహ్మ ఉపనిషత్తు

తా॥ పరబ్రహ్మ దేవతల వలన, ప్రాణముల వలన పురమున విరాజిల్లును, నిష్కళముగా, శుభముగా అక్షరముగా విశోకమై ప్రకాశించును.

---

79. అవధూత ఉపనిషత్తు

తా॥ శరీరము దేవార్చనము, స్నానము, శౌచము, భిక్ష ఈ మొదలైనవానియందు వర్తింపనిమ్ము, వాగింద్రియము ఓంకారమును జపింపనిమ్ము అట్లే ఉపనిషత్తులను పఠింపనిమ్ము.

తా॥ బుద్ధి విష్ణువును ధ్యానించుగాక, లేక బ్రహ్మానందమున లయమవుగాక, ఈ చెప్పిన వ్యాపారాదికమున నేను సాక్షిని, కొంచమును చేయుచున్నవాడనుగాక చేయించువాడను కూడా కాదు.

తా॥ నాశములేని ప్రత్యగాత్మ స్వరూపమగుట వలనను, శ్రేష్ఠమైనవాడు అవుట వలనను, ఎగరగొట్ట బడిన సంసారబంధము గలిగియుండుట వల్లనున్నూ, తత్త్వమస్యాది వాక్యములకు లక్ష్యమైనవాడగుటవల్లనున్నూ, అవధూతయని చెప్పబడుచున్నాడు.

తా॥ ఏ పురుషుడు ఆశ్రమములను బ్రాహ్మణాది వర్ణములను దాటి ఆత్మయందే ఉన్నవాడగునో వర్ణాశ్రమముల నతిక్రమించిన యోగియైన వాడు అవధూతయని అనబడుచున్నాడు.

తా॥ కర్మల వలన, సంతానము వలన, అమృతత్త్వము కాదు త్యాగము వలననే ఏ ఒకడో అమృతత్త్వము నొందును.

---

80. త్రిపురతాపిని ఉపనిషత్తు

తా॥ ఇది గాయత్రీ, సావిత్రీ, సరస్వతీ యొక్క అజపా మాతృక చెప్పబడినది. దాని వలన ఈ సర్వము వ్యాప్తమైనది.

ఐం వాగీశ్వరీ గురించి తెలిసికొనదెము గాక. క్లీం కామేశ్వరి గురించి ధ్యానించెదము గాక. సౌ అందున ఆ శక్తి మమ్ములను ప్రేరణ చేయుగాక. గాయత్రి ప్రాతఃకాలమున, సావిత్రి మధ్యందినమున, సరస్వతి సాయంత్రము ధ్యేయము. (గాయత్రి-మనోశక్తి, సావిత్రి-కార్యశక్తి, సరస్వతి-విద్యాశక్తి).

80.2. నచిరోధో నచోత్పత్తి ర్నబద్ధో నచసాధకః
80.3. సముముక్షు ర్నవైముక్త ఇత్యేషా పరమార్థతా

80.4. తదేవ నిష్కలం బ్రహ్మ నిర్వికల్పం నిరంజనం

80.5. తద్బ్రహ్మ మామితి జ్ఞాత్వా బ్రహ్మ సంపద్యతే ధ్రువం

---

81. *శ్రీదేవి-1/5/6* మహావాక్యములు లేవు.

81.1. *హరిః ఓం సర్వేదేవా దేవీముపతస్థుః కాసిత్వం మహాదేవి,*
సాబ్రవాదహం బ్రహ్మ స్వరూపిణీ,
మత్తః ప్రకృతి పురుషాత్మకం జగత్
శూన్యం చా శున్యంచ, అహమానందానానందాః, అహం విజ్ఞానా విజ్ఞానే,
అహం బ్రహ్మ బ్రహ్మణీ వేదితవ్యే ఇత్యాహాథర్వ శ్రుతిః

81.2. *ప్రపద్యే శరణం దేవీం దుం దుర్గే దురితం హర,*

81.3. *తాం దుర్గాం దుర్గమాం దేవీం దురాచార విఘాతినీం,*
నమామి భవ భీతోహం సంసారార్ణవ తారిణీం.

---

82. *త్రిపురా-1* మహావాక్యములు లేవు.

82.1. *ఓం తిస్రః పురః త్రిపథా విశ్వచర్షణా అత్ర కథా అక్షరాస్సన్నివిష్టాః,*
అధిష్ఠాయైనా అజరా పురాణీ మహత్తరా మహిమా దేవతానాం,
నవయోనిః నవచక్రాణి దీధిరే, నవైవ యోగా నవయోగిన్యశ్చ
నవానాఞ్చక్రా అదినాథాస్యోనా, నవ బద్రా నవ ముద్రా
మహీనాం ఏ కా స ఆసీత్

80. త్రిపురతాపిని ఉపనిషత్తు

తా॥ నాశము లేదు, పుట్టువు లేదు, సుఖదుఃఖాది ధర్మవంతుడు కాదు, శ్రవణ మనన నిధి ధ్యాసలు సేయువాడును కాదు, శమదమాది షట్కసంపన్నుడైన మోక్షేచ్ఛగలవాడును కాదు. ఇట్లు ఈ పరమార్థతా పారమార్థిక ముందును.

తా॥ ఆ బ్రహ్మమే షోడశ కళలులేనిది, వికల్పము లేనిది, దేనినంటనిది, సమస్త భూతములందు నేకాకృతిగనున్న చైతన్యము బ్రహ్మము ఆ కారణము వలన నాయందునున్న ప్రజ్ఞానము కూడా బ్రహ్మము.

తా॥ నేను ఆ బ్రహ్మమేయని ఎరిగి బ్రహ్మమును నిశ్చయముగ పొందుచున్నాను.

---

81. శ్రీదేవి ఉపనిషత్తు

తా॥ దేవతలందరు దేవిని సమీపించి "ఓ దేవీ! నీవెవరు"? అని అడిగినారు.
ఆమె ఇట్లు చెప్పెను "నేను బ్రహ్మ స్వరూపిణిని. నా వలన ప్రకృతి, పురుషాత్మకమైన శక్తి కలిగినది. నేను శూన్యము-అశూన్యమును, ఆనందము-ఆనందరాహిత్యము నేనే. నేనే విజ్ఞానము-అవిజ్ఞానము. తెలియదగిన బ్రహ్మ-బ్రహ్మాణి నేనే.

తా॥ దుర్గాదేవీ ! శరణము ప్రసాదించుము. దుం దుర్గా దురితమును హరించుము.

తా॥ దుర్గను, దురాచార విఘాతినియైన దుర్గాదేవికి,
భవ భీతుడనై సంసారసాగరము దాటించు దుర్గకు ప్రణమిల్లుచున్నాను.

---

82. త్రిపురా ఉపనిషత్తు

తా॥ పురములు మూడు, మార్గములు మూడు విశ్వమునాక్రమించినవి.
ఇక్కడ ఈ అక్షరములు చేరియున్నవి.
దీనినధిష్ఠించి పురాతనమైన మహత్తరమైన
దేవతల యొక్క మహిమ వున్నది.
నవ యోనులు గలది, నవ చక్రములున్నవి,
నవ యోగములు, నవ యోగినులు,
నవచక్రములకు అధినాథలై
నవబధ్రలు, నవ ముద్రలు కలిగి సుఖకరములై వున్నారు.
ఆమె ఒకటిగానే వున్నది. ఆమె ప్రథమయై వున్నది.

83. కఠరుద్ర-5/7/8 బ్రహ్మస్వరూప **(817)17.55,(820)17.58,(821)17.59,(822)17.60**

83.1. తద్విద్యా విషయం బ్రహ్మ సత్యజ్ఞాన సుఖాద్వయం

83.2. యదిదం బ్రహ్మ పుచ్ఛాఖ్యాం సత్యజ్ఞాన ద్వయాత్మకం

83.3. సద్రూపం పరమం బ్రహ్మ త్రిపరిచ్ఛేద వర్జితం

83.4. తద్బ్రహ్మానంద మద్వంద్వం నిర్గుణం సత్యచిద్ఘనం

---

84. భావన-1 *మహావాక్యములు లేవు.*

84.1. *ఆత్మాన మఖండ మండలాకార మవృత్య*
సకల బ్రహ్మాండ మండలం స్వప్రకాశం ధ్యాయేత్,
శ్రీ గురు పరమ కారణ భూతా శక్తిః,
తేన నవరంధ్ర రూపో దేహః,
నవశక్తి రూపం శ్రీ చక్రం,
వారాహీ పితృ రూపా కురుకుల్లా భేరుండా మాతా,
పురుషార్థా స్సాగరాః

---

85. రుద్ర హృదయ-4 బ్రహ్మస్వరూప **(823)17.61,(824)17.62**

85.1. సర్వాదిష్ఠాన మద్వంద్వం పరబ్రహ్మ సనాతనం

85.2. ప్రజ్ఞానమేవ తద్బ్రహ్మ సత్య ప్రజ్ఞానలక్షణం

రుద్రో దివా ఉమా రాత్రి స్తస్మై తస్మై నమోనమః
రుద్రో వృక్ష ఉమా వల్లి స్తస్మై తస్మై నమోనమః
రుద్రో లింగ ఉమా పీఠం స్తస్మై తస్మై నమోనమః
రుద్రో వహ్ని ఉమా స్వహా స్తస్మై తస్మై నమోనమః
రుద్రో స్సూర్య ఉమా ఛాయా స్తస్మై తస్మై నమోనమః
రుద్రో నర ఉమా నారీ స్తస్మై తస్మై నమోనమః

---

86. యోగకుండలీ-9 నపుంసక లింగ **(657) 14.14**

86.1. అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం తథారసం నిత్య మగంధవచ్చ యత్

---

87. భస్మజాబాల-2.2/2.4 నపుంసక లింగ **(655)14.12,(656)14.13**/పుంలింగ **(614)12.13**

87.1. ఏక మద్వైతం నిష్కళం నిష్క్రియం శాంతం నిరతిశయ మనామయం
చతుర్థం బ్రహ్మ విష్ణు రుద్రాతీత మాశాస్యం

83. కఠరుద్ర ఉపనిషత్తు

తా॥ తత్పదలక్ష్యమైన బ్రహ్మము జ్ఞానవిషయమైనది. సత్యజ్ఞానానంద ద్వితీయ స్వరూపమైనది. శాంతమును శాంతమునకతీతమైనదియు అని ఆ పరబ్రహ్మము చెప్పబడుచున్నది.

తా॥ బ్రహ్మము సత్యస్వరూపమైనది, ఉత్కృష్టమైనది, దేశ కాల వస్తు పరిచ్ఛేదము లేనిది, ఆ బ్రహ్మము ఆనంద స్వరూపమైనది, సుఖదుఃఖాది ద్వంద్వములు లేనిది, గుణ రహితమైనది, సత్య జ్ఞాన ఘనమైనది.

---

84. భావన ఉపనిషత్తు

తా॥ ఆత్మను అఖండ మండలాకారముగా,
సకల బ్రహ్మాండ మండలమును ఆవరించియున్నట్టిదిగా,
తన స్వప్రకాశ రూపముగా ధ్యానించవలెను.
శ్రీ గురు శక్తిసంపదలకు పరమ కారణ భూతుడు.
శ్రీ గురుదేవుని అనుగ్రహముతో
నవరంధ్ర రూపమగు శరీరము ప్రాప్తించినది.

---

85. రుద్రహృదయ ఉపనిషత్తు

తా॥ సర్వమునకు నధిష్ఠానమైన పరబ్రహ్మము సుఖదుఃఖాది ద్వంద్వములేనిది అనాది సిద్ధమైనది ఆ బ్రహ్మము ప్రజ్ఞానమే సత్యప్రజ్ఞాన స్వరూపమైనది.

తా॥ రుద్రుడు పగలు ఉమ రాత్రి కావున వారికి నమో నమః
రుద్రుడు వృక్షము ఉమ వల్లి కావున వారికి నమో నమః
రుద్రుడు లింగము ఉమ పీఠం కావున వారికి నమో నమః
రుద్రుడు అగ్ని ఉమ స్వహా కావున వారికి నమో నమః
రుద్రుడు సూర్యుడు ఉమ ఛాయా కావున వారికి నమో నమః
రుద్రుడు నరుడు ఉమ నారీ కావున వారికి నమో నమః

---

86. యోగకుండలీ ఉపనిషత్తు

తా॥ శబ్దము గానిది, స్పర్శము గానిది, రూపము గానిది, నాశము గానిది, అట్లు రసము గానిది, నిత్యమైనది గంధవంతము గానిది, ఏదియో అది బ్రహ్మము

---

87. భస్మజాబాల ఉపనిషత్తు

తా॥ స్వగత సజాతీయ బేదము లేనిది, ద్వైతము గానిది, షోడశకళలు లేనిది, నైష్కర్మ్యముచే పొందతగినది, శాంతమైనది, తనకన్న నతిశయమైనది లేనిది, రోగము లేనిది, జాగ్రత్స్వప్న సుషుప్తులకు విలక్షణమైనది, త్రిమూర్త్యతీతమైనది, సర్వమును శాసించునది కోరదగినది.

87.2. అద్వయ మనాద్యంత మశేష వేదవేదాంతవేద్య మనిర్దేశ్య మనిరుక్త
మప్రచ్యవమాశాస్య మవ్యయం సర్వాధార మనాధార మనిరీక్ష్యం

87.3. అచక్షు ర్విశ్వతశ్చక్షు రకర్ణో విశ్వతఃకర్ణ అపాదో విశ్వతఃపాద
అపాణిర్విశ్వతఃపాణి రశిరా విశ్వతశ్శిరా విద్యామాత్రైక సంశ్రయో విద్యారూపః

---

88. *రుద్రాక్ష జాబాల-5/6* మహావాక్యములు లేవు.

ఏకం వక్త్రం రుద్రాక్షం పరతత్త్వ స్వరూపకం
తద్ధారణాత్పరేతత్త్వే లీయతే విజితేంద్రియః

పంచ వక్త్రం తు రుద్రాక్షం పంచ బ్రహ్మ స్వరూపకం
పంచవక్త్రః స్వయం బ్రహ్మ పుంహత్యారు చవ్యపోహతి

---

89. *గణపతి-1* మహావాక్యములు లేవు.

ఓం. లం. నమస్తే గణపతయే త్వమేవ ప్రత్యక్షం తత్త్వమసి,
త్వమేవ కేవలంకర్తాసి, త్వమేవ కేవలం ధర్తాసి,
త్వమేవ కేవల ఖల్విదం బ్రహ్మాసి.

---

90. దర్శన-**10.1/10.1/9.1** మనన **(248)7.5 ,(249)7.6**/ఆత్మస్వరూప **(699)15.17**

90.1 యథా ఫేనతరంగాది సముద్రా దుత్థితం పునః

90.2 సముద్రే లీయతే తద్వ జ్జగస్మయ్యను లీయతే

90.3 నిత్య స్సర్వగతో హ్యాత్మా కూటస్థో దోషవర్జితః

90.4 ఋతం సత్య పరం బ్రహ్మ సర్వ సంసార భేషజం

---

91. తారసార-**2** ఆత్మ స్వరూప **(700)15.18**/స్వానుభూతి **(411)9.10**

91.1 తత్పరః పరమాత్మాచ శ్రీరామః పురుషోత్తమః

తా॥ అద్వితీయము, ఆద్యంతములు లేనిది, సమస్త వేదాంతములచే తెలియబడునది, నిర్దేశింప శక్యము కానిది, నిశ్చయింప శక్యము గానిది, చ్యుతము కానిది, సర్వమును శాసించునది, నాశము లేనిది, సమస్తమునకాధారమైనది, తనకాధారము లేనిది చూడశక్యము గానిది ఆ పరబ్రహ్మము.

తా॥ నేత్రములు లేనివాడు, అంతట గన్నులుగలవాడు, చెవులు లేనివాడు, అంతట చెవులుగలవాడు, పాదములు లేనివాడు, అంతట పాదములుగలవాడు, చేతులులేనివాడు అంతట చేతులు గలవాడు, నరములు లేనివాడు అంతటను నరములుగలవాడు, శిరస్సులేనివాడు-అంతట శిరస్సుగలవాడు, విద్యాకే ముఖ్యమైన ఆశ్రయమైనవాడు, జ్ఞాన స్వరూపుడు ఆ పరబ్రహ్మ.

88. రుద్రాక్షజాబాల ఉపనిషత్తు

తా॥ ఒక ముఖము కల రుద్రాక్ష పరతత్త్వ స్వరూపము కలది.
దానిని ధరించిన విజితేంద్రియుడు పరతత్త్వమున లీనమగును.

తా॥ పంచ ముఖములు కల రుద్రాక్ష పంచబ్రహ్మ స్వరూపము కలది.
దానిని ధరించిన వానిని పంచవక్త్రుడైన శివుడు పరమ పునీతునిగా కావించును.

89. *గణపతి ఉపనిషత్తు*

తా॥ ఓం. లం. గణపతికి నమస్కారము.
నీవు ప్రత్యక్షము తత్త్వమువు, నీవే కేవలము కర్తవు. నీవే కేవలము ధర్తవు, నీవే కేవలము హర్తవు. ఈ సర్వ జగత్స్వరూప బ్రహ్మము నీవే.

90. దర్శన ఉపనిషత్తు

తా॥ ఏ ప్రకారము సముద్రము నుండి పుట్టిన నురుగు కెరటము మొదలైనవి మరల సముద్రమునందు లయించుచున్నవో అట్లే (నాయందు పుట్టిన) జగత్తు నాయందు లయించుచున్నది.

తా॥ ఆత్మ నాశము లేనివాడు, అంతటనున్నవాడు, దోషమేమియు లేనివాడు.

తా॥ ఆ బ్రహ్మమే ఋతము, సత్యము మరియు సర్వ సంసారమునకు ఔషదము.

91. తారసార ఉపనిషత్తు

తా॥ పరమాత్మ, బ్రహ్మ విద్యయందు క్రీడించువాడు శ్రీరాముడు, పురుషుడైన హిరణ్యగర్భుని కన్న ఉత్తముడు.

91.2 తత్పరః పరమపురుషః పురాణ పురుషోత్తమో నిత్యశుద్ధ బుద్ధ ముక్త సత్యపరమానందానంతాద్వయ పరిపూర్ణః పరమాత్మా బ్రహ్మైవాహం రామోస్మి

---

92. మహావాక్య-**9.2/9.4/9.4** స్వానుభూతి **(424)9.23, (425)9.24**

92.1. ఆసావాదిత్య బ్రహ్మ

92.2. సోహమర్కః పరంజ్యోతి రర్కజ్యోతి రహంశివః

92.3. ఆత్మజ్యోతి రహంశుక్ర స్సర్వజ్యోతీ రసావహః

---

93. *పంచబ్రహ్మ-**2*** మహావాక్యములు లేవు.

యేన ప్రకాశతే విశ్వం యత్రైవ ప్రవిలీయతే
తద్బ్రహ్మ పరంశాంతం తద్బ్రహ్మాస్మి పరంపదమ్

---

94. *ప్రాణాగ్నిహోత్ర-**3*** మహావాక్యములు లేవు.

అమృతమస్త్వమృతోపవస్తరణమసి
అమృత ప్రాణే జుహోమ్యమాశిష్యం తోఽసి,
ఓం ప్రాణాయస్వహా, ఓం అపానాయ స్వహా,
ఓం ఉదానాయ స్వహా, ఓం సమానాయ స్వహా

---

95. *గోపాలతాపిని-**2/3*** మహావాక్యములు లేవు.

ఓం శ్రీకృష్ణాయ గోవిందాయ గోపీ జన వల్లభాయ,
ఓం తత్సద్భూర్భువస్సువ స్తస్మై నమోనమః

తా॥ నేను ఎల్లప్పుడు ప్రకాశించువాడను అవిద్యయును తత్కార్యమైన సంసారమును లేనివాడను ఆత్మకు బంధరూపముగనుండు నవిద్యను హరించువాడను, ఎల్లప్పుడును ద్వైతములేనివాడను నిరతిశయ ప్రేమ స్వరూపుడను సర్వజగత్తునకు అధిష్ఠానరూపమైన చిద్రూపుడను కొట్టబడిన అవిద్యామయమైన మోహమను చీకటిగలవాడను కావున శుద్ధబ్రహ్మమును, అంగీకారార్థమును తెలియచేయును ప్రకృతికి పరమైన బ్రహ్మము ఏదియో అది చిద్రూపుడైన రామచంద్రుడు. రామచంద్రుడే నేను ఆ బ్రహ్మము పరంజ్యోతి స్వరూపుడైన చతురక్షరమంత్ర స్వరూపుడైన రామభద్రుడు. ఆ రామభద్రుడు నేను. తత్పదవాచ్యుడైన ఈశ్వరుడును శ్రేష్ఠుడును పరమ పురుషుడును పురాణపురుషులగు బ్రహ్మవిష్ణ్వాదులకన్న నుత్తముడును నాశములేని మాయా సంబంధములేని బోధస్వరూపమైన అవిద్యారహితమైన కాలత్రయాబాధితమైన అతిశయ ప్రేమస్వరూపమైన అంతములేని (దేశకాలవస్తు పరిచ్ఛేదములేని) అద్వితీయమైన అంతట నిండియుండు స్వరూపముగలవాడును, పరమాత్ముడును పరబ్రహ్మమునునగు రాముడే నేనగు చున్నాను.

---

92. మహావాక్య ఉపనిషత్తు

తా॥ ఈ ప్రకాశించే సూర్యుడే ఆ బ్రహ్మ.

తా॥ స్థూల ప్రపంచమునకు జ్యోతిరూపముగ సూర్యుడైనట్టియు, సూర్యునకు జ్యోతి స్స్వరూప మైనట్టియు, ఆ పరమాత్మయే నేను, మంగళ స్వరూపుడను నేను, స్వచ్ఛమైన వాడను, బుద్ధికి జ్యోతియైనవాడను, సమస్తమునకు జ్యోతియైనవాడను, ఆనందానుభవము నిచ్చువాడను.

---

93. *పంచబ్రహ్మ ఉపనిషత్తు*

తా॥ ఎవరి వలన జగత్తు ప్రకాశించుచున్నదో ఎవరియందు పూర్తిగ లీనమగుచున్నదో ఆ పరమ శాంతమైన బ్రహ్మము, ఆ పరమపదమైన బ్రహ్మము నేనేనయి వున్నాను. సద్యోజాతుడు, అఘోరుడు, వామదేవుడు, తత్పురుషుడు, ఈశానుడు అను పంచ బ్రహ్మాత్మకమైన పరబ్రహ్మము నేనని తెలియవలెను.

---

94. *ప్రాణాగ్నిహోత్ర ఉపనిషత్తు*

తా॥ ఓ ఉదకములారా! మీరు అమృత స్వరూపములు, అమృతమునకు ఆచ్ఛాదకమైన వారలు. కావున మిమ్ములను ప్రాణములందు అర్పించుచున్నాను. మీరు నాచే ఆస్వాదించబడితిరి. ఇట్లు స్వీకరించిన మిమ్ములను ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన వాయువులందు ఆహుతి యిచ్చుచున్నాను.

---

95. *గోపాలతాపిని ఉపనిషత్తు*

తా॥ ఓం శ్రీ కృష్ణునకు, గోవిందునకు, గోపీ జన వల్లభునకు, ఓం తద్, సద్, భూ, భువ, సువ స్వరూపునకు నమస్కారములు, నమస్కారములు.

96. *కృష్ణ-2.2* మహావాక్యములు లేవు.
స ఏవ జగదంతర్యామీ, స ఏష సర్వాత్మకః,
స ఏవ ముముక్షుభిర్ధ్యేయః, స ఏవ మోక్షప్రదః

97. *యాజ్ఞవల్క్య-4/4* ఉపదేశ (194)5.43,(195)5.44
యత్ర సుప్తా జనానిత్యం ప్రబుద్ధస్తత్ర సంయమీ
ప్రబుద్ధాయత్రతే విద్వాన్ సుషుప్తిం యాతి
చిదహాస్తీతి చిన్మాత్ర మిదం చిన్మయమేవచ
విత్త్వం చిదహమేతేచ లోకాశ్చిదితి భావయ

98. వరాహ-4.3/2.5 ఉపదేశ (160)5.9,(161)5.10,(164)5.13,(165)5.14/ విదేహముక్తి (974)20.43,(974)20.44,(975)20.45,(974)20.46

98.1. అంతఃపూర్ణో బహిఃపూర్ణః పూర్ణకుంభ ఇవాంబుధౌ
98.2. అంతశ్శూన్యో బహిశ్శూన్య శ్శూన్యకుంభ ఇవాంబరే

98.3. ద్రష్టుదర్శన దృశ్యాని త్యక్త్వా వాసనయాసహ
98.4. దర్శన ప్రథమాభాస మాత్మానం కేవలం భజ

98.5. శాస్త్రేణ నశ్యే త్పరమార్థదృష్టిః కార్యక్షమం నశ్యతి చాపరోక్షాత్
98.6. ప్రారబ్ధనాశా త్ప్రతిభాసనాశః ఏవం త్రిధా నశ్యతి చాత్మమాయా

98.7. అహినిర్లయినీ సర్పనిర్మోకో జీవవర్జితః
98.8. వల్మీకే పతిత స్తిష్ఠేత్తం సర్పో నాభిమన్యతే

99. శాట్యాయనీయ-3/3/1/3 ఫల (901)19.10/విధి (1)1.57,(1)1.58,(1)1.59

99.1. తదైవ విద్వాంస ఇహైవామృతా భవంతి

99.2. దేవాగ్న్యగారే తరుమూలే గుహాయాం వసే దసంగోఽలక్షితశీలవృత్తః

99.3. నిరింధనజ్యోతిరివోపశాంతో నచోద్విజే దుద్విజేద్యత్రకుత్ర

96. కృష్ణ ఉపనిషత్తు

తా॥ అతడే (శ్రీకృష్ణుడే) జగదంతర్యామి, అతడే సర్వాత్మకుడు, అతడే ముముక్షువుల ధ్యేయము, అతడే మోక్ష ప్రదాత.

---

97. *యాజ్ఞవల్క్య ఉపనిషత్తు*

తా॥ యెచట జనులు నిద్రింతురో అచట సంయమి ప్రబుద్ధుడై జాగరూకతగా వుండును. యెచట వారు మేల్కొని యుందురో దానిని ఆ యోగిరాట్టు, విద్వానుడు చీకటిగా చూచును. (ఇదియే సందేశము భగవద్గీతలో "యానిశాసర్వభూతానాం" (II-69)లో చూపబడినది.

తా॥ ఇక్కడ చిత్తున్నదనియును కేవల చిత్తేయనియును ఈ జగత్తు చిన్నయమేయనియును, నీవు చిత్తనియును నేనును, చిత్తేయనియును ఈ లోకములును చిత్తేయనియును భావింపుము.

---

98. వరాహ ఉపనిషత్తు

తా॥ సముద్రమందు నిండుకుండవలె లోపల నిండియున్నది, పైని నిండియున్నది, ఆకాశమందు శూన్యఘటమువలె లోపల శూన్యమైనది, పైని నేమియును లేనిది, బ్రహ్మముయంతర్బాహ్యము లందు తానే నిండియున్నది. ఆ బ్రహ్మమంతర్బాహ్యములందు తనకన్న నితరమైన జగత్తును లేనిది.

తా॥ చూచువాడు, చూచుట, చూడబడునది, ఈ మూటిని వాసతోగూడా విడిచి జ్ఞానమునకు అభాసుడైన జీవుని కల్పించుటకు ప్రథమ చిద్రూపుడైన ప్రత్యగాత్మ రూపుడైన అద్వియ బ్రహ్మమును పొందము.

తా॥ శాస్త్రజ్ఞానమున (పరోక్ష జ్ఞానమున), జగత్తు సత్యమనుబుద్ధి నశించును. అభిమాన పూర్వకమైన వ్యవహారము, అనుభవ జ్ఞానమున, నశించుచున్నది. ప్రారబ్ధ కర్మనాశమున శరీరత్రయ జీవత్వము (మూడు దేహములు) వీని యొక్క నాశమగును. ఇట్లు మూడురీతులుగ తన మాయయును నశించుచున్నది.

తా॥ పాముండనట్టియు, జీవములేనిదియునగు పాముపొర పుట్టయందు పడినదై ఉండును. పాము ఆ నిర్మోకమును తలపదు.

---

99. శాట్యాయనీయ ఉపనిషత్తు

తా॥ ఆ బ్రహ్మమును శ్రవణమనన నిధిధ్యాసన పూర్వముగ ఎరిగి జ్ఞాని సంసారరూప మృత్యుముఖము నుండి విడువబడుచున్నాడు. అప్పుడు ఈ రీతిగ పండితులు ఈ దేహము నందే బ్రహ్మస్వరూపులగుచున్నారు.

తా॥ సంగములేనట్టి పరులకు తెలియబడని స్వభావము నడవడియుగల యోగి దేవాగ్ని గృహము లందును, వృక్షమూలమునందును గుహ యందును నివసింపవలయును.

తా॥ స్వాతిరిక్తమై తోచెడు జగత్తున నెక్కడనైనను భయ పడవలయును. కట్టెలు లేని యగ్నిజ్వాలవలె శాంతుడై భయపడరాదు.

99.4. శాంతోదాంత ఉపరత స్తితిక్షుర్యోऽనూచానో హ్యబిజ్ఞోऽసౌ సమానః

100. హయగ్రీవ-2 మహావాక్యములు లేవు.

100.1. ఓం శ్రీం హ్సౌ
ఓం నమో భగవతే హయగ్రీవాయ విష్ణవే
మహ్యం మేధాం ప్రజ్ఞాం ప్రయచ్ఛ స్వహా
ప్రజ్ఞానం బ్రహ్మ, అహం బ్రహ్మాస్మి, తత్త్వమసి, అయమత్మాంతర్యామ్యమృతః

101. దత్తాత్రేయ-2.1 మహావాక్యములు లేవు.

ఓం ఓన్నమో భగవతే దత్తాత్రేయాయ
స్మరణమాత్ర సంతుష్టాయ, మహాభయ నివారణాయ,
మహాజ్ఞాన ప్రదాయాయ, చిదానందాత్మనే
బాలోన్మత్త పిశాచ వేశాయ, మహా యోగినే
అవధూతాయ, అనసూయానంద వర్ధనాయ
అత్రి పుత్రాయ, సర్వకామ ఫలప్రదాయ నమః
ఓం.

102. గారుడ-2 మహావాక్యములు లేవు.

స్వస్తికో దక్షిణం పాదం, వామపాదంతు కుంచితమ్
స్తాంజలీకృత దోర్యుగ్మంగరుడం హరివల్లభమ్
ఓం ఈం ఓన్నమో భగవతే శ్రీ మహాగరుడాయ
పక్షీంద్రాయ విష్ణు వల్లభాయ త్రైలోక్య పరిపూజితాయ

103. కలి సంతరణ-2 మహావాక్యములు లేవు.

హరేరామ హరేరామ రామరామ హరేహరే *(మానుష రూపంలో దైవము)*
హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే *(దైవ రూపంలో మనీషి)*
(ఇతి షోడషకం నామ్నాం కలికల్మష నాశనమ్)

తా॥ అంతరింద్రియనిగ్రహము గల వాడును, బాహ్యేంద్రియ నిగ్రహము గల వాడును, యథావిధిగ కర్మసన్యాసమును చేసిన వాడును, శీత తప వాత క్లేశములకు నప్రతీకార పూర్వకముగ చింతింపక యోర్చు వాడును, వేద శాస్త్రములను సంపూర్ణముగ దెలిసిన వాడును, ఎవ్వడో ఈ పురుషుడు సర్వత్ర సముడై సర్వజ్ఞుడగును, నిశ్చయము.

---

100. హయగ్రీవ ఉపనిషత్తు

తా॥ ఓం. భగవంతుడైన విష్ణు స్వరూపుడైన హయగ్రీవునకు నమస్కారము.
నాకు మేధను, ప్రజ్ఞను ప్రసాదించుము. ప్రజ్ఞానము బ్రహ్మము, నేను బ్రహ్మమును అయివున్నాను. అది నీవు అయివున్నావు. ఈ ఆత్మయే అంతర్యామి, అమృతము అయిన బ్రహ్మము.

---

101. దత్తాత్రేయ ఉపనిషత్తు

తా॥ ఓం. భగవంతుడైన దత్తాత్రేయునకు నమస్కారము. స్మరణ మాత్రముచే సంతుష్టుడగుచుండు వాడు. మహాజ్ఞానమును ప్రసాదించువాడు, చిదానందాత్మయై వుండుచుండువాడు, బాలోన్మత పిశాచ వేశముతో నుండు వాడు మహాయోగి, అవధూతయైన వాడు అనసూయానంద వర్ధనుడై వాడు, అత్రిపుత్రుడు, సర్వకామ ఫలప్రదుడైన వాడు శ్రీ దత్తాత్రేయునకు నమస్కారములు ఓం.

---

102. గారుడ ఉపనిషత్తు

తా॥ దక్షిణ పాదము స్వస్తికముగా నుండి ఎడమ పాదము కొంచెము వంగి, నమస్కరించుచున్న రెండు చేతులు కల హరివల్లభుడైన శ్రీ గరుడుని ధ్యానింతుము.

తా॥ ఓం. ఈం. భగవంతుడైన, పక్షీంద్రుడైన, విష్ణు ప్రియుడైన త్రైలోక్య పరిపూజితుడైన శ్రీ మహా గరుడునకు నమస్కారము.

---

103. కలి సంతరణ ఉపనిషత్తు

తా॥ హరేరామ హరేరామ రామరామ హరేహరే
హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే

104. జాబాలి-2 మహావాక్యములు లేవు.

అథహైవం భగవంతం జాబాలం పైప్పలాదిః ప్రప్రచ్ఛ,
భగవన్మే(బ్రూహి పరమతత్త్వ రహస్యం,
కిం తత్త్వం, కోజీవః, కఃపశు, క ఈశానః
కో మోక్షపాయ ఇతి, స తం హో వాచ.
పశుపతి రహంకారావిష్ట స్సంసారీ జీవస్స ఏవ పశుః,
సర్వజ్ఞ పంచకృత్య సంపన్న స్సర్వేశ్వర ఈశః పశుపతి
కే పశవ ఇతి పునస్సతమువాచ,
జీవాః పశవ ఉక్తాః తత్పతిత్వాత్ పశుపతిః (ఈశః)

---

105. సౌభాగ్యలక్ష్మి-6/4/6 సమాధి (556)10-37,(557)10-38,(558)10-39,(559)10-40,

105.1. శ్రీర్లక్ష్మీ వరదా, విష్ణుపత్నీ, వసుప్రదా హిరణ్యరూపా
స్వర్ణమాలినీ రజతస్రజా స్వర్ణప్రజభా స్వర్ణ ప్రాకార
పద్మవాసినీ పద్మహస్తా పద్మప్రియా ముక్తాలంకారా
చంద్రా సూర్యా బిల్వప్రియా ఈశ్వరీ భుక్తిర్ముక్తిర్విభూతి ర్పద్ధి స్సమృద్ధి,
కృష్టిః పుష్టిర్ధనదాధనేశ్వరీ శ్రద్ధా బోగినీ భోగ రా సావిత్రీ ధాత్రీ విధాత్రీ
(నమస్తే)

105.2. నిర్వికల్పం పరం తత్త్వం సదాభూత్వాపరం భవేత్
అహంభావం పరిత్యజ్య జగద్భావ మనీశ్వరం

105.3. యత్సమత్వం తయో ర్యత్ర జీవాత్మపరమాత్మనోః

105.4. సమస్త నష్ట సంకల్పః సమాధి రభిధీయతే

105.5. ప్రభాశూన్యం మనశ్శూన్యం బుద్ధిశూన్యం నిరామయం

105.6. సర్వశూన్యం నిరాభాసం సమాధి రభిధీయతే

---

106. సరస్వతిరహస్య-2/2/4/6/8/8 సమాధి (556)10-45

నీహార హార ఘనసార సుధాకరాభాం,
రహస్య కల్యాణదాం కనకచంపక దామభూషామ్
ఉత్తుంగ పీనకుచ కుంభమనోహరాంగీం,
వాణీం నమామి మనసా వచసాం విభూత్యై

104. *జాబాలి ఉపనిషత్తు*

తా॥ అంత భగవంతుడైన జాబాలి మహర్షిని పైప్పలాది మహర్షులు అడిగిరి
భగవంతా ! పరమతత్త్వ రహస్యమును బోధించుము. ఏది తత్త్వము ? ఎవడు జీవుడు ? పశువు ఎవరు ? ఈశానుదెవరు ? మోక్షోపాయము ఏది ?
ఆయన ఇట్లు చెప్పెను ! పశుపతియైన ఈశ్వరుడు అహంకారముతోనున్నప్పుడు జీవుడగును. సర్వజ్ఞుడును, సృష్టి స్థితి సంహారము తిరోభావము అను పంచకార్యశీలి, సర్వేశ్వరుడు అగు ఈశ్వరుడే పశుపతి. జీవులందరు పశువులు. వారికి పతి పశుపతి. త్రిపుంద్రధారణ తత్త్వము తెలిసి ఆచరించి జ్ఞానమందిన మోక్షము కలుగును. (త్రిపుంద్రధారణ తత్త్వమునకు ***(28)*** *కాలాగ్ని రుద్ర ఉపనిషత్తు, పేజి* ***334*** *చూడవలెను).*

105.సౌభాగ్యలక్ష్మి ఉపనిషత్తు

తా॥ శ్రీ, లక్ష్మీ, వరదా, విష్ణుపత్నీ, వసుప్రదా, హిరణ్యరూపా, స్వర్ణమాలినీ, రజతస్రజా, స్వర్ణ ప్రభా, స్వర్ణప్రాకారా, పద్మవాసినీ, పద్మహస్తా, పద్మప్రియా ముక్తాలంకారా చంద్రా, సూర్యా, బిల్వప్రియా, ఈశ్వరీ, భుక్తి, ముక్తి, విభూతి, బుద్ధి, సంవృద్ధి, కృష్టి, పుష్టి, ధనదా, ధనేశ్వరీ, శ్రద్ధ, భోగినీ, భోగదా, సావిత్రీ, దాత్రీ, విధాత్రీ :
ఇవి ప్రణవముతో మొదలిడి నమః అని ముగిసే సౌభాగ్యలక్ష్మి మంత్రములు. వీటి వలన సౌభాగ్యలక్ష్మి దేవి యొక్క సర్వతోముఖ అనుగ్రహము కలుగును.

తా॥ అహంబావము వదిలి నిరూపమమైన జగద్భావము కలిగి నిర్వికల్ప స్థితుడైన విద్వాని మరల విచారించడు.

తా॥ ఎక్కడ ఆ జీవాత్మ పరమాత్మలకు ఏ సమత్వము కలుగుచున్నదో,
సమస్త సంకల్పములు నశించిన యా సమత్వము 'సమాధి' యని చెప్పబడుచున్నది.

తా॥ జాగ్రదవస్థ లేనిదియును, స్వప్నావస్థ లేనిదియును, సుషుప్తావస్థ లేనిదియును, భోగహీన మైనదియును, సమస్త వృత్తులును లేనిదియును, మిథ్యాత్వము కానిదియునగు స్థితి 'సమాధి'యని చెప్పబడుచున్నది.

106.సరస్వతీరహస్య ఉపనిషత్తు

తా॥ మంచు బిందువుల ముత్యాలహారములో చంద్రుని వలె వెలుగు చుండు, కల్యాణము నను గ్రహించు ఉత్తుంగమైన పాలిండ్లతో, కనక చంపక పుష్పదామముతో భూషించబడు, మనోహరమైన స్వరూపము గల వాణీదేవికి, శ్రీమాతకు, మనస్సుతో, వాగ్విభూతి ప్రసాదించుటకు, నమస్కరించుచున్నాను.

ఓం ప్రణోదేవీ సరస్వతీ వాజేభిర్వాజీనీవతీ
ధీనా మవిత్ర్యయతు-భరద్వాజ ఋషిః

సౌః మహోఅర్ణ స్సరస్వతీ ప్రచేతయతి కేతునా
ధియో విశ్వా విరాజితి - మధుచ్ఛందా ఋషిః

ఐం అంబితమే నదీతమే దేవితమే సరస్వతి,
అప్రశస్తా ఇవన్మసి ప్రశస్తిమంబనస్కృధి-గృత్సమద ఋషిః
అస్తిభాతి ప్రియం రూపం నామచేత్యంశ పంచకమ్,
ఆది త్రయం బ్రహ్మ రూపం, జగద్రూపం తత్ ద్వయమ్
ఉపేక్ష్య నామరూపద్వే సచ్చిదానంద తత్పరా
సమాధిం సర్వదాకుర్యాద్ హృదయే వాథవా బహిః
స్వానుభూతిరసావేశా ద్దృశ్యశబ్దా వుపేక్ష్యతు
నిర్వికల్ప సమాధిస్స్యాన్నివాతస్థిత దీపవత్

---

107. బహ్వృచ-2/2 స్త్రీలింగ **(633)13.2,(634)13.3**/బ్రహ్మస్వరూప **(782)17.20**/ అవిశిష్ట **(886)18.31, (887)18.32**

107.1. *భావాభావ కలావినిర్ముక్తా చిద్విద్యా బ్రహ్మసంవిత్తిః,*
సచ్చిదానందలహరీ మహాత్రిపురసుందరీ బహిరంతరనుప్రవిశ్య స్వయమేకైవ విభాతి

107.3. అఖండార్థం పరంబ్రహ్మ

107.4. పంచరూపపిత్యాగా దర్వరూపప్రహాణతః
107.5. అధిష్ఠానం పరంతత్వ మేకం సచ్ఛిష్యతే మహత్

---

108. ముక్తిక-2.15/2.11/2.6/2.12/2.1 బంధమోక్ష (89)2.23/ఉపదేశ (204)5.53,(204)5.54/జీవన్ముక్తి (327)8.45,(328)8.46, (337)8.55/సమాధి (560)10.41,(561)10.42,(562)10.43,(563)10.44/ముక్తిక (939) 20.8.

108.1. బంధోహి వాసనాబంధో మోక్షస్స్యా ద్వాసనాక్షయః
108.2. విలాప్య వికృతిం కృత్స్నాం సంభవ వ్యత్యయక్రమాత్
108.3. పరిశిష్టంచ చిన్మాత్రం చిదానందం విచిన్తయ
108.4. నైష్కర్మ్యేణ నతస్యార్థ స్తస్యార్థోస్తి నకర్మభిః
108.5. నసమాధాన జాప్యాభ్యాం అస్యనిర్వాసనం మనః

తా॥ అన్నములచే అన్నము కల సరస్వతీదేవి బుద్ధులకు రక్షకురాలు మమ్ము రక్షించుగాక.

తా॥ తేజస్వరూపముతో ఉదక రూపములైన పతాకములచే ప్రేరణచేసి సమస్త విశ్వబుద్ధులను ప్రకాశింపచేయు సరస్వతీదేవికి ప్రణామములు.

తా॥ తల్లివి నీవు నదీమ తల్లివి నీవు దేవివి నీవు సరస్వతీ,
మా అప్రశస్తమును పోగొట్టి ప్రశస్తమును ప్రసాదించవమ్మ

తా॥ పరమాత్మ, ప్రకాశము, ప్రేమ, రూపము, నామము అనేవి చైతన్యము యొక్క ఐదు అంశలు. మొదటి మూడు బ్రహ్మరూపము, తర్వాతి రెండు జగద్రూపము.
నామ, రూపములను ఉపేక్షించి సత్-చిత్-ఆనందరూపములైన పరమాత్మ, ప్రకాశము, ప్రేమల యందు తత్పర ధ్యానముతో హృదయములోకాని, బాహ్యమందు కాని సమాధి నందవలెను.

తా॥ బ్రహ్మానుభూతిశయము వలన దృశ్యానువిద్ధ, శబ్దానువిద్ధ స్వరూపమైన సవికల్ప సమాధి నపేక్షింపక,
వాయు ప్రసారములేని స్థలమందున్న చాంచల్యములేక తిన్నగ వెలుగు దీపము వలె అహంకార రహిత దేహ మనోబుద్ధి చిత్తములు స్థిరముగానున్న స్థితి నిర్వికల్ప సమాధి అగును.

---

107. బహ్వృచ ఉపనిషత్తు

తా॥ బ్రహ్మ స్వరూపిణియైన సంవిత్తు, భావాభావ సంబంధములైన షోడశ కళలులేనిది, జ్ఞాన స్వరూపిణి, సత్యజ్ఞానానంద ప్రవాహ స్వరూపిణి, శ్రీ లలితా మహా త్రిపురసుందరీ జాగ్రత్స్వప్న సుషుప్తులను మూడు పురములందు బాహ్యాంతరముల ప్రవేశించి తనంతదాను అద్వితీయమై ప్రకాశించుచున్నది.

తా॥ బ్రహ్మము అంతరములు లేక పరిపూర్ణమైనందున నఖండమైనది, శ్రేష్ఠమైనది, ప్రకృతికి నతీతమైనందున పరమని శ్రేష్ఠమని చెప్పబడుచున్నది.

తా॥ బ్రహ్మ, విష్ణు, మహేశ్వర, రుద్ర, సదాశివ రూపములను పరిత్యజించుట వలనను, అర్వరూప నాశము వలనను, జగత్తున కాధారమగు గొప్పదియగు సద్వస్తువు శేషించుచున్నది.

---

108. ముక్తిక ఉపనిషత్తు

తా॥ వాసనాబంధమే బంధము నిశ్చయమ్ము, వాసనలు క్షీణించుటయే మోక్షమ్ము అగును.

తా॥ సమస్త జగద్వికారములను ఉత్పత్తి లయక్రమమున కలిపి మిగిలినది జ్ఞాన మాత్రమును జ్ఞానానంద స్వరూపమునగు బ్రహ్మమును చింతింపుము.

తా॥ కర్మ చేయకపోవుట చేతను కర్మల చేతనైనను ప్రయోజనము లేదు.

తా॥ ఈ జీవన్ముక్తునకు మనస్సు వాసనలు లేనిది గావున సమాధాన జాప్యముల చేతను ప్రయోజనము లేదు.

108.6. బ్రహ్మాకారమనోవృత్తి ప్రవాహోహంకృతిం వినా
108.7. సంప్రజ్ఞాత సమాధిస్స్యా ద్ధ్యానాభ్యాస ప్రకర్షతః
108.8. ప్రశాంతవృత్తికం చిత్తం పరమానందదీపకం
108.9. అసంప్రజ్ఞాతనామాయం సమాధి ర్యోగినాం ప్రియః
108.10. ప్రారబ్ధక్షయవశాద్దేహత్రయభంగం ప్రాప్యోపాధి
వినిర్ముక్త ఘటాకాశవత్పరిపూర్ణతా విదేహముక్తిః

(మొత్తం 108 ఉపనిషత్తుల అవగతము, ఆచరణ, అభ్యాసము, అనుభూతి వలన విదేహముక్తి కలుగును.)



తా॥ ధ్యానాభ్యాసాతిశయమున అహంకారములేని బ్రహ్మాకారముగ బరిణమించిన మనోవృత్తి ప్రవాహమే సంప్రజ్ఞాత సమాధియగును.

తా॥ వృత్తి శూన్యమైనదియు బ్రహ్మానందమునుద్దీపింపజేయునదియునగు చిత్తము అసంప్రజ్ఞాతమను పేరు గలది. ఈ యసంప్రజ్ఞాత సమాధి యోగులకు ప్రియమైనది.

తా॥ ఉపాధియైన ఘటము నశింప దాని నుండి విడువబడిన ఘటాకాశము వలె ప్రారబ్ధ నాశమున స్థూల, సూక్ష్మ, కారణ శరీరముల యొక్క భంగమును పొంది పరిపూర్ణత్వముతో విదేహముక్తి యగును.



ఆత్మ తత్త్వము - భగవద్గీత (సాంఖ్యయోగము-శ్లో॥ 13 నుండి 30 వరకు)

1. దేహికి దేహంబున నెట్లు కల్గు
బాల్య యౌవ్వన ప్రౌఢ వృద్ధాప్య తనము
అట్లె దేహాంతర ప్రాప్తియును కల్గు
మరి వీరలుండరని ధీర శోకమేల

2. శీతోష్ణ సుఖదుఃఖముల రీతిన్
అనిత్యముల్ భార్యముల్ భారత
వచ్చుచు పోవుచు నవి యుండును
శబ్ద స్పర్శాది విషయ సంయోగముల్

3. ఇహ లోక విషయములు భాదించవెవ్వాని
సుఖ దుఃఖములందు నెవ్వాడు సమవర్తి
అతడు ముక్తికి యర్హుండు పురుషవర్య
పురుషులందు యుత్తమ పురుషుడగుచు

4. సత్యమైన దానికి లేమీలేదు
సత్యము గానిచో యునికి లేదు
సత్యాసత్యముల యంతరార్థంబు
తత్వదర్శులకు సరి గోచరంబు

5. ఇది యంత వ్యాపించి యుండునేది
యవినాశమది యని తెలిసి కొనుము
యట్టిదానికి నాశము చేయ గల్గు
వాడెవ్వడు లేడెవ్వడర్హుండు గాదు

6. అంతము పొందు దేహంబు నిశ్చయంబు
అనంతముగ నుండు దేహధారి నిశ్చయంబు
నిశ్చయంబుల గూర్చి దుఃఖంబు తగదు తగదు
దుఃఖంబును వీడి యుద్ధము చేయదగును

7. అది హంత యని యను కొనును యెవడు
అది హతము యని యను కొనును యెవడు
ఇద్దరు వారును తెలియువారు కారు
అది చంపదు మరి చంప బడదు

8. అది యెపుడును జన్మించదు మరణించ బోదు
మొదలు యుండక మరల యుండునట్టిదిని కాదు
అజము నిత్యము శాశ్వతము పురాణమ్ము
శరీరము చంపబడిన నది చంపబడదు

9. జనన మరణములు లేవటంచు
కన నిత్యము నిజమవ్యయంబంచు
దాని యర్థము సరిగ దెలియు వాడు
దేని జంపు మరి దా చంపునెట్లు

10. జీర్ణ వస్త్రముల విడిచి నరుడు
పరములు క్రొత్తవి గ్రహించు రీతి
జీర్ణ శరీరములను వదలి వేసి
వేరు దేహములు పొందు దేహి

11. దానిని శస్త్రములు ఛిందించలేవు
దాని నగ్నిశిఖలు మండి కాల్చలేవు
దాని జలము చేరియు తడుప లేదు
వీచి వాయువు గూడ యెండించ లేదు

12. ఛేదించ బడదు గాల్చబడదు
తడుప బడదు ఎండించ బడదు
సర్వగతమై స్థాణువై చేరి యుండు
అచలంబు యది అతి సనాతనంబు

13. వ్యక్తముగాదది చింతించ నలవి కాదు
వికారములు నది నెంతయు నొందబోదు
విశదీకరముగ వినుము తెలియు నీవు
దుఃఖంబు తగదు నర్హంబు గాదు గాదు

14. ఒక వేళ నీవు దానిని యట్లు గాక
నిత్య జాతంబు నిత్యమృతంబనుచు
నీ మనసులో నింతయు దలిచితేని
యప్పుడును దుఃఖంబు నర్హంబు గాదు

15. జన్మించువాడు మరణించు ధృవము
మృతించిన వానికి జన్మంబు ధృవము
అపుడు నీయపరిహార్యంబు గనుము
దుఃఖంబు జేయ నర్హంబు గాదు వినుము

16. అవ్యక్తములు భూతములు ఆది యందు
అవి వ్యక్తములు మధ్యన దేహ రూప మందు
అవ్యక్తములు దేహము నిధనమైన పిదప
అవసరము లేదు పరిదేవన అట్టివాని యందు

17. ఆశ్చర్యవదని కొండొకండు జూచుచుండు
ఆశ్చర్యవదని నింకొకడు చెప్పుచుండు
ఆశ్చర్యవదని వేరొకడు వినుచుండు
నిశ్చయంబుగ దానినెవడు దెలియకుండు

18. అది దేహి నిత్యమై అవధ్యమై
సర్వ దేహముల వెల్గుచుండు
సర్వభూతముల గురించి నీవు
ఇపుడు దుఃఖింప నర్హంబు గాదు

(శ్రీ మదాంధ్ర భగవద్గీత-పద్యములు 13 నుండి 30 వరకు-పేజీలు 23 నుండి 24 వరకు)

మాండూక్యోపనిషత్

నారాయణ

ఓం

భద్రమ్ము కర్ణముల వినుచుండెదముగాక ఓ దివ్యులార!
భద్రమ్ము చక్షువుల చూచుచుండెదముగాక ఓ పూజ్యులార!
స్థిరమైన యంగముల మరియు తనువు వలన మేము
పూర్తి ఆయువును దేవహితమైన దాని చెందెదము గాక

బరోడా

8-3-1986



అ ఉ మ ·

1. ఓమ్ యది యేది అక్షరము సర్వమదియ
అద్దానిగూర్చి ఉపవ్యాఖ్యాన మొకటి తెలియ
భూతము భవము భవిష్యము యన్ని గూడ
ఓమ్కారమే అంతయును ఎంచిచూడ
అవిగాక ఆ త్రికాలముల ఆవలవిగూడ
ఓమ్కారమే యెంతయును అరసిచూడ

2. **అ**ంత అది సర్వము బ్రహ్మము నిశ్చయమ్ము
